# మహోన్నతుడు మలచిన విశ్వాస విజేతలు



IN LOVING MEMORY OF

## *Dr. Tsappidi Sundara Rao*

5TH JULY 1936 - 16TH NOVEMBER 2020

సేకరణ : సిస్టర్ గ్రేస్ విజయ టి.యస్

శ్రీ సుందర రావు గారి జీవిత మధుర స్మృతులు



# మహోన్నతుడు మలచిన విశ్వాస విజేతలు

సేకరణ :

**శ్రీమతి గ్రేస్ విజయ**



**మహోన్నతుడు మలచిన విశ్వాస విజేతలు**

ప్రథమ ముద్రణ
డిసెంబర్ 2020

ప్రతులు
1000 కాపీలు

సంకలనం
**సిస్టర్. గ్రేస్ విజయ**
విజయవాడ, అమెరికా

ముద్రణ
**గమాలీయేల్ ప్రింటర్స్**
36, హుడా కాంప్లెక్స్
తార్నాక, హైదరాబాద్
ఫోన్ : 040-27018467, 9912862800
E-mail : gamalielprinters@gmail.com

# FOREWORD



Dear children of God: Greetings to you in the most precious Name of our Lord and Savior Jesus Christ. Trust all is well with you by the grace of God.

This book of testimonies of people whose lives were transformed by the power of the Holy Spirit is being published by sister Grace Vijaya in memory of her dear husband late Dr. Sundara Rao Tsappidi who went to be with the Lord recently. She has been doing yeomen service to edify the readers for many years by publishing books of the testimonies of lives changed by the saving knowledge of Jesus Christ . It is noteworthy to see the testimonies of a number of non-christians becoming disciples of Jesus Christ.

Testimonies are so important for people that God included a whole chapter of them in Hebrews 11 for us to be challenged and follow their example.

Testimonies are great in that they have a ripple effect because the non-believing readers who are saved by them will naturally make their non-believing relatives and friends read them as well and become disciples of Jesus Christ. This process will go on and on to bring many into the fold of God. Only Eternity will tell how many became believers in Christ by these books.

In closing I thank God and my sister Mrs. Grace Vijaya Tsappidi for giving me the blessing of writing this foreword. May God continue to give her good health and long life to compile more and more such testimonies to bring multitudes into the Body of Christ. We dedicate this book to our Lord with a prayer that many be edified by this book and become believers in Christ. I remain.

Your servant for Christ's sake,

**Bro. DAVID CHIGURUPATI**



# అభినందనలు



క్రీస్తునందు ప్రియ పాఠకులకు, ప్రభువైన యేసుక్రీస్తు నామమున ప్రత్యేక వందనాలు, శుభాకాంక్షలు తెలియ జేస్తున్నాను.

మన ప్రియ సోదరి శ్రీమతి గ్రేస్ విజయ గారు ఇప్పటికే ఎన్నో గ్రంథాలను ప్రచురించారు. యు. ఇ.యు.సి.యఫ్ వెబ్‌సైట్ ద్వారా ప్రపంచవ్యాప్తంగా వున్న తెలుగు ప్రజలకు ఎంతో ఆశీర్వాదకరంగా దేవుడు దీవించినందుకు ఎంతగానో సంతోషిస్తున్నాను. సాక్ష్యాల సేకరణలో సోదరి గ్రేస్ విజయగారు వారికి వారే సాటి. దేవుని వాక్యములో మనము చదివే మాట అపొ.కార్య 1:8 పరిశుద్ధాత్మ మనలను ఆవరించినపుడు మనం యూదయలో, సమరయలో భూదిగంతాల వరకు సాక్షులముగా వుంటాము. ఈ సాక్షాలు దేవుని నామాన్ని ఎంతగానో మహిమపరిచేవి అనటంలో ఏ మాత్రం సందేహం లేదు. వివిధ జీవిత అనుభవాలను చదవటం పాఠకులకు ఎంతో ఆసక్తిని కలిగించే విషయం. ప్రభువును ఎరుగని అనేకమంది ప్రియులు ప్రభువును తెలుసుకొని వ్యక్తిగత రక్షకునిగా అంగీకరించటానికి ఈ రచనలను దేవుడు ఆశీర్వదించాలని నేనెల్లప్పుడు ప్రార్థిస్తున్నాను.

ఒక ప్రక్కన తన ప్రియమైన సోదరి మరో ప్రక్కన జీవిత భాగస్వామి ప్రియులు డా॥ సుందరరావు గారు పరమపదించిన ఈ దు:ఖ సమయంలో కూడా దేవుని సేవ ఆగకూడదని ఈ రెండు పుస్తకాలను దేవుని నామ మహిమార్థమై ప్రచురించటం పట్ల మనమందరమూ సంతోషించి ప్రభువును స్తుతిస్తూ సోదరి శ్రీమతి గ్రేస్ విజయగారికి ఎంతైనా అభినందనలు తెలియజేయవలసిన వారమై యున్నాము.

శ్రీమతి గ్రేస్ విజయ గారి కోసం, వారు జరిగిస్తున్న ఈ అద్భుతమైన పరిచర్య కోసం ప్రార్థించాలని కోరుతున్నాను. ప్రియ సోదరికి మా పరిచర్యల తరపున ప్రత్యేకమైన అభినందనలు తెలియజేస్తున్నాను.

క్రీస్తునందు మీ ప్రియ సోదరుడు

**దేవసహాయం దండల**

ప్రెసిడెంట్, సీనియర్స్ హార్ట్‌బీట్ పరిచర్యలు, విజయవాడ

# GREETINGS

Greetings to you all in the precious Name of our Lord and Savior Jesus Christ!



We rejoice in the Lord as Mrs. Grace Tsappidi brings one more book to the series of Christian book publications in memory of her beloved husband Late Dr. Sundara Rao Tsappidi who was a great biblical scholar and authored many books: The legacy of God's people, Quest for the living God, Offsprings of the Tabernacle, The Mysteries of Mysterious God, Shoots of Jerusalem, The Everlasting Kingdom of God, Unveiled Mysteries of Qurman, The Redemption Plan of God, Jewish History, Jerusalem - City of Peace. We praise God for her zeal, commitment and dedication to bring new testimonies to encourage other believers.

We marvel at her steadfast dedication and increased faith even with sustaining the pain of losing her beloved husband. Her previous books touched so many people world wide through the book publications and also published online at www.uecf.net.

We praise God for humble service of composing these testimonies of so many living witnesses of Christian believers through her many books.

It’s our prayer that God will richly bless her family and use her in the expansion of His kingdom.

Best Regards,

**JOSHUA(PHANI) PILLI**

President, United Evangelical Christian Fellowship Church(UECF), New Jersey, USA.



# విషయసూచిక

Foreword - Bro. David Chigurupati iii

అభినందనలు – దేవసహాయం దండెల iv

Greetings - Joshua(Phani) Pilli v

విషయసూచిక vi

మహోన్నతుడు మలచిన విశ్వాస విజేతలు సాక్షుల పరిచయం x

డాక్టర్ సుందర్‌రావు గారి జీవిత చరిత్ర (Telugu & English) 1

డాక్టర్ సుందర్‌రావు గారితో నా జీవిత యాత్ర 9

**స్వీయ సాక్ష్యాలు:**

1. గొప్ప కుటుంబం ఉన్నత విద్యనిచ్చి బాల్యంలో గర్భంలో ఉండగా పేరుపెట్టి పిలిచి నేడు ఆత్మల జాలరిగా నిలిపారు. – డా॥ ఆషేర్ ఆంధ్రూ గారు, హైదరాబాదు 14

2. ఉన్నత కుటుంబంలో జన్మించి క్రీస్తును ఎరుగక గడిపి నా స్నేహితుల ద్వారా క్రీస్తు శక్తిని ఆశ్రయించి సంపూర్ణ సేవకై సమర్పించుకొన్నాను. – శ్రీ పాల్ మోహన్ రెడ్డి, పులివెందుల 26

3. నేను నిరాశలో ఉండగా నేనే సజీవుడను, క్రీస్తునని తెలిపి గొప్ప సాక్షిగా మార్చి సేవలో నిలిపారు. – శ్రీ డాక్టర్ ప్రేమ్‌రాజ్ గారు, హైదరాబాదు 35

4. సువార్త ప్రకటించు పాదములు సుందరములని గ్రహించి విగ్రహములు పూజించే నన్ను రక్షించి క్రీస్తు సేవ చేసే ధన్యతనిచ్చారు. –సంతోష్ సింగ్, హైదరాబాద్ 43

5. ఉన్నత కుటుంబంలో జన్మించి క్రీస్తును ఎరుగక గడిపిన స్నేహితుల ద్వారా క్రీస్తు శక్తిని ఆశ్రయించి సంపూర్ణ సేవకై సమర్పించుకొన్నాను. – దీపిక సంతోష్, హైదరాబాద్ 51

6. నా పితరులు విగ్రహాలు వదలి క్రీస్తును నమ్మినందున ఎన్నో నిందలు దూషణలు పడి వెలివేయబడిన అనుభవాల్లో నేను క్రీస్తును నమ్మి సంపూర్ణంగా క్రీస్తును సేవించే భాగ్యమిచ్చారు. – శ్రీ జయపాల్ రెడ్డి గారు 60

7. సత్యాన్వేషణలో నిజ దేవుడగు క్రీస్తును కనుగొని ప్రభువు నడిపింపుతో వివాహంలో, ఉద్యోగంలో స్థిరపడి శోధన కష్టములలో క్రీస్తుపై ఆధారపడి జీవిస్తున్నాను.
– శ్రీమతి సునిత, నంద్యాల 64

8. నన్ను సృజించిన దేవుడు ఎక్కడ ఉన్నాడని తెలుసుకొని, క్రీస్తు కొరకు సేవలో ముందుకు సాగుచు సాక్షిగా జీవిస్తున్నాను.
– శ్రీ ప్రసన్న కుమార్, నంద్యాల 71

9. గొప్ప విద్య, ఉద్యోగం, ఆస్తి ఉన్నా అనారోగ్యం వచ్చి బాధలో ఉండగా విశ్వాసులు క్రీస్తు శక్తిని బోధించారు. గొప్ప సాక్షినై క్రీస్తును సేవిస్తున్నాను.
– శ్రీ కోటేశ్వరరావు గారు, విశాఖపట్నం 79

10. సామాన్య జ్ఞానం గల నేను అసమానమైన శక్తి గల క్రీస్తును నమ్మినందున అసాధ్యాలను సుసాధ్యం చేయగల అద్భుతాలు నా జీవితంలో పొంది క్రీస్తుకు సాక్షిగా నిలిచాను.
– జై భరత్ రెడ్డి. 83

11. బాల్యం నుండి క్లిష్టమైన శ్రమలు ఒంటరి తనం, చింతలో ఉండగా ప్రభువు వెదకి రక్షించి గొప్ప ఆత్మ జాలరిగా మార్చి ఘనపరిచారు.
– శ్రీ కామేశ్వరరావు గారు, చెన్నై 89

12. సింధీ వంశంలో పుట్టి విగ్రహాలను ఆశ్రయించిన నన్ను క్రీస్తు ప్రభువు రక్షించి సాక్షిగా నిలిపారు. – శ్రీమతి సోని, రాజమండ్రి, తూర్పు గోదావరి 94

13. క్రీస్తును ఎరుగని కుటుంబంలో జన్మించగా క్రీస్తును గూర్చి స్నేహితులు పరిచయం చేయగా ఆధ్యాత్మిక అనుభవంలో రక్షణ స్థిరతలో నడిపించిన క్రీస్తుకే సాక్షిగా ఉన్నాను. – శ్రీ జి. కె. రెడ్డి గారు, హైదరాబాదు 100

14. దేవుడు ఎవరు అని ఆలోచనతో ఉండగా స్నేహితులు మందిరానికి నడిపించారు క్రీస్తు శక్తిని కనుగొని రక్షణ పొంది సేవకుడనయ్యాను.
– శ్రీ భీమా రెడ్డి గారు, హైదరాబాదు 105

15. క్రీస్తు తెలియని కుటుంబంలో విగ్రహారాధన చేయుచు జీవనం గడిపే రోజుల్లో ఒక విశ్వాసి సువార్త ద్వారా క్రీస్తు రక్షించి సాక్షిగా నిలిపారు.
– శ్రీమతి చంద్రిక, గుంటూరు. 109

16. నామకార్థ క్రైస్తవునిగా జీవించి క్రీస్తును ద్వేషించి పాపాలను చేస్తూ క్యాన్సరు వ్యాధితో ఉండగా క్రీస్తు దర్శించి సేవలో స్థిరపరిచారు.
– శ్రీమతి జోషి ప్రశాంత్, కాకినాడ. 116



17. జ్ఞానవంతుడనైన నేను దేవుడైన క్రీస్తును కనుగొని క్రీస్తే దేవుడని సాక్ష్యమిచ్చాను.
– శ్రీ సన్నల కొండారెడ్డి, మద్దూరు 122

18. గతంలో క్రీస్తును ఎరుగనప్పటికీ నా భర్త క్రీస్తును నమ్మి చూపిన మాదిరిని బట్టి క్రీస్తు కొరకు సాక్షిగా జీవిస్తున్నాను. – శ్రీమతి సన్నల విశ్వేశ్వరి, నంద్యాల, 127

19. గంగిరెడ్డు సహాయంతో భిక్షాటన చేయు జాతి నుండి నన్ను క్రీస్తు రక్షించి ఆత్మల జాలరిగా మార్చారు – శ్రీమతి మేరి స్కద్దర్ (అంజమ్మ), తిరువూరు 130

20. క్రీస్తే సర్వం అని నమ్మి తల్లిదండ్రుల కన్న క్రీస్తు నడిపింపు ఆధారంగా నా రక్షణను కాపాడుకొను ధన్యత పొందాను.
– శ్రీమతి గంగాదేవి, పులివేందుల 136

21. దేవుని ప్రత్యేక ప్రణాళికలో నా జీవితంలో అనేక శోధనలు, అనారోగ్యాల ద్వారా తన చిత్తంలో నడిపించి అద్భుత స్వస్థత నిచ్చి శారీరకంగా ఆత్మీయంగా నిలబెట్టి సాక్షిగానుంచారు – శ్రీమతి వనితా డోర్కస్, కాలిఫోర్నియా 146

22. పూజారుల కుటుంబంలో జన్మించి విగ్రహాలను ఆరాధించే నన్ను క్రీస్తు వెదకి రక్షించి ఆత్మ జాలరిగా మార్చారు. – శ్రీమతి జయంతి 160

23. నశించిన నన్ను క్రీస్తు రక్షించి నా మనోనేత్రములు వెలిగించాడు. క్రీస్తుకు సాక్షిగా జీవిస్తున్నాను. – కృష్ణ, సౌది అరేబియా 168

24. ముస్లిం మతం నుండి క్రీస్తును నమ్ముటకు సజీవుడు నన్ను వెదకి రక్షించి సాక్షిగా నుండు ధన్యతనిచ్చారు. – రిబ్కా, గుంటూరు 173

25. జాతి మత కులానికి అతీతుడైన క్రీస్తు విలువను మహమ్మదీయుడైన నాకు స్నేహితుడు తెలుపగా రక్షణ పొంది సంపూర్ణ సేవ చేస్తున్నాను.
– హానోకు (షేక్ మోహద్దిన్), గుంటూరు 177

26. పూజారుల వంశంలో జన్మించి క్రీస్తును ద్వేషించిననూ తన సేవకై పిలిచి ఆత్మల జాలరిగా నిలిపిన సజీవునికే స్తుతులు.
– కారంపూడి విజయ సారథిగారు, గుంటూరు 182

27. అద్భుతమైన రక్షణ ఆశ్చర్యకరమైన స్వస్థత క్రీస్తు నాకిచ్చారు, ఆయన ఇచ్చిన తలాంతుల ద్వారా సేవించుచు స్తుతులు చెల్లిస్తున్నాను.
– శ్రీమతి శారా సుచిత కొడాలి, హైదరాబాద్ 188

28. క్రీస్తు సర్వశక్తిమంతుడని నా తల్లి ద్వారా తెలుసుకొని మంచి భక్తుల సహవాసంలో క్రీస్తును రుచి చూచి తెలుసుకొని దేవుని దీవెన పొందాను.
– శ్రీ రామిరెడ్డి గారు, హైదరాబాదు 191

29. క్రీస్తు సజీవుడు నిజ దేవుడని నా తల్లి కనుగొని ముగ్గురు బిడ్డలను ఆ భక్తితో ప్రభావితం చేయగా నేను గొప్ప సాక్షిగా అమెరికాలో విశ్వాసి భర్తతో జీవించు భాగ్యమిచ్చారు. – శ్రీమతి స్వాతి అమెరికా / మంగళ గిరి 198

30. విగ్రహారాధనలో ఉన్న కుటుంబంలో జన్మించగా క్రీస్తును కనుగొని రక్షణ పొంది ఉత్తమ విద్యనిచ్చి ఘనమైన సేవలో వాడుకొనుచున్నారు.
– శ్రీ జాన్ రెడ్డి గారు 203

31. బాల్యంలో నిర్లక్ష్య జీవితంలో విగ్రహారాధన కుటుంబంలో జీవించిననూ నన్ను వెదకి రక్షించి విద్యను అందించి సాక్షిగా నిలిపారు.
– శ్రీ సామ్యుల్ శ్రీనివాస్ 207

32. క్రీస్తు అనుచరుల ప్రేమ వారి సాక్ష్య జీవితం నన్ను ప్రభావితం చేయగా బాల్యంలో నేను క్రీస్తును రక్షకునిగా అంగీకరించాను. గొప్పగా ఆశీర్వదించగా అమెరికాలో స్థిరపడ్డాను.– మాధవి, అమెరికా, ఫోన్ నెం. 609-216-8534 213

33. క్రీస్తును రక్షకునిగా స్వీకరించి ఆయన సేవలో తిరుపతిలో సంఘం స్థాపించి క్రీస్తు చేతిలో బలమైన సాధనంగా స్థిరపరచి దీవించారు.
– డా॥ వై. కోటి లింగారెడ్డి 217

34. సజీవుడగు క్రీస్తు ప్రభువును ఎందుకు విశ్వసించానో నా స్వీయ సాక్షము ద్వారా దేవుని ఘనపర్చగలను. – చంద్ర శేఖర్ అన్నంబట్ల, లండను 220

35. గుడి పూజారిగా ఉండగా క్రీస్తు అందించిన అద్భుత స్వస్థత రక్షణను బట్టి నేను నా ఇంటివారు క్రీస్తును రక్షకునిగా స్వీకరించాము.
– శ్రీ అబ్రహాము వెస్లీ, చీమకుర్తి. 227

36. మరాఠీ పూజారుల కుటుంబంలో నేను మాత్రమే క్రీస్తు నిజమైన దేవుడని నమ్మి క్రీస్తు కొరకు సాక్షిగా జీవిస్తున్నాను. – శ్రీ యశ్వంత్, బెంగళూరు 233

37. అగ్రకులంలో జన్మించానని క్రీస్తును నిరాకరించాను. గొప్ప ఆశ్చర్య కార్యాలు చేయు రక్షకుని కనుగొని క్రీస్తును వెంబడిస్తున్నాను.
– శ్రీమతి తబిత, బెంగళూరు 239



38. విగ్రహారాధనలో జీవించి కష్ట నష్టాల ఊబిలో ఉండగా క్రీస్తు దర్శించారు. రక్షణనిచ్చి సేవకై స్థిరపరిచారు. –బ్రదర్ షాలేము రాజు,

39. బయెర్షెబా సహవాసంలో విశ్వాసిగా స్థిరపరచి రక్షణ ద్వారా తన కుమార్తెగా స్వీకరించిన క్రీస్తుకు స్తుతి. ఆయన సేవలో స్థిరపరచి నోరు బాగుగా తెరచి నింపుతున్నారు. సిస్టర్ నేష కుమారి

40. దైవ భక్తి గల తల్లిదండ్రుల పెంపకములో క్రీస్తును సేవించు మెళకువలను పొందిననూ క్రీస్తే దర్శించి సేవకు పిలిచి దీవించారు.
–బ్రదర్ ఇమ్మానుయేలు

41. భాషలు వేరు కులాలు, మతాలు విభిన్నములు గాని క్రీస్తు అందరికి ప్రభువని తెలిసికొని నిర్భయంగా క్రీస్తును అంగీకరించి కుటుంబముతో క్రీస్తునే సేవిస్తున్నాము
–శ్రీమతి స్వరూప శాంభవి

42. క్రీస్తును ద్వేషించిన నన్ను నా భార్య భక్తితో చేసిన 7 వారాల ఉపవాస ప్రార్థనలు నన్ను క్రీస్తులో రక్షణ భాగ్యము పొందు కృపనివ్వగా నేడు క్రీస్తు సాక్షిగా సేవిస్తున్నాను. –బ్రదర్ పౌలు సి. హెచ్. (శ్రీ సుబ్బారెడ్డిగారు)

43. క్రీస్తు ప్రభువు కేవలము క్రైస్తవుల దేవుడా? అని ప్రశ్నించినను సజీవుడు, అందరకూ ప్రభువు ఆదుకొని ఆదరించు రక్షకుడని తెలిసికొని సాక్షినయ్యాను
–శ్రీమతి తేజు జనార్ధన్,

44. గుర్తింపులేని గిరిజనులగు చెంచు జాతిలో భూత వైద్యం చేయు స్థితి నుండి క్రీస్తే రక్షకుడని తెలిసికొన్నాను. క్రీస్తు సేవలో స్వకీయులను రక్షించు కృప పొందాను
–పాస్టరు బర్నబాసు

45. క్రీస్తు తెలియని హిందూ సాంప్రదాయాలతో పెరిగిననూ క్రీస్తు నన్ను వెదకారు స్నేహితుల ద్వారా మందిరములో చేరి రక్షణ పొంది సాక్షిగా జీవిస్తున్నాను
–శ్రీమతి శ్రావణి

46. కటిక పేదరికంలో ఆత్మహత్య తప్పదని భావించిన నాకు తల్లికి క్రీస్తు విశ్వాసి ప్రేమ చూపి రక్షణ మార్గమునకు నడిపించారు. సేవ చేసి స్తుతిస్తున్నాను. నేడు అద్భుత దీవెన పొందాము. –అపొస్తలుడు సుధాకర్ ఆర్ గారు

47. భయంకర వ్యసనాలలో చిక్కుకున్న నన్ను క్రీస్తు వెదకి రక్షించి, విలువైన భక్తుని హెచ్చరికల ద్వారా ఆత్మీయంగా బలపర్చి దీవించిన క్రీస్తుకే సదా స్తుతి కలుగు గాక
–రవి రంజోలు

48. దేవుడు నన్ను మరణము నుండి తప్పించగలడా అని దుఃఖములో నుండగా విశ్వాసులిద్దరు క్రీస్తు చెంతకు నడిపించగా క్రీస్తు దర్శించి స్వస్థత యిచ్చారు
– శ్రీమతి సీయోను కుమారి

**49.** విగ్రహారాధన కుటుంబంలో జన్మించి చక్కగా చదువుకొను దినాల్లో చెడు స్నేహాల వల్ల యావజ్జీవ ఖైదీగా నుండగా క్రీస్తు దర్శించి క్రీస్తు ఖైదీగా మార్చి సేవకుడిగా నిలిపారు.

– శివశంకర్ (లాజరస్)

**50.** విగ్రహారాధన జీవితము నుండి జీవము గల క్రీస్తును కనుగొన్నాను. అనేక కన్నీటి లోయలలో నుండి చేయి చాచి ఆదుకున్న రక్షకుని సదా సేవిస్తున్నాను

–ఎలిజబెత్

**51.** బాల్యము నుండి భక్తిలో పెరిగాను. సంగీతం పట్ల ఆసక్తితో అన్ని వాయిద్యాలు వాయించే సమర్థత గల తలాంతుల కల్గి ప్రాణాపాయములో లోకంవైపు చూడరాదని నమ్మి స్వస్థత పొందగానున్నాను

–బ్ర. క్రిస్టోఫర్ జె.కె.

**52.** యోగ్యుడను కాను, జ్ఞానిని కాను గాని నన్ను ప్రత్యేక ఉద్దేశ్యముతో పుట్టించి అనేక భక్తుల సహకారంలో ఘనసేవ చేయు దైవసేవకునిగా నిలిపారు.

దేవునికి స్తుతి కలుగు గాక

–రెవ. డాక్టర్ సి. హెచ్. సాల్మన్ రాజుగారు



# మహోన్నతుడు మలచిన విశ్వాస విజేతలు సాక్షుల పరిచయం

1 **డా॥ ఆషేర్ ఆంద్రూ గారు : 9000999565**

హైందవ కుటుంబంలో గొప్ప తల్లిదండ్రులుగా ఉన్న ఆంద్రూ గారు, తల్లి డాక్టర్ ఎలీషెబ గారికి రెండవ సంతానముగా జన్మించాడు. దైవజనుల సువార్తకు స్పందించి క్రీస్తును వెంబడించారు. తండ్రి హెబ్రోను సహవాసములో 125 సంఘాలు స్థాపించారు. తనపుట్టుక భవిష్యత్తును దేవుడు తల్లిదండ్రులకు ముందుగానే బయలుపరిచాడు. మగ బిడ్డ జన్మిస్తాడని, అతని పేరు ఆషేరు, దేవుని సేవ చేస్తాడు అని ప్రభువు తెలియ జేసాడు. 10వ ఏట యేసుక్రీస్తుని సొంత రక్షకునిగా అంగీకరించారు. ప్రతి తరగతిలో ప్రగతి సాధించి గోల్డ్ మెడల్ పొందారు. డాక్టరేట్ డిగ్రీతో అనేక రంగాల్లో ప్రతిభ ప్రభువిచ్చారు. దేవుని సేవలో లీనమై ఆయనను చూస్తూ నడవాలని ఆయనపై ఆధారపడాలని ప్రభువు వీరికి నేర్పించగా ఘనమైన సేవలో ది లైఫ్ టెంపుల్ సంఘాన్ని స్థాపించి అనేకులకు ఆశీర్వాదకారణంగా సాగిపోతున్నారు.

2. **పాల్ మోహన్ రెడ్డి గారు : 9440624202**

ఆయన బాల్యం కర్నూల్ సమీపంలో పులివేందులలో గడిచింది. బాల్యంలో ఎవరో నగ కోసం ఎత్తుకొని వచ్చి పడవేయగా తిరిగి దొరికాడు. యవ్వనంలో ఇంటరులో ఉండగా క్రైస్తవ స్నేహితుని ద్వారా క్రీస్తు సువార్తను విన్నారు. మా దేవుళ్ళున్నారు అని చెప్పగా క్రీస్తు పరిశుద్ధుడు అని తెల్పి మీ దేవుళ్ళు అంతకంటే పరిశుద్ధులు అయితే నేను వెంబడిస్తానని సవాలు చేశాడు. చివరకు సత్యం గ్రహించాడు. పోలీసు ఉద్యోగం వచ్చింది. చాలా ఇబ్బందులు, పరీక్షలు ఎదుర్కొన్నారు. ఆయన కుటుంబ జీవితాన్ని ప్రభువు దీవించారు. యెహోషువ వలె అందరు దేవుని సేవిస్తూ ఆత్మ జాలరిగా ప్రభువు సేవలో సాగిపోతూ దేవుని ఘనంగా మహిమపరచుచున్నారు.

3. **శ్రీ డాక్టరు ప్రేమ్ రాజ్ గారు : ఫోన్ 9885901127**

ఉన్నత విద్యను అభ్యసించారు. మంచి ఉద్యోగిగా స్థిరపడ్డారు. తల్లిని చాలా ప్రేమతో చూచుకునేవారు. విగ్రహారాధన చేసేవారు. అకస్మాత్తుగా తల్లి

మరణించగా గతంలో చేసిన పూజలు ఫలించక నిరాశ చెందారు. తీర్థ యాత్రలు చేయాలని లేదా తీవ్ర బాధలో దైవ దర్శనం పొందారు. ఒక హస్తం తలపై నిలిచింది. క్రొత్త భాష మాట్లాడసాగారు. వెలుగు ఆవరించింది. సిలువ నుండి మాటలు వినబడ్డాయి. నేనే రక్షకుడను అని చెప్పగా నిజమైన దేవుని కనుగొన్నానని ఆనందించారు. అనారోగ్యంలో గొప్ప స్వస్థత అద్భుతము చవిచూశారు. జైలులో బంధీలుగా ఉన్న వారి బిడ్డల పోషణా భారం పరిచర్యలో కొనసాగుచూ ఆత్మ జాలరిగా గణనీయ సేవలందించుచూ దేవుని సేవలో ఉన్నారు.

4. **సంతోష్ సింగ్ : 9704220887**

రాజపుట్ కుటుంబంలో జన్మించారు. ఉద్యోగ రీత్యా తెలుగు ప్రాంతంలో స్థిరపడ్డారు. క్రిస్మస్ సమయాల్లో క్రీస్తును గౌరవించి కాథలిక్ చర్చిలో క్రొవొత్తి వెలిగించుట ఆయన తల్లి ఇష్టపడేది. 10వ తరగతి చదివే రోజుల్లో ఆటలాడు ప్రదేశంలో క్రైస్తవుల సందేశాలను విన్న తరువాత గోడపై పటములో క్రీస్తును పావురమును చూచి  ఆకర్షించబడి క్రీస్తు ప్రేమ గురించి విని నమ్మాడు. యిర్మియా 29:11 వాక్యం ఆధారంగా దేవుని నమ్మి ఒక స్నేహితురాలిని వివాహం చేసుకున్నాడు.  ఉద్యోగం చేస్తూ గొప్ప సేవా భారం కలిగి నేడు ఇద్దరు ఫోన్ పరిచర్య యూటుబ్ సందేశాల ద్వారా క్రీస్తును ప్రకటించి ఘనపరుస్తున్నారు.

**5. దీపికా సంతోష్ : హైదరాబాద్**

సంతోష్ భార్య దీపికా దైవ సేవలో కొనసాగుటకు ముందుగా గొప్ప సాక్ష్యము గలదిగా దీవెన పొందింది. పూజారుల వంశంలో జన్మించింది. కల ద్వారా ప్రార్థించమని తెలిపారు. చర్చికి వెళ్ళుట ద్వారా విశ్వాసమును పెంచుకున్నది. క్రైస్తవుని మాత్రమే వివాహం చేసుకోవాలని దేవుడు హెచ్చరించగా ప్రార్థన చేసింది. చిన్న నాటి స్నేహితుని వివాహం చేసుకొని సేవలో సాగిపోతున్నారు. వాక్యం ద్వారా దేవుడు ఇద్దరిని బలపర్చారు.

6. **జయపాల్ రెడ్డి గారు : 9949434039**

తాతగారు మొదట సువార్త విని దేవున్ని నమ్మారు. ఊరు వెలివేయగా అవమానాలు సహించారు. బిడ్డలను భక్తితో పెంచారు. నాన్న అమ్మ కొన్ని వ్యతిరేకతలు సహించిననూ దైవ సేవ చేశారు. తగ్గింపు జీవితం నేర్చుకొని ఆత్మల జాలరిగా సేవ చేస్తూ దేవుని స్తుతించి ఘనపరుస్తున్నారు. దేవుని సేవిస్తే దీవెనలు మెండుగా లభిస్తాయని నమ్మారు.



7. **శ్రీమతి సునీత : 7702944777**

కర్నూల్ జిల్లాలో ఒక గ్రామంలో జన్మించింది. పూజలు చేసేవారు. కృష్ణ మూర్తి, లక్ష్మీ గార్లకు జన్మించింది. బట్టల వ్యాపారం చేసేవారు. అమ్మమ్మ గారి ఇంట్లో క్రీస్తును గురించి పుస్తకం చదవగా క్రీస్తు శాంతి స్వరూపి అని గ్రహించింది. స్కూల్లో ఉపాధ్యాయుడు బైబిలు ఇచ్చారు. ఇంటరులో ఒక సబ్జెక్టులో ఫేయిల్ అయినపుడు దిగులుగా ఉండగా టివిలో సందేశం విని ఊరట కలిగింది. ప్రార్థన ద్వారా ప్రతి చిన్న విషయం అడిగి ఫలితాలు పొందుకున్నది. మంచి ఉద్యోగం పొందుకున్నది. సహోద్యోగిని ప్రేమించి వివాహం చేసుకున్నది. తల్లిదండ్రులు మొదట వ్యతిరేకించగా బాబు పుట్టిన తరువాత తల్లిదండ్రుల ప్రేమతో విశ్వాసిగా జీవిస్తున్నది.

8. **ప్రసన్న కుమార్ గారు : నంద్యాల**

క్రీస్తును నమ్మి నంద్యాల సమీపంలో ఉన్న అయ్యలూరు మెట్టలో సేవ చేస్తూ దేవుని ప్రేమ నలుగురితో పంచుకొనుటలో ఆనందిస్తున్నారు. 1978 జూలై 16వ తేదిన కర్నూల్ జిల్లాలో ఒక గ్రామంలో జన్మించారు. హైందవ సంప్రదాయాలు పాటించేవారు. అతడు ఉన్న ఊరికి దైవ సేవకులు వచ్చి సువార్త ప్రకటించారు. కేరళ సేవకులు వచ్చి బాప్తిస్మములు ఇచ్చేవారు. ఆ బోధల పట్ల ఆసక్తితో బాప్తిస్మం పొందారు. బైబిలు పట్ల ఆసక్తిని బట్టి వేదాంత కళాశాలలో 3 సంవత్సరాలు తర్ఫీదు పొందారు. దేవుని సేవకు భార్య శారా సహకారం అనేక ప్రాంతాలలో దైవ బోధన, పరిచర్యలో సాగిపోతున్నారు.

9. **శ్రీ కోటేశ్వర రావుగారు : విశాఖపట్నం**

ఒంగోలు జిల్లాలో కొప్పోలు గ్రామంలో 1950లో జన్మించారు. 1967లో ఇంజనీరింగు పూర్తి చేశారు. హిందూ ఆచారాల ద్వారా తిరుపతిలో మొక్కులు తీర్చుకునేవారు. ప్రక్క ఇంటివారు క్రీస్తును పరిచయం చేశారు. ప్రార్థన నేర్పించారు. ఒక కూటమిలో దైవజనుడు పేరు పెట్టి పిలిచాడు.  క్రీస్తును నమ్మారు. క్రీస్తు సేవ చేయమన్నారు. దైవ సేవ చేస్తూ దేవుని చిత్తానుసారంగా జీవిస్తూ ఆనందిస్తున్నారు.

10. **భరత్ రెడ్డి గారు :**

గొప్ప సాంప్రదాయం గల కటుంబంలో జన్మించారు. గొప్ప ఆత్మల జాలరిగా ఉన్న శ్రీ వేణు గోపాల్ రెడ్డి గారు విశ్వేశ్వరి గార్లకు జన్మించారు. బ్యాంకు

మేనేజరుగా గౌరవనీయమైన ఉద్యోగిగా మంచివిలువతో పెంచారు. నాన్నగారు బాల్యం నుండి విశ్వాస జీవితం జీవించారు. తల్లి విగ్రహారాధనలో ఉండేది. నాన్నగారితో చర్చికి వెళ్ళి బైబిలు జ్ఞానం పొందారు. 10వ తరగతిలో క్రీస్తును అంగీకరించారు. ఇంజనీరింగు సీటు కారుణ్య క్రైస్తవ కాలేజిలో పొందారు. విశ్వాసి గల అమ్మాయితో వివాహంలో జతపరచి అమెరికాలో మంచి ఉద్యోగంలో స్థిరపరచి దీవించారు. మొదటి బిడ్డ జోహాన్ అనారోగ్యంగా ఉండగా దేవుడు అద్భుతంగా స్వస్థపరిచాడు. శోధన బాధలో తోడుగా ఉంటూ క్రీస్తు ప్రేమలో నడిపిస్తున్నారు.

11. **కామేశ్వర రావుగారు : చెన్నై**

తాతగారు పూజారి పని చేస్తూ జ్యోతిష్యం చెప్పేవారు. పెద్ద అగ్రహారముండేది. కాలక్రమేణా ఆర్థికంగా చితికిపోయి పేద స్థితికి చేరారు. అమ్మ నాన్న స్కూలు టీచర్లుగా పని చేసేవారు. నాన్న గారి ఖర్చుల వల్ల బాధలు కల్గినందున బాల్యం బాధతో భయాలతో గడిచింది. తండ్రికి అల్సరు, తల్లికి క్యాన్సరు వల్ల భారమంతా ఆయనపై పడింది. ఆత్మహత్య చేసుకోవాలని హుస్సేన్ సాగర్‌లో దూకగా ఎవరో వ్యక్తి రక్షించి క్రీస్తు సువార్త బోధించారు. ఇల్లు చేరి ప్రార్థించగా క్రీస్తు దర్శనం కలిగింది. క్రీస్తును నమ్మినందుకు బంధువులంతా నిందించారు. కష్టపడి విద్యావంతుడిని అవుటకు దేవుడే సహాయపడ్డారు. అబద్ధమాడవద్దు ఆశించవద్దని దేవుడు నేర్పించారు. గొప్పగా సేవ చేస్తూ జీవిస్తున్నారు.

12. **శ్రీమతి సోని : రాజమండ్రి**

బెంగాలి ప్రాంతమునకు చెందిన సోని సింధీ జాతికి చెందిన వనిత. మార్వాడి కుటుంబీకురాలు. క్రైస్తవులను చిన్న చూపు చూచేది. తల్లిని విసిగించేది. దురాత్మ శక్తి ద్వారా తల్లి మరణించింది. ఎన్నో పూజలు చేసి తీర్థయాత్రలు తిరిగింది. తమ్ముడు ఇల్లు వదిలిపోయాడు. నిరుత్సాహంతో మేడ ఎక్కి దూకింది. చనిపోలేదు, క్రీస్తును నమ్మినవారు ఆసుపత్రిలో చేర్పించి ప్రేమ చూపారు. పిన్ని క్రీస్తు సువార్తను తెలిపింది. ఆదుకొని రాజమండ్రి తెచ్చినందున క్రీస్తు ప్రేమను బట్టి రక్షించబడి విశ్వాసిగా జీవిస్తున్నది.

13. **జి.కె. రెడ్డి గారు :**

వీరి తండ్రి వ్యవసాయం చేసేవాడు. వారి గ్రామం కోకిల పాడు. 6 మంది సంతానములో ముగ్గురు అన్నయ్యలుండేవారు. బాగా చదువుకునేవారు. ఆయనకు



సుధాకర్ అనే క్రైస్తవ స్నేహితుడు ఉండేవాడు. క్రీస్తును నమ్మి పాత జీవితం మానివేసాడు. అక్కడ స్థానిక లెక్చరరు గారి భార్యతో కలిసి దైవ పరిచర్యలో పాల్గొనేవారు. వివాహం విశ్వాసితో జరిగింది. ఆమె ఉద్యోగం చేసేది. ఇద్దరు బిడ్డలు కలిగారు ప్రార్థనా గుంపులు ఏర్పరచారు. ఎన్నో స్వచ్ఛంద కార్యక్రమాలు చేసేవారు. చాలా మందికి సహాయం చేసేవారు. బిడ్డలు రక్షణ పొందారు దేవుని సేవ చేస్తూ ముందుకు సాగిపోవుచూ దేవుని మహిమ పరుస్తున్నారు.

14. **భీమా రెడ్డి :**

తిరుపతిలోనే పుట్టి పెరిగారు. క్రీస్తే నిజ రక్షకుడని ఎవరు చెప్పనందున ఆయన గుర్చి తెలియదు. వారి షాపుకు వచ్చిన వైశ్యుడు క్రీస్తును నమ్మినందున సువార్త బోధించేవాడు. స్నేహితులతో వాదించేవాడు. నెమ్మదిగా క్రీస్తు శక్తిని గ్రహించి పాపాల కొరకు పశ్చాత్తాపపడి రక్షింపబడి అందరినీ రక్షణలోనికి నడిపించారు. దేవుడు సేవ చేయమని తెలుపగా సంపూర్ణంగా సమర్పించుకొని సేవలో ఉన్నారు.

15. **శ్రీమతి చంద్రిక :**

గుంటూరు జిల్లా గండ్ల పాలెంలో జన్మించారు. 10వ తరతగతి వరకు చదివారు, ఒక చెల్లి ఉన్నది. 1989లో వివాహం జరిగింది. ఇద్దరు కుమార్తెలు కలిగారు. కుటుంబ కలహాల వల్ల అత్తగారి నుండి విడిపోయి కష్టాలు పడ్డారు. ఒక విశ్వాసి ఇంటిలో అద్దెకు ఉండుట వల్ల క్రీస్తు ప్రేమను తెలుసుకున్నది. కష్టాలలో ప్రార్దించుట నేర్పింది. ఆమె అనేక రకాలుగా సహాయం చేసేది. రేడియో కూడా వాక్యం వినడానికి కొని పెట్టింది. భర్తగారు క్రైస్తవ విశ్వాసానికి వ్యతిరేకి. చెల్లి కూడా సందేశాలు వింటూ బలపడేది. భర్త గారి కొరకు ప్రార్థన చేయగా ప్రార్థన మందిరానికి వెళ్ళి రక్షణ పొంది బాప్తిస్మం తీసుకున్నాడు. వారి సంతానం ఆస్ట్రేలియాలో ఒకరు, అమెరికాలో ఒకరు స్థిరపడ్డారు. దేవుని దీవెన పొంది దేవుని ఆరాధిస్తున్నారు.

16. **శ్రీ జోషి ప్రశాంత్ : 9000652625**

క్రైస్తవ కుటుంబంలో జన్మించారు. డాక్టరు కావాలని ఆశించారు. 7వ తరగతిలోనే బాప్తిస్మం తీసుకున్నారు. ఆయన కుటుంబంలో గొప్ప రాజకీయ వేత్తలుండేవారు. నాన్న క్రీస్తును నమ్మినందున ద్వేషించబడి చిన్న పాకలో జీవించారు. తల్లికి ప్రవచనం ద్వారా జోషి గొప్ప సేవకుడవుతాడని చెప్పారు. చదువుకునే రోజుల్లో

క్రైస్తవుడనిపించుకొనుటకు సిగ్గుపడేవాడు. అర్థంలేని వ్యర్థ జీవితం గడిపారు. చాలా తప్పులు చేయగా తల్లిదండ్రులు బాధపడేవారు. అనుకోని రీతిగా రక్త క్యాన్సరు ద్వారా క్షీణించాడు, దీన స్థితిలో దేవుని ఆశ్రయించినందున దేవుడు స్వస్థపరిచాడు. తల్లి కోరినట్లు సేవకుడై సాక్షిగా జీవిస్తూ ఆత్మల జాలరిగా దేవుని ప్రేమిస్తున్నాడు.

17. **శ్రీ సన్నల కొండారెడ్డి : శ్రీ వేణు గోపాల్ రెడ్డి తండ్రి గారు**

సనాతన హిందూ ఆచారాలు పాటించే గృహంలో జన్మించారు. కర్నూల్ జిల్లాలో మద్దూరు గ్రామంలో బాల్యం గడిపారు. అన్ని గ్రంథాలు పఠించిన వారు. ఆయన కుమారుడు క్రీస్తును నమ్మి హెచ్చరించేవాడు. ఎందరో భక్తులను ఇంటికి తీసుకువచ్చి క్రీస్తును నమ్మాలని కోరేవాడు. విశ్వాసముంచుట ద్వారా ఇంటివారు రక్షణ పొందుతారు అనే మాట నెరవేరింది. అందరు క్రీస్తు ప్రేమలో సాగిపోతున్నారు.

18. **శ్రీమతి సన్నల విశ్వేశ్వరి : నంద్యాల**

వేణుగోపాల రావు గారి సతీమణి భోగేశ్వర స్వామి వారిని కుల దైవంగా పూజించే భక్తురాలు. శ్రీ వేణు గోపాల్ రెడ్డి గారు భర్తగా మంచి ప్రేమను చూపేవారు. సుబ్బారాయుడు గారు అనే క్రీస్తు విశ్వాసి ద్వారా రక్షణ పొందారు. ఆమె హిందూ పూజలు చేస్తూ భర్త విశ్వాసాన్ని ద్వేషించేవారు. 1987లో పాల్ రెడ్డి గారు సంఘ సభ్యులు స్త్రీలతో పరిచయం అయింది. కెజియా సిస్టరు క్రీస్తు శ్రమల గురించి తెలుపగా ఆమె బలహీనతలు ఒప్పుకున్నారు. క్రీస్తును నమ్మి రక్షణ పొందారు. క్రీస్తు కొరకు సాక్షిగా జీవిస్తున్నారు. బిడ్డలు చక్కగా స్థిరపడ్డారు బంధువుల రక్షణ కొరకు భారం కల్గి జీవిస్తున్నారు.

19. **మేరీ స్కద్దర్ : అంజమ్మ తిరువూరు**

గంగిరెద్దు జాతికి చెందిన అంజమ్మ వినుట ద్వారా క్రీస్తును నమ్మింది. ఆ జాతిలో జీవించేవారు బిక్షాటనా చేస్తూ తిరిగే వారి నుండి వేరై క్రీస్తుకు సాక్షిగా మారింది. వారి కష్ట దు:ఖాలు తెలుసుకొని సువార్త బోధించేవారు. ఆ విధంగా అంజమ్మ క్రీస్తును నమ్మి రక్షణ పొంది బాప్తిస్మం తీసుకున్నది. ఆ ప్రాంత ప్రజల మధ్య క్రీస్తును ప్రకటిస్తూ గొప్ప సాక్షిగా జీవిస్తున్నది.

20. **శ్రీమతి గంగా దేవి :9000255509**

సాంప్రదాయం గల గొప్ప కుటుంబంలో విగ్రహారాధన చేసే వంశంలో జన్మించింది. చెల్లి కూడా ఉంది. చదువుకునే రోజుల్లో మంచి క్రీస్తు విశ్వాసులైన స్నేహితుల ద్వారా క్రీస్తును నమ్మింది. నిరుత్సాహం ఆవరించేది. ఒక కరపత్రికలో సందేశం ఆమెను ఆదరించింది. యిర్మియా 31:3 ప్రకారం క్రొత్త ఆలోచనలతో విశ్వాసంతో క్రీస్తును వెంబడించింది. ఉన్నత విద్య యంటెక్ పూర్తి చేసింది. రక్షణ తరువాత చాలా శోధనలు ఎదుర్కొన్నది. మంచి విశ్వాసితో వివాహం జరిగింది. క్రీస్తుకు సాక్షిగా జీవిస్తున్నారు.

21. **శ్రీమతి వనితా దోర్కస్ : కాలిఫోర్నియా, అమెరికా**

క్రైస్తవ కుటుంబంలో జన్మించింది. బాల్యం నుండి అనారోగ్యం వెంటాడేది. 7వ సంవత్సరంలో చెవిలో బాధ వల్ల ఆపరేషన్ జరిగింది. వింత శ్రమలు ఆరంభమయ్యాయి. నొసటిపై మచ్చ కనిపించింది. చర్మ వ్యాధి అన్నారు ప్రభువును ఆశ్రయించగా విదేశంలో చదివే రోజుల్లో బాధలు అనుభవించింది. మంచి భర్తతో వివాహం జరిగింది. పాపను దేవుడు అనుగ్రహించాడు అమెరికాలో స్థిరపడి దేవునికి సాక్షిగా జీవిస్తున్నారు.

22. **శ్రీమతి జయంతి : 9392165252**

పూజారి కుటుంబంలో జన్మించింది. బాల్యం చిన్న గ్రామం గోనగుంటలో గడిపింది. నాన్న గుడి పూజారిగా ఉండేవారు. చిన్న జీతం చాలేది కాదు. అమ్మ బట్టలు కుట్టి కొంత డబ్బు సంపాదించేవారు. ఆమె పెద్దమ్మ ఇంట్లో ఉండి చదువుకునేది. అమ్మకు ఇంజక్షను రియాక్షన్ వల్ల శరీరం బలహీనమయింది. ఆసుపత్రిలో చేర్పించగా క్రైస్తవ నర్సులు పరిచర్య చేసి సువార్త బోధించారు. ఆ రాత్రి కన్నీటి ప్రార్థన ద్వారా అమ్మకు స్వస్థత లభించింది. అమ్మ క్రీస్తును నమ్మి వెంబడించసాగింది అందరు క్రీస్తును నమ్మారు. పూజారిగా ఉండే వారితో వివాహం జరిగింది. ఒక మీటింగులో వాక్యం ద్వారా పట్టబడి రక్షణ పొందాడు. సేవ పిలుపు అందుకొని చివరకు సేవలో స్థిరపడి సాగిపోతున్నారు.

23. **కృష్ణ గారు : సౌది అరేబియా**

అతి సాధారణ కుటుంబంలో జన్మించాడు చాలా పేదరికంలో గడిపారు. హిందూ దేవతలను నమ్మారు వారి బంధువుల ద్వారా విదేశంలో ఆహ్వానం అందుకున్నారు. భార్య శృతి పిల్లలతో ఉండగా క్రైస్తవులతో పరిచయం ఏర్పడింది. రేడియోలో వాక్యం సాక్ష్యాలు వినుట ద్వారా లోక స్నేహం సరికాదని అర్థం


మహోన్నతుడు మలచిన విశ్వాస విజేతలు

చేసుకున్నారు. ఆయనను నమ్మి వెంబడిస్తూ క్రీస్తు ప్రేమలో నడుస్తున్నారు. దేవుని మహిమపరచి ఘనపరుస్తున్నారు.

24. **రిబ్కా : ముస్లిం వనిత, గుంటూరు**

రిబ్కా అసలు పేరు మనీషా అక్క ఆమె తోబుట్టువులుగా మంచి కుటుంబంలో బాల్యం గడిపారు. నాన్న పేరు మోహిద్దీన్ అమ్మ పేరు బడాబీ క్రైస్తవ స్నేహితులతో పరిచయం ఉండేది. క్రీస్తు తెలియదు పాటల ఇష్టం వల్ల సండే స్కూలుకు వెళ్ళి పాటలు నేర్చుకునేది. యవ్వనస్థుల మీటింగులో వాక్యం విన్నది. లెక్కల మాస్టరు క్రీస్తును గురించి తెలిపారు గానీ ఫేయిల్ అయింది వారి నాన్న ధైర్యం చెప్పారు. కష్టపడి చదివి మంచి మార్కులతో పాస్ అయినట్లు దేవుడు కలలో చూపించారు. విశ్వాసంతో ముందుకు వెళ్ళి పి.జి వరకు చదివింది. క్రీస్తు కొరకు నమ్మకమైన సాక్షిగా జీవిస్తుంది.

25. **హనోకు : (షేక్ మోహిద్దిన్)**

ముస్లిం మతం నుండి క్రీస్తును నమ్మిన విశ్వాసిగా జీవిస్తున్నారు. పేరు మారింది, జీవితం మారింది. టైలరుగా పని చేసేవారు. ఉపవాసాలు చేస్తూ ముస్లిం ఆచారాలు పాటించేవారు. పని చేసే షాపు ఎదురుగా చర్చిలో వచ్చే వాక్యం విన్నాడు. మందిరంలో ఉన్న సేవకుల బట్టలు తక్కువ ఖర్చుకే కుట్టేవాడు. తమ్ముడిని తండ్రి ప్రేమిస్తున్నాడనే అసూయ బాధించింది. ప్రార్థన ద్వారా సమాధాన పర్చాలని చాలా ప్రయత్నించారు. క్రీస్తు ప్రేమ ఆయనలో మార్పు తెచ్చింది. సంపూర్ణ సేవకు సమర్పించుకొని క్రీస్తు కొరకు సాక్షిగా జీవిస్తున్నారు.

26. **శ్రీ విజయ సారథి గారు :**

పూజారి వంశంలో జన్మించారు. డ్రైవింగ్ పని చేస్తూ పూజారిగా పని చేసేవారు. గొప్ప వారు రాజకీయ నాయకులు పూజలు చేయించుకునేవారు. మేమే గొప్ప స్థాయిలో ఉన్నామనే అతిశయం ఉండేది. అబద్ధ పంచాంగాలు చెప్ప వలసి వచ్చేది. అత్తగారి ఇంట్లో బైబిలు చూచి చిరాకు పడ్డాడు. ఇంటికి వచ్చిన సేవకులను నిందించాడు. భార్య అత్తగారు వెళ్ళే కూటమికి వెళ్ళి వాక్యం ద్వారా పట్టుబడి రక్షణ బాప్తిస్మం పొందారు. సేవ పిలుపునందుకొని క్రీస్తు కొరకు సాక్షిగా జీవిస్తున్నారు.

27. **శ్రీమతి శారా సుచిత కొడాలి :**

శారా అమ్మగారు హెలెన్ గారు గొప్ప విశ్వాసి నాన్న డాక్టరు కోటేశ్వర రావు



గారు అమ్మ విశ్వాస జీవితం బిడ్డలను భక్తులుగా మార్చింది. అమ్మ అకాల మరణం బాధ కలిగించింది. 18వ యేట వివాహం అయింది. 20 సంవత్సరాల వయసులో ఇద్దరు బిడ్డలకు తల్లిగా ఉండగా 21 వయసులో భయంకరమైన వ్యాధి సంభవించింది. మరణపు అంచుల దాక వెళ్ళి చాలా భయంతో అమ్మ అమ్మమ్మ బైబిలును గుండెపై ఉంచి ప్రార్థన చేశారు. గొప్ప దేవుని వెలుగు చూచింది. స్వస్థత పొంది లెక్చరరుగా పని చేస్తూ విశ్వాసంలో ముందుకు సాగిపోతున్నది. క్రీస్తు కొరకు బలమైన సాక్షిగా జీవిస్తున్నది.

28. **శ్రీ రామిరెడ్డి గారు : 8639132501**

కోకిలపాడు గ్రామంలో కృష్ణా జిల్లాలో బాల్యం గడిపారు. విగ్రహారాధన చేయు కుటుంబంలో జన్మించారు. తల్లికి క్రీస్తు సువార్త తెలుపగా క్రీస్తును నమ్మింది. కుమారునికి క్రీస్తును గురించి తెలుపగా వినిపించుకోలేదు. 10వ తరగతి తరువాత డిప్లొమా చేసాడు. స్నేహితుల ద్వారా క్రీస్తును నమ్మి మందిరానికి వెళ్ళాడు. రక్షణపొందాడు తన సాక్ష్యం అందరికి వివరించాడు. మంచి భార్యతో వివాహం జరిగింది. భార్య బిడ్డలతో సంతోషంగా ఉంటున్నపుడు వింత వ్యాధి వచ్చింది సాతాను తంత్రములు ఎరిగి దేవుని ప్రార్థించగా సంపూర్ణ స్వస్థత లభించింది. ఉద్యోగంలో అంచెలంచెలుగా ఎదుగుతూ సంఘ పరిచర్యలో సహకారిగా ఉన్నారు.

29. **శ్రీమతి స్వాతి : అమెరికా ఫోన్ - 678-907-4332**

విజయవాడ జిల్లా మంగళగిరిలో బాల్యం గడిపింది. తండ్రి వ్యాపారం చేయగా తల్లి ఇంట్లోనే ఉండేది. తల్లి స్నేహితుల ద్వారా సువార్త విని క్రీస్తును నమ్మింది. ఇంట్లో నాన్నకు భయపడి రహస్య విశ్వాసిగా జీవించింది. తల్లి ప్రార్థనలు కుటుంబానికి కంచెగా ఉంటాయి. నాన్నకు కోంప ఎక్కువై ఆమెను గోడకేసి కొట్టారు రక్తం కారగా ఆసుపత్రిలో చేర్చారు. కన్ను గాయపడింది ఆపరేషన్ అవసరమయింది. అద్భుత స్వస్థత ప్రార్థన ద్వారా పొందింది. బిడ్డలను పొందుకున్నది. వివాహంలో దేవుడు కనికరించాడు. అట్లాంటా అమెరికాలో స్థిరపడి సాక్షిగా జీవిస్తున్నది.

30. **శ్రీ జాన్ రెడ్డి గారు : ఫోన్ 8133166533**

హిందూ కుటుంబంలో జన్మించారు. విగ్రహములకు బాగా పూజలు చేసేవారు, ఇంటి పక్కన వారి హెచ్చరికలు బోధల ద్వారా క్రీస్తును నమ్మిన తల్లి బాగా

ప్రార్థించసాగారు. ఇంటి పక్కన వారు సంఘ ఆరాధనలలో ఆహ్వానించగా వెళ్ళి పాటలు, ప్రార్థనలలో పాల్గొన్నారు. మొదట నిర్లక్ష్యంగా వాక్యం విన్నా చివరి ప్రసంగాల ద్వారా పశ్చాత్తాపపడి పాపాలు ఒప్పుకొని రక్షణానుభవం పొందారు. ఎల్.ఇ.యఫ్ సహవాసంలో ఆత్మీయంగా బలపడ్డారు. దేవుని కొరకు ఏమి చేస్తామో అదే మిగిలేదని గ్రహించి అమెరికాలో స్థిరపడిననూ బైబిలు స్టడీ ప్రసంగాలు చేస్తూ దేవుని కొరకు బలమైన సాక్షిగా ఉన్నారు.

31. **సామ్యూల్ శ్రీనివాస్ : 9980070149**

సనాతన ఆచారాలు పాటించే హిందూ కుటుంబంలో జన్మించాడు. 8 మంది సభ్యులు గల కుటుంబంలో 6 మంది సోదరీమణులు కాగా ఇద్దరు మగ పిల్లలున్నారు. నాన్న బంగారపు పని చేసేవారు. 7వ వ్యక్తిగా శ్రీనివాస్ పుట్టారు. అతని స్నేహితుడు వినయంతో చేసిన ప్రార్థన మొదటిగా ఆకర్షించింది దేవునిని తండ్రి అని పిలువగా ఆశ్చర్యపడ్డాడు. స్నేహితునితో చర్చికి వెళ్ళాడు దేవుడు పరిశుద్ధుడని గ్రహించి ఉద్యోగ ప్రయత్నంలో దేవుడు సహాయం చేయగా క్రీస్తును నమ్మి భక్తిగల భార్యను వివాహం చేసుకొని బిడ్డలను పొందాడు. క్రీస్తును నమ్మినవారెన్నడు సిగ్గుపడరని సాక్ష్యం చెప్పుచూ గొప్ప విశ్వాసిగా ఉన్నారు.

32. **శ్రీమతి మాధవి : అమెరికా ఫోన్ : 609-216-8534**

సాంప్రదాయ హిందూ కుటుంబంలో జన్మించింది. అమ్మమ్మ గారు పుటిగడ్డ కృష్ణా జిల్లాలో జీవించేవారు. సెలవులలో అక్కతో కలిసి దర్శించేవారు. పెద్దమ్మగారు క్రీస్తును నమ్మిన గొప్ప విశ్వాసి సెలవులలో అక్కతో కలిసి దర్శించేవారు. విధవరాలుగా ఉండేది. ఆమె చాలా చాలా ప్రేమతో మాట్లాడేది, శాంతంగా ఉండేది. క్రీస్తును గురించిన వివరాలు కథలు మాకు తెలిపేది. అపుడే మాలో విశ్వాసపు బీజాలు నాటబడ్డాయి. సువార్త వినుట ద్వారా క్రీస్తును ప్రేమించిన వ్యక్తుల జీవితాల ద్వారా ఆకర్షింపబడింది. చక్కని స్వరం దేవుడు తలాంతుగా ఇచ్చాడు. ప్రార్థనా సెల్ సహవాసమిచ్చారు. గొప్ప రక్షణ ఇచ్చారు. మంచి ఉద్యోగమిచ్చి దీవించారు. దేవుని ఘనపర్చుచూ మంచి విశ్వాసిగా సాగిపోవుచున్నది.



33. **డా॥ వై. కోటి లింగారెడ్డి గారు, 9985823127**

విగ్రహారాధన చేయు కుటుంబంలో జన్మించారు. 10 సం॥ల వయసులో తండ్రి మరణించారు. కష్టపడి చదివి వెటర్నరీ డాక్టరుగా ఉద్యోగం చేశారు. అక్క గారి స్నేహితుల సలహా మేరకు క్రీస్తు సువార్త విని క్రీస్తును రక్షకునిగా స్వీకరించారు. కూటమిలో ప్రభుదాస్ గారి వాక్యం ద్వారా పాప క్షమాపణ పొందారు. రక్షణ పొంది బాప్తిస్మం తీసుకున్నారు. వారి బోధల ద్వారా ఆత్మీయంగా బలపడ్డారు. వివాహ సమయంలో భార్యకు ఆయన విశ్వాసం గురించి తెలిపారు. భార్య కూడా క్రీస్తును నమ్మింది మందిర నిర్మాణం చేసి దేవుని సేవలో ముందుకు సాగుచూ ఆనందిస్తున్నారు.

34. **చంద్ర శేఖర్ గారు:**

పూజారుల వంశంలో జన్మించారు. వ్రతాలు నోములు చేసేవారు. నాన్న సుధాకర్ గారు విద్యావంతుడు ఇంజనీరుగా మంచి ఉద్యోగిగా ఉంటూ వ్యసనాలకు బానిసై తల్లి బిడ్డలను చాలా పేద స్థితికి చేర్చారు. కన్నీటి లోయలో ఉండగా పెద్దమ్మ ప్రభువును నమ్మిన విశ్వాసిగా ఉత్తరం ద్వారా సువార్తను తెలిపి మీ సమస్యలకు పరిష్కారం క్రీస్తు అని తెలిపింది. డ్రైవరు మాటను బట్టి క్రీస్తు సువార్త సభలలో రక్షణ పొందారు. కుటుంబం ఆర్థికంగా బలపడింది. నాన్న గారు గణనీయమైన సేవ చేసి మరణించారు. అమ్మ కూడ మరణించింది.

35. **అబ్రహాము వెస్లీ గారు :**

తిరుపతి వెంకటేశ్వర కుటుంబంలో జన్మించాడు. ఏకైక పుత్రునిగా జన్మించాడు. ఆ గ్రామంలో దేవాలయ పూజారిగా పని చేసేవాడు. వారి వేడుకలలో, మరణాలలో పూజలు చేసేవాడు. ఒక సారి భార్యకు ఇంజక్షన్ రియాక్షన్ వల్ల అనారోగ్యం వచ్చింది. ఆసుపత్రిలో ఉండగా క్రైస్తవ విశ్వాసులు ఆమెను దర్శించి ప్రార్థన చేశారు. మొదట నిరాకరించిననూ తరువాత ఆమె ప్రార్థించగా అద్భుతంగా స్వస్థత పొంది క్రీస్తును నమ్మింది. ఆమె ద్వారా భర్త క్రీస్తును నమ్మి క్రీస్తు కొరకు సాక్షులుగా జీవిస్తున్నారు.

36. **యశ్వంత్ గారు : 09901514830**

మధ్య తరగతి కుటుంబంలో సనాతన ఆచారాలు పాటించే పూజారుల వంశంలో జన్మించారు. పితరులు మహారాష్ట్ర ప్రాంతానికి చెందినవారు. తమిళనాడులో స్థిరపడ్డారు. అతి గారాభంగా తల్లిదండ్రులు పెంచారు. క్రైస్తవుల పట్ల

గౌరవముండేది కాదు, వ్యసనాలకు బానిసయ్యాడు. ఇంజనీరింగులో ఫెయిల్ అయ్యాడు. పక్క ఇంటి ఆంటీ క్రైస్తవురాలి సువార్త విని రక్షణ పొందాడు. ప్రార్థన ద్వారా క్రీస్తును నమ్మి వెంబడించాడు. అనుకోని విధంగా విశ్వాసి అయిన భార్య తబితతో వివాహం జరిగింది. బెంగళూరులో స్థిరపడ్డారు, క్రీస్తు ప్రేమలో సాగిపోతున్నారు.

37. **తబితా గారు : 09901514830**

తబితా గారు యశ్వంత్ గారి సతీమణి ఆమె పూజారుల వంశంలో జన్మించారు. నాన్న గారి వ్యసనాల బాధతో తల్లి దు:ఖపడుట చూచి క్రైస్తవ్యాన్ని అసహించుకునేది. అసలు పేరు దుర్గాంబ. ఎన్నో అవమానాలు అనుభవించి దు:ఖపడేవారు. అమ్మ నమ్మిన క్రీస్తు విశ్వాసులు అవసరాలు అక్కరలు తీర్చేవారు. ప్రేమ చూపారు. చర్చికి వెళ్ళి సువార్త విని ప్రార్థించి రక్షణ పొంది యశ్వంత్ గారిని వివాహం చేసుకొని స్థిరపడి క్రీస్తును వెంబడిస్తున్నారు.



మహోన్నతుడు మలచిన విశ్వాస విజేతలు

# డాక్టరు సుందరరావు చప్పిడి గారి జీవిత చరిత్ర

**మనము బ్రదికినను ప్రభువు కోసమే బ్రదుకుచున్నాము, చనిపోయినను ప్రభువు కోసమే చనిపోవుచున్నాము. కాబట్టి మనము బ్రదికినను చనిపోయినను ప్రభువువారమై యున్నాము. రోమా 8:14**

## పరిచయం :

ప్రభువు నామమునకు మహిమ కలుగును గాక.



సుందరరావు గారి ఆకస్మిక మరణము నవంబరు 16వ తేది న్యూజెర్సీలో జె.యఫ్.కె ఆసుపత్రిలో తీవ్ర గుండెపోటు వల్ల 1 గంట వ్యవధిలో ప్రభువు సన్నిధి చేరుకున్నారు. గత 20 సంవత్సరాలుగా కుమార్తె డాక్టర్ బ్యూలా భర్త డాక్టర్ హేమంత్ గారి ఇంట్లో భార్య గ్రేస్ విజయ గారితో కాలం గడిపారు. వారికి ముగ్గురు సంతానం కలిగారు డేవిడ్ రవికుమార్ ఇంజనీరుగా, కుమార్తె బ్యూలా కేన్సరు డాక్టరుగా, కుమారుడు నరాల వైద్యునిగా అమెరికాలో స్థిరపడ్డారు. ముగ్గురు కుటుంబాలు 6 మంది మనుమలు, మనువరాళ్లతో ఆనందంగా గడిపే కృపను పొందారు. విరామ సమయాల్లో విలువైన పుస్తకాలు ఇంగ్లీషులో రచించారు. ప్రతి సంవత్సరం విజయవాడ వెళ్ళి దేవుని పరిచర్య చేసేవారు. గత 8 నెలలుగా నిమోనియా వ్యాధి వల్ల సోడియం లోపించుట వల్ల ఆసుపత్రిలో చేరిన నాటి నుండి శరీరంలో నీరస స్థితి ఆవరించగా కుడి కాలు బాగా క్షీణించి నడువలేని స్థితిలో బాధపడేవారు. ఆ స్థితిని బట్టి దేవుని ప్రార్థించుకునేవారు. ఆ పరిస్థితి వల్ల నీ కట్టడలు నేర్చుకొని శ్రమనొందుట మేలాయెను కీర్తన 119:71 వాగ్దానం నెరవేరుట వల్ల క్రీస్తు సుందరరావు గారికి కనబడి చేతితో కాలును తాకిన అనుభవం పంచుకున్నారు. పరలోకం వెళ్ళాలనే తపనతో జీవించేవారు. ఒక వారం రోజుల ముందు సమాధి పెట్టెలో ఉన్నట్లు కోడలు కవితతో, భార్యతో చెప్పారు. 15వ తేది రాత్రి తన పరిచర్య కొరకు కృతజ్ఞతలు తెలిపాడు చివరి సారిగా గుడ్‌నైట్ అని చెప్పి ఆఖరి వీడ్కోలు పలికారు. 16 ఉదయం అసహనంతో ఉండగా షుగరు చెక్ చేశారు 465 రీడింగు చూసి వెంటనే 911 ఫోన్ చేసి అంబులెన్స్ పిలిచారు. ఒక అరగంటలో



స్పష్టంగా మాట్లాడారు. నేనెవరిని అని కుమార్తె అడుగగా నీవు డాక్టరు బ్యూలా అని డాక్టరుకు పరిచయం చేస్తూ గర్వపడ్డారు. అదే ఆయన ఆఖరి మాట.

మరణమునకు ముందు చనిపోతున్నానా నేను చనిపోతున్నానా అని ప్రశ్నించాడు, డాక్టర్లు లేదు అని ధైర్యం చెప్పారు. కానీ అరగంటలో 5 సార్లు గుండె పోటు తీవ్రమైనందున మరణించారు. గుండెపోటు వల్ల రక్తము నోటి నుండి ముక్కు నుండి కారడం వల్ల తనకు మరణం తెలియని స్థితిలో ప్రశాంతంగా ప్రభువు సన్నిధి చేరారు.

## మరణానికి 15 రోజుల ముందుగా

సుందర్‌రావు గారి మరణం సమీపించింది సిద్ధపడవలెనని చెప్పు అని విజయవాడ కృపానిధి సంఘ సభ్యురాలు విజయలక్ష్మీ (బేబి) గారి ద్వారా ప్రవచనం పొందారు. కుమారుడు హవాయి నుండి వచ్చాడు అంత్య క్రియలకు కుమార్తె కుటుంబంతో పాటు బంధువులు, స్థానికులు వచ్చారు. యు.ఇ.సి.యఫ్ వారు అపార ప్రేమను పంచగా రెండు రోజులు భౌతిక దేహమును చూడడానికి ఉంచారు. స్థానికులు ఆశ్చర్యపడురీతిగా వసతులు కల్పించారు. తరువాత రోజు భూస్థాపన కార్యక్రమం జరిపారు. తమ తండ్రి పట్ల ప్రేమ, గౌరవం చూపారు. ఈ రీతిగా సుందరరావుగారు ప్రభువు సన్నిధి చేరి ఆనందించు చున్నారని దేవుని స్తుతించుచూ కుటుంబీకులు ఆయన లేని లోటు వల్ల దు:ఖపడిననూ క్రైస్తవ నిరీక్షణను బట్టి ప్రభువు చెంతనున్నారని ప్రభువు రాకడలో చూస్తాము అనే నిరీక్షణతో కనిపెట్టుచున్నారు. బంధువర్గం వారికి ఆదరణకై ఆర్తి భల్లా, యు.ఇ.సి.యఫ్ ప్రెసిడెంట్ జాషువాఫణి గారు నిర్వహించిన జూమ్ కార్యక్రమములో అతి వైభవంగా నివాళులర్పించి దేవుని మహిమపరిచారు.

స్థానిక పాస్టరుగారు డాక్టరు రవీంద్ర గారు ఎంతో గంభీరమైన సమాధి కార్యక్రమము నిర్వహించారు. పాస్టరు ప్రేమ్ పాల్ గారు జ్ఞాపకార్ధ కూటములో ప్రార్థన సందేశం అందించి ఆదరించారు. అనేకులు ఆదరణ వాక్యాలు పంపగా ప్రభువు వారిని ఆదరించారు. సుందరరావు గారి కుటుంబ సభ్యులంతా అత్యంత దు:ఖకరమైన విషాద గడియలలో ఓదార్పునిచ్చిన సన్నిహితులందరికీ నిండైన కృతజ్ఞతలు తెలిపారు. వారంతా విలువైన సమయాన్ని వెచ్చించి బాష్ప బిందువులు తుడిచారు. కొన్ని సంవత్సరాలుగా అమెరికాలో నివసించుటను బట్టి సంఘ కార్య కలాపాలలో బిడ్డల ఉద్యోగములలో సన్నిహిత సహచర్యాన్ని బట్టి వారు కనబరచిన

ప్రేమాభిమానాలు వర్ణించలేనివిగా నిలిచాయి. సుందరరావుగారు బాధ్యత గల భర్తగా అతిగా ప్రేమించిన తండ్రిగా ఆరు మందికి తాతగా కనబరచిన ప్రేమను బట్టి అందరు ధన్య జీవిగా ప్రశంశలనందుకున్నారు. నిండు వృద్ధాప్యంలో అకస్మిక మరణమైననూ మరణ బాధ తెలియని రీతిగా ఒకటిన్నర గంటలో మాటలు మాట్లాడుచూ స్పృహతో ప్రభువు చెంత చేరిన గొప్ప కృపను పొంది నేడు పరలోకంలో దేవుని సన్నిధిలో ఆనందిస్తున్నారు.

**సుందరరావు గారి జీవిత సంగ్రహము :**

సుందరరావు గారు జూలై 5వ తేది 1936వ సంవత్సరములో మార్కాపురం సమీప పలునాడు గ్రామమైన మన్యవారిపల్లెలో క్రైస్తవ తల్లిదండ్రులకు జన్మించారు. ముగ్గురు తాతల పెంపకంలో గారాబంగా పెరిగారు. వీరి తాతగారి పేరు దావీదు గారు వారు వ్యవసాయ పనులు చేస్తూ ఎవాంజలిస్టుగా బోధలు చేస్తూ భక్తితో జీవించారు. బాల్యం నుండి వస్త్రధారణలో ప్రత్యేకంగా ఉండేవారు. సుందరరావు గారు ఇస్త్రీ బట్టలు, బూట్లు వేసుకొని హుందాగా ఉండేవారు. త్రిపురాంతకంలో హైస్కూలు, నర్సారావు పేటలో ఇంటరు పూర్తి చేసి గుంటూరు ఎ.సి. కాలేజిలో బి.ఎ. ఇంగ్లీషు పూర్తి చేసి యం.ఎ సాగర్ యూనివర్సిటీలో పూర్తి చేసుకున్నారు. నర్సారావు పేటలోనే ఇంగ్లీషు లెక్చరరుగా ఉద్యోగం చేయడం ప్రారంభించారు. వారి ప్రత్యేక గంభీర స్వభావం విద్యార్థుల పట్ల క్రమశిక్షణ నిర్వహించు తీరును బట్టి ఒక లెక్చరరు సుందరం గారు విజయవాడలో కె.బి.యన్ కాలేజి ప్రిన్సిపాల్‌గా రాగా విజయవాడకు లెక్చరరుగా పని చేయుటకు ఎన్నుకున్నారు. మిత భాషి గనుక క్రమ పద్ధతిలో నుండు తీరు తన బిడ్డలతో ప్రగతి సాధించు అవకాశం కల్గించింది.

**వివాహము, సంతానము :** విజయవాడ లయోలా కాలేజిలో ఒక్క సంవత్సరము లెక్చరరుగా పని చేసారు. గానీ 35 సంవత్సరాలు కె.బి.యన్ కాలేజిలో ప్రతిభ గల లెక్చరరుగా గుర్తింపు పొందారు. 1968 మే 29వ తేది వివాహం జరుగుట దేవుని చిత్తమైనందున వారి నివాసము స్థానికంగా విజయవాడ సెయింట్ ఆంథోని స్కూలు లెక్కల టీచరుగా పని చేయు గ్రేస్ విజయగారిని వివాహం చేసుకున్న కొద్ది సంవత్సరాలకు స్వంత ఇల్లు సంపాదించుకొని ముగ్గురు బిడ్డలకు తల్లిదండ్రులయ్యారు. అంచెలంచెలుగా వారు ఆర్థికంగా, భౌతికంగా ఆధ్యాత్మికంగా ప్రగతి సాధించి అనేకుల మధ్య గుర్తింపు పొందారు. తల్లిదండ్రుల బాధ్యత వహించి అన్నయ్యకు చేయూతనిచ్చి వారి ఆస్తిని కాపాడారు తోబుట్టువులకు అండగా నిలిచారు. అన్నయ్య, అమ్మ నాన్న వృద్ధాప్యంలో మరణ సమయంలో అంత్యక్రియలు ఘనంగా నిర్వహించి బాధ్యత



భారాలతో ప్రేమానురాగాలు పంచారు. మంచి తోబుట్టువుగా నిలిచారు. వీరి సంతానమైన డేవిడ్ రవి కుమార్ బ్యూలా విజయ సుందరి సామ్యూల్ కిరణ్, ముగ్గురూ అధిక తలాంతులు గలవారై విధ్యాభ్యాసంలో రాణించగా రవి ఇంజనీరుగా పూణేలో చదివాడు, బ్యూలా హైదరాబాద్ ఉస్మానీయాలో డాక్టరు పూర్తి చేసుకున్నది. సామేల్ కిరణ్ సి.యం.సి వెల్లూరులో డాక్టరుగా ఒక సబ్జెక్టులో గోల్డ్ మెడల్ పొందాడు. పెద్దకుమారుడు గిటారు వాయించేవాడు. రవి బంధువుల మన్ననలు పొంది ఉదార స్వభావం గలవాడు దేవుడు దీవెనలతో ముగ్గురు అమెరికాలో ఉద్యోగం పొందగా గొప్పగా స్థిరపడి ఉద్యోగ నిర్వహణలో ఊహించని రీతిగా ప్రతిభ, ప్రగతి సాధించారు. కుమార్తె బ్యూలా వివాహము సిటిజన్‌గా తోబుట్టువులతో అమెరికాలో ఉన్న డాక్టరు హేమంత్ గారితో జరిగింది. వారి వివాహం ద్వారా పెద్దకుమారుడు, అందరికి అమెరికాలో ప్రవేశం దొరికింది.

చిన్న కుమారుడు స్వయంగా ప్రయత్నించి అమెరికా చేరి అనేక రకాల కోర్సులు చేసి బ్రైయిన్ సర్జరీ చేయసాగాడు. బ్యూలా క్యాన్సరు బ్లడ్ విభాగంలో ప్రత్యేక కోర్సులు చదివి విలువైన డాక్టరుగా రాణిస్తుంది. పెద్ద కుమారుడు ఇంజనీరుగా ఉండి మంచి కుటుంబీకురాలు కవితతో వివాహం జరిగింది. ఇద్దరు బిడ్డలు కలిగారు ప్రణయ్ ఫిలిఫ్, ప్రకేత్ పాల్ పేర్లు పెట్టారు. పెద్ద బాబు డేవిడ్ రవి అనుకోని రీతిగా ప్రమాదంలో అకాల మరణం వల్ల తల్లిదండ్రులను, తోబుట్టువులను 2010 సెప్టెంబరు 4వ తేది దు:ఖసాగరంలో ముంచాడు. దీనులుగా దేవుని ఆశ్రయించు పరిస్థితి కలిగింది. భార్య బిడ్డలు న్యూజెర్సీలో స్థిరపడుట దేవుని కృప. కూతురు బ్యూల హేమంత్‌లకు సొనాలి, సోహన్ నేడు డాక్టరు కోర్సులో ఉన్నారు. చిన్న కుమారుడు సతీమణీ లెస్లి అమెరికా వనిత వారిద్దరి కోరిక మేరకు వివాహంతో జతపర్చబడ్డారు. ఇద్దరు పాపలతో దేవుడు దీవించారు. హవాయి అమెరికాలో ఇస్టెల్లా, నటాలీతో ఆనందంగా జీవిస్తున్నారు. మనుమలు మనుమరాండ్రు తాతకు ప్రియమైనవారు గనుక ప్రత్యేక ప్రేమను పొందగలిగారు. వారితో చాలా ఆనందంగా గడిపేవారు. సుందరరావు గారి క్రమశిక్షణ విధానము సతీమణీ దైవ ప్రీతి, పాపభీతీ సంఘ నీతిని బట్టి వారి సంతానము దీవించబడుట అనేకులు గమనించి ప్రశంసించారు. సుందరరావు గారి తోబుట్టువులైన మార్తక్క చెల్లెల్లు భారతి, వర్జీలియా, సువర్ణ, హేమలత, అన్న జేసు విజయరావు గారి పట్ల చాలా ప్రేమ భావంతో ఉండి సన్నిహితంగా ఉండేవారు.

**సాంఘీక ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పరిచయం :**

సుందరరావు గారికి కొద్ది మంది స్నేహితులుండేవారు. వారితో ఆయన తన

మనసులోని మాటలు చెప్పుకునేవారు. భార్య గ్రేస్ విజయ గారి బంధువులతో కూడా అతి ప్రేమతో మెలిగేవారు. తక్కువగా మాట్లాడినా అన్ని వేడుకలలో పాల్గొనేవారు. తోట పని పట్ల ఆసక్తి ఉండేది. విజయవాడ స్వంత ఇంటిలో పూల మొక్కలు పెంచి ఆనందించేవారు. అమెరికాలో కూరగాయలు, గోంగూర పెంచేవారు. అమెరికాలో యు.ఇ.సి.యఫ్ సంఘ సభ్యులతో, తత్సంబంధాలుండేవి. వేడుకలకు, పిక్‌నిక్‌లకు, రిట్రీట్లకు క్రమంగా హాజరవుతూ ఆనందించేవారు. కాలేజి రోజుల్లో టెన్నిస్ బాగా ఆడేవారు. ఆటలంటే చాలా ప్రీతి. టీవిలో చూసి ఆనందించేవారు.

2000 సంవత్సరంలో కుమార్తెకు మొదటి బిడ్డ సొనాలి పుట్టిన సమయంలో భార్యతో అమెరికా ప్రవేశం తరువాత గ్రీన్‌కార్డు సిటిజన్‌షిప్ ద్వారా స్థిరపడిపోయారు. ఆ ప్రాంతంలో కాలం గుడుపుట చాలా దుర్భరంగా ఉండగా గ్రేస్ విజయగారు 60వ యేట సుందరరావు గారు 70వ యేట పుస్తక రచనలలో సంపూర్ణంగా నిమగ్నమయ్యారు. 11 విలువైన పుస్తకాలు రచించారు. 2010లో యెరూషలేము యాత్ర, ప్రకటన గ్రంథంలో 7 సంఘాల దర్శనముల గురించి పుస్తక రచన చేసారు. ఆ పుస్తక రచన వైభవం బట్టి డాక్టరుగా, పాస్టరుగా అభిషేకం పొందారు. పుస్తక రచన ఆయనకు గొప్ప పేరును తెచ్చిపెట్టింది. స్వంత గ్రామము తర్లుపాడు దగ్గర మన్య వారి పల్లెలో చక్కని చర్చి నిర్మాణము చేశారు. చదివిన హాస్టలు కొరకు రెండు నూతన గదులు స్కూలు ప్రహరి గోడకు డొనేషన్ ఇచ్చి బహుగా సన్మానాలు పొందారు.

విజయవాడ సమీపంలో గోసవీడులో ఒక సంఘం నిర్మించారు. పల్లెటూరు ప్రజలకు సేవ చేసేవారు. బట్టలు ఇవ్వడం, భోజనాలు పెట్టించి ఆనందించేవారు. పుస్తక రచనలో దేవుని పట్ల తపన అర్థమయ్యేది. పేదల పరిచర్య ప్రజల పట్ల ప్రేమ ఆదరణ కనిపించేది. అనేక ప్రాంతాలలో ప్రజలు, బంధువులు, స్నేహితులు ఆయన మృతి పట్ల ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తపరిచారు. అమెరికాలో అంత్య క్రియలు ఘనంగా జరిగాయి. అనేకులు జూమ్ ద్వారా వీక్షించారు. దేవుని సన్నిధిలో సమస్య, బాధలకు దూరమై ఆనందించుట ద్వారా ఆత్మకు శాంతి కలుగును గాక. ఆమెన్.



# A LIFE SKETCH OF
# DR. TSAPPIDI SUNDAR RAO

**Romans 14:8 "For if we live, we live to the Lord, and if we die, we die to the Lord. So then, whether we live or whether we die, we are the Lord's."**



We the family of Dr. Tsappidi Sundara Rao, are extremely grateful to all of you for taking the time to support us through this difficult period. Your presence today is highly valued and is proof of the Loving relationship that each of you shared with our family throughout these years. Though we are grieved by the sudden passing of our beloved Dr. Sundarao Tsappidi, ( a supportive husband, devoted dad and loving tatha ) we do rejoice in Hope that he is now enjoying in the presence of his Maker. And we take comfort in the fact that some day we would all meet him and praise God together as one family in Christ.

Dr. Tsappidi Sundara Rao was born on 5th July 1936 in a village called Manyamvaripalli near Markapur Taluk, Andhra Pradesh. His grandfather Tsappidi Daniel was the only Christian in that village and His father Mr. Tsappidi. Philips dedicated himself to the service of God as an Evangelist. Hailing from a humble home of evangelists, Sundarao Garu was one the most loved among his family members. No matter what the financial difficulties, his family always ensured that he was very well taken care of and made sure that he was always showered with the most expensive clothing. In those days he was known to be the one of the best dressed and probably the only one who wore a tie to his college. That habit continued with him all his life as his dignified presence was very striking wherever he went. His distinguished personality was not only defined by his dressing sense, but from a very early age, Sundara Rao Garu always strived to work towards achieving excellence in everything he did. Be it something as small as keeping his things organized to shining in his studies, he was always a class apart. This reflection of his personality , is very evident both in his children as well as his grandkids. A man of few words, but one with an Ocean of Knowledge, Sundaraogaru, was always respected for his love for discipline and his quest for learning.

He completed his Elementary Schooling at Tarlupadu Lutheran Mission School High School at Markapur. Did his Intermediate at SSN College, Narasaraopeta and thereafter secured his B.A. Degree at A.C. College, Guntur and M.A. with English Literature at Saugar University, Madhya Pradesh. Having completed his studies, he joined as a Lecturer in Cuttack, Orissa state but could not continue there due to health issues. He returned and joined at Layola College, Vijayawada. Later he worked at SSN College, Narasaraopeta and finally came back to Vijayawada to KBN College and finally retired in the year 1994.

Married on 29th May 1968, Dr. Ts. Sundararao and his wife & companion for 52 years , Mrs. Grace Vijaya Ganta were blessed with a beautiful married life together and were able to experience God's faithfulness, as they grew from strength to strength. The mighty bestowed upon them, the rare privilege of celebrating their Golden Jubilee together as a married couple. Their marriage was not just a blessing to themselves, but also great support to their family and community. Together they shouldered the responsibility of settling his siblings and made sure that each of them was successful in the respective career paths chosen. God blessed them with three intelligent, and uniquely talented children. Their first born Mr. Tsappidi David Ravi, An Engineer by profession was a gifted man of many talents and his unique hand at music was admired by all. The second born , Dr. Beaula, An Oncologist is a perfect combination of the academic excellence of her father and the enterprising nature of her mother. Their youngest son Dr. Tsappidi Samuel, a Neuro Surgeon has achieved many laurels, because of his hardwork and thirst for knowledge. As a father, Sundarao Garu was a strict disciplinarian but extremely dedicated and devoted towards the upbringing of his children. He was always very proud of their achievements, and never lost an opportunity to share about the many achievements of his wonderful children. Their home at Vijayawada, was a beautiful abode, adorned with greenery and tastefully decorated, reflecting the beautiful people who resided in it. To relatives and friends it was a lovely place of prayer, hospitality and love.

Post his retirement in the year 2000, both Dr. Sundara Rao and his wife Mrs. Grace Vijaya entered the United States of America, to welcome their first grandchild, Sonali Sheeba. And here began a new phase of their life. As grandparents they were extremely devoted towards the nurturing and growth of their grandkids. As a grandfather, Sundarao garu was very protective of all his grandkids and shared in their joys and sorrows as a friend would.



As members of the UECF church, Sundar Rao Garu and his wife always took initiative as elders and used their knowledge and experience to encourage others in their walk with the Lord. At the age of 70 he had a unique encounter with the Lord in a dream and this opened a new avenue in his life through which he served God. Further to his visit to the Holy Land, he was amazed to see the many places mentioned in the Holy Bible, and after a lot of prayer, began his journey as an author in Biblical History.

These are the Names of the 10 Books authored & published by Dr. Tsappidi Sundarao 1. The legacy of God's people. 2. Quest for the living God. 3. Offsprings of the Tabernacle 4. The Mysteries of Mysterious God 5. Shoots of Jerusalem 6. The Everlasting Kingdom of God 7. Unveiled Mysteries of Qurman 8. The Redemption Plan of God 9. Jewish History 10. Jerusalem - City of Peace

**His first book:** 'The legacy of God's people', was recognized by The Bible University of Bethlehem, who awarded him with the title of Reverend and Doctor.

Dr. Sundarao's ministry was extended further to the service of the poor. Every year both he and his wife regularly visited India and ensured that they invested their time in the planting of churches, supply of essentials to the needy and many other such projects. During one such mission trip, they had the privilege of visiting his native hometown in Tarlupadu. It was during this trip, that everyone who encountered him, were pleasantly surprised to see a man of such great stature and wealth, openly accepting his humble beginnings and going around meeting his old friends. An eminent educationist, Dr. Sundara Rao was greatly known for his respectable demeanor, his love for community, his humility and his quest to learn about God. As promised, God guided him and used him mightily in His service. After having served the Lord tirelessly even till his old age, Mr. Sundar Rao, breathed his last on November 16, 2020 in New Jersey, USA. He leaves behind a beautiful legacy of a family , that is fully committed to the service of the church and community and will always be remembered for his generous spirit and a passion for mentoring that touched many people.

**He is survived by his wife - Mrs. Grace Viaya Ganta, daughter - Dr. Beaulah Koduri, Son - Dr. Samuel Tsappidi, His Son in Law - Dr. Hemant Koduri, His daughters-in-law Mrs. Kavitha Rao and Dr. Leslie, Grandkids - Sonali, Pranay, Sohan, Praket, Natalie & Grace.**

# డాక్టరు సుందరరావు గారితో నా జీవిత యాత్ర

**ప్రభువా, తరతరములనుండి మాకు నివాసస్థలము నీవే. పర్వతములు పుట్టకమునుపు భూమిని లోకమును నీవు పుట్టింపకమునుపు యుగయుగములు నీవే దేవుడవు నీవు మనుష్యులను మంటికి మార్చుచున్నావు నరులారా, తిరిగి రండని నీవు సెలవిచ్చుచున్నావు. కీర్తన 90:1-3**

ప్రభువు నామమునకు సదా స్తుతి కలుగును గాక.

దేవుని ఉచిత కృపలో భక్తి గల తల్లిదండ్రులైన గంటా జాన్ గారు, సంతోషమ్మ గార్లకు తొమ్మిది మంది సంతానములో ఐదవ సంతానముగా జన్మించగా కృప విజయము వారికి ఆవరించగా గ్రేస్ విజయ అని పేరు పెట్టి ఉచిత కృప, విజయపరంపరలు నాకు దేవుడు అనుగ్రహించారు. బియస్సి, బియడ్ చదివి లెక్కల టీచరుగా బాధ్యతగా సెయింట్ ఆంథోని హైస్కూల్‌లో 35 సుధీర్ఘ సంవత్సరాలు ఉద్యోగం చేసి తృప్తి పొందాను. నా 22వ యేట మా పెద్దన్నయ్య పీటర్ సింగ్ గారు వదిన ఎల్సి గారు నాకు వివాహం చేయుటకు తెలిసిన వారి ద్వారా స్థానిక



కెబియన్ కాలేజిలో ఇంగ్లీష్ లెక్చరరుగా పని చేయు సుందర రావు గారితో వివాహ ప్రయత్నాలు చేయగా అమ్మ నాన్న తోబుట్టువుల సమ్మతితో మే 1968వ సంవత్సరము 29వ తేది వివాహంతో నా వివాహ జీవితం ఆరంభమయింది.

మా అత్తగారు మామగారు మంచి క్రైస్తవులు 6 మంది సంతతి కల్గి ఎవాంజలిస్టుగా మార్కాపురం సమీపంలో కొన్ని గ్రామాలు తిరిగి ఉద్యోగం చేస్తూ అందరినీ విద్యావంతులను చేసిన సమర్థులు. సామాన్య జీవితం జీవిస్తూ జీవితంలో జాగ్రత్తలు తెలుసుకోగలిగిన నా భర్త అతి శ్రద్ధతో ఉద్యోగ ధర్మం ఇంటి బాధ్యతలు అతి నైపుణ్యముతో చక్కబెట్టెవారు. ప్రైవేటు చెప్పి డబ్బు కూడబెట్టి పిల్లల విద్యకై అతి జాగ్రత్త వహించిన ప్రతిభను బట్టి నేను దేవుని స్తుతించగలను. స్థానిక లూథరన్ చర్చి వాస్తవ్యులుగా బాధ్యత గల సంఘ సభ్యునిగా కొంత కాలము ట్రెజరర్‌గా పని చేసి కొంత నిలువ చూపించి గుర్తింపు పొందారు. క్రమ పద్ధతిలో జీవించే బిడ్డలు లోబడి తెలివి గలవారై పెద్దబాబు ఇంజనీరుగా, బ్యూలా కుమార్తె డాక్టరుగా చిన్న



బాబు సి.యం.సిలో డాక్టరుగా విద్యలో రాణించారు. ఉన్నత ఉద్యోగాలు మంచి వివాహాలు అనుభవాలలో నా భర్త నిర్ణయము కార్యానుభవాల్లో ఖర్చులతో అతి జ్ఞానంతో నడిపించారు. అన్నయ్యగారైన విజయరావు గారి జీవితానికి మంచి బలమునిచ్చే సలహాలతో కుటుంబంలో బిడ్డలిద్దరికీ ఆస్తి కాపాడుటలో ప్రయాసపడ్డారు. తోబుట్టువులైన భారతి, వర్జీలియా హేమలత కుటుంబ జీవితాలకు తగిన సమయోచిత ప్రేమ సహకారం బాధ్యతలు స్వీకరించారు. భార్యగా నేను దైవ భక్తితో బంధువులను పరామర్శించుటలో అత్యాసక్తితో నా భర్తకు సాటియైన సహకారిగా చేయుతనిచ్చారు. నాటికి నేటికి మా పట్ల మా బిడ్డల పట్ల పుట్టింటివారు మెట్టింటివారు అతి ఆప్యాయతలు చూపు బంధాన్ని కాపాడు కోగలిగాము. అన్నయ్య తల్లిదండ్రులు అంత్య క్రియలు నిర్వహించారు. నా భర్తకు పరిమితంగానే స్నేహితులుండేవారు. ఇల్లు విడిచి క్లబ్‌లలో స్నేహితులతో వ్యర్థ ప్రసంగాలు చేసేవారు కాదు. ఇంటి వద్ద ఉంటూ పిల్లల నడత కనిపెట్టుకొని చూస్తూ ఆస్తిని కాపాడుతూ లోలోపల దైవ ధ్యానం చేస్తూ ప్రశాంతంగా జీవితాన్ని గడిపి పిల్లల ప్రగతి చూసి ఆనందించేవారు.

నా భర్తకు 42వ యేట డయబెటిస్ వ్యాధి ఆరంభమై 84వ సంవత్సరం వరకు ఓపికతో సహించారు. గత 4 సంవత్సరాలుగా కుడి కాలు మోకాళ్ళ నొప్పుల వల్ల బాధపడచుండగా అమెరికాలో ఉత్తమ డాక్టర్ల దగ్గర కూతురు అల్లుడు వైద్యం చేయించారు. కానీ విఫలమై కిందపడి నడక కరువై దిగాలుగా గడుపుట చాలా బాధపర్చేది. 20 సంవత్సరాలుగా మేము పాప వివాహం తరువాత అమెరికాలో ఉండే ఆధిక్యత పెద్దకుమారుని కుటుంబానికి, చదువు కొరకు చిన్నబాబు అమెరికా ప్రవేశం వల్ల పూర్తిగా ముగ్గురు బిడ్డలతో ఎంతో ఆనందంగా ఆమెరికాలో కాలం గడిపాము. పెద్దబాబు రవి అకాల మరణం నా భర్తకు నాకు తీరని గాయమై నాటి నుండి నేటికి బాధను మిగిల్చింది. మరణమైనా, హింసయైనా క్రీస్తు ప్రేమ నుండి ఎడబాయదు అనే వాక్య భాగం స్వతంత్రించుకొని క్రీస్తు ప్రేమలో ఆదరణ ఊరటతో శేష జీవితాన్ని నిబ్బరంగా మంచి క్రైస్తవ సహవాస చర్యంలో యు.ఇ.సి.యఫ్ వారి ఆప్యాయతతో భక్తి గల సహవాసంలో నిలిచాము.

అమెరికాలో జీవిస్తున్న స్వకీయుల అండ దండలు స్నేహితుల ప్రేమాభి మానాలతో బిడ్డల ప్రేమగల ఆలనా పాలనా శక్తితో దివ్యంగా కొనసాగిన జీవిత

యాత్రలో దేవుడు మాతో ప్రతి క్షణం తోడుగా ఉండేవారు. మంచి ప్రార్థనా సెల్ సభ్యుల సహవాసంలో ఆత్మీయంగా గొప్ప మేలులు పొందాము. క్రమమైన భక్తి గల సహవాసంలో ఆత్మీయంగా క్రమంగా ఎదిగాము. పుస్తక రచనల ద్వారా ఇద్దరము విరామ సమయాన్ని సద్వినియోగం చేసుకున్నాము. బైబిలు ధ్యానం ఎక్కువగా చేయగల ఓర్పు నేర్పు వల్ల ఎందరో భక్తుల పరిచయాలు సన్మానాలు గుర్తింపు ప్రభువు ఇచ్చారు. స్వయంగా నా భర్త బాల్యంలో గడిపిన ప్రాంతాలు తర్లుపాడు సమీపాన గ్రామాలు దర్శించి స్వచ్ఛంధ సేవా కార్యక్రమాలు తలపెట్టారు. ఆయన చదివిన హాస్టలులో రెండు గదులు నిర్మించుటకు డబ్బులిచ్చి ఋణం తీర్చుకున్నారు. స్కూలు కాంపౌండ్ గోడ కొరకు సొమ్ము అందించి సంతోషపెట్టారు.

నా భర్త స్వగ్రామము దర్శించాము. పెద్దబాబు రవి పేరున మంచి సంఘం నిర్మించి ఇంటి పేరున ఉన్న బంధువులు హిందువులుగా జీవించుట చూచి కన్నీటితో ప్రార్థన చేశారు. వారిని ప్రోత్సహించి ఒక పాస్టరును సిద్ధపరచి వారు ఆత్మీయంగా స్థిరపడుటకు దేవుని మనసుతో రక్షణ భారం చూపారు. 11 సంవత్సరాల క్రితం పవిత్ర దేశాల సందర్శన తరువాత ఆ వివరాలతో వ్రాసిన పుస్తకము ఆయనకు డాక్టరేట్ డిగ్రీ పాస్టరుగా అభిషేకం పొందు ధన్యత నిచ్చింది. ఎంతో ఆనందించే కృప పొందారు. గత 8 నెలలుగా నిమోనియా, సోడియం లోటు, శరీరంలో నీరసం కలిగి పడిపోయి నిస్సహాయ స్థితిలో దేవుని వైపు చూచారు. నాకీ అసహాయ స్థితి ఏమి అని రోదించేవారు. మనసులో దాగిన బలహీనతల కొరకు క్షమాపణ కోరుకోగలిగారు.

కుమార్తె అల్లుడు ఎంతో ఖరీదు గల వసతులు ఏర్పరచి కొన్ని సార్లు జారెడు కుర్చీలో మోస్తూ సహకరించి గొప్ప ప్రేమ చూపిన ధన్యత పొందుట దేవుని ప్రేమ కార్యంగా స్తుతిస్తాను. ఆయన మరణమునకు ముందు దేవుడు గొప్ప సంఘటనలు చూపారు. క్రీస్తు అంగీకరించిన మరణము అని సమ్మతి పొందాము. నేను గతంలో ఏర్పరచిన కృపానిధి సంఘ సభ్యులము నలుగురం విశ్వాసులము శనివారం రాత్రి కలిసి ప్రార్థించే వేళలో 15 రోజుల ముందుగా ఒక విశ్వాసికి "మాస్టరు గారు మరణించుటకు సమయం ఆసన్నమయింది సిద్ధపడమని తెలుపు" అన్నారు. నేను నమ్మలేదు కానీ ఒక సంవత్సరం బ్రతకాలని ప్రార్థించాను. ఆమె ప్రవచనం నెరవేరింది.



బెంగళూరులో ఉన్న డాక్టరు గారు శాంతిశ్రీతో ప్రభువు 8 రోజులు మా ఇద్దరి కోసం ప్రార్థించమన్నారట సరిగ్గా 8వ రోజు నా భర్త మరణం ఆసన్నమయింది. ప్రార్థన కోరి నెరవేర్చారు.

మూడవదిగా 10 రోజుల ముందు మరణము సంభవించుననగా క్రీస్తు నా భర్తకు దర్శనములో కనిపించారని చాలా ఆనందంగా నాకు చెప్పగా ఏమైనా చెప్పారా అని ప్రశ్నించగా "దేవుడు నా కాలిని తాకారు మౌనంగా ఉన్నారని తెలిపారు. ఈ సారి ప్రార్థన చేసి దేవుని మాట్లాడమని కోరాను. రోజు ప్రార్థనలో గడుపగా నా భర్త పవిత్రుడయ్యారు. నవంబరు నెల 15వ తేది ఆదివారం రాత్రి చాలా ఆనందంగా గడిపారు. నేను ఆయనకు సహాయం చేయగా చాలా తృప్తిగా థాంక్యూ అని రెండు సార్లు చెప్పారు. గతంలో ఏనాడు చెప్పలేదు. ఆ తరువాత గుడ్‌నైట్ అన్నారు. అది నాకు వింతగా తోచింది. నా జీవితానికి సరిపడిన మంచి జ్ఞాపకం నాకందించారు. 16వ తేది సోమవారం 8 గంటలకు లేచినపుడు చాలా అసహనంతో చేయి కదిలించగా నేను చెయి పట్టుకొనగా గట్టిగా నొక్కారు. అది మరణానికి ముందు జరిగిన అనుభవం. డయబెటిస్ 465 చూపగా వెంటనే నా కుమార్తె అంబులెన్సు పిలిపించి వారు పలుకరిస్తే మంచి జవాబు జ్ఞానంతో అవగాహనతో మాట్లాడారు. మూడు మాటలు పలికారు. నా కుమార్తె అల్లుడు నేను ఉండగా నేనెవర్ని ప్రశ్నించగా నీవు బ్యూలావు అని గుర్తు పట్టారు. డాక్టరు వచ్చినపుడు ఈమె నాకుమార్తె బ్యూలా డాక్టరు అని ఇంగ్లీషులో పరిచయం చేసారు. మూడవ మాటగా నేను మరణిస్తానా? అని ప్రశ్నించారు అదే చివరి మాటగా రక్తం నోటిలో నుండి, ముక్కులో నుండి కారగా పల్స్ కోల్పోయారు. ఏదో విధంగా పల్స్ తిరిగి రప్పించే ప్రయత్నం చేయగా ఆసుపత్రికి తరలించగా శాశ్వతంగా పల్స్ కోల్పోయారు. గంట వ్యవధిలో మరణం తెలియని రీతిగా ప్రశాంతంగా ప్రభువు సన్నిధి చేరు గొప్ప అనుభవం పొందారు. తాను కోరిన పరలోకం ప్రశాంతంగా పయనించగలిగారు.

నా పెద్ద కుమారుని భార్య కవిత నాతో ఉండి ఎంతో ఆదరించింది. చిన్నబాబు వెంటనే తరలివచ్చి కుమార్తె అల్లుడితో సంప్రదిస్తూ ఘనమైన అంత్య క్రియలు నిర్వహించు ధన్యతనిచ్చారు. మేము వెళ్తున్న సంఘం యు.ఇ.సి.యఫ్ ప్రెసిడెంట్ జాషువ ఫణి నా కుమారుని స్థానంలో గొప్ప సాక్ష్యం రాసి అనేకులకు అందించారు. స్థానిక

పాస్టరు డాక్టరు రవీంద్ర గారి ఆధ్వర్యాన అనేక మంది సభ్యులు, బంధువులు, స్నేహితుల సమక్షంలో ఘనంగా నివాళులర్పించగా మంచిగా ముగిసింది. తోబుట్టువుల బృందమంతా నా భర్త చెల్లి కుటుంబీకులు చాలా ఆదరించారు. నా చెల్లి సుస్సి కుమార్తె ఆర్తి తన ప్రతిభతో జూమ్ ప్రోగ్రాము నిర్వహించి గొప్ప ఆదరణ కలిగించారు.

ఒక వారం ముందు నా కోడలు కవితతో చెప్పిన మాటను బట్టి ఎలా ఉన్నారు అంకుల్ అని ప్రశ్నించగా తెల్లని పెట్టెలో ఉన్నాను. పైన తెల్లగా ఉంది. వెంటనే గ్రేసమ్మ కేక వేసి పిలిచింది వెంటనే లేచానన్నారు. హాయిగా నవ్వారు చివరిసారిగా తన సమాధిని చూచారు. నేను మేల్కొల్పిన అనుభవం క్రీస్తుతో లేస్తానన్న అనుభవం చెప్పారని నేను నమ్మాను. అట్టి అద్భుత పరిపూర్ణ జీవితం జీవించిన నా భర్త ధన్యుడు. ప్రభువునందు నిద్రించు ధన్యత పొందారు.

నీతిమంతుని జ్ఞాపకం చేసుకొనుట ఆశీర్వాదకరం. ఆమెన్. హల్లెలూయ



# 1. గొప్ప కుటుంబం ఉన్నత విద్యనిచ్చి బాల్యంలో గర్భంలో ఉండగా పేరుపెట్టి పిలిచి నేడు ఆత్మల జాలరిగా నిలిపారు

**డా॥ ఆషేర్ ఆంధ్రు గారు, హైదరాబాదు**

**పరలోకమందు దేవుని ఆలయము తెరువబడగా దేవుని నిబంధన మందసము ఆయన ఆలయములో కనబడెను. ప్రకటన 11:19**

**పరిచయం:**



ప్రభువు నందు మీకు శుభములు. ప్రభువు నన్ను రక్షించిన నాటి నుండి నేటి వరకు ఆశ్చర్య కార్యాలు అద్భుతములు చేసిన క్రీస్తు ప్రేమను సాక్ష్యముగా వివరించుటకు ఆశిస్తున్నాను. నా పేరు ఆషేర్ ఆంధ్రూ, మా తల్లిదండ్రులు ఆంధ్రు గారు. తల్లి డాక్టర్ ఎలీషెబగారు. వారిద్దరు దేవుని సేవకులు. నేను రెండవ సంతానముగా జన్మించాను. నా జన్మవిధానం, నా విద్యాభ్యాసం, నా పరిచర్య గురించి కొన్ని విషయాలు వివరిస్తాను. మా తల్లిదండ్రులు హైందవ కుటుంబం నుండి సనాతన ఆచారాలు ఆచరించు కుటుంబం నుండి వచ్చినవారు. ఒకనాడు దైవజనుల సువార్తకు స్పందించి రక్షణ పొంది దైవసేవకు సమర్పించుకున్నారు. అమ్మ డాక్టరుగా పని చేసేవారు. హెబ్రోను సహవాసంలో సేవ చేసినారు. అనేకులకు సుపరిచితులు. తల్లిదండ్రులు హెబ్రోనులో చాలాకాలంగా ఘనమైన సేవలందించారు. 120కి పైగా సంఘాలు స్థాపించి నడిపిస్తున్నారు. దైవసేవ కొరకు ప్రయాసపడ్డారు.

**బాల్యం:**

భక్తిగల దైవజనుల కుటుంబంలో జన్మించుట ద్వారా నేను ధన్యుడనని తలంచి అది గొప్ప భాగ్యంగా భావిస్తాను. నేను పుట్టకముందే నాన్నగారితో దేవుడు ఒక మగ బిడ్డను ఇస్తానని, ఆ బిడ్డకు ఆషేర్ అని పేరు పెట్టమని, అతడు దేవుని సేవ చేస్తాడని స్పష్టంగా తెలిపారు. మా అమ్మ ఆ మాటలకు నిర్ఘాంత పోయింది. ఎందుకనగా ప్రెగ్నెన్సీ నిలబడే పరిస్థితి లేకుండెను. అయితే దేవుడు తన వాగ్దానం ప్రకారము

ప్రెగ్నెన్సీని నిలబెట్టాడు. దేవుడు మగబిడ్డ అని పేరు కూడ చెప్పాడు. బైబిలులో సంసోను, యోహాను, యేసుప్రభువు విషయంలో ఈ విధంగానే జరిగింది. ఆశ్చర్యము కలిగించే విషయమని గుర్తించగలరు. నేను గర్భములో ఉండగా ప్రతి సంవత్సరం లాగానే డిసెంబరు 31వ తేదీన నా తల్లి నా కొరకై ఏ వాగ్దానం ఇస్తారో అని కనిపెట్టింది. దేవుడు వాగ్దానమిచ్చి నెరవేర్చువాడు.

ఆయన – నిశ్చయముగా నేను నీకు తోడై యుందును, నేను నిన్ను పంపితిననుటకు ఇది నీకు సూచన. నీవు ఆ ప్రజలను ఐగుప్తులో నుండి తోడుకొని వచ్చిన తరువాత మీరు ఈ పర్వతము మీద దేవుని సేవించెదరనెను. నిర్గమ 3:12.

నా గురించి నాన్న చెప్పిన విధంగా వాగ్దానం ఇచ్చాడు. ఆనందముతో నా తల్లి ప్రభువును స్తుతించారు. పర్వతముల మీద సేవించెదరు అనే వాగ్దానం మోషేకు 80 సంవత్సరాలపుడు మండుచున్న పొదలో బయలుపర్చగా మోషే నత్తివాడనని సాకులు చెప్పి తప్పించుకోవాలనుకున్నాడు. దేవా నీ పేరు ఏమని చెప్పాలని వినయంగా అడిగాడు. అందుకు దేవుడు నేను ఉన్నవాడను, అనువాడను అని చెప్పాడు.

మోషేతో చెప్పిన వాగ్దానం ప్రకారం నీవు వచ్చి నన్ను సేవించి ఐగుప్తులో నా ప్రజలు బానిసలుగా ఉన్నారు వారిని విడిపించి తీసుకొని రావాలి అని అభయమిస్తారు. ఆయనను పర్వతము మీద సేవించాలని చెప్పగా స్థలము నిశ్చయమైంది. మా నాన్నగారికి దేవుడు చెప్పిన పేరు చాలామందికి పరిచయం కాకపోవచ్చు.

ఆషేరు నొద్ద శ్రేష్టమైన ఆహారము కలదు. రాజులకు తగిన మధుర పదార్ధములను అతడిచ్చును. ఆది 49:20.

ఆ రోజుల్లో స్కానింగు చేసే యంత్రాలు ఎక్కువగా లేవు. పుట్టకమునుపే నా పేరు పెట్టబడింది. అనేకమంది దైవజనులు విశ్వాసుల పరిసరాల్లో నేను పెరిగాను. నేను జూన్ 29వ తేది జన్మించాను. మా ఇల్లు, మందిరము ఒకే కంపౌండులో ఉండడం వల్ల ఉదయాన్నే కుటుంబ ప్రార్థన క్రమంగా ఉండేది. మిగిలిన సమయంలో దైవజనులు, సేవకులతో గడిపేవాడిని. సాయంత్రం మరలా కుటుంబ ప్రార్థనలో పాల్గొనేవాడిని. దైవిక వాతావరణంలో భక్తితో పెరిగాను. అమ్మకు ప్రభువు ఇచ్చిన వాగ్దానం చాలా పెద్దగా వ్రాసి గదిలో ఉంచింది. ఆశయం నుండి నేను తొలగిపోరాదని



పదే పదే జ్ఞాపకం చేసేది. నేను గర్భంలో ఉండగా సేవకు పిలచుకున్నాడని తెలిపింది. బాల్యంలో సండే స్కూలు వాక్యం కంఠత చేసేవాడిని. నాకు బైబిలు జ్ఞానం విషయమై అమ్మ శ్రద్ధ తీసుకునేది. నేను వాక్యాలు చెప్పడం చూసి ఎలా నేర్చుకున్నావు అని అడిగేవారు. మా తల్లి క్రమంగా బైబిలు చదువుటకు ప్రోత్సహించేది. నాకొక బైబిలు ఇచ్చి నాకు అర్ధమయినది డైరీలో వ్రాయమని చెప్పేది. ఉదయం, సాయంత్రం బైబిలు చదువుటకు ప్రోత్సహించేది. నేను బైబిలు చదవడం పూర్తి చేయగా నాకొక బహుమతిగా బైబిలు ఇచ్చింది. చాలా నెమ్మదిగా వాక్యం చదువుటకు ఆరంభించాను. ప్రభువు వాక్యం ద్వారా మాట్లాడుటకారంభించారు. నాకు రక్షణ లేకపోయినా మంచి అబ్బాయిని కాబట్టి పరలోకానికి వీసా ఉంటుంది అని అందరు తలంచేవారు.

నా మనసుకు తెలుసు నాకు రక్షణ నిశ్చయత లేదు. నేను సువార్త చెప్పడంలో ప్రతిభ కనపరిచేవాడిని. నా తరగతిలోనే సువార్త చెప్పగలిగే వాడిని. నా మాటలు విన్న స్నేహితులు రక్షణ పొంది క్రీస్తును వెంబడించుట నాకే ఆశ్చర్యం కలిగించింది. దేవుడు నా రక్షణకై నేను చదివే స్కూలును ఉపయోగించుకున్నారు. నేను చదువుతున్న స్కూలు సమీపంలో శ్మశానవాటిక ఉండేది. స్కూలు అయిన తరువాత నన్ను సేవకులు ఇంటికి తీసుకొని వెళ్ళేవారు. వారు రావడం లేటు అయితే నడుచుకుంటూ శ్మశానం దాటుకుంటూ వెళ్ళేవాడిని. అప్పటి వరకు జీవించడము మామూలుగా సాగింది. ఒకరోజు తరగతిలో ఉండగా టీచరు రాలేదు శవాన్ని కాల్చడం చూశాను. ఆ శరీరము వంగి ఉంది. టకటకమనే శబ్దాలు వినిపించాయి. ఈ దృశ్యాలు చూచిన తరువాత చదువుకోవడానికి తరగతి గదికి వెళ్ళాలనిపించలేదు. ఆ శవం చివరకు బూడిదగా మారింది. ఒక మనిషి శవం బూడిదగా మారుట నన్ను తీవ్ర ఆలోచనకు గురి చేసింది. నేను మరణిస్తే పరలోకానికి వెళ్ళాలి అని తలంచేవాడిని. ఒకరోజు బైబిలు స్టడీ మా నాన్నగారు నిర్వహించారు. నీవు సేవకుని కుమారుడవైనా పాపంతో మరణిస్తే నీకు నరకం తప్పదు అని బోధించాడు. అప్పుడు నా వయస్సు 10సం॥. అప్పటిదాక నేను పాపిని కాదనే ధైర్యంతో ఉన్నాను. నేను జన్మతోనే పాపినని పరిశుద్ధాత్మ దేవుడు ఆ రోజు నన్ను ఒప్పింపగా, నా పాపముల విషయమై పశ్చాత్తాపపడ్డాను. అప్పుడు నేను వెంటనే మోకరించి ప్రార్థించాను. నా బలహీనతలన్నీ క్షమించి ఆయన రక్తముతో కడుగమని ప్రార్థించాను. వాక్యం నన్ను రక్షణలోకి నడిపించింది. రక్షణ పొందాను. పరమానందభరితుడనై బైబిలు ఎక్కువగా చదువుటకు ఆరంభించాను. చాలా ఇష్టం కలిగింది.

నీ ధర్మశాస్త్రము నాకెంతో ప్రియముగా నున్నది. దినమెల్ల నేను దానిని ధ్యానించుచున్నాను. నీ ఆజ్ఞలు నిత్యము నాకు తోడుగా నున్నవి. నా శత్రువులను మించిన జ్ఞానము అవి నాకు కలుగజేయుచున్నవి.

బోధకులందరి కంటే విశేష జ్ఞానము కలదు, నీ ఉపదేశములను నేను లక్ష్యము చేయుచున్నాను. కీర్తన 119:98,99,100 ఈ మూడు వచనాలను నా జీవితంలో నెరవేర్చుమని ప్రభువును ప్రార్థించాను. ప్రతి రోజు మౌన ధ్యాన సమయంలో దేవుడు నాతో మాట్లాడిన విషయాలను డైరీలో రాసుకుంటానని నిబంధన చేసుకున్నాను. ఆత్మీయ జీవితానికి ఉజ్జీవం ఇదేనని ధైర్యంగా సాక్ష్యమివ్వగలను. నేను 7వ తరగతిలో ఉండగానే బైబిలు 7సార్లు చదివి ముగించాను. తరువాత బైబిలు నిదానంగా చదివి లోతుగా ధ్యానించాలని ప్రార్థించాను. విశ్వాస యాత్రలో పెద్ద సమస్య ఏమనగా జయ జీవితం జీవించాలని బాప్తీస్మం తీసుకొనుటకు జాప్యం చేస్తారు. నేను కూడ 1999 నుండి 2004 వరకు బాప్తీస్మం వాయిదా వేసాను. ఆయన యందు నిలిచి యుండు వాడెవడును పాపము చేయడు, పాపము చేయువాడెవడును ఆయనను చూడనులేరు, ఎరుగను లేదు. 1 యోహాను 3:6.

ఆ తరువాత విన్న ప్రసంగాలలో రక్షణ నిశ్చయత ఉందా? తేది తెలుసా? అని ప్రశ్నించారు. నేను పాపాలు చేసేవాడిని కాదు. ఎప్పుడైన చెడు ఆలోచనలు వస్తే, నా రక్షణ నిజమైనది కాదని అపవాది భ్రమపరచేవాడు. నాలో కలవరం ఉండేది. నేను దైవజనుని కుమారుడనని అందరు గౌరవించేవారు. 9వ తరగతిలో కలవరం శృతి మించింది. ఒకరోజు స్కూలు బస్సులో కూర్చొని ఈ కలవరానికి ముగింప పలకాలని కోరుకున్నాను. బయట మైకు నుండి సినిమా పాటలు వినిపించాయి. అది వినుట పాపమని భావించాను. సంగీతం అంటే ఇష్టం, ఆకర్షణ ఉండేది కానీ ప్రార్థన ద్వారా జయం పొందాను. స్కూలు నుండి వ్యాసరచన పోటి జరిగే సమయంలో నేను తరగతికి లీడరుగా ఉన్నందున ఇంటర్ స్కూల్ పోటీలో పాల్గొనమన్నారు. నేను నిరాకరించాను. ప్రిన్సిపల్‌గారికి చెప్తామన్నారు. నా పేరు ఎన్నుకున్నారు. నేను పాల్గొనకపోతే స్కూలు నుండి తీసేస్తామని బెదిరించారు. తప్పలేదు వేరే ప్రాంతం వెళ్ళి వ్యాసం రాసి వచ్చాను. రంగారెడ్డి జిల్లాలో మా స్కూలుకు మొదటి స్థానం వచ్చింది. నేను రాసినందుకు వచ్చినదని ప్రశంసించి స్టేజి మీదకు పిలిచి



ప్రైజ్ ఇచ్చారు. డబ్బులు ఇస్తారని తలంచగా ఒక పుస్తకము ఇచ్చారు. అది మహాత్మా గాంధీ జీవిత చరిత్ర. సత్యముతో నా జీవిత అనుభవం అనే పుస్తకం బ్యాగులో పెట్టుకున్నాను. తరువాత విషయ సూచిక చూచాను. అందులో నా జీవితంలో క్రైస్తవ సంబంధాలు అనే అంశం కనిపించింది. ఆ మాట నన్ను ఆకర్షించింది. నేను బస్సులోనే దానిని చదువసాగాను. గాంధీగారి అనుభవంలో ఆయనను చాలామంది క్రైస్తవులు ఆయనను మతంలోకి లాగాలని ప్రయత్నించారు. ఆయన భావాలతో నా ప్రశ్నలకు సమాధానం దొరికింది.

క్రీస్తు పాపము నుండి విడుదల కలిగించి రక్షణ ఇస్తాడు గాని పాపపు ఆలోచనల నుండి విజయం వస్తే అపుడు క్రైస్తవుడను అయ్యేవాడిని. అందుకే క్రైస్తవుడను కాలేకపోయాను అని గాంధీగారు అన్నారు. నాకేమి సమస్య లేదని సంఘసభ్యులు తలంచేవారు. నా రక్షణ విషయములో నిశ్చయత కావాలని అడిగాను. నాన్నగారు స్పష్టమైన జవాబు ఇచ్చారు. చెడు ఆలోచనలు రావడం తప్పు కాదు, అవి పక్షులవలె ఆకాశంలో ఎగిరేవి, వాటిని తలపై గూడు కట్టనివ్వకూడదు. మనలో పాత పురుషుడు నూతన పురుషుడు ఇద్దరు ఉంటారు. కాబట్టే, ఈ ఆలోచనలు రావడం రక్షింపబడిన వారికి సహజమే. జయించాలన్న తృష్ణ నీలో ఉంటే అదే నీ రక్షణ కార్యమునకు గుర్తు అన్నారు. ఆ జవాబుతో నాకు శాశ్వతంగా ప్రశాంతత లభించింది. అప్పుడు బాప్తీస్మంలో సాక్షమిచ్చాను. అప్పుడు దేవుడు నాకు ఈ వాగ్దానం ఇచ్చారు.

"నీ క్రియలు నేనెరుగుదును. నీవు నా వాక్యం గైకొని నన్ను ఎరుగననలేదు". ఆ దినం నుండి ప్రభువు మీద ఆధారపడి విశ్వాస అనుభవంలో దూసుకొని పోగలిగాను. 10వ తరగతిలో నేను ప్రభువును ప్రార్థిస్తూ ప్రభువా నేను నీ కొరకు బ్రతుకుతాను. నిన్ను నీ వాక్యాన్ని ఘనపరిస్తే నన్ను ఘనపరచగలవు.

నేను జీవించే బ్రతుకు నాది కాదు. కేవలం నీదే అన్నాను. నా జీవితాన్ని సంపూర్ణంగా దేవునికి సమర్పించాను. గతంలో చాలాసార్లు సామాన్య జ్ఞానంతో ఉండేవాడిని. దేవుని హత్తుకొని జీవించిన తరువాత 10వ తరగతిలో మంచి మార్కులు ఇచ్చాడు. నా కేరీర్ మొత్తము యేసయ్య చేతిలో పెట్టాను. బ్రతుకలేక దేవుని సేవకు వచ్చాడని చెడ్డ పేరు నాకు వద్దు. మోషేకు వచ్చిన పిలుపు సకల విద్యాప్రవీణుడు అయ్యాక కదా, అట్టి భాగ్యం నాకు ఇవ్వండి అని ప్రార్థించాను. గత కాలంలో పదవ

తరగతి పరీక్షల సమయంలో సైన్సు పరీక్ష సమయంలో చాలా తీవ్రంగా జ్వరం వచ్చింది. 104 డిగ్రీల జ్వరంతో పరీక్ష రాసాను. సైన్సు నాకు ఇష్టమైన సబ్జెక్టు. ప్రార్థించాను. వాగ్దానం ఇచ్చాడు. యిర్మీయా 33:3.

నాకు మొఱ్ఱ పెట్టుము. నీకు ఉత్తరమిచ్చెదను. నీవు గ్రహింపలేని గొప్ప సంగతులను గూఢమైన మర్మములను నీకు తెలియజేతును.

ఒక గంటలో పేపరు ముగించి వచ్చాను. పేపరు వ్రాయలేనని తలంచి ఇన్విజిలేటర్ నేను సహాయం చేయనా అని ప్రశ్నించగా వద్దన్నాను. ఆ తరువాత రిజల్టు వచ్చింది. సైన్సులో నూటికి నూరు మార్కులు పొందాను. స్టేటులో 17వ ర్యాంకు వచ్చింది. పదవ తరగతిలో, ఫోటో పేపరులో వేసారు. డాక్టరు చదవమన్నారు. నాకు మానసిక శాస్త్రంలో సీటు వచ్చింది. నేను సేవ చేయడానికి ఆ కోర్సు చేయాలనిపించేది. వీధి ప్రసంగాలు చేయువారితో ఏకీభవించే వాడిని. నాకు రిజర్వేషన్ లేనందున నాకు కావాల్సిన దానిలో సీటు దొరకడం కష్టంగా తోచింది. ప్రార్థన చేయగా ద్వితీ. 7:1 – నీవు స్వాధీనపరచుకొనబోవు దేశములోనికి నీ దేవుడైన యెహోవా నిన్ను చేర్చి బహు జనములను అనగా సంఖ్యకును, బలమునకును నిన్ను మించిన హిత్తీయులు, గిర్గాషీయులు, అమోరీయులు, కనానీయులు, పెరిజ్జీయులు, హివ్వీయులు, యెబూసీయులను ఏడు జనములను నీకప్పగించును. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ, హెల్త్ సైకాలజి పీజి సీట్లు దేశవ్యాప్తంగా 8 సీట్లు మాత్రమే ఉన్నాయి. నేను ప్రవేశ పరీక్ష పాసైన తర్వాత ఇంటర్వ్యూనకు పిలిచారు. ఈ కోర్సు ఎందుకు జాయిన్ అవ్వాలని అనుకుంటున్నావని అడిగారు.

అప్పుడు నా జవాబు మనిషిలో మూడు భాగాలు ఉన్నాయి. నాన్నగారు దైవ జనుడు గనుక ఆధ్యాత్మికంగా డాక్టరు అని చెప్పవచ్చు. అమ్మ డాక్టరు గనుక భౌతికంగా, నేను సైకాలజిస్ట్ అయితే మూడు రంగాలలో మంచి సేవ చేస్తూ మనిషి సమగ్ర ఆరోగ్యానికి సహాయం చేయవచ్చని చెప్పాను. నా జవాబు విని ఇంటర్వ్యూ చేయువారు ఆశ్చర్యపడ్డారు. నాకు 8వ ర్యాంకు వస్తుందని అనుకున్నాను. నా నెంబరు రాలేదు. చాలా దుఃఖపడ్డాను.

బాబు, నీవు సేవ చేయాలనుకున్నావు కదా అందుకే దిగులు పడవద్దు అని నాన్నగారు ఓదార్చారు. రాత్రంతా ఏడ్చాను. అవమానం తట్టుకోలేకపోయాను.



స్నేహితుడికి ఫోన్ చేయగా – నిన్న సర్వర్ సమస్య వలన ఫలితములు విడుదల కాలేదు. ఈ రోజు విడుదల చేస్తారట అని చెప్పాడు. మరుసటి రోజు చూడగా నేను ఆలిండియాలో ప్రథమ స్థానంలో వచ్చానని తెలిపారు. ఆశ్చర్యంతో దేవుని స్తుతించాను. తరువాత క్యాంపస్‌లో చేరి చదువు కొనసాగించాను. దైవసేవలో నిమగ్నమవ్వాలని తలంచి గ్రామాలలో సేవ ఆరంభించాను. పిజిలో చివరి పరీక్షలు పూర్తి చేశాను. చేయుటకు నీ చేతికి వచ్చిన పనిని సంపూర్ణంగా నమ్మకంగా చేయి అని ప్రభువు హెచ్చరించారు. రాత్రంతా చదివి పరీక్షలు రాయగా 46 సబ్జెక్టులలో ప్రగతి సాధించాను. గోల్డ్ మెడల్ ఇచ్చారు. ఆయన నీతిని రాజ్యాన్ని వెదికితే ఆయన సమస్తం ఇస్తారనే వాక్యం నాపట్ల నెరవేరింది. పి.హెచ్.డి చేయడానికి అమెరికా వంటి దేశాల నుండి ఆఫర్లు వచ్చాయి. దేవునికి ప్రార్థన చేసాను.

**యెషయా 14:2**

“జనములు వారిని తీసుకొని వచ్చి వారి స్వదేశమున వారిని ప్రవేశపెట్టుదురు. ఇశ్రాయేలు వంశస్థులు యెహోవా దేశములో వారిని దాసులనుగాను పనికత్తెలనుగాను స్వాధీనపరచుకొందురు”. నా జీవితం నా స్వదేశంలోనే సేవ చేయాలని నమ్మాను. అదే ప్రాంతంలో చదవాలని నిర్ణయించుకున్నాను. మొత్తం మీద పి.హెచ్.డి. ప్రథమ స్థానంలో ఉత్తీర్ణుడనయ్యాను. దేవుని అడిగినరీతిగా బంగారు పతకం తెచ్చుకున్నాను. నాలుగు సంవత్సరాలకొకక పర్యాయము జరిగే 183 దేశాల ప్రపంచ కాంగ్రెస్‌లో పాలు పొందటానికి ఎన్నోవేల మంది అప్లై చేసారు. అక్కడ కూడ నన్ను ఉన్నత స్థలంలో ఉంచి ఆల్ ఇండియా నుండి నన్ను ఎన్నుకున్నారు. నా దృక్పథంలో గొప్ప ఉద్యోగం చేసి ఆ డబ్బుతో ఘనంగా పేదలకు సేవ చేయాలని ఆలోచన ఉండేది. దేవుని ముందు నాలుగు అభ్యర్థనలు ఉంచి నెరవేర్చమని అడిగాను. సేవ చేయమనే దేవుని నిర్ణయాన్ని నా తల్లిదండ్రులు జ్ఞాపకం చేసేవారు. నన్ను సేవ కొరకు సిద్ధపడమన్నారు.

2013 సంవత్సరం నన్ను వాక్యపరిచర్య కొరకై సిద్ధం చేశారు. నేను ఇంకా బాలుడనే అని చెప్పాను. ప్రభువు అన్నాడు – నీ ప్రాణమడిగితే నిత్యత్వంలో జవాబు చెప్పగలవా? అన్నారు. అప్పటికే వివిధ కాలేజీలలో సేవ చేయడం కొనసాగిస్తున్నాను.

నాన్న స్నేహితుడు అభిషేకంగారు డిసెంబరు 31 వాచ్‌నైట్ సర్వీసులో నేను తప్పక మాట్లాడాలని కోరారు. నన్ను ప్రభువు తల్లి గర్భములో ఉండగానే ప్రతిష్ఠించాడు. నేను చేయలేనని నిరాకరించాను. గాని ఏదో నేరభావన నాలో కలిగింది. అంత పెద్ద వ్యక్తికి వ్యతిరేకత చూపుట మంచిది కాదనిపించింది. క్లిష్ట సమయంలో నాతో మాట్లాడండి ప్రభువా అని ప్రార్థించాను. ప్రతి విషయంలో వాక్యంతో మాట్లాడే ప్రభువు యిర్మీయా 1:5

"గర్భములో నేను నిన్ను రూపింపక మునుపే నిన్నెరిగితిని, నీవు గర్భము నుండి బయలుపడక మునుపే నేను నిన్ను ప్రతిష్ఠించితిని జనములకు ప్రవక్తగా నిన్ను నియమించితిని" అని ఆ సంవత్సరం వాగ్దానమిచ్చారు. ఏమి సాకులు చెప్పరాదని అర్థమైంది. గర్భంలో ఉండగానే ప్రవక్తగా నియమించారన్న వాక్యం చూపారు. నాకు ఏమి తోచలేదు. మరలా ప్రార్థించాను. అయిననూ కనిపెట్టి ప్రార్థింపగా మరలా వాక్యం చూపారు. దేవుడు సేవలో ఉండుటకు పిలిచాడని అర్థమయింది.

వ.6,7 – అందుకు అయ్యో ప్రభువగు యెహోవా, చిత్తగించుము నేను బాలుడనే మాటలాడుటకు నాకు శక్తి చాలదని నేననగా యెహోవా నాకీలాగు సెలవిచ్చెను. నేను బాలుడనవద్దు, నేను నిన్ను పంపువారందరి యొద్దకు నీవు పోవలెను. నీకాజ్ఞాపించిన సంగతులన్నియు చెప్పవలెను.

కాబట్టి నీవు నడుము కట్టుకొని నిలువబడి నేను నీకాజ్ఞాపించునదంతయు వారికి ప్రకటన చేయుము, భయపడకుము లేదా నేను వారి యెదుట నీకు భయము పుట్టింతును.

వారు నీతో యుద్ధము చేతురుగాని నిన్ను విడిపించుటకు నేను నీకు తోడై యున్నందున వారు నీపైని విజయము పొందజాలరు. ఇదే యెహోవా వాక్కు

గతంలో వాగ్దానం బట్టి వారందరు వాక్యం వింటారన్న వాగ్దానం నెరవేరింది. పిండముగా ఉన్నపుడు నన్ను ఏర్పరచుకున్నారు. నాకు ధైర్యం చాలలేదు. ఏమి చెప్పాలో తోచలేదు. ఎలా సిద్ధపడాలో తెలియదు. వారి సమయం దొంగిలించలేనని ఏడ్చాను. బైబిలు కామెంటరీలు చదువలేదు. ఏ పుస్తకాలు చదువలేదు. ప్రభువా నీవే సహాయం చేయాలని ప్రార్థించాను.



నాకు వాక్య పరిచర్య చేయడానికి, ఆహ్వానం రాగా, నేనే ప్రభు యొద్ద సాకులు చెప్తూ రాగా లూకా 19:34,40,42,43 ద్వారా దేవుడు హెచ్చరించాడు.

నీవు ప్రభువునకు కావలసి ఉన్నది. నీవు బోధించనిచో రాళ్ళు కేకలు వేస్తాయి. దర్శించిన కాలము ఎరుగనన రాదు, రాయి మీద రాయి నిలువని రోజులు రాగలవు అన్న వాక్యం చదివి భయపడ్డాను. క్షమించు ప్రభువా అని పశ్చాత్తాప పడ్డాను.

నా ప్రార్థనా ఫలితంగా ప్రభువు ధైర్యపరచగా సంఘంలో వేదిక మొదటిసారి ఎక్కి వాక్యం బోధించాను. చాలా గొప్ప ప్రతిస్పందన వచ్చింది. వారి హృదయంలోని ప్రశ్నలకు వాక్యం ద్వారా జవాబు దొరికింది అన్నారు. ఒక సహోదరి నన్ను సమీపించి ఈ రాత్రి ఆత్మహత్య చేసుకోవాలని సిద్ధపడ్డాను. నా ప్రాణం కాపాడావు వాక్యం ద్వారా ఆదరించబడ్డాను అని చెప్పగా గొప్ప ఉత్తేజాన్నిచ్చింది. ప్రభువా నీవే నన్ను వాడుకో అని ప్రార్థించాను. దేవునికి నన్ను నేను అప్పగించుకున్నాను. ఒక్క ఆదివారం వాక్యం చెప్పి ఆగిపోదామనుకున్నాను కానీ ప్రతి దినం బోధించాలనే వాక్యం ఎదురైంది. మాకు చాలా సంఘాలున్నాయి గనుక సంవత్సరమునకు ఒక సంఘమును దర్శించి చెప్పగల అవకాశాలున్నాయి.

2018వ సంవత్సరంలో ప్రభువు మరలా మాట్లాడారు. నానా విధ రోగములచే పీడించబడిన వారిని తీసుకొని రాగా ఆయన స్వస్థపరిచారు. హైటెక్ సిటీ నుండి ప్రభువు పని ఆరంభించాము. వాక్యం వినుటకు ప్రజలు మెట్లపై నిలుచొని వినేవారు. వారి ఆసక్తిని చూచి ఆనందించాను. 2019 మే 18వ తేదీన ద్వితీ. 16వ అధ్యాయం నుండి కొన్ని సత్యాలు ప్రభువు తెలియజేశారు. గుంటూరులో ప్రత్యేక కూడికలకు నన్ను ఆహ్వానించేవారు. మే 18వ తేది ప్రసంగం కొరకు రాత్రంతా మేల్కొని సిద్ధపడ్డాను.

ద్వితీ. 1:6 వాక్య భాగం ద్వారా దేవుడు మాట్లాడగా ఇంగ్లీషు సర్వీసు మొదలు పెట్టాము. స్థలము చాలుట లేదు. నా మనస్సు ఆందోళనగా ఉండేది. వాక్య పరిచర్య సంఘములో ఆత్మల బాధ్యత ఇస్తున్నామనియు నమ్మకంగా సేవ చేయాలని తెలిపారు.

2018వ సంవత్సరంలో ఆలోచించాను. నా పిలుపు ఏమిటి? ఎంతో ఉన్నత విద్య చదివాను ఏమి చేయాలి? నా కొరకు జాబు సిద్ధంగా ఉంది, అనేక సంస్థల నుండి ఆఫర్లు వచ్చాయి. నా దర్శనం గురించి ఆలోచించగా వాక్యం ద్వారా నా మనసు స్థిరపడినది.

మత్తయి 4:23-25 వాక్యం బోధించాలి, రాజ్య సువార్త కొరకు ప్రయాసపడాలి. వ్యాధులపై సంపూర్ణ విడుదల మరియు స్వస్థత లభించాలి. మానసికమైన శారీరకమైన ఆత్మీయ విడుదలను పొందాలి. నా పిలుపును వదులుకోరాదు. ఏరీతిగా పరిచర్య చేయాలి.

ద్వితీ. 1:6 మీరు ఇక్కడ నివసించిన కాలము చాలు బయలుదేరి యొర్దాను దాటమని ప్రభు చెప్పగా, అందరికి అందుబాటులో, సమృద్ధియైన జీవము అనుభవించుటకు ఒక సంఘమును స్థాపించమని ప్రభువు మాట్లాడాడు.

**ద్వితీ 1:10,11**

మీ దేవుడైన యెహోవా మిమ్ము విస్తరింప జేసెను గనుక నేడు మీరు ఆకాశ నక్షత్రముల వలె విస్తరించి యున్నారు. మీ పితరుల దేవుడైన యెహోవా మీ జనసంఖ్యను వెయ్యిరెట్లు ఎక్కువ చేసి, తాను మీతో చెప్పినట్లు మిమ్మును ఆశీర్వదించును గాక.

సంఖ్య విస్తరింపజేసి వేయి రెట్లు ఆశీర్వాదం ఇస్తానన్నారు. దేవుని మాట వినుటకు సిద్ధపడ్డాను. ఎక్కడికి వెళ్ళాలి, స్థలం ఖరీదు లక్షలలో ఉంది. ఎవరిని చేయి చాచి అడుగలేను.

ప్రభువే పోషించాలని ప్రార్థించాను. మే 21వ తేది వాగ్దానం చేశారు. మీ పక్షముగా యుద్ధం చేస్తాను అని అన్నారు.

విశ్వాసంతో అడుగు వేయాలని మంచి మన్యం గల దేశం కోరినట్లు నేను ప్రార్థించాను. మేము ఎన్నుకున్న స్థలము 2 సంవత్సరాలకు లీజుకు తీసుకున్నాము. నేను అడుగు పెట్టు దేశము వాగ్దాన దేశముగా చేయగలరు. సంపూర్ణ స్వస్థతలు, ఉజ్జీవం ఇస్తానన్న వాగ్దానం పొందాను. నాన్నగారి సహాయం కాక వ్యక్తిగతంగా సేవ కొనసాగించాలన్నది నా అభిలాష. దేవుని వాగ్దానాన్ని బట్టి సాగిపోవాలని కోరుకుంటున్నాను.

ద్వితీ. 10:10 ప్రభువు మాట్లాడగా 27th May 2019న 40 days ఉపవాస ప్రార్థనలు ఆరంభించాను. నూతన బ్రాంచ్ పరిచర్య ఖర్చులు ఎలా అని ప్రభువును



అడుగగా ద్వితీ. 10:14 ఆకాశము, మహాకాశము, భూమియు, అందున్నదంతయు నీ దేవుడైన యెహోవావే అన్నాడు.

దేవుని చిత్తం ప్రార్థన ద్వారా లభించగలదు. నా అవసరత దేవునితో చెప్పాలని ఉపవాస ప్రార్థన కొనసాగించాను. జూలై 7వ తేదీ ఉపవాసం పూర్తయింది. 7/7/2019న నూతన సంఘం ప్రతిష్ఠ అద్భుతంగా పూర్తయింది. ఆ ఆలయ ప్రతిష్ఠ నిర్ణయము ఆశ్చర్యంగా జరిగింది. ఆ మందిరానికి పేరు పెట్టడానికి ఉపవాస ప్రార్థన చేసాము.

**1 యోహాను 5:11**

దేవుడు మనకు నిత్య జీవమును దయ చేసెను. ఈ జీవము ఆయన కుమారుని యందున్నది. అందరికి అందుబాటులో ఉండాలి. అందరు స్వేచ్ఛగా ఆనందంగా రావాలి. స్థలం కోరి ప్రార్థించగా నా ప్రభువే ఇచ్చారు. నేను వేదాంత విద్య చేయలేదు కానీ అంత్య దినములలో ఆత్మను కుమ్మరిస్తానని వాగ్దానం చేసారు. అపాత్రుడనైన నన్ను ఘనంగా వాడుకుంటున్న దేవునికి సమస్త మహిమ ఘనతా ప్రభావములు కలుగు గాకని ఆరాధిస్తున్నాను.

1 యోహాను 5:10లో నిత్య జీవం అనే మాట ఏడుసార్లు వ్రాసి ఉండుట ఆశ్చర్యపరచింది.

ప్రకటన 11:19 ప్రకారం పరలోకపు టెంపుల్ అని దేవుడే పేరు పెట్టాడు. లైఫ్ టెంపుల్ అని పేరు పెట్టాము. టెంపుల్ అనగా ఆరాధన స్థలము అని అర్థము.

యోహాను 10:10 సమృద్ధి గల జీవమిస్తానన్నారు.

నా ప్రశ్నలకు జవాబు లభించింది.

జూలై 7వ తేది 2019లో ఆరంభించాము. దీనికి అదనముగా దేవుడు 10 ఎకరాల స్థలం దేవుడు దయ చేసాడు.

2019లో ఆరంభించి 2020 నాటికి సంవత్సర వార్షికోత్సవము పూర్తి చేసుకొని నా సాక్ష్యమును పంచుకొను ధన్యత దేవుడే కలిగించారు. యొర్దానులో యాజకులు అడుగు వేసే స్థలం దీవించినట్లు దేవుని నమ్మి ఆరంభించాను.

1 పేతురు 5:2 ఆధారంగా బలిమి చేత కాక దేవుని చిత్త ప్రకారము ఇష్ట పూర్వకముగాను, దుర్లాభాపేక్షతో కాక సిద్ధమనస్సుతోను, మీ మధ్యనున్న దేవుని మందను పై విచారణ చేయుచు దానిని కాయుడి. మందకు మాదిరిగా ఉండే రీతిగా కాయాలని సమర్పణ చేసుకున్నాను. నన్ను ఆత్మీయంగా నిలబెట్టు భక్తి గల విశ్వాసులను వేల సంఖ్యలో ప్రభువే ఇచ్చారు. కొన్ని నిందలు ఇరుకులలో ధైర్యంగా దేవుని చిత్తం నెరవేర్చాను. యూట్యూబ్‌లో వాక్య పరిచర్య ఆరంభించి ఘనంగా కొనసాగించి ఆత్మీయంగా బలపర్చి నడిపిస్తున్నారు.

నా గోల్డ్ మెడల్స్ హోదా వదులుకొని సేవకుడనయ్యాను. 31సంవత్సరములో అన్న మరణించినను నన్ను బ్రతికించి గర్భంలో పిండంగా నన్ను గుర్తించి సేవకు నిర్ణయించారు. ఉన్నత విద్యనిచ్చారు. భక్తి గల తల్లిదండ్రుల పెంపకంలో గొప్ప విశ్వాసిగా నిలబెట్టారు. గొప్ప పరిచర్యను ఇచ్చారు. దేవుని మహిమార్థం జరుగు కృపనిచ్చినందుకు కృతజ్ఞతలు చెల్లిస్తున్నాను. నా సాక్ష్యం అనేకులకు మేలుకరంగా ఉండాలని కోరుకుంటున్నాను.

అపొ. 2:42 వాక్యం ద్వారా ప్రార్థన, సహవాసం, రొట్టె విరుచుట, అపొస్తలుల బోధయందు యెడతెగక నడిపిస్తున్నారు. దేవుని నడిపింపు ద్వారా ధైర్యంగా అడుగులు ముందుకు వేస్తున్నాను. ప్రపంచమంతా వీక్షిస్తూ ప్రార్థిస్తున్నారు. కొంతమంది కెరీర్‌ను వదులుకొని సేవలో సహకరిస్తున్నారు. యూట్యూబు ద్వారా సందేశాలను అనుసరించి వేలమంది దీవించబడ్డారు.

దేవుడు మాకు ధైర్యమిచ్చారు. ఆయన వైపు చూచి నడవాలని ఆయనపై ఆధారపడాలని నేర్పించారు. నేను సజీవయాగంగా దేవునికి సమర్పించుకొనుచున్నాను.

దేవుడు మిమ్మును దీవించును గాక. ఆమెన్



## 2. ఉన్నత కుటుంబంలో జన్మించి క్రీస్తును ఎరుగక గడిపిన స్నేహితుల ద్వారా క్రీస్తు శక్తిని ఆశ్రయించి సంపూర్ణ సేవకై సమర్పించుకొన్నాను.

**శ్రీ పాల్ మోహన్ రెడ్డి, పులివెందుల**

**యేసు – నేనే మార్గమును, సత్యమును జీవమును నా ద్వారానే తప్ప ఎవడును తండ్రి యొద్దకు చేరడు. యోహాను 14:6**



**పరిచయం:–** సర్వశక్తుడగు ప్రభువు నామమునకు స్తోత్రములు ఈ సాక్ష్యం చదువుతున్న దేవుని బిడ్డలందరికీ నా హృదయపూర్వక వందనములు. నా పేరు పాల్ మోహన్ రెడ్డి నా తండ్రి గారి పేరు బాలు మోహన్ రెడ్డి టీచరు ఉద్యోగం చేసేవారు, కర్నూలు, కడప రాయలసీమకు చెందినవారము. కడప జిల్లాలో పోరుమామిళ్ళ సమీపాన పులివెందులలో నివసించేవారము. నన్ను దేవుడు వెదకి రక్షించి ఆత్మ జాలరిగా వాడుకొను విధానము వివరించెదను ముందుగా ప్రభువును గూర్చి విన్నాను తర్వాత ఏమి చూచానో, ఏమి తాకానో, ఎట్లు ఆనందించానో అదే మీతో పంచుకుంటున్నాను. నేను నా తల్లి గర్భములో ఉన్నపుడు ఏర్పరచుకున్న నా సృష్టికర్త నాఎముకలు నా తల్లి గర్భములో ఎదుగుట ఆయన చూశారు. నన్ను తన కొరకు ఏర్పాటు చేసుకున్నారు.

సాక్ష్యమిచ్చెదా నా స్వామి యేసు దేవుడనుచు సాక్ష్యమనగా కనిన వినిన సంగతులను తెలుపుటయే. సాక్ష్యమిచ్చుటకై ప్రభువు నన్ను రక్షించారు. నా తల్లి నేను జన్మించిన 11వ రోజు పురిటి స్థానము రోజు వేడుక చేసారు. ఆ వేడుక రోజు మెడలో బంగారు గొలుసు వేసారంటా. ఆ రాత్రి దొంగలు వచ్చి నన్ను లాక్కుని బయటికి తీసుకెళ్ళి పొలము లోనికి తీసుకెళ్ళి నన్ను పారవేసి గొలుసు తీసుకెళ్ళారంటా. ప్రభువుకు స్తోత్రము దేవుని చిత్తంలో ఉన్నాని ఎరిగి దుష్టుడు ఆశ్రమను కల్గించాడని తలస్తాను. ఉదయం పొలం పనికి వెళ్ళేవారు నన్ను చూచారు. నా ఏడ్పు చూచి తల్లి పిల్లవాడిని కని పడేసిందని తలంచారు. మా పిన్ని నన్ను చూచి మా అమ్మకు చెప్పగా ఏడుస్తూ నన్ను ఇంటికి తీసుకెళ్ళింది. పరలోకపు తండ్రికి మహిమ కల్గును గాక. భవిష్యత్తులో ఏమి జరుగనై యున్నదో ఎవరికి తెలియదు. ఎవరు నాకొరకు దేవున్ని ప్రార్ధించలేదు.

దేవుని సంకల్పములో నేనున్నాను. ఆ రాత్రి కుక్కలు నక్కలు నన్ను చీల్చి మరణానికి అప్పగించేవి గాని సురక్షితముగా నా తల్లి ఒడికి నా ప్రభువే చేర్చారు. ఆ పరలోకపు తండ్రికి మహిమ కలుగును గాక. నాటి నేటి వరకు నేను నా భార్య పిల్లలు తప్ప ఎవరు దేవుని నమ్మలేదు. నా విద్యాభ్యాసం నిమిత్తం ఇంటరు మొదటి సంవత్సరం కొరకు నేను కొందరు బాలురతో కలిసి గదిని అద్దెకు తీసుకొని ఉండేవారము. నగేష్ రెడ్డి, బాల సుబ్బారెడ్డి, మరొకరు యన్.సి.సి.కి వెళ్ళేవారు. మాకు ఎకనామిక్స్ బోధించేవారు. యన్.సి.సి కార్యక్రమాలు నిర్వహించేవారు ఒకరున్నారు. ఆయన క్రైస్తవుడు క్రీస్తును గురించి చెప్పేవాడు. సర్టిఫికెట్ కోసం మతాన్ని మార్చుకొనుటకు మనస్కరించుట లేదని నిరాకరించేవాడిని. ఆయన నన్ను పిలిచారని చెబితే వెళ్ళాను. నేను దేవుని సంకల్పంలో ఉన్నాను గనుక దేవుని ప్రేమ నన్ను బలవంతం చేయుచుండగా ఆయన దగ్గరకు వెళ్ళాను. నా దేవుడే గొప్పవాడని ఆ లెక్చరరు గారితో వాదించడానికి వెళ్ళాను. నేను యవ్వనుడను గనుక మూఢత్వంతో వాదనలోకి దిగాను, పరిస్థితి గమనించి ఆ లెక్చరరుగారు ఒక సలహా ఇచ్చారు. నా దేవుడు నీ దేవుడని పక్కన పెట్టి ఏ దేవుడయితే ప్రేమామయుడో, సత్యవంతుడని నీవు గ్రహించుకొని, నిర్ణయించుకొని నాకు చూపించాలి నూరు పాళ్ళు పవిత్రత, పరిశుద్ధత సత్యము గల వ్యక్తిని చూపిస్తే నీవు నేను ఆయననే పూజిద్దాము లేనిచో యేసు మాత్రమే దేవుడు ఏ పాపము లేనివాడు నీతి గలవాడు, పవిత్రుడు, సత్యవంతుడు యేసు మాత్రమే.

నేను ఆలోచనలో పడ్డాను. ఆయన కూడ హిందూ మతంలో నుండి రక్షించబడిన వ్యక్తి, ఆయన మరలా నేను వెళ్ళనందున నా కొరకు కబురు చేసాడు యేసే దేవుడు కావచ్చు నేనిపుడు నమ్మను నాన్నగారు ఇష్టపడరు. నాకు ఉద్యోగం వచ్చినపుడు స్వేచ్ఛ ఉంటుంది అపుడు నమ్ముతాను అన్నాను, నేను ఈ వయసులో నమ్ముకుంటే సినిమాలు చూడలేను విలాసాలకు దూరం కాలేను నన్ను వదిలేయండి అని అడిగాను. నేను క్రీస్తును నమ్మితే మా నాన్న డబ్బులు పంపరు క్రైస్తవులను ద్వేషిస్తాడు. నా చదువు ఆగిపోగలదు. నాకీ క్రైస్తవ్యం వద్దండి అన్నాను. నేను ఆయన చెప్పే సువార్తకు దూరమయినా క్రీస్తు నన్ను విడిచిపెట్టలేదు. నశించిపోయిన దానిని వెదకి రక్షించడానికి మనుష్య కుమారుడు ఈ లోకానికి వచ్చారు. నన్ను రక్షించుటకు నా దగ్గరకు వచ్చి నీవు సత్యమైన దేవునిని తెలుసుకొనిన తరువాత సత్యాన్ని నమ్ముటకు వెంబడించుటకు ఎందుకు భయపడుతున్నావు. నీ మీదికి లేచువారితో యుద్ధం చేసి నీకు న్యాయం చేస్తాను. నీతో వ్యాజ్యమాడువారితో నేను వ్యాజ్యమాడుతాను నీవు పోరాడు వారితో



నేను పోరాడుతాను. ధైర్యంగా నిలబడు నేను నిన్ను నడిపిస్తానని చాలా మాటలు చెప్పి అభయమిచ్చారు. ఆ సమయంలో ఏదో అతీత శక్తి నన్ను ఆవరించి నీవు ఈ క్షణం సత్యాన్ని స్వీకరించు అని చెప్పాడు. ఒక దైవ ప్రేరణ కల్గింది. పరిశుద్ధాత్ముడు పాపమును ఒప్పించును. సత్యమును గ్రహింపచేయును. సత్యం కొరకు సాక్షిగా నిలబెట్టును అన్న మాట ప్రకారము పరిశుద్ధాత్ముడు నన్ను తాకి బలపర్చాడు. నేను దేవుని నమ్మాను రక్షణ పొందాను బాప్తిస్మం తీసుకోవడానికి సిద్ధమని చెప్పాను. అరె, అంత త్వరగా బాప్తిస్మం తీసుకొను నిర్ణయానికి వచ్చావా? మారుమనసుకు తగిన ఫలం ఫలించకుండా ఫలము అనగా క్రియలు చూడకుండా బాప్తిస్మం ఇవ్వను అన్నారు. 3 నెలల తరువాత విప్లవాత్మకమైన మార్పు కలిగింది. పాపమును అసహ్యించుట కారంభించాను. నా స్నేహితులు చేస్తున్న పాపాలను సహించలేకపోయేవాడిని.

చెడు మాటలు మాట్లాడకండి, సినిమాలు చూడకండి, పాపపు పనులకు దూరంగా ఉండండి అని అనేకులకు చెప్పుటకారంభించాను. నా రూములో మా స్నేహితులు నాతో పాటు రమ్మంటే ఆ దేవుడు వద్దని అన్నావు, మేము సర్టిఫికెటు కొరకు విన్నాము వచ్చేసాము కద నీలాగ మతం మార్చుకొని యేసే దేవుడని అంటున్నావు పిచ్చి పట్టిందా అన్నారు.

నన్ను దేవుడు దర్శించాడు, సత్యమును గ్రహింపచేశాడు. ఆ దేవునికే వందనాలు అని స్నేహితులకు చెప్పాను. నాకు సువార్త చెప్పిన మాస్టారు నాలో మార్పును గమనించి ఆయనే నన్ను పిలిచి నీటి బాప్తిస్మం ఇప్పించారు. పరమానంద భరితుడనై రోడ్డుపై కీర్తనలు పాడుతూ సాగిపోయాను. నా స్నేహితులు హేళనగా నవ్వసాగారు. తరువాత మా ఇల్లు చేరాను. గతంలో మా ఇంట్లో దీపారాధన నేనేచేసేవాడిని. నేనుచేయదలచ లేదు ఆ స్థలానికి వ్యతిరేకంగా నిలిచాను. ఎందుకిలా చేస్తున్నావని మా నాన్న నన్ను నిలదీశారు. సృష్టికర్త అయిన దేవుని నమ్మాను సృష్టిని నేను పూజించను వీటితో నాకు పొత్తు లేదని సూటిగా జవాబు చెప్పాను. నాన్న ఆశ్చర్యపడ్డారు. అప్పటి నుండి నాన్నకు నామీద వైరం ఏర్పడింది. నన్ను ఆదివారం ఆరాధనకు వెళ్ళనీయకుండా ఆదివారం పొలం పనులు అప్పగించేవారు. అది గ్రహించి శనివారం నాడు ఆ పనులు ముగించుకొని ఆదివారం పోరుమామిళ్లలో ప్రార్థనకు వెళ్ళేవాడిని. విశ్వాసికి అవిశ్వాసితో పొత్తెక్కడ? మా నాన్నతో పొత్తు కుదరక చాలా ఏడ్చాను. ప్రభువు కృప వల్ల పోలీసు ఉద్యోగం ఇచ్చి హైదరాబాద్‌కు ట్రైనింగు కొరకు పంపారు.

ఉద్యోగములో నా పవిత్రతను కాపాడుకుంటూ మంచి భాషను నా విశ్వాస జీవితాన్ని ఆరంభించాను. మందిర కూడికలలో ఎడతెగక పాల్గొనేవాడిని.

ప్రభువే నన్ను సవ్యంగా నడిపిస్తున్నాడు.

**పోలిసు ఉద్యోగిగా అనేక శ్రమలు ఎదుర్కొనుట :**

నేను పని చేస్తున్న ఉద్యోగమునకు నాపై ఆఫీసరుగారు కొత్తగా వచ్చారు. డబ్బులపై తృష్ణ కల్గి లంచాలు తీసుకునేవాడు. నన్ను లంచాలు తీసుకొని తీసుకురమ్మని ఆజ్ఞలు జారీ చేసేవాడు. నేను సమ్మతించలేదు. నేనొక ఫైలు ఆయనకు ఇవ్వగా ఆ ఫైలును విసిరేసాడు. డబ్బులు ఇప్పించలేదని కోపం పెట్టుకొని నన్ను బాధించాడు. నాకు చాలా బాధ కల్గి దు:ఖం వచ్చింది, లంచం తిను తినిపించు అని బాధించాడు. మరొక ఆఫీసరు నా పరిస్థితి గమనించి నీవు నీతిమంతుడవు చాలా పవిత్రంగా ఉన్నావు బాధపడకు అని ఓదార్చాడు. ఒకని ప్రవర్తన దేవునికి ఇష్టమయినపుడు శత్రువులు మిత్రులుగా మారుటలో సందేహం లేదు. ఆర్.యస్.యస్‌లో ఉన్న యస్.ఐ గారు దేవుని కృప వల్ల మిత్రునిగా మారి నాకు జరిగిన అవమానమునకు బాధపడి ఆదరించాడు సమర్థించాడు. నీ దేవుడే నీకు సహాయం చేస్తాడని చెప్పాడు ఒక రోజు డ్యూటిలో ఉండగా తెల్లవారు జామున ఒక కానిస్టేబుల్ కిందపడి కొట్టుకొనుట చూచాను.

ఆ సమయంలో నేను ప్రార్థనలో ఉన్నాను అది దురాత్మ పనిగా భావించి యేసు నామంలో దురాత్మను గద్దించి వదలిపొమ్మని ఆజ్ఞాపించాను. మోహన్ రెడ్డి ఏం మంత్రం చదివావు ఆతను లేచి కుర్చున్నాడు అని చెప్పాడు. ప్రభువు ఇద్దరు ముగ్గురు కూడి ప్రార్థన చేస్తే మనవి ఆలకిస్తారని చెప్పి దేవుని సమక్షంలో సాతాను నిలువలేదని అన్నాను. ఆ ఇద్దరు యస్సైగార్లు మాట్లాడుకున్నారు మనకు అనుకూలమయిన కానిస్టేబుల్‌ని తెచ్చుకుందాము లంచాలు తీసుకుంటూ మనకు ఇచ్చేవారు కావాలి మోహన్ రెడ్డి వద్దని తలంచారు. నేను క్లర్కుగా ఉండేవాడిని అపుడు బాబురావు అనే కానిస్టేబుల్ ఆ గదిలోకి రాగానే పడిపోయాడు ఏదో మంత్రం చెప్పాడు అతను లేచాడని నా గురించి చెప్పాడు. ఆయనకు భయం కల్గింది, నా దగ్గరకు వచ్చి నాపై మంత్రాలు జపం చేయవద్దు నీవు ఏ రీతిగా చేసుకుంటావో అలాగే చేసుకో అని ప్రేమగా మాట్లాడసాగాడు. అతను 3 నెలల్లో బదిలీ అయి వెళ్తూ



కొత్త యస్సైకి నన్ను పరిచయం చేసాడు చాలా నీతిమంతుడు, లంచం తీసుకోడు లంచం ఇప్పించడు యేసు క్రీస్తును నమ్మాడని పరిచయం చేసాడు. నేను బాప్తిస్మమునకు ముందుగా రక్షణ పొంది భయపడుతున్న రోజుల్లో భయపడకు, ధైర్యం వహించు నీతో వ్యాజ్యము చేయువారితో నేను వ్యాజ్యము చేస్తానని అభయమిచ్చిన రీతిగా నా ఉద్యోగంలో సహాయం చేసారు. నీతో యుద్ధం చేయువారితో నేను యుద్ధం చేస్తానని సెలవిచ్చాడు. ఆఫీసులో సాయంత్రం తరువాత ఒక వ్యక్తి వచ్చి నేను కొన్ని ప్రశ్నలు అడుగుతాను జవాబిస్తావా అన్నాడు. నీవు ప్రశ్నించే ముందు నేను ప్రార్థన చేసుకొని వస్తానన్నాను. దానియేలు కూడ స్నేహితులతో కలిసి ప్రార్థించి రాజు సముఖానికి వెళ్ళాడు అలాగే దేవుని జ్ఞానం కొరకు ప్రార్థించాను. ఎదుటి వ్యక్తి నాకన్న గొప్పవాడు నీవు అంతకంటే గొప్పవాడివి ప్రభువా అని నీ శక్తితో నింపు ప్రభువా అని ప్రార్థించాను. అతనికి సమాధానం చెప్పు ధన్యతనీయండి అని ప్రార్థించాను. తప్పు చేస్తే పట్టుబడినపుడు సిగ్గుపడిన రీతిగా వెళ్ళిపోయాడు. నేనేమైనా చేయగలను అనే అతిశయం పనికి రాదు. ఎదుటివారు మనకంటే శక్తి గలవారు అని గ్రహించాలి. అతని కంటే దేవుడు గొప్పవాడు గనుక దేవునిని ప్రార్థించి జవాబివ్వాలనే అవగాహన ప్రభువు నాకిచ్చారు. దేవునిపై ఆధారపడాలి. దేవునిపై ఆనుకొనువాడు తలవంచడు. సిగ్గుపడడు. నీతిమంతుల తల ఆయన పైకెత్తును. నీతి అనగా ఆయనను నమ్ముకొనుటయే నీతి, ఎవని మనసు ఆయన మీద ఆనుకొనునో వానిని పూర్ణ శాంతి గలవానిగా చేస్తాడు. యెషయా 23:6

దేవుడిచ్చిన రక్షణ నన్ను గౌరవాన్నందించి చక్కగా కాపాడినది. నా పరలోకపు తండ్రికి మహిమ కలుగును గాక.

**అదే ఆఫీసులో మరొక సంఘటన :**

మా ఆఫీసరు నన్ను సిగరెట్లు మందులు తెమ్మన్నాడు, నేను నిరాకరించానని నన్ను కౄరంగా దుర్భాషలాడి బాధించాడు. నేను తినే పదార్థములు తెస్తాను గానీ మందు పదార్థాలు తేనని నిరాకరించాను. అవన్నీ ఆరోగ్యానికి నష్టం కల్గిస్తాయండి అన్నాను. నేను దేవునికి లెక్క చెప్పాలన్నాడు. చాలా మూర్ఖుడైన ఆఫీసరు. ఆ ఆఫీసరు పళ్ళు కూడా సరిగ్గా తోమడు, ఎందుకని అడుగగా సింహం పళ్ళు తోముకోదు కదా అన్నాడు. జంతువులతో పోల్చుకొని అవివేకిగా ఉండేవాడు. నాపై తప్పు మోపి ఏమి

చేయకపోయినా బదిలీ చేయుటకు ప్రయత్నించాడు. తోటి వారంతా నా పరిస్థితి గుర్తించి చాలా అన్యాయమని బాధపడ్డారు. నన్ను వెంటనే బదిలీ చేయించారు. నాపై కేసు పెట్టారు. మందు సీసా తేలేదని బదిలీ చేయించారు. డి.ఐ.జి ఆఫీసరు మాట వినలేదు. సిగరెటు హానికరం అని చెప్పాను. మీరు నశించుట నాకు నా ప్రభువుకు ఇష్టం లేదని చెప్పాను. అర్థం కాని వారికి చెప్పాలని ప్రభువు నన్ను ప్రశ్నిస్తే ఏమి సమాధానం చెప్పాలి అన్నాను. నేను మిమ్ములను వ్యతిరేకించుట నాకు కష్టం లేదు దేవునికి భయపడ్డాను అని చెప్పాను. నన్ను బదిలీ చేసి బాధించినవారు మరణించారు. నేను శాపం లేదు ప్రేమామయుడగు దేవునికి కోపం తెప్పిస్తే ఆయన ఊరకుండడు నీమిదికి లేచువారితో యుద్ధం చేస్తానన్నాడు. చేసాడు. ఆ తరువాత వేరే స్థలంలో డ్యూటి చేయుటకారంభించాను. కొందరు పోలీసు బృందానికి గైడ్‌గా ఉండేవాడిని. నేను ఒక నగ్న స్త్రీ ఫోటో చూచాను, మనమున్న గదిలో అసభ్యకరమైనవి ఉండరాదు ఆయనకు కోపం వస్తే నేను భరిస్తానని పంతంగా చెప్పాను. అసభ్యకరమైన దృశ్యాల్ని చూడలేనని దానిని చింపివేసాను. ఆ తరువాత వచ్చి చూచి బాగున్నారా అన్నాను. నీ భక్తి నీ దగ్గర ఉంచుకో గాని అందరిపై రుద్దవద్దని పౌరుషంగా కోపంగా మాట్లాడారు.

భక్తి విషయం మాట్లాడవల్సి వస్తే నేను నమ్మిన దేవుడు చాలా పరిశుద్ధుడు ఆ దేవుడు ఉన్నవాడు అనువాడు అనే దేవుడు మీ దగ్గరకు వచ్చి దర్శనమిస్తే లేదా మాట్లాడితేనే మీరు నమ్మండి అని ధైర్యంగా చెప్పాను. మనకు వాదించే అనుభవం వద్దండి అన్నాను.

ప్రభువా నీవే ఆయనను దర్శించండి అని ప్రార్థించాను మూడవ రోజు ఆయన పోలీసు స్టేషనుకు వచ్చారు. ఎంతో సౌమ్యంగా ప్రశాంతంగా కనిపించారు. మిమ్ములను హింసించిన వారికై మీరు ప్రార్థించగలిగితే మార్చగలరు. మొదటి రోజు నన్ను బాధించినందుకు ఆయనకు కల వచ్చిందంట సబ్బు రుద్దుకొని స్నానం చేస్తే సబ్బు పోలేదు, మురికి పోలేదంటా ఆ పక్కనే తెల్లని వస్త్రములతో ఒక వ్యక్తి కనిపించారని నా దగ్గరకు రా నీ మురికినంతా తీసివేస్తానన్నారంటా రెండవ రోజు మూడవ రోజు కూడా అదే కల వచ్చి కలత చెందానని నా దగ్గరకు వచ్చి నమస్కరించాడు.

ఆయనకు భయం కల్గింది. నీరు సబ్బు నష్టమయింది ఆ వ్యక్తి ఎవరు ఆయన స్వనీతి స్వంత కార్యాలు, మీ స్వంత ప్రయత్నాలు శుభ్రం చేయలేవు తెల్లని వస్త్రములు



ధరించిన వ్యక్తి యేసు ప్రభువే ఆయన వాక్యం ద్వారా ఉదక స్నానం చేయిస్తే పాపాలు పోతాయి పాప నివారణ లభిస్తుంది, క్రీస్తు తన రక్తంతో కడుగుతారు. పరిశుద్ధాత్మతో నిన్ను శుద్ధి చేస్తారు. ఈ కార్యాలచే నీవు శుద్ధిపొంది పాప విముక్తి లభించే ధన్యత పొందగలవు. నీరు అనగా వాక్యం సత్య వాక్యము చదివితే నీ పాపములన్ని మీకు కనబరుస్తాడు, పరిశుద్ధాత్ముడు పాపాలు ఒప్పుకునే రీతిగా సహకరిస్తాడు. ఆ తరువాత నీటి బాప్తిస్మం ద్వారా దేవుడి బిడ్డ అయ్యే యోగ్యత పొందగలరు. ఈ పద్ధతుల ద్వారా విముక్తి లభిస్తుంది. వైశ్యుడైన ఆ వ్యక్తి క్రీస్తును నమ్మి నేడు వరంగల్ పట్టణంలో దేవుని సేవకుడిగా క్రీస్తు పరిచర్య కొనసాగిస్తున్నారు. ఫలక్‌నామలో స్థలం ఉంది దాని భద్రత బాధ్యత నాకిచ్చారు. ఆ రోజుల్లో ప్రార్థించగా పరిశుద్ధాత్మ అభిషేకం ప్రభువిచ్చారు. భాషలలో మాట్లాడే ధన్యత ఇచ్చారు. దీనులకు వర్తమానం అందించే భారం ఎక్కువైంది. బందీ గృహంలో వారికి విడుదల ప్రభువు హితవత్సరం ప్రకారంగా ఆత్మ నన్ను తాకి అతనిని సంధించగా తనకై తాను పాపాలన్ని ఒప్పుకొనుటకు విరిగినలిగిన హృదయమిచ్చారు. ఆయన తన ఇంటికి ఆహ్వానించారు. చాలా గుడిసెలు ఉన్నాయి ఆయన ఒక పెద్ద సుడిగాలి లేచి ఖంగారు పెట్టింది.

ఆ సుడిగాలి పైభాగం లేపింది, మా మీద పడకుండా దేవుడు కాపాడారు. గతంలో యేసు దోనెలో తుఫాను వచ్చింది, దేవుడు మాతో ఉన్నాడని ఆనందం కల్గింది. బాధ కల్గి కప్పు వేసుకోమని కొంత సొమ్మును ఇచ్చాను. నీతిమంతులకు ఆపదలు అనేకములు వస్తాయి. అయన అద్భుతకరంగా తప్పిస్తాడు నాకు ఆపద కల్గిననూ తప్పించి రక్షించారు. అక్కడే మంచి సహవాసం ఏర్పడింది. ఉదయం నుండి సాయంత్రం వరకు నీరు కూడ త్రాగను సైకిల్‌పై వెళ్తు ప్రార్థించసాగాను. ఒక వ్యక్తి దగ్గరకు వచ్చి కింద పడిపోయాడు. అతనిని చంపుతానని సాతాను బెదిరించింది. యేసు నామంలో ప్రార్థించగా పోయింది ఆ సమయంలో దురాత్మ శక్తి నుండి విడుదల నాలో ఆత్మ నింపుదల నిచ్చి బలహీనతలో గొప్ప బలమిచ్చాడు. అట్లే ఉపవాసం కొనసాగించాను.

మిగిలిన రోజులు వేసవిలో ఉండగలనా? అని ఆలోచించగా నాపై చల్లని మేఘం ఆవరించింది. ఆనాడు ఇశ్రాయేలీయులను పగలు మేఘ స్తంభము రాత్రి అగ్ని స్తంభములు సమకూర్చారు ఇది పూర్తయిన తరువాత 21 రోజులు మజ్జిగతోను 21 రోజులు నీరు తాగి ఉపవాసమున్నాను. 40 రోజుల ఉపవాసాన్ని ఆరంభించాను,

సదాశివపేటలో చర్చిలో ప్రార్థిస్తూ వాక్యం బోధిస్తూ కొనసాగాను 35 రోజుల తరువాత నీరు లోనికి పోలేదు, చాలా బలహీనుడనయ్యాను, సాతాను దీక్షను ఆపమని చెప్పింది, ఆయనచనిపోడు బ్రతుకుతాడని ఇద్దరికి ప్రభువు బయలు పర్చారు, 39వ రోజు ఆత్మ శక్తి బలంగా ఆవరించింది. నా శరీరంలో బలహీనతలన్ని పారిపోయాయి. ప్రార్థన చేసి బయటకు రాగానే అనారోగ్యం రాలేదు. ఆరోగ్యంగా ఉన్నాను. నడికుదురు అనే గ్రామంలో వాక్యం వింటూ ఉండగా ఒక స్త్రీ వ్యతిరేకించింది. నీ సముఖంలో వెలుగు చూడలేకపోయింది. మోషే అట్టి అనుభవం పొందాడు యేసు వైపు చూస్తే ఆయన మనవైపు చూస్తాడు. సూర్య కాంతిలా దేవుని కాంతి నాపై ప్రకాశించింది. ఒక స్కూల్లో మీటింగులో ఉండగా నీ ముఖం నుండి వెలుగు వస్తుందని ప్రశ్నించారు. అందరినీ ప్రేమించే దేవుడు ఆయనకు స్వార్థం లేదు. దురాత్మలు పారిపోయాయి, తోటి ఉద్యోగస్తులు నాపై వెలుగు ప్రకాశించుట చూచారు. అది దేవుని కృప.

**ఆత్మల జాలరిగా జీవించుట :**

ఒకసారి హరిజనవాడలో మాఊరిలో మీటింగు పెట్టాను దేవుని మాటలు చెప్పాలని నేను నా కుమారునితో వెళ్ళాను. చాలా మంది మంది చేరారు, చిన్న కుమారుడు నడుస్తూ ఉండగా యంద్ర గబ్బ కుట్టింది. మంత్రము వేస్తానన్నారు ఇశ్రాయేలీయులలో మంత్రము లేదు, శకునము లేదు ఏ మందు గానీ మంత్రం కాని వద్దు. యేసు నామంలో ప్రార్థిస్తున్నాను. విషయం వినగలిగిన ప్రభువు శక్తిమంతుడవు, ఈ ప్రజల నిమిత్తము గొప్ప కార్యం చేయండి. ఒక దయ్యమును బాగు చేసాడు. చివరిగా శ్రీశైలం అనే వ్యక్తి అనారోగ్యం కల్గి బాధలో ఉండగా ప్రార్థించమన్నారు. 2 రోజులలో మరణమునకు సిద్ధమయ్యాడు ఆస్పత్రిలో వైద్యం లేదని ఇంటికి పంపివేసారంట. నేను అతని దగ్గరకు వెళ్ళి చెవిలో ఎలా ప్రార్థించాలో వివరించాను. ప్రార్థన చేయసాగాడు ప్రభువా నేను పాపిని నన్ను శుద్ధి చేసి మంచి ఆరోగ్యం కలుగచేసి నా పాపములు క్షమించి రక్షించు, అని ప్రార్థన చేసాడు. గతంలో నా భార్యకు కల వచ్చింది ప్రాణాపాయంలో ఉన్న వ్యక్తికి మీ ప్రార్థన ద్వారా స్వస్థత వస్తుందని తెలిపింది. ఈ వ్యక్తి గురించి నా భార్యకు చెప్పారని ప్రార్థించాను, స్వస్థత లభిస్తుందని ఆదివారం మందిరానికి వస్తాడని ప్రవచనాత్మకంగా చెప్పాను. శనివారం రాత్రి అద్భుత స్వస్తతనిచ్చాడని తెలిపాను. ఆత్మ దేవుడు ముట్టాడని ధైర్యంగా చెప్పాడు.



వారంతా నడిచి చర్చికి వచ్చారు. ఆ రోజు పేతురు కొరకు ప్రార్థించగా అందరము నమ్మలేదు. దేవుడు అద్భుతాలు చేయగలడు. ఒకసారి ఆఫీసులో ఉండగా ఒక వ్యక్తి వచ్చారు నిజానికి సిగరెట్టులో తగరం ఉంటుంది, మంట పెడితే ఆ పొడరు పొగలా వస్తుంది, ఆ వ్యక్తి మత్తు రాకూడదని ప్రార్థించగా ఆ పవరు పోయింది. అతనికి కోపం వచ్చి దుర్భాషలాడాడు. ఒక గంట తరువాత వచ్చి తెలియక కోపపడ్డాను క్షమించు నేను బైకు అమ్మి మందు తాగాలనుకున్నాను కానీ నీ వల్ల ఆ స్థితి నుండి తప్పించబడ్డాను డబ్బు నష్టం కాలేదని తప్పు ఒప్పుకున్నాడు. కోపంతో మిమ్ములను నిందించాను ఇప్పటి నుండి తాగను అన్నాడు. ఎంతోమంది ప్రార్థన ద్వారా మార్పు చెందారు. ఎన్నికలేని నన్ను వెదకి రక్షించి ఆత్మల జాలరిగా మార్చి ఆత్మతో నింపి గొప్ప అద్భుతాలు చేసి అనేకులు క్రీస్తును విశ్వసించునట్లు క్రీస్తే రక్షకుడని ఆశ్రయించారు. నా బిడ్డలను మంచి విద్యావంతులుగా తీర్చిదిద్దారు, గొప్ప దేవుడిని నమ్మి కుటుంబమంతా దేవుని సేవిస్తున్నాము. దేవునికే మహిమ కలుగును గాక. హల్లెలూయా. ఆమెన్.

# 3. నేను నిరాశలో ఉండగా నేనే సజీవుడను, క్రీస్తునని తెలిపి గొప్ప సాక్షిగా మార్చి సేవలో నిలిపారు.

**శ్రీ డాక్టర్ ప్రేమ్‌రాజ్ గారు, హైదరాబాదు ఫోన్ : 9885901127**

**నేను ఆకలిగొంటిని, మీరు నాకు భోజనము పెట్టితిరి, దప్పి గొంటిని, నాకు దాహమిచ్చితిరి, పరదేశినై యుంటిని నన్ను చేర్చుకొంటిరి దిగంబరినై యుంటిని, నాకు బట్ట లిచ్చితిరి రోగినైయుంటిని, నన్ను చూడవచ్చితిరి, చెర సాలలో ఉంటిని నాయొద్దకు వచ్చితిరని చెప్పును. మత్త 25:35-36**

**పరిచయం:-**



ప్రభువు నామమునకు మహిమ కలుగును గాక, దేవుడు నన్ను పిలిచిన పిలుపును బట్టి దేవునికే కృతజ్ఞతలు చెల్లిస్తున్నాను, నా సాక్ష్యము దేవుని దృష్టికి అంగీకారము కావాలనియు, అత్యంత దీవెనకరంగా మారాలని, అంచెలంచెలుగా చదువరులంతా ఆత్మీయంగా అభివృద్ధి పథంలో కొనసాగాలని దేవుని ప్రసన్నత సదా విశ్వాసులతో నుండి కృపతో నా సాక్ష్యం దీవెనకరంగా ఉండాలని నా దీన ప్రార్థన. నాకు నచ్చిన పాటలోని కొన్ని మాటలు చెప్పి నా సాక్ష్యాన్ని వివరిస్తాను.

**పల్లవి: దేవా నీతలంపులు అమూల్యమైనవి నా యెడ**
**నా యెడల నీకరుణ సర్వసదా నిలచుచున్నది**

1. ఎట్లు మౌనముగా ఉందు ప్రభూ చెల్లించక స్తోత్ర గీతము
కాలమంతా పాడుచుండెదా నీ ప్రేమ అమూల్యమైనది.

1986లో రక్షణానుభవం తరువాత సేవ పిలుపు ఉన్ననూ 1996లో సంపూర్ణ సేవకు సమర్పించుకున్నాను. నేడు దేవుడు విభిన్న ప్రదేశాలలో తన సేవలో చాలా తీవ్రంగా వాడుకొనుచున్నాడు. గత 20సంవత్సరాలుగా నాకు దేవుడప్పగించిన ప్రత్యేక పరిచర్య జైలును దర్శించి ఖైదీలకు సువార్త బోధించు పరిచర్యలో ఉన్నాను. ఎడతెగని సేవ అయినా చేస్తున్నాను. జైలులో ప్రవేశం చాలా క్లిష్టమైనది, బైబిలులో క్రీస్తు స్వయంగా చెప్పిన మాటలలో –



నేను ఆకలిగొంటిని, మీరు నాకు భోజనము పెట్టితిరి, దప్పిగొంటిని, నాకు దాహమిచ్చితిరి, పరదేశినైయుంటిని నన్ను చేర్చుకొంటిరి, దిగంబరినై యుంటిని, నాకు బట్టలిచ్చితిరి, రోగినైయుంటిని, నన్ను చూడవచ్చితిరి, చెరసాలలో ఉంటిని నాయొద్దకు వచ్చితిరని చెప్పును.

ఈలాంటి వారికి సేవ చేస్తే నాకు చేసినట్లే అన్నాడు. నన్ను తీవ్రంగా ప్రభావితం చేసింది. అభాగ్యులు, అనాథలు, పేదలను కనికరించి వారికి సువార్త బోధిస్తూ అవసరంలో ఉన్న వారికి సహాయపడి ఆదుకొని ఆహారము పెట్టుట నా కర్తవ్యం గా స్వీకరించాను. ప్రభువు తెరచిన ద్వారము ఆధారంగా క్రీస్తు పలికిన మాటల్లో చివరి భాగం చెరసాలలో ఉంటిని చూడవచ్చితిరి అనే మాట ద్వారా అనేక ప్రాంతాలలో ఉన్న చెరసాలలను దర్శించుటకు ఆరంభించాను. అర్హత ప్రభువారిచేత పొందాను. నేటికి 20 సంవత్సరాలుగా ఈ సేవ కొనసాగిస్తూ 5,00,000 మంది ఖైదీలకు క్రీస్తు సువార్త బోధించగా కొన్ని వేల మంది క్రీస్తును రక్షకునిగా అంగీకరించారు, కొన్ని వందల మంది సువార్త సేవకులుగా చిన్న చిన్న గ్రామాలలో చిన్న సంఘాలు నిర్మించుకొని సేవకులుగా ప్రభువును సేవించుట నాకు చాలా ఆనందం కలిగిస్తుంది. జైలులో ఉన్న విశ్వాసులు చిన్న బృందాలుగా ఏర్పడి ఆరాధన జరుపుకొనుట విశేషము, నేను ఖైదీల గతాన్ని ప్రశ్నించగా క్షణికావేశంలో భార్యలను చంపినవారు, స్నేహితులను చంపినవారు, చాలా రకాలుగా తప్పు చేసి వచ్చినవారు.

ఒక వ్యక్తి భార్యను చంపి జైలుకు వచ్చాడు యావజ్జీవ ఖైదీగా ఉన్నాడు అతని ముగ్గురు పిల్లలను చేరదీసి హాస్టలులో పెట్టి మంచి ప్రైవేటు స్కూలులో చదివించుట వల్ల ఆ తండ్రి ఆనందించి కన్నీరు కార్చాడు, ప్రతి ఆదివారం పిల్లలను తండ్రి దగ్గరకు తీసుకువెళ్ళేవాడిని, పిల్లలు మాకు నాన్న ఉన్నాడు అని ధైర్యంగా ఉండేవారు. ఈ విధంగా అన్ని జైళ్లలో పరిచర్య చేస్తున్నపుడు ఖైదీల పిల్లలకు ఆశ్రయం కల్పించి, స్కూలులో చదివించే భారం కలిగి దేవుని పని చేయుట వల్ల తృప్తి చెందుతున్నాను. కొందరు ఖైదీలు డబ్బులకు ఆశపడి నేరము ఒప్పుకొని త్వరలో జైలు నుండి రప్పిస్తాము అన్న వారి మాటలు నమ్మి మోసపోయినవారిని ప్రభువు రక్షించగా ఊరట పొందుట గమనించాను.

నా పరిచర్యకు క్రీస్తును సేవించుటకు ఆధారమైన నా రక్షణ అనుభవంకు నా వెనుక సాక్ష్యానుభవం వివరిస్తాను.

నేను ఉన్నత విద్యను అభ్యసించాను, మంచి ఉద్యోగిగా ఉన్నాను, నా తల్లి అతి ప్రేమతో పెంచినందున ఆమెను అతిగా ప్రేమించేవాడిని. నా తల్లి బహుగా విగ్రహారాధన చేసేది, నేను కూడా ఆమెతో ఏకీభవించేవాడిని, మడి కట్టుకొని పూజలు చేయుట, శ్లోకాలు చదువుటయందు ఆసక్తి ఉండేది.

కొన్ని సార్లు నేను పనుల వల్ల ఇంటికి రావడము ఆలస్యమైతే నా కొరకు నిద్రాహారాలు మాని కనిపెట్టేది, నా తల్లి రోగగ్రస్తురాలయినపుడు విగ్రహాల ముందు చేరి చాలా ఏడ్చి ప్రార్థించేవాడిని, నీవే నా తల్లిని బాగు చేయాలని ఏడ్చేవాడిని. ఈ విధంగా బాధతో రోజులు గడిపే రోజుల్లో ఒక ఉదయం అల్పాహారం తింటూ నాపై ఒరిగిపోయింది చూడగా ప్రాణం పోయింది. గట్టిగా కేకలు వేసాను అమ్మా అని పిలిచాను పలుకలేదు, డాక్టర్లు, నర్సులు అమ్మను చూచారు. అమ్మ నీకు లేదు అన్నారు. నా గుండె పగిలిపోయింది. గట్టిగా ఏడ్చాను, అక్కడున్నవారందరూ ఏడ్చారు. అమ్మా, నన్ను వదిలిపెట్టి ఎలా వెళ్ళిపోయావు నన్ను ఒంటరి చేశావు అని ఏడ్చాను. ఆస్పత్రి నుండి టాక్సీలో ఇంటికి చేరు సమయంలో దారిలో దేవాలయంలో రోజు పూజించే విగ్రహాల దగ్గరకు వచ్చేసరికి గతంలో విగ్రహారాధనతో బ్రతికిన జీవితం జ్ఞాపకం వచ్చింది విగ్రహాల దగ్గర సహస్ర నామాలు జపించేవాడిని. అమ్మ ఆసుపత్రిలో ఉండగా మూడు పూటలు భోజనం స్వయంగా తీసుకొని వెళ్ళి సపరిచర్యలు చేశాను. చాలా ప్రేమించినా వైద్యం చేయించినా ఆమె బ్రతుకలేదు. నేను చేసిన పూజలు ఫలించలేదు, నాకాదేవతపై తీవ్ర అసహ్యత కలిగింది. అమ్మను ఆరోగ్యంగా తీసుకువస్తున్నానని చుట్టు పక్కల వారు కారు దగ్గరకు చేరారు. అమ్మ మరణించిందని తెలుసుకొని చాలా ఏడ్చారు. ఆ ప్రాంతమంతా ఏడ్పులతో నిండిపోయింది. దహన సంస్కారాలు ముగించాను. ఒక్కడినే నా గదిలో ఉండి చాలా ఏడ్చేవాడిని, నా పూజలు ఫలించలేదన్న బాధ కల్చివేసింది. నిరాశ నుండి నిజ దేవుని తెలుసుకోవాలన్న కోరికతో హిమాలయాలకు వెళ్ళిపోదలచి పడుకున్నాను. హిందూ దేవుళ్ళు దర్శనమిచ్చి నా కోరికలు తీర్చగలరని నమ్మాను ఋషులు తపస్సు చేస్తే దర్శనమిచ్చేవారు అన్న సత్యము అందరికి తెలిసినదే నా బంధువులకు చెప్పకుండా వెళ్ళిపోవాలనుకున్నాను నా తీర్మానము దృఢపరచుకొని అమ్మకు సంస్కరణ కార్యక్రమము పూర్తయ్యాక ప్రయాణమును సిద్ధం చేసుకున్నాను. తలుపులు గడియ వేసుకొని నిద్రకుపక్రమించాను. ఒక వ్యక్తి అకస్మాత్తుగా లోనికి ప్రవేశించి నా యెదుట నిలిచాడు. తెల్లని వస్త్రములు ధరించాడు, అతని చేతిలో ఒక పుస్తకమున్నది, నా వైపు చూచి నా కుమారుడా గత



రాత్రి నిజమైన దేవుడు నాకు కనబడాలని కోరావు కద, అందుకే నేను వచ్చానని తెలిపాడు. ఈ గదిలోనే నిజ దేవుని చూపిస్తా నంటున్నాడని తలంచాను ఆయనను తేరి చూచాను, మీరెవరు? ఎలా వచ్చారు? నాకు చెప్పండి చాలా భయంగా ఉంది అన్నాను. తలుపులు వేసే ఉన్నాయి కదా నేను నీకు దేవుని చూపించడానికి వచ్చాను అన్నాడు. నేను చూపించండి అన్నాను, నీవు మంచము దిగు అని చెప్పాడు ఆ క్షణము నేను మోకరించాను, చేతులు జోడించాను, మౌనంగా ధ్యానించసాగాను వెంటనే ఒక హస్తము నా తలపై ఉంచబడింది. చేయి నాకు చాలా బరువుగా తోచింది, కొత్త భాషలో మాటలు విన్నాను, నాకేమి జరుగుతున్నదో అర్థం కాలేదు, వర్ణించలేని స్థితిలో ఉన్నాను. తలపై చేతులుంచి ప్రార్థించిన వ్యక్తి ప్రార్థన ముగిసింది. నేను నేలపై పడిపోయాను. తరువాత కళ్ళు తెరిచాను, ఆ గదిలో ప్రవేశించిన వ్యక్తి కనిపించలేదు. గది అంతా అద్భుత ప్రకాశంతో నిండిపోయింది. నన్ను తలపై చేయి పెట్టి దీవించారని దృఢంగా నామ్మాను. ఆ క్షణంలో గొప్ప ప్రకాశవంతమైన వెలుగు ఉన్న గదిలో మరింత గొప్ప కాంతి వంతంగా ఒక సిలువ నన్ను సమీపించింది. ఆ సిలువ నుండి మాటలు వినిపించాయి. నా కుమారుడా సజీవుడైన దేవుడను నేనే, రక్షకుడను నేనే, నీ ప్రభుడను నేనే, నీ మనసు తెలిసిన దేవుడను, నీ దగ్గరకు వచ్చినది నేనే. నేనే యేసు క్రీస్తును అన్నాడు ఆ మాట వినగానే క్రింద పడిపోయాను, నా గదిలో కాంతి ఇంకా ఉంది, అది స్థిరంగా నిలకడగా ఉంది. నాకు నిజమైన దేవుడెవరో అర్థమయింది, ఆయనే యేసు క్రీస్తు నేను నమ్మిన యేసు క్రీస్తును ఆశ్రయించి నా జీవితం నీకే ఇస్తానని మనసులో నిబంధన చేసుకున్నాను. నా మనసు శాంతితో నిండింది, పరమానందంతో నిండిపోయింది. నిజ దేవుని కనుగొని విజేతనయ్యాను, ఈ దేవుడు తప్ప మరి ఏ దేవుడు లేడని నమ్మినందున ఈ వార్త నా క్రొత్త జీవితానుభవాలు అందరితో చెప్పాలని చాలా కోరుకున్నాను.

నా కోరికను మన్నించి నేను నమ్మిన యేసు ప్రభువు నా జీవితంలో చాలా అనుభవాలనిచ్చారు, ఎన్నో అద్భుత అనుభవాల ద్వారా క్రీస్తులో విశ్వాసం బలపడింది. దేవుని వాక్యం బాగా చదివి సహవాసంలో బలపడ్డాను, నమ్మి బాప్తిస్మం పొందువాడు రక్షణ పొందును అనే హెచ్చరికను బట్టి బాప్తిస్మం గురించి దైవజనులు బోధించగా స్థిరపడి, సిద్ధపడి కనిపెట్టి పశ్చాత్తాపంతో నన్ను నేను సరి చేసుకొని క్షమాపణ కోరి మారుమనసు అనుభవం పొందిన తరువాత నీటి బాప్తిస్మం తీసుకొని సంఘములో

చేరి ఆత్మీయంగా బలపడి సేవ చేయువారితో కలిసి బోధ చేయసాగాను, వాక్యం బోధిస్తూ ఆయా ప్రాంతాల్లో సాక్షిగా జీవించే రోజుల్లో ఒకసారి వరంగల్ జిల్లాలో కాన్ఫరెన్సుకు ఆహ్వానించారు, అక్కడ నాకు ఇచ్చిన గెస్టు హౌస్‌లో ఉండగా నా ఎడమ కాలులో విపరీతమైన నొప్పి ఆరంభమయింది, గుండెల్లో బాధ ఊపిరి అందడం కష్టమయింది ఎవరితో చెప్పుటకు అవకాశం రాలేదు, నా ఇంటికి వెళ్ళదలిచాను. ఈ నిర్ణయం కాస్త ఊరటనిచ్చింది, నెమ్మదిగా హైదరాబాదు చేరాను, కాలు నొప్పి తగ్గలేదు, యశోదా ఆసుపత్రిలో చేరాను, వెన్నెముకలో సమస్య ఉంది డిస్క్ స్ట్రెయిన్ అయింది అన్నారు, ఆపరేషను తప్పదని డాక్టర్లు చెప్పారు, దాని ఫలితం ఏమవుతుందో చెప్పలేము అన్నారు, నేను ఆ సర్జరికీ సమ్మతించాను, దేవునిని ప్రార్థించి ఆయన నడిపింపును కోరుకున్నాను. దేవునికి సమస్తము సాధ్యమని నమ్మాను, నేను దేవుని నమ్మి పరిచర్యలో పాల్గొనుట సాతానుకు సమ్మతము కానందున నాకు బలహీనత కల్గించిందని అర్థమయింది, డాక్టరు గారితో నేను నా దేవునితో మాట్లాడి నిర్ణయము తెలుపుతాను అని చెప్పాను. ఆపరేషనుకు అలస్యం చేస్తే ప్రమాదమని డాక్టర్లు తెలిపారు. మీరు సంప్రదించవల్సిన డాక్టరు నెంబరు ఇవ్వండి మేము సంప్రదించగలము అన్నారు. నా డాక్టరు గారు అందరితో మాట్లాడరు నేనే మాట్లాడి చెప్తాను అని చెప్పాను. నేను నమ్మిన దేవునితో ప్రార్థించాను, నేను ఉన్న గోడ దగ్గర లైటు ఉంది ఆ లైటు చూచాను, నా భార్యను అడిగాను అక్కడ దీపం చూస్తున్నావా అది నడచుట చూస్తున్నావా? ఆమె మీకు మతి చెలించిందా అన్నది, ఆ దీపం నడుస్తూ నా వెన్నెముక భాగం చేరింది, అది వీపు లోపలకు చేరి మాయమైంది, ఆ క్షణం నా నొప్పి పూర్తిగా మాయమైంది, ఆ క్షణం ఎగిరి గంతులు వేశాను. ఒక్క సారిగా మంచం నుండి పైకి లేచి నిలబడ్డాను నా ప్రభువు పరమ డాక్టరు దీపం ద్వారా చేసిన ఆపరేషను దిగ్విజయంగా ముగిసింది, నా ప్రవర్తన అందరికి వింతగా తోచింది, మతి భ్రమించి ప్రవర్తిస్తున్నానని తలంచి బాగా నాభార్య దు:ఖపడింది. నేను ఆరోగ్యంగా ఆనందంగా ఉండుటను గమనించి డాక్టర్లంతా చుట్టు ముట్టారు. నా డాక్టరు గారు నాకు వైద్యం చేసారని చెప్పాను వారంతా నమ్మలేక పోయారు నీవు ఇంట్లో మెట్లు ఏ మాత్రము ఎక్కలేవు అని సవాలు చేసారు. అందరి ముందు నన్ను స్వస్థపరచిన డాక్టరు యేసు క్రీస్తు అని తెలిపాను. ఆయన నీకు ఆపరేషను ఎలా చేశారు, ఆపరేషను థియేటరులో లేవు కదా, ఆయన పరమ డాక్టరు గనుక ఆయనకు అసాధ్యమైనది ఏది లేదని తెలిపాను. నీ స్వస్థతను బట్టి నీ దేవుడే బాగు చేశాడని నమ్మారు. నీకు నీవే డిశ్చార్జి అవుతున్నట్లు



పేపరు రాయించుకొని ఇంటికి పంపారు. అనుమతి పత్రం వ్రాసి ఇచ్చి ఇల్లు చేరాను. గతంలో 7 మెట్లు కూడా ఎక్కలేవు అన్నారు కానీ మూడు అంతస్థులు ఎక్కి దిగాను అందరు ఆశ్చర్యపడ్డారు. నా పరిస్థితి వాస్తవమని నమ్మారు. ఆ తరువాత నా కుమారుడు వాడుకునే మోటరు సైకిలు నాకు ఇమ్మని అడిగాను, చాలా దూరం వరకు డ్రైవింగు చేయగా అందరు ఆశ్చర్యపడ్డారు. నన్ను స్వస్థపరచిన దేవుడు అద్భుతాలు చేయు గొప్ప దేవుడు అందరికీ సాక్ష్యం చెప్పాను. మామూలుగా కాకుండా గట్టిగా అరచి చెప్పేవాడిని దేవుని నామమునకే మహిమ కలుగును గాక, నాకు దేవుడిచ్చిన నడిపింపును బట్టి జైళ్ళలో ఖైదీలను దర్శించాను. గుంటూరు, విజయవాడ, రాజమండ్రి, నెల్లూరు, విశాఖ, అనంతపూర్, వరంగల్ మొదలగు అనేక ప్రాంతాలలో జైలులో ఖైదీలను దర్శించి క్రీస్తు ప్రేమను బోధించుటకు ఆరంభించాను, ఎందరో క్రీస్తును స్వంత రక్షకునిగా అంగీకరించారు, వారి బాధలు కన్నీరు గమనించి, వారి కుటుంబీకులను దర్శించి వారి సంతానము బిక్షమెత్తుట, స్కూళ్ళలో ప్రవేశము నిరాకరించబడుట దొంగతనం చేసిన వారి సంతానమని హీనపర్చుట గమనించి, వారిని సమాకూర్చి హాస్టలు వసతి కల్పించి అన్న వస్త్రములు ఇచ్చి మంచి స్కూలులో చదివే బాగ్యం కలిగించి పరిచర్యలో నేను కొందరి సభ్యుల సహకారంతో కొనసాగిస్తున్నాను. కారు డిక్కీలో కొందరిని తీసికొని వారిని వారి తండ్రి లేక, తల్లిని చూపించగా కన్నీరు కార్చి కృతజ్ఞతలు తెలుపుట చూచి దేవుని స్తుతించేవాడిని. అన్ని ప్రాంతాలలో పిల్లలను వారి తల్లిదండ్రులకు చూపించేవాడిని దైవ సేవలో నిమగ్నమగుట భాగ్యమని తలస్తున్నాను, పిల్లలను జైలులో చూపించి తిరిగి హస్టలుకు చేర్చడంలో డ్రైవింగు చేయడంలో చాలా అలసిపోయేవాడిని నిద్ర వచ్చేది, ఆ పిల్లలు పాస్టరు గారు నిద్రపోకండి ప్రమాదము జరుగుతుందని హెచ్చరించేవారు, ఎన్నో బస్సులు లారీలు ఎదురయ్యేవి. ప్రభువు అద్భుతంగా మమ్ములను కాపాడేవాడు. మన దేవుడు కునకడు, నిద్రపోడు కాపాడే దేవుడు మనకున్నాడు. నేను నిజ దేవుని కనుగొనుటలో వెలుగు సిలువ దర్శనంలో తలుపు మూసినా నన్ను దర్శించిన వ్యక్తి దేవుడు పంపిన దూత పాస్టరుగారని నమ్మాను. బైబిలు చరిత్రలో నయమాను పొందిన స్వస్థత కాలంలో ఎలిషా గెహాజి జీవితంలో గెహాజి నయమాను వద్ద బహుమతులను ఆశించి తీసుకున్నపుడు తిరిగి ఎలిషా దగ్గరకు వచ్చినపుడు ఎలిషా నీతో కూడా నా ఆత్మ రాలేదా అని అడుగుతాడు. ఆ విధంగా మేము 2020 సంవత్సరంలో కరోనా ప్రపంచమంతా జనాన్ని బాధలకు గురి చేయుచుండగా నేను నా భార్య ఇద్దరము నా కుమార్తెతో కాలిఫోర్నియాలో ఉన్న రోజులలో తిరుగు ప్రయాణము చేయు

సదుపాయము లేక 7 నెలలుగా అక్కడే ఉండి ఆగష్టునెలలో ఇండియా తిరిగి వచ్చుటకు అవకాశం కలిగింది. అతి క్లిష్ట పరిస్థితులలో దేవుని దయ వల్ల 15 రోజులు హోటలులో క్వారెంటైన్‌లో ఉన్నా దేవుడు మమ్ములను సంరక్షించారు.

**అద్భుత సంరక్షణ ఆమెరికా నుండి ఇండియా ప్రయాణంలో లభించుట :**

మేము హైదరాబాదు చేరాము, సోషల్ డిస్టెన్స్ అనగా ఒకొక్కరు దూరంగా ఉండాలి. కోవిడ్ 19 ఉంటే హోటలులో 14 రోజులు ఉండాలి తిరిగి వారి స్వస్థలాలకు వెళ్ళాలి. ప్రయాణికులతో వారు చెప్పిన నియమాలను బట్టి నాలుగు షరతులతో విడుదల పొందాలన్నారు. మేము చేయగలిగినది కేవలం ప్రార్ధన గనుక మేము వెళ్ళు మార్గము ప్రభువుకు తెలుసు గనుక క్షేమంగా నాలుగు షరతులు విజయవంతంగా ముగించుటకు కృప నీయమని భారముతో ప్రార్థన చేశాము. ప్రభువా మేము నీ బిడ్డలము నీవు ప్రసాదించిన ఆరోగ్యము మాలో ఉంది మొదట పరీక్ష చేసిన అధికారులు కోవిడ్ ఉన్నా లేకపోయినా 14 రోజులు విడిగా గడపాలన్నారు. దీని నుండి విడిపించబడాలని పెద్ద ఆఫీసరు దగ్గరకు వెళ్ళాము. రెండు మాటలు అడిగాము ప్రభువు ఎస్తేరు యెడల రాజుకు దయ కల్గినట్లు అధికారికి మాపై దయ కలిగి మమ్ములను క్వారెంటైన్ అవసరం లేకుండా మా ఇంటికి వెళ్ళుటకు అనుమతించారు. కింది అధికారులు ఆ విధంగా ఎలా పంపుతారని వాదించగా నేను మీ పై ఆఫీసరును మీరు నన్ను ప్రశ్నించుట తగదని వారిని పంపేసారు. సర్వాధికారి అధికారులపై ఆయన దేవుడు గనుక మమ్ములను అక్కడి నుండి విడిపించాడు. మనము నమ్మిన దేవుడు విడువడు యెడబాయడు చాలా క్షేమంగా సంతోషంగా ఇల్లు చేరాము. దేవుని స్తుతించాము, ప్రభువు మాకు తోడుగా ఉండి నడిపించారు. నా జైలు పరిచర్య కొనసాగించుటకు కరోనా కొంత ఆటంకంగా ఉండి కనిపెట్టుచున్నాను. పద్మ జోసప్ గార్లు హైదరబాదులో సేవ చేయు దైవజనులు అమెరికాలో సియోను ప్రార్థనా సెల్ ఆరాధనలో వాక్యము, సాక్ష్యము పంచుకొను అవకాశము కల్గించారు. వారికి తెలుగు, హిందీ, అరవ భాషలలో కార్యక్రమాలు కొనసాగించుటను బట్టి నేను వారి కార్యక్రమాల్లో తెలుగు హిందీ కార్యక్రమంలో పాల్గొన్నాను. నా సాక్ష్యం పంచుకున్నాను, ప్రభువును ఘనపరిచే ధన్యత కలిగింది. నా పరిచర్యలో కొన్ని అనుభవాలను పంచుకోవాలని ప్రిస్కిల్ల జోసప్‌గారు అడిగారు. నా దృష్టిలో కొన్ని వందల అనుభవాలు గత 20 సంవత్సరాల పరిచర్యలో అద్భుతాలను చవి చూచాను.



**ఒక చిన్న అద్భుత అనుభవం :**

మేము నిర్వహించిన హాస్టలులో ఉన్న జైలు నివాసుల పిల్లలు ఒక విధ్యార్థికి సైకిలు ప్రమాదంలో కాలు చక్రాలలో ఇర్కుపోయింది అతని చేతిలో కారియర్ బరువు ఉంది అతని తోబుట్టువులు నలుగురు ఉండేవారు. ఆ చిన్న బాబుకు గాయమై చాలా రక్తము కారింది. కాలు బొటనవేలు తెగింది, నేను ఆపుడు నా ఇంటిలో ఉ న్నాను, త్వరగా వెళ్ళి డాక్టరు గారి దగ్గరకు తీసుకొని వెళ్ళాను, బొటనవేలు బాగా చితికిపోయింది తీసేయాలని నన్ను అడిగారు మేము నిమ్స్ ఆసుపత్రిలో ఉన్నాము, కొంత శ్రద్ధ తీసుకొని కట్టు కట్టి పంపివేస్తూ 10 రోజులు కనిపెట్టి చూద్దాము అది బ్లూ రంగులో మారితే తప్పకుండా తీసేయాలి అన్నారు, ఆ కుర్రవాని తండ్రికి చూపించి అనుమతి తీసుకోవాలని ఆ పిల్లవాడి తండ్రి ఉన్న జైలు దగ్గరకు వెళ్ళాము. కారులో నలుగురిని తీసుకొని జైలుకు వెళ్ళాము. నా బిడ్డకు అన్ని వేళ్ళు సరిగ్గా ఉండాలని నన్ను బెదిరించాడు భారమైన మనసుతో ఇల్లు చేరి ప్రార్థించాను నేర భావన నాకు రారాదు, నేను బాధ్యత తీసుకున్నాను సవ్యంగా కాలు బాగు చేయండి అని చేసిన ప్రార్థన ప్రభువు అంగీకరించాడు. 10 రోజుల తరువాత డాక్టరు దగ్గరకు తీసుకువెళ్ళి చూపించగా బొటనవేలు మామూలుగా కనిపించింది. గొప్ప స్వస్థతనిచ్చిన దేవునికి కృతజ్ఞతలు చెల్లించి స్తుతించాను. ఈ విధంగా ఎన్నిక లేని విగ్రహారాధికుడుగా ఉన్న నాకు సజీవుడైన దేవుని సిలువ కనిపించి రక్షణ ఇచ్చి ఆయన అద్భుత సేవకై నిలబెట్టి నమ్మకంగా దేవుని పరిచర్య కొనసాగిస్తున్నాము. ఈ సేవ కొరకు ప్రార్థించండి, దేవుని కృప అందరికి తోడై ఉండును గాక.

# 4. సువార్త ప్రకటించు పాదములు సుందరములని గ్రహించి విగ్రహములు పూజించే నన్ను రక్షించి క్రీస్తు సేవ చేసే ధన్యతనిచ్చారు.

**సంతోష్ సింగ్, హైదరాబాద్, ఫోన్ : 9704220887**

**క్రీస్తు యొక్క మంచి సైనికునివలె నాతో కూడ శ్రమను అనుభవించుము.**

**2తిమోతి 2:3**

**పరిచయం:-**



యేసుప్రభువు నామములో మీకందరికి వందనములు ప్రభువునకు స్తోత్రములు, నా పేరు సంతోష్ సింగ్ గతంలో నా భార్య సాక్ష్యం, సందేశాలు యూట్యూబ్‌లో ప్రకటించాము. నేను రాజపుట్ కుటుంబం నుండి వచ్చాను. నా మాతృ భాష హిందీ ఉత్తర ప్రదేశ్‌లో గుండేల్ కన్నా అనే గ్రామంలో నివసించేవాడిని. మా పూర్వీకులంతా ఉద్యోగ రీత్యా అక్కడ నుండి తరలివచ్చి తెలుగు రాష్ట్రాలలో స్థిరపడ్డారు. క్రీస్తు గురించి అంతగా తెలియదు. క్రైస్తవులు ఆచరించే పండుగ క్రిస్మస్ గనుక డిసెంబరు 25వ తేది జరుపు కుంటారు. అదే రోజు మా అమ్మ జన్మదినం గనుక సమీపంగా ఉండే క్యాథలిక్ చర్చికి వెళ్ళి ఒక కొవ్వొత్తి వెలిగించుట పరిపాటి. ఆ రోజంతా ఇంటివారంతా ఆనందంగా గడుపుట చూచాను. 10వ తరగతి చదివే రోజుల్లో గ్రౌండులో క్రికెట్ ఆడే సమయంలో ఒక పాస్టరు గారు కొంతమంది సభ్యులతో వచ్చారు. అక్కడ ప్రార్థన కూడికకు సిద్ధపాటు చేయసాగారు. మేము ఆటలాడు స్థలమునకు ఆటంకం కల్గిస్తున్నారని చాలా కోపంగా ఉన్నాము. అక్కడ గోడపై పెయింటు వేసి ఆ ప్రాంతంలో నా కృప నీకు చాలును అనే బైబిలు వాక్యం రాసారు. దాని పక్కన పావురం బొమ్మ వేసారు. వారు ఏమి చెప్తారో విందామనే ఆసక్తి కల్గింది. దేవుని ప్రేమను గురించి ఆయన సిలువలో చేసిన త్యాగమును గురించి చాలా విషయాలు తెలిపారు. ఈ యేసు ప్రభువులో ఇంత ప్రేమ దాగి ఉన్నదా ఆయన చెప్పిన మాటలు ఎంతో నచ్చాయి. నా హృదయాన్ని కదిలించి చెరగని ముద్ర వేసాయి. అమ్మ నాన్నకు నాన్నమ్మకు తెలిపాను



నేను యేసునే ఆరాధించాలనుకుంటున్నాను అని తెలిపాను. నాన్నగారు సమ్మతించారు. ఆయనే స్వయంగా ఒక పటం తెచ్చారు. క్రీస్తు చాచిన చేతులతో ఉన్నాడు దాని కింద నేనే మార్గమును, సత్యమును, జీవమును యోహాను 14:6 అనే వాక్యం ఉంది. ఈ వాగ్దానం పదే పదే ధ్యానించేవాడిని. బైబిలులో ఎన్ని పుస్తకాలో తెలియదు ఎలా చదువాలో తెలియదు. అన్ని విగ్రహాల మధ్య యేసు ప్రభువు బొమ్మను పెట్టి విగ్రహారాధన చేసేవాడిని. దేవుడు నిజంగా ఉన్నచో నాతో మాట్లాడాలి ఆయన స్వరం వినాలి అనియు నా జీవితం పట్ల దేవుని ప్రణాళిక ఏమయి ఉంటుందో తెలుసుకోవాలని తలంచేవాడిని. నాకెపుడు జవాబు రాలేదు. మా ఇంటి ముందు క్రైస్తవ కుటుంబం తరచుగా కాటేజి ప్రార్థనలు నిర్వహించేవారు. ప్రతి దానికి వెళ్ళి ప్రశ్నించేవాడిని ఎవరు నాకు సరైన జవాబిచ్చేవారు కాదు. యేసు గురించి విన్న తరువాత ఆయన నిజమైన దేవుడని తెలుసు గానీ నా ప్రశ్నలకు సరైన జవాబు లభించేది కాదు, పరలోకమనగా ఏమి? రక్షణ అనగానేమి? ఆ సమయంలో నా మనసులో నాస్తి భావం ఏర్పడింది. బాధతో నిరాశలో ఉండేవాడిని. 2010వ సంవత్సరంలో ఒక సేవకుడు మా ఇంటికి వచ్చి బాబు ఇక్కడ సమీపంలో ఒక చర్చి ఉంది వెళ్ళండని సలహా ఇచ్చాడు. మా అమ్మ నాన్న గార్లుచర్చికి క్రమంగా వెళ్తూ క్రీస్తును గురించి తెలుసుకునేవారు, ఒకవేళ నేను వెళ్ళి ప్రశ్నించగా ఎవరు సరైన జవాబు చెప్పరు గనుక నేను వెళ్ళను దూరంగా ఉంటాను అని నా మనసులో నిశ్చయించుకున్నాను. ఎవరైనా సేవకులు మా ఇంటికి వస్తే బెడ్ రూముకు వెళ్ళి దాక్కునేవాడిని, చర్చికి రమ్మంటారని భయపడేవాడిని. ఒకసారి మా ఇంటి దగ్గర ఉన్న క్రైస్తవ స్త్రీని ఆంటీ అని పిలిచేవారము ఆమె మా కొరకు ప్రార్థించి ప్రవచనం తెల్పింది. మీ అబ్బాయిని సంతోష్‌ని ప్రభువు సేవకు పిలుస్తున్నాడమ్మా ఆయన ద్వారా ప్రణాళికను నెరవేర్చబోవుచున్నాడని చాలా స్పష్టంగా చెప్పింది. ఆ మాటలు చెప్పినపుడు మేడ గదిపైన దాక్కున్నాను. ఆ తర్వాత అమ్మ దగ్గరకు వెళ్ళి నా గురించి ఏమి చెప్పిందని అడుగగా నన్ను ప్రభువు సేవకు పిలుస్తున్నాడని తెలిపింది.

దేవుని ప్రణాళిక నీ పట్ల ప్రత్యేకంగా ఉందని తెలిపింది. నా మనసులోని ప్రశ్నలకు జవాబు కావాలని అడిగాను. ఆ తరువాత నాలో మార్పు కల్గింది చర్చికి వెళ్ళుటకు ఆరంభించాను, వాక్యం చదువుట, ప్రార్థన చేయుట అలవాటయింది. దేవుని మాటలను గూర్చి తెలుసుకోగలిగాను, టి.వి. ప్రసారాలు సేవకులు ఏమి

చెప్తున్నారో విని వ్రాసుకొని ధ్యానించుట అలవాటు చేసుకున్నాను. ఆ విధంగా దేవుని ప్రసన్నత దేవుని శక్తిని గుర్తించగలిగాను.

నాలో ఉన్న ప్రశ్నలకు దేవుని సేవకుల ద్వారా, వాక్యం ద్వారా జవాబులు పొందుకొని ఆనందించాను. నా విద్యభ్యాసం సవ్యంగా కొనసాగింది. నేను ఇంజనీరింగు కోర్సులో చేరాను. నా స్నేహితులకు సిగరెటు త్రాగుట, మందు త్రాగుట అలవాట్లు ఉండేవి, దేవుడు అవన్ని తప్పించాడు. దురలవాట్లకు దూరంగా ఉంచి పవిత్రత కాపాడుకొను ధన్యతనిచ్చారు. కాలేజి చదివే సమయంలో ఎలా ఉండాలి అనేది ప్రభువు నేర్పించారు. ఆయన వాక్య వెలుగులో నన్ను రక్షించిన నాటి నుండి నా ప్రవర్తన దేవునికి ఇష్టమైనదని నమ్ముకున్నాను. నీ జీవితం మాదికరంగా ఉండాలి, నిన్ను చూచి ఎవరు నిందించరాదు. మాదిరికరంగా ఉండునట్లు ప్రభువు నేర్పించారు, తిమోతికి ఇచ్చిన వాగ్ధానాలు ఇచ్చి హెచ్చరించారు. ఈ విధంగా బి.టెక్ పూర్తి చేసాను. నీవు దేవుడు అంటూ మాతో సరదగా తిరుగలేదు నీకు ఎలా ఉద్యోగం వస్తుందో చూద్దామని సవాలు విసిరారు. నేను ధైర్యంగా జవాబిచ్చాను. మీకన్నా ముందే నాకు జాబిస్తారని చెప్పాను. లెంటు దేస్‌లలో 40 రోజులు ఒక పూట భోజనం మానుకొని ఉపవాసం ఉన్నాను. మంచి ఉద్యోగం ఇవ్వండి తల్లిదండ్రులపై ఆధారపడరాదని ప్రార్థించాను. నేను ఎన్నో చోట్ల ప్రయత్నించాను నన్ను అందరు నిరాకరిస్తున్నారు నాకు ఉద్యోగం రాదు అనుకున్నాను తరువాత ఇంటర్వ్యూకు వెళ్ళాను ఆ కంపెనివారు చివరి రౌండులో నేను సెలెక్టు కాలేదు. కాల్ సెంటర్‌లో ఉద్యోగం వచ్చింది నాకు సరైనది కాదనిపించింది. మరలా భారంతో ప్రార్థించాను. ఏ కంపెనీ వారు నన్ను నిరాకరించారో అదే కంపెని వారు నన్ను ఆహ్వానించారు. ఆ తరువాత చెన్నైలో ఉద్యోగిగా స్థిరపరిచారు. అప్పటి వరకు హైదరాబాదులోనే ఉన్నాను. దేవుడు నాకు మంచి వాగ్ధానమిచ్చాడు చాలా ధైర్యం కల్గింది.

నేను మిమ్మునుగూర్చి ఉద్దేశించిన సంగతులను నేనెరుగుదును, రాబోవు కాల మందు మీకు నిరీక్షణకలుగునట్లుగా అవి సమాధానకర మైన ఉద్దేశములేగాని హానికరమైనవి కావు, ఇదే యెహోవా వాక్కు. యిర్మీయా 29:11

నాకు మంచి భవిష్యత్తు ఇస్తారన్న నిరీక్షణ కల్గింది. చెన్నైలో మంచి సేవకునితో పరిచయం కల్గింది. మేము ఉన్న ప్రాంతానికి 50 కిమీ దూరంలో చర్చికి కష్టమైనా క్రమంగా వెళ్ళుటకు ఆరంభించాను. నాన్నమ్మగారున్న మచిలీపట్నం లో నా బాల్య



స్నేహితురాలుండేది. నాకు పరిచయమైన అమ్మాయిని వివాహం చేసుకోవాలని ఆశ ఉండేది. అమ్మ నాన్నలు అన్యురాలిని అంగీకరించలేదు. ఆ అమ్మాయికి క్రీస్తు గురించి చాలా సార్లు బోధించేవాడిని, ఈసారి దేవుని విషయం చెప్పావంటే నీతో మాట్లాడను అన్నది. ఒక రోజు నేను ఫోను చేసి నేను యేసు క్రీస్తు దర్శనం చూచాను నేను క్రీస్తును నమ్మి చర్చికి వెళ్తున్నానని తెలిపింది. చాలా ఆనందించి మా తల్లిదండ్రులకు చెప్పాను. ఆమె తల్లిదండ్రులతో సంప్రదించాను. ఆమె తల్లిదండ్రులతో సంప్రదించాము. వారు ఒప్పుకోలేదు. మేము క్రైస్తవులుగా మారినందుకు బాధపడ్డారు. మేము చాలా ప్రయత్నించాము. చివరకు మా తల్లిదండ్రులతో కలిసి రిజిస్టరు వివాహం చేసుకున్నాము. మాకు అత్తమామల సహకారం లేదు ఇద్దరము 4 జతల బట్టలు తీసుకొని చెన్నై వెళ్ళాము. కంపెనీలో వచ్చే జీతం చాలా తక్కువ ఎవరి సపోర్టు లేదు, మా పరిస్థితి గురించి దేవుని మందిరానికి వెళ్ళి పాస్టరుగారితో చెప్పాము. దేవుడు క్షమిస్తే అందరు క్షమిస్తారు, దేవుడు జతపరిస్తే మానవుడు విడదీయలేడు. ఆత్మీయంగా బలపర్చి ధైర్యపరచి ప్రార్థించి పంపారు. మా అత్తమామలకు, తల్లిదండ్రులకు క్షమాపణ చెప్పాము. దేవుని ప్రేమతోనే ముందుకు సాగాము. దేవునిలో బలపడి, దేవునిలో ఆశీర్వాదాన్ని చూచాము. అప్పటికీ మా ఇంట్లో ఏమి లేదు కాని దేవుని కృపను బట్టి వస్తువులన్నీ సమకూర్చుకున్నాము. ఆ తర్వాత మేము సేవ చేయాలని చాలా వాగ్దానాలనిచ్చి బలపర్చారు.

అయితే యాకోబూ, నిన్ను సృజించినవాడగు యెహోవా ఇశ్రాయేలూ, నిన్ను నిర్మించినవాడు ఈలాగు సెల విచ్చుచున్నాడు నేను నిన్ను విమోచించియున్నాను భయపడకుము, పేరుపెట్టి నిన్ను పిలిచియున్నాను నీవు నా సొత్తు. యెషయా 43:1

నా పట్ల దేవుని చిత్తం ఏమిటో కనుక్కోవడానికి ప్రార్థన చేసాను.

నీవు నా సేవకుడివి నిన్ను భూదిగంతముల వరకు సేవ చేయుటకు ఏర్పరచుకున్నానని వాగ్ధానమిచ్చాడు. నేనే ఎందుకు సేవ చేయాలి, నేను చదువు కొరకు చేసిన అప్పు తీర్చుకోవాలని అవసరాలు తీర్చుకోవాలి అని ప్రార్థించాను నీ సేవ చేయుటకు నాకు అర్హత లేదు, ఎన్నో పోరాటాల మధ్య వివాహం చేసుకున్నాను. ఇప్పటికే క్రైస్తవులుగా ఉన్నందుకు ఎందరో అవమానిస్తున్నారు. 2014లో మేమెట్లు సేవ చేయగలము అని ప్రార్థించాను. సేవ పట్ల ఎన్నో వాగ్దానాలనిచ్చేవారు. ప్రతి శుక్రవారం ఆదివారం ఉపవాస ప్రార్థన చేసేవాడిని. శనివారం సెలవు గనుక నేను

నా భార్య ఒక పూట ఉపవాసం ఉండి దేవుని చిత్తం కొరకు ప్రార్థించేవారము. ఆత్మీయ సత్యాలను నేర్చుకోగలిగాను. నా ఉద్యోగ సమయంలో 6 నెలలు పగలు షిప్టు 6 నెలలు రాత్రి షిప్టు ఉండేది. నా భార్య ఒంటరిగా ఉండేది, చెన్నైలో తమిళ భాష రాదు దేవుడు తోడుగా ఉండి నడిపించేవాడు. 2014 డిసెంబరులో ఉదయం సిప్టు చేయు వేళలో త్వరగా ఇంటికి వచ్చాను. మా ఇంటికి దగ్గరలో మళయాళి క్రైస్తవుల ఇల్లు ఉండేది. వారు ప్రతి శనివారం ప్రార్థనా కూడికలు నిర్వహించేవారు. నా భార్య నన్ను రమ్మని చెప్పింది. వారంతా మళయాళంలో పాటలు పాడారు. తరువాత ప్రార్థించారు. వాక్యం చెప్పారు ఆ తరువాత పాస్టరు గారు నా వైపు చూచి పరిశుద్ధాత్మతో నింపబడి ఏడుస్తూ నీవు ఆర్థికంగా పైకి రావాలి అప్పులు తీర్చుకోవాలని ఆశిస్తున్నావు దేవునికి నీ పట్ల ఎన్నో ప్రణాళికలు ఉన్నాయి. నీవు దేవుని సేవ చేయాలని పిలుస్తున్నాడు. నీవు ఆయన మాటకు లోబడు అని హెచ్చరించాడు.

నా సేవకుడైన యాకోబు నిమిత్తము నేను ఏర్పరచుకొనిన ఇశ్రాయేలు నిమిత్తము నేను నీకు పేరుపెట్టి నిన్ను పిలిచితిని. నీవు నన్ను ఎరుగకుండినప్పటికిని నీకు బిరుదులిచ్చితిని. యెషయా 45:4

2018 సం॥లో సంపూర్ణ సేవకు పిలుస్తున్నాడని నీవు నమ్మకంగా నడచుకుంటే తప్పకుండా నెరవేరుతుందని తెలిపారు. ఇది నెరవేరిన తరువాత ఫోను చేసి చెప్పాలన్నారు.

యెహోవాను బట్టి నేను హర్షించెదను, ఆయన రక్షణను బట్టి సంతోషించెదను కీర్తన 39:5

నాలుగున్నర లక్షల అప్పు తీర్చమని ప్రార్థించేవాడిని. నేను సేవ చేయాలని పదే పదే హెచ్చరించేవారు. నీ మాట వింటాను, సేవ చేస్తాను నా లోను తీర్చాలని చెప్పేవాడిని. చాలా ఉద్యోగాలు చేయాలని చూచాను గాని అందరి స్నేహితులకు లభించిన ఉద్యోగం లభించగా దేవుని స్తుతించాను. యెహోవా కొరకు కనిపెట్టుము అనే వాగ్దానం ద్వారా పదే పదే హెచ్చరించేవారు. అయితే ఎప్పటి వరకు కనిపెట్టాలి ప్రభువా అని అడిగాను, దేవుడు స్వయంగా నాతో మాట్లాడి బయలు పర్చారు. దేవునికే మహిమ కలుగును గాక.

తన సేవకులైన ప్రవక్తలకు తాను సంకల్పించినదానిని బయలు పరచకుండ ప్రభువైన యెహోవా యేమియు చేయడు. సింహము గర్జించెను, భయపడని వాడెవడు?



ప్రభువైన యెహోవా ఆజ్ఞ ఇచ్చియున్నాడు, ప్రవచింపకుండువా డెవడు? ఆమోసు 3:7

ఈ వాగ్దానము నాకే స్పష్టంగా చెప్పారని నమ్మాను. నా మాటలు వారి నోటిలో పెట్టగా ప్రవచనం ప్రభువే చెప్పించారు. పాస్టరు గారు నీకు సేవా పిలుపు ఉందని చెప్పగా నాకు లోను ఉందని చెప్పాను. ప్రభువా నా లోను తీర్చు నీ సేవ చేస్తానని ప్రార్థించాను.

2016, 2017లో ఫోను ద్వారా సేవ చేసేవాడిని. ఉత్తరాలు ప్రోత్సాహకరంగా రాసేవాడిని. 2 సంవత్సరాలు ప్రభువు పరిచర్యలో కొనసాగాను.

2016లో కుమారుని ఇచ్చారు, అతనికి యోహాను అని పేరు పెట్టాను, తండ్రుల హృదయం పిల్లలవైపు తిప్పును అని వ్రాయబడిన వాక్యం ప్రకారం

అత్త మామలు రాకపోకలు కొనసాగించారు. వారి కొరకు ఏడ్చి ప్రార్థించేవాడిని

దేవుడు సేవ కొరకు వాగ్దానమిచ్చి హెచ్చరించాడు.

నీకు ఉపదేశము చేసెదను నీవు నడవవలసిన మార్గమును నీకు బోధించెదను నీమీద దృష్టియుంచి నీకు ఆలోచన చెప్పెదను, బుద్ధి జ్ఞానములులేని గుఱ్ఱమువలెనైనను కంచరగాడిద వలెనైనను మీరు ఉండకుడి అవి నీ దగ్గరకు తేబడునట్లు వాటి నోరు వారుతోను కళ్లెముతోను బిగింపవలెను. కీర్తన 32:8

తిమోతిలో ఉన్న వాక్యం ద్వారా నా భార్యను బలపర్చారు.

సెప్టెంబరు 2017లో వాగ్దానం ఇచ్చారు

మీ నడుములు కట్టుకొనియుండుడి, మీ దీపములు వెలుగుచుండ నియ్యుడి. లూకా 12:35

సేవకు సిద్ధపడమని హెచ్చరించారు. వెలుగుకరంగా జీవించాలని చెప్పాడు.

పాస్టరు గారు 3 నెలలు ఉపవాస ప్రార్థన చేయమన్నారు.

ఆ రోజుల్లో సేవ కొరకు చాలా వాగ్దానాలు ఇచ్చారు, ఆ రోజు ఉద్యోగంలో రిజైన్ చేయి అని హెచ్చరించారు. అదే స్వరానికి లోబడి సేవ చేయాలని నిర్ణయించుకున్నాను. ఎపుడు రావాలి ప్రభువా అని ప్రార్థించాను,

ఇంక నాలుగు నెలలైన తరువాత కోతకాలము వచ్చునని మీరు చెప్పుదురు గదా. ఇదిగో మీ కన్నులెత్తి పొలములను చూడుడి, అవి ఇప్పుడే తెల్లబారి కోతకు వచ్చియున్నవని మీతో చెప్పు చున్నాను. యోహాను 4:35

డిసెంబరు 2017 నుండి 4 నెలలు అంటే ఏప్రిల్ వరకు సేవకు రావాలని తలంచాను. నేను రిజైన్ ఫిబ్రవరిలో చేసిన తరువాత అమ్మకు గుండె నొప్పి వచ్చింది ఆమెను నేనే చూసుకున్నాను.

యిర్మియా 33:6 ప్రకారం మంచి ఆరోగ్యమిస్తానని వాగ్ధానమిచ్చారు.

ఆ తరువాత నా భార్యకు స్పాండిలైటిస్ సమస్య వచ్చింది. మరలా ప్రార్థన ద్వారా –

సైన్యములకధిపతియగు యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు నీకున్న కాడి నీ మెడ నుండకుండ ఆ దిన మున నేను దాని విరిచి నీ కట్లను తెంపెదను ఇకను అన్యులు యాకోబు సంతతివారిచేత దాస్యము చేయించు కొనరు గాని వారు తమ దేవుడైన యెహోవా నగు నేను వారిమీద రాజుగా నియమించు దావీదును సేవించుదురు. నాసేవకుడవైన యాకోబూ, భయపడకుము. ఇశ్రాయేలూ, విస్మయ మొందకుము, యిర్మియా 30:8 ద్వారా మాట్లాడారు

నీ సేవ చేస్తాను ప్రభువా అని ఒప్పుకున్నాను.

రూతులో వాగ్ధానం నెరవేర్చారు, మార్చి 22 ఉదయం ప్రార్థించగా

నీ స్థితినుండి యెహోవానగు నేను నిన్ను తొలగించె దను నీ ఉద్యోగమునుండి ఆయన నిన్ను త్రోసివేయును. యెషయా 22:19

నేను ఉద్యోగం చేయలేనని అర్థమయింది.

ఈ వాగ్ధానం చూచి ఆనందించాను. దేవుని చిత్తం నా పట్ల నెరవేరాలనే ఆసక్తితో ఉన్నాను గనుక కనిపెట్టాను, నేను పని చేస్తున్న హెడ్ ఆఫీసు నుండి రమ్మని ఫోను చేసారు, ఆఫీసులో పాలసీలో పేరు తీయగా మీ పేరు వచ్చింది. ఏప్రిల్ నెల జీతం ఇస్తాము మార్చిలో మీకు విడుదల లభించగలదు అని తెలిపింది. ఉద్యోగంలో ఎన్నో భారాలు ఎందరో బాధ పెట్టారు, సరైనా ఆధారాలు లేక నన్నేమి చేయలేక



పోయారు. నన్ను ఉద్యోగం నుండి తీసేయాలని చేసిన ప్రయత్నాలు వ్యర్థమయ్యాయి. 2018 నుండి 4 నెలల్లో ఏప్రిల్ నెలలో సంపూర్ణ సేవ చేయుటకు ఆరంభించాను.

నేను సేవకు వచ్చిన 3 నెలల్లో 3 లక్షల డబ్బు ప్రావిడెంటు ఫండు ద్వారా లోను తీర్చివేయు ధన్యత ప్రభువు ఇచ్చారు. 5 సం॥ ఉద్యోగం చేసాను అప్పు తీర్చలేకపోయాను, దేవుని కృప వల్ల 3 నెలల్లో 3 లక్షల అప్పు తీర్చాను, ప్రభువును స్తుతించాము. ఉద్యోగం చేయు సమయంలో నా జీతం చిల్లు సంచిలో వేసినట్లుగా ఉండేది. సేవలో ఉండగా ఆశీర్వాదము సమృద్ధి చూడగలిగాము. బాధల్లో, కష్టాల్లో నశించిపోవువారు ఉన్నారు, ఆదరించువారు లేక, తగిన సలహా ఇచ్చే వారు లేక అసహాయ స్థితిలో ఉన్నారు. నా భాష హిందీ గనుక 2019 జూన్ నుండి సేవ చేయుటకు ఆరంభించాను. ప్రతి అనుభవంలో ప్రభువా నేనెట్లు సేవ చేయాలని సంప్రదించి సేవలో సాగిపోతున్నాను. సమయమందును, అసమయమందును వాక్యమును ప్రకటించు, బోధించు అని నేర్పించారు. సమయం సద్వినియోగం చేసుకోవాలని హెచ్చరించారు, నా కుమారుని తరువాత జాయిస్ గ్రేస్ పాప పుట్టింది. మా పరిచర్య కొరకు ప్రార్థించండి. మాకున్న శక్తి చాలా తక్కువ కానీ ఎన్నో వాగ్దానాలనిచ్చి ధైర్యపరచి ప్రోత్సహించి చేయి పట్టుకొని నడిపిస్తున్నారు. దేవుడు మాకిచ్చిన వాగ్దానం నెరవేర్చుటకు ముందుకు ధైర్యంగా సాగుతున్నాము. మా జీవితంలో దేవుని చిత్తం జరుగాలని బాధపడువారు ఎందరో ఉన్నారు, ఎంతో మంది సేవను ఎలా చేయాలని కనిపెట్టువారున్నారు. నేను చెప్పునది ఏమనగా ప్రభువు మీకు తోడుగా ఉంటే వాగ్దానమిస్తే తప్పకుండా నెరవేరుస్తాడు. ప్రభువుకు ప్రార్థన చేస్తూ ధైర్యంగా ముందుకు సాగండి. ధేవునికి భయపడండి దేవుని చిత్తం మీ జీవితంలో జరుగనీయండి. మా కుటుంబం కొరకు ప్రార్థించండి. ఎన్నో సందేశాలు ప్రచురించాలని ఆశిస్తున్నాము. మీరు అనేకులకు పరిచయం చేయండి, ఆత్మీయ మేలు పొందండి అందరిని ప్రభువు దీవించును గాక. ఆమెన్.

# 5. ఉన్నత కుటుంబంలో జన్మించి క్రీస్తును ఎరుగక గడిపిన స్నేహితుల ద్వారా క్రీస్తు శక్తిని ఆశ్రయించి సంపూర్ణ సేవకై సమర్పించుకొన్నాను.

**దీపిక సంతోష్, హైదరాబాద్**

**సియోను, సువార్త ప్రకటించుదానా ఉన్నత పర్వతము ఎక్కుము, బలముగా ప్రకటింపుముభయపడక ప్రకటింపుము. యెషయా 40:9**

**పరిచయం:**



మీకందరికి ప్రభువు నామములో వందనాలు, హాల్లెలూయా మీకందరికి ప్రేమ పూర్వక శుభాభివందనములు నన్ను వెదకని వారికి నేను దొరికితిని నన్ను విచారించని వారికి నేను దొరికితిని. ప్రత్యక్షపరచుకొంటిని అని ప్రభువు తెలిపారు. నేను వెదకకుండానే ప్రభువు నాకు దొరికారు. నేను ప్రభువును ఏ విధంగా నమ్మానో వివరంగా నా స్వీయ సాక్ష్య అనుభవాలన్ని మీతో వివరించాలని ఆశపడుతున్నాను. మొదటి నుండి చివరి వరకు తెలుసుకొన వలెనని నేను కొరుకుంటున్నాను. నా పేరు దీపిక మా స్వస్థలము కృష్ణా జిల్లా ఆంధ్ర ప్రదేశ్‌లోని మచిలీపట్నం నేను పూజారుల వంశంలో జన్మించాను. మా ఇంట్లో విగ్రహారాధన, పూజలు, వ్రతాలు, నోములు, మడి ఆచారాలు పాటిస్తూ ఉండేవారు. నేను కూడ వారితో ఏకీభవించేదానను. నేను చాలా మౌనంగా ఉండేదాన్ని, తక్కువగా మాట్లాడేదాన్ని, నాకు యుక్త వయసు వచ్చే వరకు క్రీస్తు గురించి తెలియదు. నేను పిజి కోర్సులో చేరడానికి రాజమండ్రి వెళ్ళాను. నా వివాహం చేయడానికి మంచి సంబంధాలు తల్లిదండ్రులు చూస్తున్నారు. ఆ స్థలంలో ప్రభువు సువార్త ద్వారా మారుమనసు రక్షణ పొందాను. నేను హాస్టల్లో ఉండి చదువుకున్నాను.

**2. క్రీస్తును గురించి తెలుసుకొనుట :**

నేను చదువుకునే ప్రాంతంలో క్రైస్తవ విశ్వాసులను కలుసుకున్నాను. మంచి విద్యార్థులతో స్నేహం చేసి వారి ప్రేమ మంచి తనం, సహనం గమనించేదాన్ని గాని



వారిని ప్రశ్నించుట గాని పట్టించుట గాని చేయలేదు. వారితో సన్నిహితంగా ఉంటే వారి మతంలో మార్చుటకు ప్రయత్నిస్తారని భయపడి సంశయంలో ఉండేదాన్ని. కొన్ని సార్లు వారిలో ఉన్న ఆనందం ప్రశాంతతను గమనించి ప్రశ్నించాలనే ఆశ కల్గేది.

**3. క్రీస్తు ద్వారా నాలో అవగాహన కల్గించుట :**

ఒక రాత్రి సమయంలో వింతైన కల వచ్చింది. నాకు బాగా గుర్తుంది. అది ఏప్రిల్ 2011వ సంవత్సరం ఆ కలలో అమ్మ, నాన్న నన్ను మందిరానికి తీసుకెళ్ళి నన్ను ప్రార్థన చేయమన్నారు. అమ్మా, ఎందుకు నన్ను ప్రార్థన చేయమని అడుగుతున్నావు, నాకిష్టమైన దేవుళ్ళున్నారు కద, వేరే దేవుని ప్రార్థించమని బలవంతం చేయడం ఎందుకు? అని ప్రశ్నించాను. అమ్మా నాకు జవాబు చెప్పింది క్రీస్తే నిజమైన దేవుడు ప్రార్థించాలి అని తెలిపింది. కలలో ఒక పాస్టరుగారు నన్ను సమీపించి అమ్మా, ఎందుకేడుస్తున్నావు? అని అడుగగా మా అమ్మ ప్రార్థించమని అడుగుచున్నది, నాకు ప్రార్థించుట రాదు నాకు ప్రార్థన చేయుట ఇష్టం లేదు. అని జవాబిచ్చాను. వెంటనే పాస్టరు గారు మంచి జవాబిచ్చారు. అమ్మా, ప్రార్థన అనగా పెదవులు కదలించుట, సుధీర్ఘ ప్రార్థనలు చేయుట కాదు గాని నీ తల్లితో స్వతంత్రంగా మాట్లాడినట్లు దేవునితో మాట్లాడి నీ మనువులు తెలుపుకో అదే ప్రార్థన అన్నారు.

బలవంతం లేదు ప్రభువు నిన్ను పిలుస్తున్నారు, నీవు స్వయంగా నీ స్వంత ఇష్టంతో ప్రభువును ప్రార్థించు ఫలితం పొందుకో అన్నారు. ఆ రోజు శుక్రవారం గనుక క్రైస్తవ స్నేహితులతో నా కలను వివరించాను. అందరు ఆశ్చర్యపడి చాలా ఆనందించారు. చర్చికి రమ్మని నన్ను ఆహ్వానించారు. నాకు చర్చికి వెళ్ళే అనుభవం లేనందున నిరాకరించాను. అయితే సమీపంలో డాక్టరు గారి ఇంట్లో గృహ కూడిక జరుగుచుండగా నా స్నేహితులు నన్ను ఆహ్వానించారు. వారితో వెళ్ళి ఆరాధనలో పాల్గొన్నాను. డాక్టరు గారి భార్యతో నా కలను వివరించాను. ఆమె కూడ ఆప్యాయంగా మాట్లాడింది.

అమ్మా, దీపిక ప్రభువు నిన్ను యవ్వన కాలంలో పిలుస్తున్నారు, నీ జీవితాన్ని దేవునికి అప్పగించుకో ప్రభువు నీ పట్ల గొప్ప కార్యాలు చేస్తారు, నిన్ను దేవుడు పిలుస్తున్నారని అన్నారు. ఆమె చెప్పిన కౌన్సిలింగు వాక్యాలన్ని నా హృదయాన్ని కదిలించింది. అప్పటి నుండి కొద్ది కొద్దిగా ప్రభువు గురించి తెలుసుకొనుటకు

ఆరంభించాను. ఆ తరువాత సెలవులలో అమ్మ నాన్న దగ్గరకు సెలవులకు వెళ్ళాను. ఆ రోజుల్లో ఇంటికి వెళ్ళె ముందు చర్చికి వెళ్ళాలన్న ఆలోచన కల్గి వెళ్ళగా ఆరాధన ముగిసే సమయంలో చేరి వాక్యం విన్నాను. నాకు కలలో చెప్పిన విధంగా పాస్టరు గారు ప్రార్థన చేయు విధానం గురించి చెప్పారు. అది కల్పనా కాదు ప్రభువే ఆయనతో మాట్లాడించారని నమ్మాను. ఇష్టంగా ఆసక్తికరంగా ఉండడం వల్ల ఆరాధనకు వెళ్ళి పాల్గొనుటకు ఆరంభించాను. ఎవరూ తోడున్నా లేకున్నా ఒంటరిగానైనా నడుచుకొని క్రమంగా ఎన్నో ఆత్మీయ విషయాలను నేర్చుకోగలిగాను. ప్రార్థనలో మెలకువలను నేర్చుకున్నాను. ఆసక్తి కల్గి ప్రార్థన చేయుట తెలుసుకోగలిగాను. వాక్యమును గ్రహించే పరిజ్ఞానం పొందాను. సెలవులలో మా ఇంటికి వెళ్ళాలంటే భయం కల్గింది. నాలో క్రీస్తు పట్ల విశ్వాసం దాచుట ఎలా? వారికి తెలిస్తే ఎలా? ఈ విధంగా ఆలోచించి ప్రార్థించాను. ప్రభువు నాకు అభయమిచ్చారు. అమ్మా నీకు తోడుగా ఉంటాను, నీ చేయి విడువను అని అభయమిచ్చారు.

విశ్వాసి శోధనల గుండా వెళ్ళినపుడు దేవుడు సువర్ణమువలె శుద్ధి చేస్తారు అన్న వాగ్దానం బట్టి నన్ను కూడ అనేక శోధనల ద్వారా పవిత్రపరిచారు. ఇంట్లో బైబిలు దాచి రహస్యంగా చదువుకునే దానిని. నా విశ్వాసాన్ని గమనించిన తల్లిదండ్రులు నా హృదయం పాడయిపోయిందని అన్య మతాన్ని స్వీకరిస్తున్నానని తెలిసికోగలిగారు. చాలా బాధపడ్డారు. నాకు వివాహం ఎలా చేయాలో అని విచారించి వెంటనే మంచి సంబంధం చూచి వివాహం చేయదలిచారు. నేను వెంటనే కన్నీటితో ప్రార్థించాను ప్రభువా ఇపుడిపుడే నీ ప్రేమను శక్తిని గ్రహించాను, నా వివాహం పట్ల సూచన ఇవ్వమని అడిగాను. ప్రభువు నాకు జవాబిచ్చి ఊరటనిచ్చారు. ఒక క్రైస్తవుని వివాహం చేసుకోవాలని ప్రభువు స్పష్టంగా తెలిపారు. ఆ రోజుల్లో బాల్య స్నేహితుడు ఒక సంవత్సరం ముందుగానే క్రీస్తును స్వంత రక్షకునిగా స్వీకరించి తనకు తెలిసిన వారికి తన రక్షణానుభవాన్ని తెలిపేవాడు. అతడు చెప్పే క్రీస్తు సువార్త నేను కూడ ఇష్టం లేక వాదించేదాన్ని. అతని తల్లిదండ్రులు కూడా క్రీస్తును నమ్మారు. నీవు నాతో క్రీస్తు గురించి మాట్లాడితే నేను నీతో మాట్లాడనని సూటీగా చెప్పాను. చివరకు బెదిరించాను. ప్రభువు కృప వల్ల రాజమండ్రిలో పి.జి. కోర్సు చేయునపుడు నా బాల్య స్నేహితుని మాటలు స్పష్టంగా అర్థమయ్యాయి. ఒకే విశ్వాసంలో ఉండి ఆనందంగా బైబిలు విషయాలు చర్చించుకునేవారము. నా తల్లిదండ్రులు విగ్రహారాధన చేసే వ్యక్తిని ఎన్నుకుంటారని తలంచగా నా విశ్వాసంతో ఏకీభవించే బాల్య స్నేహితుని వివాహం



చేసుకుంటే ఆధ్యాత్మికంగా ఎదుగుచూ ఆనందించగలనని నమ్మాను ఆ వయసులో ఆవేశంలో నా తల్లిదండ్రుల అనుమతి కావాలని వారిని నొప్పిస్తున్నానని మరచిపోయాను. నా బాల్య స్నేహితుని రహస్యంగా వివాహం చేసుకొని చెన్నై వెళ్ళి స్థిరపడ్డాను. నేను వివాహం చేసుకొని దూరంగా వెళ్ళినందుకు చాలా దు:ఖించారు. ఈ విధంగా నా తల్లిదండ్రులకు అత్త మామలకు తెలియకుండా వివాహం చేసుకున్నందున వారి ఆశీర్వాదము లేకుండానే కొత్త కాపురము ఆరంభించాము. కాని నా మనసులో బాధగా ఉండేది. పెద్దవాళ్ళ అండ లేదని వేదనగా ఉండేది. మా దగ్గర డబ్బులు లేవు శూన్యం నుండి వివాహ జీవితం ఆరంభించాము. విభిన్న శోధనలు బాధల గుండా ప్రభువు తీసుకొని వెళ్ళారు.

మేము వాక్యంలో, ప్రార్థనలో గడుపుతూ మా బాధలు దేవునికి విన్నవించుకొని ఊరట చెందేవారము. ప్రభువు మమ్ములను ఆదరించి, ప్రేమించి మంచి దైవజనుడు ఉన్న మందిరాన్ని చూపారు. ఆత్మీయతను పంచుతూ గొప్ప దైవ సందేశాలను బోధించేవారితో దైవ సన్నిధిలో ఆనందించేవారము. 50 కీ.మీ. దూరం ఉన్న మందిరానికి 3 బస్సులు మారి పోయేవారము. ఆ మందిరం నడిపించే దైవజనుడు చాలా ప్రేమను చూపించే తండ్రి వాత్సల్యముతో మమ్ములను ఆదరించినందుకు మేము తల్లిదండ్రులను బాధించి వివాహం చేసుకున్నను వారికి దూరమయ్యామన్న బాధ వెంటాడుతుందని మా హృదయ వేదన ఆయనకు విన్నవించుకున్నాము. ఆయన దేవుని సేవకుడు గనుక తగిన ఉపదేశము మాకు బోధించి హెచ్చరించి ఆలోచన చెప్పారు. ఆయన చెప్పిన రీతిగా ఇద్దరము మోకరించి వినయంతో, విధేయతతో ప్రభువును క్షమాపణ అడగాలని ఆయన క్షమిస్తే తల్లిదండ్రులు తప్పక క్షమిస్తారని అభయమిస్తూ మీకు మరలా మంచి రోజులు వస్తాయన్నారు. అంతే కాదు శారీరకంగా ఆధ్యాత్మికంగా బలపడాలని మంచి ప్రార్థనలు చేస్తూ వాక్యంలో ఎదగాలని చెప్పాడు మేము ఆ రీతిగా ప్రార్థించాము. మా తొందరపాటును క్షమించండి మా తల్లిదండ్రులు మమ్ములను క్షమించే అనుగ్రహం దయచేయండి. అని ప్రార్థించాము. విశ్వాసంలో స్థిరులమై సాగి పోయాము. మా తల్లిదండ్రులు చాలా కాలంగా మాపై కోపంగా ఉండేవారు. నా భర్త ఐ.టి. ఉద్యోగంలో చక్కగా స్థిరపడ్డారు. కాని రాత్రి సమయంలో పని చేయవలసి వచ్చేది. అప్పటి వరకు అందరితో సందడిగా గడిపిన నేను ఇల్లంతా ఖాళీగా ఉండేది, రాత్రిపూట ఒంటరిగా గడుపుట దుర్భరంగా ఉండేది. అన్ని సమయాల్లో నమ్మిన దేవుడు సహాయం చేయగలరనే నమ్మకం ఉండేది. నాకు అప్పట్లో బైబిలు పరిజ్ఞానం అంతగా లేదు. రాత్రి సమయంలో నిద్ర పట్టేది కాదు రాత్రి సమయంలో

వాక్యం మొబైల్‌లో వినేదాన్ని. ఒంటరి సమయంలో అమ్మ నాన్నల ప్రేమ గుర్తుకు వచ్చేది. ఫోను చేయదలచినపుడు ఒక వేళ నా స్వరం విని కోపం రావచ్చు లేదా బాగా తిట్టవచ్చునని భయపడి ఫోను పెట్టేసేదానిని. తల్లిదండ్రులు విడిచిననూ ప్రభువు ఎన్నడు విడువడు అని పూర్తిగా నమ్మాను.

ఆ రాత్రి ప్రభువును ప్రార్థించి వాక్యం చదువుచూ నిద్రపోయాను. ఏవరో అమ్మా అని పిలిచినట్లు వినిపించింది. టి.విలో పాస్టరు గారి ప్రసంగంలో వ్యభిచారంలో పట్టబడిన స్త్రీ గురించి వివరిస్తూ అలనాటి శాస్త్రులు పరిసయ్యులు ఆమెను క్రీస్తు కాళ్ళ దగ్గరపడేసారు. ఎట్టి తీర్పు తీర్చునో అని పరీక్షించసాగారు. గతంలో అట్టి స్త్రీని రాళ్ళతో కొట్టి చంపేవారు కాని క్రీస్తు అమ్మా అని పిలిచాడు, ఇకను వెళ్ళి పాపం చేయకు అని బోధించాడు. ఈ సందేశం వింటున్న వారలారా మీరు కూడ పాపం చేసారేమో అందరూ నిన్ను దూషిస్తున్నారేమో నీవు దేనికి పనికి రావని హేళన చేస్తున్నారేమో క్రీస్తును ఆశ్రయించు ఆయన ప్రేమా మయుడు, అమ్మా అని పిలిచి నిన్ను క్షమించగలడని నమ్ము. ఈ సందేశం నాకొరకే అని నమ్మాను.

కుమారీ ఆలకించుము ఆలోచించి చెవి యొగ్గుము, నీ స్వజనమును ఇంటి వారిని మరువుము. కీర్తన 45:10

నాకది హెచ్చరికగా తోచింది, నా కొరకు మరొక వాక్యం ఇచ్చారు.

నీ పితరులకు ప్రతిగా నీకు కుమారులుందురు, భూమియందంతట నీవు వారిని అధికారులుగా నియమించెదవు. తరములన్ని నీ నామము జ్ఞాపకముండు నట్లు చేయుదును. కావున జనులు నీకు సర్వకాలము కృతజ్ఞతా స్తుతులు చెల్లించుదురు.

నాలో వచ్చిన ప్రతి ఆలోచనలను మేము ఎదుర్కొన్న సమస్యల గురించి వివరంగా ప్రార్థన ద్వారా దేవునికి తెలిపేదాన్ని. నా విశ్వాసమును గమనించిన స్వకీయులు మతాన్ని వదిలి కొత్త మతంలో చేరానని బహుగా హేళన చేసారు. నిన్నెవరు పట్టించుకోరు నీ జీవితమింతే అని నిరుత్సాహపరిచేవారు. సాంప్రదాయమైన గౌరవనీయమైన కుటుంబంలో జన్మించి చివరకు దిగజారిపోయి అన్యుల విశ్వాసంలోకి దిగిపోయానని నిందించేవారు. మమ్ములను దూరం పెట్టి బంధించిన బాధతో మేము కార్చిన కన్నీరు, ఆ ప్రతి బొట్టును తన బుడ్డిలో దాచారు. ప్రతి సమస్యకు సమాదానం బైబిలు ద్వారా అందించేవారు. చాలా ఆదరణ పొందేవారం. ప్రతి శనివారము ఉపవాస ప్రార్థన చేసుకునేవారము. ఆ విధంగా విశ్వాసంలో బలపడు వేళలో దేవుని చిత్తంలో ఒక మళయాళీ కుటుంబంతో పరిచయం ఏర్పడింది. వారి భాష అర్థం



కాకపోయినా వారి ఇంట్లో ప్రార్థనా కూటాలకు వెళ్ళి వాక్యం, ప్రార్థన ద్వారా ఆత్మీయంగా బలపడేవారము.

ప్రతి బుధవారం వారింటికి వెళ్ళి ఆరాధనలో పాల్గొని ఆత్మీయ మేలు పొందేవారము. 2004వ సంవత్సరములో 3 రోజులు ప్రత్యేక కూడికలకు వెళ్ళాము. మొదటి రెండు రోజులు ఉద్యోగం వలన నా భర్త రాలేదు గాని మూడవ రోజు వచ్చాడు. ప్రవచనాత్మకంగా ప్రభువు మాట్లాడారు. ప్రభువు ప్రత్యేక పిలుపు ఉంది సంపూర్ణ సేవ కొరకు దేవుడు మిమ్మును పిలుస్తున్నారు అని సూటిగా మాతో చెప్పారు. అంతేకాదు మీరు ఆయన సేవ కొరకు ఎన్నుకోబడ్డారు. ఎంత ఉద్యోగం చేసినా మీ సంపాదన చిల్లుపడిన సంచిలో వేసినట్లుండును. మీరు ప్రార్థించి నిర్ణయించుకొని సేవకు వచ్చినచో మీ ద్వారా ప్రభువు గొప్ప కార్యాలు చేయగలరని ప్రభువు మీకు చెప్పుచున్నారని ఆ దైవజనుడు వివరించారు.

ఒక వాగ్దానం మాకిచ్చారు.

28 కోరెషుతో నా మందకాపరీ, నా చిత్తమంతయు నెరవేర్చువాడా, అని చెప్పువాడను నేనే. యెరూషలేముతోనీవు కట్టబడుదువనియు దేవాలయమునకు పునాదివేయబడుననియు నేను చెప్పు చున్నాను. యెషయా 44:28

మేము వాగ్దానం అందుకొని సంశయంలో ఉన్నాము. మేము పాపలము అందరికీ దూరమయ్యాము కదా, ప్రభువు మమ్ములను సేవలో ఎలా వాడుకోగలరు, ఆయన సేవకు అనర్హులము, బలహీనులము మేమెట్లు ఉపయోగపడగలము అని ఆలోచించాము. అదే రాత్రి నా భర్తకు దేవుని స్వరం వినిపించింది.

తన సేవకులైన ప్రవక్తలకు తాను సంకల్పించినదానిని బయలు పరచకుండ ప్రభువైన యెహోవా యేమియు చేయడు. ఆమోసు 3:7



ఈ వాక్యం ద్వారా ప్రభువు నాతో సూటీగా మాట్లాడారు.

ప్రభువు తాను నమ్మిన బిడ్డలకు బయలుపర్చు సత్యాలు వాస్తవాలు గనుక ఎపుడు సంపూర్ణ సేవకు రావాలని ప్రార్థించసాగాము. ఇద్దరము కనిపెట్టి ప్రార్థించగా మందిరంలో హిందీ భాషా మాట్లాడువారికి ఫోను ద్వారా ప్రార్థించుట కౌన్సిల్ చేయు బాధ్యత అప్పగించారు.

**సంపూర్ణ సేవకై నిర్ణయించుకొనుట :**

నా భర్త హిందీ భాష మాట్లాడు ప్రాంతం నుండి వచ్చారు. రాజస్తాన్‌లో రాజ్‌పూట్ వంశీయులు. తన స్వకీయుల మధ్య క్రీస్తును ప్రకటించాలన్న ఆకాంక్షతో ఉండేవారు. ప్రభువు తన ప్రణాళికను బట్టి తన ఆశ నెరవేరునట్లు అదే పరిచర్యను అప్పగించారు. 2015వ సంవత్సరం నుండి ఫోనులో మాట్లాడు పరిచర్యలో నిమగ్నమయ్యాము, వాస్తవానికి మా దగ్గర ఆర్థిక స్తోమత లేదు ఇంటిలో కావాల్సిన వస్తువులు లేవు. ఇల్లు వదలి వచ్చినపుడు నాలుగు జతల బట్టలు ఉన్నాయి. నా భర్త ఐ.టి ఉద్యోగం ఆరంభించాకా మంచి జీతము బోనస్ అరియర్స్ వల్ల అవసరమైన వస్తువులన్ని సమకూర్చుకొని సంతృప్తిగా జీవితాన్ని కొనసాగించాము. అయితే సేవకు రావాలంటే ఉద్యోగం వదిలెయ్యాలి. కేవలం విశ్వాసంపై ఆధారపడి జీవించాలి. పార్ట్‌టైమ్ సేవ ఆరంభించి సంపూర్ణ సేవలోకి వచ్చిన తరువాత ఆశీర్వాదాలు ఆరంభమయ్యాయి. నా భర్త ఉన్నత విద్యకై 5 లక్షల అప్పు తీర్చవలసి ఉండగా అన్ని అప్పులు జీతంతో తీర్చేసాము. ప్రభువు మమ్ములను దీవించి 2016లో ఒక కుమారుని ఇచ్చారు.

అతడు తండ్రుల హృదయములను పిల్లల తట్టునకును, అవిధేయులను నీతిమంతుల జ్ఞానము ననుసరించుటకును త్రిప్పి, ప్రభువు కొరకు ఆయత్తపడియున్న ప్రజలను సిద్ధ పరచుటకై ఏలీయాయొక్క ఆత్మయు శక్తియు గలవాడై ఆయనకు ముందుగా వెళ్లును గనుక నీకు సంతోషమును మహా ఆనందమును కలుగును, అతడు పుట్టినందున అనేకులు సంతో షింతురనెను.

**లూకా 1:17**

ఆ బిడ్డ ద్వారా అనేకులు సంతోషిస్తారన్న వాగ్దానం నెరవేరింది. జాన్ ఎలియెట్ అనే పేరు పెట్టాము. మా తల్లిదండ్రులు, అత్త మామల కోపం చల్లారింది. మా ప్రార్థన వలన వారికి ప్రేమ పుట్టించారు. తల్లిదండ్రుల హృదయం పిల్లలవైపు మళ్ళడం జరిగింది. స్వకీయులంతా రాకపోకలు కొనసాగించారు. నా ఒంటరితనానికి నా బిడ్డ తోడుగా నిలిచారు. దేవుని నుండి కానుకగా ఒక ఆత్మను అందించారు. ఆధ్యాత్మికంగా, శారీరకంగా దీవించారు. 2018 జనవరి నుండి ఇద్దరము సంపూర్ణ సేవలో లీనమయ్యాము. అపుడే రావలసినదిగా తెలియచేసారు. ఆ నిర్ణయానికి వాగ్దానం కొరకు కనిపెట్టాము.

ఇంకా నాలుగు నెలలైన తరువాత కోత కాలము వచ్చునని మీరు చెప్పుకొందురు కదా, జనవరి నుండి నాలుగు నెలలు అంటే ఏప్రిల్‌లో సేవకు రావల్సి ఉండగా



ఉద్యోగంలో 3 నెలల తరువాత రిజైన్ చేయగలిగారు. మే నెల నుండి మాకు విడుదల కలిగింది. ప్రభువు మాట నెరవేర్చుటకు ప్రభువు మరొక అద్భుతము సమకూర్చారు.

19 నీ స్థితినుండి యెహోవానగు నేను నిన్ను తొలగించెదను నీ ఉద్యోగము నుండి ఆయన నిన్ను త్రోసివేయును. యెషయా 22:19

ఉద్యోగం పోయినందుకు బాధపడక ఆనందించాము. లోకపు కాడి నుండి బయట పడ్డాము. నా భర్త ఆఫీసరుగారు 11 గంటలకు రమ్మని ఫోను చేసారు. వెళ్లగా సంతోష్ మా కంపనీ రూల్స్ మార్చేసాము ఏప్రిల్ నెలలోనే నీవు జాబ్ మానవచ్చు, ఒక నెల జీతం అదనంగా ఇస్తాను పని చేయు అవసరత లేదన్నారు. ప్రభువు పని కొరకు ఆఫీసులో రూల్స్ మార్చిన దేవుని స్తుతించాము.

అప్పటికీ 3 లక్షల అప్పు ఉండి ప్రావిడెంట్ ఫండ్ ద్వారా ఆ అప్పును తీర్చగలిగాము. నాకు మరొక గర్భఫలం ప్రభువిచ్చారు. ఆర్థికంగా కష్టంలో ఉన్నాము. బిడ్డ పరీక్షలకు, ఆస్పత్రి ఖర్చులు ఎక్కువయ్యాయి. డెలివరీ సిజరియన్ అయితే 50 వేలు కావాలి. కాకుల ద్వారా ఏలియాను పోషించినట్లు దేవుడు మమ్మును ఆదుకొన్నాడు. ఆయన సేవ చేసేవారిని ఆదుకొనువాడు. నెలకు 300 రూపాయలు వచ్చినా అవి సరిపోగా చాలా తృప్తిపడేవారము. నష్టం లేకుండా గడిపేవారము. ప్రభువు కార్యాలు, ప్రణాళికలు అద్భుతమైనవని నమ్మాము. అద్భుతంగా నా భర్త అకౌంటులో 50 వేలు ఉండుట ఆశ్చర్యం కల్గించింది. అది నా భర్తకు పెన్షన్ వచ్చిందన్నారు. సరిగ్గా నాకు ఎంత అవసరమో అంత డబ్బులు ప్రభువే సమకూర్చారు. దేవునికి కృతజ్ఞత చెల్లించాము. చేయి చాచి ఎవరిని యాచించరాదని నిబంధన చేసుకొని సేవలో కొనసాగుతున్నాము. నాగటిపై చేయి పెట్టిన మేము వెనుకకు తిరుగరాదని తలంచాము. ప్రభువును మహిమ పరచాలి, మా వల్ల ఆయనకు సిగ్గు రాకూడదని తలంచాము. ప్రతి అవసరము ప్రభువు తీరుస్తున్నారు. పాప గర్భంలో ఉండగా మొదటి 5 నెలలు రక్త స్రావం జరిగింది. డాక్టర్లు అబార్షను చేస్తమనేవారు ప్రభువా ఈ బిడ్డను నీవిచ్చావు సజీవంగా కావాలి అని ప్రార్థించాను. నా కృప నీకు చాలును అని ప్రభువు జవాబిచ్చారు. పాప పుట్టిన వెంటనే ఊపిరి ఆడలేదు 7 రోజులు ప్రత్యేక వార్డులో పెట్టారు, 50 శాతం బ్రతికే అవకాశం ఉందన్నారు ప్రభువు దయచూపి పాపను బ్రతికించారు. ఫిబ్రవరి 2019 పాప జన్మించింది. జోయ్ అని పేరు పెట్టాము. ఆ తరువాత కుటుంబంతో హైదరాబాదు వచ్చి స్థిరపడ్డాము. ప్రభువు అప్పగించిన పనిని నమ్మకంగా చేయాలని మా ఆశ. నా భర్తనే సేవకు పిలిచారా నన్ను పిలువలేదా అని ప్రార్థించాను, వాగ్దానమిచ్చి దీవించారు.

సీయోనూ, సువార్త ప్రటించుచున్నదానా, ఉన్నతపర్వతము ఎక్కుము యెరూషలేమూ, సువార్త ప్రకటించుచున్నదానా, బలముగా ప్రకటించుము భయపడక ప్రకటింపుమి ఇదిగో మీ దేవుడు అని యూదా పట్టణములకు ప్రకటించుము. యెషయా 40:9

ప్రభువు మహిమార్థం సాక్షిగా జీవించమన్నారు. అందరం దేవునిచే వాడబడాలంటే బాగా ప్రార్థించాలి. ప్రతి దినం పాపాలు ఒప్పుకోవాలి.

పరిశుద్ధాత్మ సహాయం కోరాలి. ఆయన వెలుగులో జీవిస్తూ సువార్త ప్రకటించాలి. ప్రియ చదువరీ నన్ను వెదకి రక్షించి సేవకు పిలిచిన దేవుడు మిమ్మును కూడ వాడుకుంటారు. మీ పట్ల దేవుని ప్రణాళికను నెరవేర్చగలరు వెనుకకు వెళ్లక ఆత్మను ఆర్పివేయకూడదు. ఒంటరినని అనుకోరాదు. వారిలో ఒంటరివాడు పదివేల మంది అవుతారు, ఎన్నిక లేని జనము బలమైన జనం అవుతారనే వాగ్దానం నమ్మాలి. నీతిమంతుని బిడ్డలు భిక్షమెత్తరు. దేవుని కొరకు సదా సాక్షిగా జీవించాలి. క్రీస్తు సజీవుడు మాట్లాడు దేవుడు ఏదో రీతిగా తన చిత్తాన్ని బయలుపరచి చేయిపట్టి నడిపిస్తారు, మంచి విశ్వాసిగా జీవించు ప్రభువు దీవెన మనతో ఉండును గాక. ఆమెన్.





## 6. నా పితరులు విగ్రహాలు వదలి క్రీస్తును నమ్మినందున ఎన్నో నిందలు దూషణలు పడి వెలివేయబడిన అనుభవాల్లో నేను క్రీస్తును నమ్మి సంపూర్ణంగా క్రీస్తును సేవించే భాగ్యమిచ్చారు

**శ్రీ జయపాల్ రెడ్డి గారు, ఫోన్ : 9949434039**

**ఆకాశములను సృజించి వాటిని విశాలపరచి భూమిని అందులో పుట్టిన సమస్తమును పరచి దానిమీదనున్న జనులకు ప్రాణమును దానిలో నడచు వారికి జీవాత్మను ఇచ్చుచున్న దేవుడైన యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు.**

**గ్రుడ్డివారి కన్నులు తెరచుటకును బంధింపబడినవారిని చెరసాలలోనుండి వెలుపలికి తెచ్చుటకును చీకటిలో నివసించువారిని బందీగృహములోనుండి వెలుపలికి తెచ్చుటకును, యెహోవానగు నేనే నీతివిషయములలో నిన్ను పిలిచి నీ చేయి పట్టుకొనియున్నాను నిన్ను కాపాడి ప్రజలకొరకు నిబంధనగాను అన్య జనులకు వెలుగుగాను నిన్ను నియమించి యున్నాను. యెషయా 42:31**

**పరిచయం:**



ప్రభువైన యేసు దివ్య నామమునకే సదా మహిమ కలుగును గాక. సజీవుడైన దేవునికి సాక్షిగా నన్ను నిలిపినందుకు నాకిష్టమైన పాట వివరించి నా సాక్ష్యము తెలుపుటకు ఆనందిస్తున్నాను. దేవునికే మహిమ చెల్లిస్తున్నాను.

**బాల్యము :**

విన్నపాలు వినే దైవమా నా కన్నీరు తుడుచు దైవమా? స్వస్థత నిచ్చు దైవమా, స్తోత్రము నీకే యేసయ్యా నీకు సర్వము సాధ్యమే. విగ్రహాలను సేవించే మా తాత గారు మొదటిగా సేవకుల సువార్త ఫలితంగా క్రీస్తును నమ్మినందున ఊరి వారంతా వెలివేసి తక్కువ కులస్థుల దేవుని ఆశ్రయించామని హీనపర్చారు. అన్ని నిందలు దూషణ బాధలలో ప్రభువు కాపాడి నడిపించారు. నేను విద్యావంతులైన తల్లిదండ్రుల పెంపకంలో వారిద్దరు గొప్ప విశ్వాసుల పెంపకంలో పెరిగినందున నన్ను కూడా గొప్ప భక్తి, భయంతో పెంచుట వల్ల బాల్యం నుండి విగ్రహారాధనకు దూరంగా జీవించాను. తాతగారి పేరు రామకృష్ణ రెడ్డి గారు నాన్న

పేరు భాగ్య రెడ్డి గారు, అమ్మ పేరు చంద్రలీల గారు, బి.ఇ.డి టీచరుగా తెలంగాణలో పని చేశారు. తాత, నాన్న గారు సైకిలు మీద, గుర్రాల మీద ఊర్లు తిరుగుతూ సువార్త బోధిస్తూ, సంఘాలు స్థాపిస్తూ ప్రార్థనా కూటములు జరిపిస్తూ మా కుటుంబీకులంతా దేవుని సేవలో ఉంటూ దేవుని మహిమపరచుచున్నాము. మా నాన్న గారు 1950వ సంవత్సరంలో క్రీస్తును నమ్ముకున్నారు తాత గారు నాన్న కూడా హిందూ ప్రజల నిరాదరణకు గురైననూ దేవుని గొప్ప ఆదరణ ఆత్మీయంగా దేవుడిచ్చిన ఆత్మీయ శక్తితో నేడు నమ్మకమైన సేవలో సాగిపోతున్నాము. 1960లో మా నాన్న గారికి వివాహం జరిగింది. నా తోబుట్టువులంతా అమ్మ నాన్న విశ్వాస జీవితాన్ని గమనించి ప్రభువు నమ్ముకున్నారు.

మా బంధువులెవరు వారి వేడుకలకు ఆహ్వానించేవారు కారు, చేయి విడువక నడిపించు భాగ్యమిచ్చి దీవిస్తున్నారు, నాన్నమ్మ గతంలో పూజలు చేసిననూ క్రీస్తును నమ్మింది. అనేకులు విగ్రహారాధికులగు కొందరు క్రీస్తును నమ్మి మారుమనస్సు పొంది బాప్తిస్మం పొందుట వల్ల సంతోషించాము. నాన్న అమ్మను చేసుకొనుట వల్ల వ్యతిరేకతలనెదుర్కొన్నారు.

అమ్మమ్మ బిడ్డలు కూడా పుట్టి మరణించిన రోజుల్లో అమ్మమ్మ కుటుంబీకులు క్రీస్తును నమ్మారు. అమ్మమ్మ కూడా ప్రభువును నమ్మింది. ఇద్దరు మగ పిల్లలు కలిగారు. మా నాన్న అప్పటికే దేవుని సేవించే సేవకుడని తృణీకరిస్తూ అమ్మ నాన్నను చేసుకొనుటకు వ్యతిరేకించారు. ప్రభువే కలుగజేసుకొని ఆ వివాహము కుదిర్చారు, వారి దాంపత్యాన్ని దీవించి మెదక్, సిద్దిపేట, వరంగల్, జనగామ ప్రాంతాలలో 1965లో సేవ చాలా ఘనంగా చేసికొన్నారు. వేల కొలది ఆత్మలను సంపాదించుకోవాలనే తపనతో ప్రార్థించి ఆత్మలను రక్షించు భాగ్యం ప్రభువు మాకిచ్చారు. బుద్వేలు సమీపాన నాన్న మరణించిన తరువాత ఆ మందిరము నడిపించు బాధ్యత వహిస్తున్నాను. అద్భుతమైన వాగ్దానము మరలా ప్రభువు నాకిచ్చి సేవలో బలపర్చారు.

భూదిగంతములనుండి నేను పట్టుకొని దాని కొనల నుండి పిలుచుకొనినవాడా, నీవు నా దాసుడవనియు నేను నిన్ను ఉపేక్షింపక యేర్పరచుకొంటిననియు నేను నీతో చెప్పియున్నాను నీకు తోడైయున్నాను భయపడకుము నేను నీ దేవుడనైయున్నాను దిగులుపడకుము నేను నిన్ను బలపరతును నీకు సహాయము చేయువాడను నేనే నీతియను నా దక్షిణహస్తముతో నిన్ను ఆదుకొందును.

నీమీద కోపపడినవారందరు సిగ్గుపడి విస్మయ మొందెదరు నీతో వాదించువారు మాయమై నశించిపోవుదురు. యెషయా 41:9-11



పేరు పెట్టి పిలిచి సేవకు సహకరించి సేవ చేయించుకునే దేవుడు దేవుని ప్రణాళికలో ఆయన సన్నిధిలో ఒక ప్రముఖ పనిముట్టుగా దేవుడు వాడుకుం టున్నాడు.

చెట్లులేని మెట్టలమీద నేను నదులను పారజేసెదను లోయలమధ్యను ఊటలను ఉబుకజేసెదను అరణ్యమును నీటిమడుగుగాను ఎండిన నేలను నీటిబుగ్గలు గాను చేసెదను. యెషయా 41:19

దేవుని ప్రేమించువారికి, అనగా ఆయన సంకల్పముచొప్పున పిలువబడిన వారికి, మేలుకలుగుటకై సమస్తమును సమకూడి జరుగుచున్నవని యెరుగు దుము. రోమా 8:28

భూదిగంతముల వరకు సాక్షులుగా ఉండుటకు ప్రభువు పిలిచాడు. నాకు ఏకైక పుత్రుని ప్రభువిచ్చారు, ఉన్నత విద్యనిచ్చి ఆస్ట్రేలియాలో మెల్ బోర్న్‌లో ఉ ద్యోగిగా ఉన్నారు. ఎడారిలో నీటి బుగ్గగా మా జీవితాలను మా సంఘస్తులను మార్చుకున్నారు. అవిరామంగా సువార్త ప్రకటిస్తున్నాము.

నా జీవితంలో ప్రభువు సూటీగా వాక్యం ద్వారా మాట్లాడారు.

ఆయన ఆజ్ఞ ఇయ్యగా అవన్నియు కరిగిపోవును ఆయన తనగాలి విసరజేయగా నీళ్లు ప్రవహించును, ఆయన తన వాక్యము యాకోబునకు తెలియజేసెను తన కట్టడలను తన న్యాయవిధులను ఇశ్రాయేలునకు తెలియజేసెను. కీర్తన 147:18

నా యవ్వన కాలంలో మా తల్లి వాక్యం నేర్పించింది.

దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను కాగా తన అద్వితీయ కుమారునిగా పుట్టిన వానియందు విశ్వాసముంచు ప్రతివాడు నశింపక నిత్య జీవము పొందును యోహాను 3:16

యేసయ్య ప్రేమ గురించి వివరించగా చాలా విశ్వాసంతో పశ్చాత్తాప ప్రార్థన చేసి మారుమనసు అనుభవం కొరకు ఉపవాసంతో ప్రార్థించిన మా తల్లి ప్రార్థన నా హృదయాన్ని కదిలించింది. పాపినైన నన్ను కనికరించి నీవు సిలువలో రక్తం కార్చి రక్షించినందుకై వందనాలు అని స్తుతించి ఆనందించాను. యెహోవా సమీపంగా ఉ న్నాడు బాప్తిస్మం అవసరత గ్రహించాను. నా పాపములు క్షమించాడన్న నిశ్చయత కలిగింది, బాప్తిస్మం తీసుకున్నాను. నా పాపాలు క్షమించి హిమము కంటె తెల్లగా చేశానని స్థిరతనిచ్చారు. 1984 ఆగష్టు నుండి నేను అనేక శోధనలకు గురయ్యాను. కాలేజి సమస్యలలో దేవుడు కనికరించాడు. ఆసుపత్రిలో ఉన్న రోగులను దర్శించి

వారి కొరకు ప్రార్థించుట దేవుని ప్రేరణగా భావించి ఐ.సి.యు లోనున్న రోగులను ధైర్యపర్చి ప్రార్థించుట ద్వారా అద్భుత స్వస్థత లభించుట దేవుని కృపయే. కృంగిన స్థితిలో ఉండగా లేవనెత్తి ధైర్యపరచి ఆదరించారు. క్రీస్తును నమ్మినందున మమ్ములను హీనపర్చుటకు మా పొలములో పని చేయుటకు కూలి వారిని పంపకుండా బాధించేవారు. ప్రతి బాధలో దేవునివైపు చూస్తూ సాగిపోతున్నాము. బైబిలు వాగ్దానాలు వ్యర్థం కాలేదు.

నన్ను బలపర్చువానియందే నేను సమస్తము చేయగలను. ఫిలిప్పీ 4:13

ఈ వాగ్దానం ద్వారా సమస్తం సమర్థవంతంగా కొనసాగించే కృపను ప్రభువిచ్చి దీవిస్తున్నారు. ప్రతి విశ్వాసి దేవునిలోనే ఎడ తెగని సహవాసం చేయుటకు ఆశ కలిగి ఉండాలి. బాల్యంలో సైకిలు మీద తిరిగి సేవ చేసిన మేము నేడు కార్లలో చాలా ప్రాంతాలు తిరిగి సేవ చేస్తున్నాము.

తనయందు భయభక్తులుగలవారియందు తన కృపకొరకు కనిపెట్టువారి యందు యెహోవా ఆనందించువాడైయున్నాడు. కీర్తన 147:11

సేవానుభవంలో దేవుడిచ్చిన వాగ్దానాలను బట్టి సేవ కొనసాగిస్తున్నాను, నేను నా ఉద్యోగమును కొనసాగిస్తూనే విరామ సమయాల్లో దేవుని సేవను, నాన్న ఇచ్చిన సంఘ బాధ్యతను చాలా సక్రమంగా కొనసాగించే భారము బాధ్యత ప్రభువు ఇచ్చారు. మా తల్లి ప్రభువునందు నిద్రించింది, దేవుడిచ్చిన ఎన్నో ఆశీర్వాదాలను బట్టి తగ్గింపుతో వినయంతో దేవుని స్తుతించి సేవ పట్ల బాధ్యత భారము కల్గి ఆత్మల జాలరిగా నా సేవ కొనసాగిస్తున్నాను. పేద సేవకులను ఆదరిస్తూ అవసరాలలో సహాయపడుచూ క్రీస్తును తెలియని ప్రజల ప్రాంతాలను దర్శించి సువార్త బోధించి దేవునిని స్తుతించి ఘనపర్చుచున్నాము. దేవుని నమ్మినవారు దీవెనలు మెండుగా ఇస్తారు గనుక అందరము దేవుని సేవ కొనసాగిద్దాము. దేవుడు మిమ్మలను దీవించును గాక. ఆమెన్.



# 7. సత్యాన్వేషణలో నిజ దేవుడగు క్రీస్తును కనుగొని ప్రభువు నడిపింపుతో వివాహంలో, ఉద్యోగంలో స్థిరపడి శోధన కష్టములలో క్రీస్తుపై ఆధారపడి జీవిస్తున్నాను.

**శ్రీమతి సునిత, నంద్యాల ఫోన్ 7702944777**

**నేను నిన్ను బలపరచినీకు సహాయం చేయువాడను నేనే. యెషయా 41:10**

**పరిచయం:**



ప్రభువు నామములో అందరికి వందనములు. నా పేరు సునిత నా సాక్ష్యమును వివరించు ధన్యతనిచ్చిన ప్రభువుకు స్తుతి స్తోత్రములు. అమెరికాలో న్యూజెర్సీలో మా ప్రార్థన సెల్‌లో నా సాక్ష్యమును చెప్పుకునే అవకాశం లభించింది. పుస్తకములో నా సాక్ష్యమును ప్రచురించగా అనేకులు ఆత్మీయంగా మేలు పొందాలని నా ఆకాంక్ష. నా బాల్యం అమ్మ నాన్నతో పాటు ఇద్దరు తమ్ముళ్ళతో ఆనందంగా గడిపాను. మేము కర్నూలు జిల్లాలో బనగానపల్లె దగ్గర ఒక గ్రామంలో జీవించేవారము. నాన్న పేరు శ్రీ కృష్ణ మూర్తి గారు అమ్మ పేరు లక్ష్మీ గారు. నాన్న బట్టల వ్యాపారం చేసేవాడు అమ్మ ఇంటి పని చేసేది. విగ్రహారాధన చాలా ఎక్కువగా చేసేవారము. కార్తిక పూజలు శ్రద్ధగా చేసేదాన్ని. నేను ఇంగ్లీషు మీడియం స్కూలులో చదువుకున్నాను 8వ తరగతిలో ఉండగా వేసవి సెలవులకు అమ్మమ్మ వారి ఇంటికి వెళ్ళాను. ఒక స్థలము దర్శించాను అది ఓం శాంతి సభ్యుల సన్నిధి. అక్కడ ఒక పుస్తకాన్ని చూచాను. జ్యోతి చిహ్నం ఉంది దాని మీద అల్లా, శివుడు, క్రీస్తు బొమ్మలు ఉన్నవి. అప్పటి నుండి నా సత్యాన్వేషణ ఆరంభమయింది. ఎవరు వీరిలో నిజమైన దేవుడు అల్లాను, క్రీస్తును సేవించు వారికి ఒక్కడే దేవుడు కదా హిందువులకు చాలా మంది దేవుళ్ళు ఎందుకున్నారు అని ఆలోచించాను. అమ్మ పూజలు బాగా చేసేది. తిట్లుతిట్టుట చిరాకు ఎక్కువగా ఉండేది.

నాకు తెలిసిన బ్రహ్మం గారి మఠంలో సన్యాసులుండేవారు. అక్కడ శాంతి లభిస్తుందని నిజమైన దేవుడు దొరుకుతాడని తలంచి ప్రతి ఆదివారం వెళ్ళేదానిని. అయ్యా దేవుడు కనబడతాడా? ఎలా మాట్లాడుతాడు అని ప్రశ్నలు వేయగా వారు అమ్మా, నీ వయసు ఎంత? అపుడే ఎందుకీ ఆలోచనలు ఇంటికెళ్ళి బాగా చదువుకో అన్నారు. నాకు ఈ విషయాలు అర్థం చేసుకునే జ్ఞానం లేదని పంపివేసారు. దేవుని ఎవరు చూడలేరనియు, ఆయన మాట్లాడలేడని అక్కడి వారి ద్వారా తెలుసుకున్నాను. చాలా నిరుత్సాహం కల్గింది 9వ తరగతిలో చాలా దిగులుగా ఉండేది. నాలో నిరుత్సాహాన్ని గమనించిన మాస్టరు నన్ను హెచ్చరించి ఈ వయసులో బాగా చదువుకోవాలి అని ఏది ఆలోచించరాదని చెప్పాడు. నిజానికి ఆ మాస్టరు చాలా శాడిస్టుగా ప్రవర్తించేవాడు. అమ్మాయిలను ద్వేషించేవాడు. అమ్మాయిలను తక్కువ చేసి మాట్లాడనిచ్చేవాడు కాదు. అలాంటి వ్యక్తి తరువాత చాలా మారిపోయారు. చాలా నెమ్మదిగా, శాంతి సమాధానముతో ప్రవర్తించి ఆడ పిల్లలను దయగా చూసేవాడు. ఆ మాస్టరు క్రీస్తును వెంబడించేవాడు. జ్ఞానంతో మాట్లాడేవారు నన్ను చూచి నీకు ఎన్నో ప్రశ్నలున్నాయి కదా నీవు 10వ తరగతిలో ఉన్నావు శ్రద్ధగా చదివి పాస్ అయిన తరువాత నీ ప్రతి ప్రశ్నకు జవాబు వివరించ గలనని చెప్పారు. నా స్నేహితురాలు సుజాతతో కలిసి మాస్టరు గారి దగ్గరకు వెళ్ళగా సవివరంగా జవాబులు చెప్పాడు. పూజలు బొట్టు గురించి అడిగాను చాలా అనుమానాలు తీరాయి, యేసే మార్గం, సత్యం, జీవం అని తెలిపాడు. నేను చెప్పుట కాదు నీవే బైబిలు చదివి తెలుసుకో అని బైబిలు ఇచ్చారు. క్రీస్తు సజీవుడు సర్వ శక్తిమంతుడు మాట్లాడే దేవుడు నన్ను మార్చారు అని చెప్పాడు.

ఒక్కొక్క అక్షరము శ్రద్ధగా చదువసాగాను. ఇంటరు పరీక్షలు వ్రాసాను. ఫలితాలు వచ్చాయి. ఒక సబ్జెక్టులో ఫేయిల్ అయ్యాను. మరలా రివాల్యుయేషన్ చేయిస్తాను అన్నాడు. ఎపుడు తిట్టనివాడు నాన్న బాగా చివాట్లు పెట్టాడు. నీపై ఎన్నో ఆశలు పెట్టుకున్నాను అన్నాడు. నేను జీవితంలో ఏది సాధించలేనేమో అనే భయం కల్గింది. నేను మరణించుటకు ప్రయత్నిస్తానని అమ్మ నాకు కాపలా ఉండేది. ఒక రోజు తెల్లవారు జామున 5 గంటలకు లేచి మా టీవి చూడు అనే స్వరం వినిపించింది. సరిగ్గా 6.30 జాయిస్ మేయర్ గారు ఇంగ్లీషులో వాక్యం చెప్పగా తెలుగులో ట్రాన్స్‌లేషన్ చేశారు. చాలా మంది విద్యార్థులు ఒక సబ్జెక్టులో ఫేయిల్ అయినా మరణించడానికి ఆత్మహత్యకు పాల్పడుతున్నారు. యేసు ప్రభువు అందరిని ప్రేమించాడు ఆ విధంగా



చేయకూడదని హెచ్చరించారు. ఆ సందేశం నాకు కరెంటు షాకు తగిలినట్లు అయింది. సజీవుడైన క్రీస్తు ఆమె ద్వారా నాకు ఈ సందేశం అందించారని గ్రహించి మొదటి సారి క్రీస్తు నన్ను తాకిన భావన కల్గింది. నా జీవితం ఇంతటితో ముగింపు కాదు కద ధైర్యంగా చదివి ఉత్తీర్ణురాలిని కావాలని నా వలె ఒక సబ్జెక్టు ఫేయిల్ అయిన నా స్నేహితురాలికి ధైర్యం చెప్పాను. నాకు ప్రార్థించడం రాదు కాని వచ్చి రాని మాటలతో మాట్లాడుటకు ఆరంభించాను. సూటిగా మాట్లాడుటకు ఆరంభించాను. యేసయ్యా నేను మరలా పరీక్షకు సిద్ధపడ్డాను నీవే కనికరించి దయ చూపించు ఉత్తీర్ణురాలిని చేయమని ప్రార్థించాను. వాక్యం, ప్రార్థనా నా జీవితంలో ప్రముఖ పాత్ర వహించేది. కొన్ని సార్లు విశ్వాసంతో వాక్యం చదవగా నేను నీకు తోడైయున్నాను, ప్రతి విషయంలో విజయమిస్తాను అనే వాగ్దానం చదివాను. సంతోషిస్తూ కన్నీటితో దేవుని స్తుతించాను. గతంలో ఎన్నో పూజలు చేసాను. ఏమి జవాబు పొందలేదు, క్రీస్తును నమ్మినందున నాలో వింత శాంతి నెమ్మది కల్గింది. 3 గంటలకే లేచి బైబిలు చదువుకునే దాన్ని నా అనుభవాలన్ని గమనించిన మా పిన్ని ఏమిటి సంగతి నీవు ఆ చిన్నపాటి దేవుడిని తలస్తున్నావా? వెంబడిస్తున్నావా? అని చాలా తిట్టింది. నేను దేవుని ప్రార్థించాను. ప్రభువా నన్ను తిడితే నీకే అవమానం ప్రభువా ఈ పరిస్థితి తీసివేయండి ఎన్నడూ నీకు అవమానం రాకూడదు అని ప్రార్థించాను.

నా ప్రార్థన ఫలితంగా నన్ను నిందించిన పిన్ని నన్ను చేరి అమ్మా, నీవు ప్రార్థిస్తున్న యేసుతో చెప్పి కడుపు నొప్పి తొలగించేలా చూడమ్మా అని అడిగింది. ఆమెను క్షమించి స్వస్థతనీయమని ప్రార్థించాను. ఎలా ప్రార్థించాలో ప్రభువే నేర్పించారు.

నాకు చర్చి తెలియదు గనుక వెళ్ళేదానిని కాదు. అప్పటికే క్రీస్తును నమ్మినందున దూషించి హేళన చేసారు. నన్ను ఏదైనా చేయాలనుకున్నారు కాని నా నమ్మకం రహస్యంగా ఉంది కనుక వదిలిపెట్టి చూద్దాం అన్నారు. ప్రతి చిన్న వస్తువు కొన్నా ప్రభువుకు కృతజ్ఞతలు తెలిపేదాన్ని. దేవుడే ప్రతి విషయం నేర్పించేవారు. నా చదువు పూర్తి అయిన తరువాత 2007లో ఉద్యోగంలో చేరాను. కర్నూలులో ఒక ఆఫీసులో లభించింది. దీనికి ముందుగా ఇంటర్వ్యూకు వెళ్ళగా సెలెక్టు కాలేదు. అదే ఆఫీసు సమీపంలో చర్చి ఉండగా వెళ్ళి భారంగా ప్రార్థించాను.

ప్రభువా నా ఉద్యోగం నీ చిత్తములో ఉంటే నాకు ఉద్యోగం ఇవ్వండి అని ప్రార్థించగా అదే ఆఫీసు నుండి ఫోను ద్వారా నేను ఉద్యోగంలో సెలెక్టు అయ్యానని

చెప్పాను. ప్రభువు నాకు చాలా గొప్పగా నా ప్రార్థనకు జవాబిచ్చారు. ఎంతో గొప్పగా దేవుని స్తుతించి ఘనపరిచాను.

**ఉద్యోగ సమయంలో భాగ స్వామిని ఎన్నుకున్నాను :**

నా ఉద్యోగ స్థలములో ఒక వ్యక్తితో పరిచయం కలిగింది. అది ప్రేమగా మారింది. అది దేవుని చిత్తమో కాదోనని మందిరానికి వెళ్ళి ప్రార్థించాను. స్పష్టమైన జవాబు రాలేదు గాని దేవుని మౌనం అంగీకారముగా తలంచాను. ప్రభువా నీ చిత్తమయితే సెటిల్ చేయండి లేదంటే వద్దు అని అడిగాను. నాకు ఇష్టమయిన వ్యక్తికి బళ్ళారి ప్రమోషన్ వచ్చింది, నాకు కూడ ప్రమోషన్ వచ్చి అక్కడికే వెళ్ళాను. ఇద్దరికి ఒకే స్థలంలో బదిలీ జరుగుట ప్రమోషన్ రావడం దేవుని చిత్తమని గ్రహించాను. నా భర్తను మార్చుకోగలనని ఆశించాను. అతను మహమ్మదీయుడు మందిరంలోనే ప్రార్థన చేసుకుని దండలు మార్చుకున్నాము. వివాహం తరువాత కాపురము పెట్టాము. ప్రభువును ప్రార్థించగా ఆయన చిత్తం తెలియచేయలేదని తెలిసింది. నాకు నేర భారము వల్ల బాధ కల్గింది, ప్రభువా నన్ను దయతో క్షమించమని తెలిపాను, ప్రభువును పదే పదే గోజాడగా క్షమించాడు. నా వివాహం విషయం తల్లిదండ్రులకు బంధువులకు తెలుపలేదు. మేము ఉద్యోగ రీత్యా చాలా అన్యోన్యంగా గడిపేవారము. 2009లో ఇద్దరము కలిసి ఇన్సురెన్సుకు సంబంధించిన ప్రాజెక్టు ఆరంభించాము. ఆ రోజుల్లో చిలుకలూరి పేటలో 4 సంవత్సరాలు గడిపాను. చర్చికి వెళ్ళి ఆరాధనలో పాల్గొనేదానను. ఆత్మీయంగా బలపడే రోజుల్లో దైవజనుడు నన్ను లేపి నీకు బాప్తిస్మం అవసరమని తెలిపారు. నీవు ఏ క్షణమైనా మరణిస్తే ఏమవుతావు పాప క్షమాపణ రక్షణ అనుభవం ఉన్నది. ఆత్మీయంగా ఎదిగావు నమ్మి బాప్తిస్మం తీసుకో అన్నారు. పరలోకవారసత్వం పొందగలవు అన్నారు. తక్షణము మోకరించి ప్రార్థించాను. ప్రభువు చిత్తమని నమ్మాను బాప్తిస్మం తీసుకుంటానని పేరు ఇచ్చాను. అది 2001వ సం॥ సెప్టెంబర్ 25వ తేది క్రొత్త అనుభవం పొంది ప్రభువులో సహ విశ్వాసులతో ఆనందించాను. క్రీస్తు విలువైన రక్తం ద్వారా నన్ను కొన్నారని నమ్మాను. నా భర్తకు నా బాప్తిస్మం గురించి తెలియ చేయలేదు. మారుమనసు అనుభవంతో మనసు మారాలి. నా భర్త నన్ను నిందించి తిట్టు కోరాదు. ప్రభువా బాప్తిస్మం గురించి విమర్శించకుండునట్లు నాకు నీ అనుగ్రహం దయచేయండి అని చాలా భారంతో ప్రార్థించాను. 10 రోజుల తరువాత చెప్పాను. కాస్త కోపంగా చూచి మౌనం వహించారు అదే చాలనుకున్నాను. నా జీవితంలో శోధనలు వచ్చినపుడు మోకాళ్ళపై మొఱపెట్టగా



తగిన వాక్యం ద్వారా దేవుడు ఆదరించేవాడు. వాగ్దానములన్నియు నెరవేర్చువాడవు నీవే. అద్భుతకరుడవు నీవే నిన్ను పూజించి ఆరాధిస్తాను ప్రభువా అని స్తుతించేదానను. మా దాంపత్య జీవితం ప్రశాంతంగానే కొనసాగింది. నేను గర్భం దాల్చాను. ప్రసవం సుఖంగా జరుగాలని కోరుకున్నాను గాని పుట్టిన తరువాత బాబు 17 రోజులు వెంటిలేటరులో ఉండవలసి వచ్చింది. ఒక రోజు సాతాను స్వరం విన్నాను నీ బాబు నీకు దక్కడు అని చెప్పినపుడు ప్రభువు నా బిడ్డను రక్షించండి అని ప్రార్థించాను. ఆ తరువాత మా సంఘ కాపరితో చెప్పాను నీకు గర్భఫలం ఇచ్చింది ఆయనే అది తీసుకొనువాడు కూడ దేవుడే నీ చిత్తమే జరుగును గాక అని ప్రార్థించుకో అని చెప్పారు. బాబును కొల్పోయాను గాని ప్రభువే సమాధాన పర్చి ఆదరించారు తరువాత ఇద్దరు బిడ్డలనిచ్చారు. వారి వయసు 8 సంవత్సరములు, ఒకరికి 3 సంవత్సరములు క్రైస్తవ భక్తిలో పెంచాలని తపన గనుక ప్రార్థించి ఆయన చిత్తంలో భక్తిలో పెంచుతున్నాను. పాప గర్భములో ఉండగా చాలా శోధనలు ఎదుర్కొన్నాను. భరించలేక ఏడ్చి ప్రార్థన చేసాను. నాతో మాట్లాడి ఆదరించు ప్రభువా అని వేడుకున్నాను. ప్రభువు సజీవుడు మాట్లాడే దేవుడు గనుక స్వరం పెట్టి నన్ను మధురమైన స్వరముతో పిలిచారు. ఎవరు పిలిచారు ఆ స్వరం గతంలో వినలేదని తలంచాను. ఈ అనుభవం మరొక విశ్వాసికి తెలుపగా ఆనందంతో కన్నీరు కార్చింది. ఎంతటి ధన్యత పొందావమ్మా అది దేవుని స్వరం అని తెలిపింది. ప్రభువా నీ స్వరము గ్రహించలేదు మరలా మాట్లాడండి అని తీవ్రంగా ప్రార్థించాను. ఎన్నో దర్శనాలు వాగ్దానంతో కూడినవి నాకిచ్చారు. పరలోకం నుండి గొప్ప సృష్టికర్త నన్ను గుర్తించి నాతో మాట్లాడుట ఎంత భాగ్యము అని గుర్తించి చాలా స్తుతించి కృతజ్ఞత తెలిపాను. ఎంతో సంతోషంతో దేవుని వెంబడించసాగాను. మా తల్లి దండ్రులు పిన్ని చాలా కాలం తరవాత మాట్లాడి రాకపోకలు కొనసాగించారు. నన్ను హిందు ఆచారములకు మళ్ళించుటకు తీవ్ర ప్రయత్నాలు చేసింది. ఒక యోగి గొప్ప పూజలు చేస్తారు ఒక సారి వెళ్ళి వద్దామని చాలా ప్రాధేయపడింది. చిన్న శోధనకు లొంగాను వెంటనే ప్రభువు నాతో మాట్లాడారు. తనను నమ్మిన వారిని సంరక్షించు దేవుడు గనుక నేను అబ్రహాము దేవుడను ఇస్సాకు దేవుడను యాకోబు దేవుడను నీకు కూడ దేవుడనే అన్నారు. నేను పరిశుద్ధమైన దేవుడిని గనుక నీవు విగ్రహాలకు మొక్కరాదని తెలిపారు. దేవుని మాత్రమే మహిమపర్చాలని తెలిపారు. ఇట్టి బోధలు చెప్పకు అని పిన్నితో ధైర్యంగా చెప్పాను. 2017లో స్మశాన పూజలు చేయు వ్యక్తి దగ్గరకు తీసుకొని వెళ్ళింది. సాతానుకు శక్తులుంటాయి కాబట్టి నా జీవిత వివరాలు చెప్పసాగాడు. నీ ఇంట్లో సింహం గుర్తు

కనిపించిందని తెలిపాడు. యేసు ప్రభువు యూదా గోత్రపు సింహం నన్ను సంరక్షించువాడు నా ఇంటిలోనే ఉన్నారు. సాతాను అనుచరుడు దేవుని ఉనికిని గుర్తించగలిగాడు.

2019లో ప్రభువు నాకొక వాగ్దానమిచ్చారు. వాగ్దానాల ద్వారా ప్రభువు ఆదరించేవాడు.

యెహోవా నీకు ఆధారమగును నీ కాలు చిక్కుబడకుండా నిన్ను కాపాడును సామెతలు 3:26

**మార్చి 19వ తేది 2019లో కారు ప్రమాదం ఎదుర్కొనుట:**

వివాహానికి వెళ్ళాలని ప్రయాణం చేయు సమయంలో నా కారు లారీని ఢీకొన్నది. వెంటనే యేసయ్యా అని అరిచాను. కాళ్ళు చేతులు విరిగిపోయాయి అన్న భయం నన్ను ఆవరించగా వైద్య పరీక్షల ఫలితంగా కాలుకు చిన్న ఫ్రాక్చర్ అయింది. ప్రభువు భయంకర ప్రమాదము నుండి నన్ను తప్పించారు. పూర్తిగా మంచం మీద 2 నెలలు విశ్రాంతి తీసుకునే అవకాశం కల్గింది. సాతాను నాపై దాడి చేసిన అనుభవాలను గుర్తు చేసుకొని రక్షించిన దేవునికి కృతజ్ఞత తెలిపాను. దేవుని స్తుతించాను. నన్ను దర్శనం ద్వారా పరిశుద్ధ జలంతో పరిశుద్ధ పరిచారు. ఆ జలం శక్తి వలన నేను మామూలుగా నడువసాగాను. అసమాధానంగా ఉన్న సమయంలో బైబిలు చదువలేకపోయేదాన్ని. ప్రభువే సమయోచితమైన సహాయం చేసారు. భక్తితో స్థిరపరచి కృపనిచ్చారు. నా బాబు ఆశిన్ నేను మంచంపై ఉన్న సమయంలో ప్రభువా మా అమ్మను కాపాడు అని భక్తితో ప్రార్థించేవాడు. అమ్మను కాపాడినందుకు వందనాలు తెలిపాడు. అమ్మను నీవే చూసుకో దేవా అని ప్రార్థించగా ఆదరణ పొందాను. అనేక స్థలాలలో నా సాక్ష్యమును పంచుకున్నాను. నేను పని చేయు సంస్థలో కూడ నా సాక్ష్యమును పంచుకున్నాను. నా నిరంతర ప్రార్థన ఏదనగా ప్రభువా నన్ను నీకు నమ్మకముగా సమర్పించుకున్నాను పరిశుద్ధంగా జీవిస్తూ నిన్ను మహిమ పరుస్తున్నాను. నా జీవితంలో ఒక సంవత్సరంలో ఒక్క ఆత్మనైన రక్షించాలని ఆశ. నా భర్త రక్షణ కొరకు తీవ్రంగా దీక్షతో ప్రార్థన చేస్తున్నాను చీకటిలో నుండి వెలుగులోకి నడిపించాలని నా స్వకీయులంతా రక్షణ పొందాలని క్రీస్తే దేవుడని ఒప్పుకోవాలని ప్రార్థిస్తున్నాను. బాల్యం నుండి మాట్లాడే దేవుడెవరని అన్వేషించిన నాకు ఆ నిజమైన దేవుడు పేరు పెట్టి పిలిచాడన్న గొప్ప భాగ్యం పొంది ఆయన అద్భుత స్వరాన్ని నా చెవులతో విను



ధన్యత పొందాను. నా బిడ్డలు నా భర్త క్రీస్తుతో జీవించి సాక్షులముగా ఉండాలని నా కోరిక. అమెరికాలో ప్రార్థన సెల్‌వారు నిర్వహించే ప్రార్థన కూడికలకు నన్ను ఆహ్వానించి సాక్ష్యం చెప్పమన్నారు. దైవజనులు శ్రీ వేణు గోపాల్ రెడ్డి గారు నన్ను ఆ ప్రార్థన సెల్‌కు పరిచయం చేసారు. ఎంతో గొప్ప భాగ్యంగా భావించాను. గ్రేస్ విజయ ఆంటీ గారు నా సాక్ష్యమును సేకరించి పుస్తకములో ప్రచురించుటకు ఆసక్తి చూపారు. క్రీస్తే సర్వాధికారి మహోపకారి సజీవుడు మాట్లాడే దేవుడని విశ్వసించి క్రీస్తుతో అతి సన్నిహితంగా జీవించాలని ప్రార్థన ద్వారా ఆయన స్వరం వినాలని ధ్యానించండి. క్రీస్తు అందించే దీవెనలకు అర్హులుగా భక్తితో జీవించుటకు నిర్ణయించుకోండి. ప్రభువు అద్భుత హస్తము నా కుటుంబాన్ని, మిమ్ములను సదాకాలము దీవించాలని, క్రీస్తుకు సాక్షులముగా అందరమూ జీవించాలని మిమ్మును వేడుకొంటున్నాను. ఆమెన్.

## 8. నన్ను సృజించిన దేవుడు ఎక్కడ ఉన్నాడని తెలుసుకొని, క్రీస్తు కొరకు సేవలో ముందుకు సాగుచు సాక్షిగా జీవిస్తున్నాను.

**శ్రీ ప్రసన్న కుమార్, నంద్యాల,**

**యోహాను 18:37,38 ప్రకారం జగత్తు రక్షకుడు,లోక రక్షకుడైన యేసుప్రభువుల వారికే మహిమ కలుగును గాక,సర్వాకాశము క్రింద ఉన్న సర్వసృష్టిని తన మహత్తుగల మాట చేత నిర్మించి ఏర్పరచి పాలిస్తున్న ప్రభువు రాజైన పిలాతుతో పలికిన మాటలు “నేను రాజునే సత్యమునుగూర్చి సాక్ష్యమిచ్చుటకు పుట్టితిని ఇందు నిమిత్తమే ఈ లోకమునకు వచ్చితిని” అన్న జీవముగల యేసుక్రీస్తు ప్రభువు యెదుట ఈ నా సాక్ష్యము తెలియజేసుకుంటున్నాను.**

**స్వీయ పరిచయం:**



నా పేరు ప్రసన్న కుమార్ నేను ప్రస్తుతము ఆంధ్రప్రదేశ్ లోని రాయలసీమ ప్రాంతములోని కర్నూలు జిల్లా నంద్యాల పట్టణమునకు అతి సమీపమైయున్న అయ్యలూరు మెట్టలో కుటుంబముగా జీవముగలిగిన దేవుని జతపనివానిగా కొనసాగుతున్నాను. నా భార్య పేరు శారా ప్రసన్నకుమార్, మా పిల్లలు కుమారుడు స్టాన్లీ, కుమార్తె ప్రియదర్శిని, ప్రభువు వలన కలిగిన ప్రభువు ఇచ్చిన చిన్న మందను కలిగి హెబ్రోను ప్రార్థనా మందిరములో సేవా పరిచర్య కలిగి ముందుకు సాగిపోవుచున్నాను.

**జననం:**

ఆంధ్రప్రదేశ్ లోని రాయలసీమ ప్రాంతములోని కర్నూలు జిల్లా రుద్రవరం మండలంలోని తిప్పారెడ్డి పల్లె గ్రామములోని కేతా గురప్ప,కేతా లక్ష్మమ్మల జ్యేష్ట సంతానముగా 1978 జూలై మాసములో 16వ తేదీన జన్మించినట్లు నా విద్యాభ్యాస సర్టిఫికెట్లయందు కలదు ఎందుకంటే నా తల్లిదండ్రులు విద్యాభ్యాసము లేని వారు కాబట్టి మా గ్రామములో ఉన్న ఉపాధ్యాయుడు వ్రాసినదే తప్ప కరెక్టుగా వారికి నా



జన్మదిన తేది తెలియదు,నాకు ఒక తమ్ముడు,చెల్లెలు కలరు. వారి పేర్లు వెంకటేష్,మరియు భారతి. వారు వ్యవసాయము చేసుకుంటూ స్వంత గ్రామములలో జీవిస్తున్నారు,వారి సంపూర్ణ మారుమనస్సు రక్షణ కొరకు ప్రార్థించండి.

**నా బాల్యము:**

నా తల్లిదండ్రులు వారి పూర్వికులందరూ హిందువులే కనుక వారు హైందవ ధర్మ పద్ధతులను ఆచారాలను,పాటించేవారు అలాగే వాటిని ఆచరించుటకు మమ్ములను ప్రేరేపించేవారు. సమాజరీత్యా మాల అను కులములో పుట్టినప్పటికి, మేము యేసు ప్రభువు ఎవరో ఎరుగక ఉంటిమి. మా గృహదేవునిగా తిరుపతి వెంకటేశ్వరుడిని ఆరాధించుచుంటిమి,మా నానమ్మ మాకు హిందూ పురాణ కథలు చెపుతూ సద్భక్తిలో పెంచాలని ఆశించేవారు. నాకు వయసు పెరిగే కొలది అనేక ప్రశ్నలు, అనుమానములు, ఆలోచనలు నాలో రేకెత్తేవి. వాటిలో నాకు బాగా గుర్తుండే ప్రశ్న మనిషి అనేవాడు ఎందుకు పుట్టుచున్నాడు,ఎందుకు మరణిస్తున్నాడు మరణించిన తరువాత ఏమి జరుగును? అనే ప్రశ్నలు పదే పదే నన్ను వెంటాడేవి. వాటిని నివృత్తి చేసుకొనుటకు మా నానమ్మను,నా తల్లిదండ్రులను అడుగగా వారు కూడా తెలియదు ఇలాంటి వాటిని అడుగరాదు అని మందలించేవారు.

**విధ్యాభ్యాసం:**

నా విద్యాభ్యాసం ఒకటవ తరగతి నుండి రెండు వరకు మా ప్రక్క ఊరైన టి.లింగందిన్నెలో చదివాను కారణం మా ఊళ్ళో స్కూలు ఉండేది కాదు,అయితే కొంతకాలం తరువాత మా గ్రామములోనే స్కూలు ఏర్పాటు చేయడమైనది. 3-5వతరగతి వరకు మా స్వగ్రామములోనే చదువుకొని ఉన్నత విద్యాభ్యాసము మా మండల కేంద్రమైన రుద్రవరము నందు 6నుండి పదవ తరగతి వరకు చదివాను నా వయసుతో పాటు నాలో ధార్మికమైన ఆలోచనలు,అనుమానములు పెరుగసాగాయి. పుట్టుక ఎందుకు ? మరణం ఎందుకు? ఎపుడైనా చనిపోవాలి కదా ఎంత చదివినా,ఎంత సంపాదించినా ఈ లోక జీవితంలో ఎన్ని కలిగియున్నా చనిపోవాలి కదా ఇలా అనేక ఆలోచనలు నాలో ఉవ్వెత్తున ఎగిసిపడేవి. కొన్ని సార్లు అవి అర్థం కాక ఆత్మహత్య చేసుకోవాలని అనిపించి చనిపోతే మంచిది కదా అనే ఆలోచనలు వచ్చేవి కానీ దేవుడు నన్ను అలాగు అప్పగించలేదు. స్కూలులో 7వ తరగతి చదువుతున్న సమయములో పబ్లిక్ పరీక్షల్లో పాసైతే తిరుపతికి వెళ్ళి తలవెంట్రుకలు సమర్పిస్తానని

మ్రొక్కుబడి చేసుకొని రిజల్టు వచ్చాక నా మ్రొక్కు తీర్చుకొనుటకు తిరుపతి వెళ్ళి నా తలవెంట్రుకలు కత్తిరించుకొని నా మ్రొక్కు తీర్చుకొన్నాను. అయినా యోబు3:26 లో సెలవిచ్చినట్లుగా నాకు నెమ్మది లేదు,సుఖము లేదు,విశ్రాంతి లేదనిపించుచుండెను. ఇక యౌవ్వన దశలోనికి రాగా యౌవన ఇచ్ఛలు,కోరికలు ఆలోచనలు నాకు కలుగగా కొన్ని ఆలోచనలు విడచి తోటి యౌవనస్థులతో కలసి తిరిగేవాడిని, కానీ నాలో చెడు అలవాట్లు లేవు, కామ వికారమైన ఆలోచనలు వస్తూ ఉండేవి, ఏమైన తప్పు చేయాలంటే భయం వేసేది. అలాగే పదవతరగతి కూడా పాసై మరలా తిరుపతికి వెళ్ళి తల వెంట్రుకలిచ్చి మ్రొక్కుబడి తీర్చుకున్నాను.

ఇక ఇంటర్మిడియేట్ చదువు కొరకు ఆళ్ళగడ్డ పట్టణములోని ఎద్దుల పాపమ్మ కాలేజిలో చేరాను. అక్కడ కొందరు స్నేహితులు నాకు పరిచయమయ్యారు,వారితో తరచూ సినిమాలకు, షికార్లకు తిరుగుతూ చదువుపై శ్రద్ధ ఉంచేవాడిని కాను కనుక ఫెయిల్ అయ్యాను, సెకండ్ ఇయర్ లో కూడా ఫెయిల్ అయ్యాను మరలా వ్రాసి పాస్ అయ్యాను.నాకు చిన్నప్పటి నుంచి ఉద్యోగం ఏదైనా చేస్తే లాయర్ కావాలని అనుకొనే వాడిని,తల్లిదండ్రులు వ్యవసాయము చేస్తూ జీవనము చేయుచున్నారు కనుక నేను ఖాళీ సమయాల్లో వారి పొలం పనుల్లో వారికి సహాయపడేవాడిని, అలాగే స్నేహితులతో తిరుగూ ఉండేవాడిని కానీ మనసుకు నెమ్మది ఏ మాత్రం ఉండేది కాదు.

### నిజ దేవున్ని కనుగొనుట:

నా జీవితంలో నేను ఏదైనా సంపాదించుకొన్నానంటే అది నిజదేవుడైన యేసుక్రీస్తును గుర్తెరుగుట.మా గ్రామమైన తిప్పారెడ్డి పల్లెకు ప్రతి బుధవారం మార్ తోమా సంఘము నుండి ఇద్దరు దైవ సేవకులు వచ్చేవారు. వారి పేర్లు జేమ్స్ మరియు విజయ్ కుమార్ గార్లు. వారు అప్పుడప్పుడు నా యొద్దకు వచ్చి దేవుని గూర్చి చెప్పేవాళ్ళు కానీ నేను అంతగా వారి మాటలను లక్ష్యపెట్టేవాడిని కాను,వారి మాటలను వ్యతిరేకించే వాడిని,వారితో వాదించే వాడిని, వారి బోధ తిరస్కరించేవాడిని, అయినా వాళ్ళు విసుగక పదే పదే నన్ను ప్రేమతో పిలిచేవారు,మా ఇంటికి వచ్చేవారు,నేను వారి మాటలను పెడచెవిన పెట్టి వినేవాడిని కాను. అలాగే కొన్ని సార్లు వారు వస్తున్నారంటే ప్రక్కకు తొలగిపోయేవాడిని,దూరముగా వెళ్ళేవాడిని ఇలా నేనుండగా వారు ఏ మాత్రం విసుగు చెందక,నను విడువక నా దగ్గరికి వస్తూ దేవుని సంగతులు తెలియపరచేవారు. చివరికి నేను వీరు ఇంతగా చెబుతున్నారు ఒకసారి చర్చికి వెళ్ళి



విందాము అని చర్చికి వెళ్ళడం ప్రారంభించా కాని తరచూ వెళ్ళేవాడిని కాదు,అప్పుడప్పుడు వెళ్లేవాడిని కాలక్రమేణా వారవారము వెళ్ళడం ప్రారంభించాను. అప్పుడు బైబిల్ గ్రంథములో యిర్మీయా 1:5లో వ్రాయించి ఉన్న దేవుని వాక్యం చూచి ఆశ్చర్యం,భయం వేసింది ఆ వాక్యమేదనగా గర్భములో నేను నిన్ను రూపింపక మునుపే నిన్నెరిగితిని,నీవు గర్భము నుండి బయలుపడక మునుపే నేను నిన్ను ప్రతిష్ఠించితిననునది. ఈ వాక్యం చాలా సార్లు నన్ను నేను ఆలోచింపజేసుకొనేలా చేసినది.నన్ను ఎరిగిన వారు ఎవరు అనే భయం నాలోనికి వచ్చింది.

కానీ అలాగే కొనసాగుతూ వచ్చాను,ప్రార్థించుట రాదు,బైబిల్ చదువాలంటే భయము. అయితే దైవసేవకులు అనేక సంగతులు చెప్పారు.

కానీ అవన్నీ అర్థమయ్యేవి కావు కొంతకాలానికి స్వయంగా బైబిల్ చదవడం ప్రారంభించా కానీ ఆగొప్ప సంగతులను నేను అర్థం చేసుకోలేక పోయేవాడిని. నా పాపముల నిమిత్తము యేసుప్రభువు జన్మించి మరణించి పాతిపెట్టబడి మూడవదినమున పునరుత్థానుడిగా లేచారు అన్నది చదువగా, చెబుతుండగా విని విశ్వసించి ప్రభువును నా స్వంత రక్షకునిగా అంగీకరించాను.

### బాప్తీస్మము:

21వ తేది డిసెంబరు నెల 1997వ సంవత్సరములో ముత్తలూరు గ్రామములో మార్ తోమా సంఘము ద్వారా నూతనముగా నిర్మించబడిన మందిరప్రతిష్ఠ కార్యక్రమము జరుగుతున్న వేళలో కేరళ నుండి బిషప్ గారు కూడా పాలుపొందారు. ఆ సందర్భములో అనేకులు బాప్తీస్మము పొందారు, నన్ను కూడా దైవసేవకులు సిద్ధపరచారుకనుక నేను ఆ బిషప్ గారి చేతుల మీదుగా బాప్తీస్మము పొందగలిగితి కానీ ఏదో భయం నాలో నన్ను వెంటాడు తుండెను, అలాగే సండే స్కూలు,ఆదివారపు ఆరాధనలు, అలాగే వి.బి.యస్ మొదలగు కార్యక్రమములలో కూడా పాలుపొందుచుంటిని ఇలాగున జరుగుతున్న సమయములో సేవియర్ అనే కేరళ ఇవాంజలిస్టు నన్ను ఎంతో ప్రేమించి అప్పుడప్పుడు తన ఇంటిలో చేర్చుకొని అతిథ్యమిచ్చేవాడు. అంతేకాదు నాకు ఎన్నో ఆత్మీయ సంగతులు బోధించేవారు అనుకోకుండా జనవరి 3వతేదిన కర్ణాటక రాష్ట్రములోని బెంగళూరు సిటికి సమీపంలో గల హొసకోట అనే పట్టణములో గల బైబిల్ కాలేజిలో సువార్త సేవకై తర్ఫీదు పొందుటకు వెళ్ళవలెనని చెప్పారు. అయితే తెలియని ప్రాంతమునకు వెళ్ళుటకు నాకు చాలా భయం కలిగింది. తల్లిదండ్రులను

విడచి,స్వంత గ్రామము వదలి నేను ఎప్పుడు ఎక్కడికి వెళ్ళలేదు. అయితే నాకు ఒక జీవనోపాధివలె ఉంటుందని మా అమ్మనాన్నలు భావించి నన్ను పంపుటకు సమ్మతించిరి. 2001జనవరి 3వ తారీఖున ఉదయం 6 గంటలకు ప్రయాణమై హొసకోటలోని ఈశో మార్ తిమోథియోస్ బైబల్ కాలేజిలో చేరితిని, అక్కడి వాతావరణ, భాష,జీవనశైలి చాలా భిన్నముగా ఉండెను. అలాగే 6 నెలలు కన్నడ,మళయాళ, ఇంగ్లీషు భాషలలో తర్ఫీదు పొంది బైబిల్ తర్ఫీదులో ముందుకు కొనసాగితిని.

మూడు సంవత్సరములపాటు సాగిన ఆ తర్ఫీదులో అనేక బైబిల్ సంగతులను చాలా క్షుణ్ణంగా అధ్యయనం చేయగలిగితిని, 2004 మార్చి మాసములో గ్రాడ్యుయేషన్ పొందుకొని సర్టిఫికేట్ పుచ్చుకొని 2004 ఆగష్టు మాసములో ఉత్తర కర్ణాటకలో గల శిరశి మిషను సువార్తికునిగా మార్ తోమా సంఘము నన్ను నియమించినది.నా పోషణ నిమిత్తము నెలనెలా నాకు జీతభత్యములిచ్చుచుండిరి, కానీ నాకు నెమ్మది లేకుండేది. కారణం ఆ సంఘములోని కొందరు ఆత్మీయత కన్నా సంఘము యొక్క నియమములకే ప్రాధాన్యత ఇచ్చేవారు,నన్ను ఇబ్బంది పెట్టేవారు. ఈ సంగతి నాకు సేవ చేయుటకు అసౌకర్యంగాను ఉండేది కష్టంగాను ఉండేది.

**వివాహము:**

2006 జూలై నెలలో 20వ తేదిన నా జీవితంలోనికి "శారా"నా జీవిత భాగస్వామిగా ప్రవేశించినది.నా వివాహము మార్ తోమా సంఘ పద్ధతి ప్రకారము దేవుని సన్నిధిలో జరిగెను. ప్రభువు మా కుటుంబమును ప్రేమించి ఇద్దరిని సంతానముగా అనుగ్రహించాడు. కర్ణాటకలో హానగల్, బదనగోడ్, సౌరభ, తిళువళ్లి ఈ స్థలములో దేవుని పని చేయగలిగితిని. 2007 మే 15వ తేదిన ఆంధ్రప్రదేశ్ లోని కర్నూల్ జిల్లాలో చాగలమర్రి మిషను బదిలీ అయ్యాను. అక్కడ 3సంవత్సరముల పరిచర్య చేసిన తరువాత మరలా కర్ణాటకలోని అంకోలా మిషనుకు బదిలీ చేసారు. అప్పుడు వెళ్ళుటకు ఇష్టము లేక కుటుంబముగా ఆలోచించి, ప్రార్థించితిమి,దేవుడు యెషయా 43:1 ద్వారా దేవుడు నాతో మాట్లడెను భయపడకుము పేరు పెట్టి నిన్ను పిలిచియున్నానునీవు నా సొత్తు అను వాక్యం నన్ను ఎంతో బలపరచెను. తరువాత అదే యెషయా గ్రంథం 43:5-7 వచనములు నన్నెంతో ఆదరించి,విశ్వాసములో దృఢపరచెను.



**సేవా పిలుపు :**

1) నా జీవితములో జీవముగల దేవుని పిలుపు బైబిల్ చదువుతురాగా యిర్మీయా 1:5వ వచనము మరలా నాకు జ్ఞాపకపరచి గర్భములో నేను నిన్ను రూపింపక మునుపే నిన్నెరిగితిని,నీవు గర్భము నుండి బయలు పడకమునుపే నేను నిన్ను ప్రతిష్ఠించితిని అనునది నిజముగా రుజువాయెను 1కొరింథీ 1:9 మన ప్రభువైన యేసుక్రీస్తు అను తన కుమారుని సహవాసమునకు మిమ్ము్ను పిలచిన దేవుడు నమ్మతగినవాడు అని మాట్లాడగా ఒప్పుకొంటిని.

2) యెషయా 40:28 నీకు తెలియదా భూదిగంతములను సృజించిన యెహోవా నిత్యుడగు దేవుడు, నాపితరులు నా నాయనమ్మ చెప్పిన వెంకటేశ్వరుడు నిత్యదేవుడు కాదు అని అప్పుడు తెలిసివచ్చినది. 3) సేవా పిలుపు ఉంది కానీ వెళ్ళాలంటే భయం కారణం ఎవరినైనా మంచినీళ్ళు కూడా అడిగి ఇప్పించుకొని తాగేవాడిని కాదు,మరియు లాయర్ కావాలనుకున్న నాకు నీ పని ఏమిటి,నీ గొప్పతనమేమిటని వాగ్వాదము చేస్తూ ప్రార్థిస్తూ రాగా ప్రభువు ఈలాగు సెలవిచ్చెను

1) ఇదిగో పది మంది పిల్లలకు సండేస్కూలు చెప్పు అక్కడ నీవు టీచర్ అవుతావు 2) ఒక రోగియొద్దకు వెళ్ళి ప్రార్థించు నేను బాగుచేస్తాను అక్కడ నీవు ఒక వైద్యుడవు అవుతావు 3) భార్యభర్తలు విబేధించినపుడు వారి దగ్గరకు వెళ్ళి వారితో మాట్లాడు నేను వారిని సమాధాన పరచెదను అక్కడ నీవు లాయర్ అవుతావు 4) ఒక దొంగ, వ్యభిచారి, త్రాగుబోతు దగ్గరికి వెళ్ళు వారితో మాట్లాడు నేను వారిని మారుస్తా అక్కడ నీవు పోలీసు అవుతావు అని చెబుతుండగా కళ్ళ నుండి కన్నీళ్ళు రాలాయి." ప్రభువా నా దేవా నన్ను మన్నించు,క్షమించుము నా గొంతులో ప్రాణమున్నంత వరకు నీ సేవలో కొనసాగుతానని మరలా సంపూర్ణముగా ప్రభువు సేవకై సమర్పించుకున్నాను. నా బాప్తీస్మపు వాగ్దానము:ఏ జీవితంలోను సేవ పరిచర్యలోను నిరాశకు లోనైన ప్రతి సమయమునందు నా బాప్తీస్మపు వాగ్దానం యెహోషువ 1:5 నీవు బ్రదుకుదినములన్నిటను ఏ మనుష్యుడును నీ యెదుట నిలువలేక యుండును, నేను మోషేకు తోడైయుండినట్లు నీకును తోడై యుందును.నా నిరాశను తొలగించి నూతన ధైర్యమునిచ్చి నడిపించు చున్నది.

**సంపూర్ణ సేవా పరిచర్య:**

కర్ణాటకకు వెళ్ళి జాయిన్ అయిన నెలరోజులకే మార్ తోమా సంఘములోని

సువార్త సేవకు వీడ్కోలు పలికి స్వంతముగా యెషయా 43:1 ఆధారము చేసుకొని హరినగరం అనే గ్రామములో సువార్తకు వెళ్ళాను,అక్కడ ఆదివాసులు అనగా చెంచులు,ఎరుకలి యానాదివారు కొందరు ప్రభువును ఎరిగినవారు 2010 నుండి 2018 వరకు సేవా పరిచర్యలో పాలు పొందుతూ ఒక చిన్న చెట్టు క్రింద ప్రారంభించి తరువాత ఒక కొట్టము వేసుకొని ఆరాధన ప్రారంభించితిమి. హెబ్రోన్ పద్ధతి ప్రకారము కొనసాగుతువచ్చాము అక్కడ తిండికి,బట్టకు బహుగా ప్రయాసపడ్డాము. చిన్న కొట్టమును మందిరముగా నిర్మించుటకు అడవికి కర్రల కొరకు వెళ్ళినపుడు మేము ఎర్రచందనం దొంగలించుటకు వెళ్ళామనే సంశయముతో ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వారు నా మోటర్ బైక్ ను జప్తు చేసారు.

అయితే ప్రభువు కృపను బట్టివారు దానిని తిరిగి ఇవ్వగలిగారు. కాలక్రమేణా ప్రభువు ప్రేరేపణను ప్రార్థనా పూర్వకంగా యెషయా 43:6,7,8 వచనములలో భయపడకుము,నేను నీకు తోడైయున్నాను తూర్పునుండి నీ సంతానమును తెప్పించెదను పడమటి నుండి నిన్ను సమకూర్చి రప్పించెదను అప్పగింపుమని ఉత్తరదిక్కునకు ఆజ్ఞ ఇచ్చెదను దూరము నుండి నా కుమారులను భూదిగంతముల నుండి నా కుమార్తెలను తెప్పించుము.నా మహిమ నిమిత్తము నేను సృజించినవారిని నా నామము పెట్టబడిన వారినందరిని తెప్పించుము నేనే వారిని కలుగ జేసితిని వారిని పుట్టించినవాడను నేనే అను వాక్య ప్రకారము అయ్యలూరు మెట్టకు 2013 ఏప్రిల్ 5వ తేదిన ఒక స్థలమును లీజుకు తీసుకొని చిన్నపాటి రేకులషెడ్డును నిర్మించుకొని చర్చి ప్రతిష్టకు రాజమండ్రి వాస్తవ్యులైన షేక్ మక్బూల్ గారిచే ప్రారంభించాము. అప్పుడు ఆయన అడిగినపుడు ఒక విశ్వాసి కూడా అక్కడ మాకు లేదు. అయితే ప్రభువు కృపను బట్టి 20-25 మంది కలిగి రానున్న దినాలలో సేవా జరుగుతూ బాప్తీస్మములు ఇస్తూ వచ్చాము, 3 సంవత్సరముల తరువాత స్థలము లీజుకిచ్చిన వ్యక్తి అనిల్ బాబు మమ్ములను ఖాళీ చేయాలని ఒత్తిడి చేస్తూ వచ్చారు. కనుక మందిరమునకు స్వంతముగా స్థలము కావలెనని నేను నా సంఘస్తులు ప్రార్థిస్తూ వస్తున్నాము కానీ స్థలము దొరకలేదు.కే.సి.కెనాల్ దగ్గర ప్రభుత్వ స్థలము కలదని విని కే.సి.కెనాల్ డి.ఇ గారికి వినతిపత్రము సమర్పించాము కానీ ఎటువంటి ప్రయోజనము లేకపోయెను.

అయితే మేము పట్టువిడువక ప్రార్థిస్తూ వచ్చాము దాని ఫలితముగా దైవదాసులు వేణుగోపాల్ రెడ్డిగారు అయ్యలూరు మెట్టలో వారికున్న స్థలమును చూడటానికి బ్రదర్ రమణారెడ్డి గారితో కలసి వచ్చారు. బుధవారం సాయంత్రం



నేను పరిచర్యకు వెళ్ళాలని సిద్ధపడుతున్న సమయములో సహో. రమణారెడ్డి గారు వేణుగోపాల్ రెడ్డిగారికి నన్ను జ్ఞాపకం చేసారు వారి స్థలం ఖాళీగా ఉంది కదా ఎవరికైనా ఉపయోగపడితే మంచిదన్నారు. వెంటనే వారు నాకు ఫోన్ చేసి నన్ను పిలిపించుకున్నారు.నేను వెళ్ళగానే ప్రేమతో పలకరించారు నాతో స్థలం గురించి చెప్పారు. వారు ప్రార్థన చేసారు. నన్ను ప్రార్థన చేయమన్నారు. ప్రభువు చిత్తమైతే తీసుకుంటామని పైన చెప్పినా లోపల తీసుకోవాలి అనుకున్నా కానీ ప్రార్థన చేసి ప్రభువు చిత్తమైతే తీసుకుంటామని చెప్పాను. అక్కడ అనిల్ బాబు తొందర పెడుచున్నారు ఏమి అర్థం కావట్లేదు, ప్రార్థిస్తున్నాము. ప్రభువు వేణుగోపాల్ రెడ్డిగారిని చూపించాడు అప్పుడు రమణారెడ్డి అన్న దగ్గర ఫోన్ నెంబర్ తీసుకొని వేణుగోపాల్ రెడ్డి గారికి ఫోన్ చేసాను ఆయన ప్రార్థన చేసుకోండి అని అన్నాడు. మరలా ప్రార్థించి అడిగాము దైవదాసులు స్పందించి అంగీకరించి స్థలమును 6 సంవత్సరములకు లీజునకు ఇచ్చి మా అవసరమైన మేరకు మానక చేతులు చాచి సహాయపడుతూ రాగా 2016 జూన్ పదకొండవ తేదిన మందిరమును ప్రతిష్ఠ జరుపుకొంటిమి. నాటి నుండి నేటి వరకు ప్రభువు సేవలో యోబు 35:11 ప్రకారం భూ జంతువుల కంటె మనకు బుద్ధినేర్పుచు ఆకాశపక్షులకంటే మనకు ఎక్కువ జ్ఞానము కలుగజేయుచు నన్ను సృజించిన దేవుడు ఎక్కడున్నాడని అనుకొనువారెవరును లేరు అన్నట్టుగా నా పక్షమున,నా కుటుంబ సంఘ పక్షమున తన సేవ జరిపించుకొనుచున్న దేవునికి స్తోత్రం అని చెబుతూ నా సాక్ష్యమును ముగిస్తున్నాను.

ఇట్లు ప్రభువు సేవలో

**కె.ప్రసన్నకుమార్**
**హెబ్రోన్ ప్రార్థనా మందిరం**
**అయ్యలూరు మెట్ట, నంద్యాల కర్నూల్ (జిల్లా)**
**ఆంధ్రప్రదేశ్- 518502 సెల్ 9490273367**

# 9. గొప్ప విద్య, ఉద్యోగం, ఆస్తి ఉన్నా అనారోగ్యం వచ్చి బాధలో ఉండగా విశ్వాసులు క్రీస్తు శక్తిని బోధించారు. గొప్ప సాక్షినై క్రీస్తును సేవిస్తున్నాను.

**శ్రీ కోటేశ్వరరావు గారు, విశాఖపట్నం**

**పరిశుద్ధాత్మ మీ మీదికి వచ్చునప్పుడు మీరు శక్తినొందెదరు గనుక మీరు యెరూషలేములోను, యూదయ సమరయ దేశముల యందంతటను భూదిగంతముల వరకును నాకు సాక్షులైయుందురు. అపొ.కా. 1:8**

**పరిచయం:**



దేవునికి స్తోత్రములు. ప్రభువు పేరట నేను వ్రాస్తున్న సాక్ష్యమును చదువుచున్న మీకు నా వందనములు. నా పేరు కోటేశ్వరరావు నేను ప్రకాశం జిల్లా ఒంగోలు మండలం కొప్పోలు గ్రామంలో 1950లో జన్మించాను. మా తల్లిదండ్రుల పేర్లు శ్రీ కోటిరెడ్డి గారు, తల్లి రాఘవమ్మ, నా బాల్యమంతా మా పల్లెటూరులోనే గడిపాను. ఎలిమెంటరీ పూర్తయిన తరువాత దగ్గర ఉన్న ఒంగోలులో హైస్కూలు చదువుకున్నాను.

మా పూర్వీకులంతా హిందూమతాన్ని అవలంభిస్తూ విగ్రహారాధన, మొక్కుబడులు తీర్చుకొనుట తీర్థయాత్రలు చేయుట పరిపాటి గనుక మా తల్లిదండ్రులతో నేను తిరుపతి కోటప్ప కొండ మొదలగు పుణ్య క్షేత్రాలను దర్శించేవారము. 1967వ సంవత్సరము ఇంజనీరింగు కోర్సులో చేరి టెక్నికల్ కోర్సు గనుక రెండు సంవత్సరములు ట్రైనింగు పూర్తి చేసికొనుటకు బెంగళూరు వెళ్లాను. ఆ తరువాత ఉద్యోగ రీత్యా చాలా ప్రాంతాలు వెళ్ళవలసి వచ్చింది. ఉత్తర ప్రదేశ్, అస్సాం, పంజాబు వెళ్ళాను.

**2. అనారోగ్యము ద్వారా క్రీస్తును కనుగొనుట:**

నేను పంజాబులో రెండు సంవత్సరాలుగా ఉద్యోగములో ఉన్నపుడు అనారోగ్యమును ఎదుర్కొన్నాను. నా ఎముకలు బాధించగా వైద్య చికిత్స ద్వారా నా వ్యాధిని ఎముకల టిబిగా నిర్ధారించారు. మా అధికారులు పూణెలో ఆపరేషన్ చేయించారు. పాడయిన ఎముకను తీసివేసి దాని స్థానంలో మాంసంతో పూడ్చారు.



చాలా కాలం ఆసుపత్రిలో ఉండవలసి వచ్చింది. దాదాపు 3 నెలలు బాధపడ్డాను. 1980 మార్చిలో డిశ్చార్జ్ చేసారు. మే నెలలో మొక్కుబడి చెల్లించుటకు తిరుపతి వెళ్ళి, బంగారము, తలవెంట్రుకలు ఇచ్చి వచ్చాము.

కొన్ని నెలల తరువాత మరల ఇంకొక ప్రక్కటెముకలో నొప్పి వచ్చింది. అపుడు యేసును గురించి మా పొరుగువారు చెప్పి ప్రార్థించారు.

ఒకరోజు నేను నా భార్య ఉపవాస ప్రార్థనలో ఏడ్చి, కన్నీటితో చేసిన ప్రార్థనతో నాకు అద్భుత స్వస్థత కలిగింది. నొప్పి తొలగి పోయింది. ఆ దుఃఖములో పశ్చాత్తాపముతో నా జీవితాన్ని ప్రభువుకు సమర్పించుకున్నాను.

నాకు ఉద్యోగం రాగానే వివాహం జరిగింది. నా భార్య పిల్లలతో చండీఘర్‌లో ఉండేది. నా అనారోగ్యం కొరకు పూజలు చేస్తూ అనారోగ్యం కుదుట పడితే తలనీలాలు ఇస్తానని తన ఒంటిపై ఉన్న బంగారమంతా తిరుపతి హుండీలో వేస్తానని మొక్కుకుంది. ఆమె నమ్మిన రీతిగా ఆమె మొక్కును తీర్చుకున్నాము అది 1980వ సంవత్సరము మా మొక్కుబడి పూర్తి చేసుకొని చండీఘర్ చేరాము. నేను పంజాబు విశ్వ విద్యాలయంలో బి.ఎ మరియు యం.ఎ పూర్తి చేసాను. ఆ రోజుల్లో మరొక ఎముక బాధించసాగింది. ఆ బాధ తీవ్రమయింది. మేము పడుతున్న బాధను గ్రహించిన పక్కింటివారు ఆప్యాయంగా పరామర్శించారు. వారు క్రీస్తును నమ్మిన విశ్వాసులు ప్రార్థనలు చేసుకునేవారు. వారు మా ఇంటికి వచ్చి అయ్యా మేము కూడ మీవలె శ్రమలలో ఉండగా క్రీస్తును నమ్మాము. క్రీస్తు నిజమైన దేవుడు సజీవుడు గొప్ప కార్యాలు చేయగలడు ప్రార్థనలు ఆలకించి తగిన మేలులు చేయువాడు. మేము నమ్మి గొప్ప స్వస్థత నెమ్మది పొందాము. నేడు ఆయనను సేవిస్తున్నాము. మీరు మీ బాధ చెప్పుకొని ప్రార్థించండి అని చెప్పి ఎలా ప్రార్థించాలో నేర్పించారు. వారి ఇంటిలో దైవజనులను పిలిపించి వాక్యం చెప్పుట పరిపాటి. దైవజనుడు వచ్చి పక్క ఇంట్లో ప్రార్థనా కూడిక జరుగునని ఆహ్వానించారు. ఆయన స్పష్టంగా సువార్త బోధించారు. నాకు ఆశ్చర్యం కల్గించిన విషయం ఏమనగా నాలో వింతైన ప్రశ్నలు చెలరేగాయి. ధైర్యంగా అడిగాను. ప్రతి ప్రశ్నకు వివరంగా జవాబు చెప్పారు. నేను అడిగిన ప్రశ్నలకు బైబిలునుండే సమాధానం చెప్పారు. నాకు ఆశ్చర్యం కలిగింది. గతంలో ముద్రించబడిన వివరాలు మానవుని జ్ఞానం కాదని అర్థమయింది. మానవుడైతే నా హృదయాలోచనలు ఎట్లు గ్రహించగలడు? మానవునికి అసాధ్యమైనది దేవునికి సాధ్యమగునని అర్థమయింది. ఆ క్షణం నుండి మా పక్కఇంటి వారు నమ్మిన క్రీస్తును గురించి ఆలోచించసాగాను.

ఈ గ్రంథము ఎవరు రాశారు? అవన్ని భక్తుల ద్వారా రచించబడ్డాయి అవన్ని దేవుని మాటలేనని స్పష్టంగా నమ్మాను. వారికున్న విశ్వాసం మంచిదైనపుడు ఎందుకు క్రీస్తును ప్రార్థించకూడదు అనే ఆలోచన కలిగింది. నా నిర్ణయం నా భార్యతో చెప్పగా నామాటకు ఎదురు చెప్పక అంగీకరించింది. ఆ రాత్రి కలిసి ప్రార్థించుటకు నిర్ణయించుకున్నాము. మా పిల్లలు ఇద్దరు చిన్నవారు నిద్రపోయిన తరువాత ప్రార్థన ఆరంభించాము. నిజానికి ఎపుడు ప్రార్థించిన అనుభవం లేదు. ఎలా చేయాలో తెలియదు. అందుకే ఉచ్ఛరింప శక్యము గాని మూలుగులతో ప్రభువే ప్రార్థన నేర్పగలడను మాట ఆధారంగా నాలో తెలియని వేదన, దు:ఖం ఆవరించగా అవిరామంగా కన్నీరు కార్చాను. ఆ కన్నీటి ధారలు నా శరీరాన్ని వెచ్చగా తాకాయి. నా హృదయ భారమంతా తొలగిపోయింది. ఆ దు:ఖంలో పశ్చాత్తాప ప్రార్థనతో పాటు నా జీవితాన్ని ప్రభువుకు తెలిపాను. ప్రభువా నేను బ్రతికితే నీ సేవ చేస్తానన్న మాటలు పలికి చాలా ప్రశాంతంగా నిద్రపోయాను.

### 3. శరీరంలో అద్భుత స్వస్థత ప్రభువు కల్గించారు.

ఉదయం లేచి నా శరీరంలో బాధను గమనించగా బాధ లేదని తెలుసు కున్నాను. రాత్రి నాకు సంపూర్ణ స్వస్థత అనుగ్రహించారని నా భార్యకు చెప్పాను. నా భార్య వీపులో నొక్కి నొప్పి ఉన్నదా అని అడిగింది. నాకేమి నొప్పి లేదని గ్రహించుకొని ఇద్దరము దేవుని స్తుతించాము. మొదటిగా మాకు క్రీస్తును పరిచయం చేసిన పక్కింటివారితో మా అనుభవాలు పంచుకున్నాము. వారు దైవజనునితో చెప్పగా వారు ఆనందించారు. అయ్యా మీకు ప్రభువు అద్భుత స్వస్థతనిచ్చారు, రక్షణానుభవం ఇచ్చారు. మీ విరిగి నలిగిన హృదయంతో చేసిన ప్రార్థనలు ఇష్టపడిన దేవుడు అలక్ష్యము చేయలేదు. దీనులకు అండగా ఉంటారని వివరించారు. ఇక ఎన్నడు ఎముకల నొప్పి అనే వ్యాధి రాలేదు. 1980 నుండి కన్నీటితో చేసిన నిబంధన మర్చిపోలేదు. ప్రభువా నేను బ్రతికితే నీకు సాక్షిగా జీవిస్తానని చెప్పాను. నా ఉద్యోగంలో బాండు పూర్తికాగా నేను స్టేట్ బ్యాంకులో ఉద్యోగం చేయుటకు నిర్ణయించుకొని అందులో చేరాను. ఉద్యోగ ధర్మాలు నిర్వహిస్తూనే ఖాళీ సమయంలో సమీప గ్రామాలలో సువార్త సేవ చేసేవాడిని. సువార్త బోధించుటతో పాటు నాకు కలిగిన స్వస్థత గురించి చెప్పేవాడిని. చాలా మంది క్రీస్తును స్వంత రక్షకునిగా అంగీకరించేవారు. అద్భుత స్వస్థతలు ప్రార్థన ద్వారా పొందుకునేవారు. ఎన్నో సమస్యలకు పరిష్కారం లభించేది. గర్భఫలం పొందుకునేవారు, నేను నా ఉద్యోగముతో



పాటు సువార్త సేవను 16 సంవత్సరాలు కొనసాగించాను. ప్రభువు నాతో మాట్లాడి సంపూర్ణ సేవకు రావాలని తెలిపారు. ఈ అనుభవం 2000 సం॥లో సంభవించింది. కూడికలో దైవజనుడు నా పేరు పెట్టి పిలిచి సేవ కొరకు దేవుడు పిలుస్తున్నాడని తెలిపారు. విశాఖ పట్టణంలో నా సేవను ఆరంభించాను. అపుడు నాకు 50 సం॥లు నిండాయి. వలంటరీ రిటైర్మెంటు తీసుకున్నాను.

విశాఖ పట్టణంలో సంఘం నిర్మించి సంఘ కాపరిగా నా సేవ ఆరంభించాను నా భార్య నాకు మంచి సహకారిగా సేవలో సహకారమిచ్చుటను బట్టి సంతోషిస్తున్నాను. ఆమె ఉపవాసం ఉండి సంఘంలో ఉన్న స్త్రీలను పరామర్శిస్తూ సేవను కొనసాగిస్తుంది. నా స్వకీయులంతా మా సేవ ద్వారా రక్షింపబడి నా పరిచర్యకు చేయూతనిచ్చారు. దేవుని ఉచిత కృప ద్వారా అన్య ప్రాంతంలో సువార్త సేవ జయకరంగా కొనసాగిస్తున్నాను. దేవుడు నాకు ఇద్దరు బిడ్డలను ఇచ్చాడు. భక్తితో పెంచాము. ఉన్నత విద్యను అభ్యసించారు దేవుని దయ, మానవుల దయ వలన ఉన్నత స్థితిలో స్థిరపడ్డారు. ఒకరు ఆస్ట్రేలియాలో, ఒకరు అమెరికాలో స్థిరపడి స్థానిక సంఘాలలో దేవుని సేవ చేస్తున్నారు. ఆకాశ నక్షత్రాలుగా చేయునన్న వాగ్దానం నెరవేర్చునట్లు నా బిడ్డలు కాంతివంతగా ప్రకాశించే నక్షత్రాల వలె వెలుగు బిడ్డలుగా, సాక్షులుగా జీవించునట్లు ప్రభువు ఆశీర్వదించారు.

ప్రియ చదువరీ, మీరు కూడ క్రీస్తును వెంబడించి ఆయనకు అందుబాటులో నుండి రక్షించబడిన విశ్వాసిగా సాక్షి జీవితం జీవిస్తే ఈ విధంగా ఆశీర్వదిస్తారని నమ్మండి. మన దేవుడు సజీవుడు, శక్తిమంతుడు శూన్యం నుండి సమస్తమును సృష్టించాడు. హృదయ విధేయతతో పరమ కుమ్మరికి మనలను అప్పగించు కుంటే ఆయన తనకిష్టమైన పాత్రగా చేసి వాడుకుంటాడు. ఎన్నిక లేని నా జీవితంలో గొప్ప స్థితి కల్గించి ఆయన పరిచర్యకు యోగ్యునిగా స్థిరపరచి దీవించారు. నిత్యత్వంలో అందరము చేరాలని మన ప్రభువు ఆశిస్తున్నారు. అట్టి దీవెన మనకు కలుగును గాక. ఆమెన్.

# 10. సామాన్య జ్ఞానం గల నేను అసమానమైన శక్తి గల క్రీస్తును నమ్మినందున అసాధ్యాలను సుసాధ్యం చేయగల అద్భుతాలు నా జీవితంలో పొంది క్రీస్తుకు సాక్షిగా నిలిచాను.

**జై భరత్ రెడ్డి,**

**మనుషులకు అసాధ్యములైనవి దేవునికి సాధ్యమని ఆయన చెప్పెను.**
**లూకా 18:27**

**పరిచయం:**



నా రక్షకుడైన క్రీస్తు ప్రభువు నామమునకు నా హృదయపూర్వక వందనములు. ఆయనకే సదా స్తుతి చెల్లిస్తాను. నా పేరు జై భరత్ రెడ్డి. అయోగ్యుడనైన నన్ను నా రక్షకుడైన క్రీస్తు సిలువ చాటున దాచి పరిశుద్ధాత్మతో నన్ను నింపి నేను ఈ సాక్ష్యాన్ని అందరికి వివరించు అవకాశమును బట్టి దేవుని అభిషేకమును కోరు కుంటున్నాను. సాంప్రదాయము గల కుటుంబంలో మంచి ఉద్యోగిగా ఉన్న మా నాన్న గారి పేరు శ్రీ వేణు గోపాల్ రెడ్డి గారు బ్యాంకు మేనేజరుగా పని చేసేవారు. అమ్మ విశ్వేశ్వరిగారు ఇంటిలోనే ఉండేవారు. అమ్మ విగ్రహారాధన చేసేది. అమ్మ తన పద్ధతిలో పెంచాలని ఆశించేది. నాన్న నేను పుట్టిన నాటి నుండి క్రీస్తును నమ్మిన నాన్న గారిని నేను చూసాను. హెబ్రోను సహవాసంలో ఉండేవారు. మా నాన్న నన్ను అక్కను క్రైస్తవ పద్ధతిలో బైబిలు పాఠాలు, సండేస్కూలులో నేర్చుకోవాలని ప్రోత్సహించే వారు. నాకయితే బాల్యం నుండి కొత్త దేవుడిని నమ్ముట, ఆరాధించుట ఆలోచన కల్గించేది. మా హిందూ సాంప్రదాయంలో కోట్ల కొలది దేవుళ్ళున్నారు కదా క్రొత్త దేవుని ఎందుకు నమ్మాలనిపించేది. అంత అవసరమా అనుకున్నాను. నా ఆలోచనలు నాలోనే దాచుకున్నాను. ఎవరితో సంప్రదించా లనిపించలేదు. అమ్మ పెద్దమనసుతో ఆమె చర్చికి రాకపోయినా తను విగ్రహారాధన చేస్తూ మమ్ములను నాన్నగారితో చర్చికి పంపేది. అక్కడ బాల్యంలో కథలు వినాలనే



ఆశ ఉండేది. చక్కని కథలు చెప్పగా ఆసక్తిగా వినేవాడిని. చిన్న వయసులో సరదాగా విని తరువాత వదిలేసాను. బాల్యం అంతా ఈ విధంగా సాగింది. నాన్నగారితో ఉద్యోగరీత్యా చాలా ఊర్లు బదిలీ అయ్యాము. పులివెందులలో ఉద్యోగం వచ్చినపుడు అందరము ఆ ఊరు చేరాము.

**పులివేందులలో కొత్త అనుభవాలు :**

పులివేందులలో కొత్త అనుభవాలను వదిలి క్రీస్తును రక్షకునిగా స్వీకరించి ప్రత్యేక మందిరంలో పాల్‌రెడ్డి గారి ఆధ్వర్యంలో నడుపబడుతున్న బేతేలు ప్రార్థన మందిరంలో దేవునిసన్నిధికి నాన్నతోపాటు మేము వెళ్ళేవారము. అప్పట్లో నా వయసు 8సం॥లు. ఆచర్చిలో విశ్వాసం, భక్తిగల స్త్రీలు ఉండేవారు వారు అమ్మ విశ్వాసాన్ని ఛేదిస్తూ క్రీస్తు ప్రేమను వివరించి నమ్ముటకు ప్రోత్సహించారు. సత్యం, మార్గం, జీవమైయున్న క్రీస్తును నమ్మిన అమ్మగారు పశ్చాత్తాపంతో ప్రార్థించి రక్షణ స్థిరత పొందింది. నాన్న గారు అమ్మను గాని, నన్ను గాని క్రీస్తును నమ్ముకోమని నిర్భంధం చేసేవారు కాదు. అమ్మ స్వయంగా క్రీస్తు ప్రేమను రుచి చూచి తెలుసుకొని నీటి బాప్తిస్మం ద్వారా క్రీస్తును స్వీకరించి ఆయన ప్రేమలో సాగిపోతుంది. నాన్న గారు చాలా ఆనందించి కుటుంబ ప్రార్థన ఆరంభించారు. ఇల్లంతా క్రైస్తవ వాతావరణంలో కొనసాగింది. బైబిలు పఠనం, కుటుంబ ప్రార్థన, దైవ ధ్యానం నిత్య కృత్యంగా మారాయి. బైబిలు వాక్యాలు సండే స్కూలులో ఆచారంగా కంఠత పెట్టి వల్లించేవాడినికాని అర్థం తెలిసేది కాదు. బాల్యంలో ఒక వాక్యం నాలో పని చేసింది.

ఏ బేధము లేదు అందరు పాపం చేసి దేవుడనుగ్రహించు మహిమను పొందలేకపోవుచున్నారు. రోమా 3:23

సండే స్కూలు టీచరు ఆ వాక్యం చెప్పమన్నారు. అందరం పాపంలో పుట్టామా, పాప విమోచన మనకు మనమే చేసుకొనలేమా? రక్షించుటకు ఎవరో ఎందుకు రావాలి అని భావించాను. యోహాను 3:16లో నేర్చుకున్న వాక్యం నా ప్రశ్నలకు జవాబుగా తోచింది. దేవుడు లోకమును ఎంతో ప్రేమించాడు, ఆయన తన అద్వితీయ కుమారుని అనుగ్రహించాడు. ఆయనను నమ్మితే నిత్య జీవం ఇస్తాడన్న అభయ వాక్యం నాకెంతో స్ఫూర్తినిచ్చింది. ఆ రోజు నుండి క్రీస్తుకు దగ్గరయ్యాను. ఆయనను గురించి తెలుసుకుంటూ నాలుగు సంవత్సరాలు గడిపాను. వాక్యం క్రమంగా చదువుకుంటూ ప్రార్థనలో గడిపాను. హైస్కూలు చదువుల కొరకు నంద్యాలలో

క్రైస్తవ సంస్థలో రోజమ్మగారి స్కూల్లో చేరాను. అక్కడ క్రీస్తు పటము ఉండేది రోజు అక్కడికి వెళ్ళి ప్రార్థించుకునేవాడిని.

నేను ఉత్తమ విద్యార్థిని కాదు, యావరేజి మార్కులు వచ్చేవి. నేను నా 10వ యేటనే క్రీస్తును నా స్వంత రక్షకునిగా అంగీకరించాను. ఇంటరు వరకు విశ్వాసజీవితం సవ్యంగా కొనసాగింది. యవ్వనం శోధనలకు నిలయమని అందరు నమ్ముతారు. హాస్టలు జీవితం కొత్త స్నేహితులు స్వేచ్ఛ వల్ల ఆత్మీయ సహవాసము లోపము వల్ల విశ్వాసంలో వెనుకబడ్డాను. లోకస్తుల సహవాసం కల్గింది. లోకంలోను, క్రీస్తు భక్తిలోను రెండు పడవల మీద కొనసాగుతున్నాను. బైబిలు చదువుట, ప్రార్థన చేయుట ఏమాత్రము మానుకోలేదు. ఈ విధంగా ఇంటరు పూర్తి చేసాను. నాకు మార్కులు ఎక్కువగా రాలేదు గాని యావరేజ్‌గా వచ్చాయి. ఇంజనీరింగు చదవాలన్న ఆశతో యం.సెట్, ఇతర రాష్ట్రాలలో కె.సెట్ రాసాను.

ఎక్కడ సీటు రాలేదు. డొనేషన్ కడితే చదవించవచ్చు. ఆ రోజుల్లో చెన్నైలో దినకరన్ గారు ప్రార్థనా గోపురము యేసు పిలచుచున్నాడు మాస పత్రికలో కారుణ్య కాలేజి ఇంజనీరింగు కోర్సులను గురించి యాడ్ ఇచ్చాడు. అది చాలా ఆకర్షణీయంగ ఉండగా ఆ కాలేజిలో చదవాలన్న ఆశ ఉండేది. నేను ప్రార్థన చేయుటకు ఆరంభించాను. అమ్మ నాన్న కూడ ప్రార్థన చేసారు. అక్కడకు దరఖాస్తు పంపాను. నేనే చెన్నై ఆఫీసుకు వెళ్ళి వివరంగా తెలుసుకోవాలనుకున్నాను. నాకు కంప్యూటరు కోర్సు కావాలని వారిని అడిగాను. ఆ కోర్సులో సీట్లు అయిపోయాయి అన్నారు. వేరే కోర్సు తీసుకోమన్నారు. నాకు తక్కువ మార్కులు వచ్చాయి మౌనంగా తిరిగి వస్తూ ఎవరైనా కంప్యూటరు కోర్సులో చేరకపోతే నాకు తెలుపండి అన్నాను. అడుగుడి మీకివ్వబడును అనే వాక్యం ద్వారా ఆ కాలేజిలో కంప్యూటరు కోర్సులో చేరి చదువుకోవాలన్న ఆశను బట్టి బాగా ప్రార్థించాను. ప్రభువా నీకు అసాధ్యమైనది ఏది లేదు అసాధ్యాలను సుసాధ్యం చేయగల శక్తిమంతుడవు గనుక నాయెడల దయ చూపి సీటు ఇప్పించండి. అద్భుతంగా 2 రోజులలో మరొక కోర్సులో చేరుటకు సమయంలో నాకు చెన్నై నుండి టెలిగ్రాము వచ్చింది. అక్కడ మాకెవరు బంధువులు గాని స్నేహితులు గాని లేరు. నీ కొరకు కంప్యూటరు కోర్సులో ప్రథమంగా సీటు ఉంది. నీవు కంప్యూటరు కోర్సులో చేరగలవు. చెన్నై వెళ్ళి ఫీజు చెల్లించి 4 సం॥ల కోర్సు పూర్తి చేసాను. అది క్రైస్తవ సంస్థ గనుక చర్చికి వెళ్ళేవాడిని హాస్టలులో ప్రార్థనా సహవాసము ప్రేయర్ గ్రూపు ఉండేది. చక్కగా ప్రార్థనలు నిర్వహించేవారు.



2 సం॥లు హాస్టలులో గడిపాను. హాస్టలు ఫీజు ఎక్కువగా ఉండడంవల్ల స్నేహితులతోకలిసి రూములో ఉన్నాను

రూములో ఉండగా లోకాశలకు స్నేహాలకు లోనై ఆత్మీయ జీవితానికి దూరమయ్యాను. క్రీస్తు నన్ను విడువక ప్రేమించి కాపాడారు. ఆ దినాలలో అమెరికాకు ఉద్యోగం కొరకు వెళ్ళడానికి జి.ఆర్.యి పరీక్షలో మంచి అర్హత పొందాలి. మంచి మార్కులు వస్తాయో లేదో అని నెగెటివ్‌గా ఆలోచించేవాడిని. ఆ రోజుల్లో క్రికెట్ ఎక్కువగా చూసేవాడిని. ఆస్ట్రేలియా క్రికెట్ చూస్తున్నపుడు అమెరికా వెళ్ళకపోయినా ఆస్ట్రేలియా వెళ్ళాలని స్నేహితులను సంప్రదించాను. దేవా నీ చిత్తమయితే ఆ ప్రాంతం వెళ్ళడానికి అనుకూలత ఇవ్వండి అని ప్రార్థన చేసాను. ప్రభువు అడిగిన వాటిని తప్పక దయచేయువాడు గనుక నాకు జవాబిచ్చాడు. నేను ఆస్ట్రేలియాలో యం.యస్ చదువుటకు అప్లై చేయగా ప్రభువు దయ వలన సీటు పొందాను. నాకు సలహా ఇచ్చిన స్నేహితునికి సీటు రాలేదు. నేను కోరిన విధంగా ఆస్ట్రేలియాలో చదువుకొనుటకు సీటు పొందాను. దేవునికి కృతజ్ఞత చెల్లించాను. అసాధ్యాలను సుసాధ్యం చేయగలడని ప్రభువు నిరూపించుకున్నారు. అక్కడ 4 సంవత్సరాలు గడిపాను. అక్కడ నివసించడానికి గ్రీన్ కార్డు దొరికింది. నేను బాప్తిస్మం పొందాలని తెలిసినా చదువులో పడి తీసుకోలేదు. 2006లో నంద్యాలలో నీటి బాప్తిస్మం తీసుకున్నాను. శ్రీ కోటి రామ రెడ్డి గారు బాప్తిస్మం ఇచ్చారు. వెటర్నరీ డాక్టరుగా పని చేస్తూ గొప్ప ఆత్మల జాలరిగా ఉండేవారు. అమెరికా వెళ్ళాలన్న కోరిక కలిగి మరలా దేవుని ప్రార్థించాను. 2008 సంవత్సరంలో అమెరికా వెళ్ళు అవకాశం పొందాను. ప్రథమంగా కాన్సిస్‌స్టేటు చేరి కొంత కాలమున్నాను. వివాహం చేసుకోవాలనుకున్నాను. మా తల్లిదండ్రులు అదే విషయం కొరకు ప్రార్థించ సాగారు. నా భాగస్వామి క్రీస్తును ప్రేమించే విశ్వాసిగా ఉండాలని కోరాను. ప్రభువు చిత్తంలో స్థానికంగా వెటర్నరి కాలేజిలో లెక్చరరుగా ఉండి క్రీస్తు విశ్వాసిగా సంఘం స్థాపించి హిందువుల మధ్య ఆత్మ జాలరిగా ఉండి గణనీయమైన సేవ చేస్తున్న విశ్వాసుల కుటుంబంలో వారి అమ్మాయితో 2009లో వివాహం క్రైస్తవ పద్ధతిలో చేసుకున్నాను. దేవుడే అన్య జనుల మధ్య మహిమ పొందారు. 2011లో వర్జినీయాలో మంచి ఉద్యోగంలో స్థిరపడ్డాను. టి.విలో వాక్యం బోధించే జోషి గారి కుమారుడు జాషువ గారు ఒక అమెరికా చర్చిలో పాస్టరుగా పని చేసేవారు. వారి సహవాసం హిందువులు ప్రభువును నమ్మిన వారిని ప్రోత్సహించేదిగా ఉండేది. ఆ సహవాసంలో నేను నా భార్య చేరి ఆత్మీయంగా బలం పొందాము.

మంచి క్రైస్తవ సహవాసంతో పాటు అనుకూలవతియైన విశ్వాసి భార్య సాహచర్యంలో జీవితం ఆనందంగా సాగిపోవుచుండగా మొదటి బిడ్డను 2013 జూన్‌లో పొందాము. ఆ బిడ్డకు జోహన్ అనే పేరు పెట్టాము. గ్రీకు భాషలో ఆపేరుకు అర్థం దేవుడిచ్చిన అత్యంత విలువైన బహుమానము.

**అస్వస్థత ద్వార ప్రభువు దీవెన పొందాము.**

ఎంతో ఆనందంగా బాబుతో కాలం గడిపే రోజుల్లో నడినెత్తి మీద గడ్డ అనగా కణితి ఏర్పడింది. ఆపరేషన్ ద్వారా తొలగించగా ప్రార్థనా ద్వారా కోలుకున్నాడు. మా సహవాసంలో మమ్ములను ఆదరిస్తూ ఆప్యాయతగా ఉండే జాన్ బ్రదర్ మా అవసరాల్లో సంతోషంలో చక్కగా పాలు పొందుచూ మేము స్వంత ఇంటిలో ఉండాలని ప్రార్థించేవారు. నేను వీసా కొరకు ప్రయత్నిస్తూ స్థిరం లేని ఉద్యోగం చేస్తూ స్వంత ఇల్లు అవసరమా అని ఆలోచించేవాడిని. కాని జాన్ బ్రదర్ కోరిన మేరకు ప్రభువా నీ చిత్తమయితే ఇల్లు దయచేయండని ప్రార్థించాను. ప్రభువు మా ప్రార్థన ఆలకించి మేమున్న ప్రాంతంలో మంచి ఇల్లు దయచేసారు. అయోగ్యుడైన నాకు మంచి స్వంత గృహం దయచేసారు. ఆ తరువాత రెండవ సంతానంగా ఒక బాబును ఇచ్చారు. జాషువ అని పేరు పెట్టాము. అమెరికాలో కొన్ని నెలలకొకసారి రక్త పరీక్షలు చేసే సమయంలో పెద్ద బాబు జోహన్‌కు రక్త క్యాన్సరు ఉందని నిర్ధారణ చేసారు. ఒక్కసారిగా బాధతో కృంగిపోయాము. అంతటి శ్రమను జీర్ణించుకోలేక పోయాము. దేవుని కృప మాపై ఉందని నమ్మాము. రెండు వారాలు ఆస్పత్రిలో ఉంచాము. నేను కాంట్రాక్టు ఉద్యోగం చేసేవాడిని. సమస్యలను ప్రభువు తీర్చగలడని విశ్వాసంలో నిలబడ్డాము. అద్భుతంగా బాబుకు స్వస్థత దయచేస్తూ వచ్చాడు. కనీసం 2 సం॥లు కీమో చికిత్సలు కొనసాగాయి. ఈ శ్రమలో ప్రభువు తోడుగా ఉండి ఆయన కట్టడలను నేర్చుకొను ధన్యత ఇచ్చారు. స్థానికంగా ఉన్న విశ్వాసులు బలపర్చి ధైర్యం చెప్పారు. నాన్న గారికి పరిచయమైన విశ్వాసుల ద్వారా చాలా ప్రార్థన సెల్‌లో బాబు కొరకు ప్రార్థించారు. 3 సం॥ల ట్రీటుమెంటు అవసరం లేకుండానే 2 సం॥ల 6 నెలల్లో పూర్తి స్వస్థత పొందాడు. ఇక ఏరకమైన చికిత్స అవసరం లేదన్నారు. ఆత్మీయంగా హెచ్చులు తగ్గులు ఉన్న సమయంలో ప్రభువు సన్నిధి నన్ను ఏనాడు విడిచిపోలేదు. నా చేయి పట్టుకొని ప్రతి అడుగు నడిపించారు. గతంలో మా నాన్న గారు ప్రభువును సేవిస్తున్నారని వంశ పారం పర్యంగా విశ్వాసాన్ని స్వీకరించాలనే ఆలోచన నాకు లేదు. నేనే స్వయంగా క్రీస్తును నమ్మి రుచి చూచి ఉత్తముడని



వెంబడిస్తున్నాను. క్రీస్తు ప్రేమను తెలుసుకొని స్వయంగా క్రీస్తును ప్రేమిస్తూ రక్షింపబడిన నాటి నుండి నేటి వరకు క్రీస్తు నడిపింపులో ప్రేమలో క్రమంగా సాగిపోతున్నాను. అమెరికాలో విశ్వాసుల సహవాసంలో క్రమంగా పాల్గొని ఆత్మలో వర్ధిల్లుట దేవుని కృపగా భావిస్తున్నాను.

మా నాన్న గారు నమ్మిన క్రీస్తును కుటుంబమంతా నమ్మి యెహోషువ వలె నేను నా ఇంటివారు యెహోవాను సేవిస్తున్నాము. బాల్యం నుండి నన్ను కనిపెట్టి చూచిన నా ప్రభువు నా జీవితంలో లెక్క లేనన్ని అద్భుతాలు చేసారు. ఇంజనీరింగు కారుణ్య కాలేజి కోయంబత్తూరులో చదివే భాగ్యమిచ్చారు.

యం.యస్ ఆస్ట్రేలియాలో చేసాను. అమెరికా ప్రవేశము, విశ్వాసితో వివాహము, ఇద్దరు పిల్లలను బహుమానముగా ఇచ్చి దీవించారు. శోధన, బాధలు, వ్యాధులలో తోడుగా ఉండి రక్షించారు. నా ప్రభువును మీరు తెలుసుకొని ఆయనను వెంబడించి సేవించి సాక్షిగా జీవించాలని నా ప్రార్థన. దేవుడు అందరిని దీవించును గాక. ఆమెన్.



# 11. బాల్యం నుండి క్లిష్టమైన శ్రమలు ఒంటరి తనం, చింతలో ఉండగా ప్రభువు వెదకి రక్షించి గొప్ప ఆత్మ జాలరిగా మార్చి ఘనపరిచారు.

**శ్రీ కామేశ్వరరావు గారు, చెన్నై**

**పూర్వ కాలమున నీవు మా పితరులైన అబ్రాహాము యాకోబులకు ప్రమాణము చేసిన సత్యమును కనికరమును నీవు అనుగ్ర హింతువు. మీకా 7:20**

**పరిచయం:**



యేసుప్రభువు నామమునకు స్తోత్రములు, క్రీస్తునందు ప్రియులకు శుభములు. నా పేరు కె.జె. కామేశ్వర రావు, యేసు ప్రభువు నా పట్ల చేసిన మేళ్ళను మీతో పంచుకోవాలని కాంక్షిస్తున్నాను. ఆనందిస్తున్నాను. మా తాతగారు రామయ్య పంతులుగారు, పూజారి పని చేస్తూ జ్యోతిష్యం చెబుతుండే వారు. నా తల్లిదండ్రులు నివసించిన ప్రాంతం శ్రీకాకుళము మాకొక పెద్ద అగ్రహారముండేదని 400 ఎకరాలు పొలాలు ఉండేవని చెప్పేవారు. దున్నేవాడిదే పొలం అన్న చట్టం వలన భూములెన్నో పోగొట్టుకున్నారు. తాతగారి పరిస్థితి చాలా దయనీయంగా మారింది. ఆర్థికంగా చాలా ఇబ్బందులకు గురిఅయ్యారు. దీన స్థితికి చేరారు. మా అమ్మ నాన్న ఇద్దరూ స్కూలు టీచర్లుగా పని చేసేవారు. విజయ నగరం చేరారు, నాన్నగారు అప్పులు ఎక్కువగా చేసేవారు, అనారోగ్యం వలన ఖర్చు అయ్యేవి వచ్చిపోయే బంధువులు ఎక్కువగా ఉండేవారు పరామర్శించవలసి వచ్చేది. ఎపుడు అశాంతి చింతతో గడిపేవారము. నా బాల్య మంతా భయం, బాధతో గడిచింది. అప్పు తీర్చలేక ఇల్లు తీసుకున్నారు, చెట్టు కింద గడిపే రోజులు వచ్చాయి. దానికి తోడు తండ్రికి అల్సరు అమ్మ కాన్సరు వల్ల మంచాన పడ్డారు. పెండ్లి కాని ఇద్దరు అక్కల బాధ్యత ఉండేది. 10 తరగతి పూర్తిగా చదవని నేను ఒంటరివాడనయ్యాను మంచాన పడిన తల్లిదండ్రులకు పరిచర్య చేయవల్సి వచ్చేది. మా తాతగారు శని దోషం పట్టిందని చాలా పూజలు చేసారు. వారి ఆరోగ్యం మెరుగుపడలేదు.



తల్లిగారి దూరపు బంధువులు అమ్మను చూసుకుంటారని అభయమిస్తారని ఆశించాము. అమ్మను తీసుకెళ్ళి ఆసుపత్రిలో చూపించమని బ్రతిమిలాడాము. హైదరాబాదులో వారిఇంటి వద్దనే ఉంచాము. నాన్నను విజయ నగరంలోనే ఉంచాము. హైదరాబాదు వీదుల్లో దిగులుతో తిరిగేవాడిని చదువుకునే పిల్లలను చూచినపుడు నేను కూడా చదువుకుంటే బాగుండు అనుకునేవాడిని. చిన్న వయసులో కష్టాలెందుకు అని పార్కులు వెంట తిరుగుతూ ఏడ్చేవాడిని. ఒంటరిగా ఆకాశంవైపు చూస్తూ కనబడని దేవునిని ప్రార్థించేవాడిని. దేవా, నీవు ఉంటే నా తల్లిదండ్రులకు స్వస్థత ఇవ్వండి అని దీనంగా ప్రార్థించేవాడిని. నాలో నేను కుమిలిపోతూ భవిష్యత్తు పట్ల బెంగతో జీవితంపై విరక్తి కల్గింది. బందువులపై కోపంతో హైదరాబాదులో ఉన్న హుస్సేన్ సాగర్‌లో దూకాను. ఒక వ్యక్తి నన్ను కాపాడి తమ్ముడు మరణించుట ఎందుకు నీ పరిస్థితి నీవు మార్చుకోగలవా? అని తడిచిన వస్త్రములతోనే సువార్త బోధించాడు. చనిపోవాలనుకున్న నాకు జీవితంపై ఆశ కలిగింది. ఆ వ్యక్తి నా కొరకు కన్నీటితో ప్రార్థన చేసి మరలా ఆత్మహత్యకు పాల్పడనని అభయమివ్వు అపుడే నేను వెళ్తాను అన్నాడు లేదా నాతోనే ఉంటాను అన్నాడు. నన్ను ఇంటికి పంపి తన అడ్రసు ఇచ్చాడు. అమ్మను ఉంచిన గదిలోకి నాకు తెలియకనే వెళ్ళి ప్రార్థించసాగాను. మనసు చాలా భారంగా ఉంది యేసు క్రీస్తు దేవా నీవు దేవుడవని నన్ను రక్షించగలవని తెలిపారు. మా తల్లిని తండ్రిని బాగు చేయమని మొఱపెట్టాను

నా పితరుల కాలం నుండి నాపాపాలు జ్ఞాపకం రాగా నేను పాపినని బాగా ఏడ్చి రాత్రంతా క్షమించమని ప్రార్థించాను. తెల్లవారు జామున 3 గంటలకు ఒక దర్శనం చూచాను

**2. క్రీస్తు నన్ను దర్శించుట :** ఆ సమయంలో తెల్లని వస్త్రములో యేసు క్రీస్తు ఆకాశం నుండి దిగి వచ్చారు, ప్రకాశమానమైన వెలుగులో తేజస్సుతో దివ్య రూపంలో క్రీస్తు ఒక పసివాడిని చేతిలో ఉంచుకొని కనిపించారు. నీ కుమారుడా ఇది మొదలుకొని నీవు నా చేతిలో ఉన్నావు, భయపడకు నేను నిన్ను ఆశీర్వదిస్తాను అని చెప్పి వెళ్ళిపోయారు. ఇంతకాలంగా ఎందరినో పూజించినా ఇలాంటి దర్శనం కలుగలేదు. నాతో మాట్లాడాడు నా కుమారుడా అని సంబోధించాడు కాబట్టి నాలో గొప్ప నెమ్మది సంతోషం కల్గింది. పడుకొని తెల్లవారిన తరువాత లేచాను. నాకు సువార్త చెప్పిన సహోదరుని ఇంటికి వెళ్ళాను మరికొందరు సహోదరులను పరిచయం చేసాడు. గొప్ప దైవజనుని దగ్గరకు తీసుకొని వెళ్ళాడు. ఆయన ముఖం గొప్ప వెలుగుతో

నింపబడియుండుట చూచాను. పెద్ద వయసులోనే ఉన్నాడు. ఆయన ఇంగ్లీషులో మాట్లాడుతుండగా మరొకరు తెలుగులో తర్జుమా చేసారు. నేను 15 రోజులు ఆ ప్రాంతలోనే ఉండి రాత్రి పగలు ప్రార్థనలో గడిపి అనేక సత్యాలు నేర్చుకున్నాను 16వ రోజు సువార్తకు వెళ్తుండగా నేను కూడ వెళ్ళాను. మా బంధువులున్న వీధిలోకి వచ్చాము, నన్ను చూచి పిలిచారు నీవు క్రైస్తవ మతంలో చేరావా మా ఇంటి నుండి వెళ్ళిపో అని నా సంచి బయటికి విసిరారు. మా తల్లి నన్ను చూచి పదరా నేను కూడా వస్తాను అన్నది. మరొక బంధువులింటికి వెళ్ళాము. నేను బైబిలు చదువుట ప్రార్థన చేయుట చూచి మాకిద్దరు ఆడపిల్లలున్నారు, వారి పెళ్ళి కావాలి మా ఇల్లు వదలి వెళ్లండని తరిమేసారు. అమ్మ, పెళ్ళి కాని అక్క నేను రోడ్డు మీద నిలబడ్డాము ప్రభువా నీవు అభయమిచ్చావు భయపడవద్దు అన్నావు ఇపుడు నా గతి ఏమి? అని ఏడ్చి ప్రార్థించాను. గతంలో నన్ను కలిసిన సహోదరుడు వచ్చి మమ్ములను సేవకుడున్న మందిరానికి తీసుకొని వెళ్ళాడు. నీ కోసమే వెదకుతున్నానని ప్రేమతో ఆదరించాడు, అందరం వారం రోజులు గడిపాము ప్రేమతో ప్రార్థిస్తున్నాను, ప్రభువా మమ్ములను ఆశీర్వదించు అమ్మకు నాన్నకు స్వస్థతనీయండి అని ప్రార్థించేవాడిని, మరలా విజయనగరం చేరాము మా నాన్నను కింగ్ జార్జి ఆసుపత్రిలో చేర్పించామని తెలిపారు. మా అమ్మను కూడ అక్కడికే తీసుకెళ్ళాము. 3000 రూపాయలు కావాలి ఆపరేషన్ చేయాలి అన్నారు. అది 1981వ సంవత్సరం 3 రూపాయలు కూడ లేని పరిస్థితి నేను ఏడుస్తూ ప్రార్థన చేసాను మా తల్లిదండ్రులను స్వస్థపరచుమని అడిగాను. అమ్మ పని చేసిన స్కూలు టీచర్లు తలోక వేయి రూపాయలు ఇచ్చారు. మా అమ్మ నాన్న బ్రతకాలని ఎన్నో దేవుళ్ళకు పూజలు చేసినా ఫలితం లేదు చివరకు యేసు ప్రభువుకు ప్రార్థన చేయగా కనికరించి బాగు చేసి ఆసుపత్రి నుండి బయటకు పంపారు. నేను క్రీస్తును నమ్ముట వలన మా చిన్నానలు నీవు భిక్షమెత్తుకుంటావని, బాగుపడవని శపించారు. మా అమ్మ బాగు పడ్డారు చాలని దేవుని స్తుతించాను. ఇద్దరు అక్కలకు మంచి కుటుంబాలతో వివాహాలు జరిగాయి. దేవుడు సంబంధాలు చూపి చేసారు. అక్కలకు క్రీస్తును నమ్ముకోవాలని చెప్పేవాడిని. పెద్దక్కకు 7 సం॥లు గడిచినా పిల్లలు లేరు, అక్కా క్రీస్తును నమ్మి ప్రార్థించుకో అమ్మ నాన్నలకు స్వస్థతనిచ్చిన దేవుడు నీకు గర్భఫలం ఇస్తారని చెప్పాను. ఆమె నా మాటలు నమ్మి పట్టుదలతో ప్రార్థించింది. ప్రాధేయపడి చేసిన ప్రార్థన ఫలితంగా ఇద్దరు బిడ్డలనిచ్చారు. ఆమె కుటుంబంలో ఆర్థికంగా తగిన స్తోమత లేదు భర్తకు సరైన ఉద్యోగం లేదు. ఒక స్కూల్లో టీచరు ఉద్యోగం 100 రూపాయలకు ప్రయత్నించింది కానీ ప్రార్థించగా గవర్నమెంట్ ద్వారా



1500 జీతంతో ఒక వారంలోనే లభించింది. ఇంత ప్రేమ మయుడవు నాకు చదువుకోవాలనుంది అని ప్రార్థించాను. 10వ తరగతి పాస్ అవ్వాలని అడిగాను. అంచెలంచెలుగా చదువుతూ యం.ఎ. పూర్తి చేసాను సిరంపూర్ యూనివర్సిటీలో బి.డి. యం.టి.హెచ్ పూర్తి చేసాను. డాక్టరేటు పూర్తి చేసినందుకు దేవునికి కృతజ్ఞతలు తెలిపాను. 1983వ సంవత్సరంలో అబ్రహాముకు వాగ్దానం ఇచ్చి పిలిచినట్లు నీవు నీ తల్లిదండ్రులను వదలి నేను చూపించు దేశానికి వెళ్ళు అన్నారు. ప్రతి ఊరుకు వెళ్ళి క్రీస్తు ప్రేమను చాటి చెపుతానని సేవకై బయలు దేరాను. నీవు చదివింది ఉద్యోగం చేయి బైబిలు పట్టుకొని తిరుగవద్దు అని నాన్న హెచ్చరించేవాడు. అయితే పార్కుల వద్ద, బస్టాపుల వద్ద యేసే దేవుడని చాటి చెప్పాను. ఎంత చెప్పినా దేవుని ఋణం తీర్చలేనని తండ్రికి చెప్పాను.

బైబిలు పట్టుకొని సేవ చేస్తే నీకు నాకు సంబంధం లేదు అన్నారు. భవిష్యత్తులో ప్రభువుపై ఆనుకొనుట నేర్చుకున్నాను. గతంలో ప్రభువుతో ఒక నిబంధన చేసుకున్నాను. గతంలో దేవుని మందిరంకు మొదట నన్ను రక్షించిన బ్రదర్‌ను తీసుకొని వెళ్ళగా ఆ స్థలములో విశ్వాసుల ముఖాల్లో వింత కాంతిని చూచాను. ఆనందం వెలుతురు కనిపించగానే ఆ ఆనందం నాకు స్వంతం చేయండని ప్రార్థించాను.

ప్రియ బిడ్డా నీకు ఆనందం ఇస్తాను నేను వెళ్ళమన్న చోటికి వెళ్తావా, నేను చెప్పినట్లు చేయగలవా? అని అడిగారు. అపుడే తీర్మానం చేసుకున్నాను. నాకు దర్శనంలో మొదటిగా కనబడి చెప్పినపుడే ఈ సంభాషణ జరిగింది. యేసుని స్వరం వింటూనే ఉన్నాను. నా తండ్రి తలుపు మూసి నీవు క్రీస్తును నమ్మితే నా ఇంటిలో ఉండవద్దు వెళ్లిపో అని తలుపు మూసారు. తోబుట్టువులు దూరమైనా నా ప్రభువు తోడుగా ఉండి కృప చూపించుచున్నారు. ప్రభువుపై పూర్తిగా ఆధారపడి జీవించుట నేర్చుకున్నాను. చెన్నైలో హైకోర్టులో జడ్జిగా ఉన్న విశ్వాసితో దేవుడు వివాహం జరిగించాడు. 1996లో కుమారుడు, 1998లో కుమార్తెను దయచేసాడు. నావలె నెమ్మది లేక కుమిలిపోతున్న వారికి యేసును పరిచయం చేయాలని ఆశతో ఉండేవాడిని. టి.వి.లో సువార్త ప్రకటిస్తూ సాగిపోతున్నాను. భారత దేశమంతటా తిరుగుతూ సువార్త బోధించసాగాను. చెన్నైలో ఒక బాప్తిస్టు సంఘానికి కాపరిగా ఉంచారు. 30 మంది ఉండే వారితో కలిసి సేవ చేయాలన్నారు. నేడు 100 మంది కుటుంబాలు మారి క్రీస్తును ప్రేమించే సంఘస్తులుగా విస్తరించారు. నాకు చాలా ఆనందం కల్గిస్తున్నారు. చెన్నై సమీప గ్రామాలలో 6 స్థలాలలో సంఘాలు స్థాపించుటకు

సహాయం చేసారు. ఆయన కృప చాలా గొప్పది నశించిన నన్ను వెదకి రక్షించి దేశ విదేశాలలో సేవ చేయు ధన్యతనిచ్చారు. నేడు నా భార్య బిడ్డలు క్రీస్తు సేవలో సహకరిస్తున్నారు. కుమార్తె డెంటల్ డాక్టరుగా ప్రాక్టిసు చేస్తుంది. కుమారుడు సేవలో ఉన్నాడు. నేను నా ఇంటివారు యెహోవాను సేవిస్తున్నాము. నా పట్ల చేసిన మేలులకై దేవుని స్తుతించి ఘనపరుస్తున్నాను. నా కుమారుడు లండన్ యునివర్సిటీలో కోర్సు ముగించి పై చదువులకై సిద్ధపడుచున్నాడు. తప్పక మీ కుటుంబాలలో నెమ్మదినిస్తాడు భక్తసింగు గారే ఇంగ్లీషులో మాట్లాడారు, అబద్దాలాడరాదు, అడుక్కోవద్దు తృప్తితో ఉండు మనసంతా ఆయనే ఉండేవారు. క్రీస్తును గురించి ప్రకటిస్తూ యోహాను వలె, ఏలియా వలె అనేకులను క్రీస్తు కొరకు మార్చాలన్నారు. నాకు దేవుడు పేరు మార్చాడు నెహెమ్యా జాన్ అన్నాడు. నెహెమ్యాలా అనేక సంఘాలు కట్టాలని తెలిపారు. ఎన్నికలేని నన్ను బలమైన సేవకునిగా తీర్చిదిద్ది బలమైన సాక్షిగా నిలబెట్టుకొని ఆయన మహిమ పొందుతున్నారు. నా బిడ్డలు నా తరువాత సేవలో కొనసాగాలని నా ఆకాంక్ష, ప్రతి వ్యక్తి క్రీస్తు ప్రేమలో సాగిపోయి పరలోక వారసులు కావాలని నా ప్రార్థన. ఆయన కృప ఎంతో గొప్పది నిరీక్షణ లేక తిరుగుతున్న నాకు సేవ చేయు కృపనిచ్చారు. అబద్ధమాడవద్దు, ఆశించవద్దు అనేది భక్తసింగు గారి దగ్గర నేర్చుకున్నాను. దేవుని పాదాల దగ్గర నేర్చుకున్నాను. ఆయనను ఆనుకొని జీవిస్తే ఆయనే జ్ఞానం నేర్పుతున్నారు. ఎంత సేవ చేసినా ఆయన చేసిన మేలులకు ఋణం తీర్చుకోలేనని సంతోషంతో సేవ చేస్తున్నాను. చిన్న గుడిసెలలో ఉన్న వారికి దేవుని సువార్త ప్రకటించగా అనేకులు రక్షించబడి మందిరాలు కట్టుకుంటున్నారు మా పరిచర్య కొరకు ప్రార్థించండి అనేకులు మారాలని ప్రార్థించండి. ప్రభువు మీకు తోడుగా ఉండి నడిపించును గాక. ఆమెన్.



# 12. సింధీ వంశంలో పుట్టి విగ్రహాలను ఆశ్రయించిన నన్ను క్రీస్తు ప్రభువు రక్షించి సాక్షిగా నిలిపారు.

**శ్రీమతి సోని, రాజమండ్రి, తూర్పు గోదావరి**

**నీవలన బలము నొందు మనుష్యులు ధన్యులు యాత్రచేయు మార్గములు వారికి అతి ప్రియములు. కీర్తన 84:5**

**పరిచయం:**

నన్ను రక్షించిన ప్రభువుకు స్తుతి స్తోత్రము కలుగును గాక, యేసుప్రభువు నామములో మీకందరికి వందనాలు నా పేరు సోని, నేను నేను బెంగాలి సింధూ జాతిలో పుట్టి పెరిగాను. మా పిన్ని తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రిలో నివసించేది. ఆమె తన స్నేహితుల ద్వారా క్రీస్తే నిజమైన రక్షకుడని నమ్మింది. నా ఒంటరి జీవితంలో క్రీస్తును గురించి తెలిపింది. క్రీస్తును నమ్మి సాక్షిగా జీవిస్తున్నాను. నా జీవిత విశేషాలు వివరంగా తెల్పుటకు ఆసక్తి కల్గియున్నాను.



**నా పరిచయం :** నా సాక్ష్యమును యూట్యూబ్ ద్వారా పరిచయం చేసుకున్నాను విన్నవారు, పుస్తకములో సాక్ష్యం చదువు వారికి హృదయపూర్వక వందనములు.

మార్వాడీ కుటుంబంలో జన్మించాను, ముంబాయిలో కొంత కాలం గడిపాము అమ్మ నాన్న నేను చెల్లి, తమ్ముడు 5 మందిమి ఉండేవారము. పెద్దనాన్న నన్ను చాలా గారాభంగా పెంచారు. అతి గర్వము, అతిశయము ఉండేది, నాన్నతో ఎక్కువ సమయం గడిపేదాన్ని అమ్మ మాటలను లక్ష్యపెట్టెదాన్ని కాదు, చాలా కాలం వరకు క్రైస్తవుల దేవుడు క్రీస్తు అని తెలియదు. క్రైస్తవులను చూచినపుడు చిన్న జాతివారని వారిని చిన్న చూపు చూచేదాన్ని, ఇంటిలో నాకు ఇష్టమైనది దొరకనపుడు అన్ని వస్తువులు విసిరేసి అల్లరి చేసేదాన్ని, మార్వాడిలు దీపావళి బాగా ఆచరించేవారు గనుక బట్టలు కొనుటకు నేను అమ్మ షాపింగుకు వెళ్ళాము నేను నల్ల రంగు డ్రసు ఎంచుకున్నాను నల్లరంగు మంచిది కాదు అని వేరే రెండు డ్రస్సులు అమ్మ తీసుకుంది. చెత్త బుట్టలో పడేసి మూడు రోజులు అన్నం తినకుండా అలిగాను. మా కుటుంబంలో చాలా వేడుకలు జరిగేవి. రాఖీ పండుగ, పుట్టిన రోజు వేడుకలు జరిగేవి. కుటుంబంలో అందరం కలిసి సంబరాలు చేసుకునేవారము. ఆనందించేవారము, ఒకసారి తమ్ముడు

నన్ను ఎదిరించాడని కత్తెరతో కోయాలని వెంట పడ్డాను, ముంబాయిలో నాన్నగారు మంచి ఉద్యోగిగా ఉండేవారు. అమ్మ ఇంటిలోనే ఉంది మేము ఒక ఇంటిలో అద్దెకు ఉండేవారము. గతంలో ఆ ఇంటి యజమాని కోపంతో భార్యను చంపేశాడు, ఆ దురాత్మ అమ్మను తాకి హింసించగా అమ్మ మరణించింది. నేను 2002 నుండి 2005 వేరే ప్రాంతంలో ఉండి ఉద్యోగం చేసాను. 2005లో అమ్మ చనిపోయింది, నేను సనాతన ఆచారాలు పాటిస్తూ పూజలు బాగా చేసేదాన్ని, కొన్ని సార్లు మోకాళ్ళపై గుడి చుట్టు తిరిగేదాన్ని, గుడులను గోపురాలను దర్శించేదాన్ని నాకు కూడా ఆరోగ్యం బాగా ఉండేది కాదు, నాన్న నేను తమ్ముడు ఉన్న ఇంటిలో నాన్నకు తమ్ముడికి మాటలు ఉండేవి కాదు. తీవ్రంగా పోట్లట జరుగుట వల్ల ఇద్దరి జాతకాలు తీసుకొని పూజారికి చూపించడానికి ఢిల్లీ వెళ్ళాను, చూపించినా ఏమి మార్పు రాలేదు చాలా నిరుత్సాహం కలిగింది, నాలో దురాత్మ చేరి నీవు ఎందుకు పనికి రావని నిరుత్సాహ పరచగా నీ బ్రతుకు ఎందుకు? మరణించు అని ప్రశ్నించగా రెండు అంతస్తుల మేడ నుండి కింద పడిపోయాను

నేను మరణించలేదు గానీ తీవ్రంగా గాయపడ్డాను, చాలా రక్తము కారిపోయింది పల్స్ చాలా కోల్పోయాను, మరణావస్థలో ఉండగా ఆసుపత్రికి తరలించారు కొందరు విశ్వాసులు క్రీస్తు ప్రేమ కల్గి ఆకలి కల్గినవారికి అన్నం పెట్టుట, వస్త్రహీనులకు బట్టలు ఇవ్వడం, అవసరంలో ఉన్న వారిని ఆదుకొనుట జైలులో ఉన్నవారిని దర్శించి కరపత్రాలందించుట, ఆసుపత్రిలో రోగులను పరామర్శించుట చేస్తారు అదే పద్ధతిలో దేవుని ప్రేమ వారిని బలవంతం చేయగా నా పడక దగ్గరకు వచ్చి నీ కొరకు యేసు నామంలో ప్రార్థన చేయనా అని అడిగింది. సరే అన్నాను నా కొరకు ప్రార్థన చేసింది గతంలో మా పిన్ని క్రీస్తును నమ్మినందున నాకొక బైబిలు బాల్యంలో ఇచ్చింది అది ఇంట్లో దాచుకున్నాను, ఆ రోజుల్లో నిత్యం పూజలు చేసే అమ్మ నా దగ్గర ఉన్న బైబిలు తీసుకొని చింపివేసింది. నన్ను కొట్టింది ఆ పుస్తకం జోలికి పోవద్దని బెదిరించింది. ఆ తరువాత నేను బైబిలు చదువుటకు భయపడి మానుకున్నాను క్రైస్తవ సోదరి ప్రార్థించిన తరువాత నాకు స్వస్థత లభించింది. ఆమెను తిరిగి చూడాలని చాలా ప్రయత్నించాను. ఆమె కనిపించలేదు నా స్నేహితులతో కలిసి నా అనుభవాన్ని చెప్పాను. క్రైస్తవ విశ్వాసి ప్రార్థించగా నాకు స్వస్థత లభించిందని తెలిపాను వారు అన్యులు గనుక నా మాటలు త్రోసివేసారు. క్రైస్తవుల దేవుడు సిలువలో శ్రమపడిన దేవుడు నీకెందుకమ్మా, నీవు కూడ శ్రమల పాలు కాగలవు జాగ్రత్త అన్నారు. నా



తల్లి మరణం తరువాత నా తమ్ముడు నాన్నపై అలిగి ఇల్లు వదిలి వెళ్ళిపోయాడు, చెల్లికి వివాహమయి సంతోషంగా ఉంది, తమ్ముడు దక్షిణ ఆఫ్రికాలో స్థిరపడ్డాడు, నేను 2002 నుండి ఉద్యోగం చేసేదాన్ని. మంచి సమర్థత గలదాన్ని గనుక ఒక ఎలక్ట్రిక్ షోరూంలో సేల్స్ ఎక్సికిటివ్‌గా నా ఉద్యోగంలో మంచి స్థిరత కల్గి ఉండగా ఒంటరిగా ఉంటూ జీవించాను. ముంబాయి నుండి నాసిక్‌లో నాన్న దగ్గరకు చేరాను. నాన్నకు అనుకోకుండా బ్రేయిన్ హెమరేజ్ వచ్చింది, నేను అక్కడే నీట్ కంపెనీలో ఉద్యోగంలో చేరాను. తమ్ముడు కూడా వచ్చాడు. నాన్న నీరసంగా మారాడు చాలా పరిచర్య చేయవలసి వచ్చేది. అనుకోని పరిస్థితిలో నాన్న మరణించాడు చిన్నాన, చిన్నమ్మ ఆదరించడానికి వచ్చారు. తమ్ముడిని నాతో ఉండమని బ్రతిమిలాడాను, తమ్ముడా నీవు నా దగ్గర ఉంటే నాన్న బ్రతికేవారు అన్నాను. నా మాటలు తమ్ముడికి కోపం తెప్పించాయి, నాన్న శవం మీద ఉమ్మివేసి ఇంటి నుండి కోపంతో వెళ్ళిపోయాడు. గతంలో నాకు ప్రార్థన చేసిన వారు నాన్న దగ్గర ప్రార్థించి బైబిలు ఇచ్చారంటా నేను ఆ బైబిలు స్వీకరించాను గానీ చదువలేదు, మా పిన్ని క్రీస్తును నమ్మింది. నా బాధ చూసి క్రీస్తును నమ్ముకోమని పదే పదే చెప్పేది. నేను ఇష్టపడలేదు స్నేహితులు కూడా నాకు దూరమయ్యారు. గతంలో వస్తువులు విసిరేసిన అనుభవం చూసి ఈ అమ్మాయి పిచ్చిది ఆమె దూరంగా ఉందామని విమర్శించేవారు. ఈ రీతిగా మూడు నెలలు ఒంటరిగా మిగిలాను. నాన్న 12 రోజుల కర్మ కాండ ముగిసాక తమ్ముడు బంధువులు దూరమయి, బంధువులు, స్నేహితులు దూరమయి నిరాశలో మునిగాను.

ఉద్యోగంలో సమయం గడిపి దిగులు మర్చిపోవాలని శ్రద్ధగా చేయగా ప్రమోషన్ లభించింది. నాతోటివారంతా అసూయతో నాపై దొంగతనాన్ని మోపారు. లేని తప్పులు మోపి తీవ్రంగా బాధించారు. పాలకొల్లులో వదిన వరుస ఆమె ప్రభువును నమ్ముకో నీ సమస్యలు పోతాయని తెలిపింది. నా స్వార్థం కొరకు బాధలు పోతాయని ప్రార్థన చేయుటకు ఆరంభించాను. దేవునికి ఇష్టమయి కాదు మనసు ప్రశాంతత కొరకు చర్చికి వెళ్ళేదాన్ని. కాస్త ప్రశాంతంగా ఉండేదాన్ని చర్చి గోడలపై వాక్యాలు చదివేదాన్ని

నేనే మార్గమును సత్యమును జీవమును నా ద్వారానే తప్ప ఎవడును తండ్రి యొద్దకు రాడు యోహాను 14:6

నిన్ను విడిపించి గొప్ప చేసెదను, నీ శత్రువులతో పోరాడుతాను నీకు తోడుగా ఉంటాను యుద్ధము యెహోవాదే అనే వాక్య పరిచర్య చేసే భక్తుల మాటల ద్వారా వాక్యం ద్వారా వినేదాన్ని వాటి గురించి తెలుసుకున్నాను.

టి.వి.లో దైవ సందేశాలు ఊరట కల్గించేవి, పాల్ దినకరన్ సందేశం ఇష్టపడేదాన్ని పిన్ని హెచ్చరికలు విసుగు అనిపించేవి, తీవ్ర నిరాశలో ఆత్మహత్య చేసుకోవాలనిపించేది. నా విగ్రహ పూజ మానలేదు, శివ పూజలు, 21 రోజులు ఉపవాసాలు ఉండేదాన్ని. ఫలితం రాలేదు, మనుషులపై విరక్తి కలిగింది, కోపం ద్వేషం పెరిగింది, ఆత్మహత్య చేసుకోవాలని ఉండేది. మా పిన్ని ముంబాయికి షాపింగు పనులకై వస్తానన్నది. కొంత మార్పు ఉంటుందని ఆహ్వానించాను, నేను చనిపోవుటకు ముందుగా ఆమెను చూచి ఆఖరి మాటలు చెప్పుకోవచ్చునని తలంచాను. నా మనసులో ఆలోచన ఏదనగా మరణిస్తాను గనుక అందరి బంధువులతో సమాధానపడాలి. నా వల్ల ఎవరికి సమస్య రాకూడదని తలంచాను, నా మాటల్ని ఎవరు సరిగ్గా అర్థం చేసుకోలేకపోయారు ఉద్యోగం మానేసాను. మా పిన్ని వచ్చింది. ఆప్యాయంగా మాట్లాడింది, ఆమె ఇంట్లో ఉండగా నేను రోడ్డు మీదకు వెళ్ళాను ఎదురుగా లారి వచ్చింది కింద పడి మరణించాలనుకున్నాను కానీ ఎవరో లాగినట్టు అనిపించింది. నన్ను చావనీయడం లేదు అనుకున్నాను. దగ్గరలో ఉన్న మందిరానికి వెళ్ళాము. ఒక స్వరాన్ని విన్నాను ఇంటికి వచ్చిన పిన్ని దగ్గరకు వెళ్ళు అన్నారు. ఇంటికెళ్ళి కిందికి దూకేయాలనుకున్నాను అక్కడ పిన్ని కనిపించింది. ఆమె చూస్తుందని ధైర్యంగా వెళ్ళాను. పిన్నితో గొడవ పెట్టుకొని ఎంతకాలం క్రీస్తు గురించి చెప్పి ఎంత కాలం విసిగిస్తావు అన్నాను. సరే నీవు చాలా పూజలు చేసావు కదా ఏమైనా లాభం చేకూరిందా అని చెప్పి ఎందరో భక్తుల జీవిత చరిత్రలను గూర్చి చెప్పి వివరించింది. క్రీస్తు ఆదరించి ప్రేమించేవాడని వివరంగా తెలిపింది. ఆ రాత్రంతా వాదిస్తూనే గడిపాము. క్రీస్తు నీతో మాట్లాడినట్లు నాతో మాట్లాడితే ప్రభువును నమ్ముతానని చెప్పాను. పిన్ని ఎంతో శ్రద్ధగా చెప్పినందుకు చాలా ఏడ్పు వచ్చింది. నన్ను అందరు విడిచిపోయారు అని బాధపడగా మెల్లని స్వరం వినిపించింది. నిన్ను విడువను ఎడబాయను అని స్వరం వినిపించారు. తెలుగు నాకు బాగా అర్థమవుతుంది. విడువను అనేమాట అర్థమయింది కాని ఎడబాయను అనే మాట అర్థం కాలేదు.

తెలుగులో హిందీలో మాట్లాడగలను ఈ మాటలు ఎవరు చెప్పారని చుట్టూ చూచాను ఎవరు కనిపించలేదు. రెండవ సారి అదే స్వరంతో అదే మాటలు చెప్పారు. నాకు తల్లితండ్రి దూరమయ్యారు, తమ్ముడు వదిలి వెళ్ళిపోయాడు అని దు:ఖపడే సమయంలో తల్లి వలె నిన్ను ఆదరిస్తానని మాటలు విన్నాను. నా తలంపులకు అనుగుణంగా దేవుని మాటలు వినిపించాయి. నాకు వినిపించిన మాటల గురించి



మా పిన్నితో చెప్పగా బైబిలులోని వాక్యం హెబ్రీ 13:6లో ఉంది అని తెలిపింది. చాలా ఆనందం కలిగింది. పిన్ని తనతో రాజమండ్రి రమ్మని పిలిచింది. నేను కాదనలేక వెళ్ళాను, తాను వెళ్ళే చర్చికి తీసుకొని వెళ్ళింది. ఆరాధనకు వెళ్ళిన అనుభవం ప్రథమం. నాకు పాస్టరు గారు చెప్పిన ప్రసంగం అర్థం కాలేదు. పిన్ని కుటుంబంలో కూడి భక్తితో కుటుంబ ఆరాధన చేసుకునేవారు. నాకు చాలా శాంతి లభించింది. ఆ పాస్టరు గారి మాటలు అర్థం చేసుకొనుటకు గ్రహించాను. దేవుడే తనతో మాట్లాడించాడని తెలిపింది.

పిన్ని ధైర్యం చెప్పింది. ఈ అనుభవాలన్ని నాకు క్రీస్తు పట్ల నమ్మకం కల్గించాయి. నిజమైన దేవుడు యేసేనని ఆయనను వెంబడించాలని నిర్ణయించుకున్నాను. మరొక వారం చర్చికి వెళ్లగా యేసు ప్రభువు తల్లిలా లాలించును అని వాక్యం చెప్పాడు. నా విశాసం దృఢంగా మారింది. మా పిన్ని మాటలను అసహ్యించుకునే నేను ఈ మార్పు వలన మరి యెక్కువగా దేవుని మాటలు వినాలని అడిగి తెలుసుకునే దాన్ని. చాలా ప్రశ్నలు కల్గినపుడు పిన్ని వాటికి జవాబు చెప్పేది. దేవుని అడిగితే జ్ఞానమిస్తారని తెలిపింది. వాక్యం కూడ అర్థం చేసుకునే అవగాహన వస్తుందని తెలిపింది. ఇంగ్లీషు బైబిలు ఇచ్చి చదువుకోమన్నది. నేనే మార్గం, సత్యం, జీవం అన్న మాటలు ఎక్కడున్నవో అర్థమయింది. తెలుగు నేర్చుకొని బైబిలు అర్థం చేసుకోవాలనుకున్నాను. దేవుని ప్రార్థించే సమయంలో వాక్య జ్ఞానం కావాలని అడిగి ఒక్క సంవత్సరంలో బైబిలు చదువుటకు నేర్చుకున్నాను.

**క్రీస్తును ప్రేమించి సేవలో పాల్గొనుట :**

నేను క్రీస్తును నమ్మి వాక్యం వింటూ క్రమంగా చర్చి కార్యక్రమాల్లో పాల్గొనుట ద్వారా పాప క్షమాపణ పొంది బాప్తిస్మంకు సిద్ధపడ్డాను. నా పాపాలు ఒప్పుకున్నాను, నా బలహీనతలు కన్నీటితో ఒప్పుకున్నాను, నా పాపాలు క్షమించి రక్షణానుభవం కల్గించారు. ఎంతో సంతోషంతో క్రీస్తును స్తుతించాను. నమ్మి బాప్తిస్మం పొందితే రక్షింపబడుదురు అన్న వాక్యం ద్వారా బాప్తిస్మం తీసుకుంటానని పాస్టరు గారిని అడుగగా ప్రత్యేక తరగతులు బోధించారు. నీటి బాప్తిస్మం తీసుకున్నాను.

యెషయా 61 అధ్యాయం ద్వారా మాట్లాడారు. కళ్ళు మూసుకొని ప్రార్థించినపుడు దర్శనం లభించింది. నాలో క్రమంగా కోపం పోయింది. యధార్థంగా, నీతిగా జీవించుటకు నన్ను ప్రభువు సిద్ధపరుస్తున్నారు. కొన్ని బలహీనతలు పోలేదు.

కోపం సూర్యుడు అస్తమించు వరకు పోవాలి కద. దేవునికి లోబడి కోపం తగ్గించుకున్నాను. చాలా మంది యవ్వనస్థులు రక్షణ పొందాక దేవుని సేవ చేయాలని చాలా తపిస్తారు ఆవేశంలో నిర్ణయం తీసుకుంటారు, నేను కూడ నా సాక్ష్యం ద్వారా దేవునికి సేవ చేయాలనుకున్నాను. నేను మొఱపెట్టగా శ్రమలో తోడై ఉండి నడిపిస్తానన్నారు, పరిచర్య అంత సుళువైనది కాదు. నాకు క్రైస్తవుల నుండే ఎక్కువ శ్రమలు విమర్శలు ఎదురయ్యాయి. ప్రభువు నాతో మాట్లాడి ఆదరించి ధైర్యం చెప్పేవారు. చాలా ఊరట పొందేదాన్ని. రక్షణానుభవమును బట్టి నా భక్తిని అంగీకరించారు. కొన్నిసార్లు నా బాధలో నుండగా ప్రార్ధించినపుడు ప్రభువు తన కౌగిలిలోకి తీసుకున్నాడు. గాంధీ గారు బైబిలు వాక్యాన్ని ఇష్టపడేవారు కానీ క్రైస్తవుల ప్రవర్తనను ఇష్టపడేవారు కాదు. క్రైస్తవులు క్రీస్తుకు అవమానకరంగా జీవిస్తున్నామని గ్రహింపు లేనివారిగా జీవిస్తున్నారు. కొన్ని నిందలు విమర్శలు నన్ను బాధించగా మరలా ఆత్మహత్య చేసుకోవాలనుకున్నాను నది తీరానికి వెళ్ళాను ఆ క్షణంలో ఒక స్నేహితురాలి నుండి ఫోను వచ్చింది. నీవు ఎవరి కొరకు ఈ ప్రాంతం వచ్చావు పిన్ని సేవించే దేవుని నమ్మాలని వచ్చావు కద అని గద్దించింది. నన్ను ఆత్మీయతలోకి నడిపించినవారే నన్ను అవమానపరిచారు. ఆ తరువాత అమ్మమ్మ గారి ఇంటికి వచ్చాను. అక్కడ దగ్గర ఉన్న ఒక చర్చికి వెళ్ళాను. ఒక ఆపిల్ పండు తీసుకొని తింటుండగా అది లోపల కుళ్ళిపోయింది. నా జీవితం కూడ కుళ్ళిపోయింది అని బాధపడ్డాను. గతంలో దేవుడు నన్ను ఎంతగా ప్రేమించాడో ధ్యానించి నేర్చుకున్నాను. చర్చి దగ్గర తమ్ముడు నన్ను చేరి మంచి ఆపిల్ అందించాడు. అక్కడ ఎందరో ఉన్నారు కానీ ఆ బాబు ఇచ్చాడు. చాలా మధురంగా ఉంది నా జీవితం అలా ఉంటుందా అని ఆలోచించాను. ప్రభువు నాకు సంతోషాన్ని ఇచ్చారు. ప్రభువు నాకు ఆశీర్వాదాన్ని దాచి ఉంచారని నమ్మాను. బాప్తిస్మం తీసుకున్న తరువాత కూడ కొన్ని పొరపాట్లు చేస్తుంటాము చిన్న తప్పులు పెద్ద తప్పులు చేస్తుంటాము దేవుడు దయగలవాడు ఆయన దగ్గర ఒప్పుకొని విడిచి పెట్టాలి అని నేర్చుకోగలిగాను. ప్రతి బలహీనతకు దేవుని దగ్గర క్షమాపణ అడిగి నెమ్మది పొందేదాన్ని. ప్రతి సమస్యకు జవాబు ప్రార్ధనగా గుర్తించాను. నా జీవితం క్రీస్తు ప్రేమలో సాగిపోతున్నాది. నన్ను వెదకి రక్షించిన క్రీస్తుకే మహిమ కలుగును గాక. దేవుడు మిమ్ములను దీవించును గాక ఆమెన్.



# 13. క్రీస్తును ఎరుగని కుటుంబంలో జన్మించగా క్రీస్తును గూర్చి స్నేహితులు పరిచయం చేయగా ఆధ్యాత్మిక అనుభవంలో రక్షణ స్థిరతలో నడిపించిన క్రీస్తుకే సాక్షిగా ఉన్నాను.

**శ్రీ జి. కె. రెడ్డి గారు, హైదరాబాదు,**

**అప్పుడునేను ఎవని పంపెదను? మా నిమిత్తము ఎవడు పోవునని ప్రభువు సెలవియ్యగా వింటిని. అంతట నేనుచిత్తగించుము నేనున్నాను నన్ను పంపుమనగా**

**యెషయా 6:8**

**పరిచయం:**



ప్రభువు నామములో మీకు వందనములు. నా పేరు జి.కె.రెడ్డి మా గ్రామము కోకిల పాడు, తిరువూరు మండలం, కృష్ణా జిల్లా. మా తల్లిదండ్రులు వ్యవసాయం చేసేవారు. తిరువూరు దగ్గర మారు మూల గ్రామంలో జన్మించాను. 6 మంది సంతానములో 4 మగ పిల్లలు, 2 ఆడ పిల్లలు, మా మెట్ట పొలాలను వర్షధార పొలాలుగా సాగు చేసేవారము. కొద్ది పాటి భూములు మాకుండేవి. వర్షాలకు పండే పంటలతో జీవనం కొనసాగించే వారము. మాకందరికీ చదువుకోవాలనే ఆశ ఉండేది. మా కుటుంబంలో అందరి కంటే నేను చిన్నవాడిని. నాకు ఇద్దరుఅక్కలు, ముగ్గురు అన్నయ్యలు ఉన్నారు పెద్దన్నయ్య కొంచెం చదివి నాన్నతో వ్యవసాయంలో సహాయం చేస్తున్నాడు. చిన్న అన్నయ్యకు డాక్టరు చదువాలనే కోరిక ఉండేది. చాలా ఖర్చు అయ్యేది కొన్ని సార్లు అప్పులపాలయ్యేవారము. మేమంతా చదువుపై ఆసక్తి చూపేవారము. మూడవ అన్నయ్య డిగ్రీ చేశాడు.

మా ఊరులో 10వ తరగతి చదివాక తిరువూరులో ఇంటరు చదివే రోజుల్లో ఒక మంచి క్రైస్తవ స్నేహితుడుండేవాడు. అతని పేరు సుధాకర్ అతని వల్ల డిగ్రీ చదువుటకు ప్రోత్సాహం పొంది విజయవాడ లయోలా కాలేజిలో చేరాడు, నేను అతనితో పాటు కాలేజిలో చదువసాగాను, హాస్టలు ఫీజు, కాలేజి పుస్తకాల ఫీజు

చాలా అవసరం ఉండేది. ఇంటి నుండి ఆర్థిక సహాయం పొందుట క్లిష్టంగా తోచింది. స్కాలర్ షిప్ వస్తుందని ప్రోత్సహించాడు నాకు కాలేజిలో సీటు లభించింది. కాథలిక్ హాస్టలు అందరికీ ఒక్కటే ఉండేది. నేను అప్లై చేసుకోగా సీటు వచ్చింది. ఉదయ కాలం కాథలిక్ చర్చికి వెళ్ళి వారందరితో కలిసి వెళ్ళేవాడిని, మొదటి సంవత్సరం పూర్తయింది. ఇంగ్లీషు మీడియంలో చేరినందున రాణించలేకపోయాను. యం.యస్సిలో చేరాలంటే చాలా ఎక్కువ మార్కులు రావాలి గనుక చాలా శ్రద్ధగా చదువుటకు ఆరంభించాను, నాకు ఇద్దరు క్రైస్తవ స్నేహితులుండేవారు. రవి కుమార్, సుధాకర్ మంచి స్నేహితులు, వారు క్రీస్తును గురించి బోధించేవారు. కొద్దిగా విశ్వాసం ఉండేది. ఆర్థికంగా సహాయం చేస్తే, మంచి మార్కులు వస్తే క్రీస్తును నమ్ముతానని తలంచుకొనేవాడిని. 1991లో ఒంటరిగా వెళ్ళగా ప్రార్థించు కోవాలనిపించింది. హృదయం తెరువబడ సాగింది. పరీక్షల ముందు ఒక రాత్రి వేళ దేవుని ధ్యానంలో గడిపాను. నా పాపాలు క్షమించమని మాత్రమే అడిగాను. అప్పటికి క్రీస్తు రక్తం మాత్రమే పాపాలు క్షమించును అనే సత్యం తెలియదు. క్రీస్తు వెలుగైయున్నాడు గనుక ఆ వెలుగు నాపై ఉదయించుట గమనించి క్రీస్తు నన్ను అంగీకరించిన భావంతో పరమానందభరితుడనయ్యాను మా లెక్చరరు గారు మంచి విశ్వాసి సిరాజ్ గారికి మా అనుభవం వివరించాను. ప్రభువు నన్ను దర్శించాడని చెప్పారు. నా స్నేహితులంతా నన్ను నడిపించారు. వారు కాలేజిలో బైబిలు స్టడీ ఆరంభించారు. నేను ఏకీభవించాను ఆ రీతిగా  విశ్వాసంలో అభివృద్ధి చెందసాగాను బైబిలు ఎలా చదవాలి? ఎలా ప్రార్థించాలో నేర్పగా దేవునిపై ఆధారపడి దేవుని సన్నిధిలో గడుపుట ఆరంభమయింది.

రెండవ సంవత్సరం చివరికి వచ్చాను. సహవాసంలో చాలా ఎదిగాను. నన్ను ప్రభువు మార్చాడు, నా పాప జీవితం మారింది. అబద్ధాలు ఆడడం మానేశాను, సినిమాలపై ఇష్టం తగ్గింది. లోక సంబంధమైన విషయాలు చాలా అపవిత్రంగా తోచాయి. దేవునితో వ్యక్తిగతంగా గడుపుట అలవాటయింది. దేవునిపై ఆధారపడుట ఎక్కువైంది. పరీక్షలు అయిపోయాక ఇంటికి వెళ్ళాను భక్తి గల సహవాసం దూరమయింది. లోకంలోకి జారిపోసాగాను, ప్రార్థించడానికి అవకాశం ఉండేది కాదు. స్కూల్లో చిన్న ఉద్యోగం చేసుకోమని స్నేహితుడు ఇచ్చిన సలహా మేరకు టీచరుగా చేరాను. కొన్ని నెలలు పని చేసాను. యవనస్థులు పాల్గొనే ఇవాంజిలికల్ ఫెలోషిప్‌లో చేరాను. మరలా విశాసంలో బలపడసాగాను. బి.యి.డి చదువుటకు మచిలీపట్నం వెళ్ళాను. ఆ సహవాసంలో చేరాను. నాకు ఒక ఉద్యోగం కావాలని



వరల్డ్ విజన్ ఆఫ్ ఇండియాలో అప్పారావు అనే స్నేహితుడి ద్వారా ఆ సంస్థలో చేరి ఉద్యోగం చేయుటకు ఆరంభించాను. ఏ ప్రాంతమైనా వెళ్లగలవా అని ప్రశ్నించారు పేద వారికి సహాయం చేయడానికి ఒంగోలు ప్రాంతంలో మారు మూల గ్రామంలో పని చేయుటకు వెళ్ళాను. పేదవారికి వస్తువులు ఆర్థిక సహాయం అందించవలసి వచ్చేది. వారందరిని దేవునిలో నడిపించవలసి వచ్చేది. మంచి పాత్రగా వాడబడేవాడిని. ప్రార్థన ఉదయాన్నే చేసుకోవడం వాక్యం చదవడం ఆసక్తిగా కొనసాగేది, ఆ తరువాత వారికి ఇష్టమైన కార్యక్రమాలు పూర్తి చేసి ఇల్లు చేరేవాడిని. స్థానిక పాస్టరుగారితో కలిసి పరిచర్యలో పాల్గొనుట, రోగుల కొరకు ప్రార్థించుటలో నిమగ్నమయ్యేవాడిని. వ్యక్తిగతంగా పూర్తిగా దేవునిపై ఆధారపడుతూ ఆత్మీయంగా అభివృద్ధి చెందసాగాను. ప్రతి దినం దేవునితో సమయం గడపనిచో ఆనందం లభించేది కాదు. పరిశుద్ధత కావాలంటే ఆ అనుభవం కావాలనిపించేది. అక్కడ నివసించేవారంతా నన్ను గమనించి నేను భయభక్తులు కలిగి ఉన్నాను అని గమనించి చాలా గౌరవించేవారు.

ఆ సమీపంలో ఉన్న గ్రామంలో తుఫాను వచ్చింది. గృహాలు కొట్టు కొని పోయే పరిస్థితి వచ్చింది, మేమంతా ఒకే షెడ్‌లో తల దాచుకున్నాము. అక్కడ స్థానికంగా ఉన్న వ్యక్తి నన్ను చూచి మీరు మాతో ఉంటే తుఫాను రాదు లేదంటే మేము కొట్టుకొని పోతాము అన్నాడు. మీ ప్రార్థన దేవుడు వింటాడు అని అడిగారు. గొప్ప సాక్ష్యం వినుట సంభవించింది. రెడ్డిగారు మాతో ఉంటే ప్రభువు మాతో ఉంటాడు అన్నారు. వారు సంతోషం పొందడానికి అక్కడే ఉన్నాను. మా అధికారులు సహించలేక నన్ను ఇంటికి పంపదలిచారు. ప్రభువే నిలబెట్టారు. అధికారులు అకారణంగా నాపై నెపములు మోపారు. అదే నేరం చేసిన వారు దానిలో ఇరుక్కునేలా ప్రభువు సహాయం చేశారు. ఆ తరువాత సోషల్ వర్కరుగా పని చేసిన నన్ను మేనేజరుగా ప్రమోషన్ ఇచ్చారు దేవుని హస్తమే అని నమ్మాను. మరలా మచిలీపట్నం చేరాను. అక్కడ సముద్ర తీరాన చాలా గ్రామాలు ఉండేవి. మేము ఉండే గ్రామం రెడ్డి పాలెం అక్కడే కంసాలి పాలెం ఉండేది. కొందరు స్థానిక విశ్వాసులతో పరిచయాలు ఏర్పడ్డాయి. దీనబంధు గొప్ప విశ్వాసి లెక్చరరుగా ఉద్యోగం చేసేవారు. భార్య గొప్ప పరిచర్య చేసేది. కొందరం విశ్వాసులం కలిసి ప్రార్థనకు కూడుకునేవారము. నన్ను చాలా ప్రోత్సహించారు. నేను ఏకాంత సమయం గడుపుచుండగా మంచి దర్శనమిచ్చారు. అనేక మంది ఆవులను పశువులను చూపారు. పిల్లలకు స్కూలు ప్రోగ్రాము ఆరంభించాము. అక్కడ విశ్వాసులను ప్రోత్సహించి ఆరోగ్యపరంగా సలహాలు

ఇచ్చేవారము. వారికి అవసరం ఉన్నవి ఇచ్చి వారితో కలిసి జీవిస్తూ వారికి మాదిరిగా జీవించేవారము. హిందువుల మధ్య సాక్షులుగా జీవించేవారము. పిలిచిన వారి ఇంటికి వెళ్ళి వాక్యం చెప్పి ప్రార్థన చేసేవారము. కంసాలి పాలెంలో యవనస్థులను సమకూర్చి సముద్ర తీరం చేరాను. ఇసుకలో మోకరించి ప్రార్థించి జవాబు, శక్తి పొందేవారము. వచ్చిన వారిలో రోగస్తుల కొరకు, దయ్యం పట్టినవారి కొరకు ప్రార్థన చేసేవారము. విడుదల కొరకు పట్టుదలతో కనిపెట్టేవారము. సువార్త ప్రకటించుటకు దేవుడు నన్ను బలంగా వాడుకున్నాడు. ప్రాజెక్టు మేనేజరుగా సమర్థవంతంగా నిర్వహించగలిగాను. ఎందరికినో దేవునిలో నడిపించే భాగ్యమిచ్చారు. దేవుని నామానికి మహిమ కలిగింది. ప్రత్యేకమైన జీవితంలో ప్రజల మధ్య ప్రత్యేకత కల్గింది. వరల్డ్ విజన్ వారు ప్రత్యేక ఆఫర్ ఇచ్చారు. మద్రాసుకు వెళ్ళి ఇంటర్వ్యూకు హాజరయ్యాను. నన్ను సెలెక్టు చేసారు. ఉద్యోగమిచ్చారు. అది నేషనల్ క్రైస్తవ ఆర్గనైజేషన్ గతంలో పని ప్రాజెక్టు పని అయితే ఇది ఇంకా పెద్ద పని 1991లో జరిగింది. నాకు వివాహం జరిగింది. నా భార్య హైదరాబాదులో ఉద్యోగం చేసేది. నాకు ప్రభువు దయ వల్ల ఒక పాపా బాబు పుట్టారు. ఒంగోలు నెల్లూరు ప్రాంతాలలో పని చేస్తూ వారిని ఆత్మీయంగా బలపర్చేవాడిని. మూడు రోజులకు ఒకసారి సువార్త ప్రకటించగా చాలా ఆనందించేవాడిని. ఆ ప్రాంతంలో 20 మంది బాప్తీస్మం తీసుకున్నారు. పాస్టరు గారి ద్వారా బాప్తీస్మం పొందారు. హైదరాబాదు దగ్గరలో శాంతి నగర్ ఉండేది. అక్కడ ప్రాజెక్టు కొరకు నన్ను పంపారు. కొన్ని గ్రామాలను అడాప్టు చేసుకున్నాము. వారి గ్రామాలలో గవర్నమెంటు వారితో కలిసి కొన్ని పథకాలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాము. పిల్లలకు విద్యా బోధన త్రాగు నీరు, వసతి కల్పించాము. విద్యకు సపోర్టు చేసేవారము. ప్రభువు పేరట మంచి కార్యక్రమాలు చేపట్టినందుకు అబద్ధాలు చెప్పకుండా నిజాయితిగా జీవిస్తామనే నమ్మకం మా పనిచర్యలో ఫలితాలుగా మిగిలాయి. మంచి విలువలు గల పునాదితో గవర్నమెంటుకు సహకరిస్తున్నందుకు మంచి సాక్ష్యం మిగిలింది. మేము ఒక గ్రామంలో నీటి వసతి పైపు లైన్ ఆరంభించక ముందు ప్రార్థించాము. ఆ స్థలంలో నామకార్థ క్రైస్తవులుండేవారు వారికి ఇష్టం లేనివారిని కొట్టేవారు. అక్కడ సువార్త లేదు. ఆ ప్రాంతంలో 10 సంవత్సరాలుగా పని చేసాను. అనేకులను బలపరిచేవారము. వీరంతా మంచి చేస్తారనే గౌరవముతో నమ్మారు. సర్పంచు, పెద్దలు విలువనిచ్చి ఆహ్వానించేవారు. ఆ నేల ఆత్మీయంగా మెత్తబడింది. గ్రామాలలో సువార్త బోధించగా కొట్టకుండా ఉండేవారు. 15 ఆరాధన స్థలాలు స్థిరపడ్డాయి, ఆ ప్రార్థన గుంపులలో ఉజ్జీవం కొనసాగింది. ఆ ప్రాంతంలో



కొండలలో కంకర కొట్టేవారు అక్కడ వారికి సువార్త ప్రకటించేవారము. ఒక స్కూలు బిల్డింగు కట్టించాము. సువార్త చెప్పి నడిపిస్తూ ఆదివారం ఆరాధన ప్రారంభించాము. వరల్డ్ విజన్ ద్వారా 100కు పైగా ఇళ్ళు కట్టించాము. ఆత్మీయంగా భూమి సాగు చేయగలిగాము. అందరి హృదయాలు మెత్తబడ్డాయి. దేవుని పని ఆ ప్రాంతాలలో సవ్యంగా కొనసాగింది. ఆ ప్రాంతంలో సండే స్కూలు ఆరంభించాము. 60 మంది సువార్త ద్వారా స్థిరపడి క్రమంగా ప్రార్థనలకు వచ్చేవారు.

నా పిల్లలు విద్యాభ్యాసం ముగించారు. ఉన్నత విద్యగా బి.టెక్‌లో ఇద్దరు జాయిన్ అయ్యారు. బాబుకు ఉద్యోగం వచ్చింది పాప అకౌంటెంట్ యంయస్‌లో చేరింది. పాప కూడా అమెరికాలో స్థిరపడింది. పిల్లలిద్దరిని భక్తితో పెంచాను. ఉదయాన్నే పక్షులు దేవుని స్తుతిస్తున్నాయి మనం కూడా దేవుని స్తుతించాలని నేర్పాను. బాప్తీస్మం తీసుకున్నారు, ఆత్మీయంగా స్థిరపడ్డారు. బాబు న్యూజెర్సీలో జాబు చేస్తూ సంఘ కాపరికి సహకరిస్తున్నాడు. పాపకు పాస్టరు గారి అబ్బాయితో వివాహమయి అట్లాంటలో స్థిరపడింది. పిల్లల జీవితాల్లో ప్రభువు ఉన్నారు ఆత్మీయంగా స్థిరపడ్డారు. ఆయన రాజ్యానికి అందరిని హక్కు దారులుగా చేసి ఆయన రాజ్య వ్యాప్తి కొరకు కృషి చేయాలని అందరు ఆయనకు సాక్షులుగా జీవించాలని నా ప్రార్థన. ప్రభువు అందరిని దీవించును గాక. ఆమెన్.

# 14. దేవుడు ఎవరు అని ఆలోచనతో ఉండగా స్నేహితులు మందిరానికి నడిపించారు క్రీస్తు శక్తిని కనుగొని రక్షణ పొంది సేవకుడనయ్యాను

**శ్రీ భీమా రెడ్డి గారు, హైదరాబాదు,**

**అతని మూలముగా అందరు విశ్వసించునట్లు అతడు ఆ వెలుగును గూర్చి సాక్ష్యమిచ్చుటకు సాక్షిగా వచ్చెను. యోహాను 1:7**

**పరిచయం:**

ప్రభువును రక్షకుడైన జీవము గల దేవుని పేరున మీకు శుభాభివందనములు. నా పేరు భీమా రెడ్డి తిరుపతిలో పుట్టి పెరిగాను. సాంప్రదాయ కుటుంబంలో విగ్రహారాధన చేయు కుటుంబంలో పుట్టి పెరిగాను క్రీస్తే నిజ రక్షకుడని ఎవరు నాకు చెప్పలేదు. మా తల్లిదండ్రులకు ముగ్గురు సంతానములో నేను రెండవవాడిని. దేవుడు తల్లి గర్భములో ఉండగా నన్ను ఏర్పచుకున్నాడు. నన్ను తన పరిచర్య కొరకు సిద్ధపరిచారని నాకు తెలియలేదు. ఎవరైనా పూర్ణమనసుతో దేవుని ప్రేమిస్తారో వారి మధ్య ఉంటానన్నాడు.

ఎవరు వెదకుతారో వారికి దొరికేదేవుడు గనుక దేవుని కనుగొని సేవించే కృపనిచ్చారు. మాకు మందుల షాపు ఉండేది అన్నయ్య బాధ్యతగా నిర్వహించేవాడు. ఆ షాపుకు క్రమంగా వచ్చి మందులు కొనే ఒక వైశ్య కుటుంబం నుండి దేవుని నమ్ముకున్నవాడు, నిజ దేవుడు రక్షకుడు క్రీస్తును నమ్మితే రక్షించి అన్ని సమకూర్చగలడని పరలోకం ఇస్తాడని పదే పదే చెప్పుండేవాడు. ఆ శక్తి గల మాటలు నాలో పని చేశాయి. ఆయన మాటలు పదే పదే వినాలనే ఆసక్తి కల్గింది. వారు క్రమంగా వెళ్ళే ప్రార్ధనా మందిరానికి నన్ను ఆహ్వానించాడు. వ్యాపారంలో నిమగ్నమగుట వలన ఒక్కసారి వెళ్ళి చూద్దామని తలంచి మందిరానికి వెళ్ళాను. దేవుని వాక్యం బోధించారు.

వాక్యం భాగం 1 సమూ 16:8 ఆధారంగా దావీదు రాజుగా అభిషేకము పొందుట దావీదు గొఱ్ఱెల కాపరిగా నుండేవాడు. తన భక్తి జీవితాన్ని గుర్తించి దేవుని హృదయానుసారుడైనందున ఘనపరచి గొప్ప రాజుగా సౌలు తరువాత ఇశ్రాయేలు రాజుగా అభిషేకాన్ని పొందుట చాలా గొప్ప కార్యంగా ఆశ్చర్యం కలిగించింది.



దావీదు సోదరులు బలిష్టులు అందగాళ్ళు అయిననూ దేవుడు పై రూపమును లక్ష్యపెట్టక హృదయాన్ని లక్ష్యపెట్టును గనుక సమూయేలు దేవుని కోరిక చొప్పున దావీదును అభిషేకించెను. దేవుడు హృదయమును చూచును అనే మాట నా హృదయమును తాకింది. శ్రద్ధగా సందేశం ఆలకించాను. ప్రతి ఆదివారం క్రమం తప్పకుండా మందిరానికి వెళ్ళేవాడిని అయిననూ యవ్వన ఆశలు వెంటాడేవి, విగ్రహారాధన క్రమము మానుకోలేని బలహీనుడనుగా ఉండేవాడిని. ప్రత్యేకించి క్రీస్తును మాత్రమే సేవించుట కుదిరేది కాదు. లోపల పోరాటముగా అంతర్యుద్ధము చెలరేగేది. దానితో పాటుగా సినిమాల పిచ్చి ఉండేది. మందిరమునకు వెళ్ళి ఆరాధించుట మానలేదు. క్రమంగా వినుటవల్ల విశ్వాసము అంకురించింది, నాకు బైబిలు పరిశుద్ధ గ్రంథాన్ని బహుకరించారు. దేవుని శక్తి సన్నిధి ప్రభావం కావాలనే తపన కల్గింది. ఒకసారి ఒక విశ్వాసితో మాట్లాడునపుడు నిజ దేవుడు క్రీస్తు మాత్రమే సర్వలోక రక్షకుడు అన్నపుడు బాల్యంలో నా స్నేహితునితో వాదించిన రీతి జ్ఞాపకం వచ్చింది. మాకు ఒకే దేవుడున్నాడు ఆయన క్రీస్తు మీకు అనేక దేవుళ్ళున్నారు అనేవాడు. చాలా కోపం వచ్చేది.

మా మధ్య సంభాషణ కొనసాగింది. క్రీస్తు మన కొరకు ప్రాణం పెట్టిన రక్షకుడని పదే పదే తెలిపాడు. ఎందరో భక్తులు తిరుపతి వస్తారని వెంకటేశ్వరుని దర్శించేవాడినని ఆయన కూడా వైశ్యుడేనని దేవుళ్ళను నమ్మి ఎన్నో చర్చిలు తగుల బెట్టాను అని తన సాక్ష్యం తెలిపాడు. దేవుడనేవాడు పరిశుద్ధంగా ఉండాలి. పాపము లేనివాడుగా ఉండాలి, ఆ రీతిని బట్టి నేను పూజించుట మానివేయాలని తలంచాను. చేతులతో నిర్మించినవి విగ్రహాలు అని ఆలోచించి సత్యాన్వేషణలో ఉండగా నాలాటి భావం గలవారే ఈ దేవుళ్ళు అని నమ్మాను. నా కన్న గొప్ప వ్యక్తిగా పరిశుద్ధుడు, సృష్టికర్త అధికుడు అని తలంచాను. దేవుని శక్తిని గ్రహించలేకపోయానని తలంచి, మనుషులను, సృష్టిని పూజిస్తూ సృష్టికర్తను మరిచాను.

వారు దేవుని నెరిగియు ఆయనను దేవునిగా మహిమపరచ లేదు, కృతజ్ఞతా స్తుతులు చెల్లింపనులేదు గాని తమ వాదముల యందు వ్యర్థులైరి.

వారి అవివేకహృదయము అంధ కారమయమాయెను, తాము జ్ఞానులమని చెప్పుకొనుచు బుద్ధిహీనులైరి.

వారు అక్షయుడగు దేవుని మహిమను క్షయమగు మనుష్యులయొక్కయు,

పక్షులయొక్కయు, చతుష్పాద జంతువులయొక్కయు, పురుగులయొక్కయు, ప్రతిమాస్వరూపముగా మార్చిరి. రోమా 1:21-23

పరిశుద్ధ గ్రంథం చదువునపుడు మరొక సత్యం దేవుడు బయలు పరిచాడు.

నిర్గమ కాండంలో ఆకాశమందే గానీ, భూమి మీదనే గాని ప్రతిమకు పూజించ కూడదని తెలిసింది. దేవుడు మోషేకు స్వయంగా స్వరంతో మాట్లాడి చెప్పిన విషయాలన్ని 5 కాండాలలో స్పష్టంగా రచించగలిగినాడు వాటిని చదివి ధ్యానించి అనుసరించువారు తరతరాలు వాటి ద్వారా మేలు పొందుచున్నారు. వాటిలో 10 ఆజ్ఞలు చాలా విలువైనవి. దేవుని ఎవరు ఎపుడు చూడలేదు. వాక్యము జీవితాలను మార్చివేయగలదు. చెడుతలంపుల నుండి విడుదల ఇవ్వగలదని గ్రహించాను. క్రమంగా దేవాలయానికి వెళ్ళుచూ గొప్ప ఆత్మీయ సత్యాలను అర్థం చేసుకోగలిగాను. క్రీస్తు నాపాపాలు క్షమించుటకు సమర్థుడని వాక్యం ద్వారా నమ్మి పశ్చాత్తాపంతో ఆయనను చేరి కన్నీటితో ప్రార్థన చేశాను.

క్షమాపణ కోరగా దయ గల దేవుడు నా ప్రార్థన ఆలకించి పాపాలన్నీ క్షమించి తన బిడ్డగా చేర్చుకున్నారనే నిశ్చయతను పొందాను. నిజమైన దేవుడని మార్గం, సత్యం జీవమైయున్న దేవుడని నమ్మాను. నా హృదయం గొప్ప నెమ్మదితో నిండి మారిన జీవితాన్ని ఆరంభించాను. ఎవరైనా క్రీస్తులో ఉంటే నూతన జీవితమిస్తారు గనుక క్రీస్తు రక్తధారలచే నన్ను పవిత్రపరచి కొత్త ఆలోచనలు గల జీవితమిచ్చారు. పరిశుద్ధాత్మ దేవుడు నాలో నిలిచాడు నాకు ఉన్న ఉంగరాలు ఆడంభరాలు తీసివేసాను. నాలో జరిగిన గొప్ప మార్పును మా ఇంటివారు గమనించారు. నా నమ్మకాన్ని సహృదయంతో అర్థం చేసుకున్నారు. నన్ను బాధించలేదు. నా నమ్మకాన్ని వ్యతిరేకించలేదు, సాధారణంగా క్రైస్తవులు తక్కువ కులం వారనే దురభిప్రాయంతో మా వాళ్ళు అనుకోవడం వల్ల వారికి దూరంగా ఉండేవారము. క్రీస్తు అందరికి ప్రభువు ఆయన దృష్టిలో మతము లేదు, మార్గముంది.

కొంత ఆలోచించి నా తల్లిదండ్రులిద్దరు నేను నమ్మిన క్రీస్తునే అంగీకరించారు. నా కుటుంబీకులంతా నమ్మారు. దేవుని ఉచిత కృపగా భావించి దేవుని స్తుతించాను. నేను అన్య పద్ధతిలో వివాహం చేసుకున్నా నా భార్యకు సువార్త చెప్పి నమ్మించగా ఆమె రక్షకుని అంగీకరించింది. దేవుడే ఆమెను దర్శించాడు ఆనందంగా అంగీకరించింది ఇద్దరము క్రీస్తులో సాగిపోతున్నాము.



నా భార్య పూర్తిగా దేవుని నమ్ముటకు గల కారణము కడుపు నొప్పి వచ్చింది రాత్రి వేళ బాధపడేది నేను ప్రార్థించగా నెమ్మది పొందేది. ఎందరో డాక్టర్లు వైద్యం చేసినా ఉపశమనం కలుగలేదు. కేవలం ప్రార్థన ద్వారా మాత్రమే ఆమె ఉపశమనం పొందింది. ప్రభువు మహా కృపతో ఇద్దరు బిడ్డలను ఇచ్చి దీవించారు దేవుని కృపలో రక్షణానందం అద్భుతాలు, ఆశీర్వాదాలనిచ్చి దీవించారు. దేవుని ఏర్పాటులో నేనున్నానని తెలుసుకోగలిగాను. ఆయనే మమ్ములను అద్భుత రీతిగా పోషిస్తున్నారు. నా పట్ల దేవుడు చేసిన మార్పులను మేళ్ళను సాక్ష్యం చెప్పుటకారంభించాను. సాధారణంగా కోర్టులో లాయరు జడ్జిగారు సాక్షులు ఉంటారు కదా బోనులో ఉండి నిజమే చెప్తాను అబద్దము చెప్పను కళ్ళారా చూసిన విషయాలను జడ్జి గారికి లాయరు తెలియచేస్తారుకద అదే విధంగా క్రీస్తే నిజ దేవుడని అనేక సంశయాల నుండి నన్ను తప్పించి రక్షకుడని నమ్మి వెంబడిస్తున్నాను. ఆయనే మార్గం, సత్యం జీవమని దేవుడని సాక్ష్యముగా ప్రకటించుటకారంభించాను. శిష్యులు కూడా ఏది చూచామో, దేవుని తాకామో దానినే ప్రకటిస్తున్నామని తెలిపారు. జీవమును గూర్చి వివరిస్తూ జీవపు వాక్యం రాశారు. నా జీవితాన్ని మార్చి కొత్త వ్యక్తిగా చేసారు. క్రీస్తు నిజమైన ఏకైక దేవుడని చదువుతున్నవారంతా నమ్మాలి. దేవుని నమ్మితే డబ్బు వస్తుందా అని అడుగుతారు కానీ ఆయనను పూర్ణ హృదయంతో వెదకు వారికి ఆయన దొరుకుతాడని చెప్పుచున్నాడు. ఆయనే మనలను ఏర్పరచుకొని రక్షించగలరని నడిపించగలరని చెప్పగలను. నన్ను పరిచర్య చేయమని బయలుపర్చగా నేడు సేవలో ఉన్నాను. నా సేవ కొరకు ప్రార్థించండి. ఆమెన్.

# 15. క్రీస్తు తెలియని కుటుంబంలో విగ్రహారాధన చేయుచు జీవనం గడిపే రోజుల్లో ఒక విశ్వాసీ సువార్త ద్వారా క్రీస్తు రక్షించి సాక్షిగా నిలిపారు

**శ్రీమతి చంద్రిక, గుంటూరు.**

**ప్రభువైన యేసునందు విశ్వాసముంచుము అపుడు నీవును నీ ఇంటివారును రక్షణ పొందుదురు. అపో 16:31**

**పరిచయం:**



ప్రభువు దివ్య నామమునకు సదా మహిమ కలుగును గాక. నా పేరు చంద్రిక నేను గండ్లపాలెము గ్రామము, గుంటూరు జిల్లాలో పుట్టి పెరిగాను. బాల్యం నుండి భయంకర విగ్రహారాధన చేయు కుటుంబంలో జన్మించాను. మా తల్లిదండ్రులు సీతారామయ్యగారు, నాగమ్మ గారు, మాకు క్రీస్తును గురించి తెలియదు, నేను 10వ తరగతి వరకు చదువుకున్నాను. నాకొక చెల్లి ఉంది. 15వ సంవత్సరం 1989లో కృష్ణరామ్ బాబు గారితో వివాహం జరిగింది. వ్యవసాయం చేసేవారు. మా అత్తగారి ఊరు తెనాలి. నేను పెద్ద కోడలిని, వారి తాతగారు మావివాహం నిర్వహించారు. నాపట్ల ప్రేమ అంతగా ఉండేది కాదు. చిన్నవయసులో వివాహం జరిగింది, వివాహం వలన సమస్యలు తట్టుకోలేక చాలా దు:ఖపడేదాన్ని చాలాసార్లు జీవితం పట్ల విరక్తి కలిగేది. అత్తగారి కుటుంబమంతా ఆస్తి గలవారు, నా భర్తగారు తల్లి మాట వినక నా పట్ల ప్రేమతో ఉన్నందుకు ఇంటి నుండి వెళ్ళిపోమన్నారు ఆస్తిలో వాటా రాదన్నారు. మా అత్తగారి ఇంటికి దూరంలో వారి టీచరు గారి ఇంటిలో అద్దెకు దిగాము. ఇల్లు అద్దె 200 రూపాయలు, కరెంటు బిల్లు 40 రూపాయలు కట్టవలసి వచ్చేది. నాకు వివాహం చేసిన తాత మరణించినందున నాకు సహాయం చేసేవారు లేరు. 1995 నుండి వారందరికి దూరంగా జీవించాము. అదే సంవత్సరంలో మా ఇంటి ఓనరు విధవరాలు ఆమెకు ముగ్గురు కుమారులు ఒక కుమార్తె ఉండేవారు. ఆమెకు పెన్షన్ వచ్చేది పిల్లలు పొలము చూసు కోవాలని ఏలూరులో స్థిరపడ్డారు. ఆమె చూపిన ప్రభువు ప్రేమ వర్ణణాతీతం, ఆమె క్రీస్తును బాగా ప్రార్థించేది, ఆమె ఉదయం 4



గంటలకు లేచి ప్రార్థించేది. నిజానికి మాకు 1989లో వివాహం జరిగింది. 1991లో ఒక అమ్మాయి, 1992లో మరో అమ్మాయి జన్మించారు. జీవనాధారం సరిగా లేదు మమ్ములను చూసుకోవడానికి ఒక సినిమా హాలులో పని చేసేవారు. నెలకు 700 రూపాయలు జీతం వచ్చేది. ఇద్దరు పిల్లలతో ఇంట్లో ఉండేదాన్ని నా అవసరాలు మా తల్లిదండ్రులు బియ్యం, పప్పులు పంపేవారు. మా ఇంటి ఓనరు పేరు తాళ్ళూరి సరోజినిగారు. ఆమె ప్రార్థనా జీవితం నన్ను ఆకర్షించింది. క్రీస్తును పోలిన పవిత్ర జీవితం ఆమెలో చూచాను. క్రీస్తును నమ్ముటకు ఇతరులను ప్రేమించి ప్రేమనుకనబర్చుచూ అవసరంలో సహాయపడుతూ ఆదరించి ఊరట కలిగించే మాటల ద్వారా అన్యులను ఆకర్షించి క్రీస్తులో నడిపించు విధానమంతా గమనించేదాన్ని. రోజు ప్రార్థన చేసుకో మీ అత్త గారి కొరకు ప్రార్థన చేయి దేవుడు పరిస్థితులను మారుస్తాడు అని నాపై జాలి ప్రేమ చూపింది. నా కష్టాలు విని ఆశ్చర్యపడేది.

ఆమె నన్ను మందిరానికి రమ్మని ఆహ్వానించింది, నా భర్త ఇష్టపడేవారు కాదు, నా భర్త శని ఆదివారాలు ఇంటికి వచ్చేవాడు కాదు, ఎవరైనా నేను మందిరానికి వెళన్నానని చెప్పి అపహాస్యం చేస్తారని భయపడేవారు. చర్చికి వెళ్ళినపుడు దేవుడు రాసిన పుస్తకము బైబిలు అని నమ్మాను. సృష్టి వివరణ గురించి ఆదికాండంలో విన్నాను. దేవుని గురించి ప్రతి ఆదివారం వినేదాన్ని. ఒకరోజు మత్తయి 11:28 వచనం – ప్రయాసపడి భారం మోయుచున్న సమస్త జనులారా నాయొద్దకు రండి నేను మీకు విశ్రాంతి కలుగజేస్తాను అన్న మాట నన్ను ఆకర్షించింది. నాకున్న భారాలు దేవునికి చెప్తే ఆయన నెమ్మది కలుగచేయునని ఆయన నాతో వాక్యం ద్వారా మాట్లాడారు. ప్రార్థన ద్వారా ఆయనతో మాట్లాడగలననే విశ్వాసం స్థిరపడింది. ఆనాటి నుండి వాక్యం ప్రార్థనా జీవితం నా జీవితంలో అధిక ప్రాధాన్యత వహించాయి. మా ఇంటి ఓనరు నాకు మాత్రమే కాదు నా గురించి వచ్చిన బంధువులకు దేవుని సువార్తను చెప్పేది, ఆమె తోటలో నుండి తెచ్చిన పండ్లు ఇచ్చేది, ఆమె మాటల ద్వారా ప్రాణం తెప్పరిల్లజేసేది. ఆమె నాకు రేడియో కొని పెట్టింది. నేను చెల్లి వాక్యాలను శ్రద్ధగా వినేవారము. నన్ను చూడడానికి వచ్చినవారు, బంధువులు ఆమె సువార్త వలన రక్షణ పొందారు, ముందుగా రక్షణ గురించి తెలిపింది, పశ్చాత్తాపం, ప్రార్థన ఎలా చేయాలో నేర్పింది, దైవ సేవకుల అనుభవాలు చెప్పగా నా హృదయమంతా భారంతో నిండి రాత్రంతా ప్రార్థన చేశాను. ప్రభువు నా బలహీనతలు చూపగా నన్ను క్షమించమని క్రీస్తును అడిగాను, ఆయన కార్చిన రక్త ధారల వలన రక్షణ స్థిరత వల్ల

నా హృదయంలో వింత శాంతిని పొందాను, అదే రక్షణ అనుభవం అని అమ్మగారు అన్నారు. క్రీస్తు పరిచర్య ఆయన చెప్పిన మాటలు ఇష్టంగా ఉండేవి.

లూకా 19:10 నశించిన దానిని వెదకి రక్షించుటకు క్రీస్తు యేసు లోకానికి వచ్చారు, అన్నట్లు నా పాపాలు క్షమించారు, నా సమస్యలు ఆయన సన్నిధిలో విన్నవించుకుంటున్నాను. చాటుగా మందిరానికి వెళ్ళుట చాలా కాలము కొనసాగించాను, పిల్లల చదువు కొరకు తెనాలి నుండి హైదరాబాదుకు వచ్చాము, నివాసము ఏర్పరచుకున్నాము, మాకు దగ్గరలో హెబ్రోను సహవాసం లభించింది, పేదవానికి పెన్నిధి వలె ఎడారిలో సెలయేరులాగ ఊరట లభించింది. నా భర్తకు క్రీస్తును వెంబడించుట ప్రార్థించుట, వాక్యం చదువుట ఇష్టం ఉండేది కాదు, మేము వెళ్ళిన సహవాసం కర్మేలు ప్రార్థనా మందిరము నా భర్త విమర్శలు నన్ను బాధించేవి, చాలా దుఃఖపడేదాన్ని, దేవున్ని ప్రేమిస్తూ ఆయన ఆజ్ఞలపై ఆనుకునేదాన్ని, నా భర్త బాధించినపుడు కన్నీరు కార్చగా దేవుడు నన్ను ఓదార్చగా నెమ్మది కలిగేది. కర్మేలు మందిరములో దైవజనులు ధైర్యం చెప్పి నా కోసం ప్రార్థించేవారు. వారి ప్రార్థనా ఫలితంగా నా భర్త వేధించడం మానేశారు, నా భర్తలో మంచి మార్పు ప్రార్థన ద్వారా కలిగింది. నాతో పాటు నా పిల్లలు మందిరానికి వచ్చి సండేస్కూలులో పాటలు, వాక్యాలు నేర్చుకొని బైబిలు జ్ఞానంతో పాటు ఆధ్యాత్మిక సత్యాలు తెలుసుకొని రక్షణ పొంది బాప్తిస్మం తీసుకున్నారు. నేడు ఆ రక్షణానందంతో విదేశాలలో స్థిరపడ్డారు

స్థానిక సంఘాలలో ఘనమైన పరిచర్యలో పాల్గొని దేవునిలో ఆనందిస్తున్నారు నేడు చిన్న అమ్మాయి అమెరికాలో యం.యస్ చదివి ఉద్యోగంలో స్థిరపడింది, దేవుని ప్రేమలో సాగిపోతున్నది. పెద్దమ్మాయి ఆస్ట్రేలియాలో మంచి కోర్సు చేస్తూ అవివాహితగా ఉన్నది. మా కుటుంబాలలో క్రీస్తును నమ్మిన విశ్వాసులు లేరు, సంబంధాలు ప్రభువే చూపించాలని కన్నీటితో ప్రార్థిస్తున్నాను, బాప్తిస్మం భర్తకు తెలియకుండా తీసుకున్నాను, బొట్టు పెట్టుకునేదాన్ని కాదు అది చాలా మందికి అవమానకరంగా ఎంచి నిందించేవారు, చాలా బాధపడి దేవుని ముందు ఏడ్చేదాన్ని దేవుడు నాకు బదులిచ్చేవాడు

అమ్మా, శ్రమ పడకపోతే నీవు నా బిడ్డ కాదు కద, ఓర్పుతో భరించాలి, నా బిడ్డగా ఉండాలంటే భరించక తప్పదమ్మా, నిన్ను నేను ప్రేమిస్తున్నాను, నిన్ను ఆదరించగలను అని ధైర్యం చెప్పేవారు. బైబిలులో అబ్రహాము కుమారుడు రిబ్కా



కొరకు అతని కుమారునికి వివాహం చేయడానికి ప్రార్థించి ఎంపిక చేయుటలో శ్రద్ధగా నిలిచిన రీతి నాకు చాలా ఆదర్శంగా ఉండగా నా బిడ్డలకు అట్టి విధంగా చూపించగలవా అని కన్నీటితో ప్రార్థిస్తున్నాను.

నా చిన్నమ్మాయి దగ్గరకు నేను నా భర్త అమెరికా వచ్చి ఆ గొప్ప దేశాన్ని దర్శించే గొప్ప ధన్యత పొందాము. 2019 అక్టోబరు నెలలో వచ్చి 2020 మార్చిలో తిరిగి ఇండియా చేరాము. ఇప్పటికి నా భర్తలో రక్షణ స్థిరత లేదు రక్షణ పొందాలని భారంతో ప్రార్థిస్తున్నాను, నేను తగ్గించుకొని జీవించగా కుటుంబంలో ఇంత గొప్ప విజయాన్ని ఇచ్చి మమ్ములను ఆనందింపచేశారు. అమెరికా ప్రయాణానికి ముందుగా నా భర్తతో కలిసి మందిరానికి వెళ్ళి దైవ సేవకునితో ప్రార్థన చేయించుకున్నాము. నా భర్తను సంబోధించి రాంబాబు గారు నీ బిడ్డలకు మీ మీద చాలా ప్రేమ ఉందండి మీరు క్రీస్తును అంగీకరిస్తారు మిమ్ములను మందిరములో చూస్తాను అని మంచి మాటలు చెప్పి ప్రార్థన చేసి ఏతెగులు నీగుడారమును సమీపించదు, గొప్ప కార్యాలు చూస్తారని ప్రవచనాత్మకంగా తెలిపాడు. నా భర్తలో మార్పు కలిగి ఆయన మాటలు, ఆయన ప్రార్థన హృదయాన్ని కదిలించింది. మౌనంగా కన్నీరు కార్చాడు, అమెరికా క్షేమంగా చేరాము, మా పాప ఎన్నో స్థలాలు చూపించింది, వాషింగ్‌టన్ డి.సిలో ఎక్కువ స్థలాలు దర్శించాము. మేము ఉన్నంత కాలం ఇంగ్లీషు ఆరాధనకు ముగ్గురం కలిసి వెళ్ళేవారము, నా భర్తకు కొంచెం ఇంగ్లీషు తెలుసు, నేను తెరపై వాక్యాలు చూస్తూ తెలుగు బైబిలులో చదువుకుంటూ అర్థం చేసుకునేదానను. నా భర్త రక్షణ కొరకు నేను పాప కలిసి భారంగా ప్రార్థించేవారము, డిసెంబరు 31వ తేది మందిరంలో ఇచ్చిన బైబిలు వాగ్దానాలలో నా భర్త పేరున వాక్యం వచ్చింది

ద్వితీ 28:9 నీవు నీ దేవుడైన యెహోవా ఆజ్ఞల ననుసరించి ఆయన మార్గములలో నడుచుకొనిన యెడల యెహోవా నీకు ప్రమాణము చేసియున్నట్లు ఆయన తనకు ప్రతిష్ఠితజనముగా నిన్ను స్థాపించును.

ఆ వాగ్దానం చివరలో జనములు నీకు భయపడుదురు ప్రతిష్ఠిత జనముగా మార్చగలరు, ఇతరులు భయపడే జీవితాన్ని జీవిస్తారని నిరీక్షణ నా భర్తలో సంతోషము కలిగించింది. ఆ వాగ్దానాన్ని నమ్మారు. క్రీస్తుపై నమ్మకము కలిగినందున నాతో ప్రార్థన చేయించుకొనేవారు. ఆయనలో కలిగిన మార్పును బట్టి చాలా ఆనందిస్తున్నాను. నాకు ఆత్మల రక్షణ భారం ఉంటుంది, నా భర్త నేను పిల్లలు దేవుని నమ్ముటను బట్టి వింతైన నెమ్మది కలిగింది, బిడ్డలకు మంచి భర్తలు రావాలని భారంతో ప్రార్థిస్తున్నాను,

ఒక ప్రసంగంలో ఒక దైవజనుడు బొంబాయిలో సేవ చేసేవాడు ఆకలితో ఉండి దేవుని ప్రార్థించాడట నేను ఈ పని చేయమని అడిగానా అని దేవుడు ప్రశ్నించాడట?

దేవుని చిత్తంలో లేకుండా ఏ పనినైనా ఆరంభించరాదని నేను గ్రహించాను అప్పటి నుండి ప్రతి చిన్న విషయంలో ప్రార్థించి దేవునిని సంప్రదించుట అలవాటు చేసుకున్నాను. ఏ విధంగా సేవ చేయాలా అని ప్రార్థించాను సండేస్కూలు పిల్లలకు ఎలా పరిచర్య చేయాలో అని ఒక సంవత్సరం గడిపాను వారే నన్ను పిలిచి పరిచర్యలో ఏకీభవించమని అడిగారు. ప్రార్థించసాగాను వారే నన్ను పిలిచి చిన్న పిల్లలకు బోధ చేయమని సండేస్కూలు టీచరుగా ఉండాలని నాకు తెలియచేశారు. ఆ పరిచర్య నా పట్ల వరంగా భావించాను. పిల్లలకు పాటలు నేర్పుటకు ఆరంభించాను. మా నాన్నకు చెవిలో పుండు వచ్చింది. ఆపరేషన్ చేయాలన్నారు, సువార్త బోధించాను క్రీస్తును నమ్ముకో అనేక సమస్యలకు పరిష్కారం లభిస్తుందని చెప్పగా ఆలకించారు గాని ఊరివారంతా విమర్శించగలరని చాలా భయపడేవాడు, లోలోపల నాన్నకు విశ్వాసం కలిగింది. ప్రభువు గొప్ప కార్యాలు చేస్తుండగా విశ్వాసం అంకురించింది. నేను బాప్తిస్మం కొరకు నా భర్తను  నాన్నను ప్రోత్సహించాను.

మా నాన్న 75 సంవత్సరాల వయసులో బాప్తిస్మం తీసుకొని దేవుని సన్నిధి కోరుకొని దేవుని ప్రేమలో వర్ధిల్లుటను బట్టి చాలా ఆనందిస్తున్నాను, నా తల్లి రక్షణకై ప్రార్థన ఆరంభించాను, పెద్ద పేగులో పుండు ఉండి బాధపడేది, ఆమెను ఐ.సి.యు లో ఉంచారు, శ్రమలో మొఱపెట్టుము నీకు ఉత్తరమిచ్చెదను వాగ్దానం చేసిన దేవుడు అమ్మను దర్శించి స్వస్థతనిచ్చారు. అమ్మ కూడా బాప్తిస్మం తీసుకున్నది. నేడు అమ్మ నాన్న కలిసి ప్రార్థన చేసుకుంటున్నారు దేవుని ప్రేమలో కొనసాగుతున్నారు, మా తాతయ్య రక్షణ కొరకు ప్రార్థించాను అన్యజనులలో ఉన్నాడు గనుక ప్రత్యేకించుకున్న జీవితం లేదు, ప్రభువే ఉచితంగా రక్షణ ఇవ్వాలి అనుకున్నాను, ఆకాశ పక్షులను పోషించిన దేవుడు మమ్ములను గొప్పగా పోషిస్తున్నాడు. నా భర్తను దేవుని మందిరానికి నడిపిస్తానని దేవుడే వాగ్దానం చేశారు. ఒక వ్యక్తికి రక్షణ కావాలంటే దేవుని మందిరం సహవాసం కావాలి వారిని ప్రేమించాలి, వారి అవసరాలను గమనించి సహాయపడాలి, నా ఇంటి గల మామ్మగారు నన్ను రక్షణలోకి నడిపించిన ఆయుధం కేవలం ఆమె చూపిన ప్రేమ నాకు సహాయపడిన తీరు అనుభవించిన నేను ఆత్మల జాలరిగా మారి వారిని రక్షణ బాప్తిస్మంలోకి నడిపిస్తూ ఆత్మీయంగా బలపర్చు భారం వహించుట ప్రతి విశ్వాసి కర్తవ్యమని పూర్తిగా గ్రహించాను. కొందరు ఆత్మీయంగా వెనుకకు జారినందున మందిరానికి రాలేకపోతున్నారు కొందరు నిర్లక్ష్యం వల్ల కొందరు కొన్ని



ఆటంకాలు ఎదుర్కొనుట వల్ల  రాలేని వారి ఇళ్ళకు వెళ్ళి పరిస్థితులను తెలుసుకొని వారంతా మందిరానికి వచ్చునట్లు బాగా ప్రోత్సహించే పరిచర్య చేపట్టాను.

అనామకంగా కొనసాగే సేవలో ఆనందం ఆశీర్వాదం దాగిఉంటాయని మనస్ఫూర్తిగా నమ్మి నేటికీ అదే పని కొనసాగిస్తూనే ఉన్నాను. నా భర్త క్రీస్తును నమ్మాడు కానీ ధర్మ శాస్త్రమును ధ్యానించు పద్ధతి పాటించుట లేదు. ఆయన మనో నేత్రాలు తెరువబడాలని ప్రార్థిస్తున్నాను, దేవుడు తానే స్వయంగా చెప్పినట్లు రక్షణ ఇచ్చేవాడు, అమరత్వం కలిగినవాడు నేను ఎక్కడ ఉంటే అక్కడ ఉంటాడు గనుక ఆయనతో అన్యోన్య సహవాసం గలవారమై యుండగలము. సమీపింపరాని తేజస్సులో ఉండే దేవుడు అతి పరిశుద్ధుడు నా జీవితంలో చాలా మందికి క్రీస్తు గురించి చెప్పి రక్షణలోకి నడిపించుటలో భారంతో ముందుకు వెళ్తున్నాను. జుంటితేనె ధారల కన్న మధురమైన వాక్కులను మందిరములో వింటూ ఆనందిస్తున్నాను.

ప్రయాసపడి భారము మోయుచున్న సమస్త జనులారా మీరు నాయొద్దకు రండి నేను మీకు విశ్రాంతిని కలుగజేతును అన్న మాటలు నాకెంతో ఊరట కలిగించేవి. మంటికి చేర్చని మంచి దేవుడు మనకున్నాడు. అదే గొప్ప భాగ్యం

ఆయన కృప ప్రేమ పొందుటకు మేము ఏపాటివారము. పిల్లలను హైదరాబాదులో చదివించే సమయంలో ఒక ఆత్మీయురాలి ద్వారా ఒక కంపెనీలో జాబు లభించింది. అది అంచెలంచెలుగా అభివృద్ధి చెంది లాభాల బాటలో వర్ధిల్లుట వల్ల మా ఆర్థిక స్థితి మెరుగు పడింది. కొన్ని లక్షలు లాభాలు వచ్చాయి. ఆ గ్రూపు మేనేజరుగా ఉన్నాను వేలలో కమీషన్ పొందు భాగ్యం దేవుడు కల్పించారు. నమ్మి దేవుని స్తుతించాను. నేను లూనా బండి కొన్నాను చాలాప్రాంతాలు తిరిగి వ్యాపారము కొనసాగించాను. దేవునిలో కొనసాగాలంటే తగ్గింపు దీనత్వం కావాలి, నా వాహనం ద్వారా సుధీర్ఘ ప్రాంతాలు తిరుగుతూ యేసే నిజ దేవుడని ఇంటింటికి వెళ్ళి నా సాక్ష్యం సువార్త చెప్పు అవకాశాలు ఎన్నో లభించాయి. నాకు మంచి జీవనోపాధి దేవుడు ఇచ్చాడు.

గతంలో నేను వదలి వచ్చిన అత్తగారు ఆమె దాచిన సంపద మాకు వాటాగా ఇచ్చారు. దేవుని నిర్లక్ష్యం చేయరాదని తోచేది. అతిశ్రద్ధతో దేవుని వెదకి కనుగొని ఆయనను వెంబడించువారికి మెండైన దీవెనలు లభ్యం అవుతాయని స్పష్టంగా అర్థమయింది. ఆయన కొరకు ఆకలిదప్పులు కలిగి ఉండాలి. ఆయనను సేవించాలి ఆయన గుణ లక్షణాలు అవలంభిస్తూ ఆయన స్వారూప్యంలోకి రూపాంతరం పొందుట

నా ఆశయం, దినమంతా ఆయననే ఐవ్వనిస్తున్నాను మా ఇద్దరి పిల్లల వివాహాలు జరగాలి, నేను నా భర్త ఎక్కువగా బాధ్యత కలిగి సేవ చేయాలి. నాకు 46 సంవత్సరాలు, నా భర్తకు 57 సంవత్సరాలు నా సాక్ష్యం గమనించి నేను చెప్పే సాక్ష్యమును బట్టి సువార్తను బట్టి నాచెల్లి రక్షణ పొందుకున్నది. ఎరికో గోడలు కూల్చిన దేవుడు దేవుని సహాయం, క్రూరుల నుండి తప్పించిన వైనం తెలుసుకున్నపుడు యదార్ధ వంతులు నమ్మకస్తులుగా ఉంటారనియు ఆకాశం నా సింహాసనం, భూమి నా పాద పీఠము అని తెలిపిన దేవుని రాత్రి సమయంలో ధ్యానిస్తూ ఉండేదాన్ని. గొప్పగా ఆత్మల భారం కలిగి ఉండేదాన్ని, ఫోను ద్వారా దైవ పరిచర్య చేస్తూ 2000 సంవత్సరంలో చెల్లికి వివాహం అయిన తరువాత 10 సంవత్సరాలుగా బిడ్డలు లేనందున ప్రార్థించాము దేవుడు ఆమె గర్భాన్ని తెరిచాడు మగ బిడ్డను ఇచ్చాడు. ఆ బాబు ఇంటరు చదువుకుంటున్నాడు. నేను అందరికి రక్షణ సువార్త చెప్పుట బోధించుట గమనించి చెల్లి, వారి బాబు నాతో చెప్పినదేమనగా నాకు రక్షణ అవసరత ఉన్నదా అని అడుగగా అతనికి రక్షణ గురించి వివరించాను. ప్రత్యేక తరగతులలో దైవజనులు వాక్యం ద్వారా బోధించారు. రక్షణ కొరకు తర్ఫీదు నిచ్చారు, సుజిత్ సామేల్ అనే పేరు పెట్టారు. రక్షణ పొంది బాప్తిస్మం తీసుకున్నాడు. అమ్మ, నాన్న, చెల్లి ఆత్మీయ ఎదుగుదల కొరకు ప్రార్థిస్తున్నాను చాలా మంది ఆత్మీయుల భారం నాపై ఉన్నది అనేక సమస్యలలో ఉన్న వారి కొరకు ప్రార్థించాలని నా ఆకాంక్ష, నేను ఆత్మీయంగా నిలచి అనేకులను నిలబెట్టి అమరత్వంలో నివసించు దేవుని సాక్షులనుగా తయారు చేయాలి. అట్టి కృప చదివినవారికి కలుగును గాక. ఆమెన్.





# 16. నామకార్ధ క్రైస్తవునిగా జీవించి క్రీస్తును ద్వేషించి భయంకరమైన పాపాలను చేస్తూ క్యాన్సరు వ్యాధితో ఉండగా క్రీస్తు దర్శించి సేవలో స్థిరపరిచారు

**శ్రీ జోషి ప్రశాంత్, కాకినాడ.**

**ప్రభువైన యేసునందు విశ్వాసముంచుము అపుడు నీవును నీ ఇంటివారును రక్షణ పొందుదురు. అపో 16:31**

**పరిచయం:**

దేవునికే స్తుతి కలుగును గాక, దేవుడు నా సాక్ష్యం వివరించు అవకాశం కల్గించినందుకు దేవునికే స్తుతి చెల్లిస్తున్నాను. నా పేరు జోషి ప్రశాంత్. నా బాల్యమంతా కాకినాడ సమీపంలో ఉన్న వాకిలిపూడి అనే గ్రామంలో గడిచింది. 2014వ సంవత్సరం నుండి దేవుని సేవా పరిచర్యలో వాడబడుచున్నాను, నేను రక్షణ స్థిరత పొందినది 2014 సంవత్సరంలోనే. నామకార్ధ క్రైస్తవ కుటుంబంలో ఉండగా 7వ తరగతిలో నీటి బాప్తిస్మం తీసుకున్నాను. ఈ దినాలలో కరోనా రోగం వల్ల సంఘాలలో ఆరాధన లేనందువల్ల ఆన్‌లైన్ యూట్యూబ్ ద్వారా ఘనమైన సేవ కొనసాగు చున్నది. దేవునికే మహిమ కలుగును గాక, అనేక మంది రక్షింపబడుట గమనిస్తున్నాము. అనేకమంది నిరుత్సాహవంతులను ధైర్యపరచుటయే గాక రోగగ్రస్తులకు వ్యాధి నివారణ లభ్యమగు చున్నది. నా జీవితంలో జరిగిన సంఘటనలను కొన్ని వివరించుటకాశిస్తున్నాను. నా జీవితంలో దేవుని చిత్తము లేనిదే ఈ సేవా పరిచర్య చేయుటకు నిలువలేకపోయేవాడిని మరొక రకమైన స్థితి నుండి నన్ను లేవనెత్తారు, అలా చేసారని దేవుని సేవకు నేను రాలేదు క్రీస్తు ప్రేమను ఆశయాన్ని గ్రహించాను గనుక సేవలో పాల్గొనగలుగుచున్నాను దేవుడు చాలా గొప్ప కృప నా యెడల చూపారు.

**నా గత జీవితము :**

నేనొక పాస్టరు గారింట్లో పుట్టి పెరిగాను తాతగారు సేవ చేసేవాడు నేను పాస్టరుగా కాకపోతే డాక్టరునయ్యేవాడినేమో కాకినాడ మెడికల్ కాలేజిలో ఆర్థోపెడిక్స్ న్యూరో డాక్టరుగా ఉండాలని కోరుకున్నాను మా స్నేహితులతో పాటు సాధారణ జీవితం విదేశాలలో జీవించేవాడిని, దేవున్ని చాలా సార్లు తృణీకరించాను మా

పూర్వీకులలో కొందరు దేవునిని నమ్ముకొని సేవలో స్థిరపడ్డారు. మా స్వకీయులలో చాలా మంది రాజకీయవేత్తలుండుట వల్ల వారంతా క్రీస్తుకు వ్యతిరేకులుగా ఉండేవారు. కులం వేరు అనుకునేవారు క్రైస్తవులతో సరైన సంబంధం పెట్టుకున్నవారు కాదు. మా నాన్న క్రీస్తును నమ్మినందున బంధువులతో వేరై చర్చి దగ్గర చిన్న పాక వేసుకొని జీవనం కొనసాగించాము. నేను పుట్టకముందు నా తల్లితో ప్రభువు ప్రవచనాత్మకంగా మాట్లాడారు, నీకు పుట్టబోవు బిడ్డ సేవకుడవుతాడు చాలా దేశాలలో సాక్ష్యం చెప్పువాడగుతాడని చెప్పారు. సేవకుడనవుతానని తెలిసి చాలా సంతోషించారు నేను పుట్టాక గారాభంగా పెంచాలి, బాగా చదివించాలని ఆశించారు. ఉన్నత విద్యనందించి అనేక భాషలు మాట్లాడు సమర్థతతో అనేక దేశాలలో వాడబడాలని కోరారు. స్తోమతకు మించి పెద్ద స్కూల్లో చేర్పించారు. గొప్పగా బ్రతికేవారి పిల్లలు అక్కడ చదువుకునేవారు. నేను పేద స్థితిలో ఉన్నందున సేవకుని కుమారుడు అని ఎవరికి చెప్పలేదు. కాకినాడలో గొప్ప పేరున్న స్కూలు ప్రిన్సిపాలు గారిగా మాకు వరుసకు తాతయ్య అని పిలిచే బంధువు గారి దగ్గర చేర్పించారు

నా వస్త్రధారణ సరిగ్గా ఉండేది కాదు. వారి వలె ఉండలేకపోయేవాడిని. మా తల్లిదండ్రులు దేవుడు ఉన్నత స్థానంలో ఉంచుతాడని ఆశపెట్టేవారు.

స్కూలు పిల్లలకు క్రిష్టియన్ అని తెలిస్తే క్రైస్తవుడను కానని చెప్పుకునేవాడిని నా తల్లిదండ్రులు పేద సేవకులని చెప్పుకోలేక వారు మరణించారని చెప్పుటకు సాహసించాను, వేర్వేరు సమాధానాలు చెప్పేవాడిని, చిన్న వయసులో చాలా తలాంతులతో దీవించారు. అతి చిన్న వయసులో డ్రమ్స్ వాయించేవాడిని మా స్కూల్లో మ్యూజిక్ పోటీలు జరిగేవి నేను వారిని సంప్రదించాను నా ప్రతిభను చూపించాను వారంతా ఆశ్చర్యపడి ప్రశంసించి ఆనందంగా ఆప్యాయంగా పలుకరించారు. ఇన్ని తలాంతులు ఉన్నవాడివి ఎక్కడ దాగి ఉన్నావయ్యా అన్నారు, నీకు తలాంతు ఉందని ఎవరితో చెప్పలేదు అన్నారు ఇక నుండి మాతో ఉండి నీ ప్రతిభను చూపిస్తూ సంగీతాన్ని గౌరవించి కార్యక్రమాలలో లీనం కావాలి అన్నారు. వారి కార్యక్రమాలలో పాల్గొనుటకు ఆరంభించాను. వివిధ స్కూళ్ళలో జరిగే పోటీలలో వేరే ప్రాంతాలకు తీసుకెళ్ళేవారు. స్కూలు వారంతా నా తలాంతును బట్టి చప్పట్లు కొట్టేవారు చాలా గ్రేట్‌గా భావించేవాడిని. ఎవరికైనా ఎప్పుడైనా నాలాంటి పాపులారిటీ ఉంటే ఎదుగవచ్చు అని తెలుసుకున్నాను. మనలను బలపర్చేది ప్రోత్సహించేది దేవుడు కాదు, పొజిషన్ ఇచ్చేది దేవుడు కాదు, మన తలాంతు పైకి తెస్తుందని



భ్రమపడ్డాను. యీ రీతిగా ఆటలలో పాల్గొని జిల్లా స్థాయిలో విజేతగా ఉండేవాడిని. అందరు నన్ను పలుకరిస్తూ నాతో స్నేహం చేయుటకు ఆరంభించారు. వారివలె ప్రవర్తించేవాడిని, సినిమా చరిత్ర గల కుటుంబాల నుండి వచ్చిన విధ్యార్థులుండేవారు, నాకు వారి బట్టలు, షూష్ వేసుకోమని ఇచ్చేవారు, 10వ తరగతిలో హస్టలులో చేర్పించిన కోరికను త్రోసిపుచ్చాను.

10వ తరగతిలో క్రొత్తవారి పరిచయాలు సంభవించినందున నా ఊహలు మారిపోయాయి. నా గమ్యం, లైఫ్ స్టైల్ మారింది. బ్రతుకు తక్కువ బడాయి ఎక్కువ అంటారు నా జీవితం అలా తయారయింది, చాలా మంది క్రైస్తవులు బయట ఒక జీవితం లోపల ఒక జీవితం జీవిస్తుంటారు. నా గమ్యం ఇంజనీరు డాక్టరు బదులు రాజకీయవేత్తను కావాలనుకున్నాను, పేరు ప్రఖ్యాతులు కలిగిన కుటుంబాలతో పరిచయాలు పెంచుకోవడానికి ఆరంభించాను, లోకంలో ఉన్న వారితో, సినిమా వారితో సాంగత్యం చేసాను. యేసు ప్రభువును పూర్తిగా తృణీకరించాను, ఎన్ని సార్లు గద్దించినా లోబడనివాడు మరి తిరుగు లేకుండా హఠాత్తుగా నాశనమగును అని బైబిలు చెబుతుంది తెలిసి చెడిపోయాను. నా ప్రవర్తనను నా తల్లిదండ్రులు గమనించారు గద్దించారు, ఎంతో పవిత్రంగా జీవించి దేవుని సేవ చేయవల్సిన నీవు విచ్చల విడిగా జీవించుట తగునా? లోకాశలవైపు చేరకు అని హెచ్చరించేవారు. దేవుడుంటే మీరు ఈ స్థితిలో ఎందుకున్నారు, దేవుడు లేడని తృణీకరించాను, ఇంటరులోనే లోకంలో పాపాలన్నీ నాలో ఉండేవి. మనం నాశనమునకు వెళ్ళే ముందు అన్నీ పాపాలు మనలో ఉంటాయి, అవగాహన లేక ఇష్టానుసారంగా జీవించుట వల్ల కరోనా వ్యాధి వేలలో ఉన్న కేసులు లక్షలలో చేరాయి, పాపం కూడా చిన్నగా చేరి తరువాత విస్తరించి పోతుంది, దౌర్భాగ్యపు స్థితికి తెస్తుంది. అనేక పుస్తకాలు చదువుతూ కెమెరా ముందు పరిశుద్ధంగా ఉండాలని నటిస్తున్నారు, నాకయితే నటనా జీవితం ఆరంభమయింది, కుత్రిమ జీవితానికి అలవాటు పడ్డాను పేరుకు వందనాలు చెప్పుట మనసు, ఎక్కడో ఉండేది, మన క్రియ జీవితాన్ని బట్టి ఉగ్రతకు గురి అవుతున్నాము సోదొమా గొమొఱ్ఱ నాశనం తెలిస్తే దేవుని చిత్తం నుండి దూరమగుట వలన వారికి తెలిసి కూడా నియమ నిబంధనలతో జీవించుట చేత కాక నేటి యువకులు భ్రమ జీవితం జీవిస్తున్నారు, ఇష్టానుసారం గా జీవిస్తున్నారు కరోనా వలె పాపం విస్తరిస్తుంది, వ్యక్తిగత జీవితాలను ఎవరు చూడకపోయినా దేవుడు చూస్తున్నాడు, నటించుట, ఇతరులను మభ్యపెడుతూ జీవించుట పేరుకు మాత్రమే క్రైస్తవునిగా జీవిస్తున్నాను,

భక్తిగా జీవిస్తూ బయట భయంకరమైన పాప జీవితంలో జీవించుచుండగా సొదొమా గొమొఱ్ఱా ఉన్నట్లు నేను పాపంతో నిండి ఉన్నాను, వ్యర్ధమైన జీవితం జీవిస్తే మన జీవితాలు పతనానికి చేరగలవు, పేరు ప్రఖ్యాతులు నాకు ఎక్కువగా ఉన్నాయి.

గేంబ్లర్స్ క్లబ్ ఆరంభించాము కొన్ని వందల యవ్వనస్థులున్నారు, స్టూడెంట్స్ కన్వీనరుగా వ్యవహరించి మంచి పదవులు చేపట్టాను. మంచి పరపతి ఉందని 2016లో రాజమండ్రిలో దర్జాగా జీవించేవాడిని చాలా అపవిత్రకరమైన వస్తువులు నా దగ్గర నాకుండేవి అనేక మంది గొప్ప స్నేహితులు నాకుండేవారు అల్లరి చేసినపుడు నన్ను బంధించగా 5 నిమిషాల్లో బయటకు వచ్చేసేవాడిని నన్ను ఎందరో పొగడేవారు, క్రైస్తవ సమాజంలో క్రైస్తవులకు సరైన భక్తి లేనందున పైకి రాలేకపోతున్నారు, దేవుడు మన అంతరంగాన్ని చూచేవాడు దేవుడు నా బలహీనతలన్నీ గమనించేవాడు నా చేయి విడిచిపెట్టాడు అది డిసెంబరు సంఘ విశ్వాసులు గల మా సంఘములో పని చేస్తున్న తల్లిదండ్రులు మరణిస్తే ఆ స్థలం అమ్మి అపార్టుమెంటు కట్టించి ఆ లాభాలతో గడిపేయొచ్చని చాలా నీచంగా ఆలోచించేవాడిని. మా మినిస్ట్రీ 4 సంఘాలుగా విస్తరించింది ఆదాయము చాలా ఎక్కువగా ఉండేది. నాశనమునకు ముందు గర్వం నడుస్తుంది. నేను నిర్లక్ష్యంగా బైబిలు విసిరేసాను, బైబిలు కాగితాలు కాల్చాను, దేవుడిని బూతులు తిట్టేవాడిని, బహిరంగ పుస్తకాల్లో బూతులు వ్రాసి వెటకారం చేసేవాడిని సినిమాలు చూస్తూ వస్త్రధారణ మారిపోయిన రోజులు చూస్తున్నాము 2013 డిసెంబరు కాలంలో ధర్నాలు బందులు జరుగుతూ ఉండేవి క్రైస్తవుల జీవన విధానమును అసహ్యించుకునేవాడిని. వారు నటించేవారని నమ్మేవాడిని.

రాజమండ్రిలో మెడికల్ కాలేజిలో చదువు ఆరంభించాను కారులో దర్జాగా తిరుగుతూ దర్జాగా రౌడిగా జీవించి దెబ్బలు తిని జైలుకు వెళ్ళి తిరిగి రాగా నన్ను పొగిడేవారు, నేను గర్వంగా ప్రవర్తించుచు అతిశయించేవాడిని కానీ దేవుడు మన క్రియలను అంతరంగాన్ని చూచేవాడు తల్లిదండ్రులు త్వరగా మరణిస్తే ఆ స్థలంలో అపార్టుమెంటులు నిర్మించి సొమ్ము చేసుకోవాలని దుష్టతలంపులు కలిగి ఉండేవాడిని కానీ రక్షణ పొందిన తరువాత యేసు క్రీస్తును నమ్మి నా కేరీర్‌లో అన్ని వదులుకొని దేవునిలో జీవిస్తున్నాను.

చర్చిలో పాటలు ఆర్కెస్ట్రాలో పాల్గొనేవాడిని, కారల్స్‌లో పాల్గొనేవాడిని, సరైన ఆహారం లేక అక్కడ నుండి వెళ్ళి పోయాను. భట్టి శ్రీనుగారు వాక్యం బోధించారు ఆరాధనకు ఆలకించి అంగీకరించేవారు ఉండరు, ఆరంభించి పాటలు పాడే వరకు



ఓపిక ఉండేది కాదు 2014 నుండి దేవుడు జోషీ ప్రశాంత్‌ను సేవలో వాడుకొనుటకు ఇష్టపడుతున్నారని మా ఇంటికి వచ్చి చెప్పగా అమ్మ చాలా సంతోషించింది. నా వయసు 20 సంవత్సరాలయితే నా స్నేహితులు 40 సంవత్సరాలకు పైగా ఉండేవారు. రియల్ ఎస్టేటులో పని చేసేవారు. నేను చేసిన తప్పులను బట్టి తల్లిదండ్రులు చాలా బాధపడేవారు, అట్టి నన్ను చాలా బలహీన స్థితిలో ఆసుపత్రికి తీసుకొని వెళ్ళి అమ్మ చూపించగా ఆపరేషన్ అవసరమన్నారు, ఇతరులు మంచి సూపర్ మ్యాన్ అని పొగిడేవారు, రెబల్ అని పొగిడేవారు నా శరీరం బలహీనమయింది. అమ్మ నన్ను పాపాలు ఒప్పుకొని విడిచిపెట్టు అన్నారు నేను నటన ద్వారా జీవించిన జీవితాన్ని వదలి నా సాక్ష్యం పంచుకున్నాను, ఆ రోజు నా కట్లు ఊడిపోయాయి, మరలా ఆసుపత్రికి చేరాను, కొత్త సంవత్సరం ఆనందంగా ఎదుర్కోవాలని ఆశించాను. అమ్మ హెచ్చరికలు విని మారినట్లు నటించి మంచి మాటలు చెప్పగా మారానని 12 మంది రక్షణ పొందారు. నా స్నేహితులు నాతో పరిచయాలు తగ్గించారు నా శరీరంలో మార్పు రాలేదు, రిబ్స్ నుండి మూలుగ తీశారు, నా జీవితంలో ఓపిక లేదు దాహంగా ఉండేది మందులు ఎక్కువయ్యాయి, కడుపునిండా అన్నం తినాలని ఆశ ఉండేది, నా ఎముకలలో సూది గుచ్చినపుడు చాలా బాధ కలిగేది, డాక్టరు రిపోర్టు చూపమన్నారు అది చూసి మా తల్లితో ఏ డాక్టరు కాపాడలేడు మీ దేవుడే కాపాడాలన్నారు, నాకు రక్తములో కాన్సరు వచ్చి శరీరమంతా పాకింది. అందరూ పైకి ఎత్తారు నా ఇంటి పేరున్న ఒక్కడినే బ్రతికి ఉన్నాను, చొక్క లుంగీతో రైలు ఎక్కాను నా తల్లి ఒడిలో ఆపరేషను పుండులో నుండి రక్తం కారసాగింది, చాలా దీన స్థితి కలిగినందుకు రైలు కింద పడి చనిపోవాలని ఆశించాను, 2014 జనవరిలో ఎముకలలో పరీక్ష చేయుటకు సి.యం.సి వెల్లూరులో చికిత్స కొరకు చేరాను, ఎంతో గొప్పగా ఎదగాలన్న స్థితి నుండి దారుణంగా దిగజారిపోయాను. నా జీవితమును మార్చిన వాక్యం అతిక్రమములు దాచిపెట్టువాడు వర్ధిల్లడు ఒప్పుకొని విడిచిపెడితే కనికరం పొందును. అమ్మా నేను చాలా పాపాలు చేశాను నేను మరణిస్తే మంచి ఫోటో చేసి దండ వెయ్యాలి, చెల్లెలిద్దరిని బాగా చదివించు అని చెప్పాను. దానికి అమ్మ నీవు యేసుతో స్నేహం చేస్తే బ్రతుకుతావు అని చెప్పింది, ధైర్యం చెప్పి నా కొరకు ప్రార్ధన చేసేది, నా రక్తంలో క్యాన్సరు కణాలు ఉన్నవి, కీమో చేసినా బ్రతుకుట కష్టమన్నారు, నాకు క్యాన్సరు అని చెప్పలేదు అందరు ఏడుస్తున్నారు, ఇట్లాంటి పరిస్థితిలో బైబిలు చదివాను, నాతో మాట్లాడు ప్రభువా అని ప్రార్ధించాను, నా దీన స్థితిని కటాక్షించిన దేవుడు నా ప్రార్ధన ఆలకించి ఆయన స్వరంతో మాట్లాడారు, వెంటనే నా జీవితంలో మార్పు

వచ్చింది, ఎందరిని బాధపెట్టానో అందరిని తల్లితో సహా క్షమాపణ కోరాను, నేను పాపంలో జీవించాను, బాగా ఉన్నట్లు నటించాను, క్రియలలో, తలంపుల్లో పాపం ఉన్నది కానీ అన్ని వదిలి దేవుని కొరకు జీవిస్తానని తీర్మానం చేసుకున్నాను. క్రీస్తు నన్ను రక్షించాడు, స్వస్థపరిచాడు నేను పాపపు మాటలు వాడాను ఇపుడు దేవుని వాక్యం ప్రచురించుటకు ఆరంభించాను, ప్రతి విశ్వాసికి తెలిసిన వాక్యం -

నా పేరు పెట్టబడిన నా జనులు తమ్ముతాము తగ్గించుకొని ప్రార్థనచేసి నన్ను వెదకి తమ చెడుమార్గములను విడిచినయెడల, ఆకాశమునుండి నేను వారి ప్రార్థనను విని, వారి పాపమును క్షమించి, వారి దేశమును స్వస్థపరచుదును. 2 దిన 7:14 వాగ్దానం స్వతంత్రించుకున్నాను. మనం కోపం, గర్వం తగ్గించుకోవాలి, పాపములు ఒప్పుకొని క్షమించమని అడగాలి, దేశమంటే మట్టి కాదు, దేశమంటే మనుషులే కద దేవునిలో ఎదగాలి ఆత్మీయంగా స్థిరపడి దేవుని సన్నిధిలో ఎదగాలి.

నీ ప్రార్థన నీ జీవితం దేవుడు చూసి గుర్తిస్తే చాలు. భక్తితో జీవిస్తే వెలుగుతూ ప్రకాశించగలరు, ప్రార్థన అనుభవం గలవారిగా ఉండాలి. ప్రతి పాపం విడిచిపెట్టాలి కొత్త అనుభవాలతో దేవుని వెంబడించాలి. దేవుని సన్నిధిలో దీనత్వం కలిగి జీవిస్తే దేవుడు ఆశీర్వదించగలడు. దేవుడు మన హృదయాలను సరి చేయాలి, వాక్యం మన హృదయాలను తాకుచున్నపుడు మన హృదయం తెరచి దేవునిని ఆహ్వానించి గొప్ప విశ్వాసులుగా జీవిస్తూ సాక్ష్యమిస్తూ అనేకులను రక్షించి అందరం పరలోకము చేరుటకు సిద్ధపడుదాము. దేవుడు మిమ్మును దీవించును గాక. ఆమెన్.



# 17. జ్ఞానవంతుడనైన నేను దేవుడైన క్రీస్తును కనుగొని క్రీస్తే దేవుడని సాక్ష్యమిచ్చాను.

శ్రీ సన్నల కొండారెడ్డి, మద్దూరు

**ఎవ్వనిచే జనించు జగమెవ్వని లోపల నుండు లీనమై**
**ఎవ్వని ఎందుడిందు పరమేశ్వరుడెవ్వడు మూలకారణం బెవ్వడు**
**అనాది మధ్యలు యుండెవ్వడు సర్వముతానే అయినవాడెవ్వడు**
**వాని నాత్మభవున్ ఈశ్వరునే శరణంబు వేడెదన్**

ఈ పద్యంలో బమ్మెర పోతనామాత్యుడు ఫలానా వాడు దేవుడని చెప్పలేదు. కాని దేవుడనేవాడు ఈ గుణ లక్షణాలు కలిగి వుండాలి. ఆయననే నేను మ్రొక్కెదను.

**ఈశ్వర్ అల్లా తేరేనామ్**
**సబ్ కో సమ్మతిదే భగవాన్ -మహాత్మాగాంధి**

అంటే- ఓ దేవా ! ఈశ్వర అన్నా, అల్లా అన్నా నీ పేరే ఈ జనులందరికి మంచి మనస్సు ప్రసాదించు అని ప్రార్థించాడు. ఆ కరుడనగా సకల సృష్టికి మూలాధారుడైన తండ్రియగు దేవుడే (పితా పరమేశ్వర్)

**క్రీస్తు నామమున సత్య నిరూపణ సాక్ష్యం :**

84 లక్షల జీవరాసులలో మానవ జన్మ ఉత్కృష్టమైనది. దేవుడు తన ప్రతినిధిగా చేసుకొని ఏది మంచిది? ఏది చెడ్డది? అనే విచక్షణా జ్ఞానాన్ని ప్రసాదించి ఈ సృష్టిని మన ఆధీనము చేసిన దేవున్ని తెలుసుకోకుండా అజ్ఞానముతో దారి తప్పి చీకటిలో వున్నాము.

నా పేరు సన్నల కొండారెడ్డి, కర్నూలు జిల్లా నంద్యాల తాలూకా పాణ్యం మండలం మద్దూరు గ్రామం మా ఊరు. మా గ్రామం పాడిపంటలతో తులతూగే గ్రామం. మొదటి నుంచి ఆర్థిక, సాంఘిక, రాజకీయంగా మా తాలూకాలో పేరు పొందిన గ్రామం. అటువంటి గ్రామములో ఒక మధ్యతరహా కుటుంబంలో సన్నల తిమ్మారెడ్డి, రామక్క అను దంపతులకు జన్మించినాను. మేము ఇద్దరం సంతానం. నేను, నా చెల్లెలు సుబ్బమ్మ. మాది చిన్న కుటుంబం, చింతలు లేని కుటుంబం కావడం వల్ల, మా తండ్రి తెలుగు బాగుగా చదువుకున్నవాడు కావడం వల్ల, గ్రంథపఠనం

బాగా చేసేవారు. కావున ఆదర్శ జీవితం గడిపేవాడు. ఆర్థిక ఇబ్బందులు లేనందువలన నన్ను బాగుగా చదివించాలని ఉవ్విళ్ళూరేవాడు. ఆ రోజుల్లో మా ఊరిలో వున్న స్కూలులో చదువు 7వ తరగతి వరకే ఉండేది.

అటు తర్వాత పై చదువులకు నంద్యాలలో సిద్ధమ్మ హొటలులో భోజనవసతి ఏర్పాటు చేసి చేర్పించినారు. కాని నేను ట్యూషనుకు పోక అల్లరి చిల్లరిగా తిరగడం వల్ల రెండు సంవత్సరాలు చూచి ఇంటికి తీసుకు వెళ్ళారు. ఆ రోజుల్లో మాధవస్వామి దేవాలయం దగ్గర వున్న ఇంటిలో ఉండేవాళ్లం. దేవాలయంలో మంచి మంచి పండితులు హరికథలు, పురాణాలు చెప్పించేవారు. అందువల్ల వారి పరిచర్య, సహవాసం నాకు కలిగి భారత, భాగవత, రామాయణాది పురాణాలు, భగవద్గీత, వసు చరిత్ర, మను చరిత్ర, వైశథం కావ్యాలు, జమిని భారతం, కళా పూర్ణోదయం, విష్ణు మాయా నాటకం, సుభాషితాలు, వేమన శతకం ఇత్యాది ఎన్నో రంగాల తెలియని వాటిని పెద్దల చేత చెప్పించుకొని ఇతరులకు శక్తి కొద్ది చెప్పేవాడిని విగ్రహారాధనలో పాల్గొని, శ్రీరామనవమి, విజయదశమి, ఉత్సవాలు, ఊర్లోవారిని కొందరిని కూడుకొని ఘనంగ చేసే వాడిని. మా తల్లి గారి పుట్టిల్లు ఆ ఊరే కావడం ఆమెకు ముగ్గురు తమ్ముళ్ళు వుండేవారు. వారిలో రెండవ మేనమామ కూతురిని చేసుకున్నాను. నా మేనమామ గార్లు ముగ్గురు నా మీది ప్రేమ చేత నా వ్యవసాయం అంతా వారే చూచుకొనేవారు కాబట్టి నాకు చీకు చింతా లేకుండా కాలం దొర్లిపోయేది నేను చిన్నప్పుడు దగ్గు, పడిశంతో భాదపడేవాడిని ఆ జబ్బు కొన్ని సంవత్సరాలకు ఆస్తమా క్రింద మారిపోయింది. మా తండ్రి స్వచ్ఛంగా దైవోపాసకుడు కావడంవల్ల ఏ జబ్బు లేకుండా సహజ మరణం పొందాడు. నాకు ముగ్గురు సంతానం. పెద్దవాడు రఘునాధరెడ్డి అనారోగ్యంతో చనిపోయాడు. రెండవ సంతానం అమ్మాయి ఆమె పేరు సుమతి. మూడవ సంతానం వేణుగోపాల్ రెడ్డి ప్రభు సేవకుడు. మీ అందరికి తెలిసిన వాడు ఉద్యోగరీత్యా స్టేట్ బ్యాంక్ మేనేజర్ గా పనిచేసి పదవీ విరమణ చేసి హైదరాబాదులో ఉన్నాడు. ఆయన మన రాష్ట్రంలో క్రైస్తవులందరికి తెలుసు. నేను సుమారు 25 సంవత్సరాల క్రిందట కర్నూలు ఉస్మానియా కాలేజి లెక్చరరు ఒకాయన అరబ్బీ బాషకు తెలుగులో ఖురాను అనువాదం చేసినాడని తెలుసుకొని వెంటనే మా ఊరి నబీసాబు అనే మహమ్మదీయున్ని కర్నూలుకు పంపి రెండు భాగములు తెప్పించి చదివాను. మా ఊరిలో ప్రాధమిక కేంద్రంలో పనిచేసిన రూతమ్మ యిచ్చిన బైబిల్ కూడ చదివాను. కాని ఏది సత్యం అనే విషయాన్ని కూలంకుషంగా ఆలోచించలేదు.



విజ్ఞానం కొరకు ఏదో చదివాను, తెలుసుకున్నాను, అనేదే తప్ప అసలు విషయానికి సత్యం తెలుసుకోలేక పోయినాను. ఇతరులకు ఊరించి చెప్పేదే కాని నా విషయం నేను ఆలోచించలేదు. కాలమేమో దొర్లిపోతుంది. అప్పుడు 75 సంవత్సరములు వచ్చినాయి. రక్షణ పొందిన మా వేణు, నరకాగ్నికి బలైపోతామని విగ్రహారాధన మానుకోమని ఏసుక్రీస్తును నమ్ముమని పరలోక మార్గాన్ని ఆలోచించమని వాని అమ్మతో ఎంతో భాధాకరంగా చెప్పేవాడు. సెలవులకు వచ్చినప్పుడల్లా ఒకసారి వినలేదని ఇంట్లో వున్న విగ్రహాలన్నీ తీసి వేసాడు. అది మొదలుకొని మేము విగ్రహాల పూజ చేయడం బొత్తిగా మానేశాము. కాని ఆత్మకు శాంతిలేదు. ఎందుకంటే ఏసుక్రీస్తును నమ్మలేదని వాడు ఉద్యోగం చేసే ఊర్లో వుండి సుమారు పది సం॥లు నుండి కొంతమంది పౌలు సుబ్బయ్య వంటి తన సేవకులను మా ఇంటికి పంపి మమ్మల్ని పాపము నుండి విడిపించమని ప్రయత్నం చేసాడు. వారు వచ్చి మమ్మల్ని కూర్చోబెట్టి సువార్త ఎంతో ఓపికగా చెప్పి ఒప్పించుకొని పోయేవారు. అయిన వీడు ఎందుకింత భాదపడుతున్నాడు. వాన్ని యేసును నమ్మినందుకు మేము ఏమి అనలేదుకదా, అయినా వాడు పంపిన సువార్తికులకు భోజనాలు పెట్టి కూటములు జరుపుతున్నాము కదా, అయినా ఆలోచించాల్సిందే ఈ విషయం అనుకుంటూ ఉండగా అద్భుతకరుడు ఆశ్చర్యకరుడు అయిన ఏసుప్రభువు ప్రభావం వల్ల పులివెందుల కూటములలో వున్న ప్రభుదాసు రెడ్డి గారితో మాట్లాడి మద్దూరులో వున్న మా తల్లిదండ్రులను ఎట్లయినా ఏసుప్రభువు దగ్గరకు చేర్చమని చెప్పినట్లుంది. ఇక్కడ మేము వ్యవసాయదారుడు తన భూమిని దున్ని దాన్ని విత్తనయోగ్యంగా చేసి తొలకరి వర్షం కోసం చూపెట్టుకున్నట్లు వుంటిమి. ఆ సమయంలో దైవ ప్రేరణ చేత 1988 జులై నెల 29వ తేదిన సాయంత్రం గం. 4-30 కు దైవజనులు శ్రీ ప్రభుదాసురెడ్డి గారు కోవెలకుంట్ల విజయరాజు గారు బనగానపల్లె సాల్మోను గారు వచ్చినారు. రాత్రి కూటమిలో ప్రభుదాసుగారు సువార్తలో మానవుడు పాపి. పాపములో పుట్టి పాపములో పెరిగి పాపము చేసుకుంటు జీవిస్తున్నాడు. మానవునికి తరుణోపాయం ఏది అన్నప్పుడు పరిశుద్ధుడైన ఏసుక్రీస్తు ద్వారానే అందుకే నేనే మార్గము, సత్యము, జీవమును, నాద్వారానే తప్ప ఎవడును తండ్రి దగ్గరకు రాడు (యోహాను 14:6) అని చెప్పారు.

రాత్రి కూటము అయిపోయినది. అప్పుడు సత్యాన్ని గ్రహించి 30వ తేదిన ఉదయం గం. 5-00 కు లేచి ప్రార్థనకు మోకరిల్లినప్పుడు భార్యాభర్తలైన మేము ఏసుక్రీస్తు శిలువ మరణాన్ని ఒప్పుకొని సంపూర్ణ విశ్వాసము ప్రకటించి తీర్మానము చేసాము.

ఆ రోజు నుండి నాకున్న ఆస్తమా విపరీతంగా భాధ పెట్టినది. నంద్యాల డాక్టర్లకు ఎంతమందికి చూపించిన వీసమంత కూడా తగ్గలేదు. రాత్రి పగలు అనే తేడా లేకుండా బాధ పెట్టినది. అప్పుడు మా ఊరు దైవజనుడు భాస్కరు అనుపూరు వీరారెడ్డిని ఆలోచించగా అది సాతానుని పని నీవు ఏ మాత్రం అనుమాన పడవద్దు. ఏసు ప్రభు ముందు సాగిలపడి భారంగా ప్రార్థన చెయ్యి. నీకు తగ్గుతుంది అని సలహా ఇచ్చారు నేను అలానే చేసినాను. వారు కూడా ప్రార్థన చేశారు. అలా ఉండగా మా వాడు పులివెందులలో కూడా భారంగా ప్రార్థన చేసేవాడు. వేణుగోపాల్ రెడ్డిని చూడాలని ఆశ కలిగింది అప్పుడు నేను పులివెందులకు పోయి 1989 జనవరి 15 తేదిన ఉదయం మోకరిల్లి ప్రార్థనలో అనేక మందిని స్వస్థత పరిచినావు తండ్రీ నాకు స్వస్థత ఇవ్వలేవా అని భారంగా వినయవిధేయతగా వేడుకొని నంద్యాలకు పోయి గం. 2.00 లకు కదిరి బస్సు ఎక్కి సాయంత్రం గం. 5.00 లకు పులివెందులకు చేరినాను.

రాస్తాలో నాకు ఏమాత్రం ఆయాసం అగుపడలేదు. అప్పట్లో అక్కడ మూడు రోజుల కూటములు జరుగుచుండెను. మొదటిరోజు రాజారావు, రెండవరోజు నాగపూరు రవి విలన్ మూడవరోజు ప్రభుదాసు నాలుగవ రోజు బాప్తిస్మములు వున్నవి. వై.పాల్ రెడ్డి, యస్. వెంకట సుబ్బారెడ్డి మా వాని ప్రేరణ చేత మూడు రోజులు కూటములలో పాల్గొని ప్రభుదాసు గారితో 4వ రోజు బాప్తిస్మము తీసుకున్నాను.

ఆ రోజు 18 మంది బాప్తిస్మము నాతో సహా తీసుకున్నాం అదేమి విచిత్రమోగాని నీళ్ళతో ముంచి బయటికి తీసినప్పుడు ఎక్కడలేని ఆనందము మనస్సుకు, శరీరానికి తేలిక వచ్చినది. ఆ రోజు నుండి ఈ రోజు వరకు కరుణామయుని దయవల్ల ఆయాసం లేదంటే నమ్మండి ఒక్కొక్కరోజు రాత్రిళ్లు మరణా యాసముతో సమానమైన ఆయాసము నుండి, జీవితాంతం మరణ విరక్తి కలిగిన నాకు స్వస్థత చేకూర్చినాడంటే పరిశుద్దరక్తము చేత కడుగబడి జన్మ కర్మ పాపములను క్షమించి పరలోకములో పౌరసత్వం ప్రసాదించిన ఆ దేవ దేవుడు పరిశుద్ధుడు. దీర్ఘ శాంతుడు జీవముగల దేవుడు. ఆకాశము క్రిందగాని, భూమిమీద గాని ఏ దేవుడు లేడు. ప్రస్తుతం మా గ్రామములో పనిచేయుచున్న బొల్లవరం శేషన్నగారు నా ద్వారా ప్రభువును నమ్మి దేవుని సేవ చేస్తున్నాడు. మేమిద్దరం కలిసి అనేక ప్రాంతాలు దర్శించినాము. మన పాపములను మనము ఒప్పుకొన్న యెడల ఆయన నమ్మదగినవాడును, నీతిమంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతి నుండి మనలను పవిత్రులనుగా చేయును.



ఆయన కుమారుడైన యేసు రక్తము ప్రతి పాపమునుండి పవిత్ర పరుచును. 1 యోహాను 1:9

ప్రభువైన యేసునందు విశ్వాసముంచుము అప్పుడు నీవును నీ ఇంటివారును రక్షణ పొందుదురు. అపో 16:31

దేవుడు ఈ సాక్ష్యాన్ని ఆశీర్వదించి అనేకమందికి ఆత్మీయకరంగా, రక్షణకరంగా ఉజ్జీవకరంగా చేయునుగాక.

**తుదిపలుకు:**

మా తండ్రిగారు వేదపండితుడు. మా గ్రామ ప్రజలకు హిందూ గ్రంధాలను చదివి అర్థం చెప్పేవాడు. వర్షాభావ పరిస్థితి ఏర్పడితే మా తండ్రిగారు విరాటపర్వం చదివి వినిపించేవాడు. మా గ్రామములో పెద్దమనిషిగా జీవించి గ్రామంలో ఐక్యత, సమాధానం కొరకు పాటు బడినాడు. హైస్కూలు, హాస్పిటల్ ఇతర ప్రభుత్వ సంస్థల్లో పనిచేసేవారికి ఇంట్లో ఆతిధ్యమిచ్చి ఆదరించేవాడు. అలాంటి వ్యక్తి సువార్తను నమ్మి యేసు ప్రభువును రక్షకునిగా స్వీకరించి అనేక స్థలాల్లో సాక్ష్యమిచ్చి, శుభనిరీక్షణతో 1994 నవంబరు 27 తేదిన ప్రభువునందు నిద్రించినారు. ఆయన ధన్యజీవి, మీరు కూడా ధన్యులు కండి.

ఇట్లు
మీ ఆత్మీయుడు
**బ్రదర్ సన్నల వేణుగోపాల్ రెడ్డి**

# 18. గతంలో క్రీస్తును ఎరుగనప్పటికీ నా భర్త క్రీస్తును నమ్మి చూపిన మాదిరిని బట్టి క్రీస్తు కొరకు సాక్షిగా జీవిస్తున్నాను.

**శ్రీమతి సన్నల విశ్వేశ్వరి, నంద్యాల,**

**నన్ను వెదకని వారికి నేను దొరికితిని. యెషయా 65:1**

**బాల్యము :**



నా పేరు సన్నల విశ్వేశ్వరి. మా స్వస్థలం కర్నూలు జిల్లా నంద్యాల తాలుకా కానాల గ్రామము. శ్రీమతి సుబ్బమ్మ, శ్రీ చిన్న భోగి రెడ్డి గార్లకు ఆరవ సంతతిగ 1958 సం॥లో జన్మించాను. మా నాన్నగారు నంధ్యాల తాలుకాలో చురుకైన రాజకీయ పాత్ర పోషించడమే కాకుండ పలుమార్లు మా కానాల గ్రామ పంచాయతి ప్రెసిడెంటుగ పనిచేశారు. చిన్నతనం నుండి మాది దైవ భక్తి గల కుటుంబము. భోగేశ్వర స్వామి మా కులదైవం. అందుకొరకే మా నాన్న గారు తన పిల్లలందరికి ఈశ్వరుని పేరు వచ్చేవిధంగ నామకరణం చేశారు. ప్రతి సంవత్సరం కార్తికమాసంలో నంద్యాల సమీపంలోని భోగేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించి పూజలు జరిగించేవారము.

**వివాహము:**

1975 ఫిబ్రవరి 28 వ తేదిన మద్దూరు గ్రామమునకు చెందిన సన్నల వేణుగోపాల రెడ్డి తో హిందు సంప్రదాయ ప్రకారం నంద్యాల మహనందీశ్వర స్వామి దేవాలయంలో వివాహం జరిగింది. ఆ సమయం లో నా భర్త బనగానపల్లిలో వ్యవసాయ శాఖాధికారిగ పని చేసేవారు. తదుపరి బదిలీ పై నంద్యాలకు వచ్చారు. నేను నా రెండవ ప్రసవమైన తరువాత మా కానాల గ్రామానికి వెల్లినప్పుడు, నా భర్త తన దగ్గర పని చేస్తున్న సుబ్బరాయుడు (అకుల) అనే వ్యక్తి ద్వారా ప్రభువును తెలుసుకున్నాడు. ఆయన ప్రభువును అంగీకరించిన సంగతి నాకు తెలియదు. తెలిసిన



తర్వాత చాలా అయిష్టముగ వుండేదానను. ఆయన ప్రతిరోజు బైబిలు చదువుతూ, ప్రభువును వెంబడిస్తు వుంటే నేను నా పూజలు చేసుకునేదానను. ఈలోగ ఆయనకు స్టేటు బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ఆఫీసరు వుద్యోగం వచ్చింది.

1979 మార్చి 20 వ తేది అనంతపురం జిల్లా కదిరికి వెళ్లాము. అక్కడ మా యిరుగు పొరుగు వారితో కలిసి విగ్రహరాధన తో కూడిన భక్తి చేస్తూ మరింతగా నా భర్త ను ద్వేషించుచు వచ్చాను. "నీవు ప్రభువుని నమ్మితే యింట్లోనే ప్రార్థన చేసుకో, బైబిలు చదువుకో" అని చెబుతూ వచ్చాను. నా భర్త బహిరంగ సువార్త చేస్తూవుంటే, యిరుగు పొరుగు వారి మాటలు విని మీకాలు దావీదును అసహ్యించుకున్నట్లుగ నేను కూడ నా భర్తను అసహ్యించు కున్నాను. ఎవరైన క్రైస్తవ బోధకులు మా యింటికి వస్తే వారికి సరిగా పరిచర్య చేసే దాన్నికాను. అయితే నా భర్త నా రక్షణ కొరకు భారంగ ప్రార్థన చేస్తుండే వారని నాకు రక్షణ అనుభవం తరువాత తెలుసుకొన్నాను.

**ప్రభువుని గురించి పరిచయము :**

1983 సంవత్సరం కదిరి నుండి కడపకు బదిలీ పై వచ్చాము. కడపలో నా భర్త బెయిర్షబా సంఘమునకు వెళ్ళేవాడు. ఆ సంఘములో వుండే బాలమ్మగారు నన్ను తరచుగా దర్శించి సువార్త చెప్తూ, కొన్ని భక్తుల సాక్ష్యపు పుస్తకాలు యిచ్చేది. అయినా నేను మారలేదు. దైవజనులు భక్తసింగ్ గారు కడపకు వచ్చినపుడు చూడలేక పోయాను. నా బందువులతో కలిసి సినిమాలు, ముచ్చట్లతో కాలము గడిపేదానను. నా భర్త తన దారిచొప్పున పరిచర్యలో జిల్లా అంతా తిరిగేవాడు.

**ప్రభువును అంగీకరించుట:**

1987 వ సంవత్సరం కడప నుంచి పులివెందులకు బదిలీ అయ్యాము. బ్రదరు పాల్ రెడ్డి గారు మరియు యితర బేతేలు మందిర సభ్యులతో పరిచయము ఏర్పడినది. అక్కడ మా వెనుక యింట్లో వుండే కోటేశ్వరమ్మగారు నన్ను ప్రభుసన్నిధికి బేతేలు మందిరానికి నడిపించేవారు. 1988 వ సంవత్సరం బేతేలు మందిరంలో స్త్రీల సమాజకూటములు జరిగాయి. ఆ సందర్భంగా అనంతపురం నుండి వచ్చిన సిస్టరు కెజియాగారు శిలువ వేయబడిన క్రీస్తుగురించి వివరించినపుడు నా హృదయము ద్రవించింది. అయ్యో . . ! నేను పాపిని, నా పాపాల కొరకు పాపమెరుగని

పరిశుద్ధుడు ప్రభువైన యేసు క్రీస్తు బలియాగమైనాడని తెలుసుకొని ప్రభువును నా సొంత రక్షకునిగ స్వీకరించాను.

ఆనాటినుండి క్రమముగ బేతేలు మందిరానికి సిస్టరు కోటేశ్వరమ్మ గారితో కలిసి సహవాసానికి వెళ్తూ ఆత్మీయంగ ఎదుగుతూ వచ్చాను. 1989వ సంవత్సరం బేతేలు మందిరము ద్వారానే దైవజనులు అనంతపురం పెద్దలు జోసఫ్ గారిచే బాప్తిస్మము తీసుకున్నాను. నాకు యిద్దరు పిల్లలు. హిమబిందు(భారతి), జయభారత్ రెడ్డి. పిల్లలు సండేస్కూలుకు వెళ్ళి బైబిలు సంగతులు తెలుసుకునేవారు. పిల్లల చదువులు మరియు వివాహాలు అయిపోయినవి. వచ్చిన అల్లుడు మరియు కోడలు కూడ విశ్వాసులు.

నేనును నా యింటివారును యెహోవాను సేవించెదము అన్న వాగ్దానం మా కుటుంబ పక్షంగ నెరవేరింది. దేవునికి స్తోత్రములు. నాభర్త 2011 సంవత్సరము లో ఉద్యోగరీత్యా పదవీ విరమణ చేశాడు. ప్రస్తుతం హైదరాబాదు లో వుంటు K.P.H.B కాలని 3 వ ఫేజ్ లోని మోరే మందిర సహవాసంలో కొనసాగుచున్నాము. ఒకప్పుడు క్రైస్తవము ఒక మతము అని భావించి అసహ్యించుకున్నాను. కాని ఇప్పుడు ప్రభువు నందు నిత్యరక్షణ అని తెలుసుకున్నతరువాత పరలోకానికి ఏకైక మార్గం అని గ్రహించి ఆనందించుచున్నాను. నా బంధువులు రక్తసంబంధికులు రక్షణ పొందాలని అనుదినము ప్రార్థన చేస్తున్నాను.

నా రక్షణ అనుభవాన్ని ఈ సంచిక ద్వారా తెలియజేయుటకు దేవుడు ఇచ్చిన అవకాశాన్ని బట్టి దేవునికి స్తోత్రములు. ఆమేన్.!



# 19. గంగిరెద్దు సహాయంతో భిక్షాటన చేయు జాతి నుండి నన్ను క్రీస్తు రక్షించి ఆత్మల జాలరిగా మార్చారు

**శ్రీమతి మేరి స్కద్దర్ (అంజమ్మ), తిరుపూరు**

**వినుట వలన విశ్వాసం కలుగును వినుట క్రీస్తును గురించిన మాట వలన కలుగును. రోమా 10:17**

**పరిచయం:**

నా పేరు అంజమ్మ యేసు రాజ్యమును స్వతంత్రించుకొనేవారు మా సాక్ష్యములను వినువారు, చదివేవారు మీరే. కడవరి దినాల్లో అడుగు పెట్టాము గనుక రక్షణ సునాదము అంతటా వినిపిస్తుంది గనుక యేసే నిజ దేవుడు. పరలోక రాజ్యానికి వారసులుగా చేయువాడు. అందుకే యేసు వైపు చూచి సాగిపోవాలన్నది నా ఆశ. నేను గంగిరెద్దు జాతిలో నుండి విశ్వాసిగా మారుటకు కారణం దేవుని కృపయే. నా జీవితం పట్ల దేవుడు ఒక ప్రత్యేక ప్రణాళిక కల్గి ఉన్నాడని ఆయనను మహిమపర్చుట మన కర్తవ్యమని రూఢిగా నమ్మి సాగిపోతున్నాను. వ్యక్తులకు కాక ప్రభువునకు నా సాక్ష్యం ద్వారా మహిమ చెల్లించాలని నా ప్రగాఢ వాంఛయైయున్నది. ఏ వ్యక్తి లోకంలో నశించుట దేవుని చిత్తం కాదు. నేను రక్షణానందం పొందినరీతిగా అందరు నమ్మి పరమానందం పొందాలని నా దీన ప్రార్థన.

నేను భిక్షాటన చేయు జాతిలో జన్మించాను. నాకు చదువు రాదు. మా జాతి వారికి శుభ్రత గురించి తెలియదు. క్రమమైన జీవితం ఉండదు. అడుక్కొని భోజనం తినుట పరిపాటి. సరైన నివాసం ఉండేది కాదు. అట్టి స్థితిలో ఉన్న మా జాతిని ప్రభువు చూచారు. యేసు క్రీస్తు అందరికి ప్రభువు అపో. 10:40

ఊరూరు తిరిగి భిక్షం అడుక్కునే స్థితిలో ఉండగా యేసు క్రీస్తు మంచి దేవుడు, పేదలను ప్రేమించువాడు, అద్భుతాలు చేయువాడు, జీవితాలు మార్చువాడు, స్వస్థతలు చేయువాడు మంచి రక్షకుడని విని వినుట వలన విశ్వాసం కలుగును అనే మాటను బట్టి క్రీస్తును నమ్మిన విశ్వాసుల చర్చికి వెళ్ళుటకు ఆరంభించాను

అందరితో పాటు వెళ్ళేదాన్ని కానీ నా జీవితంలో ఏ మార్పు లేదు. వాక్యాను సారంగా జీవించాలని చెప్పేవారు కాని నాకు అర్థమయ్యేది కాదు. వాక్యం విని

జీవితాన్ని సరిచేసుకోవాలని బోధించినా నాకు అట్టి ఆలోచన లేదు. నాకు చదువు రాకపోయిననూ మంచి చెడులు గ్రహించే జ్ఞానము జీవిత సత్యాల పై అవగాహన దేవుడిచ్చారు. అబద్ధమాడరాదు, మోసం చేయరాదు. ఇతరులది ఏమి ఆశించరాదు ఇట్టి ధర్మాలు తెలుసు.

మా జాతి వారికి చదువు సంస్కారం లేదు కద, ఏరీతిగా దేవునిని నమ్మి వెంబడించగలం? అని చాలా నిరుత్సాహపరిచేవారు. చదువు లేకపోయినా దేవుని ఆజ్ఞలు విని విశ్వసించి నడుచుకోవాలని తెలుసుకున్నాను. క్రీస్తు మనిషిగా ఈ లోకంలో జన్మించారు. మంచి మాటలు బోదించారు, లోకానికి వెలుగు, ఉప్పుగా ఉన్నారు. మంచి క్రియలని చెబుతూ ఆయన మాటలు విని రక్షణ పొందితే పరలోకానికి వారసులు కాగలరని ఆయనే రక్షకుడని బోధనలను బట్టి నమ్మాను. నా భర్త బాగా మద్యం సేవించేవాడు. ఇంట్లో నన్ను కొట్టి బాధించేవాడు. మా ఇంట్లో శాంతి సమాధానం ఉండేదికాదు. నా భర్త మారాలని ఆశతో చర్చికి వెళ్ళి ప్రార్థన చేయించుకొని వచ్చేదానను. క్రీస్తు రక్షకుడు పాపం లేనివాడు పవిత్రుడు, పరిశుద్ధుడని బాగా నమ్మాను. నాకు చాలా కోపం ఉండేది. నా భర్త నన్ను తిడుతూ కొట్టినపుడు వంద మాటలు మాట్లాడి ఎదురు తిరిగేదానను.

నాతో ఏమి లేకపోయినా ఆత్మాభిమానంతోపాటు రోషం ఉండేది. అందరం సరైన ఆహారం తిననందున రోగాల బారిన పడేవారము. వైద్యం చేయించుకునేందుకు సొమ్ము ఉండేది కాదు. ధరించుటకు సరైన వస్త్రములు ఉండేవి కాదు. ఆ రోజుల్లో ఊరూరు వలసపోయేవారము. గుడిసె వేసుకొని నివసించేవారము. గతంలో తిరువూరు దగ్గర గుడిసెలు వేసుకొని నివసించే కాలంలో మాకు సమీపంలో ఇద్దరు దైవజనులుండేవారు. సువార్త బోధిస్తూ ఇంటింటికి వెళ్తూ అవసరంలో ఉన్న వారి కొరకు ప్రార్థన చేసేవారు.

వారు మా దగ్గరకు కారులో వచ్చేవారు, మా ఇంటి దగ్గర చెట్లు ఉండేవి అక్కడ కూర్చొని సువార్త బోధించేవారు. మమ్ములను గమనించి వీరికి సువార్త చెప్పాలనుకొని మా అక్కను పిలిచారు. క్రీస్తు సువార్త చెప్పారు. మా అక్క వెంటనే మా చెల్లి కూడ క్రీస్తును నమ్మింది కాని వారి ఇంటిలో నెమ్మది లేదు క్రమంగా మందిరానికి వెళ్తుంది త్రాగుబోతు భర్త మారలేదు. ఎన్నో ఇబ్బందులతో సతమతమవుతున్నారని చెప్పింది. ఆ దైవజనులు వెంటనే అమ్మా మీ చెల్లిని తీసుకొని రా అన్నారు. అమ్మా నీవు దేవుని వాక్యాన్ని మనసు పెట్టి వినాలమ్మా అప్పుడే దేవుడు



నిన్ను తప్పక దీవిస్తాడు. దేవుని వాక్యం మీద ఆధారపడి నీ పాపాలన్ని ఒప్పుకుంటే రక్షణ లభిస్తుంది. నీకుటుంబానికి ఆశీర్వాదం వస్తుంది. నీ జీవితం మారితే సంతోషంగా జీవించగలవు. ఆ దైవజనుని మాటలు శ్రద్ధగా ఆలకించి బాగా నమ్మాను. నా జీవితాన్ని తప్పక మార్చుకోవాలి, ఆశీర్వాదం పొంది శాంతిగా జీవించాలని కోరుకున్నాను. ఆ తరువాత ఆదివారం చర్చికి వెళ్ళి శ్రద్ధగా దేవుని వాక్యం విన్నాను. వాక్యంలో ఆజ్ఞలు గైకొని నాలో చెడును ఎలా విడిచిపెట్టాలో మెళకువలు నేర్చుకొని చుట్టలు తాగే అలవాటు మానుకున్నాను, గతంలో చాలా మురికిగా ఉండేవారం శరీర శుభ్రత, ఇంటి శుభ్రత, మాట తీరు మార్చుకొని చర్చికి వచ్చే క్రైస్తవుల వలె మారుటకు నేర్చుకున్నాము.

నా భర్త కొట్టినా, తిట్టినా సహించేదానిని. ఎదురు తిరగడం మానివేసాను, సాత్వికము, మంచి తనము ప్రేమ నాలో నిలుపుకున్నాను. గొప్ప మార్పు నాలో కల్గింది. దైవసేవకుల మాటలు పాటిస్తే గొప్ప దీవెన మార్పు లభిస్తుందని స్పష్టంగా తెలుసుకున్నాను. మా బిడ్డలు మావలె అడుక్కునే స్థితి రాకూడదని మంచి స్కూలులో చేర్పించాను. మేమంతా మిరపకాయ కోయడం, వేరుశనగ తెంపడం వంటి పనులు చేసి డబ్బు సంపాదించేవారము. పనుల వల్ల ఊరూరు తిరిగేవారము. మా తోటి కోడలు క్రీస్తును నమ్మింది నాతో ప్రతి పనికి సహకరించేది, ఇద్దరము కలిసి డబ్బు సంపాదించి పరలోకము నరకము అనే పుస్తకము కొన్నాము, ఊరూరు తిరిగే సమయంలో పుస్తకాలు పంచి క్రీస్తే నిజమైన దేవుడని రక్షకుడని పరలోకం ఇస్తాడని సువార్త బోధించేవారము, ఈ విధంగా మేము నమ్మిన సత్యాలు సాక్ష్య రూపంగా చెప్పి చాలా ఆనందించేవారము. మాకు చదువు లేకపోయినా నోరు ఉంది పరలోకం నరకం గురించి వివరించేవారము. ప్రయాసపడి భారము మోయుచున్నవారలారా నా యొద్దకు రండి అని క్రీస్తు అందరిని ఆహ్వానిస్తున్నాడు పరలోకవారసులు కావాలంటే క్రీస్తును నమ్మాలని చెప్పేవారము. చదువుటకు ఇచ్చిన పుస్తకాలను కొంతకాలమైన తరువాత సేకరించి వేరే ఊరికి వెళ్ళినపుడు అక్కడ పంచేవారము. మా స్వకీయులు దేవుని నమ్ముకోవాలని తాపత్రయపడేవారము. నన్ను మా తోటి కోడలిని అత్తగారు చర్చికి పంపుటకు సమ్మతించుట ప్రార్థనా ఫలితమే. పదే పదే సేవకుల సుబోధలు వినుట ద్వారా విశ్వసించి పాప పశ్చాత్తాపం కొరకు ప్రార్థించి రక్షణానుభవం పొంది, నీటి బాప్తిస్మం తీసుకొని పరమానందభరితులమయ్యాము.

**2. రక్షణ బాప్తిస్మము :**

క్రీస్తు కూడ బాప్తిస్మం తీసుకున్న తరువాత శోధించిన సాతానును వాక్యం ద్వారా జయించారు. మా సేవకుడు సాతానును వాక్యం ద్వారా ఎలా జయించాలి, ఆత్మీయంగా ఎలా ఎదగాలి, ప్రార్థన జీవితంలో ఎలా ముందుకు పోవాలో హెచ్చరించేవారు. సాతానును జయించే శక్తి యేసు నామములో యేసు రక్తంలో లభిస్తుందని అభయమిచ్చారు. మీకున్న విశ్వాసాన్ని అంతం వరకు కాపాడుకోవాలని చెప్పినపుడు మా ప్రాణం ఉన్నంత వరకు క్రీస్తును వెంబడించగలమని నిబంధన చేసుకున్నాము. ప్రభువా నీ కొరకే బ్రతుకుతాము నిత్యం నడిపించమని ప్రార్థించాము. నా భర్త తాగిన మైకంలో బాగా బాధించేవాడు. నన్ను పుట్టింటికి పంపి నాపై కేసులు పెట్టాడు. నేనే నా భర్త మీద కేసు పెట్టానని నింద వేసారు. ఇది సాతాను పన్నాగమని గ్రహించాను. ఊరివారంతా నన్ను నిందించారు. కోర్టు తీర్పులో భర్తను గౌరవించి ఆయన మాట వినాలని చెప్పి నేరాలు తీసివేసి ఇంటికి పంపారు. గొడవలు పెట్టుకోరాదు శాంతంగా జీవించమన్నారు. నేను నా చింతలన్ని క్రీసుపై వేసాను. చింత యావత్తు ఆయన భరిస్తానని వాగ్ధానం చేసారు కద. ఈ పరిస్థితి ఎదుర్కొనుటకు ముందుగా దైవజనుడు జాగ్రత్తలు చెప్పినందున శ్రమను ధైర్యంగా ఎదుర్కొన్నాను. దేవుని స్తుతించాను. నేను నమ్మిన విశ్వాసమును బంధువులు స్నేహితులు వ్యతిరేకించిననూ యేసు మన పక్షమున ఉండగా మనకు విరోధి ఎవడు? మన కొరకు యుద్ధము చేయువాడు ప్రభువే కద, దైవసేవకులు చెప్పిన ప్రతి మాటను విని విశ్వసించి నా హృదయంలో భద్రపరచుకొని ధ్యానించుకునేదానను. దేవుని నమ్మినవారిని తలగా ఉంచుతాడు గాని తోకగా ఉంచరని నమ్మాను. వాగ్ధానాలు ఎత్తిపెట్టి ప్రార్థించుకునే దానను. ప్రతిరోజు మా కుటుంబాలను ఆశీర్వదించాలని ప్రార్థించుకునేవారము. ఆశీర్వాదములు మాపై ఆవరించాయి. మా జీవితాలు క్రమంగా ప్రార్థన వాక్యం వినుట, చర్చి సహవాసం రొట్టె ద్రాక్షరసం ఆరాధనలో పాల్గొనుట వల్ల దీవెనలు పొంది కున్నాము. మమ్ములను దీవిస్తే ఇతరులను ప్రేమించి వారి అవసరాలలో సహాయపడగలమని వినయంతో మొఱపెట్టేవారము. కొన్ని రోజులు గడిచిన తరువాత అదుక్కోకుండా పని చేసి సంపాదించిన డబ్బుతో వ్యాపారం చేస్తామని పెద్దల అనుమతి తీసుకున్నాము. చక్కగా వ్యాపారం చేసుకునే రోజుల్లో సాతాను మా కుల పెద్దల ద్వారా మా భర్తలను రెచ్చగొట్టి మమ్ములను వెలివేయాలని కుట్ర చేయసాగారు. మేము మతం మార్చుకొని క్రీస్తును నమ్ముకున్నామనే కారణం తెలిపారు. మతం



మార్చుకోలేదు మా బ్రతుకులు మార్చుకున్నాము మార్గం సత్యం జీవం యేసే అని చెప్పాను. అయినా వారు గ్రహించుకోలేదు. చాలా భారంతో అందరి కొరకు ప్రార్థించగా మమ్ములను బాధించే టవరి భార్యలకు అనారోగ్యం వాటిల్లింది. సర్వశక్తుడైన క్రీస్తును నమ్మినవారిని బాధించుట వలన శ్రమ సంభవించినదని వారు తెలుసుకొని పశ్చాత్తాపపడి క్రీస్తును నమ్మి రక్షణ పొంది చర్చికి వస్తున్నారు. వాక్యం విని ఆత్మీయంగా బలపడ్డారు. అంతేకాదు స్వయంగా చర్చి నిర్మాణం చేసుకొని క్రీస్తును ఆరాధిస్తున్నారు. మా కన్నీటి ప్రార్థనలకు దేవుని జవాబు వలన మా విశ్వాసాన్ని ఘనపర్చి దీవించారు.

**4. విశ్వాసానికి ఎదురైన పరీక్షలో విజయం పొందుట :**

మా ప్రాంతంలో ఎలక్షన్లు వచ్చాయి. ఓటుకు కొంత సొమ్ము ఇస్తూ ఇంటింటికి తిరిగేవారు వచ్చేవారు. ఆ సమయంలో మా దైవసేవకుల సలహా పాటించాము. ప్రతి మాట వినుట పరిపాటి. అమ్మా, కొందరు వచ్చి ఓట్ల కొరకు డబ్బులు ఇస్తున్నపుడు తీసుకోరాదు. మీ ఓటు హక్కును జాగ్రత్తగా వాడుకోవాలి, పవిత్రమైన ఓటు కొరకు లంచం స్వీకరించవద్దన్నారు, మీరు శోధన సహించి ఓటు వేసినచో తప్పక దీవెన పొందుతారని చెప్పాడు. వారి మాటలు అక్షరాల పాటించాము. విశ్వాసులందరము డబ్బులు పోగు చేసి తిరిగి అధికారులకు ఇచ్చేశాము. ఆ అధికారి నన్ను ప్రశ్నించారు. మీలో చాలా మంది క్రీస్తును నమ్ముకున్నారు కదా, నీవే ముందుగా వచ్చావు ఎందుకు అని ప్రశ్నించారు. మేము నమ్మిన క్రీస్తును ఘనపర్చాలని దైవసేవకులు హెచ్చరించారని చెప్పాను. పేదవారమైనా డబ్బు నిరాకరించినందుకు ఆశ్చర్య పడ్డారు. ఆ తరువాత నా పిల్లలను బాగా చదివించుకోవాలనే కోరికతో దీవస్టలు వసతి గల స్కూల్లో చేర్పించాలని అధికారుల సంతకం కొరకు వారి దగ్గరకు వెళ్ళాను ఒక్క సంతానికి వేల రూపాయల లంచం అడిగేవారు. పెద్ద అధికారిని అడుగుటకు ప్రార్థన చేసుకొని వెళ్ళాను. నన్ను చూసి గుర్తు పట్టారు. డబ్బు తీసుకోకుండా ఓటు వేసింది భక్తి గల స్త్రీ అని గౌరవించి గుమస్తాను పిలిచి ఆమెకు ఎవరి సంతకం కావాలో పెట్టించు అని చెప్పాడు. డబ్బు తీసుకోనందుకు సహాయం చేయుట దేవుని దీవెనగా భావించాను. దేవుని స్తుతించాను. చిన్న విషయాలలో నమ్మకంగా ఉండుటను బట్టి 500 రూపాయలు వదులుకున్నందుకు వేల రూపాయలు ఖర్చు చేసే సంతకం పొందాను. దైవజనుని సలహా పాటించి దీవెన అందుకున్నాను.

డబ్బులు వడ్డీకి ఇవ్వరాదని వడ్డీకి డబ్బులు పుచ్చుకోరాదని నిర్ణయించు కున్నాను. నీతికి నిలబడితే గొప్ప ఫలితముంటుందని అనుభవంతో తెలుసుకున్నాను.

ఉచితంగా అవసరంలో ఉన్నవారికి డబ్బు ఇస్తే మంచి ప్రేమను చూపి క్రీస్తు వైపుకు ఆకర్షించుకొనే అవకాశం కలిగింది. వ్యాపారంలో 4 లక్షల రూపాయలు పొందిన నేను ఉచితంగా అనేకుల అవసరాలకు ఉచితంగా డబ్బులు ఇచ్చాను. దేవుడు సెలవిస్తే 40 లక్షలు చేయగల సమర్థుడు శక్తిమంతుడు ప్రార్థనలన్ని ఆలకించి గొప్ప జవాబు ఇవ్వగలడని నమ్మాను. నా జీవితం అబ్రహాము జీవితంతో పోల్చుకొని ధైర్యం తెచ్చుకున్నాను. అబ్రహాము విశ్వాసులకు తండ్రిగా ఉన్నారు. విశ్వాసులు విశ్వాసం వలన నీతిమంతులుగా జీవిస్తారని నమ్మాను. అబ్రహాము విగ్రహాలు తయారు చేసుకునే స్థితిలో ఆయనను దేవుడు పిలిచాడు. విగ్రహాలను తయారు చేసి నిజమైన దేవుని వెదికే సమయంలో దేవుడు ఆయనే దేవుడని కనబర్చుకున్నాడు.

నేను చూపించు దేశమునకు అందరిని విడిచి వెళ్లమన్నాడు. గొప్ప వినయం విధేయతతో దేవుని ఆజ్ఞకు లోబడ్డాడు. గొప్ప దీవెనలు పొంది అందరి విశ్వాసులకు తండ్రి అయ్యాడు.

**వాగ్దానము పొందుట :**

ప్రభువా కొత్త సంవత్సరంలో ఒక వాగ్దానం ఇవ్వండని వేడుకున్నాను. నా ప్రార్థన ఆలకించి నా భర్తకు రక్షణ ఇచ్చిన దేవునికి మహిమ కలుగును గాక. ఇప్పటి నుండి కొట్టను తిట్టను నేను మారానని దేవుని సాక్షిగా తాగనని చర్చికి వచ్చాడు. వాక్యం విని తన తప్పులు ఒప్పుకొని రక్షణ పొంది బాప్తిస్మం తీసుకున్నాడు. దేవుడు అబ్రహాముకు ఇచ్చిన వాగ్దానం నాకు దయచేసాడు. పసరుపురుగు తినివేసిన పంటను నీకిస్తాను అబ్రహామువలె దీవిస్తానని సెలవిచ్చాడు. వాక్యానుసారమైన జీవితం జీవించుటకు అభ్యాసం చేసుకొన్నాము. భార్య బిడ్డల కొరకు, భర్త కొరకు చాలా త్యాగాలు చేస్తుంది. యేసు నామంలో ప్రార్థిస్తూ భర్తకు లోబడి జీవిస్తూ ప్రతిచోట క్రీస్తుకు సాక్షులుగా జీవిస్తే పరలోక దీవెనలు లభిస్తాయి. ఎన్నికలేని జాతిలో నుండి ఎన్నుకొని గొప్ప రక్షణ ఇచ్చి గొప్ప జీవితం ద్వారా దీవించిన క్రీస్తుకు వందనాలు మా కొరకు ప్రార్థించండి. ఆమెన్.



# ౨౦. క్రీస్తే సర్వం అని నమ్మి తల్లిదండ్రుల కన్న క్రీస్తు నడిపింపు ఆధారంగా నా రక్షణను కాపాడుకొను ధన్యత పొందాను.

**శ్రీమతి గంగాదేవి, పులివేందుల, కడప, ఫోన్ :9000255509**

**శాశ్వతమైన ప్రేమతో నేను నిన్ను ప్రేమించుచున్నాను గనుక విడువక నీయెడల కృప చూపుచున్నాను. యిర్మీయా 31:3**

**పరిచయం:**



ప్రభువు నామములో మీకందరికి వందనములు, నా పేరు గంగాదేవి. నేనొక ఉన్నత కుటుంబంలో మంచి పేరున్న కుటుంబంలో జన్మించాను. మేము కడప జిల్లా పులివేందుల మారుమూల గ్రామంలో నివసించేవారము నాన్నగారి పేరు గంగిరెడ్డి గారు, అమ్మ మహేశ్వరి గారు, నేను 1993 డిసెంబర్ 31వ తేదిన జన్మించాను. నాకు ఒక చెల్లి ఉంది. నాకు 17 సంవత్సరములు వచ్చే వరకు క్రీస్తు గురించి తెలియదు. విగ్రహపూజలోనే గడిపాము. నేను గుంటూరులో ఎన్.ఆర్.ఐ కాలేజిలో చదివే రోజుల్లో నాతో పాటు చదువుకునే ఒక స్నేహితురాలు మంచి ప్రేమ గల వ్యక్తి. క్రీస్తును నమ్మిన విశ్వాసి. ప్రేమ, దయ సహనం నిండుగా ఉండే తనతో నా సాహచర్యంలో ఆమె నమ్మిన క్రీస్తును గూర్చి సాక్ష్యం చెప్పి ఆయన గొప్ప దేవుడని, రక్షకుడని పరలోకం ఇవ్వగలడని తరచూ చెప్తూ ఉండేది. ఆమె తన తోటి విశ్వాసంతో ఏకీభవించే అమ్మాయిలతో కలిసి రోజు ప్రార్థన చేసుకునేవారు. నేను బాల్యం నుండి హాస్టల్లో ఉండి చదువుకున్నాను. తల్లిదండ్రులకు దూరంగా ఉండుటను బట్టి బెంగతో గడిపేదాన్ని. నిరాశ, డిప్రెషన్‌తో బాధతో ఉండేదాన్ని, ఒంటరిగా ఉండుట అలవాటయింది. తెలిసినవారెవరు లేరు, నన్ను ప్రేమించేవారెవరు లేరని దు:ఖపడేదాన్ని నా భావాలు ఎవరితో చెప్పుకోవాలన్నా సరైన స్నేహితురాలు లభించలేదు. నేను పులివేందులలో 7వ తరగతి చదివే రోజుల్లో కొందరు మిషనరీ బృందంవారు వచ్చి గిడియన్ బైబిల్ క్రొత్త నిబంధన అందరికి పంచారు. కరపత్రికలలో క్రీస్తును గురించిన

వివరాలు ఉన్నాయి. నాకు అర్థం కాలేదు, ఆసక్తి చూపలేదు. మా దేవుళ్ళపై మమత ఎక్కువగా ఉండేది. చాలాసార్లు ఆత్మ హత్య చేసుకోవాలన్న నిరాశ ఆవరించేది. నా దగ్గర ఉన్న కరపత్రం చదవాలనిపించింది.

**శాశ్వతమైన ప్రేమతో నేను నిన్ను ప్రేమించుచున్నాను గనుక విడువక నీయెడల కృప చూపుచున్నాను. యిర్మియా 31:3**

ఆ మాటలేమి నాకర్థం కాలేదు. ప్రేమ కొరకు తపించే రోజుల్లో మంచి మాట రాయబడిందని కాస్త ఆసక్తి కలిగింది. చాలా మంచి అర్థవంతమైన మాట. శాశ్వతమైన ప్రేమతో ప్రేమించే దేవుడు, విడువక దయగా ఉండే దేవుడు కావాలని పించింది. ఈ వాక్యం నాకు నచ్చింది. ఆ మాట క్రైస్తవుల దేవుడు చెప్పాడా? ఆయన గురించి మరెక్కువగా తెలుసుకోవాలన్న ఆసక్తి కల్గింది. నా స్నేహితులు రోజు ప్రార్థన చేసుకొను సమయంలో నేను వెళ్ళి పాల్గొనేదానను చాలా ప్రశాంతంగా ఉండేది. క్రీస్తును గురించి వివరించి బైబిలులో వాక్యం చదివి వినిపించింది. దేవుడే నా స్నేహితురాలి ద్వారా మాట్లాడుతున్నట్లు గ్రహించాను.

**భూదిగంతముల నివాసులారా, నా వైపు చూచి రక్షణ పొందుడి దేవుడను నేనే మరి ఏ దేవుడును లేదు. యెషయా 45:22**

నాలో క్రొత్త ఆలోచన కల్గింది. ఎంతో మంది దేవుళ్ళు ఉండగా ఈయనే దేవుడు అని చెప్తున్నాడేంటి? ఇదే మాట నా స్నేహితురాలితో అడిగాను. నేను తెలుసుకోవాలని క్రీస్తు పుట్టుక, మరణం, పునరుత్థానం గురించి చెప్పింది. మన పాప భారము భరించి సిలువ శ్రమలు సహించి మనలను రక్షించి పరలోకానికి చేర్చుతాడని తెలిపింది.

**క్రీస్తును విశ్వసించుటకు ఆరంభం :**

నాకు గతంలో స్నేహితురాలు ఎన్ని బోధించినా నమ్మలేదు కాని ఈ వాక్యం విన్న తరువాత క్రీస్తును నమ్మాలనిపించింది. క్రీస్తు ప్రభువు నా కోసం అంతటి త్యాగం చేసారా? అని ఆలోచించాను. నా అంతరంగంలో నుండి పరిశుద్ధాత్మ స్వరం విన్నాను. అమ్మా నేను నిన్ను ప్రేమిస్తున్నాను నిన్నెన్నడు విడిచిపెట్టను, నీవు నమ్ముకున్నచో నీకు తోడుగా ఉంటాను. నీ మరణం తరువాత కూడ నిత్యత్వంలో నీవు నా దగ్గర నివసిస్తావు. నాకపుడు ఆ మాటలు సరిగా అర్థం కాలేదు. బాల్యంలో నేను అక్క



స్నేహితురాలితో కలిసి చర్చికి వెళ్ళేవారం. నేను అమ్మమ్మ గారింటికి వెళ్ళినపుడు ఆ ఊరిలో ఉన్న శాంత వర్ధన్ దైవజనులు గారి అడ్రస్‌ను స్థానిక పాస్టరు గారి ద్వారా అందుకున్నాను ఆయన పరిశుద్ధాత్మపూర్ణుడు గొప్పగా సేవ చేస్తూ ఎన్నో ఆత్మలను రక్షణలోకి నడిపించారు. పాస్టరు గారి సలహా పాటించి శాంత వర్ధన్ గారి చర్చికి వెళ్ళాను ఆయనతో మాట్లాడాలని ఆరాధనలో పాల్గొన్నాను. నాలో ఉన్న ఆసక్తిని గమనించి అమ్మా, నీవు బాప్తీస్మం తీసుకోవచ్చు నీలో తగిన విశ్వాసముంది అన్నారు. నేను నా చెల్లి నా స్నేహితురాలు ముగ్గురము మందిరంలో సంపూర్ణ ప్రార్థనా సమావేశానికి వెళ్ళి రాత్రంతా ప్రార్థనలోనే గడిపాము. బాప్తిస్మం తీసుకొనుటకు సమ్మతించాము. అంత మంచి సహవాసంలో గొప్ప విశ్వాసుల సమక్షంలో బాప్తిస్మం తీసుకోకపోతే ఇక ఎన్నటికీ బాప్తిస్మం తీసుకోలేమని తలంచాము. బాప్తిస్మం తీసుకొనకపోతే నేను నమ్మిన దేవుడు దూరం కాగలడని తలంచాను. నిజానికి బాప్తిస్మం గురించి పూర్తి అవగాహన లేకపోయినా ప్రార్థించి తీసుకున్నాము. చాలా మంది క్రైస్తవులు మమ్ములను చూచి అమ్మ చిన్న వయసులో బాప్తిస్మం అవసరమా? వృద్ధాప్యంలో తీసుకోవచ్చు కదా అనేవారు ఎవరి మాటలను పట్టించుకోలేదు, ప్రభువును ప్రేమించి ఆయనను వెంబడించాలని ఆశిస్తే సమస్తం సమకూడి జరుగును గనుక నేను అవసరమైన ఆత్మీయ జ్ఞానం పెంపొందించుకొనుట కొరకు ప్రభువే నా కొరకు ఝాన్సీ అక్కను సిద్ధం చేసారు. ఆమె ఆప్యాయత, సలహాలు నన్ను ఆకర్షించాయి. ఆమెతో పరిచయం పెంచుకున్నాను. ఆధ్యాత్మికతను ఎన్నో మెళకువలను నేర్పించింది. ఇంటరు రెండవ సంవత్సరములో దేవునితో అతి సన్నిహితంగా జీవించే అవకాశం కల్గింది. కేవలం దేవుని కొరకే జీవించదలిచాను. ఝాన్సీ అక్క నేను బిటెక్ కోర్సుకు వేరే ప్రాంతం వెళ్ళవలసియుండగా గంగా నీవు క్రొత్త ప్రపంచంలోకి వెళ్తున్నావు. లోకంలోకి వెళ్లుట మామూలు విషయం కాదు గనుక జాగ్రత్తగా ఉండాలి సుమా! అని హెచ్చరించింది. నాకు సరిగా అర్థం కాలేదు.

**ఇంజనీరింగు కాలేజిలో అనుభవాలు :** ఇంజనీరింగు కాలేజిలో తోటి విధ్యార్థినుల జీవిత శైలి చాలా వేరుగా ఉండేది. సర్దాగా కబుర్లు, సినిమాలు, విలాసాలు, ఫ్యాషన్లు వారికి ఇష్టంగా ఉండేవి. నేను ప్రార్థన, సహవాసం, ఆశిస్తూ చాలా మౌనంగా గడిపేదాన్ని. అపుడు వారంతా నన్ను చూచి ఈ విధంగా ఉండకూడదు షాపింగు షికారులు లేకుండా ఒంటరిగా ఎలా ఉండ గలవు? కొత్త అలవాట్లు నేర్పించి నాలో మార్పు కల్గించారు.

**క్రొత్త వాతావరణం :** కోరిన స్వేచ్ఛ క్రొత్త స్నేహాల వల్ల క్రొత్త స్నేహితులను అనుకరిస్తూ వస్త్రధారణలో అలవాట్లలో ఘణనీయంగా మార్పు వచ్చింది. దేవుని సన్నిధి నుండి దూరమవుతూ వచ్చాను. మార్పు చెందిన స్థితి నుండి విడిపించుకొని ఎలా దేవుని దగ్గరకు రావాలో అర్థం కాలేదు. నాకు భక్తి గల విశ్వాసుల సహవాసం కరువైంది. నేను నా ఇష్టమును బట్టి జీవిస్తున్నాను. నేను మంచి సంఘంలో బాప్తిస్మం తీసుకున్నాను గాని నిజమైన మారుమనసు అనుభవం లేదు. పరిశుద్ధంగా ఎలా ఉండగలమో దేవునితో సహవాసం చేయు విధానం తెలియదు. ఆ రోజుల్లో సెలవుల్లో అమ్మ నాన్న గారి దగ్గరకు వెళ్ళినపుడు పూజలు చేయవల్సి వచ్చింది. నేను క్రీస్తును నమ్మి బాప్తిస్మం తీసుకున్నానని చెప్పగా ఆ బాప్తిస్మం సర్టిఫికెట్ వెంటనే కోపంగా చింపివేసింది.

నేను విగ్రహారాధన చేయను, గుడులను దర్శించనని ధైర్యంగా మొండిగా చెప్పేసాను. నా అంతరంగంలో దేవుని మీద భక్తి ప్రేమ ఏమి కొల్పోలేదు. ఎలాగైనా చర్చికి వెళ్ళాలని తీవ్రంగా ఆశించేదాన్ని. కాలేజిలో ఉండగా క్రైస్తవ స్నేహితులెవరు తెలియదు. నెలకొకసారి హాస్టలు నుండి బయటికి వెళ్ళడానికి అవకాశమిచ్చేవారు. దగ్గరగా ఉన్న చర్చికి వెళ్ళేదాన్ని. ఎవరైనా క్రైస్తవులు కనిపిస్తే దగ్గరి బంధువులనే ఆప్యాయత కలిగేది. నన్ను ఒక సోదరి చర్చికి పరిచయం చేసింది. నా చెల్లి నాతో కూడ క్రీస్తును నమ్మింది. ప్రతివారము చర్చికి అలవాటుగా వెళ్ళేవారము. చెల్లి కూడ విగ్రహారాధన మానివేసింది. ఆత్మీయ పాఠాలు మాకెవరు నేర్పించలేదు. క్రీస్తు అద్భుత స్వస్థతల గురించి వినేవారం. నా జీవితమంతా సాతాను ఆధీనంలో ఉందని తలంచాను.

నేను దేవునికి దూరమైనందున నా ముఖం దేవునికి చూపుటకు భయపడ్డాను. దేవుని వాక్యం ఉచ్ఛరింపలేని స్థితికి చేరాను. ఇట్టి నేర భావంతో నాలుగు సంవత్సరాలు గడిచిపోయాయి.

**ఉన్నత విద్యాభ్యాసం క్రొత్త అనుభవాలు ఎదుర్కొనుట :**

2016 బిటెక్ పూర్తి చేసుకొని యం.టెక్‌లో జాయిన్ అయ్యాను. నాకు వివాహం చేయదలచి సంబంధాలు వెదకుటకు ఆరంభించారు. మా పెద్దనాన్న గారు పలుకుబడి కల్గిన వ్యక్తి ఆయనకు నాలో ఉన్న కోరికను తెలిపాను. నేను క్రీస్తును నమ్మాను కాబట్టి క్రీస్తును నమ్మిన వ్యక్తితో వివాహం కావాలని కులం అవసరం లేదని ధైర్యంగా చెప్పాను. పెద్దనాన్నకు విపరీతమైన కోపం కల్గింది. మరోసారి ఈ



మాటలు ఎత్తవద్దు అన్నారు. ఆయనకు క్రైస్తవులంటే సదభిప్రాయం లేదు. వారంతా దేవుని పేరు చెప్పుకుంటూ క్రియలలో నిజాయితిగా జీవించరు చాలా పాపాలు చేస్తూనే ఉంటారు అని చెప్పారు. గంగా నీవు హిందువును వివాహం చేసుకొని నీ విశ్వాసం ద్వారా అతనిని క్రైస్తవునిగా మార్చుకో అని సలహా ఇచ్చారు. సరేనని సమ్మతించాను.

ఆత్మీయంగా పరిపక్వత లేని స్థితిలో బలపడడానికి ఎవాంజిలికల్ యూనియన్‌తో పరిచయాలు ఏర్పడ్డాయి. ప్రభువు కృప వల్ల విశ్వాసి పరిచయం అయింది. వారి చర్చికి తీసుకొని వెళ్ళింది. వారి నియమాలు కఠినంగా ఉండేవి, సందేశాలు విలువైనవి. మంచి వర్తమానాలు బైబిలు నుండి వివరణతో పాటు రక్షణానుభవం గురించి వివరించేవారు ఆసక్తితో వినేదాన్ని.

**రక్షణానందం అనుభవం :**

దైవజనుడు వాక్యంలో చెప్పిన సందేశమేమనగా క్రీస్తు రక్తము మన పాపముల నుండి విడిపించును. ఆయన త్యాగము రక్షణను ఇస్తుంది. నిత్యత్వమునకు వారసులుగా చేయునని తెలిపారు. నన్ను ప్రభావితం చేసిన ఆ పాస్టరుగారు చెప్పిన మాటల్లో తలతో చేసిన తలంపుల కొరకు తలపై ముండ్ల కిరీటం అనుభవించాడు. చేతులు కాళ్ళతో చేసిన పాపాల వల్ల సీలలు కొట్టబడ్డాయి. రక్తము ధారలుగా ప్రవహించింది. సమస్తం నా పాపాల కొరకు శిక్ష భరించాడన్న బాధ కల్గింది. క్రీస్తు పాదాలపై పడి పశ్చాత్తాపంతో పాపాలు ఒప్పుకున్నాను. పాస్టరు గారు గుర్తుకువచ్చిన పాపాలు క్షమించమని అడగాలన్నారు. నేను ఆ రాత్రి ఉపవాసంతో ఉండి ప్రార్థించాను. నేను ఎన్నికలేని దానినని పనికి రాని పాత్రనని నా కొరకు గొప్ప శ్రమలు అనుభవించుటకు నీకెంతటి ప్రేమ ప్రభువా అని భారంతో ప్రార్థించాను. నేను దేవుని సన్నిధిలో ఉండగా చెడు స్నేహాలు చెడు అలవాట్లు ద్వేషము, అసూయ, కోపం మొదలగు బలహీనతలన్ని జ్ఞాపకమునకు వచ్చాయి. అన్ని వినయంతో ఒప్పుకొని క్షమాపణ కోరాను. మోకరించి లేచేసరికి నా హృదయ భారమంతా తొలగిపోయింది. పరమానందభరితురాలినయ్యాను, వింతైన ధైర్యం వచ్చింది. ప్రభువు తన బిడ్డగా స్వీకరించారు గనుక తోడుగా ఉండి ప్రతి క్షణం నన్ను నడిపించగలరన్న నమ్మకం కలిగింది. నాతో స్పష్టంగా మాట్లాడాలని ప్రార్థించాను. ప్రభువు ప్రార్థనలను ఆలకించి తగిన జవాబునందిస్తాడని అనుభవం ద్వారా గ్రహించాను.

ఆ రోజు వాక్యం చదువగా యెషయా 43:25

**నేను నేనే నా చిత్తానుసారముగా నీ యతిక్రమములను తుడిచివేయుచున్నాను నేను నీ పాపములను జ్ఞాపకము చేసికొనను.** చెప్పగా చాలా నెమ్మది కలిగింది.

సంఘంలో ఆత్మీయంగా స్థిరపడాలని కోరాను ప్రసంగంలో వాక్యం

**మన పాపములను మనము ఒప్పుకొనిన యెడల, ఆయన నమ్మదగినవాడును నీతిమంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతినుండి మనలను పవిత్రులనుగా చేయును. 1 యోహాను 1:9**

దేవుడిచ్చిన అనుభవాన్ని బట్టి దేవుని స్తుతించాను. నా జీవితానికి ప్రత్యేక లక్ష్యం కావాలని ఆశించాను. నా జనాంగములో నేను మాత్రమే క్రీస్తు నిజమైన దేవుడని నమ్మి వెంబడిస్తున్నాను.

**నా జీవితాశయానికై ప్రయత్నించుట:**

నేను క్రమంగా ఇ.యు. ఇ.జి.ఎఫ్ మీటింగులకు హాజరయ్యేదానిని అక్కడ భక్తి గల యువతీ యువకులు ఉజ్జీవంతో ప్రార్థించుట ఆత్మీయ విలువలు గురించి ప్రోత్సాహకరమైన సందేశమిచ్చేవారు. ప్రతి విశ్వాసి తన జీవితంలో దేవుడు ఏమి చేయాలని తన ప్రణాళికలో భాగంగా దేవుని చిత్తమును గ్రహించుట చాలా అవసరమని బోధించేవారు. ప్రతి సందేశం శ్రద్ధగా విని పాటించేదాన్ని. నా పట్ల దేవుని చిత్తం తెలుసుకోవాలని భారంగా ప్రార్థించేదాన్ని నాకు వచ్చిన ప్రతి ప్రశ్నకు బైబిలులోనే జవాబు లభించింది.

నీవు యాకోబు గోత్రపువారిని ఉద్ధరించునట్లును ఇశ్రాయేలులో తప్పింపబడినవారిని రప్పించునట్లును నా సేవకుడవై యుండుట ఎంతో స్వల్పవిషయము భూదిగంతములవరకు నీవు నేను కలుగజేయు రక్షణకు సాధనమగుటకై అన్యజనులకు వెలుగైయుండునట్లు నిన్ను నియమించి యున్నాను. యెషయా 49:6 దేవునికి సాక్షిగా జీవించాలని తలంచాను.

**శోధనలనెదుర్కొనుట:**

అనేక సందేశాలతో సహవాసంలో ఆనందిస్తున్న సమయంలో క్రొత్త శోధనలు ఎదురయ్యాయి. నా వివాహమునకు హిందూ వ్యక్తిని తీసుకొని వచ్చి అంగీకరించాలని కోరారు. నేను వారి నిర్ణయాలను నిరాకరిస్తూ క్రైస్తవురాలిగా జీవిస్తున్నాను. క్రీస్తును



ఎరిగిన వ్యక్తిని వివాహం చేసుకుంటానని చెప్పాను. నా కొరకు వచ్చిన వ్యక్తికి సెంట్రల్ గవర్నమెంటు జాబు ఉందని తీవ్ర ప్రయత్నం చేసారు. నేను చెప్పిన జవాబు ఏమనగా దేవుడు లేని వ్యక్తితో సంతోషంగా ఉండలేను. ఏమి ఉన్న లేకపోయినా క్రీస్తును నమ్మిన వ్యక్తిని వివాహం చేసుకుంటానని చెప్పాను. నన్ను బ్లాక్ మేయిల్ చేయసాగారు, బెదరించసాగారు, భయపెట్టారు. చివరకు నేను భయపడి సమ్మతించాను. పెళ్ళి చూపులు జరిగాయి నేను మౌనంగా ప్రార్థన చేసాను. ప్రభువా ఈ సంబంధం వారు నిరాకరించునట్లు సహాయం చేయండి నాది తప్పులేకపోయినా తల్లిదండ్రులు బాధించారని చేసిన ప్రార్థనను దేవుడు ఆలకించారు. వారు పూజలు చేసే కోడలు కావాలన్నారు. నన్ను వద్దన్నందుకు దేవుని స్తుతించాను. దేవుని చిత్తంలో వ్యక్తిని అనుగ్రహించమని భారంతో ప్రార్థించాను. ఒక పరిస్థితి నా విశ్వాసానికి పరీక్షగా నిలిచింది. నన్ను హైదరాబాదు నుండి ఇంటికి తీసుకొని వెళ్ళి ఇంటిలో బంధించారు. ఆ పరిస్థితిలో ప్రభువు నన్ను బలపర్చారు. మా కుటుంబంలో వారు రక్షించబడాలని ఆశించాను. నా ద్వారానే నా కుటుంబానికి రక్షణ వస్తుందనే నిబ్బరంతో ఉన్నాను. శోధనను జయించే శక్తి దేవుడు ఇవ్వగలడని నమ్మాను. ఏ శోధన వచ్చినా ప్రభువు నా పక్షమున ఉంటే ఎవరు బాధించగలరు?

ప్రభువు ప్రేమ నుండి ఎడబాపలేరనినమ్మాను. నా మొండి నిర్ణయాన్ని బట్టి తల్లిదండ్రులు విసిగిపోయి నన్ను అసహ్యించుకునేవారు. మా ఇంట్లో చెడ పుట్టావు మాకు లోబడుట లేదు బాధిస్తున్నావు, అంటరాని వ్యక్తిగా నీచంగా చూచేవారు. మా పెద్దనాన్న గారు పలుకుబడి గల వ్యక్తిగా పంచాయితి పెద్దగా ఉండి మా ఇంటి శోధన తన పరువుకు నష్టం కల్గించునని ఎరిగి గంగా నీ నమ్మకాన్ని వదులుకో నీకు కావాల్సినది ఇస్తాను నీ వివాహం ఘనంగా చేస్తాము అందరు ఆశ్చర్యపడే రీతిగా గౌరవించే స్థితి కల్గిస్తానన్నారు. నేను ప్రతి పరిస్థితిలో ప్రార్థన మరువలేదు.

క్రీస్తు నాకొక వాక్యాన్ని జ్ఞాపకం చేసారు.

**మోషే పెద్దవాడైనప్పుడు విశ్వాసమునుబట్టి ఐగుప్తు ధనముకంటె క్రీస్తువిషయమైన నింద గొప్ప భాగ్యమని యెంచుకొని, అల్పకాలము పాప భోగము అనుభవించుటకంటె దేవుని ప్రజలతో శ్రమ అనుభవించుట మేలని యోచించి, ఫరో కుమార్తెయొక్క కుమారుడని అనిపించుకొనుటకు ఒప్పుకొనలేదు, ఏలయనగా అతడు ప్రతిఫలముగా కలుగబోవు బహుమాన మందు దృష్టియుంచెను. హెబ్రీ 11:24**

మా పెద్దనాన్న గారికి, తల్లిదండ్రులకు నా విశ్వాసం గురించి చెప్పి దేవుడు వాక్యం ద్వారా మాట్లాడునని చెప్పగా అపహాస్యం చేసారు. చాలా దుర్భాషలాడారు, నేను చాలా బాధపడ్డాను. వారు తిడుతున్నప్పుడు క్రీస్తు సిలువలో శ్రమపడుతూ బాధిస్తున్న వారితో తండ్రీ వీరేమి చేయుచున్నారో వీరెరుగరు గనుక వీరిని క్షమించి, రక్షించు నరకం నుండి తప్పించు అని ప్రార్థించాను. నన్ను మధ్యలో కూర్చోబెట్టి అందరు గుండ్రంగా నా మధ్యలో చేరి కౌన్సిల్ చేయసాగారు. నేను మాత్రం నమ్మిన క్రీస్తు కొరకు జీవిస్తాను అని చెప్పాను. మేము నివసించే గ్రామంలో అందరు రెడ్డి కుటుంబానికి చెందినవారే నేను ఒక్కదాన్నే క్రీస్తును నమ్మి క్రైస్తవురాలిగా నిలిచాను. మా స్వకీయులంతా కలిసి నీవు క్రైస్తవురాలివైనందుకు మా పరువు పోతుంది అని అనేక రకాలుగా చెప్పి చూశారు. మా పెద్దనాన్న గారు రాజకీయంగా పలుకుబడి గలవారు .

మా అమ్మ నాన్నను ఒప్పించాలంటే మా పెద్దనాన్న గారి సమ్మతి చాలని తోచింది. నేను ఆయనతో క్రీస్తు గురించి చెప్తే అసలు వినేవాడు కాదు. క్రైస్తవులంటే ఇష్టం లేదు. నేను క్రైస్తవ వివాహం చేసుకుంటే చనిపోతానని బెదిరించాడు. ప్రజలంతా హేళన చేస్తూ మీ కూతురే మీమాట వినదు మేము ఎందుకు వినాలని ఎదురిస్తారు కద అని నాకు ఆయనకు ఎపుడు వాదన జరిగేది. పెద్దనాన్న గారు మీరు క్రీస్తును నమ్మకపోతే నరకానికి వెళ్తారు అని చెప్పగా ఇప్పుడే మాకు నరకం చూపిస్తున్నావు అన్నారు. ఈ పరిస్థితులలో దేవుని మీద ఆధారపడి ప్రార్థించుకునేదాన్ని.

**నా వివాహ అనుభవంలో దేవుని చిత్తం జరుగుట :**

వివాహం అనేది దేవుడే నిర్ణయిస్తాడని ఆయన చిత్తంలో ఉన్నవారినే వివాహం చేసుకోవా లనియు, వివాహం అన్ని విషయాల్లో ఘనమైనది పరిశుద్ధంగా ఉండాలని దేవుడు తెలిపారు. దేవుడు సూటిగా నాతో మాట్లాడారు. ఎంత ఆలస్యమైనా, ఎన్ని శోధనలు ఎదురైనా దేవుని చిత్తంలో ఉన్న మనిషిని వివాహ మాడదలిచాను. ఆయన చిత్తం మాత్రమే నెరవేరాలని ఆశించి నిరీక్షించాను. ప్రతి దినము వివాహం చేసుకోబోయే భర్త కొరకు ప్రార్థించేదాన్ని. ఒకరోజు మా పెద్దనాన్నగారు అమ్మా గంగా నీకొక సంబంధం చూసాను వివాహం గురించి మాట్లాడడానికి వెళ్తున్నాను ప్రార్థన చేసి మీ దేవుడిని అడుగు అన్నారు ఆ అబ్బాయి కూడ క్రీస్తునే నమ్మాడు కాని ఆత్మీయ పరిపక్వత లేదు అని చెప్పాడు. నేను వెంటనే సమ్మతించలేదు. నేను ప్రార్థించి చెబుతాను నాకు సమయం కావాలన్నాను. సాతాను నాపై చెడు భావాలు కల్గించి నాపై భయంకరమైన



నేరాలు, నిందలు వేసి పెద్ద నాన్నగారికి చెప్పి అన్ని చెడుగా ప్రచారం చేయించారు. మా ఊరు సర్పంచు మొదలు ప్రతి ఇంటికి కరపత్రాలు పంచారు. ఇట్టి పరిస్థితుల్లో మా తల్లిదండ్రులు బాధతో తల్లడిల్లిపోయారు, తట్టుకోలేకపోయారు, నాకు మాత్రం ఈ నిందలు బాధ కల్గించలేదు. చాలా నిబ్బరంగానే ఉన్నాను. మా ఇంటివారికేమి కాదని నమ్మాను. నిందలు అవమానాలు చాలా మందికి వస్తాయి అవి మేలుకేనని నమ్మి వాక్యంపై ఆధారపడగా ప్రార్థన ద్వారా వచ్చిన వాక్యం

**మనుష్యకుమారుని నిమిత్తము మనుష్యులు మిమ్మును ద్వేషించి వెలివేసి నిందించి మీ పేరు చెడ్డదని కొట్టివేయునప్పుడు మీరు ధన్యులు. ఆ దినమందు మీరు సంతోషించి గంతులువేయుడి, ఇదిగో మీఫలము పరలోక మందు గొప్పదైయుండును, వారి పితరులు ప్రవక్తలకు అదే విధముగా చేసిరి. లూకా 6:22**

ఈ వాక్యం నాకు బలమిచ్చింది. నా తల్లిదండ్రులతో ధైర్యంగా చెప్పినదేమనగా మీరు గాని నేను గాని ఏ తప్పు చేయలేదు కదా ధైర్యంగా ఉండండి అన్నాను.

మా అమ్మాయి యేసును నమ్మింది అని చెప్పండి అన్నాను. నా జీవితంలో నేను నమ్మిన దేవుడు సూటిగా వాక్యం ద్వారా మాట్లాడేవారు. నా చేయి ఎన్నడు విడువలేదు. పసి పిల్లలు తల్లిదండ్రులపై ఆధారపడిన రీతిగా నా రక్షకునిపై ఆధారపడేదాన్ని. నా స్థితి గమనించిన తల్లిదండ్రులు నేను శోధనలో ధైర్యంగా ఉండుటను బట్టి నాకు మతి స్థిరత లేదని దయ్యం ఆవరించిందని భయపడి స్వామిజీ దగ్గరకు తీసుకెళ్ళారు. నా వెంట్రుకలు కొన్ని కత్తిరించి కుంకుమ, నిమ్మకాయ, పిండితో కలిపి మంత్రాలు జపించారు. అయితే దేవుడు దుష్ట శక్తుల ప్రభావం తాకకుండా సహాయం చేసారు. నన్ను సంరక్షించారు. గతంలో వచ్చిన సంబంధమే మరలా వచ్చింది బాగా ప్రార్థన చేయగా సమ్మతం పొందాలని జవాబు లభించింది. ఆ అబ్బాయి తల్లిదండ్రులు నామాకార్థ క్రైస్తవులు క్యాథలిక్కులు, హిందూ పెళ్ళి క్రైస్తవ వివాహం రెండు చేయాలని పట్టుపట్టారు. మీ ఇష్టమని చెప్పారు. నాకు క్రైస్తవ వివాహం కావాలని ప్రార్థించేదానను. దేవుడు మా కుటుంబాన్ని ఆత్మీయ జీవితాన్ని ఆశీర్వదించాడు. మా తల్లిదండ్రులు హిందూ వివాహం చేస్తాము తరువాత మీ ఇష్టం అని చెప్పారు. కాని పరిశుద్ధాత్మ దేవుడు నిర్ణయం తీసుకోమని హెచ్చరించాడు నేను క్రిష్టియన్ వివాహం చేసుకుంటాను అని చెప్పాను. అబ్బాయి వారి తల్లిదండ్రులు ఒప్పుకోలేదు, మా ఇంట్లో వారిని దేవుడు సిద్ధపరిచాడు, దేవుని సన్నిధిలో ప్రతి దినం ప్రార్థించేదాన్ని దేవా ఇది నీ చిత్తం అయితే వివాహానికి సిద్ధపరచండి లేదంటే

వద్దని చెప్పాను. దేవుడు నాతో నమ్మికమాత్రముంచుము అని చెప్పాడు. వాక్యం ద్వారా సమాధానం ఇచ్చేవాడు. ఆ సమయంలో మా పెద్దనాన్న ద్వారా వైయస్ వివేకానంద రెడ్డి క్లాస్‌మేట్ అయిన వేణుగోపాల్ రెడ్డి అంకుల్‌ని పరిచయం చేసాడు. అంకుల్‌తో ప్రతి విషయం అడిగి తెలుసుకునేదాన్ని. అంకుల్ నిజంగా నాకు చాలా ధైర్యం చెప్పేవాళ్ళు. నా కోసం ప్రతి దినం ప్రార్థించేవారు. నా పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు, ఆయన చూపిన ప్రేమను నేను ఎన్నటికీ మరువలేను, నా కొరకు దేవుడే పంపాడని తలంచాను. నా ఆత్మీయ తండ్రిగా అబ్బాయి వారిని క్రిష్టియన్ వివాహానికి ఒప్పించాడు. మా పెద్దనాన్నతో మాట్లాడి మా వివాహం నంద్యాలలోని కర్మేలు ప్రార్థనా మందిరములో అక్టోబర్ 12వ తేది 2018లో దేవునికి మహిమకరంగా పాల్ ఆంజనేయులు మరియు వేణు గోపాల్ రెడ్డి ద్వారా ఘనంగా జరిపించారు. నాకిచ్చిన భర్తను బట్టి దేవున్ని ఎంతగానో స్తుతించాను. ఎన్నో విధాలుగా సాతాను ఇబ్బందులకు గురి చేసాడు. అయిననూ అంకుల్ చెప్పే వాక్యం ద్వారా దేవుడు నన్ను బలపర్చేవాడు. అడుగువాటి కంటే ఊహించువాటి కంటే అత్యధికంగా దయచేయు దేవుడు మన జీవితంలో ఆయన చిత్తం కొరకు కనిపెడితే ఉన్నతమైనది దేవుడు దయచేస్తాడు. దేవుని కొరకు ఒక అడుగు ముందుకు వేస్తే ఆయన మన కొరకు 100 అడుగులు ముందుకు వేస్తాడు. నశించిన నరకానికి పాత్రురాలనైన నన్ను వెదకి రక్షించి పనికి రాని పాత్రను పనికి వచ్చే పాత్రగా మార్చి ఇతరులకు మాదిరిగా నిలబెట్టాడు. ఆయనలాంటి తండ్రి ఉండడం నా అదృష్టంగా భావిస్తున్నాను. నా సాక్ష్యం ద్వారా కొంత మందికైనా ఉపయోగకరంగా ఉండాలని ఆశిస్తున్నాను. మా కుటుంబం కొరకు ప్రార్థించండి. ఈ సాక్ష్యం చదివిన వారిని దేవుడు ఆశీర్వదించును గాక. ఆమెన్.



# 21. దేవుని ప్రత్యేక ప్రణాళికలో నా జీవితంలో అనేక శోధనలు, అనారోగ్యాల ద్వారా తన చిత్తంలో నడిపించి అద్భుత స్వస్థత నిచ్చి శారీరకంగా ఆత్మీయంగా నిలబెట్టి సాక్షిగానుంచారు

శ్రీమతి వనితా డోర్కస్, కాలిఫోర్నియా, అమెరికా

**నేను మిమ్మునుగూర్చి ఉద్దేశించిన సంగతులను నేనెరుగుదును, రాబోవు కాల మందు మీకు నిరీక్షణకలుగునట్లుగా అవి సమాధానకరమైన ఉద్దేశములేగాని హానికరమైనవి కావు, ఇదే యెహోవా వాక్కు. యిర్మీయా 29:11**

**పరిచయం:**



ప్రభువు నామములో మీకందరికి శుభములు. నా పేరు వనిత నా జీవితాన్ని దేవుడు జగదుత్పత్తికి ముందుగానే నిర్ణయించారు. మనల్ని ఎన్నుకొని మన జీవితాన్ని నిందారహితంగా, పవిత్రంగా జీవించాలని ఉన్నత పిలుపు నిచ్చారు. క్రీస్తు స్వారూప్యంలోకి రూపాంతర అనుభవం పొంది నిత్యత్వానికి వారసులం కావాలని మన ప్రభువు ఆశయమై యున్నది. నేను నా జీవిత అనుభవాలన్ని సాక్ష్యముగా పంచుకొను ధన్యత ఇచ్చిన దేవునికి వందనములు నేననుభవించిన శ్రమతో కూడిన బాధ దేవుడిచ్చిన ఆదరణ, నిరీక్షణ నేను మాటలతో వివరించలేనిది. ఆ అనుభవాలన్ని స్వల్పమైనవి, అత్యుత్తమమైనవి. లెక్కలేనన్ని ఉన్ననూ మీకు కొన్నింటిని తెలుపగలను.

నా జీవితాన్ని ప్రభావితం చేస్తూ నా శ్రమలో సహాకరించిన వ్యక్తులను గూర్చి వివరించగలను. దేవుని కొరకు శక్తివంతమైన సాధనముగా నిలుచుటకు సహాయపడిన ఆత్మీయులు నా జీవితంలో నేను వేసిన ప్రతి అడుగులో నడిపించిన ప్రతి మార్గములో వారి నుండి అమూల్యమైన పాఠాలు నేర్చుకో గలిగాను. నాకు జన్మనిచ్చిన నా తల్లిదండ్రులు తోబుట్టువులు ఊరటనిచ్చి ఆదరించి తోడుగా ఉన్నందుకు మాటల్లో చెప్పలేనంత కృతజ్ఞత కల్గి ఉన్నాను. అత్యవసర సమయంలో ప్రార్థన సహాకారాన్నందించిన అనేక దైవసేవకులు, సంఘాలలో విశ్వాసులకు, క్లిష్ట పరిస్తితుల్లో

ఆదుకున్న వ్యక్తులందరికి కృతజ్ఞత చెల్లిస్తున్నాను. వివిధ ప్రాంతాల వారు నా క్షేమము గురించి ఆదుకొని ఆదరించి ప్రార్థించినవారు హైద్రాబాద్, బెంగళూరు, ఆస్ట్రేలియాలో మెల్‌బోర్న్, సిడ్నీ, చివరకు నేనిపుడు నివసిస్తున్న అమెరికా నుండి సందేశాల నందించి గొప్పగా ఆప్యాయత చూపి ధైర్యపరచిన అనేకులకు నా నిండు వందనములు సమర్పిస్తున్నాను. క్రీస్తు నాతో ఉన్న నమ్మకమైన కాలమును బట్టి ప్రత్యక్షంగా పరోక్షంగా దేవుని చిత్తం నాలో నెరవేరుటకు సహకరించిన అనేక సభ్యులను బట్టి సంతోషిస్తున్నాను.

**2. నా బాల్యము :**

నా బాల్యం భయాలతో బాధతో కూడినదైయున్నది. ఆ బాల్యంలో ప్రతి వ్యక్తి యొక్క శక్తియుక్తులు అభివృద్ధి అవుతాయని నా నమ్మకం. 7 సంవత్సరాల వయసులో టాన్సిల్స్ బాధ కల్గింది. దానితో శ్రమలు, బాధలు ఆరంభమయ్యాయి, టాన్సిల్ ఆపరేషన్ తర్వాత చెవిలో చీము కారడం వల్ల చెవి వెనుక కోసి ఆపరేషన్ చేశారు తరువాత నెత్తురు నీరు కారడం విపరీతమైన నొప్పి ముఖం ఒక వైపు పక్షవాతం కలగడం జరిగింది. షాక్ ట్రీట్‌మెంట్ చేయగా నెమ్మది పొందాను. ఈ శ్రమ దాటిన తరువాత ఊహించని శోధనలు బాధలు అసంఖ్యాకంగా ఎదురయ్యాయి, శోధన సహించువాడు ధన్యుడు శ్రమనొందుట నాకు మేలాయెను అన్న రీతిగా దేవుని సంపూర్ణ చిత్తములో భాగమేనని తరువాత గ్రహించి దేవుని స్తుతించాను.

**3. వింత శ్రమల ఆరంభం :**

14వ సంవత్సరం వయసులో ఒక రోజు అద్దంలో ముఖం చూసుకునే సమయంలో నొసటిపై తెల్ల మచ్చ కనిపించింది. మరుసటి సంవత్సరంలో అది కాస్త పెద్దదయింది, వైద్యం చేయించగా మరింత పెద్దగా అయ్యాయి. మచ్చలపై మందు రాయగా ముఖమంతా నీటి బొబ్బలు వచ్చాయి, అవి చాలా బాధ కల్గించాయి. విదేశాలలో ఉన్న మందులన్ని వాడి చూసాను. యునాని, అల్లోపతి, ఆయుర్వేదం అన్ని ప్రయోగించాను. గుజరాతి వైద్యం, ఆహార నియమాలు పాటించాను. ఇంజక్షన్లు, మాత్రలు వాడాను దాని కారణంగా వాంతులు, నొప్పి వలన శరీరమంతా బాధించేది, చర్మవాధి వైద్యుని మందుల వల్ల గతంలో వాడిన మచ్చలన్ని తొలగిపోయాయి. నా బరువు పెరిగింది ముఖం, కాళ్ళు, చేతులు వాచిపోయాయి. డాక్టర్లు చెప్పినదేమనగా శక్తి గల మందుల ప్రభావం అనగా స్టెరాయిడ్ వల్ల మార్పులుంటాయి. ఈ మందులు వాడితే మచ్చలు పోవచ్చు గాని లివరు పాడవుతుంది. మరణించవచ్చును, మందులు వాడకుంటే ఆ మచ్చలు చేతులకు, పాదాలకు వ్యాపించును గనుక మనుష్యులను



కలిసికొనుటకు ఇబ్బంది కలుగుట వల్ల బయటి ప్రపంచంతో సంబంధాలన్ని మానుకొని బాధతో ఒంటరినయ్యాను. జీవితము దుర్భర మయింది, అద్దమునకు, మనుషులకు దూరమయ్యాను. వినోదం లేదు, ఆనందించుట పగటి కలగా మారింది, గతంలో ప్రేమించిన వారే నన్ను కించపరుస్తూ న్యూనత భావంతో దిగులుపడునట్లు ప్రవర్తించేవారు. నేనెవరితో మాట్లాడుటకు ఇష్టపడనందున నాకు గర్వమని అతిశయమని నిందించేవారు. నేను ఈ విధంగా ఉండలేక జీవితాన్ని ముగించాలనుకున్నాను, మా నాన్నగారు వాడుతున్న నిద్ర మాత్రలు నెమ్మదిగా సేకరించాను. అది ఆదివారం గనుక చివరిగా చర్చికి అమ్మ బలవంతంగా తీసుకొని వెళ్ళారు. చర్చిలో కూర్చుని ఏకధాటిగా కన్నీరు కార్చాను,

పాస్టరు గారు చెప్పిన ప్రసంగం నా హృదయాన్ని తాకింది. ప్రియ విశ్వాసులారా! జీవితంలో ఎట్టి నిరీక్షణ లేని సమయంలో, మీ సమస్యలకు పరిష్కారం దొరకని సమయంలో ఈ జీవితం వ్యర్థమని తలంచే వేళల్లో జీవితం కొనసాగించలేనని తలంచినపుడు క్రీస్తుతో విశ్వాసం ఆరంభం కాగలదు, గతంలో మా అమ్మ నాన్నల బలవంతం వలన చర్చికి వెళ్ళేదాన్ని వారు అడిగితేనే అలవాటుగా ప్రార్థించేదాన్ని, యేసును హృదయపూర్వకంగా నమ్మలేదు, యేసు క్రీస్తు క్రైస్తవులు ఆరాధించే దైవము, హిందువుల, ముస్లింల దేవుళ్ళ వంటి దేవుడని తలంచేదానిని. గతంలో 12 సంవత్సరాల వయసులో సండేస్కూలు వెళ్లేదానిని, సండే స్కూలు టీచరు నన్ను కంఠత వాక్యం అడిగి ప్రార్థన చేయమని కోరేది. పాపాలు క్షమించమని అడిగి రక్షణ కొరకు ప్రార్థించమనేది. ఆమె చెప్పినది బలవంతంగా చేసేదాన్ని, చర్చి కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనే దాన్ని. పాటలు పాడి స్కిట్‌లలో పాల్గొనేదాన్ని. ఇవన్ని అందరి కొరకు చేసేదాన్ని కాని దేవునితో సన్నిహిత సంబంధం లేదు, యేసు క్రీస్తు సజీవుడు, రక్షకుడు, స్వస్థపరచువాడు, అని చర్చిలో ప్రసంగాలలో వారానికి మూడు సార్లు చర్చికి వెళ్ళి వినుట పరిపాటి. అమ్మ నన్ను చర్చికి తీసుకొని వెళ్తూ దేవుడు చాలా ప్రేమిస్తున్నాడని తెలిపేది. అదే మాట పాస్టరు కూడ చెప్పేవారు, దేవుడు ప్రేమించువాడైతే నాకు వ్యాధులు, బాధలు ఎందుకు అనుమతిస్తాడనే ప్రశ్న నాలో ఉండేది. చనిపోవాలని నిర్ణయించుకొని చర్చికి వెళ్ళి విన్న సందేశం ఆధారంగా ఒకసారి నమ్మి ప్రార్థించాలని నిర్ణయించు కున్నాను. మొదటి సారి మనసు పెట్టి ప్రార్థించిన తరువాత నాలో చిన్న ఆశ కారు చీకట్లో కాంతి రేఖ లాగ నిరీక్షణ ఆరంభమయింది. అది నాలో విశ్వాసం కల్గించింది. అపుడు నా జీవితం పూర్తిగా మారింది.

**4. క్రీస్తులో గొప్ప విశ్వాసం ఆరంభమయింది :**

క్రీస్తుకు నా జీవితాన్ని సమర్పించుకున్నాను, కొత్త ఆశలు చిగురించాయి, నా ముఖంపై మచ్చల గురించి ఆలోచించగా మందుల వాడినపుడు అదృశ్యమయ్యేవి, వాడుట మానేస్తే మళ్ళీ మచ్చలు కనిపించేవి, నాకు విసుగు పుట్టి ప్రభువా నేనిక ఏ మందులు వాడను, దయతో దేవుని సమయంలో స్వస్థపరచమని విశ్వాసంతో ప్రార్థించాను. శరీరంలో 60 శాతం మచ్చలు పాకిపోయాయి. మందులు వాడడం మానివేసాను, దేవుడు నాకు కాస్మోటిక్స్ మేకప్ వేసుకోవడం నేర్పించాడు. అదే ఇప్పటివరకు కొనసాగిస్తున్నాను. ఆయన సమయంలో స్వస్థత ఇస్తాడని నమ్ముతున్నాను. నా శ్రమల వల్ల లోకాశలతో కొట్టుకొని పోకుండా విలాస జీవితానికి దూరంగా ఉంచి సంరక్షించారు.

నీతిమంతులకు కలుగు ఆపదలు అనేకములు వాటి నుండి ఆయన తప్పించును. కీర్తన 34:18

నా శోధనలు, శ్రమలు దేవుని మీద ఆనుకొని ఆధారపడి జీవించుటకు అవకాశమిచ్చాయి. దేవుడు పరిపూర్ణ విశ్వాసంతో జీవించుట నేర్పించాడు. నా జీవితంలో క్రీస్తే ప్రథమ స్థానం వహించాడు. దేవునిని ఎక్కువగా ప్రేమించుట కారంభించాను. ఆయన ప్రేమలో మునిగిపోయాను.

**అమ్మ నాన్న తోబుట్టువుల ప్రేమ దేవుడిచ్చిన గొప్ప బహుమతి :**

మా ఇంట్లో అమ్మ, నాన్న తోబుట్టువులంతా చాలా సన్నిహితంగా ఆప్యాయంగా జీవించేవారం, మా కొరకు నాన్న చాలా కష్టపడేవారు, అమ్మ సమర్థత కల్గి ఇల్లు కట్టుకునే స్త్రీగా మా అవసరాలు తీర్చు తల్లిగా, అన్నింటిని మించి నిత్యము ప్రార్థించే తల్లిగా ఉండేది. అతిగా ప్రేమించే తోబుట్టువులు నా అవసరాలకు సహాయపడేవారు. వారి అండదండలతో చర్మ వ్యాధితో బాధపడే సమయంలో నన్ను భద్రతా భావంతో చూశారు. అమ్మ నాన్న గవర్నమెంట్ ఉద్యోగాలు చేసేవారు, నేడు పదవి విరమణ తరువాత విశ్రాంతిగా జీవిస్తున్నారు. నేను నాన్న పోలికతో ఉంటాను గాని అమ్మతో చాలా సన్నిహితంగా ఉండేదాన్ని, నేను పెద్దయ్యాక, అమ్మ ఉద్యోగంలో చాలా సమర్థ వంతంగా నిర్వహించుట అద్భుతమైన అవగాహనతో త్యాగమూర్తిగా చాలా అభినందనలు అందుకున్న తల్లిగా ఉన్నందుకు చాలా ఆనందించేదాన్ని. అమ్మ విధుల నిర్వహణలో సమర్థతను బట్టి, నిపుణతను బట్టి దేవుని స్తుతిస్తాను.



ఆమె నా జీవితాన్ని చాలా ప్రభావితం చేసారు, ఆమె నేను అనుకరించదగిన రోల్ మోడల్, నేను కూడ ఆమెవలే జీవించాలని ఆశించేదాన్ని.

నేను పెరిగిన వాతావరణంలో అవగాహన, ప్రేమ, దయ, ప్రార్థనలు సమృద్ధిగా ఉండేవి. నేను వివిధ బాధలు శోధన ఎదుర్కొనే సందర్భంలో దేవుడు నా కుటుంబ సభ్యుల ద్వారా అత్యధికంగా ఆదరణ, ఊరటను పొందగల ధన్యతనిచ్చి దీవించారు. దేవుడు నాకిచ్చిన కుటుంబాన్ని బట్టి దేవునికి సదా కృతజ్ఞత కల్గియున్నాను. ప్రార్థనలో పట్టుదలగా ఉండుటను బట్టి నాకు మంచి ఆరోగ్యమును ప్రభువు దయచేసారు. మరలా ఏ బలహీనత నాదరి చేరలేదు.

వారుఎవరును లక్ష్యపెట్టని సీయోననియు వెలివేయబడినదనియు నీకు పేరుపెట్టుచున్నారు, అయితే నేను నీకు ఆరోగ్యము కలుగజేసెదను నీ గాయములను మాన్పెదను, ఇదే యెహోవా వాక్కు. యిర్మియా 30:17

నేను ఒక కుమారుడివలె అన్ని పనులలో సహాయపడేదాన్ని. వంట పనిలో అమ్మకు కూడ సహాయం చేసేదాన్ని. సకల సంతోషాలతో పాటు కన్నీరు దు:ఖం కూడ అందరితో పంచుకునేదాన్ని. సంతృప్తితో శాంతితో జీవించే వారము. కుటుంబ ప్రార్థనలు వ్యక్తిగత ప్రార్థనలు నిర్లక్ష్యం చేయలేదు.

**6. నా విద్యానుభవాలు :**

బి.సి.ఎ పూర్తి చేసి కంప్యూటర్‌లో బ్యాచిలర్ కోర్సు ముగించాను. చివరి సంవత్సరంలో అపెండిసైటిస్ 24 గంటలు నొప్పి వచ్చింది. ఆపరేషన్ నిర్వహించేవారు. ఫాలోపియన్ ట్యూబ్‌లలో చేయాల్సివచ్చింది. ఆ తరువాత ఆసుపత్రి నుండి ఇంటికి వచ్చి నా చదువు పూర్తి చేసుకున్నాను. మంచి మార్కులు పొంది దేవుని స్తుతించాను. ఆ తరువాత రిమోట్‌సెన్సింగ్ అనే కోర్సు చేశాను. స్పేస్ డిపార్ట్‌మెంట్‌లో చేరాను. ఆ తరువాత జి.ఐ.యస్ ఇంజనీరుగా పని చేసాను. దేవుడు నా పట్ల ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చారు.

**ఇది మొదలుకొని నిరంతరము నీరాకపోకలయందు యెహోవా నిన్ను కాపాడును. కీర్తనలు 121:8**

అమ్మ నన్ను విదేశాలలో చదువుకోమని సలహా ఇచ్చి ఆస్ట్రేలియా పంపారు. దేవుని వాక్య ప్రకారం అక్కడికి  చదువుకొనుటకు వెళ్ళాను.

**నా తలంపులు మీ తలంపులవంటివి కావు మీ త్రోవలు నా త్రోవలవంటివి కావు ఇదే యెహోవా వాక్కు. ఆకాశములు భూమికిపైన ఎంత యెత్తుగా ఉన్నవో మీ మార్గములకంటె నా మార్గములు మీ తలంపులకంటె నా తలంపులు అంత యెత్తుగా ఉన్నవి. వర్షమును హిమమును ఆకాశమునుండి వచ్చి అక్కడికి ఏలాగు మరలక భూమిని తడిపి విత్తువానికి విత్తనమును భుజించువానికి ఆహారమును కలుగుటకై అది చిగిర్చి వర్ధిల్లునట్లు చేయునో ఆలాగే నా నోటనుండి వచ్చువచనమును ఉండును. నిష్ఫలముగా నాయొద్దకు మరలక అది నాకు అనుకూలమైనదాని నెరవేర్చును నేను పంపిన కార్యమును సఫలముచేయును. యెషయా 55:8**

**7. ఆస్ట్రేలియాలో నా జీవితం :**

నేను ఆస్ట్రేలియాలో మాస్టర్స్ డిగ్రీ కొరకు కాలేజిలో చేరాను. చిన్న అపార్ట్‌మెంట్ 7 మందిమి ఉండేవారం. నాతోటివారు విశ్వాసులు కానందున చెడు అలవాట్లు కల్గి ఇబ్బంది కల్గించేవారు. నేను ఆసుపత్రిలో చిన్న ఉద్యోగం చేసేదాన్ని. షిఫ్టుల వారిగా పని ఉండేది. ఒకమ్మాయి విశ్వాసి పెంతెకోస్తు చర్చికి వెళ్ళుట గమనించి నేను ఆమెతో చర్చికివెళ్ళుటకారంభించాను. దేవుని సన్నిధి మంచి సందేశాలు, ఆరాధన నాకు చాలా ఆనందం కల్గించాయి.

**8. పరిశుద్ధాత్మ అభిషేకం పొందుట :**

నేను వెళ్ళు చర్చిలో పాస్టర్లు, సభ్యులు ప్రేమ ఆప్యాయత చూపుట వలన ఆత్మీయంగా సంతోషిస్తూ ఆధ్యాత్మిక లోతుల్లోకి దేవుడు నడిపించాడు. మెల్‌బోర్న్ అమ్మాయిల పరిచయం దేవుని కృపగా భావిస్తాను. వారి సహాయంతో చాలా సమయం ప్రార్థనలో గడిపేదాన్ని. దేవుడు పరిశుద్ధాత్మ బాప్తిస్మ అనుభవం పొందాలని నిర్ణయిచాడు. ఒక శనివారం ఉపవాస కూడికలో లండను నుండి విచ్చేసిన దైవజనుడు ఆయన కుమార్తె వివాహ సమయంలో మా గ్రూపులో అమ్మాయిలందరికీ ప్రార్థన చేసారు. నాపై చేతులుంచి ప్రార్థించగా ఆత్మతో నింపబడి అన్యభాషల వరాన్ని పొందాను. అది వినూత్న అద్భుత అనుభవం. ఆ క్షణం నుండి గణనీయమైన ఆధ్యాత్మిక అభివృద్ధి ఆరంభమయింది. దర్శన అనుభవాలు, కలలు ఇచ్చారు. ఆధ్యాత్మిక జీవిత పయనంలో అత్యున్నత శిఖరానుభవాన్ని చేరే ధన్యత ప్రభువిచ్చారు.

**9. ఆస్ట్రేలియాలో విభిన్నవృత్తులు చేపట్టుట :**

ఆస్ట్రేలియా దేశంలో ఉన్నత విద్య చదివే విద్యార్థులు ఆర్థిక సహాయం



కొరకు ఏదో ఒక పని చేయాల్సి ఉండగా మొదటిగా ఒక ఫ్యాక్టరీలో సీసాలు నింపే పని చేసాను. రెండవదిగా ఆసుపత్రిలో నర్సుగా పని చేసాను. ఉదయం ఆసుపత్రిలో పని చేసి రాత్రి సమయంలో కాలేజికి వెళ్ళేదాన్ని. కొన్ని సార్లు విరామం లేకుండా డబ్బు కొరకు కష్టపడేదాన్ని. ప్రభువు నాకు శక్తినిచ్చి బలపర్చారు.

**దేవుడు నాకు బలమైన కోటగా ఉన్నాడు, ఆయన తన మార్గమందు యథార్థవంతులను నడిపించును. 2 సమూ 22:33**

అనుదినం నాకు శక్తి కావాలని ప్రార్థించి పనులు నిర్వహించేదానిని. వృద్ధుల పరిచర్య చేయుట వల్ల ఓర్పు నేర్చుకున్నాను. వారు మతిమరుపుతో ఉండేవారు మురికిగా ఉండేవారు, తిట్టుకుంటూ బాధపడేవారిని ఆదరించి అవసరాలు కనిపెట్టి ప్రేమతో అసహాయులకు ఊరటనిచ్చి ప్రభువు ప్రేమ కనబర్చేదానను

నర్సుగా పని చేసే ఉద్యోగంలో అనేక పాఠాలు ప్రభువు నేర్పించారు. కొందరు మరణించే వృద్ధులుండేవారు వారి రిపోర్టులు గమనించి వారు ఎలా బ్రతికారో ఎలా చనిపోయారో గమనిస్తూ జీవితాన్ని గురించి అవగాహన పెంపొందించు కున్నాను. దేవునికే స్తుతి కృతజ్ఞత తెలిపేదాన్ని. అభాగ్యులకు సేవ చేయు తరుణంలో నేర్పు ఓర్పు నేర్పించారు.

**10. ఆస్ట్రేలియాలో వీసా కొనసాగించుట :**

నా చదువు పూర్తి చేసుకున్న తరువాత వీసా పొడిగింపునకు ముందుగా వైద్యపరంగా పరీక్షలు జరిపేవారు. మొదట రక్త పరీక్షలో బాగానే ఉంది కాని మూత్ర పరీక్షలో రక్తం కనబడుతుంది. 15 రోజుల తరువాత కూడ అదే పరిస్థితి ఎదుర్కొన్నాను. ప్రత్యేక డాక్టరును సంప్రదించాను నా మూత్ర పిండములు పని చేయుట లేదన్నారు. అది వైద్యం ద్వారా సరి కాకపోతే మరి కొన్ని పరీక్షలు అవసరమన్నారు. అప్పటికీ నా వయసు 24 సంవత్సరాలు పరీక్షించి చూచి సరిగా లేనిచో ఇండియా వెళ్ళాలని చెప్పారు. నా ఆశలన్ని కుప్ప కూలిపోయాయి. ఒంటరిగా ఉంటూ ప్రమాదకరమైన వ్యాధిగ్రస్తురాలిగా ఏమి చేయగలను? ప్రభువా గతంలో బాధతో చనిపోదామని ప్రయత్నించగా ఎందుకు బ్రతికించావు? ఈ పరిస్థితిలో నాకు మరణం తప్పదని పిస్తుందని చాలా ఏడ్చి నిద్రపోయాను. ఆ రాత్రి ఒక కల వచ్చింది. ఒక ఆయుర్వేద డాక్టరు గారు నా రిపోర్టు చూసి అన్ని సవ్యంగా ఉన్నాయి కొంచెం షుగరు వ్యాధి ఉంది అన్నారు. భయం లేదని కలలో చూచాను. ఆ వారమంతా సరైనా నిద్ర లేదు,

ఆహారం లేదు. నా శక్తి అంతా సమసిపోయిందా? అన్న స్థితిలో ఉన్నాను. ఏడుస్తూ ప్రార్థించాను, నా చర్చిలో సభ్యులంతా ప్రార్థించారు ఆఖరి టెస్టు చేసిన డాక్టరు వారం రోజుల తరువాత రమ్మన్నారు. ఆ రోజు వచ్చింది. ఉదయం లేచి ప్రార్థన చేసుకొని పడుకున్నాను. కలలో ఇద్దరు డాక్టర్లు గట్టిగా కేకలు వేస్తూ వనితా అంతా బాగానే ఉంది వెళ్ళు అని అరుస్తూ చెబుతున్నారు. నేను లేచి స్పెషలిస్టు దగ్గరకు వెళ్ళాను. నా రిపోర్టులు మళ్ళీ మళ్ళీ తిరగేసి ఇవి వనిత రిపోర్టులేనా అని అడిగి, నాతో అంతా బాగానే ఉంది కిడ్నీ సమస్య లేదని చెప్పింది. నేను గంతులు వేస్తూ వారంలో నా కిడ్నీలు బాగు చేసిన దేవుని స్తుతించాను.

ప్రభువు కలల ద్వారా, దర్శనాల ద్వారా నా సమస్యలకు పరిష్కారం చూపించారు ఆ తరువాత చర్చిలో నా సాక్ష్యం పంచుకున్నాను. దేవుడు నమ్మదగినవాడని మరోసారి ఋజువైంది. ఒక డాక్టరు సర్జన్ నా సాక్ష్యం విన్న తరువాత నన్ను సమీపించారు. వనీతా ఇది అద్భుతమైన అనుభవం దేవునికి తప్పా ఎవరికీ సాధ్యం కాదు అన్నారు. దేవుడు ఎడారిని సస్యశ్యామలం చేయగలడు. దు:ఖమును సంతోషముగా మార్చగలడు. దేవుడు పని చేయుటకు ఆరంభించినచో అసాధ్యాలన్ని సుసాధ్యము చేయగలడు. దేవుడు గొప్ప శక్తి గలవాడు ఆయనను నమ్మిన వారిని సిగ్గుపడనీయడు, విశ్వాసంతో నేనొక మెట్టు పైకి ఎక్కగలిగాను నా వీసా పొడిగింపబడింది. నా చదువు కొనసాగించాను. దేవునికి నిండు హృదయముతో కృతజ్ఞతా స్తుతులర్పించాను. ఆపత్కాలమునందు మొఱపెట్టిన ప్రతి వానికి తగిన జవాబునిచ్చి ఆదరించి ప్రేమించే ప్రభువు మనకున్నాడు.

**ప్రథమముగా మెల్‌బోర్న్ ఆస్ట్రేలియాలో సంభవించిన ప్రమాదము :**

నేను నివసించే ఇంటిలో నాకొక సైకిల్ ఉండేది. దానిపై ఆఫీసు నుండి తిరిగి వస్తున్న సమయంలో నా స్నేహితురాలు సిడ్నీ నుండి ఫోను చేసింది. సైకిలు పక్కన పెట్టి ఒక కాలు ఫుట్‌పాత్ మీద పెట్టిన సమయంలో ఎవరో బలంగా త్రోసినట్లు గమనించాను. నా బరువంతా ఒక చేయిపై మోపినందున నా చేయి విరిగి వ్రేలాడుట సంభవించింది, భయంతో వణుకుచూ ఏడుస్తూనే ఉన్నాను. ఆస్ట్రేలియాకు చెందిన ఇద్దరు పురుషులు ఒక స్త్రీ నా దగ్గరకు చేరారు. వారి కారులో తక్షణమే ఆసుపత్రికి తీసుకెళ్ళారు నా స్నేహితులు ఆసుపత్రి చేరారు. డాక్టరు ఎక్స్‌రే తీయగా రెండు ఎముకలు విరిగాయి అన్నారు. స్టీలు రాడ్స్ అమర్చి మూడు రోజుల్లో ఇంటికి పంపారు. 3 నెలలు చర్చి సభ్యులు, స్నేహితుల ఆదరణ పొందాను. నన్ను చాలా ఆత్మీయంగా



బల పర్చారు. పడకపై ఉండగా చూడదగిన దిక్కు పైన గనుక యెహోషాపాతువలె ఏ దిక్కు తోచక దేవుడే దిక్కుఅని యుద్ధం యెహోవాదే నని తెలిపి ఘన విజయంపొంది నాశ్రమ దినాల్లో దేవుని ప్రేమలో సాగిపోయాను.

**నా యం.యస్ పూర్తి చేసి గ్రాడ్యుయేషన్ జరుపుకొనుట :**

బాధతో కూడిన పనులైననూ పార్ట్‌టైం ఉద్యోగం, అసైన్‌మెంట్లు నిర్వహించ గలిగాను. నా మాస్టర్ డిగ్రీతో పాటు రెండు సంవత్సరాల పి.జి డిప్లొమా పూర్తి చేసాను. చాలా ఖర్చు అయింది. దేవుడు నా పట్ల చూపిన అపార ప్రేమను బట్టి దేవునికి కృతజ్ఞతలు చెల్లించాను. ఎన్నో కన్నీటి లోయల్లో కష్టాల చీకటిలో కీర్తించి పాడి విజయోత్సాహంతో దరికి చేర్చిన దేవునికి సదా వందనాలు చెల్లించాను. మెల్‌బోర్నులో చేదు అనుభవాల నెదుర్కొన్నాను గాని ఆత్మీయంగా బలపడి పరిశు ద్ధాత్మతో నింపబడి ఆనందించాను.

**సిడ్నికి వెళ్ళి ఉద్యోగము చూసుకొనుట :**

గతంలో మెల్‌బోర్న్ ఆస్ట్రేలియాలో నాతో పాటు నా గదిలో ఉన్న అమ్మాయిలు ఇండియా నుండి వచ్చినవారు వారికి లభించిన స్వేచ్ఛను దుర్వినియోగం చేస్తూ త్రాగుతూ, సినిమాలకు వెళ్తూ అబ్బాయిలతో స్నేహం చేస్తూ ఖర్చులకు డబ్బులు చాలక నాలాంటి వారి సర్టిఫికెట్లు ఉంచి డబ్బులిస్తే ఇస్తామని బెదిరించుట చూచి దేవుడు నాలో ఓర్పు, సహనం, క్షమ నేర్పించారు. ఇక ఆ ప్రాంతం వదిలి సిడ్నీ చేరాను. గతంలో మెల్‌బోర్నులో విశ్వాసుల ప్రేమ, ఆప్యాయత, ప్రార్థన, సహవాసంతో పాటు పరిశుద్ధాత్మ దేవుని సన్నిధి అధికముగా అనుభవించి చాలా ఆనందించేదాన్ని. యం.యఫ్ సంపాదించుటతో పాటు మంచి స్నేహితులను పొందాను. క్రీస్తును ప్రేమించే వారిని పొందాను.

**సిడ్నీలో నా జీవిత విధాన వివరాలు :**

సిడ్నిలో చేరిన వెంటనే నాకు ఉద్యోగం లభించింది. పనిలో నిమగ్నమయ్యాను. ఒంటరితనం దూరమగుటకు పనిలో నిమగ్నమయ్యేదానిని. 2 లేదా 3 రకాల ఉద్యోగాలు చేసేదాన్ని. పని చేయు స్థలాల్లో, షాపింగు సెంటర్‌లలో, రైల్వే స్టేషన్‌లలో దు:ఖంతో దేవుని ప్రార్థించుకునేదాన్ని ప్రభువా నాకు విశ్రాంతినివ్వండి. పనులతో సతమతమవుతున్నాను దయ చూపించండి.

**మెల్‌బోర్న్‌లో వార్షికోత్సవానికి ఆహ్వానమందుట, అద్భుతమెదుర్కొనుట :**

ఆస్ట్రేలియన్ కన్వెన్షన్‌కు ఆహ్వానము రాగా వెళ్ళినపుడు పాస్టరు గారు వేదిక నుండి మాట్లాడారు. ఎవరైనా పునః అంకితం చేయువారున్నారా? అనగానే నేను నడుచుకుంటూ వెళ్ళాను కరెంటు స్తంభం తగిలి క్రింద పడ్డాను. గతంలో చేయి విరిగిన చోటు మళ్ళీ విరిగింది. బాధలో ఎలా స్తుతించాలో తెలియలేదు. నన్ను పక్కకు తీసుకొని వెళ్ళగా పాస్టర్లు ప్రార్థించారు. ఒక విశ్వాసి నన్ను సమీపించారు. ఆ సోదరుడు ఫిజికల్ థెరపీలో ఉద్యోగి, మీకు అవసరమైతే మరలా ఆపరేషన్ థియేటర్‌కు తీసుకొని వెళ్తారు లేదా మీకు తగిన విశ్వాసముంటే ప్రార్థన ద్వారా స్వస్థత పొందవచ్చునని చెప్పారు. గతంలో సందర్భం గుర్తుకు వచ్చింది. మద్రాస్‌లో ఒక వ్యక్తి ప్రమాదంలో చేయి విరిగినపుడు ఫెయిత్ హోముకు వెళ్ళగా ప్రార్థించారు. వెను వెంటనే స్వస్థత లభించిందన్నారు. విశ్వాసం ద్వారా స్వస్థత పొందిన సంఘంలో వివరించాడు.

అది వెర్రితనం అని తోచింది. కాని ఆయన చెప్పినది విశ్వాసము క్రియారూపం దాల్చుట. నేను ఆసుపత్రికి వెళ్ళి ఆపరేషన్ చేయించుకోవాలనిపించలేదు. నా స్నేహితులు ఆలోచించమన్నారు కాని దేవుని నమ్మాలని తోచింది. దేవుడు నిన్న నేడు రేపు ఒకే రీతిగా ఉండేవారని దేవుని ఆశ్రయించాను.

ఆ సోదరుడు కట్టు కట్టాడు. రాత్రి ఇల్లు చేరాను నా ఇంటిలో చాలా బాధతో ప్రార్థించాను. నా స్వంత జనులు నా విశ్వాసం గమనించి కోపపడ్డారు. ఆసుపత్రిని ఆశ్రయించలేదని బాధపడ్డారు. కాని నేను విశ్వాసం మీద ఆధారపడ్డాను. ఒక ఆంటీ నన్ను మెల్‌బోర్ను తీసుకెళ్ళి నెలన్నర ఆమె ఇంటిలో ఉంచుకొని నూనె రాసి ప్రార్థన చేసింది. కొంతకాలానికి చేయి బాగుపడింది. రిస్టు కదిలేది కాదు ఉపవాసముండి ప్రార్థించగా స్వస్థత పొందాను. నా గదిలో ప్రభువు ఉన్న భావన కలిగేది. ఆస్రేలియాలో నా జీవితం పరీక్షలు, బాధలు, శ్రమల పోరాటం విశ్వాసంతో ఎదుర్కొన్నాను. ఇవన్నీ అచంచల విశ్వాసాన్ని నాలో కల్గించాయి. దావీదు చెప్పినట్లు

**నీ కట్టడలను నేర్చుకొనుటకు శ్రమనొందుట నాకు మేలాయెను. కీర్తన 199:7**

నాలో వినయం విధేయత నిలిచాయి.

**తిరిగి ఇండియా వెళ్ళుట :** నేను రెండు సార్లు విరిగిన చేతిలో బాధపడిన విషయం తెలిసినప్పటి నుండి నా తల్లిదండ్రులు నన్ను ఇండియా రమ్మని బలవంతం చేసారు. నేను వెళ్ళగా వారు చాలా సంతోషించారు. కాని నా బాధను తలంచుకొని



దుఃఖించారు. వారు ఇద్దరితో ఆరంభించిన సహవాసం 40 మందికి పైగా సభ్యులు చేరి ప్రార్థించుట నన్ను ఆశ్చర్యపరిచింది. ఆరంభంలో మేము నామకార్థ క్రైస్తవులంగా ఉన్నాము. గాని దేవుడు మమ్ములను ఉన్నతమైన పిలుపునిచ్చిన గొప్ప విశ్వాసులుగా మార్చుకున్నారు. ప్రార్థన గుంపులో ఉన్నవారు కొందరు వ్యతిరేకించి బాధలకు గురి చేసినా దుర్మాత్మ సమూహములను దేవుని నామంలో హెచ్చరించి విజేతలముగా నిలిచి దేవుని స్తుతించాము.

**బెంగళూరులో జీవనం కొనసాగుట :**

నేను ఉద్యోగం కొరకు అన్వేషించగా 3 స్థలాలలో లభించింది. ప్రభువు చిత్తం కొరకు ప్రార్థించగా బెంగళూరులో జాబు కొరకు సమ్మతించారు. మొదట కొన్ని ఇబ్బందులు ఎదుర్కొన్ననూ చాలా చోటులలో ఆత్మతో నింపబడిన ప్రార్థనా గుంపుల సహవాసంతో చాలా భక్తితో సేవించి ఆరాధించు భాగ్యం లభించింది. అనేక సందర్భాల్లో సమర్పణ చేయుట నేర్పారు.

**వివాహానుభవం :**

వివాహము అన్ని విషయములలో ఘనమైనదిగాను పానుపు నిష్కళంక మైనదిగాను ఉండవలెను. హెబ్రీ 13:4

దేవుని చిత్తంలో ఆయనకు ఇష్టమైన పాత్రగా జీవిస్తూ ఆయన ఉపయోగించ గల పాత్రగా నిలిచాను. నేను ఒంటరిగా సేవ చేయదలిచి చెల్లికి వివాహం చేయమన్నాను, ప్రార్థనలో కనిపెట్టాను. ఒక రాత్రి కలలో అందంగా ఎత్తుగా ఉన్న వ్యక్తి నా ప్రక్కన నిలబడినట్లు చూశాను. పెద్దల ముందు మేము ఇద్దరము నిలబడినట్లు గుర్తుంది. సరిగ్గా 2 సంవత్సరాలు గడిచిన తరువాత జాన్ అనే వ్యక్తి భర్తగా లభించారు. వివాహ వేదిక ద్వారా ఈ సంబంధం కుదిరింది. జాన్ గారు యు.ఎ.ఇలో ఉండేవారు. నేను బెంగళూరులో ఉద్యోగిగా ఉన్నాను. నేను ఫేస్‌బుక్‌లో అతనిని చూసినపుడు ప్రభువు నాకు కలలో చూపిన వ్యక్తిగా గుర్తించాను. దేవుని చిత్తం స్పష్టంగా తెలుసుకోవాలని అడిగినపుడు ప్రదానంలో అదే ముఖంలో కనిపించారు. నాకు కొన్ని ప్రశ్నలు, భయాలుండేవి. వాక్యం ద్వారా, కలల ద్వారా ప్రార్థన ద్వారా ఈ సంబంధం దేవుని చిత్తమని స్థిరపరిచారు. నా గతంలోని వ్యాధి బాధలు వివరాలు జాన్‌గారికి తెలిపాను. నా ముఖంపై మచ్చలు వచ్చిన విషయం కూడ దాచలేదు. ప్రధానం అయిన తరువాత జాన్ గారు యు.ఎ.ఇ వెళ్ళారు. వారి

స్వకీయులను ఒప్పించి నన్ను ఇష్టపడి వివాహం చేసుకొనుటకు నిర్ణయించుకున్నారు. విదేశంలో ఉద్యోగం మానుకొని వివాహం తరువాత బెంగళూరులో స్థిరపడాలని నిర్ణయించుకున్నాము.

**వివాహం మొదటి పాప జన్మము శ్రమనెదుర్కొనుట :**

ప్రభువు నిర్ణయించిన వివాహం ఘనంగా జరిగింది. మేము బెంగళూరులో అపార్ట్‌మెంట్‌లో నివసిస్తూ స్థిరపడ్డాము. పిల్లలు అంత త్వరగా వద్దని తలంచాము. నా గర్భముల మంట ఆరంభమయింది, వైద్య పరీక్షల ఫలితంగా నాకు గర్భంలో ఫైబ్రాయిడ్స్ ఉన్నాయని గర్భం రావడం అసాధ్యమన్నారు. ప్రభువా నీ చిత్త ప్రకారం వివాహం చేసుకున్నాను, నాకు గర్భఫలం ఇవ్వమని అని కన్నీటితో ప్రార్థించిన తరువాత నెల రోజులలో గర్భవతినయ్యాను. అప్పటికే నాకు రక్తపోటు, డయాబెటిస్ ఉన్నాయి. ముందుగానే నొప్పులు రావడం వల్ల డాక్టర్ల రిపోర్టులు లెక్కచేయక నేను నా భర్త కలిసి భారంతో ప్రార్థన చేసాము. అవసరమైతే డెలివరి తరువాత గర్భసంచి తీసివేయవల్సి ఉంటుందని డాక్టర్లు తెలిపారు. మేము దేవుని మీద ఆధారపడ్డాము. దేవుడు మాకు మంచి పాపను దయచేసారు. మా అమ్మ నాన్న ప్రారంభించిన పరిచర్య దగ్గర దాడి జరిగి నాన్నను కొట్టి బాధించి మూసి వేయాలని చెప్పారు. నాన్న సహవాసం మూసివేశారు. దైవజనుని బాధించినందుకు బెదిరించిన పెద్దకు గుండె జబ్బు వచ్చింది. కుమారుడు ఆత్మహత్య చేసుకున్నాడు తిరిగి ఆరంభించమని ప్రోత్సహించిననూ నాన్న చేయలేదు. ఆస్ట్రేలియాలో ఉద్యోగం కొరకు నా పాప మెలిస్సాను అమ్మ నాన్న దగ్గర వదిలిపెట్టాము. చాలా క్లిష్టపరిస్థితులనెదుర్కొన్నాము. పాపను తెచ్చుకున్నాము. అప్పట్లో మా చెల్లి భర్త టెక్సాస్‌లో ఉండేవారు. నాకు ఇష్టం లేకపోయినా ఉద్యోగం కొరకు ప్రయత్నించగా 2 నెలల్లో అవకాశం వచ్చి ఇద్దరము పాపతో అమెరికా చేరాము. వెంటనే ఉద్యోగం రాలేదు. చాలా దు:ఖంతో ప్రార్థించాను ఒక రాత్రి మా చెల్లి నాతో అక్కా నాకు కల వచ్చింది, కొన్ని వేలమంది సైనికులు కనిపించారు తెల్ల గుఱ్ఱములు బంగారు రథంలో ఒక వ్యక్తి యేసు క్రీస్తులా ఉన్నారు. ఒక స్త్రీ చుట్టు చేయి వేశారు ఆ స్త్రీ నీవే అక్కా యేసు ప్రభువు ఆదరిస్తాడు అని చెప్పింది. ఆ తరువాత నెలలో ఏ కష్టమైన ఇంటర్వ్యూ లేకుండా ఏపిల్ సంస్థలో ఉద్యోగం వచ్చింది ఉద్యోగ రీత్యా కాలిఫోర్నియాకు వెళ్ళాము.

**కాలిఫోర్నియాలో జీవితం :**

మేము నివాసం స్థిరపరచుకొని ఉద్యోగంలో కొనసాగే రోజుల్లో మా ఇంటికి



రెండు బ్లాకుల దూరంలో చర్చికి వెళ్ళుటకారంభించాము. ఒక రోజు నైజీరియా నుండి వచ్చిన దైవజనుడు చర్చిలో మాట్లాడారు. నాపై చేతులుంచి ప్రార్థన చేసి స్త్రీల మధ్య ప్రార్థనలు ఆరంభించాలన్నారు. నా చెల్లితో పాటు ఆమె స్నేహితులు ఏకీభవించగా ఆరంభించాను. ప్రార్థన అవసరత పోస్టు చేయగా ప్రార్థించేవారము. నేటికి కొనసాగుట దేవుని కృపగా భావిస్తున్నాను. నేను యాపిల్ సంస్థలో ఉద్యోగం చేస్తూ కొన్ని సమస్యలను సవాళ్ళను ఎదుర్కొన్నాను. నా ఉద్యోగం పోతుందనే భావం కల్గి ప్రార్థించాను. ఆ రోజుల్లో నా చెల్లికి దూత కనిపించి ఆఫీస్ బిల్డింగుపై నిలిచియుండుట చూడగా దీని అర్థము. అక్క నీ ఉద్యోగమును దూత సంరక్షిస్తుందని ప్రభువు తెలిపారు అని చెప్పింది. 2 సంవత్సరాలు ఆ ఉద్యోగం కొనసాగింది. ప్రభువు మూడు పట్టణాల గురించి ప్రార్థించాలన్నారు. సాన్ హోజ్, సాంటా క్లారా, సన్నివెల్. మా కుటుంబం ఆ పట్టణాల అవసరాల కొరకు ప్రార్థించాము. నా ఉద్యోగం మారాలని ఆలోచించాను. ప్రార్థన ఎడతెగక చేసేదాన్ని. కొన్ని కలలు ప్రభువిచ్చి నడిపించారు.

**మొదటి కల :** ఒక పెద్ద హరికేన్ వచ్చి ఇండియాలో మా చర్చి చుట్టు ముట్టింది. ప్రజలంతా భయపడుతున్నారు. అది బిల్డింగు గోడలను కూల్చివేసింది. యేసు నామంలో హరికేన్ వెళ్ళాలని గట్టిగా అరిచాను జనమంతా అదే మాట పలికారు వెంటనే ఆ హరికేన్ వెళ్ళిపోయింది.

**రెండవ కల :** గొప్ప వరదలలో నేను నా భర్త మునిగిపోవడం, చేయి పట్టుకొని నిలవడం చూచాను. చాలా కలవరం కల్గింది. దీని ఫలితంగా నా ఉద్యోగం పోయిందని తెలిసింది. కొత్త ఉద్యోగం కొరకు అప్లై చేసాను. 2019 నవంబరులో పోయింది. అద్భుతంగా 2 వారాలలో పొంది స్తుతించాను. కొత్త ఉద్యోగంలో ఇబ్బందుల వల్ల కలవరం కల్గింది. అధికారులు మాట మార్చి 6 నెలలు పని ఇస్తామన్నారు ఈ బాధలో దేవుని మీద ఆధారపడ్డాను. తిరిగి కాలిఫోర్నియా చేరాను. ప్రభువు దగ్గర నుండి ఆదరించి భయాలు, చింత, అస్థిరత శాశ్వతంగా నాలో పోగొట్టారు. సమాధానం, నిబ్బరము నాలో నిలిచింది. నాన్న గారికి కొలెస్ట్రాల్ పెరిగి గుండె ఆపరేషన్ జరిగి చాలా ప్రమాద పరిస్థితి ఎదుర్కొనగా తిరిగి సేవ చేస్తానని ప్రభువుతో నిబంధన చేసుకొనగా స్వస్థత లభించి సేవ కొనసాగించారు. నాన్న గారికి సాతాను కల్గించిన బాధని దేవుడు చూపించారు. దేవుడు బలపర్చారు. నాకు అభయమిచ్చిన వాక్యాలు ఏవనగా

**అరణ్యప్రదేశములోను భీకరధ్వనిగల పాడైన యెడారిలోను వాని కనుగొని ఆవరించి పరామర్శించి తన కనుపాపను వలె వాని కాపాడెను. ద్వితి 32:10**

గొప్ప వాగ్దానము ఇచ్చి నెరవేర్చువాడు నా రక్షకుడు

**మీరు లోకమునకు వెలుగైయున్నారు, కొండమీద నుండు పట్టణము మరుగై యుండనేరదు. మత్తయి 5:14**

**చూడుము నా యరచేతులమీదనే నిన్ను చెక్కి యున్నాను నీ ప్రాకారములు నిత్యము నా యెదుట నున్నవి. యెషయా 49:16**

**మనము దేవుని పిల్లలమని ఆత్మ తానే మన ఆత్మతో కూడ సాక్ష్యమిచ్చుచున్నాడు. రోమా 8:16**

నాకు కలిగిన శ్రమలు శోధనలు నన్ను వినయంతో విధేయురాలిని చేసి ఆయన స్వరూపంలోకి రూపాంతరం పొందు ధన్యతనిచ్చాయి.

నా జీవితానుభవంలో మతం, కులంపై నమ్మకం లేదు.

నా జీవితంలో ఎన్నో సందర్భాలలో తలంపులు, మాటలు, క్రియలు, తప్పులు వెదకుట మొదలగు బలహీనతలన్ని ప్రభువు సరి చేసారు. పరిపూర్ణత గల బిడ్డగా మార్చారు. నా జీవితాన్ని కరిగించి పరిశుద్ధాత్మతో వాడుకోమని అప్పగించుకున్నాను. క్రీస్తుతో నిత్యత్వం చేరుటకు పరిశుద్ధత కావాలి. శరీరం, మనసు, ఆత్మను సంపూర్ణంగా సజీవయాగంగా సమర్పించుకున్నాను. నా జీవితంలో క్రీస్తు తోడుగా లేకుంటే మట్టితో సమానమయ్యేదాన్ని. నిరీక్షణ ఉండేది కాదు. క్రీస్తు నా జీవితంలో హెచ్చింప బడాలి. ఆయన హెచ్చాలి నేను తగ్గాలి అదే నా ధ్యేయం. నా భర్తకు మంచి భార్యగా నా బిడ్డకు మంచి తల్లిగా జీవించాలని నా ఆకాంక్ష. దేవుడే నా ఆరంభం, అంతం కావాలి. దేవుడు నా జీవితాన్ని ఆమోదించి ఆమెన్ అనాలని నా జీవితాశయం. ఆయన నా జీవితంలో లేకుంటే నేను వట్టిదానను. అపజయం పాపుతాను, తెరచాపలేని పడవ వలె జారిపోతాను. నాకున్నది ఒకే జీవితం ఆయన కొరకు చేసినది మాత్రమే శాశ్వతంగా మిగిలిపోతుంది. నేను ఆయన చిత్తం సదా చేయాలి. హల్లెలూయా. నా జీవితానికి ప్రభువు మార్గదర్శిగా ఉండి నడిపిస్తున్నారు. ప్రతి అడుగు నా ముందర కాపరిగా ఉండి నిత్యత్వం వరకు నడిపిస్తారనే నిరీక్షణతో జీవిస్తున్నాను. నేను వెళ్లు మార్గము నాయేసుకే తెలియును. ప్రభువు నా సాక్ష్యాన్ని దీవించి అనేకుల జీవితాలను వెలిగించాలనేది నా ప్రార్థన. ఆమెన్.



# 22. పూజారుల కుటుంబంలో జన్మించి విగ్రహాలను ఆరాధించే నన్ను క్రీస్తు వెదకి రక్షించి ఆత్మ జాలరిగా మార్చారు.

**శ్రీమతి జయంతి, ఫోను: 9392165252**

**యెహోవా గొప్పవాడు బహు కీర్తనీయుడై యున్నాడు. కీర్తనలు 48:1**

**పరిచయం:**



ప్రభువు నామములో మీకందరికి వందనములు. నా పేరు జయంతి. నేను నిష్ఠ కల్గిన పూజారుల వంశంలో జన్మించాను. గోనగుంట గ్రామం, చీమకుర్తి మండలం, ప్రకాశం జిల్లాలో జన్మించాను. మా నాన్న పేరు నారాయణ నరసింహా చార్యులు గారు. అమ్మ పేరు కృష్ణ కుమారి గారు, నాకు ఒక అన్న ఒక చెల్లి ఉన్నారు. పవన్ కుమార్ మరియు అరుణ. మా ఊరిలోనే నాన్న పూజారి పని చేసేవారు. మా బాల్యమంతా పూజలలో లీనమై అతి భక్తి శ్రద్ధలతో విగ్రహారాధన, నోములు చేస్తూ గడిపేవారము. భరద్వాజ గోత్రమునకు చెందినవారము, నేను నాల్గవ తరగతిలో ఉండగా చదువు కొనుటకు చీమకుర్తికి వచ్చి స్థిరపడ్డాము. నాన్న అయ్యప్ప గుడికి పూజారిగా ఉండేవారు. నెలకు 500 రూపాయల జీతంతో కుటుంబమును పోషించవలసి వచ్చేది. అమ్మ కూడ అంకమ్మ గుడిని నిర్వహించేది. బాల్యమంతా గుడి గోపురాలలో పూజలు చేస్తూ గడిపిన జ్ఞాపకాలున్నాయి, అమ్మ ఇంటి అవసరాలకు డబ్బులు చాలనందున టైలరింగు నేర్చుకొని బట్టలు కుట్టి కొంత సొమ్ము సంపాదించి అవసరానికి వాడేది.

నేను 6వ తరగతి చదివే రోజుల్లో ఆ స్కూలు నచ్చలేదు ఆ రోజుల్లో అమ్మ అక్క బావ మా ఇంటికి రాయచూరు నుండి వచ్చారు. నేను వాళ్ళతో వెళ్ళి రాయచూరులో చదువుకోవాలని ఆశించి పెద్దమ్మ గారితో వెళ్ళి అక్కడే ఉండిపోయాను. పెద్దమ్మకు సంతానం లేనందున నన్ను పెంచుకోవాలని మంచి స్కూలులో చేర్పించారు. బాగా చదువుకునే దాన్ని. ఆ రోజుల్లో మా అమ్మకు ఇంజక్షన్ రియాక్షన్ వలన శరీరమంతా బలహీనమై చాలా శ్రమలో ఉందని తెలిసింది. నన్ను హాస్టలు నుండి నా తోటి

వారితో కలిసి విపరీతంగా పూజలు చేసేవారము. మూఢ ఆచారాలు అవలంభించే దాన్ని. ముక్కును 101 గిల్లుకుంటే ఆంజనేయస్వామి కనిపిస్తాడన్నారు. అలాగే చేసాను కాని కనిపించలేదు. మా నాన్న రాయచూరు నుండి చీమకుర్తి తీసుకొని వచ్చారు. తిరుపతి మొక్కుబడి తీర్చుకోవాలన్నారు, అక్కడి నుండి తిరిగి వచ్చేటప్పటి నుండి నాకు మతి స్తిమితం లేదు. అందరిని తిట్టడం, కొట్టడం, కొరకడం వంటి పనులు చేసేదాన్ని. ఆ రోజుల్లో 7వ తరగతి చదువుకుంటున్నాను. మాఇంటి దగ్గర స్కూల్లో చేరాను. అమ్మ గతంలో వరలక్ష్మీ వ్రతం చేసింది. ఉపవాసాలు చేస్తూ పూజలు చేసేది. 41 రోజుల తరువాత అందరి బంధువులను పిలిచి భోజనాలు పెట్టేది. కొన్ని రోజులకు రోగం వచ్చింది. తరువాత క్రీస్తును నమ్మింది. అవకాశం ప్రభువే కల్గించారని నమ్ముతాను. ఇంజక్షన్ రియాక్షన్ వల్ల ఒళ్ళంతా చచ్చుబడింది.

ఒంగోలు ఆసుపత్రిలో చేర్పించాము. డాక్టర్ల పరీక్షలకు అర్థం కాలేదు, 3 నెలలు ఆసుపత్రిలో గడిపాము. డాక్టర్లు నయం చేయలేకపోయినందున చెన్నై తీసుకొని వెళ్ళాము, డబ్బు కొరకు నాన్న చీమకుర్తి వెళ్ళారు. అక్కడ డాక్టర్లు పరిశీలించి మేము ఏమి చేయలేము ఎలాగూ మరణిస్తుంది ఇంటికి తీసుకొని వెళ్ళండి అన్నారు. ఈ మాటలు వినిన అమ్మ బాధపడుతుండగా క్రైస్తవ నర్సులు అమ్మా, అసహాయ స్థితిలో క్రీస్తు ఆదరించి స్వస్థతనిస్తాడు మీ కోసం మేము ఆ క్రీస్తు నామంలో ప్రార్థిస్తామమ్మా అన్నారు. అమ్మకు కులం పట్ల అతిశయం ఉండినందున మా వంశం గొప్పది మేము పూజారులము మా దేవుళ్ళుండగా మీ దేవుడెందుకు? అని నిరాకరించింది. అదే రోజు ప్రక్కనున్న రోగికై పాస్టర్లు వచ్చి ప్రార్థించుచుండగా అమ్మ పరిస్థితి తెలిసి అమ్మ, మీరు అనేక దేవతలను పూజించి ఉంటారు. ఏ మేలు పొందలేదు ఒకసారి క్రీస్తుని ప్రార్థించి కనిపెట్టండి అని ప్రోత్సహించి క్రీస్తును గురించి వివరాలు బోధించారు. వారు వెళ్ళిన తరువాత నేను మరణించుట తప్పదు కద నా భర్త పిల్లలు ఏమైపోతారు? క్రీస్తు భక్తులు చెప్పినట్లు ప్రార్థిస్తానని నిర్ణయించుకొని వారు నేర్పిన విధంగా ఆ రాత్రి ప్రార్థించింది. దయగల దేవుడని విన్నాను, నన్ను రక్షించి స్వస్థపరచు ప్రభువా, ఎందరో దేవుళ్ళను పూజించి అలసిపోయాను, నీవు నిజమైన దేవుడవైతే నన్ను బ్రతికించు అని ప్రార్థించగా ఉయాన్నే నడచుటకు ఆరభించింది. ఒక్కొక్క అవయవంలో చలనం ఆరంభమైంది. డాక్టర్లు ప్రశ్నించారు మేమేమి మందు ఇవ్వకుండానే ఎలా స్వస్థత లభించింది. అని అడిగారు. నేను యేసు క్రీస్తును నమ్మకంగా ప్రార్థించగా ఆయనే నన్ను స్వస్థపరిచారు అని చెప్పాను. వారు ఆశ్చర్యపడ్డారు. ఆ మరుసటి రోజు క్రిస్మస్



పండుగ దినము అమ్మ చర్చికి వెళ్లాలని ఆశించి అమ్మమ్మతో చెప్పగా సమ్మతించలేదు. బ్రతిమిలాడి ఆటోలో చర్చికి వెళ్ళింది. క్రీస్తును వెంబడించుటకు నిర్ణయించుకుంది. చర్చి దగ్గరకు వెళ్ళగా 16 సం॥ల యవనుడు అక్కడ ఉండగా లోపలికి తీసుకెళ్ళమని కోరింది.

లోపలికి తీసుకెళ్ళి అంతా చూపించి మరలా బయటకు తీసుకొచ్చారు థ్యాంక్స్ చెప్పాలని వెనుకకు తిరుగగా ఎవరు కనిపించలేదు యేసయ్యా నన్ను దర్శించారని ఆయన సన్నిధి చూపించారని సంతోషించింది. ఆశ గల ప్రాణం తృప్తిపర్చేవాడు యేసు అని తెలుసుకుంది. అమ్మ ఆసుపత్రి నుండి ఇంటికి వచ్చేటపుడు శవాన్ని దహన క్రియలకు తీసుకొని వెళ్లుట చూచి అమ్మ చాలా దుఃఖపడింది. ఇల్లు లేక అద్దె ఇంటిలో ఉంటున్నాము నా పరిస్థితి కూడ ఇలాగే ఉండేది కాని క్రీస్తును నమ్మినందుకు మేలులతో తృప్తి పరుస్తున్నాడు. ప్రభువా ఏదో రీతిగా మాకు స్వంత గృహం ఇవ్వండి అని ప్రార్థించింది, నన్నుకూడ అవసరాల కొరకు క్రీస్తును ప్రార్థించాలని నేర్పించింది. నేను క్రీస్తు పటము దగ్గర చేతులు జోడించి ప్రార్థన చేస్తే ఏదో రీతిగా సహాయమందించేవారు. నాలో క్రీస్తు పట్ల విశ్వాసం కల్గింది. ప్రార్థించుటకు కొనసాగించాను.

అమ్మ ఒక చిన్న గది అద్దెకు తీసుకొని టైలరింగు పని చేసేది. మేము ముగ్గురము స్కూలుకు వెళ్ళి వచ్చేవారము. కొన్ని క్రీస్తు పాటలు, కొన్ని సినిమా పాటలు పాడేవారము. అమ్మ దగ్గరకు ఒక విశ్వాసి వచ్చింది మేము పాడిన పాటలు విని విశ్వాసి రెండు రకాల పాటలు పాడరాదు అలా చేస్తే క్రీస్తుకు ఇష్టం ఉండదు, క్రీస్తును ధ్యానించాలి ఆయన గురించిం పాడాలి అని చెప్పింది. ఊరిలో క్రీస్తు ఉజ్జీవ సభలు జరుగుతున్నాయి మీరు వచ్చి పాలుపొంది ఆత్మీయ మేలులు పొందండి అని ఆహ్వానించింది. ఎందుకో ఆమె మాటలు వినాలనిపించింది. మేము మీటింగుకు వెళ్ళగా ఆ పాటలు, మమ్ములను ఆకర్షించాయి. క్రీస్తును గురించిన సందేశం మా హృదయాలను తాకింది. క్రీస్తు నాపాపములకై మరణించారు రక్తం కార్చారు, శ్రమలు పడ్డారు, పరలోకం తెచ్చారన్న సత్యమును బట్టి పశ్చాత్తాపంతో ప్రార్థించాను. పరలోకమిస్తారన్న నిరీక్షణ కల్గింది.

గతంలో క్రీస్తు గురించి కాని ఆయన త్యాగం గురించి వినలేదు, వినుట వలన విశ్వాసం కల్గింది. అమ్మ అవిరామంగా క్రీస్తును ప్రార్థించడం మేము కూడ

క్రీస్తును గురించి విన్నప్పటి నుండి ప్రార్థన చేసుకొనుట బైబిలు చదువుటలో క్రమాన్ని నాన్న గమనించారు.

అమ్మ స్వస్థత నాన్నలో కొంత నమ్మకం కలిగించింది. తరువాత ఆయన కూడ ఉదయాన్నే స్నానం చేసి వాక్యం చదువుటకు ఆరంభించారు. పూజలు జరిగించుట కూడా మానేశారు. నేను చెల్లి, అమ్మ, నాన్న నమ్మారు కాని మా అన్నయ్యకు చెబితే ఎగతాళి చేసేవాడు. నీచంగా మాట్లాడిన వెంటనే రెండు కళ్ళు కనబడని స్థితికి చేరాడు. ఆ రోజుల్లో అన్నయ్య 10వ తరగతి చదివేవాడు, అమ్మ చాలా బాధపడి ఏడ్చింది. ఇంటిలో అందరము దు:ఖ పడ్డాము. చివరకు మదురై తీసువెళ్ళాము. డాక్టర్లు పరీక్షలు చేసి చాలా పాడయ్యాయి చూపు తిరిగి రావడం చాలా కష్టమన్నారు. చాలా బాధపడ్డాము. ఒక్కడే కొడుకు చదువుకుంటున్నాడు. ఈ శ్రమ తరువాత అతనిలో మార్పు కల్గింది. ఆత్మీయ నేత్రాలు తెరువబడ్డాయి. అమ్మా, నీవు దుఃఖ పడవద్దు నేను క్రీస్తును నిందించి శ్రమను అనుభవిస్తున్నాను. భయంకరంగా ఉన్న నీవు 6 నెలలు మంచంపై ఉండి క్రీస్తును ప్రార్థించగా 6 రోజులలో స్వస్థత పొందావు. ఆ క్రీస్తే నన్ను కూడ బాగు చేస్తాడని అమ్మతో చెప్పి క్రీస్తుకు ప్రార్థన చేసాడు. ప్రేమ గల యేసు అద్భుతంగా స్వస్థత దయచేసాడు. అమ్మను, అన్నను చూసిన తరువాత క్రీస్తు పట్ల నమ్మకం పెంపొందించుకున్నాను. పూజారుల కుటుంబం క్రీస్తే దేవుడని నమ్మాము.

**నా వ్యక్తిగత అనుభవాలు :**

నా బాల్యం నుండి అల్లరిగా ఉంటూ చెడు ఆలోచనలతో కోపంగా ఉండేదాన్ని. మా స్కూలు దగ్గర ఒక బావి ఉంది దానిలో పడి చనిపోదామనుకునే సమయంలో ఎవరో ఆపారు. రెండు మూడు సార్లు ఆవిధంగా జరిగింది. లోక సంబంధమైన స్నేహితులు ఎక్కువగా ఉండేవారు, అబద్దాలు చెప్పుచూ చిన్న చిన్న దొంగతనాలు చేసేదాన్ని. సినిమాలు చూసేదాన్ని డాన్స్ ప్రోగ్రాములంటే చాలా ఇష్టం ఉండేది. ఈ విధంగా జీవించే సమయంలో దేవుని వాక్యం ద్వారా దేవుడు నాతో మాట్లాడారు. ఆ వాక్యం నాకొరకే అనుకున్నాను.

మన పాపములను మనము ఒప్పుకొనినయెడల, ఆయన నమ్మదగినవాడును నీతిమంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతి నుండి మనలను పవిత్రులనుగా చేయును. 1యోహాను 1:9



ఆదివారం చర్చిలో చెప్పే వాక్యం సరిగా వినేదాన్ని కాదు. అది నాకు కాదులే అని తలంచేదాన్ని, నేను ఎన్నో పాపాలు చేశాను క్రీస్తు నన్ను క్షమిస్తాడా? ప్రేమిస్తాడా? అని తలంచేదాన్ని. దయగల దేవుడు నాలాంటి పాపుల కొరకే ఈ లోకానికి వచ్చారని గ్రహించాను. పాపుల కొరకే అన్న మాట బలంగా పని చేసింది. మా పాస్టరు సర్వేశ్వర రావు మరియు బ్యూలా గారు నా ఆత్మీయ తల్లిదండ్రులుగా నిలిచి నన్ను ఆత్మీయంగా దైవ జ్ఞానంలోకి నడిపించి తగిన రీతిగా హెచ్చరించేవారు. సరిగా నేను ఇంటరు చదివే రోజుల్లో నాకు వివాహ ప్రయత్నాలు జరిగాయి. మంచి సంబంధం వచ్చిందన్నారు, కర్నూలు జిల్లా డోన్ ఊరిలో ఉంటారు. ఆయన పెరవళి అనే గ్రామంలో అర్చకునిగా పని చేసేవారు. ఆ రోజుల్లో మాఅమ్మ స్వస్థత పొంది చర్చికి వెళ్ళుట అందరు చూసేవారు. ఈ సంగతి వారికి అభ్యంతరం అవుతుందని భయపడ్డారు. ఇద్దరు ఆడపిల్లలున్నారు వారికి వివాహం ఎలా జరుగుతుందని అనేవారు. ఎవరు ఆర్థిక సహాయం చేయలేదు. మొదటిగా వచ్చిన సంబంధమును ఖాయం చేసి హిందూ పద్ధతిలోనే వివాహం చేసారు. 2001వ సంవత్సరంలో జరిగింది. నా భర్త పేరు విజయ సారథి ఆచార్యులు. మామగారి పేరు కారంపూడి సత్య నారాయణ శర్మ. అత్తయ్య పేరు ఆది శేషమ్మ గారు వీరి గోత్రం హరితస గోత్రం, పురోహితుడుగా కాకుండా డ్రైవింగు కూడ వచ్చు అన్నారు. మా నాన్నగారు సమ్మతించి డ్రైవరు పనిలో కొనసాగాలని చెప్పారు. గ్రానైట్స్‌లో డ్రైవరుగా పని చేసేవారు, మా ఇంటికి వచ్చినపుడు బైబిలు చూసి మీ ఇంట్లో బైబిలు ఉండుట ఏమి అని ప్రశ్నించారు. చాలా కోపంతో అమ్మతో మీరు నమ్మితే నమ్మండి పిల్లలకు ఈ భక్తి నేర్పవద్దు వివాహం కావాల్సినవారు కదా అన్నారు. ఇంతలో ఆపండి అని సలహా ఇచ్చారు మా వదిన గారు అపుడపుడు చర్చికి వెళ్ళేవారని నా భర్త తెలిపారు. వాళ్ళ తమ్ముడు చర్చికి వెళ్ళుట నా భర్తకు ఇష్టం లేదని తెలిపారు. మేమంతా రక్షణ పొందిన తరువాత మా ఇంటికి ఒక పాస్టరు గారు వచ్చి వాక్యం చెప్పి ప్రార్థన చేసేవారు. నా వివాహం తరువాత ఒకరోజు మా ఇంటికి వచ్చారు, నా భర్తగారికి నచ్చలేదు. పాస్టరుగారు సువార్త బోధించారు నా భర్త వినలేదు, నా భర్త విగ్రహారాధన, పూజలు చేస్తూ పుట్టలో పాలు పోసి అన్ని ఆచారాలు పాటించేవారు. మేమంతా నా భర్త రక్షణ కొరకు ప్రార్థించేవారము.

గుంటూరులో విశ్వాసులందరికి రిట్రీటు జరిగేది. మాకు పని ఉందని చెప్పి భర్తను వారి ఊరుకు పంపాము. మేము మీటింగుకు వెళ్ళాము, నా భర్తకు అనుమానం కల్గి మాకు చెప్పకుండా గుంటూరు వచ్చారు, మేము మత మార్పిడి చేస్తున్నామని

తలంచి అడ్డగించడానికి వచ్చారు, సరిగ్గా సాయంత్రం మీటింగు ఆరంభమయింది. దేవుని వాక్యం విన్నారు నా భర్త హృదయాన్ని దేవుని వాక్యం తాకింది, గతంలో మేము చేసిన ప్రార్థన ఫలితం అని గ్రహించాము, ఆయనలో మార్పును గమనిస్తున్నాము. సౌలు పౌలుగా మారిన రీతిగా సిలువ దర్శనం ద్వారా ఆయన దేవుని స్వరం విన్నారు. ఎంతో కాలంగా నిన్ను దర్శించాలని తలంచాను నీవు లోబడుట లేదు దేవుడు బ్రతిమిలాడి ఒప్పించి తనను నమ్మినట్లు ఆ క్షణంలో ప్రభువు మాట్లాడిన మాటలను వివరించారు. ఆ తరువాత 2 రోజులు ఉండి సభలలో పాలు పొందారు. మీటింగు చివరలో రక్షణ పొందిన వారికి బాప్తిస్మం ఇచ్చారు. జూన్ 3వ తేదిన నీటి బాప్తిస్మం తీసుకున్నారు. నీటి కాలువ దగ్గర ఇచ్చారు గనుక దారిలో దైవసేవకులతో దేవుడు మాట్లాడారు. నా భర్తకు దేవుడే పేరు మార్చారు, సేవకునికి తెలిపారు. స్వల్ప వ్యవధిలో క్రీస్తు బిడ్డగా మారిపోయారు. నా భర్త అప్పటికే ఒక గుడికి పూజారిగా ఉండేవారు. అధికారులకు రిజైన్ చేస్తున్నానని ఉత్తరం రాశాడు. ఊరివారంతా మామగారిని ప్రశ్నించుటకారంభించారు. మీ అబ్బాయి ఎందుకు ఉద్యోగం మానుకోవల్సి వచ్చింది అని. నాకు పుట్టిన బాబుకు 5 నెలలు నిండాయి. అమ్మ మామ గారు నన్ను నా భర్తను పూజలు చేయించుటకు ప్రదర్శనలు చేయుటకు బలవంత పెట్టారు. ప్రభువును నమ్మినందుకు రిజైన్ చేసినట్లుగా మా పెద్దలకు తెలియదు. మా అత్త పూజలకు బలవంత పెట్టారు చేయనందుకు మేము క్రీస్తును నమ్మామని తెలుసుకున్నారు, నా భర్తను విడాకులు ఇవ్వాలని బలవంత పెట్టారు. నేను నా భర్త భారంతో ప్రార్థించేవారము.

మా మామగారు మా విశ్వాసమును అంగీకరించలేదు. ఇంట్లో మీరైనా ఉండాలి లేదా మేమైనా ఉండాలి అన్నారు. మామగారు వారం రోజులు అలిగి అన్నం తినడం మానేసారు. మామగారు బయటికి వెళ్లినపుడు బట్టలు సర్దుకొని ఇల్లు విడిచి బయటకు వచ్చాము. విశ్వాసులు ఉన్న ఇంటికి కర్నూలు వెళ్ళి 15 రోజులు ఉన్నాము. ఆ తరువాత మా తల్లిదండ్రులు ఇంటికి వెళ్ళి అందరము ప్రార్థన చేసుకున్నాము నేను నా భర్త భవిష్యత్తు కొరకు ప్రార్థించాము. మాకు బాప్తిస్మం ఇచ్చిన దైవ సేవకుల దగ్గరకు వెళ్ళాము. 2003 ఆగష్టు 15వ తేది ఆ ప్రాంతంలో ఒక ఇల్లు అద్దెకు తీసుకొని నివాసం ఉంటూ ఆత్మీయంగా అభివృద్ధి పొందాము. మొదట బాబు పుట్టాడు, ఆ తరువాత పాప పుట్టింది. బాబు పేరు జీసస్ ఇమ్మానుయేల్, పాప పేరు యెరూషా ఎడ్వినా. మేము ఎక్కడున్నామో అత్త మామలకు తెలియదు. పాప 2005 మార్చి 1వ తేదిన పుట్టింది. మేము అమ్మ నాన్న దగ్గరికి వెళ్తున్నాము



గనుక అత్త మామగారికి తెలిసిపోయింది. మా దగ్గరకు వచ్చి అన్ని మర్చిపోయాము ఇంటికి రండి అని తీసుకెళ్ళారు. ఆ తరువాత మామయ్య రిటైర్‌మెంట్ జరిగింది అందరు బంధువులం కలుసుకున్నాము. నా అవతారం మారింది నొసట బొట్టు లేదు, మెట్టెలు లేవు, గాజులు లేవు, తలలో పూలు లేవు బంధువులంతా చాలా విమర్శించారు. అక్కడి నుండి వచ్చిన తరువాత ఆటో డ్రైవరుగా పని చేసినా చాలా నష్ట పోయాము. ఆ తరువాత సర్ఫ్ తయారు చేయు ఫ్యాక్టరీలో పని చేసారు. అది కూడ నష్టాలకు గురైంది. నా భర్త నేను మూడు రోజులు ఉపవాసముండి ప్రార్థన చేసాము. ప్రభువు సూటిగా వాక్యం ద్వారా మాట్లాడారు.

నా కుమారులారా, తనకు పరిచారకులైయుండి ధూపము వేయుచుండుటకును, తన సన్నిధిని నిలుచుటకును, తనకు పరిచర్య చేయుటకును యెహోవా మిమ్మును ఏర్పరచుకొనెను గనుక మీరు అశ్రద్ధచేయకుడి. 2 దిన 29:11

మా కొరకు చెప్పారని నమ్మాము. 2005 నవంబరు 27వ తేది బాపట్లలో ఒక సంఘమునకు వెళ్ళాము. అది చాలా చిన్న పూరి గుడిసె పాడుబడి ఉన్నది. ఒక పక్క నివసించడానికి మరో పక్క ఆరాధన చేయడానికి సిద్ధపరిచాము. మాకెవరు పరిచయస్థులు లేరు. వృద్ధులు ఇద్దరు లేక ముగ్గురు వచ్చేవారు. మేము ఇంటింటికి వెళ్లి సువార్త బోధించి మందిరానికి ఆహ్వానించాము.

కొందరు మేము డబ్బులు అడుక్కొనుటకు వచ్చామని తలంచి తలుపులు వేసు కునేవారు. మాకు డబ్బులు వద్దండి, మేము చెప్పే సువార్త రెండు మాటలు వినండి అని చెప్పేవారము.

ఆ రీతిగా కొంత మంది దేవుని నమ్మి ఆరాధనలో పాలుపొందారు సేవలో ఫలితాలను చూశాము. కొందరు రక్షణ పొందుట మాకు ఆనందం కలిగింది. పేదరికంలో ఉన్నా, సమస్యలు ఎదురైనా, అవమానాలు కల్గినా, ప్రభువు మమ్మును వదిలిపెట్టలేదు. మేము ఎన్నడు వెనుకకు తిరిగి చూడలేదు. యేసు వైపు చూస్తూ ముందుకే కొనసాగాము. పొట్టు పొయ్యి మీద వంట చేసేదాన్ని, కొన్నిసార్లు తినుటకు ఆహారం ఉండేది కాదు, మూడు రోజులుగా ఆహారం లేదు పిల్లలకు పాలు అవసరమయ్యేది. విశ్వాసుల ద్వారా దేవుడే సహాయం చేసారు. కేవలం మోకరించి ప్రతి అవసరం కొరకు ప్రార్థన చేసేవారము. బాబును స్కూల్లో చేర్పించాము, స్కూలు ఫీజు కట్టాలంటే డబ్బు కావాలి. మరలా ప్రార్థించుటకు ఆరంభించాము. మాకు ఏకైక ఆధారము దేవుడే గనుక ప్రార్థించేవారము. కష్ట సమయంలో ఫీజు ఎవరో కట్టారు. మాకు ఫోను వచ్చింది. వ్యక్తి గత జీవితంలో చాలా మేలులను దేవుడు

చేశారు. అనుకోని రీతిగా సమయోచిత సహాయము దేవుడందించి ఆదుకునేవారు. నా భర్తకు బాపట్ల వాతావరణం పడక ఇస్నోఫీలియా వచ్చి బాధ పడేవారు. స్థలం మార్చండి లేదంటే రోగం ముదిరి మరణించవచ్చు అన్నారు. మేము భారంతో ప్రార్ధన చేశాము. మా మామయ్య మమ్ములను వెదకుచూ వచ్చి మేమున్న ఇల్లు, మందిరం సభ్యులను చూశారు. ఎంతో ఆస్తి ఉండి కూడ ఈ ప్రాంతంలో బాధలు పడుతుండగా చాలా బాధపడ్డారు. మేము ప్రార్ధించు రీతి సంఘస్తుల క్రమం ఆరాధన పద్ధతి చూసిన మామగారు వాక్యం విన్న తరువాత క్రీస్తును రక్షకునిగా అంగీకరించారు. నీటి బాప్తిస్మం తీసుకున్నారు. మేము చాలా ఆనందించాము. మా నిరంతర ప్రార్ధనలు ఫలించాయిన దేవుని స్తుతించాము. మా మామగారి రక్షణ విషయం మా మరిది గారు తెలుసుకున్నారు. అత్తగారు, మరిది క్రీస్తును నమ్మి బాప్తిస్మం పొందారు. మేము ప్రార్ధించినందుకు బంధువులలో చాలా మంది దేవుడు సజీవుడని రక్షకుడని తెలుసుకొని నమ్మారు. బాప్తిస్మం తీసుకున్నారు మా జీవితంలో దేవుడు చేసిన అద్భుతమని నమ్మి దేవుని స్తుతించాము. ఆయనను వెంబడిస్తూ గొప్ప కార్యాలు చూడగలిగామని ధైర్యంగా సాక్ష్యం చెప్పగలను. మేము రక్షణానుభవం కలిగి దేవుని పిలుపునందుకొని విశ్వాస జీవితం జీవిస్తూ సంపూర్ణ సేవా సమర్పణతో కొనసాగుటకు మా వెనుక ఆత్మీయ బలాన్ని అందించే గొప్ప ప్రార్ధనలు చేయు విశ్వాసులున్నారు. అందరికి కృతజ్ఞతలు. మా సేవ కొరకు ప్రార్ధించండి. ఆమెన్.





# 23. నశించిన నన్ను క్రీస్తు రక్షించి నా మనోనేత్రములు వెలిగించాడు. క్రీస్తుకు సాక్షిగా జీవిస్తున్నాను.

**కృష్ణ, సౌది అరేబియా**

**ఒక మనుష్యుడు లోకమంతయు సంపాదించుకుని తన ప్రాణము (ఆత్మను) పోగొట్టుకుంటే అతనికేమి ప్రయోజనము. మత్తయి 16:26**

**పరిచయం:-**



ప్రభువు నామములో మీకందరికి శుభములు. నా పేరు కృష్ణ ధరావతు. నేను అతి సాధారాణ కుటుంబంలో 1980లో జన్మించాను. మా నాన్న గారి పేరు సాధు, తల్లి సీతమ్మ, చెల్లి రాధ, తమ్ముడు చిన్ని కృష్ణ, నేనో హైందవ కుటుంబంలో జన్మించాను. నా బాల్యములో ఒకానొక రోజు తినటానికి ఆహారం లేక మేము ఆకలితో ఉండగా దిక్కుతోచక మా తల్లిదండ్రులు రాత్రంతా కన్నీటితో విలపించిన విషయం మా తల్లి నాకు చెబుతూవుండేది. దానిని బట్టి నాటి మా పరిస్థితిని అర్ధం చేసుకోవచ్చు. ఇప్పుడైతే దేవుని కృప వలన నేను ఇంజనీరుగా వున్నాను. చెల్లి కూడా ఉన్నత విద్యనభ్యసించి వివాహము చేసుకొని హాయిగా వున్నది. తమ్ముడు కూడా ఉన్నత విద్యనభ్యసించాడు గాని లోటు ఏమంటే ఇంకా ప్రభువునందు విశ్వాసముంచలేదు. మత్తయి 16:26లో చెప్పబడినట్లు ఒక మనుష్యుడు లోకమంతయు సంపాదించుకుని తన ప్రాణము (ఆత్మను) పోగొట్టుకుంటే అతనికేమి ప్రయోజనము?

ఒక మనుష్యుడు తన ప్రాణమునకు ప్రతిగానేమి యియ్యగలడు? కాబట్టి వారి మనో నేత్రములు వెలిగించమని ప్రభువును వేడు కుంటున్నాను. తల్లిదండ్రులు అప్పులు చేసి, కష్టపడి చదివించారు. అయితే ఒక సంఎర్భము జ్ఞాపకము చేయాలను కుంటున్నాను. ఇంజనీరింగు 4వ సం॥లో వుండగా ఒకసారి నా తండ్రి నేను చదువుతున్న కళాశాలకు వచ్చి మా ప్రొఫెసర్ గారిని కలిసినపుడు నా నిజ స్వరూపం అనగా వ్యసనాలు, గొడవలు విని నా తండ్రి నాముందు కన్నీరు మున్నీరయిన విషయం నాకింకా గుర్తుంది. ఎందుకంటే సైతాను పేదకుటుంబ మయినా, ధనిక కుటుంబమయినా ఎవరినీ వదలడు. దేవునికి స్తోత్రాలు దేవుడు నాకిప్పుడైతే సంపూర్ణ విడుదల దయచేశాడు. 21 సం॥ వయసులోనే ప్రభుత్వ ఉద్యోగంలో అసిస్టెంట్ ఇంజనీరుగా ప్రారంభించి అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీరు స్థాయివరకూ చేరుకున్నాను.

22వ ఏట వివాహము చేసుకున్నాను. నా భార్య పేరు శృతి. తను కూడా ఇంజనీరింగ్ విద్యను అభ్యసించింది. మాకు ఇద్దరు పాపలు. ఈలోక రంగుల వలయాల ఆకర్షణ ప్రపంచంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలనే ధనాపేక్షతో 9 సంవత్సరాలు ఉద్యోగం చేస్తూనే అనేక వ్యాపారాలలో తీవ్రంగా శ్రమించేవాడిని. నేననుకున్న ఫలితాలు సాధించలేదు సరికదా తృప్తి లేని జీవితాన్ని గడుపుతున్నాము. పరిస్థితులేమో ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్నట్టున్నాయి. అప్పుడు ఓ ప్రశ్న నా హృదయంలో వచ్చింది. అస్సలు దేవుడు నన్నెందుకు పట్టించుకోవటం లేదు, అసలు దేవుడున్నాడా? నేనేం పాపం చేశాను? అనుకుంటూ వుండేవాణ్ని. తొమ్మిదేళ్లు ఉద్యోగం చేసినా, వ్యాపారం చేసినా ఆర్థికంగా స్థిరపడలేదు. ఆ సమయంలో విదేశాలకు వెళ్లి డబ్బు సంపాదించాలనే ప్రయత్నంలో సౌదీ అరేబియాలో ఉద్యోగం వచ్చింది. ఉద్యోగానికి లాంగ్ లీవ్ పెట్టి సౌదీ వెళ్లాను. ఇండియాలో బతకలేక విదేశాలకు వచ్చాననే భావన నన్ను చాలా బాధ పెట్టేది. కానీ సౌదీ వచ్చాక మంచి కారు, ఇల్లు, పిల్లలకు మంచి చదువులు, సంతోషంగా గడుపుటకు అలవాటు పడి ప్రతి రోజు సినిమాలు చూస్తూ హాయిగా ఉండేవాళ్లము. 2011 సం॥లో ఓ రోజు దుబాయ్‌లో 5 ఏళ్లుగా వుంటున్న మా తోడల్లుడు గారు ఫోన్ చేసి నాకో మంచి ఉద్యోగం వచ్చిందని చెప్పారు. జీతభత్యాల గురించి, అడినప్పుడు వారు చెప్పిన సమాధానం నన్ను చాలా ఆశ్చర్యపరచింది. అదేమంటే "నెలకు 5 లక్షల రూపాయలు. "ఇండియా వాళ్లకు అంత పెద్ద జీతము ఇవ్వరు కదా" అన్నాను. వారు చెప్పిన సమాధానం నన్ను మరింత ఆశ్చర్యపరిచింది. "మేము యేసయ్యను నమ్ముకున్న విశ్వాసులము. ఈ విషయంలో దేవుడే మాకు సహాయం చేశాడు. ఇందులో మా గొప్ప తనము, నైపుణ్యము కానీ లేవు" అన్నారు. లోకస్తులయితే కొంచెం ఉంటేనే ఎంతో గొప్పలు చెప్పుకుంటాం కదా వీళ్లేమో ఆ గొప్ప తనమంతా వాళ్ల దేవుడికి ఆపాదిస్తున్నారు. అనుకున్నాను. ఇంటికి వచ్చి నా భార్యతో చెప్పాను. అవునండీ మనం ఎంత మంది దేవుళ్లకు మొక్కుతున్నాము, ఎవరూ మనకు సాయం చేయలేదు, అని వాపోయింది. ఆమె దుబాయిలో వున్న తన సోదరితో మాట్లాడినప్పుడు, ఆమె అన్నది. "మీరు కూడా యేసు క్రీస్తును నమ్మండి" అని నా భార్య నాతో ఆ విషయం చెప్పింది కాని నేను అందుకు ఒప్పుకోలేదు. కలకత్తా నుండి హిందు కుటుంబానికి చెందిన మా స్నేహితుడు ఒకాయన వున్నాడు, ఆదివారం మా ఇంటికి రమ్మని ఎన్నిసార్లు ఆహ్వానించినా రాలేదు. "మీకు స్నేహితులు ఎక్కువ వున్నారేమో మా ఇంటికి ఎన్నిసార్లు ఆహ్వానించినా మీరు రావట్లేదు" అన్నాను. "మేము ప్రతివారాంతము చర్చికి వెళ్తాము" అన్నాడు. వారు మమ్ములను కూడా ఆహ్వానించారు కాని మేము వెళ్లలేదు. నాకు క్రైస్తవులంటే చాలా చిరాకు వుండేది. నా మదిలో కొన్ని ప్రశ్నలు కూడా వున్నాయి. దేవుడు ఎక్కడో వుండి చూస్తుంటాడు కదా,



వీరేంటి ఉద్యోగం ఇప్పించారు అంటారు? సమస్తము సాధ్యము అంటారు, ఆ విషయాలు ఆలోచిస్తూ వచ్చాను. ఓ రోజు నా భార్య క్రిస్టియన్ టెలివిజన్లో వస్తున్న పాట నాకు వినిపించింది. "సులభంగా నన్ను క్రైస్తవుని చేయాలని చూస్తున్నావే" అన్నాను. యేసయ్య చేసే అనేక అద్భుతాలు వింటున్నా నమ్మలేక పోతున్నాను పొగ తాగే అలవాటు ఉంది నేనెంతో ఇబ్బంది పడుతున్నా మాన లేకున్నాను. "ఈ అలవాటు తీసేస్తే దేవుడు ఉన్నాడని ఒప్పుకుంటాను" అని మనసులో అనుకున్నాను.

ఆశ్చర్యమేమంటే అప్పటి నుండి పొగత్రాగాలని నాకు అనిపించలేదు. నిజముగా దేవుని శక్తి మన మీద ప్రయోగిస్తాడా అనుకున్నాను. నేను చాలా ఆలోచించాను. ఈ లోగా నా భార్య కూడా మనము యేసు ప్రభువును నమ్ముకుందాము. మనకు ఏ దేవుడు సహాయము చేయలేదు కదా. పోనీ యేసు ప్రభువు చేస్తాడేమో అని చెప్పింది. అప్పుడు "ప్యాషన్ ఆఫ్ క్రైస్ట్" అనే సినిమా చూస్తూ ఉండగా, తెలుగులో వాక్యాలు చదువుతున్నాను". మిమ్మును ప్రేమించువారినే మీరు ప్రేమించినయెడల మీకేమి మెప్పు కలుగును? పాపులును తమ్మును ప్రేమించు వారిని ప్రేమింతురు గదా!, నిన్ను ఒక చెంప మీద కొట్టువాని వైపునకు రెండవ చెంపకూడా త్రిప్పుము. నీపై బట్ట ఎత్తికొని పోవు వానిని, నీ అంగీని కూడా ఎత్తి కొనిపోకుండ అడ్డగింపకుము. మిమ్మును హింసించు వారిని దీవించుడి గాని శపింపవద్దు". ఇటువంటి విషయములు ఏ తల్లిదండ్రులు తమ పిల్లలకు నేర్పించారు? ఏ స్కూలు, కళాశాల విద్యార్థులకు నేర్పింది? ఏ స్నేహితుడు చెప్పాడు? నాకు చాలా ఆసక్తి కలిగింది. ఇలా సినిమాలో యేసు ప్రభువును హింసించడం, కొట్టడం, ముళ్ళ కిరీటం ఇలా చూస్తూనే బాగా ఏడుస్తున్నాము. నా స్వంత వారికి జరుగుతున్నట్లుగానే బాగా విలపించాము. చివరగా సిలువ వేస్తున్నప్పుడు ప్రభువు అన్న మాట "తండ్రీ, వీరేమి చేయు చున్నారో వీరెరుగరు గనుక వీరిని క్షమించుమని చెప్పెను". అప్పుడు దేవుడు మా మనోనేత్రములు వెలిగించాడు. నిజముగా ఈయన దేవుడి కుమారుడని, దేవుడు తన స్వంత కుమారుడిని మా పాపాల కోసము లోకానికి పంపాడని, సిలువ మీద అతనికి సురూపమైనను సొగసైనను లేదు అని అర్థం అయ్యింది. అప్పుడే దేవుడిని మా పాపములు క్షమించమని అడిగాము. ప్రభువును ఆ క్షణమే అంగీకరించాము. ఆ తరువాత ప్రభువును గూర్చి తెలుసుకోవాలను కున్నాను. సౌదీ అరేబియా లో తెలుగు క్రైస్తవులు ఎవరూ తెలియదు. తెలుగు చర్చి ఉండదు. అప్పుడు ఇంటర్నెట్లో తెలుగు బైబిలు ప్రింట్ తీసుకుని చదివితే ఏమీ అర్థం కాలేదు. దేవుడికి ప్రార్థించమొదలు పెట్టాము. "మీలో ఎవనికైనను జ్ఞానము కొదువగా ఉన్న యెడల అతడు దేవుని అడుగవలెను, అప్పుడది అతనికి అనుగ్రహింపబడును.

ఆయన ఎవనిని గద్దింపక అందరికిని ధారాళముగ దయచేయువాడు". అనే వాక్యాన్ని మా జీవితములో దేవుడు నెరవేర్చి యున్నాడు. తరువాత ఆడియో

తెలుగు బైబిలు అని దొరికింది. సినిమా పాటలు ప్రక్కకి పెట్టి బైబిలు వినడం మొదలు పెట్టాను. మొదటి రోజుల్లో నేను, నా భార్య మత్తయి, మార్కు లూకా, యోహాను ఈ విధముగా సువార్తలు 4 రోజుల్లో దాదాపు 10-15 సార్లు వినడం, చదవడం కూడా చక చక జరిగిపోయాయి. సువార్తలు బాగా అర్థం అయ్యాయి. ఈ విధముగా క్రొత్త నిబంధన 90 రోజులల్లోనే 15-20 సార్లు విని, చదవడము జరిగినది. ఇక మేము (నేను, నా భార్య) మారుమనసు విషయమైన బాప్తిస్మము పొందాలని నిర్ణయానికి వచ్చి తేది 6 నవంబరు 2011 న ఎర్ర సముద్రములో బాప్తిస్మము పొంది దేవుడు ఇచ్చిన వాగ్దానమును పొందుకుని రక్షణ పొందాము. ఆ తరువాత మా జీవితమును పూర్తిగా దేవుడు ఆధీనములోనికి తీసుకున్నాడు. కేవలము అతి తక్కువ సమయములో మాకు తన రక్షణ రుచి చూపి, మమ్ము కరుణించిన దేవుడికి స్తుతులు చెల్లిస్తూనే ఉన్నాము. ఇప్పుడు మమ్ము ఎవరయినా కలిసి మాట్లాడినా, అందరూ ఆశ్చర్యపోయేవిధమయిన వాక్యానుగ్రహం దేవుడు ఇచ్చాడు. అనేక మందికి సువార్తను ప్రకటిస్తున్నాము. కొందరు రక్షణ కూడా పొంది యున్నారు. "విస్తారమయిన కోత కోయుటకు మమ్మును దేవుడు అభిషేకించి యున్నాడు". మా కుటుంబ ములో ఎంత ఆనందము. మమ్మును రక్షించిన ప్రభువుకు మేమేమి చెల్లించలేమని తెలుసుకుని, విశ్వాస జీవితము జీవిస్తూ రక్షకుడిని యెరుగని అన్యులకు సువార్త ప్రకటించుటకు, రక్షకుడిని యెరిగి కూడా రక్షణ అనుభవము లేని క్రైస్తవులు మరియు సువార్త సత్యము (వాక్య) ప్రకారము నడచుకోని అనేక బోధకులను హెచ్చరిస్తూ ... పరలోక సంబంధులవలె జీవించుటకు ప్రేరేపించేలా దేవుడు మమ్మల్ని మార్చి యున్నాడు. నిజముగా హింసకుడను, దూషకుడను,క్రైస్తవ విరోధి అయిన నన్ను దేవుడు కరుణించిన విధానము చూడగా నాకు భయము, ఆశ్చర్యము కలుగుతుంది. అపవాదిని ఎదిరిస్తూ, పారిపోయే వివేకమును దేవుడు నాకు మరియు మీకు దయచేయాలని మన ప్రభువును, వేడుకుంటున్నాను. నాకు క్రైస్తవుల మీద ఉండే విరోధ భావము, దాని యొక్క కారణములు సమయాభావము వలన వివరించ లేకున్నాను. అటువంటి వాడిని మార్చిన దేవుడు మిమ్మును కూడా మార్చాలని వేడుకుంటున్నాను. ఇప్పటికి ప్రతి దినము రెండు నుండి మూడు గంటలు దేవుడి వాక్యమును ధ్యానించాలని ఆరాటపడి, కన్నీళ్ళతో వాక్యాన్నివిత్తే మనసును దేవుడు దయచేసియున్నాడు. దావీదు వలె దివా రాత్రములు దేవుని వాక్యము ధ్యానించాలని ఆశ.

మేము క్రీస్తులోనికి రావాలనుకున్న కారణము ఈలోకానుసారమయిన గొప్ప ఉద్యోగము కోసము. కానీ, దేవుడు చెప్పిన మాట మాకు ఎప్పుడూ పరిశుద్ధాత్మడు జ్ఞాపకం చేస్తున్నాడు. హెబ్రీయులకు 13:5 ధనాపేక్షలేనివారై మీకు కలిగినవాటితో



తృప్తి పొంది యుండుడి. నిన్ను ఏమాత్రమును విడువను, నిన్ను ఎన్నడును ఎడబాయను అని ఆయనయే చెప్పెను గదా! అందుకే అన్యుడిగా ఉన్నప్పుడు ఉండే అవలక్షణములు నాలో ఉండకూడదని "కాబట్టి ఏమి తిందుమో యేమి త్రాగుదుమో యేమి ధరించు కొందుమో అని చింతింపకుడి అన్యజనులు వీటన్నిటి విషయమై విచారింతురు" అని దేవుడు మాకు ఎప్పుడూ ధైర్యము చెప్తున్నాడు. ఒక రకముగా పౌలు అన్నట్లు బ్రతుకుట క్రీస్తే అని, యేసునందు దేవుని ఉన్నతమైన పిలుపునకు కలుగు బహుమానమును ఆయన అక్షయ కిరీటము పొందవలెనని, గురి యొద్దకే పరుగెత్తుచు, అన్ని విషయములలో మితముగా ఉంటూ, శ్రమపడుచు, సువార్తికుని పనిచేస్తూ, దేవుడు అప్పగించిన పరిచర్యను సంపూర్ణముగా జరిగించవలెనని నా అనుదిన ప్రార్థన. ఇక నాకు క్రొత్త ఉద్యోగము ఊసులు ఎక్కడుంటాయి చెప్పండి. కానీ అప్పుడప్పుడు వస్తుంటాయి. దేవుడు ప్రేమిస్తున్నాడు. ఇంకా నేను సౌదీ అరేబియాలోనే ఉద్యోగము చేస్తున్నాను. క్రైస్తవులకు సాక్ష్యములు చదువుట, వినుట మరియు చూచుట సర్వసాధారణమే, కానీ ఈ సాక్ష్యము మిమ్మల్ని ఆలోచింప జేయాలని, ఆలోచించిన మీరు దేవుడి చిత్తమేదో పరీక్షించి ఆయన చిత్తమును నెరవేర్చువారుగా ఉంటారని నా ప్రార్థన. ప్రభువా, ప్రభువా, అని ప్రభువును పిలుచు ప్రతివాడును పరలోక రాజ్యములో ప్రవేశింపడుగాని పరలోకమందున్న నా తండ్రి చిత్తప్రకారము చేయువాడే ప్రవేశించు, ప్రకారము లోకమును దాని ఆశయు గతించిపోవుచున్నవి గాని, దేవుని చిత్తమును జరిగించువాడు నిరంతరమును నిలుచును గనుక ప్రార్థన యందు నిలుకడగా ఉంటూ కృతజ్ఞతగలవారై ఉండాలని మా ఆశ. పిలువబడిన వారు అనేకులు, ఏర్పరచబడినవారు కొందరే అని చెప్పిన ప్రకారము ఇరుకు ద్వారమున ప్రవేశింప పోరాడుడి అనేకులు ప్రవేశింప జూతురు గాని వారివలన కాదని మనతో ప్రభువే చెప్పెను గనుక యీ లోకస్నేహము దేవునితో వైరమని, యెవడు ఈ లోకముతో స్నేహము చేయగోరునో వాడు దేవునికి శత్రువగునని తెలుసుకొని మనము లోకమునకు వెలుగుగా ఉండాలని ప్రార్థిస్తూ, ఆశిస్తూ, అడిగినవి ఆయన వలన దొరుకునని నమ్ముచూ దేవుని ప్రార్థిస్తున్నాను.

# 24. ముస్లిం మతం నుండి క్రీస్తును నమ్ముటకు సజీవుడు నన్ను వెదకి రక్షించి సాక్షిగా నుండు ధన్యతనిచ్చారు.

**రిబ్కా, గుంటూరు**

**యెహోవా నిన్ను నిత్యము నడిపించును క్షామకాలమున ఆయన నిన్ను తృప్తిపరచి నీ యెముకలను బలపరచును నీవు నీరు కట్టిన తోటవలెను ఎప్పుడును ఉబుకుచుండు నీటి ఊటవలెను ఉండెదవు.. యెషయా 58:11**

**పరిచయం:**



ప్రభువు నామమునకు మహిమ కలుగును గాక. నా పేరు మనీషా. నేను ముస్లిం కుటుంబానికి చెందినదానిని. మా తల్లిదండ్రులకు ఇద్దరము ఆడపిల్లలము. నాకు అక్క ఉంది. క్రీస్తును నమ్మిన సంగతులు వివరిస్తాను. నాకు సాక్ష్యం చెప్పడం ఇదే మొదటి సారి. పాటలు పడే తలాంతు దేవుడిచ్చారు. నాకు సాక్ష్యం వివరించడానికి ఇచ్చిన అవకాశమును బట్టి ప్రభువుకు వందనాలు చెల్లిస్తున్నాను. నాన్నగారి పేరు మోహియుద్దీన్, అమ్మ పేరు బడాబీ. అక్క పేరు బాజిబీ. మా ఆచారాలు మానుకొని క్రీస్తును నమ్ముట చాలా కష్టము. కాని దేవుడు సజీవుడు గొప్ప దేవుడు గనుక తన ప్రణాళిక చొప్పున మమ్ములను జ్ఞాపకం చేసుకున్నారు. యాకోబుకు చేసిన వాగ్ధానము మాకు చేశారు. నేను నీతో చెప్పునది నెరవేరు వరకు నిన్ను విడువను. అదే మాట మేము నమ్మాము. మా అక్కకు వివాహం అయి విజయవాడలో ఉంది. నేను పి.జి. కోర్సులో చేరి చదువుకుంటున్నాను. మా నాన్న టైలరింగు పని చేసేవారు. 1998లో నాన్న గారి స్నేహితుడు యేసు రత్నంగారు క్రీస్తును పరిచయం చేసారు. తాతయ్య ద్వారా ఆత్మీయంగా బలపడ్డాము. దేవుడు మా కుటుంబం పట్ల ప్రత్యేక శ్రద్ధ కల్గి పూర్తిగా నమ్మకంగా ప్రేమించుచున్న రీతిని బట్టి మమ్ములను సంపూర్ణ సేవకై పిలిచారు. గత 8 సంవత్సరాలుగా సేవలోనే ఉన్నాము. నేను పుట్టినప్పటి నుండి క్రైస్తవ విశ్వాసంలో పెరిగాను. అమ్మ నాన్న క్రైస్తవులు ఆరాధించే మందిరంలోనే బాల్యం నుండి బైబిలు బోధలు ఆసక్తితో పాల్గొని నేర్చుకునేదానను.



చదువుపై ఆసక్తి అంతగా ఉండేది కాదు. మంచి మార్కులు పొందలేకపోయేదాన్ని. మా స్వంత గ్రామము పిడుగురాళ్ళ. ఆ ఊరిలో స్థానికంగా సేవ చేసే ఆంటీ తనతో సేవకు తోడుగా తీసుకొని వెళ్ళేది. పాటలు నేర్పించింది ఆరాధనలో పాడుటకు ప్రోత్సహించింది. నేను 9వ తరగతి వరకు పిడుగురాళ్ళలో చదువుకున్నాను. 2012వ సంవత్సరంలో యన్.ఆర్.ఐ స్కూలులో చేరాను. ఇల్లు, చర్చి మాత్రమే తెలుసు అదే లోకమని బ్రతికేదాన్ని. మా అధికారి విగ్రహారాధన చేసేది. కరెంటు లేని సమయంలో నాతో పాటలు పాడించేది. నాతోపాటు సేవకుని కుమార్తె కూడ చదువుకునేది. నాకన్న అందంగా ఉండేది, పాటలు బాగా పాడగలదు. మేమిద్దరము కలిసి పాడేవారము. 10వ తరతగతి పూర్తి చేసుకున్నాము. హెబ్రోనులో యవనస్థుల కూటములకు హాజరయ్యాను. గొప్ప దైవజనుడు వచ్చి వాక్యం బోధిస్తారని తెలిపారు. ఆయన చాలా బాగా వాక్యం బోధించారు. మన పాపములు మనం ఒప్పుకొనిన యెడల ఆయన నమ్మదగినవాడు మన పాపములు క్షమించును అని తెలిపారు. ఈ వాక్యం నా హృదయమును తాకింది. నా బలహీనతలన్ని గుర్తుకు వచ్చాయి. నా పాపాలన్ని కడుగమని పశ్చాత్తాపంతో క్రీస్తును వేడుకున్నాను. రక్షణ పొందాను. నా ఆత్మీయ స్థితి నాకు తెలిసింది.

**కాలేజిలో కొత్త ఆత్మీయ పాఠాలు నేర్చుకొనుట :**

నాన్నగారు తనకున్న స్థితిలో నన్ను బాగా చదివించాలని బి.పి.సిలో చేర్పించారు. అక్కడ హాస్టలు బాగలేదని కాలేజి మార్చి యం.పి.సిలో అడిషన్ తీసుకున్నారు. నాకు లెక్కలు సరిగా రావు దేవుని సేవకుని కుమార్తెగా సరిగా చదువనందున అవమానం పొందుట జరిగింది. ఇంటరులో లెక్కల పరీక్షలో తప్పాను. నాన్న ప్రేమతో మరలా ఫీజు కడతాను పరీక్ష రాయి అని సలహా ఇచ్చారు. ఇంటరు సీనియర్‌గా చేరాను ఫెయిల్ అయినపుడు ప్రత్యేకంగా కూర్చొబెట్టినపుడు సిగ్గుతో బాధ పడ్డాను. నేను గతంలో అందరికి సువార్త చెప్పేదాన్ని నాకు లెక్కల మాస్టరుకి కూడ సువార్త చెప్పాను. ఆయన ముందు క్రీస్తు సహాయం చేయలేదని అంటారని బాధ కల్గింది. ఆయనకు గతంలో సువార్త చెప్పగా ఆ పుస్తకం విసిరేసారు. ఆ దినం ప్రార్థన చేసినపుడు వాక్యం ద్వారా దేవుడు ఆదరించారు. అమ్మా, భయపడకు నేను నీకు తోడైయుంటాను ఆ మాట చాలా ధైర్యంనిచ్చింది. ఆ నిరీక్షణతో బాగా చదువుటకారంభించాను 75 మార్కులకు సిద్ధపడునట్లు కొన్ని అంశాలు నేర్పించారు. పరిమిత సిలబస్ ప్రకారం పరీక్షకు సిద్ధం చేశారు. బాగా కష్టపడి చదివి పరీక్ష బాగా

రాసాను. వసతి సరిగా లేకున్న సర్దుకుపోయాను. 7 మార్కులు ప్రశ్నలకు అన్ని రాశాను. 2 మార్కులు ప్రశ్నలకు కొన్ని రాశాను. నాతో పాటు విశ్వాసి సుస్మిత అనే అమ్మాయి ఉండేది. సరిగా చదివేది కాదు రెండు సబ్జెక్ట్‌లలో ఫెయిల్ అయింది. తరగతులకు క్రమంగా రానందున తప్పింది. ఆ రాత్రి సుస్మితతో కలిసి ప్రార్థించాను. రెండవ సంవత్సరం ఇంటరు చదివే రోజుల్లో సువార్త బోధించుటకు ఆసక్తి ఉండేది. ఎక్కువ ప్రార్థనా భారముండేది. నాకు దొరికిన ఖాళీ సమయంలో ఏమి బోధించాలో ఏ విధంగా బోధించాలో సిద్ధపడేదాన్ని. కొన్ని సార్లు కాలేజిలో విరామ సమయంలో ఒక గంట చాటున వెళ్ళి మోకరించి ప్రార్థించుకునేదానను. బాల్యం నుండి వాక్యం చదువుట ప్రార్థన అమ్మ, నాన్న నేర్పారు. ఆ రాత్రి నాకొక కల వచ్చింది. మాకు పాఠాలు నేర్పించే ఇన్‌చార్జి మేడం వచ్చి మనీషా నీకు లెక్కలలో 52 మార్కులు వచ్చాయని తెలిపింది. అది నా స్నేహితులతో పంచుకున్నాను. రిజల్టు ఇంకా రాలేదు గాని నీకు ఎలా తెలుసు అని హేళన చేసారు. నీవు సువార్త చెప్తు తిరుగుతున్నావు కద అన్నారు. నా స్నేహితురాలు సుస్మిత కనిపించి రెండు సబ్జెక్టులలో తప్పాను రిజల్టు వచ్చింది అన్నది. అందరి మార్కులు బోర్డులో ఉంచారు. నా పేరు పక్కన 52 మార్కులు చూశాను. దేవుడు దీవించారని మనసారా స్తుతించాను. ముందు రాత్రి నాకు చూపిన కల ద్వారా విశ్వాసాన్ని పెంచారు. నాలో భక్తిని గుర్తించి ఎగతాళి చేసినవారు సిగ్గుపడునట్లుగా దీవించారు. నా తరగతిలో హిందూ స్నేహితులు సుస్మితను కలిసి మాకు సువార్త బోధించమని అడిగారు. ఆమె సిద్ధపాటు లేకుండా నమ్మితే పరలోకముంటుంది. నమ్మకపోతే నరకం తప్పదు అనగా బెదిరించారు. వారంతా భయపడి నన్ను సంప్రదించారు. యేసు క్రీస్తు జీవితం ఆయన శక్తిని ప్రేమను వివరించాను. మేము కూడ నమ్ముకుంటాము దేవుడు నీ పట్ల చేస్తున్న అద్భుతాలు చూస్తున్నాము అన్నారు.

నీ ప్రవర్తన అలవాట్లు ఉన్నతంగా ఉన్నాయి. నీ దేవుడే మాకు కావాలని ఆశించారు. నా స్నేహితుల ఇండ్లలో సమస్యల కొరకు, మనసులో బాధ కొరకు ప్రార్థన చేయించుకునేవారు. క్యాలెండరులో వాక్యం చదువుకునేదానను దేవుని అడిగినప్పుడు పరిశుద్ధాత్మ ద్వారా వారికి అవసరమైన సందేశాలు దేవుడు మాట్లాడేవారు. బైబిలులోని కథలు చెప్పమని మా స్నేహితులు అడిగేవారు. వారు అడిగినట్లే కొనిన కథలు ఉపమానాలు చెప్పి ఇంట్లో కుటుంబ ప్రార్థనలో నేర్చుకున్న విషయాలు చెప్పేదాన్ని. నాన్న గారు నా ప్రార్థనా భారం తెలుసుకొని మీ స్నేహితుల



పేర్లు చెప్పు వారి కొరకు ప్రార్థించగలను అన్నారు. సమాజముగా కూడుట మానక అన్న మాట ద్వారా మాట్లాడారు. నా పరిచర్య నేను సమర్థవంతంగా చేయాలని దేవుని సహాయం అడిగి పొందేదాన్ని. ఆ తరువాత నేను శ్రద్ధగా చదువుట కారంభించాను. ఇంటరు రెండవ సంవత్సరంలో చాలా మంచి మార్కులు వచ్చాయి. 75 మార్కులకు 73 మార్కులు వచ్చాయి. దేవుని పని నమ్మకంగా చేసినందుకు దేవుడు నన్ను ఘనపరిచారు. దేవుడు నాకు చూపిన గొప్ప విజయానికి కృతజ్ఞత చెల్లించి ఆయన చేసిన మేలులను బట్టి యం.సెట్ పరీక్షలు రాసాను. ర్యాంకు రాలేదు. అది దేవుని చిత్తంలో లేదని డిగ్రీ బియస్సి లో చేరాను. కంప్యూటరులో మంచి మార్కులు వచ్చేయి. చెరుకూరు నుండి సండేస్కూలు టీచర్లు వచ్చి వాక్యం బోధించేవారు. ప్రభువు వాక్యం ద్వారా స్పష్టంగా బోధించేవారు.

నేను మోషేకు తోడై యుండునట్లు నీకు తోడైయుందును అన్నారు.

**యెహోషువ 1:9**

సువార్త బోధించుటకు భయపడే సమయంలో యేసు వైపు చూచుచు సువార్త బోధించాలని తెలిపారు. మంజిత్‌పాల్ గారు చాలా ప్రోత్సహించారు. అమ్మా, నీవు పరిచర్య ఆపవద్దు అన్నారు, నేడు పి.జి. కోర్సు చేస్తూ దేవుని సేవను కొనసాగిస్తున్నాను. ముస్లిం మతం నుండి క్రీస్తును రక్షకునిగా స్వీకరించి సంపూర్ణ సేవలో కొనసాగుతున్న మా కుటుంబంకై ప్రార్థించండి. మనమంతా నిత్యత్వంలో చేరాలని ప్రార్థించుదాము. ఆమెన్.

# 25. జాతి మత కులానికి అతీతుడైన క్రీస్తు విలువను మహమ్మదీయుడైన నాకు స్నేహితుడు తెలుపగా రక్షణ పొంది సంపూర్ణ సేవ చేస్తున్నాను.

**హనోకు (షేక్ మోహిద్దిన్), గుంటూరు**

**హృదయ శుద్ధిగలవారు ధన్యులు వారు దేవుని చూచెదరు. మత్తయి 5:8**

**పరిచయం:**



ప్రభువు నామమునకు మహిమ కలుగును గాక. క్రీస్తు సర్వాధికారి, శక్తిమంతుడు, సజీవుడైనందున నేను ఆయనకు కృతజ్ఞత స్తుతి చెల్లిస్తున్నాను. నా పేరు షేక్ మోహిద్దిన్. నేను ముస్లిం కుటుంబంలోనే జన్మించాను. క్రీస్తును నమ్మిన తరువాత హనోకుగా మార్చారు. మా నాన్న పేరు బాబా సాహెబ్ నా భార్య పేరు బడాబీ, నాకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. పెద్ద పాప బాజీబి, చిన్న పాప మనీషా. నేను టైలరుగా కష్టపడి పని చేసేవాడిని. రాజుపాలెం అనే గ్రామంలో ఉండేవారం. ఆ గ్రామంలో హిందువులు ఉండేవారు. ముస్లిములు లేరు, నమాజు చేయుటకు మసీదు లేదు గనుక పిడుగురాళ్ళకు వెళ్ళేవాడిని. రంజాన్ పండుగ ఉపవాసాలు చేసేవారము. నేను పని చేసే షాపు ముందర క్రైస్తవులు ఆరాధించే మందిరం ఉంది. దానిపేరు యెరూషలేము ప్రార్ధనా మందిరము. వారి ఆరాధన సమయంలో ఒక రోజు బైబిలు వాక్యం విన్నాను. అది నన్ను తాకింది.

హృదయశుద్ధిగలవారు ధన్యులు వారు దేవుని చూస్తారు మత్తయి 5:8

నాకు తాగుడు వ్యసనముండేది. రెండు చేతులతో సంపాదించిన డబ్బు వ్యర్ధంగా ఖర్చు చేసేవాడిని. అన్ని అలవాట్లు ఉండేవి. నాకొక స్నేహితుడు ఉండేవాడు

అతని పేరు అల్లా బాషా. అతనితో నేను తప్పు చేస్తున్నానన్న నేర భావన ఉండేది కాని అలవాట్లు మానుకోలేకపోయాను, నాలాంటి దురవాట్లు గలవాడు మసీదుకు వెళ్ళవచ్చునా అని అడిగాను. ఏమి పర్వాలేదు మనం ఈ లోకంలో



అనుభవించడానికే దేవుడు ఇచ్చాడు అని సమర్ధించేవాడు. మా ఇంటి పక్క క్రైస్తవులు ఉండేవారు. ఆమె పేరు నిర్మలక్క. ఆమె ఇంటి నుండి కూడ మత్తయి 5 వ అధ్యాయం మాటలు విన్నాను. మందిరం గోడలపై అవే మాటలు ఉన్నాయి. మందిరములో సేవకుల బట్టలు నేనే కుట్టేవాడిని. వారి దగ్గర తక్కువ డబ్బు తీసుకొని వారిని గౌరవించేవాడిని. నా బాల్యం నుండి క్రైస్తవ స్నేహితుడు చాలా ప్రేమ చూపేవారు. నా అలవాట్లు మానుకోమని చాలాసార్లు హెచ్చరించేవాడు. నేను లక్ష్యపెట్టేవాడినికాదు, మా తమ్ముడిని నాన్న ఎక్కువగా ప్రేమిస్తున్నారని అసూయగా, బాధగా ఉండి నాన్నతో తరచుగా గొడవ పెట్టుకునేవాడిని. నేను తాగి వచ్చి మాట్లాడినందుకు అరే, నిన్ను కొట్టినా కుక్కను కొట్టినా ఒక్కటే అనేవారు. నేను నా స్నేహితుడు కలిసి టైలరింగు నేర్చుకున్నాము. గతంలో హిందువుగా ఉండి క్రైస్తవుడయ్యాడు. నెలలో ఒక్కసారైనా కలిసికొనేవారము. మా నాన్న రైల్వేలో పని చేసేవాడు. నాన్నతో గొడవ పెట్టుకున్నపుడు నా స్నేమితుడు గద్దించేవాడు. నా స్నేహితుడు హెబ్రోను సహవాసముకు వెళ్ళేవాడు. నన్ను కూడ మందిరానికి రమ్మని సమస్యలు తొలగిపోతాయని చెప్పేవాడు. నేను నమాజుకు వెళ్ళాలి ఆ తరువాత సినిమాకు వెళ్ళాలని నిరాకరించేవాడిని. ఒకరోజు రాత్రి 11 గంటల సమయంలో నాన్నతో గొడవ పెట్టుకున్నపుడు వీధిలో వారంతా చూచేవారు, ఇట్టి దరిద్రులను ఎందుకు అద్దెకు పెట్టుకున్నాము వాళ్ళ గొడవ భరించలేకపోతున్నాము, తరిమి వేయండని చెప్పారు. ఈ గొడవలు అవమానాలు భరించుట కన్నా, నాకు చావు మేలని అమ్మ బాధపడేది. నిజానికి మేము ఇతరులకు ఏ హాని తలపెట్టలేదు, ఎవరిమీద అసూయపడలేదు, అసహనంగా పొరుగువారితో ప్రవర్తించలేదు గాని మా బలహీనతల వల్ల ఈ స్థితి కల్గింది. తాగుడు వ్యసనం మా కుటుంబానికి అపకీర్తి కల్గించింది. నా తమ్ముడిని బాగా చూస్తున్నారని తమ్ముడినే చంపాలన్న బుద్ధి కల్గింది. నేను తాగి కింద పడగా తమ్ముడు నాన్న వచ్చి కాళ్ళతో నొక్కుట కారంభించారు. గొడవ ఎక్కువ అవ్వగా నా స్నేహితుడు వచ్చి నా స్థితి చూచి బాధపడ్డాడు. ఎందుకు ఇంతగా తాగావు నీవు ఈ స్థితిలో యేసును నమ్మకపోతే మరణిస్తావని తెలిపాడు. నాముందు ఏనాడు తాగలేదు నీకు ఈ అలవాటు ఎలా వచ్చింది. దయచేసి నా మాట విను అని కన్నీరు కార్చాడు. వాళ్ళమామ యేసు దాసుతో మంచి మాటలు చెప్పించాడు, కష్టాలు పోవాలంటే యేసుని నమ్ముకో అని చెప్పాడు. ఆ స్థితిలో వారి సలహా నాకు అంగీకారమైంది. చర్చికి వెళ్ళాలని

నిర్ణయించుకున్నాను. వారు చూపించిన ఆదరణ ప్రేమ వల్ల నా నిర్ణయాన్ని భార్యతో చెప్పాను. బడాబీ, మనం క్రైస్తవులు ఆరాధించే చర్చికి వెళ్దామా? మనకీ కష్టాలు పోతాయని నా స్నేహితుడు చెప్పాడు అని అన్నాడు.

**క్రీస్తుతో పరిచయం ఆరంభం :**

ఒక రోజు నా స్నేహితుని మామగారు స్నేహితుడు దైవసేవకుడు కనిపించారు. లోపలికి రమ్మని ఆహ్వానించాను. మూడు రోజులు మాతో ఉండి దేవుడి మాటలు చెప్పారు. నేను లక్ష్యపెట్టలేదు ఆయన ఇదే అనుకూల సమయం రక్షణ దినము. మరొక సమయం రాకపోవచ్చు దేవుని మాటలు సరిగా విను అన్నారు. నా వేష భాషలు వేరుగా ఉన్నాయి బాగా తాగినందున కండ్లు మూతలు పడుతున్నాయి. నా స్నేహితుడు వచ్చి నా భుజంపై చేయి వేసి నా తమ్ముడిని పిలువమన్నాడు. అతని భార్యను కూడ పిలిచాడు. ఇంట్లో సమాధానం లభించాలని అతని ఆకాంక్ష. ఆ దైవజనుడు నీ స్నేహితుడు నీ కొరకు ప్రార్థించమని చెప్పాడు అందుకే వచ్చాను. నేను పుట్టు క్రైస్తవుడిని కాదు. కుమ్మరి కుటుంబం నుండి క్రీస్తును నమ్మాను. ఒక చాకలమ్మాయి క్రీస్తును గురించి చెప్పగా సజీవుడగు క్రీస్తును నమ్ముకున్నాను.

క్రీస్తును నమ్మినవారిలో సరిగా లేదు అన్నాను. మా మతంలో మేము భక్తితోనే ఉన్నామన్నాను. గతంలో బైబిలులోని మాట హృదయ శుద్ధిగలవారు ధన్యులు వారు దేవుని చూచెదరు అన్న మాట 15 సార్లు విని ఉంటాను. మరో మాట బైబిలులో లేదా అని అడిగాను. ప్రభువు ఆ మాట ద్వారా నీతో మాట్లాడుతున్నారు అన్నాడు.

నేనే మార్గమును, జీవమును, సత్యమును అని క్రీస్తు అన్నారు దాని గురించి వివరించాడు. నేను మసీదు కొరకు ఊరు మారి వచ్చాను మా దేవుడు కూడ పరిశు ద్ధుడే అన్నాను. మార్కు 7వ అధ్యాయంలో మనిషి లోపలి నుండి వచ్చునవి

మనుష్యుని లోపలినుండి బయలు వెళ్లునది మనుష్యుని అపవిత్రపరచును.

లోపలినుండి, అనగా మనుష్యుల హృదయములోనుండి దురాలోచనలును, జారత్వములును, దొంగతనములును, నరహత్యలును, వ్యభిచారములును, లోభములును, చెడుతనములును, కృత్రిమమును, కామవికారమును, మత్సరమును, దేవదూషణయు, అహంభావమును, అవివేకమును వచ్చును.



ఈ చెడ్డవన్నియు లోపలినుండియే బయలువెళ్లి, మనుష్యుని అపవిత్రపరచునని ఆయన చెప్పెను. మార్కు 7:20

13 లక్షణాలు నీలో ఉన్నా లేదా అని ప్రశ్నించారు. మనం చేసే క్రియలు నీతివైననూ అవి మురికి గుడ్డలతో సమానమని వివరించారు. నాతోనే బైబిలు వాక్యం చదివించాడు. పైపై భక్తి క్రియలు పరలోకం చేర్చవు. ఈ మాటలు నాలో కదలిక కల్గించాయి. నా బలహీనతలన్ని బైబిలులో వ్రాసుకొని వచ్చి చదివాడా అని అనుమానం కల్గింది.

ఆదియందు వాక్యముండెను ఆ వాక్యం దేవుడైయున్నాడు. శరీరధారిగా మన మధ్యకు వచ్చాడు మనం నమ్మితే దేవుని పిల్లలం కాగలమని వివరించాడు. 70 సంవత్సరాల వృద్ధుడు నాకన్నీ వివరించాడు. నేను అన్ని వదులుకొని నిన్ను సమస్యల నుండి విడిపించడానికి మంచి దేవుడు ప్రేమామయుడు ఆదరించే సజీవుని నమ్ముకొనుట మంచిదని స్వార్థం లేకుండా మీ మేలు కొరకే వచ్చాను. నీవు నమ్మితే మంచిదని కన్నీరు కార్చాడు. భారంతో నాకొరకు కన్నీటితో ప్రార్థించాడు. నా పాపాలను బట్టి ఎలాంటి తెగులు రాకూడదని ప్రభువును వేడుకున్నాడు. నేను పాపిని ప్రభువా క్షమించి రక్షించాలని వేడుకో అని హెచ్చరించాడు. నా జేబులో పాన్‌పరాగ్ ఉంది. నేను అపుడపుడు మందు తాగవచ్చునా దేవుని నమ్ముకుంటాను అన్నాను అలా చేయవద్దు అన్నాడు. ఎదురాడువారి కొరకు రక్షకుడు దినమెల్లా చేతులు చాచి ఉంటాడు గ్రహించుకో అన్నాడు. వ్యసనాలేవి దరికి రానీయకూడదన్నాడు. నాతో ప్రతి మాట చెప్పి నిబంధన చేయించాడు. ఆ క్షణము కన్నీటితో పాపాలు ఒప్పుకున్నాను. నా హృదయం భారం తొలగిపోయింది రక్షణానందం కల్గింది. ఆయన మా ఊరు వచ్చి 6 సంవత్సరాలు ఘనమైన సేవ చేసారు. వృద్ధాప్యంలో కన్నీటి సేవ చేసారు. 4 నెలల తరువాత రక్షణానుభవం గురించి సాక్ష్యమిచ్చాను. ఎఫ్రాయిము గారు నా పట్ల శ్రద్ధ చూపి బలపర్చారు. ప్రాణం పోయినా క్రీస్తునే వెంబడిస్తానని దేవునితో ప్రమాణం చేసాను. ప్రభువు నన్ను సంధించి నాతో మాట్లాడి ధైర్యపరిచేవారు. నేను నా భార్య తమ్ముడు అతని భార్య అందరము ఆ దైవజనుని సువార్త విని రక్షింపబడి నీటి బాప్తిస్మం తీసుకొని దేవునిలో ఆనందిస్తూ సమాధానంతో జీవించుటకారంభించాము. మాకు సహాయపడిన సేవకునికి 80 సంవత్సరాలు వచ్చాయి. మా ఇంటిపైన గది కట్టించి వృద్ధురాలైన ఆయన భార్యకు సేవ చేయు భాగ్యం దేవుడు నా భార్యకిచ్చారు. ఈ ప్రేమకు కారణం ప్రభువే వాక్యం ద్వారా చూపించారు. షూనేమీయురాలు

దైవజనునికి వసతి కల్గించి సహాయపడుట మాకు స్ఫూర్తినిచ్చింది. 2 రాజులు 4:8 మాకు ఆదర్శమయింది. నాకు ఆర్థికంగా ఆస్తి లేదు, 6 వేలు అప్పుకూడ ఉంది. దేవుని బట్టి పరిశుద్ధుల అవసరాలలో పాలు పొందుట వారిని ఆదరించు భారము ప్రభువిచ్చారు. 1 నెలలో గది కట్టి ఇస్తామని మాట ఇచ్చాము. మా నాన్నకు క్రీస్తు గురించి తెలియదు, ఆయన వచ్చి నన్ను నా తమ్ముడిని పాడు చేసాడని చాలా తిట్టాడు, మా తండ్రి కొరకు ప్రార్థించాము. మా చిన్న పరిచర్యలో సంపూర్ణంగా సేవకు సమర్పించుకున్నాను 10 మంది ఆరంభించిన సేవలో 70 మంది ప్రభువును నమ్మారు. వృద్ధురాలు మహిమలోకి చేరింది. మా సేవ చేసుకుంటూ పిల్లలను ప్రభువులో నడిపించగలుచున్నాము. భయంకరమైన పాపాలతో నలిగిపోయిన నన్ను ప్రభువు నా స్నేహితుడు ఆయన మామగారు సువార్త ద్వారా కన్నీటి ప్రార్థన ఫలితంగా నేను సంపూర్ణ సేవకు సమర్పించుకునే ధన్యత ఇచ్చారు. సువార్త ప్రకటించు పాదాలు సుందరములు గనుక గొప్ప సేవా భాగ్యమిచ్చి నడిపిస్తున్నారు. మా ముస్లిముల మధ్య సేవ కొరకు ప్రార్థించండి. దేవుని కృప సదా తోడుగా ఉండును గాక. ఆమెన్



# 26. పూజారుల వంశంలో జన్మించి క్రీస్తును ద్వేషించిననూ తన సేవకై పిలిచి ఆత్మల జాలరిగా నిలిపిన సజీవునికే స్తుతులు.

**కారంపూడి విజయ సారథిగారు, గుంటూరు**

**తన ప్రజలను వారి పాపములనుండి ఆయనే రక్షించును గనుక ఆయనకు యేసు అను పేరు పెట్టుదువనెను. మత్తయి 1:21**

**పరిచయం:**



ప్రభువు నామములో అందరికి వందనములు. నా పేరు విజయ సారథి. మానాన్న గారి పేరు సత్య నారాయణ శర్మ గారు, అమ్మ ఆదిశేషమ్మ గారు, హరితన గోత్రికులము పురోమితుడి పని చేసే నాన్నగారి దగ్గర నేను కూడ పురోహితుగా పని చేసేవాడిని. డ్రైవింగు కూడ నేర్చుకున్నాను. మాది కర్నూలు జిల్లా డోన్‌లో ఉండేవారము. పెరవళి గ్రామంలో అర్చకునిగా పని చేసేవాడిని. రాజకీయ నాయకులు, అనేక మంది పెద్దలు మా దగ్గర పూజలు చేయించుకునేవారు. వారు మమ్ములను గౌరవించినపుడు ఒక దైవంలాగ భావించేవాడిని. ఉదయం నుండి సాయంత్రం వరకు అర్చన, పూజలు కొనసాగించేవాడిని. విగ్రహారాధన దేవునికయిష్టమని మాకు తెలియదు. మా తాత ముత్తాతలు జపాలు, యాగాలు, యజ్ఞాలు ఆచరించేవారు గాని వారిలో అభివృద్ధి ఉండేది కాదు. సంతోషం, సంతృప్తి అసలు ఉండేవి కాదు. భార్యలను బానిసలుగా చూసేవారు, పురుషాధిక్యము ఎక్కువగా ఉండేది. మా మీద శాపము అధికంగా ఏలుబడి చేసేది, ఒక పంచాంగం చెప్పడం వారిని మోసం చేసి అబద్ధాలు చెప్పి వారి దగ్గర డబ్బులు తీసకొనేవారము. మీ బాబు పది నిమిషాలు ముందు పుడితే మంచి భవిషత్తు ఉండేది తిథి నక్షత్రాలు గణన చేసినట్లు నటించి తోచిన మాటలు చెప్పుట పరిపాటి. జన్మ నక్షత్రం అనేది లేదు. వారు కష్టం చేసి ఇచ్చిన డబ్బులతో దోష నివారణ అనే పేరుతో పూజలు చేసేవారము. మరణ సమయంలో అంత్య క్రియలు మేమే నిర్వహించేవారము. వివాహ సమయంలో ముహూర్తాలు నిర్వహించుటకు మా వద్దకే వచ్చేవారు. మా మాటలు వేద వాక్కులుగా భావించి గౌరవించేవారు. సిద్ధాంతం రాయుట, ముహూర్తాలు పెట్టుటకు అదనంగా

డబ్బులు అడిగేవారము. పురోహిత్యంపై సంపాదించినది ఖర్చుయిపోయి దరిద్ర స్థితికి చేరినవారుండేవారు. నా హృదయాన్ని చాలాసార్లు వేదనకు గురిఅయ్యేది మా తాతగారిని అడిగేవాడిని మనం చెప్తున్న పంచాంగాలు నిజమైనవా? కాదా? అని ప్రశ్నించగా అరె, మనం ఇతరుల ప్రశ్నలకు జవాబులు చెప్పేవారిగా ఉండాలి గాని మనలను మనం ప్రశ్నించుకోరాదు అని సంజాయిషి చెప్పేవాడు. ఈ విధంగా బాల్యం, యవ్వనం గడిచిపోయింది. కొంత కాలము మాకు ఆదాయంలేని రోజుల్లో విగ్రహాల వైపు చూచి మాట్లాడాను, మీకు శ్రద్ధగా పూజలు చేస్తున్నాము కదా, నాలో చెలరేగిన ప్రశ్నలకు జవాబులు చెప్పరా? విగ్రహాలు మాట్లాడేవి కాదు. మేమంతా భక్తితో చాలా కాలంగా పూజిస్తున్నాము కద, వారెవరు మనతో మాట్లాడరా అని ప్రశ్నించాను. వారు దేవతలు మాట్లాడరు వారిని ఎందుకు పూజించాలి. అని అడిగాను.

మనకు జీవనోపాధిని కల్గిస్తున్నాయి వాటికి పూజ చేయాలి అన్నారు. వాటి వలన బ్రతుకుతున్నామని జవాబిచ్చారు. నాలో చాలా ప్రశ్నలుండుట గమనించి నీవు నవగ్రహాల చుట్టు తిరుగుట మంచి రోజు ఆ విధంగా చేయి అనేవారు. నీ ఆలోచనలు సమసిపోతాయన్నాడు నేను మూడు సార్లు తిరిగే సరికి స్పృహ కోల్పోయాను. గ్రహాలు సృష్టిని బాగుచేయుటకే గాని మనిషిని బాగు చేయుటకని కాదని గ్రహించాను. విద్యనభ్యసించుట ద్వారా ఈ సత్యం తెలుసుకున్నాను. మా నాన్న తాతతో మాట్లాడి నాకు వివాహం చేయాలని తలంచారు. నాకు పిచ్చిపట్టిందని వివాహం చేసుకుంటే ప్రశ్నలు మానుకుంటానని ప్రయత్నాలు చేయసాగారు. అందరికి పంచాంగం తాతయ్య నాకు పంచాంగం రాయలేదు. పండితుడి దగ్గర మా తాత నాన్న సంప్రదించగా యజ్ఞము చేయమన్నారు. ఆ యజ్ఞం చేయగా పొగకు కళ్ళు బైర్లు కమ్మాయి. డబ్బు పోయింది కాని ఏమి ప్రయోజనం లభించలేదు. కొంత కాలానికి అమ్మాయి కావాలని కొందరిని సంప్రదించారు అపుడు ఒంగోలు దగ్గర చీమకుర్తిలో అమ్మాయి ఉందని తెలుసుకున్నారు. చంద్ర శేఖర్ గారి భార్య అరుణకు అక్కగా ఉన్న జయంతిని వివాహము చేసుకొనుటకు ప్రయత్నించాము. అమ్మ, నాన్న బాధపడుతున్నారు. నాకు వివాహం చేయాలనే తీవ్ర ఆలోచనలో చింతపడుట చూచి ఎవరినో ఒకరిని చేసుకుందామనుకున్నాను. అమ్మ నాన్నలకు ఇష్టమయితే నాకు అభ్యంతరం లేదని చెప్పాను. కాపురం చేసేది నీవు నీ ఇష్టం చెప్పు అన్నారు. సరే అన్నాను 2001 మే నెలలో జయంతితో వివాహం జరిగింది. వారు కూడ యాజకులు అర్చనలు, పూజలు, యాగాలు చేసేవారని తెలిపారు. వివాహం జరిగింది.



మరుసటిరోజు అత్తగారితో వెళ్ళాము, జయంతి తోబుట్టువులు చదువుకొనుటకు కాలేజి వెళ్ళేవారు. మామగారు పూజారిగా గుడికి వెళ్ళారు, మా అత్తగారు జివనోపాధి కొరకు మిషిన్ కుట్టేవారు. ఒంటరిగా ఉన్న నేను ఏదైనా చదవాలని పుస్తకాలు చూడగా అందులో బైబిలు కనిపించింది. గతంలో ఒక వ్యక్తి నన్ను సమీపించి చెప్పినదేమనగా పైన ఒకే దేవుడున్నాడు మాట్లాడే దేవుడు, మనుషుల కొరకు ఈ లోకానికి వచ్చాడు, అని సువార్త చేసాడు. అద్భుతాలు చేయగలడు, చనిపోయి తిరిగి లేచాడు సజీవంగా ఉన్నాడు మాట్లాడగలడని వివరంగా యేసు గురించి తెలిపాడు. నేను మతం కులం గర్వం ఉన్నవాడిని కాబట్టి అతనిని నెట్టివేసాను. క్రైస్తవుల మీటింగులలో ఇలాంటి మాటలు వినిపించేవని తలంచాను.

## బైబిలుతో పరిచయం:

బైబిలు వాడేది అంటరానివారు కదా అని తలస్తునే బైబిలు తీసాను, కొత్త నిబంధనలో మత్తయి 1వ అధ్యాయం కనిపించింది. ఏదో వంశావళి కనిపించగా వీనికోసం బైబిలు మోసుకొని చర్చిలో బోధలు వినే వెఱ్ఱివారిగా ఉన్నారా? మనమైతే దేవాలయం దర్శించినపుడు పూలు పండ్లు, ఫలహారాలు వెళ్తాము కదా అని తలంచాను. నాలో ఏదో ఆత్మ నన్ను వెంబడిస్తుందని నమ్మాను. మత్తయి 1:22 నుండి క్రీస్తు ఈ లోకానికి పాపులను రక్షించడానికి వచ్చాడని అర్థమయింది. పూజల వల్ల దురాత్మలకు లోబడినందున క్రీస్తుకు లోబడే అవకాశం రాలేదు. ఒకరోజు దైవ సేవకుడు మా అత్తగారింటికి వచ్చి కుటుంబంతో కలిసి పాటలు పాడి ఆరాధించి బైబిలులో మాటలు ధ్యానం చేయుట చూచాను. ఉదయం పూజారి పని చేస్తూ రాత్రి క్రీస్తును ఆరాధించుట చూశాను. కోపంతో వారిని ప్రశ్నించాను. మా అత్తగారికి వైద్యం వికటించి 6 నెలల నుండి మంచం మీద నుండి లేవలేని స్థితిలో ఒక క్రైస్తవ నర్సు క్రీస్తును నమ్ముకో అమ్మా నీవు బాగుపడతావని చెప్పి బైబిలు ఇచ్చిందట ఆమె ముందుగా వ్యతిరేకించినను అందరు దేవతలను పూజించి విఫలమయి చివరకు క్రీస్తును నమ్మి చూస్తానని ప్రార్థించి అద్భుతంగా స్వస్థత పొందిందట. అందుకే క్రీస్తును వెంబడిస్తున్నామని తెలిపింది. నేను ఆ సేవకుని బట్టలు లాగాను, బైబిలు చింపాను, ఆయనను అవమానించాను. ఆయన నమ్మిన క్రీస్తు ప్రభువు సజీవుడు శక్తి గలవాడు మాట్లాడే దేవుడు మీరు కూడ నమ్మి చూడండి, నా మాట తప్పయితే మీరే శిక్ష వేసినా భరిస్తానని సవాలు విసిరాడు. యేసు ప్రభువు ఒక్కడే దేవుడని నొక్కి వక్కానించి చెప్పాడు. నేను గతంలో ఎన్నో పూజలు, యాగాలు చేసాను. అయినా ఏ దేవుడు నాతో మాట్లాడలేదని తలంచాను.

నా భార్య వారి తల్లి, చెల్లి గుంటూరు మీటింగులకు వెళ్ళాలనుకున్నారు. మేము వివాహనికి వెళ్తున్నామని అబద్ధం చెప్పారు.

నేను మా ఊరు వెళ్ళాను. నా భార్య తమ్ముడు వాళ్ళు మత ప్రచార సభలకు వెళ్ళారని చెప్పాడు. ఈ మత ప్రచారం చేసేవారిని అరికట్టాలని తలంచాను. వారి అంతు చూడాలని గుంటూరు వెళ్ళాను. అపుడే సభ ముగిస్తున్నారు. సమయం 9 గంటలు వారు చెప్పిన మాటలేవనగా పాపము వలన వచ్చు జీతము మరణం క్రీస్తును నమ్మితే మరణం నుండి తప్పించగలరని చెప్పారు. పాపం వలన మరణం వస్తే ఎన్నో పాపాలు చేసాను అది మానవుని సహజతత్వం కదా అబద్ధాలు చెప్పాను ఆడపిల్లను, విసిగించాను, సిగరేట్లు కాల్చాను, సినిమాలు చూసాను. ఎంత కాలము పాపములో జీవిస్తావని మనసాక్షి గద్దించసాగింది. ఇదే అనుకూల సమయం, ఇదే రక్షణ దినం దేవుడు ఆహ్వానిస్తున్నాడు ప్రయాసపడి భారము మోయుచున్న సమస్త జనులారా నా యొద్దకు రండి నేను మీకు విశ్రాంతి నిస్తాను అనే మాటలు నన్ను తాకాయి. నాలో పశ్చాత్తాపంతో ఏడ్చి ప్రార్థన చేసాను. నశించిన నన్ను వెదకి రక్షించడానికి వచ్చాడని మాట్లాడారు. డబ్బు కొరకు గడ్డి తిన్నవాడిని, మోసాలు చేసినవాడిని, నన్ను ప్రేమిస్తున్నావా? అని ఏడ్చాను. తన బిడ్డగా చేర్చుకోమని ప్రార్థించాను. మూడు రోజులు ఆ సభలలో పాల్గొన్నాను. వాక్యం ద్వారా నా పాపాలు జ్ఞాపకం చేసారు. నా తప్పులు మొత్తం దేవుని ముందు ఒప్పుకున్నాను. వాటిని సరిదిద్దుకున్నాను. నమ్మి బాప్తిస్మం పొందినవాడు రక్షించబడును. వాక్యం ఆధారంగా బాప్తిస్మముకు సిద్ధపడ్డాను. అయితే నా జీవనోపాధి పూజారి పని ఎట్లు ఏమి చేయాలని ఆలోచించాను. అబ్రహామును ఉన్నపాటున పిలిచి పోషించాను కదా నిన్ను పోషించలేనా అని లేఖనాల ద్వారా మాట్లాడారు. బాప్తిస్మం తీసుకున్నాను.

**బాప్తిస్మ అనుభవం :** నేను నా పిలక జంధ్యముతో నీటి దగ్గరకు వచ్చినపుడు అందరు ఆశ్చర్యంగా చూసారు. జగమెరిగిన జంధ్యమేలా అని వెంటనే జంధ్యము పిలకను కత్తిరించాను. లోక రక్షకుడు నన్నుప్రేమతో క్షమించాడు. ఇవన్నీ వద్దు అనుకొని తీసేసాను. అందరు చాలా ప్రశంసించి ఆనందించారు. అందరు నా కొరకు భారంతో ప్రార్థించారు. బాప్తిస్మ అనుభవాన్ని పొందాను. అప్పటికే నా భార్య బాప్తిస్మం పొంది వాక్యంలో ఎదుగుతుంది. ఆమె ఆ రోజుల్లో గర్భవతిగా ఉంది. నేను ఇంటికి వెళ్ళిన తరువాత నాకు ఈ జీతం వద్దు అర్చకునిగా ఉండను అని రాజీనామా చేసాను. తరువాత నా విశ్వాసాన్ని అభివృద్ధి చేసుకొనుటకు ఆరంభించాను. నేను



ఆత్మలో వర్థిల్లుటకు ఇష్టపడని సాతాను దేవుని వైపు తిరగకుండా శోధించినా ప్రార్థన ద్వారా ఆత్మీయంగా ఎదుగుతూ శోధనను ఎదురించి సాగిపోగలిగాను. నేను మా ఊరు తిరిగి వచ్చేసరికి మా ఊరివాళ్ళు మా నాన్నను రెచ్చగొట్టారు. ఏదైనా నాకు సత్యం జీవం, మార్గం తెలిసింది. దేవుని జీవం అంటే ఏమిటో తెలిసింది. అందరూ బెదిరించారు. నీకు శ్రమలు వస్తాయన్నారు. కొంత కాలం వరకు చాటుగానే దేవునిలో బలపడుతూ వచ్చాను. మా నాన్నగారు ప్రజలను ఒప్పించలేక నాకు చెప్పలేక చాలా మదన పడేవారు. నా భార్య వారి తల్లిదండ్రుల ఇంటికి వెళ్ళాము. నా భార్యను అందరూ వేధించారు. చాకలమ్మాయి కూడా విమర్శించింది. పూలు లేవు, మెట్టెలు లేవు, నుదిటిపై బొట్టు లేదు అని అన్నది. ఇది అందరికి ఆక్షేపణ కల్గించే విషయం. పుట్టిన బిడ్డను ఎత్తుకోలేదు. చాకలమ్మాయి మాట అన్నదని చాలా బాధపడ్డాము. రకరకాల మాటలతో సూటి పోటిగా మాట్లాడి బాధించారు. ప్రభువా నిన్ను నమ్మితే ఇన్ని శ్రమలు ఉంటాయా అని ప్రభువును అడిగాను. దైవసేవకులను అడిగితే నీ భార్యతో కలిసి ప్రార్థించండి ప్రభువు స్వరం ద్వారా కాని వాక్యం ద్వారా మాట్లాడగలరని ధైర్యం చెప్పారు. కట్టు బట్టలతో బయటకు వచ్చాము, అమ్మ కన్నీరు, బాబు ఏడుపు, నాన్న కఠినత్వం బాధించింది. ఆ తరువాత చిన్న కుటుంబం కర్నూలు చేరాము. మా స్వకీయులంతా కేసు పెట్టి వెదుకుటకారంభించారు. అక్కడ నుండి మాకు బాప్తిస్మమిచ్చిన దైవసేవకుల సంఘం చేరాము. వారు సేవలో ఇట్టి శ్రమలు తప్పవన్నారు. నేను కూడ పని చేసి సేవకులకు సహాయం చేయాలని పనిలో చేరితే కలిసి రాలేదు. ప్రభువు వాక్యం ద్వారా మాట్లాడి ఆదరించి ధైర్యపరిచారు. నేను మిమ్ములను ఏర్పరచుకొని నియమించితిని. యోహాను 15:16

మీకే చాలా సమస్యలు ఉన్నాయి? నేనెట్లు సంపూర్ణ సేవలో లీనం కాగలను అని తెలిపారు. ప్రభువు మాటకు లోబడాలి అని హెచ్చరించగా మా కుటుంబం బాపట్ల చేరాము.

నా కుమారులారా, తనకు పరిచారకులైయుండి ధూపము వేయుచుండుటకును, తన సన్నిధిని నిలుచుటకును, తనకు పరిచర్య చేయుటకును యెహోవా మిమ్మును ఏర్పరచుకొనెను గనుక మీరు అశ్రద్ధచేయకుడి. 2దిన 15:16

బాపట్ల చర్చి సమీపంలో పాడు బడిన ఇల్లు కనిపించింది. బాబు పాపతో నలుగురము వచ్చాము. సేవ అనగా ప్రసంగించుట అని తలంచాను గాని సేవ అనగా శ్రమలు అని తెలియదు. ఇక్కడ ఆకలి, వ్యాధులు, బాధలలో దేవుని పాదాలు

పట్టుకొని ఎలా ప్రార్థించాలో నేర్పించారు. నాకు శ్రమల కొలిమిలో ఎన్నో అనుభవాలు నేర్పారు. 6 నెలల తరువాత ఒకమ్మాయి రక్షణ పొందింది ఆమె మరి కొందరిని తెచ్చింది. సంఘం వృద్ధి చెందింది. ప్రసంగం బాగా చేస్తున్నాననే గర్వం వచ్చింది. గర్వం వల్ల పతనం ఆరంభమయింది. 15 మంది సంఘస్తులు సంఘం వదిలి వెళ్ళారు. వెంటనే నా బలహీనతను సరి చేసుకున్నాను. ప్రభువు మరలా మాట్లాడారు.

అప్పుడతడు నాతో ఇట్లనెను జెరుబ్బాబెలునకు ప్రత్యక్షమగు యెహోవా వాక్కు శక్తిచేతనైనను బలముచేతనైనను కాక నా ఆత్మచేతనే ఇది జరుగునని సైన్యములకు అధిపతియగు యెహోవా సెలవిచ్చెను.

గొప్ప పర్వ తమా, జెరుబ్బాబెలును అడ్డగించుటకు నీవు ఏమాత్రపు దానవు? నీవు చదునుభూమి వగుదువు, కృప కలుగునుగాక కృప కలుగునుగాక అని జనులు కేకలువేయగా అతడు పైరాయి తీసికొని పెట్టించును. జెకర్యా 4:7

ఈ వాక్యం ద్వారా దేవుడు మాట్లాడారు. ఎంతో మందిని మార్చావు నీ తల్లిదండ్రులను మార్చినావా? అనే ప్రశ్న వచ్చింది. మార్చాలనే భారం కల్గింది. అనుకోని రీతిగా మా నాన్న క్యాన్సరుతో బాధపడుతూ నా దగ్గరికి వచ్చాడు మా పరిచర్య సాక్ష్యాలను స్వయంగా చూచారు. మా తండ్రి హృదయం కరిగింది. క్రీస్తే నిజమైన దేవుడని గ్రహించాడు. దేవుని నమ్మాడు, తమ్ముడు కూడ నమ్మాడు. 3 సంవత్సరాల తరువాత మమ్ములను వెలివేసిన సభ్యులను మా దగ్గరకు పిలిపించి సాక్ష్యం చెప్పి ఆశ్చర్యపరిచారు. మా అత్తగారి కుటుంబానికి ఆశీర్వాదకరంగా నిలబెట్టారు. నా భార్య చెల్లెలు వివాహం విశ్వాసితో జరగాలని అందరం ప్రార్థించాము. బ్రాహ్మణ వంశం నుండి వచ్చినవారు సుధాకర్ బాబుగారు చంద్రశేఖర్ విశ్వాసులుగా ఉండగా వేణు గోపాల్ రెడ్డి గారి సదీకారంతో చంద్ర శేఖర్ అరుణల వివాహం ఘనంగా జరిగింది. వారు ఖండన్‌లో స్థిరపడుట గొప్ప ఆశీర్వాదంగా భావిస్తున్నాము.

మా బాబు, పాప దేవుని భక్తిలో పెరిగారు. 7వ తరగతిలో బాబు క్రీస్తుని రక్షకునిగా స్వీకరించి వయసుతో పని లేదని బాప్తిస్మం తీసుకున్నాడు. పాప అన్నను అనుసరించింది. యెహోషువ వలె నేను నా ఇంటివారు యెహోవాను సేవిస్తున్నాము. మా సేవలో నమ్మకంగా సాగిపోతున్నాము, మా సేవ భారంతో ముందుకు సాగునట్లు మా పరిచర్య కొరకు ప్రార్థించండి. ప్రతి చోట సాక్షిగా ఆత్మాభిషేకముతో ప్రభువు నడిపిస్తున్నారు. ఆయనకే స్తుతి మహిమ కలుగును గాక. ఆమెన్.



# 27. అద్భుతమైన రక్షణ ఆశ్చర్యకరమైన స్వస్థత క్రీస్తు నాకిచ్చారు, ఆయన ఇచ్చిన తలాంతుల ద్వారా సేవించుచు స్తుతులు చెల్లిస్తున్నాను.

**శ్రీమతి శారా సుచిత కొడాలి, హైదరాబాద్**

**నిశ్చయముగా అతడు మన రోగములను భరించెను. యెషయా 53:4**

**పరిచయం:**



యేసుప్రభువు మధుర నామములో మీకందరికి శుభములు నా పేరు సుచిత కొడాలి, నేను హైదరాబాదులో నివసిస్తున్నాను. నా సాక్ష్యమును పంచుకొనుటకు యేసు క్రీస్తు ప్రభువు నాకిచ్చిన ఈ మంచి అవకాశమును బట్టి ప్రభువుకు నిండు మనస్సుతో కృతజ్ఞతలు చెల్లిస్తున్నాను. నేను నామకార్థ క్రైస్తవురాలిగా కొంత కాలము జీవించాను. నాన్న కోటేశ్వర రావు గారు డాక్టరు వృత్తి చేసేవారు అమ్మ హెలెన్ గారు బి.ఇ.డి. టీచరుగా పని చేసేవారు. అమ్మ అకాల మరణం నన్ను బాధించినను నన్ను రక్షించిన క్రీస్తు అమ్మగా ఆదరించారు, నేటికి తోడుగా ఉండి నడిపిస్తున్నారు. నాకిద్దరు సోదరులున్నారు ఒకరు ఇంజనీరుగా అమెరికాలో స్థిరపడ్డారు. ఒక తమ్ముడు డాక్టరుగా నుండి నన్ను నాన్న గారి ప్రేమతో పరామర్శిస్తూ ప్రేమ చూపగలుగుతున్నాడు. నేను ఇంగ్లీషులో యం.ఎ. పూర్తి చేసి డిగ్రీ కాలేజిలో ఇంగ్లీషు లెక్చరరుగా పని చేస్తున్నాను. ఉద్యోగం చేస్తూ దేవుని సేవకు ప్రాధాన్యతనిస్తున్నాను. తెలుగు అనువాదం చేయడానికి దేవుడు వాడుకుంటున్నందుకు దేవునికి వందనాలు చెల్లిస్తున్నాను.

నా జీవితంలో జరిగిన అనుభవాలు సాక్ష్యముగా వివరించాలని ఆశిస్తున్నాను. నా వివాహము 18వ యేట జరిగిపోయింది. 20వ సంవత్సరము వచ్చేసరికి ఇద్దరు సంతానము ప్రభువు దీవెన ద్వారా కలిగారు. 21వ యేట పేరు తెలియని భయంకర వ్యాధిని ఎదుర్కొన్నాను. దాని పేరు కూడా నాకు తెలియదు ఇప్పటికీ ఆ పేరు చెప్పగలనో లేదో తెలియదు, అది ఒక డిసార్డర్ అని తెలుసు, హఠాత్తుగా నా బరువును కోల్పోయే దానిని. భయంకర పరిస్థితులలో మరణపు అంచుల వరకు వెళ్ళాను. డాక్టర్లు పరీక్షలు చేసి 3 నెలల కంటే ఎక్కువ కాలం బ్రతకడం కష్టమన్నారు.

నా తమ్ముడు రాజకుమార్ నన్ను ఢిల్లిలో ఉన్న ప్రముఖ ఆల్ ఇండియా మెడికల్ రిసెర్చి ఆసుపత్రికి తీసుకెళ్ళాడు, ఎన్నో రకాల పరీక్షలు చేసారు, నా వ్యాధికి కారణాలను కనుక్కొన్నారు. దానికి నివారణ పద్దతులు వివరించలేకపోయారు. నాకు డి.యస్.ఎలో సమస్య ఉందని తెలిపారు. ఆ వ్యాధిని పరిశోధించడానికి నన్ను ఎక్స్‌పరిమెంట్‌గా ఉంచారు. నాతో పాటు 7 మంది రోగులు అదే సమస్యతో బాధపడుతున్నారు. అక్కడే ఉన్నారు. ఆ ఏడుగురు నా కళ్ళముందే మరణించుట చూచాను. నాకు ఫిజియోథెరపి ఇచ్చారు. అది కాస్త పని చేసింది నేటికి సజీవంగా ఉన్నానంటే అది దేవుని మహా కృప అద్భుతమైన స్వస్థత దేవుడు దయచేసాడు. నాకు వచ్చిన రోగానికి ఎట్టి చికిత్స లేదు, నేను బాగవడం డాక్టర్లు చూచి ఆశ్చర్య పడ్డారు.

ఎన్నో మిలియన్ల జనాభాలో ఒకరికి సంభవించగల వింత రోగము అని డాక్టర్లు తెలిపారు. నాకిచ్చిన చికిత్స భయంకరమైనదని తెలిపాను. ఆ చికిత్స సమయంలో ఎవరిని కలువకూడదు, ఎవరితో మాట్లాడకూడదు ప్రత్యేకంగా ఉండాలి, నా పిల్లలు చిన్న వయసులో ఉన్నారు నేను మరణం అంచుల దాక వెళ్ళి వచ్చాను. నాకు రోగం ఉన్న సమయంలో అమ్మగారు, అమ్మమ్మ గారు బైబిలు తెచ్చి నా గుండెపై ఉంచి ప్రార్ధన చేసారు ఆ బరువును స్పర్శను నేను అనుభవించాను. తిరిగి నేను స్పృహలోకి రాగలిగాను. కొన్నినిమిషాలు మరణం చూచిన అనుభవం పొందాను. నేను ఆసుపత్రిలో పడక మీద ఉండగా మొదటి సారి నన్ను దర్శించారు, నేను క్రైస్తవ కుటుంబంలోనే పుట్టి పెరిగాను మా నాన్న గారు క్రైస్తవేతరుడైనందున మంచి విశ్వాసంలో ఎదుగలేదు. బయోప్సీ పరీక్షల కొరకు తొడ భాగంలో 2 అంగుళాలు చర్మం కోసి పరీక్ష చేసారు. ఆ సమయంలో మత్తు మందు ఎక్కువగా ఇవ్వలేదు. నాకు భయం కల్గి అమ్మ నమ్మిన క్రీస్తు నామంలో ప్రార్ధించాలనుకున్నాను. యేసయ్య అని కూడ అడగలేదు అమ్మ సేవించే దేవుడా మీరు నాతో ఉండండి అని ప్రార్ధించాను. ఆపరేషన్ చేసిన డాక్టరు మా తమ్ముడికి మంచి స్నేహితుడు నాకు చాలా నొప్పి కలుగుతుందన్న భయంతో దేవునికి సహాయం చేయమని ప్రార్ధించాను. ఆ క్షణంలో యేసు క్రీస్తు వెలుగైయున్నారు గనుక ఆయన వెలుగు తేజస్సును చూచాను. ఆపరేషన్ చేయడానికి తొడ దగ్గర కండరం తీయుటకు 2 గంటలు పట్టింది. నేను ఆ సమయంలో గొప్ప వెలుగును చూచాను. నాకు నొప్పి ఎలా ఉంటుందో తెలియలేదు. ఆ రోజు మొదలు నేటి వరకు నేను వాడిన వాడవల్సిన మందులు చాలా ఉన్నాయి. భయంకర స్థితిని అనుభవించి నప్పటికీ ఆ స్థితిలో నా స్వరాన్ని కోల్పోయాను, లెక్చరరుగా నా ఉద్యోగం కొనసాగించుట



మాట్లాడుట చాలా కష్టం అన్నారు. గొంతుతో ఎక్కువగా పని లేని ఉద్యోగం చూసుకోవాలని హెచ్చరించారు. నేను గత పాతిక సంవత్సరాలుగా లెక్చరరుగా విద్య నందించే భాగ్యమిచ్చారు. అక్కడ యవ్వనస్థుల మధ్య పని చేయగలుగు తున్నాను. పాటలు కంపోస్ చేసి మంచి భావాలతో వ్రాయు తలాంతులను ప్రభువు ఇచ్చారు. స్వరం లేని వేళలో స్వరమెత్తి పాడగలిగే ధన్యతనిచ్చారు.

దేవుడు నా పట్ల చేసిన మేలులను వివరించాలంటే సమయం చాలదు ఈ చిన్న స్వీయ సాక్ష్యం పంచుకొనుటకు ప్రముఖ ఉద్దేశ్యం ఏమనగా నా జీవితంలో భయంకరమైన వ్యాధి నుండి స్వస్థపరచి పునర్జన్మ నిచ్చి తన మహిమార్థం సాక్షిగా జీవించుటకు నిలబెట్టుకున్న దేవునికి స్తుతులు అర్పిస్తున్నాను. నాకు అనారోగ్యం కొన్ని సంవత్సరాల ముందు వస్తే వివాహం జరిగేది కాదేమో, పిల్లలు కలిగేవారు కాదేమోఈ అనుభవం దేవుని ప్రత్యేక బహుమానంగా భావిస్తున్నాను. నాకు మంచి బిడ్డలను భర్తను అందమైన కుటుంబ జీవితం, ఆదరించే భర్త, తోబుట్టువులు బంధువులను ప్రభువిచ్చారు. మంచి సహవాసంలో స్నేహితులను నాకిచ్చారు. వారి ద్వారా ఆప్యాయత, ఆదరణ పొందుకునే ధన్యతనిచ్చారు. మిగిలిన జీవితం దేవుని కొరకు వాడబడాలని నా ఆకాంక్ష.

నా జీవితంలో గాఢాంధకారంలో సంచరించిననూ ఏ అపాయమునకు భయపడక ధైర్యముగా ముందుకు సాగుటకు దర్శనమిచ్చిన దేవుని కాంతిలో సాగిపోతున్నాను. మనిషికి డబ్బు, ఆస్తి, పరపతి, హొూదా, వేడుకలు ఇవన్నిటికి మించినది ఒకరికొకరు సహాయం చేయగలిగినది విజ్ఞాపన ప్రార్ధనయే నా కొరకు సేవ కొరకు ప్రార్ధన చేయండి. ఇవన్ని ఇచ్చి ధైర్యం ఇచ్చి మనిషికి ఇచ్చే మానసిక ధైర్యం ఓదార్పు, ప్రేమ గొప్పది. అది విశ్వాసుల నుండి లభ్యం కాగలదు,

వికసించే పుష్పం తనలాగ అందంగా ఉండమని నేర్పగలదు.

రాలిపోతున్న ఆకు జీవితం శాశ్వతం కాదని నేర్పగలదు.

మెరిసే మెరుపు చెప్తుంది తనలాగ ఒక క్షణమైనా గొప్పగా ఉండమని నేర్పగలదు

నాకు దర్శనమిచ్చిన వెలుగు జీవమిచ్చింది. అందరిని దీవించును గాక. ఆమెన్.

# 28. క్రీస్తు సర్వశక్తిమంతుడని నా తల్లి ద్వారా తెలుసుకొని మంచి భక్తుల సహవాసంలో క్రీస్తును రుచి చూచి తెలుసుకొని దేవుని దీవెన పొందాను.

**శ్రీ రామిరెడ్డి గారు, హైదరాబాదు, ఫోన్ : 8639132501**

**మీరు వెరవకుడి భయపడకుడి పూర్వకాలమునుండి నేను నీకు ఆ సంగతి వినిపించి తెలియజేయలేదా? మీరే నాకు సాక్షులు, నేను తప్ప వేరొక దేవు డున్నాడా? నేను తప్ప ఆశ్రయ దుర్గమేదియు లేదు, ఉన్నట్టు నే నెరుగను.**

**యెషయా 44:8**

**పరిచయం:**



ప్రభువునందు మీకు శుభములు ప్రభువు నన్ను రక్షించిన నాటి నుండి నేటి వరకు ఆశ్చర్య కార్యాలు అద్భుతములు చేసిన క్రీస్తు ప్రేమను సాక్ష్యముగా వివరించుటకు ఆశిస్తున్నాను. గతంలో సాంప్రదాయ హిందూ కుటుంబంలో జన్మించాను. నా బాల్యం కృష్ణా జిల్లాలో తిరువూరు దగ్గర కోకిలము పాడు అనే గ్రామంలో గడిపాను. తాతగారు తండ్రి చాలా ఎకరాలు పొలముకు ఆసాములుగా మోతుబరులుగా గౌరవంతో సంపదతో జీవించారు. విగ్రహారాధన చేసేవారం. మా అమ్మకు ఎవరో క్రీస్తు గురించి సజీవుడు సర్వశక్తిమంతుడు స్వస్థపరచువాడు, ప్రేమించువాడు, మార్గం, సత్యం, జీవమైయున్న దేవుడు అని వివరించారు. నమ్మితే అద్భుతాలు చూస్తావని తెలిపారు. అమ్మకు దేవుని గూర్చి సువార్త తెల్పిన ఆంటీ మాటలను బట్టి క్రీస్తుపై నమ్మకం కల్గి విగ్రహాలన్ని తీసివేసి క్రీస్తును వెంబడించుట కారంభించింది. గతంలో క్రీస్తు గురించి గానీ క్రీస్తు అనుచరుల గురించి నాకు మా కుటుంబీకులకు తెలియదు. చర్చి ఆరాధనల గురించి అవగాహన లేదు. మా తల్లి చర్చికి వెళ్ళి క్రీస్తును ఆరాధించేది. నాకు క్రీస్తును నమ్ముకోమని చెప్పగా నేను లక్ష్యపెట్టేవాడిని కాదు. 1992వ సంవత్సరంలో 10వ తరగతి పూర్తి చేసుకొని డిప్లొమా 1995 లో ఐ.టి.ఐ కోర్సు పూర్తి చేసి హైదరాబాదు చేరాను దేవునికి వ్యతిరేకంగా వాదించేవాడిని. ఆ దేవునికి ప్రార్థన చేయి నీకు కావాల్సినది



ఇస్తాడని చెప్పేది. నేను పట్టించుకోకుండా నా స్వంత ప్రయత్నం ద్వారా వ్యాపారం చేసాను. అమ్మ సలహా పాటించలేదు, కొందరు స్నేహితులతో ప్రారంభించిన వ్యాపారము నలుగురు మానుకున్నారు. ఒక్కడినే అతి కష్టం మీద వ్యాపారం కొనసాగించాను. అది 2000 డిసెంబరులో ఒక సహోదరి ద్వారా సంఘానికి నడిపించబడ్డాను, సంఘం పేరు అబండెంట్ లైఫ్ చర్చి పాస్టరు సిన్హగారు వాక్య బోధ ద్వారా నాలో పశ్చాత్తాపం కలుగుట క్రీస్తు ప్రేమను గ్రహించాను. కొంచెం జీవితాన్ని మార్చుకోగలిగాను. చెడు అలవాట్లు మానుకోలేదు. అదివారాలు చర్చికి వెళ్తూ మంచి వ్యక్తిగా మలచుకోగలిగాను కానీ సిగరెట్టు చాటున తాగుట మానలేదు, స్నేహితుల దగ్గర జాగ్రత్త పడేవాడిని, బాత్‌రూమ్‌లో తలుపు వేసుకొని తాగేవాడిని ఎవరు గమనించడం లేదని ప్రజలను మోసం చేస్తూ వేషధారణ కొనసాగించాను. వాక్యం ద్వారా దేవుడు కన్నులు తెరిచాడు. నిట్టూర్పులు విని అంతరంగం శోధించాడు, దేవునికి మరుగైనది లేదనే ఆలోచన కలిగింది. వెంటనే వ్యసనాన్ని విసర్జించాను. ఆ తరువాత అతి శ్రద్ధతో ఆదివారాలు వాక్యం వింటూ అర్థం కాకపోయినా వెళ్ళేవాడిని. దైవజనుడు ఏ విధంగా వాక్యం చదవాలో అర్థం చేసుకోవాలో వివరించాడు. ప్రభువు ఆత్మ ద్వారా వాక్యం నేర్చుకోగలిగాను.

**దేవుని సేవకుని అనుసరించి ఆత్మీయంగా బలపడుట :**

2002లో చర్చికి వచ్చే సహోదరుడు భాస్కర్ గారి ద్వారా పరిశుద్ధాత్మను పొందుకున్నాను. నాపై చేతులుంచి ప్రార్థించగా పరిశుద్ధాత్మ బలంగా తాకింది. అగ్ని బాప్తిస్మ అనుభవంలో అన్యభాషలు మాట్లాడే కృపనిచ్చారు. ఆత్మలో పాడుతూ పరమానందభరితుడనయ్యాను. ఈ అనుభవమును బట్టి పాస్టరు సిన్హగారు నీటి బాప్తిస్మం కొరకు సమ్మతించారు. నా జీవితంలో గణనీయమైన మార్పు కలిగింది. మా తల్లి క్రీస్తును నమ్ముట వలన నేను రక్షణ పొందాను. మా వంశీయులలో చిన్న వయసులో గొప్ప దైవ సేవకుల సహవాసం నడిపింపు వల్ల గొప్ప విశ్వాసిగా స్థిరపడ్డాను. పాస్టరు సిన్హగారి ద్వారా 2002 ఎప్రిల్ 12 వ తేదిన నీటి బాప్తిస్మం తీసుకున్నాను. 2002 నుండి 2004 వరకు నాకు ఉద్యోగం లేదు, నాకొరకు ప్రభువు దాచిన మంచి అవకాశం గ్రహించి స్తుతించాను. ఎక్కువ సమయం వాక్య పరిచర్య, ప్రార్థన, సహవాసము, సంఘ పరిచర్య, వ్యక్తిగత సాక్ష్యం వంటి అనుభవాలు తెలుసుకొని పాస్టరుగారితో సన్నిహితంగా జీవిస్తూ ఆత్మీయ పాఠాలు నేర్చుకొని గొప్ప శిష్యునిగా తర్ఫీదు పొందాను. దేవుడుఆయన కృపలో బలపర్చారు. నా ఆర్థిక స్థితి పట్ల శ్రద్ధ

వహించిన నా రక్షకుడు 2004లో ఒక కెమికల్ ఫీల్డ్ ఉద్యోగం చేయడానికి ద్వారాలు తెరిచారు. దేవుడు నాకిచ్చిన తలాంతులు మార్కెటింగులో గ్రహించి దానిని అత్యున్నత ప్రగతి సాధించుటకు పునాదిగా ఆ చిన్న ఉద్యోగాన్ని ప్రభువే ప్రార్థన ద్వారా ఆయన సంపూర్ణ చిత్తం తెలియచేసారు. కేవలం 6000 రూపాయల జీతంతో నేను ఆ సంస్థలో చేరాను, నేడు అదే సంస్థ అంతర్జాతీయంగా మార్కెటింగు డైరెక్టరుగా 10శాతం షేరు వాటా పొంది మంచి జీతంలో స్థిరపరిచారు. దానితో పాటు ఇతర కంపనీలతో బిజినెస్ ను విస్తరించారు. గతంలో 2004 సంవత్సరంలో పాస్టరు గారితో గడిపిన రోజుల్లో భాస్కరు గారు డివైన్ డిస్ని సంఘం స్థాపించి నడిపించ సాగారు, 2009 నుండి నేను ఆ సంఘానికి నడిపించబడ్డాను. భాస్కరుగారు హిందువుగా ఉండి ఉద్యోగం చేస్తున్ననూ ప్రభువు పిలుపు బలవంతం చేయగా క్రీస్తు పరిచర్య కొనసాగించారు. నమ్మకమైన విశ్వాసిగా ఆయన మాట, క్రియ మార్గ దర్శకంగా ఉండగా ఆయనను వెంబడించి ఆత్మీయ మేలులు పొందాను. 2006వ సంవత్సరం నాటికి నా స్వంత ఇల్లు సంపాదించుకునే సమర్థతను ఇచ్చారు. అప్పటికీ నాకు 29 సంవత్సరాల వయసు. నా తల్లిదండ్రులు వివాహం కొరకు పట్టుపట్టారు. క్రీస్తును ఎరిగిన వారితో వివాహం కావాలని ప్రార్థించేవాడిని. మా రెడ్డి కులంలో క్రీస్తును నమ్మినవారు లభించలేదు. నా తల్లిదండ్రులు సంపూర్ణ బాధ్యత ఇచ్చినందున ఒక మంచి కుటుంబంలో హిందూ అమ్మాయితో హిందూ వివాహం జరిగించారు. ఆ అమ్మాయిని చూడడానికి వెళ్ళినపుడు వారింట్లో క్రీస్తు పటాన్ని చూచాను, మా అక్క ద్వారా ఆమె క్రీస్తును ఎరిగిన వ్యక్తి అని తెలుసుకొని దేవుని స్తుతించాను.

ఆమెకు నా విశ్వాసం గురించి తెలియచేయగా ఆమె సమ్మతించింది. నేను బాప్తిస్మం తీసుకున్న రోజునే మా వివాహం 2006 ఏప్రిల్ 12న జరిగింది. నేను 2002 ఏప్రిల్ 12వ తేదిన బాప్తిస్మం తీసుకున్నాను.

నేను హిందు అమ్మాయిని వివాహం చేసుకొన్నందున విచారించే అవకాశం రాలేదు, నా ప్రార్థన అనుభవంతో ఏకీభవించింది. నా ఆలోచనను, నా ప్రార్థనను ప్రభువే దీవించారు. 2009లో ప్రభువు వాక్యం ద్వారా నాతో మాట్లాడారు. నా విశ్వాస జీవితం అంచెలంచెలుగా అభివృద్ధి చెందింది. నన్ను భాస్కర్ పాస్టరుగారితో కలిసి నిలబడి బలపడాలని ఆయన తెలియచేశారు. దైవజనుని గౌరవించుట, వెంబడించుట, అవసరాల్లో పాల్గొనుట సలహాలు పాటించుట, హెచ్చరికలకు లోబడుట విశ్వాస జీవితానికి విజయం, దీవెనను పొందు భాగ్యమిస్తుంది.



**నా ఆరోగ్యం క్షీణించి భయకర వ్యాధితో పోరాడుట, సాతాను శోధించుట :**

నా శరీరంలో ఏదో బాధ కల్గి వ్యాధికి గురైనట్లు అర్థమయింది. అది 2009వ సంవత్సరం నా అభివృద్ధి ఉద్యోగ రీత్యా మాత్రమే గాక నా ఆత్మీయ జీవితంలో ఉత్తమ వ్యక్తిగా మంచి మాదిరి జీవితం గమనించి నా తోబుట్టువులు మా తల్లిదండ్రులు దేవుని అంగీకరించుటకు సమ్మతించు సమయంలో నాకు వ్యాధి కల్గింది. నాకా వ్యాధి కలుగుటకు కారణం తెలియదు గానీ నా రక్తంలో లివర్‌కు సంబంధించిన అంటు వ్యాధి ఉన్నట్లు రక్త పరీక్షలలో తెలిసింది. ఆ వ్యాధి నివారణకు మందులు వాడాను ఆ రక్త దోషం వల్ల నరాలలో బలహీనత కంటి చూపు ద్వారా కుడి కన్ను పని చేయలేదు. ఏ ఆంటీ బాడీస్ డెవలప్ అవుతాయన్నారు. లివరు వ్యాధి ఫలితం కంటిని బాధించింది. పెద్ద డాక్టర్ల వైద్యం ఆశ్రయించాను. అపోలో డాక్టరు న్యూరాలజిస్టు రెండు చిన్న మాత్రలను ఇచ్చారు, వీటి వల్ల సైడ్ ఎఫెక్టు ఉంటుందని హెచ్చరించారు. డాక్టర్ల సలహాలు పాటించాలి, వారి సలహా మేరకు మందులు వాడాలని లేనిచో క్లిష్టపరిస్థితులు ఎదుర్కొనగలనని హెచ్చరించారు. యెహోషాపాతు దేవుడే దిక్కు అన్నాడు. హిజ్కియా కూడా వ్యాధి వచ్చినపుడు కన్నీళ్ళు విడుచుచూ ప్రార్థించాడు, ఆ విధంగా నేను నా భార్య కలిసి ఇంటి వద్ద కన్నీటితో ప్రార్థన చేసాము. అందరి ప్రార్థనలు విన్న ప్రభువు మా ప్రార్థనలనంగీకరించారు. సూటిగా స్పష్టంగా దేవుని వాక్యం ద్వారా మాట్లాడారు. మంచి ఆరోగ్యంతో కుటుంబంతో సుఖ జీవనమివ్వగలరని సూటిగా మాట్లాడారు.

**యెహోవాయందు భయభక్తులు కల్గి ఆయన త్రోవలలో నడుచువారందరు ధన్యులు, నేను దేవుని యందు భక్తి కలిగి యుండి ధన్యుడనయ్యాను.**

**నిశ్చయముగా నీవు నీ చేతుల కష్టార్జితము ననుభవించె దవు నీవు ధన్యుడవు నీకు మేలు కలుగును.**

**నీ లోగిట నీ భార్య ఫలించు ద్రాక్షావల్లివలె నుండును నీ భోజనపు బల్లచుట్టు నీ పిల్లలు ఒలీవ మొక్కలవలె నుందురు.**

నా భార్య నాతో అంటుకట్టబడి నాకు సహకరించింది. నా బిడ్డలు ఒలీవ మొక్కల వలె వర్ధిల్లారు.

**యెహోవాయందు భయభక్తులుగలవాడు ఈలాగు ఆశీర్వదింపబడును.**

**సీయోనులోనుండి యెహోవా నిన్ను ఆశీర్వదించును నీ జీవితకాలమంతయు యెరూషలేమునకు క్షేమము కలుగుట చూచెదవు**

**నీ పిల్లల పిల్లలను నీవు చూచెదవు. ఇశ్రాయేలుమీద సమాధానముండును గాక.** ఈ వాక్యాన్ని పూర్తిగా నమ్మాను. నాపిల్లల పిల్లలను చూస్తానన్న వాగ్దానమును బట్టి నాకు దీర్ఘాయువు ప్రభువిస్తారు. నా బిడ్డల బిడ్డలను చూడగలనన్న నిరీక్షణ కలిగింది.

కీర్తన 128:2 నాకు చిన్న ఉద్యోగం వచ్చి కొంచెం జీతం ఉన్ననూ దేవుని ఆశీర్వాదం లభించింది.

మా సంఘంలో సమాధానముందన్న వాగ్దానం నమ్మాను. ఈ వాక్యం నా జీవితంలో నెరవేరుట చూస్తున్నాను.

చివరకు నా ఆయుష్షు పెంచుచున్నాడని నమ్మి స్తుతించాను. క్రమంగా వైద్యం మొదలు పెట్టి మాత్రలు వేసుకుంటున్నాను. 2016 జనవరి నుండి నేటి వరకు మందులు వాడుతున్నాను. కొంతు సున్నాకు చేరింది. డాక్టర్లంతా ఆశ్చర్యపడ్డారు. దేవుడు చేసిన కార్యాలను బట్టి దేవుని స్తుతించాను.

2016 నుండి 2020 వరకు వైద్య రిపోర్టులన్ని దాచాను. నా బలహీనత సాతాను పని అని నమ్మాను. సాతాను చాలా సార్లు భయం కల్గించింది కానీ స్వస్థపరచు యెహోవాను నేనే అనే వాగ్దానం నమ్మాను. దేవుడు తప్ప మన సమస్యలు ఎవరు పరిష్కరించలేరని నమ్మాను. 2020 మే నెలలో సంపూర్ణ స్వస్థత పొందాను. దేవునిలో ఆనందిస్తున్నాను. దేవుడు మన పక్షమున ఉండగా మనకు విరోధి ఎవడు? నేను చేస్తున్న ఉద్యోగంలో అద్భుతంగా దీవించారు. గతంలో ఆదివారం ఆరాధనలో చందా వేయాలంటే నా దగ్గర ఏమి ఉండేది కాదు. నా సంపాదనలో పదో వంతుతో సహా కొన్ని లక్షల రూపాయలు దేవుని సేవకులకు మందిరాలకు వినియోగించే సమృద్ధిని ప్రభువిచ్చారు. నా ఆశీర్వాదాన్ని చూచి చాలామంది ఆశ్చర్యపడ్డారు. నేను మతం మార్చుకున్నానని నా స్నేహితులు విమర్శించేవారు. నా క్రీస్తు మతం కాదు సరైన మార్గం బోధించేవాడని వివరించేవాడిని. క్రీస్తు మార్గం, సత్యం జీవం అని తెలిపాను. నన్ను గూర్చి చులకనగా మాట్లాడే సమయంలో దేవుని ఆశ్రయించి ప్రార్థించగా **యెషయా 45:2**

**నేను నీకు ముందుగా పోవుచు మెట్టగానున్న స్థల ములను సరాళముచేసెదను.**



**ఇత్తడి తలుపులను పగులగొట్టెదను ఇనుపగడియలను విడగొట్టెదను. పేరుపెట్టి నిన్ను పిలిచిన ఇశ్రాయేలు దేవుడనైన యెహోవాను నేనే యని నీవు తెలిసికొనునట్లు అంధకారస్థలములలో ఉంచబడిన నిధులను రహస్యస్థలములలోని మరుగైన ధనమును నీకిచ్చెదను.**

**నా సేవకుడైన యాకోబు నిమిత్తము నేను ఏర్పరచుకొనిన ఇశ్రాయేలు నిమిత్తము నేను నీకు పేరుపెట్టి నిన్ను పిలిచితిని. నీవు నన్ను ఎరుగకుండినప్పటికిని నీకు బిరుదులిచ్చితిని.**

ఆ వాగ్దానం పొందిన తరువాత నేను ఎదుర్కొన్న సమస్య అయినా, కష్టమైనా, నిందయైన, విమర్శయైనను నన్ను బాధించేవి కాదు అని చాలా ఈజీగా తీసుకో గలిగాను, దేవుని వాగ్దానములు ఏవి నిరర్ధకము కావు, ప్రతి విషయానికి దేవునికి లోబడి నా జీవితాన్ని జాగ్రత్తగా కట్టుకుంటున్నాను.

యెహోషువ వలె **నేను నా ఇంటివారు యెహోవాను సేవించెదము,** 2003 నుండి మా నాన్న గారికి పార్కిన్సన్ వ్యాధి వచ్చింది. చాలా బాధపడేవారు, ప్రార్థన ద్వారా స్వస్థత పొంది నేడు నా దగ్గర ఆరోగ్యంగా జీవిస్తున్నారు. మనుషులను నమ్ముట కంటే దేవుని నమ్ముట చాలా మంచిది ఇది నా అనుభవం. నేను ఐ.టి.ఐ చదివినా ఉన్నత స్థితికి చేర్చిన గొప్ప దేవున్ని స్తుతించి, కీర్తించి, మహిమపర్చాను. మార్కెటింగ్ డైరెక్టరుగా అంతర్జాతీయంగా వ్యాపారం కొనసాగిస్తున్నాను. ఇంగ్లీషు ధారాళంగా మాట్లాడుతూ సమర్థవంతంగా కొనసాగిస్తున్నాను.

ఆశీర్వాదాలు పొందుటకు దేవుని చిత్తమైనపుడు దేవుడు తెరచిన ద్వారాన్ని ఎవరు మూయలేరు. దేవుడు నాపట్ల చేసిన ఆశ్చర్యకార్యాలను తలచుకుంటే చాలా ఆశ్చర్యం కలుగుతుంది. మా సంఘ కాపరి నడిపింపుతో అద్భుత సాక్ష్యాలతో కొనసాగు పరిచర్యకు సహకరిస్తూ నేను అత్యధిక మేలు పొందు తున్నాను. అనుదిన జీవితంలో అద్భుతాలు చూడగలుగుతున్నాను.

నాకిష్టమైన వాక్య భాగం **1 కొరింథీ 15:10**

**అయినను నేనేమై యున్నానో అది దేవుని కృపవలననే అయియున్నాను. మరియు నాకు అనుగ్రహింపబడిన ఆయనకృప నిష్ఫలము కాలేదు గాని, వారందరికంటె నేనెక్కువగా ప్రయాసపడితిని.**

దేవుని కృప ఉందని నమ్మాను

**శ్రేష్ఠమైన ప్రతియావియు సంపూర్ణమైన ప్రతి వరమును, పరసంబంధమైనదై, జ్యోతిర్మయుడగు తండ్రియొద్దనుండి వచ్చును, ఆయనయందు ఏ చంచలత్వమైనను గమనాగమనములవలన కలుగు ఏ ఛాయయైనను లేదు. యాకోబు 1:17**

**నన్ను బలపరచువానియందే నేను సమస్తమును చేయగలను.ఫిలి 4:13**

గత 18 సం॥లుగా దేవుని సేవ చేయు ధన్యతనిచ్చారు, నాకున్న స్థితిని బట్టి దేవుని మహిమపర్చు బాధ్యత నాదని గ్రహించాను. శారీరకంగా, ఆత్మీయంగా గొప్ప ఆశీర్వాదాలనిచ్చారు. గొప్ప పరపతినిచ్చారు. ప్రతి స్థితిలో నన్ను కాపాడారు. నా నోట దేవుని మాట ఉంచి దీవించారు.

శ్రీవేణుగోపాల్ రెడ్డి అంకుల్ గారు నన్ను సాక్ష్యమిచ్చుటకై ప్రోత్సహించారు.

దేవుని వాగ్దానములు విలువైనవి. ఈ వాక్యం ద్వారా బలపర్చబడ్డాను.

**మీరు వెరవకుడి భయపడకుడి పూర్వకాలమునుండి నేను నీకు ఆ సంగతి వినిపించి తెలియజేయలేదా? మీరే నాకు సాక్షులు, నేను తప్ప వేరొక దేవు దున్నాడా? నేను తప్ప ఆశ్రయ దుర్గమేదియు లేదు, ఉన్నట్టు నే నెరుగను. యెషయా 44:8**

దేవుని కృపను బట్టి నా సాక్ష్యము ద్వారా తల్లిదండ్రులు, అన్నదమ్ములు, మా అక్కగారు, బంధువులు మార్పు చెంది ప్రభువును నమ్మారు. మా అక్కగారి పిల్లల విద్య, వివాహం బాధ్యతలు నేను చూశాను. మా బావగారు నమ్మలేదు. మా స్వకీయులలో నేనే ముందుగా క్రైస్తవుడనయ్యాను. మంచి మాదిరి గల జీవితం జీవించే కృప దేవుడిచ్చారు. ఎన్నికలేని నన్ను బలపర్చి దీవించారు. ఆ ప్రేమకు బదులుగా ఆయనను సేవిస్తున్నాను. ఎన్నికలేని నా జీవితాన్ని ఫలాలతో దీవించారు. ఆయనకే మహిమ కలుగును గాక. ఆమెన్.



# 29. క్రీస్తు సజీవుడు నిజ దేవుడని నా తల్లి కనుగొని ముగ్గురు బిడ్డలను ఆ భక్తితో ప్రభావితం చేయగా నేను గొప్ప సాక్షిగా అమెరికాలో విశ్వాసియైన భర్తతో జీవించు భాగ్యమిచ్చారు.

**శ్రీమతి స్వాతి అమెరికా / మంగళ గిరి, ఫోన్ : 678-907-4332**

**ప్రభువైన యేసునందు విశ్వాసముంచుము అపుడు నీవును నీ ఇంటివారు రక్షణ పొందెదరు. అపొ.కా. 16:31**

**పరిచయం:**



ప్రభువైన క్రీస్తు తన అమూల్యమైన రక్తధారలచే రక్షించుకొని తనతో ఐక్యం చేసుకొని నడిపించు రీతిని బట్టి ఆయనకు స్తుతి, మహిమ, ఘనత చెల్లును గాక. ప్రతిచోట సాక్షిగా ఉంచాలని, ఆయన నోటి బూరగా వాడుకోవాలని సదా ప్రార్థిస్తున్నాను.

**బాల్యము :** ఆంధ్ర ప్రదేశ్‌లో విజయవాడ సమీపంలో మంగళ గిరిలో జన్మించాను. నా తండ్రి వ్యాపారము చేసేవారు, తల్లి ఇంటి పని చేసేవారు. అక్క తరువాత నేను ఆడపిల్లనని చాలా నిరసనగా చూచేవారు. నాన్న నిరుత్సాహపడ్డారు. నా తల్లి నా జీవితంలో మరుపురాని ప్రేమనందించి క్రీస్తును అందించిన గొప్ప తల్లి. నా తల్లి ఘనురాలు నేను ఇంకా ఆమె ద్వారా నేర్చుకుంటునే ఉన్నాను. మా తల్లి కొందరు విశ్వాసుల ద్వారా క్రీస్తు గొప్ప దేవుడని ఆయన ఔన్నత్యాన్ని నమ్మి రహస్య విశ్వాసిగా జీవించింది. నేను పుట్టక ముందే ఆమె క్రీస్తును నమ్మింది. నాన్నకు క్రైస్తవులంటే చిరాకు, క్రీస్తును గురించి తెలుసుకోవాలన్న ఆసక్తి లేదు, నాన్న లేని సమయంలో పాస్టరుగారు అమ్మకు వాక్యం బోధించి విశ్వాసంలో బలపరిచారు. మంగళ గిరి వారికి పుణ్య క్షేత్రము పానకాల స్వామి దేవాలయం, మహత్తులు జరుగుతాయనే మూధ నమ్మకం ఉండేది. దానికి ఎదురుగా వ్యాపారము చేయు కొట్టులో బియ్యము అమ్మేవారు. ఊరిలో చాలా మందికి సుపరిచితులు, ముగ్గురు ఆడ పిల్లలను ఏ విధంగా పోషించి వివాహాలు

చేస్తాడోనని కనిపెట్టి చూచేవారు, దేవుని నమ్మిన మా తల్లి విశ్వాస ప్రార్థనలు మా కుటుంబానికి బలమైన కంచెగా ఉండి భద్రతను ఇచ్చాయి.

ఎట్లనగా తన ప్రియునియందు తాను ఉచితముగా మనకనుగ్రహించిన తన కృపామహిమకుకీర్తి కలుగునట్లు, తన చిత్త ప్రకారమైన దయాసంకల్పము చొప్పున,యేసుక్రీస్తు ద్వారా తనకు కుమారులనుగా స్వీకరించుటకై,మనలను ముందుగా తన కోసము నిర్ణయించుకొని, మనము తనయెదుట పరిశుద్ధుల మును నిర్దోషులమునై యుండవలెనని జగత్తు పునాది వేయబడకమునుపే, ప్రేమచేత ఆయన క్రీస్తులో మనలను ఏర్పరచుకొనెను. ఎఫెసీ 1:4-6.

క్రైస్తవులు ఎదురైతే మా నాన్న అసహ్యించుకొని తిట్టేవారు, మా తల్లికి నాన్నకు మధ్యవర్తిగా ఉండేదాన్ని. మా తల్లి రహస్యంగా బైబిలు చదువుకొని ప్రార్థన చేసుకునేది. ఒక సారి అనుకోని రీతిగా నాన్న ఇంటికి వచ్చినపుడు అమ్మ బైబిలు పట్టుకుని కూర్చుంది. చాలా కోపంతో ఉగ్రుడయ్యాడు బైబిలును చించి పడేసాడు. నాకు ముగ్గురు మేనత్తలుండేవారు. మా తల్లి పూజలు చేసేది కాదు, మమ్ములను పూజలు చేయమని బలవంత పెట్టేవారు. సరేనని విగ్రహాల ముందు నిలిచి క్రీస్తు నామంలో ప్రార్థన చేసేవారము. నేను పుట్టిన మొదటి సంవత్సరములో గుడిలో పుట్టు వెండ్రుకలు తీయు సమయంలో ఏ అపవిత్రత అంటరాదని మా తల్లి ప్రార్థన చేసింది. అద్భుతంగా ఆ కార్యము జరుగకుండా దేవుడు అడ్డుపడ్డాడు. ఆ గుడి తలుపులన్నీ మూసి ఉన్నాయని తిరిగి వచ్చేసారు. కొండ ఎక్కుట కూడా తప్పించారు. కొన్ని సార్లు ప్రయాణము కూడా తప్పించారు.

స్కూలు నుండి వచ్చేటపుడు తప్పిపోయేదాన్ని. ఎవరో ఒకరు నన్ను తీసుకొని వచ్చి ఇల్లు చేర్చేవారు, అమ్మ భక్తి నాన్న చిరాకుల మధ్య నాకు వింత ప్రవర్తన వచ్చింది. చిరాగ్గా ఉండేదాన్ని అమ్మ, నాన్నలను ఎదిరించేదాన్ని, కాస్త గర్వంగా ప్రవర్తించేదాన్ని ఒకసారి నాన్న నన్ను గద్దించేసరికి గట్టిగా ఎదురించాను. చాలా కోపంతో కర్రను తలుపుకు కొట్టి బయటకు వెళ్ళిపోయాను, ఎడమ కన్ను బాగా గాయపడి అవిరామంగా రక్తం కారసాగింది. ఆగలేదు, నన్ను విజయవాడ ప్రముఖ కంటి ఆసుపత్రి అరవింద్ ఆసుపత్రికి వెళ్ళారు, దారిలో మా నాన్న బాధతో ఉండగా నేను ధైర్యం చెప్పాను, అమ్మ దేవుని ప్రార్థిస్తే నయం కాగలదన్న నమ్మకం ఉంది, అమ్మ ప్రార్థనలకు ఏమాత్రం ఆటంకపర్చవద్దు అని ప్రాధేయపడ్డాను. అమ్మ ప్రార్థనలపై చాలా నమ్మకము ఉంది. మా ముగ్గురి అక్క చెల్లెళ్లకు నమ్మకం ఉంది. అమ్మ బైబిలు



చదివేటపుడు వినేవారము. రోడ్డు మీద గోడలపై, స్తంభాలపై బైబిలు వాక్యాలు కనబడగానే చదివేదాన్ని సువార్త మైకులో చెప్పేటపుడు వినేదాన్ని. పాడిన పాటలు, స్తుతి ఆరాధన క్రమం మైకులో విని చాలా ఆనందించేవారము. అమ్మతోపాటు మేము క్రీస్తును ప్రేమించేవారము. నా కన్ను లోపం అమ్మ ప్రార్థన చేయగా బాగుపడగలదని నమ్మాను. డాక్టరు నా కన్ను పరీక్ష చేశారు చాలా బలమైన గాయం గనుక రెటీనా వరకు గాయం అయిందన్నారు. రేపు పరీక్షించి ఆపరేషన్ చేస్తామన్నారు. సాధారణంగా చిన్న వయసు అనగా 10 సంవత్సరాల లోపు బాల బాలికలకు పెద్ద ఆపరేషన్ చేయుట క్లిష్టం కాగలదు. నా గది పక్కన జాతకాలు చెప్పే బ్రాహ్మణ వ్యక్తి ఉన్నాడు నన్ను చూచి నా జాతకము చెప్తానని వెంటాడాడు, చివరకు నీవు ఒక్క కన్నుతోనే జీవిస్తావు అన్నాడు. అమ్మ కన్నీటితో ప్రార్థించి నన్ను కూడా ప్రార్థించమని చెప్పింది. మేము ప్రార్థన చేసి డాక్టరు చికిత్స కొరకు వేచియున్నాము నా కన్నుకు ఆపరేషన్ చేసే ముందు 12 గంటల వ్యవధిలో రెటినా చాలా మార్పు కలిగిందని డాక్టరు చాలా ఆశ్చర్యపడ్డాడు నిన్న రిపోర్టుకు ఈ రోజు రిపోర్టుకు చాలా తేడా ఉంది బాగయింది ఆపరేషన్ అవసరం లేదన్నారు. ఆ డాక్టరు అనుభవంతో ఇట్టి మార్పు చూడలేదని ఆశ్చర్య పడ్డారు. మా నాన్న కోపం తగ్గించుకొని అమ్మ ప్రార్థనలో బలాన్ని గుర్తించగా అమ్మ ప్రార్థనలకు పాస్టర్లు ఇంటికి వచ్చి ప్రార్థించే పరిస్థితులకు ఆటంకము కలిగించలేదు. ఆనాటి నుండి మా కుటుంబంలో ప్రార్థనలు ఆరాధనలు జరిగేవి. వైశ్య కుటుంబాలలో ఎన్నడు సంభవించని మార్పు మా పరిసరాల్లో ప్రజలు గుర్తించి ఆశ్చర్యపడ్డారు. కొందరు మమ్ములను ద్వేషించారు. మా స్వంత బంధువులలో వ్యతిరేకత తీవ్రమయింది. అయిననూ మేమంతా యేసునే నిజ దేవుడని హిందూ మతం ఆచారాలను మానుకొని క్రీస్తును ప్రార్థిస్తున్నామని సాక్ష్యం చెప్పుటకు ఆరంభించాము. మా స్కూలు టీచర్లు తేడాగా ప్రవర్తిస్తూ బాధ పెట్టేవారు. మీకు ఎందరో దేవుళ్ళున్నారు కద క్రైస్తవుల దేవుడే దొరికాడా అని నిందించి హీనపర్చేవారు. నాలో మాటలో, ప్రవర్తనలో గొప్ప మార్పు గమనించారు. నా చదువు పూర్తి చేసుకొని మంచి ఉద్యోగంలో చేరుటకు నేను నమ్మిన క్రీస్తు సహాయపడ్డారు. అమ్మ, అక్క చెల్లి ప్రభువును ప్రేమించుట ద్వారా ఆత్మీయంగా ఎదిగాము. చాలా ధైర్యంగా జీవించుటకు అలవాటు చేసుకోగలిగాము. మా కులం వైశ్యులము గనుక ఒ.సి.లో ఉద్యోగాలు దొరుకుట కష్టమైననూ మేము ఏవిధంగా ఉద్యోగాలు చేస్తామని, వివాహాలు చేసుకుంటామని ఎదురు చూడసాగారు. నేను నమ్మకంతో విశ్వాసి అయిన భర్తకై ప్రార్థించాను. మాకు తెలిసిన కుటుంబంలో ఒక ఆంటీ తనకు తెలిసిన ఇంజనీరు

వైశ్య కులంలో జన్మించి క్రీస్తును నమ్ముకున్నవాడిని పరిచయం చేసారు. దేవుడు నమ్మదగినవాడు ఎంతో గొప్పగా ఆశ్చర్య రీతిగా క్రైస్తవ పద్ధతిలో మా వివాహం ఘనంగా దేవుడే జరిపించాడు. మా అత్త గారి కుటుంబంలో వివాహానికి ముందు చాలా శోధించారు. నీవు బొట్టు పెట్టుకుంటే చాలా నగలు ఇస్తాను అన్నారు. రిసెప్షన్ వైభవంగా చేస్తాను అన్నారు. మీరు బొట్టు పెట్టుకోమంటే నేను పెట్టుకోనని నా క్రీస్తును అగౌరవపర్చనని ధైర్యంగా చెప్పాను

క్రీస్తు పట్ల నా నమ్మకాన్ని ఒప్పుకొని సాక్షిగా జీవించాను. మా అమ్మను నాన్న విశ్వాసం గురించి బాధించిన అనుభవాలను బట్టి నేను విశ్వాసిని వివాహం చేసుకోవాలని బాగా ప్రార్థించాను. భర్తతో కలిసి మందిరానికి వెళ్ళాలని ఆశించేదాన్ని దేవుని ఘనపరిస్తే మనలను ప్రభువు ఘనపరుస్తాడు. డబ్బుతో నగలతో నా వివాహం జరిపించాలని, నా విశ్వాసాన్ని పోగొట్టాలని చూచారు కానీ ప్రభువు దయవల్ల అంతా సమ్మతించారు. వివాహంలో మేము బహిరంగంగా చెప్పిన సాక్ష్యాలు క్రైస్తవ వివాహం గమనించిన ఇరు కుటుంబాలలో ఉన్న అన్యజనుల కుటుంబాలు, స్నేహితులు, ఊరివారంతా ఆశ్చర్య పడ్డారు. విమర్శించి నిందించిన వారు ఎంతో గౌరవించి ప్రేమించారు. దేవుని చిత్తములో ఒకరి ప్రవర్తన దేవుడు ఇష్టపడితే శత్రువులను కూడా మిత్రులను చేయగలడని రూఢిగా నమ్మి నేను నా భర్త దేవునిని స్తుతించాము. నా భర్తకు అమెరికా ప్రవేశం కొరకు వీసా లభించింది. నేను నా భర్త విగ్రహాలు జోలికి పోకుండా మంచి విశ్వాసముతో వివాహ జీవితాన్ని ఆరంభించాము.

**గర్భ ఫలము లభించుట శ్రమలు ఎదుర్కొనుట :**



మొదట పాప గర్భములో ఉండగా ప్రసూతికి ముందు ఉమ్మ నీరు త్రాగినందున ఆమె బ్రతుకుట చాలా కష్టమన్నారు. చివరిగా పిల్లల ఆసుపత్రిలో చేర్చాము. కేవలం నర్సు పొరపాటు వల్ల సంభవించినందున చాలా బాధ కల్గినా కోపం తగ్గించుకున్నాను. 19 రోజులు గడిచినా పాపలో మార్పు రాలేదు ప్రభువా ఎందుకు అనుమతించావు అని బాధపడి నేను బాల్యం నుండి నిన్నే నమ్ముకున్నాను నా బిడ్డను బ్రతికించు ప్రభువా అని ప్రార్థన చేశాను. నా ప్రార్థనను ఆలకించిన దేవుడు పాప గుండెలో



ఉన్న ఉమ్మ నీరు పోయిందని డాక్టర్లు చెప్పగా దేవుని స్తుతించాను పాప ఆరోగ్యం బాగైనందున డాక్టర్లు, నర్సులు మిరకిల్ బేబి అన్నారు. ఒక మిలియన్ డాలర్లు ఖర్చయింది. ఈ శ్రమను తప్పించిన దేవునిని ఘనపరచి కృతజ్ఞత తెలిపాను.

ఎంతో ప్రేమ గల దేవుడు నా ప్రార్థన ఆలకించి నందుకు దేవునిలో అతిశయించాను, పెద్ద పాప హాసినికి 6 సం॥, చిన్న పాప సహనా గ్రేస్‌కు 1 సంవత్సరం వచ్చాయి. పెద్ద పాపకు మాటలు చాలా కాలము రాలేదు, ఆటిసమ్ అని డాక్టర్లు తెలిపారు. ప్రార్థనా ఆయుధంతో ఆ శ్రమలో మరలా విజయాన్ని పొందాను, పాప ఆలస్యమైనా మాట్లాడగలిగింది. మానసికంగా చాలా ఆరోగ్యంగా ఉంది. నేటికి 7 సం॥ లు గడిచాయి మా వివాహ జీవితాన్ని దేవుడు దీవించాడు. అట్లాంటా అమెరికాలో స్థిరపడ్డాము ప్రభువు నాకు, నా భర్తకు ఇచ్చిన ఇచ్చిన రక్షణ బట్టి వందనాలు అని అనుదినం దేవునిలో గడుపు తున్నాము. నాన్న బాప్తిస్మం తీసుకోలేదు, అమ్మ తోబుట్టువులు విశ్వాసులుగా జీవిస్తున్నాము. న్యూజెర్సీలో మాప్రార్థన సెల్ ద్వారా నా సాక్ష్యము పంచుకొనుటలో సహకరించిన శ్రీ వేణుగోపాల్ రెడ్డి గారు, శ్రీ బండారు క్రిష్టఫర్ గారికి వందనములు. మా కుటుంబం కొరకు ప్రార్థించండి.

ప్రభువు అందరినీ దీవించును గాక ఆమెన్.

# ౩౦. విగ్రహారాధనలో ఉన్న కుటుంబంలో జన్మించగా క్రీస్తును కనుగొని రక్షణ పొంది ఉత్తమ విద్యనిచ్చి ఘనమైన సేవలో వాడుకొనుచున్నారు

**శ్రీ జాన్ రెడ్డి గారు, ఫోన్ : 813 316 6533**

**మీ దేవుడైన యెహోవా నామమును స్తుతించునట్లు నేను పంపిన మిడుతలును గొంగళి పురుగు లును పసరు పురుగులును చీడపురుగులును అను నా మహా సైన్యము తినివేసిన సంవత్సరముల పంటను మీకు మరల నిత్తును. యోవేలు 2:25**

**పరిచయం:**

ప్రభువు దివ్య నామమునకే సదా మహిమ కలుగును  గాక.



నేను హిందూ కుటుంబంలో జన్మించాను. నా పేరు జాన్ రెడ్డి బాల్యంలో నేను మా అమ్మమ్మ గారి దగ్గరనే పెరిగాను. మా అమ్మమ్మ గారికి ఏ కష్టము కలిగినా వివిధ విగ్రహాలకు శ్రద్ధగా పూజలు చేసేవారు. ఏ ఫలితము లేనందున ఇరుగు పొరుగువారు క్రీస్తును గురించి తెలుపగా క్రీస్తును మొక్కుట మంచిదని తెలుసుకొని క్రీస్తును వెంబడించుటకు ఆరంభించారు. కొన్ని సమస్యలు విడిపోయాయి అద్భుతంగా క్రీస్తును వెంబడించినందుకు సమస్యలలో పరిష్కారము లభించగా తాను చేసిన నిబంధనను నెరవేర్చుటకు క్రీస్తును మాత్రమే పూజించుటకు నిర్ణయించుకున్నారు. చివరకు విగ్రహాలను నమ్ముట మానుకొని యేసును దేవునిగా అంగీకరించారు. క్రైస్తవుల సహవాసం, పరిచయాలు, మందిరం గానీ ఏమి పరిచయం కాలేదు. నా వయసు 10 సంవత్సరాలు ఉన్నపుడు మా ఇంటి తలుపు ఎవరో తట్టారు. మా ఇంటి పక్కనే హాలు అద్దెకు తీసుకొని సంఘారాధనలు ప్రారంభించారు. ఆ రోజుల్లో క్రిస్మస్ క్యారల్స్ జరుగుతున్నది గనుక మీరు రండి అని మమ్ములను ఆహ్వానించారు. అమ్మమ్మతో పాటు మేమంతా వెళ్ళాము. చాలా ఆకర్షణీయంగా పాటలు, నాటికలు సంతోషంగా గడిచింది. ప్రతి ఆదివారము సంఘ ఆరాధనలు జరుగుతాయి గనుక తప్పక రండని తెలిపారు. నాకు చాలా ఇష్టం కల్గినందున సండే



స్కూలుకు వెళ్ళేవాడిని. పాటలు, బైబిలు వాక్యాలు కంఠత చేసేవాడిని. వాక్యం నేర్చుకునేవాడిని, వాక్యం నాలో పని చేయుటకు ఆరంభించింది. మా తల్లిదండ్రులు హిందూ ఆచారాలలో ఉండేవారు.

ఆదివారం మందిరానికి వెళ్ళుటకారంభించాను, మిగతా రోజులలో కూడా కూడికలు జరిగేవి, ఆదివారం చిన్న పిల్లలం కలిసి హాలు శుభ్రం చేసేవారము. చాపలు వేసేవాడిని దేవుని పని చేసి ఆనందించేవాడిని. నా హృదయంలో సంపూర్ణంగా మార్పు రాలేదు. నా గురించి ఆ పరిసర ప్రాంతాలలో వారంతా మంచి అబ్బాయి అని సాక్ష్యమిచ్చేవారు. 16 సంవత్సరాల వయసులో చిల్డ్రెన్ రిట్రీటు నిర్వహించారు నేను పెద్దవాడినని వెళ్ళలేదు. రెండవ రోజు వెళ్ళాను. చాలా గంభీరమైన ప్రసంగాలు విన్నాను. మొదటి రోజు వెళ్ళనందుకు చాలా చింతించి మిగిలిన రోజులు అక్కడే ఉండి వాక్యం విన్నాను. ఒక రోజు వాక్యంలో నీవు మరణిస్తే నీ గతి ఏమిటి అని అడిగారు. నీవు ఎక్కడుంటావు అనే ప్రశ్న వేసారు. నా హృదయాంతరంగంలో మరణిస్తే నరకం తప్పదని తెలుసు. నాకు పాపాలన్నీ ఒప్పుకోవాలని తెలుసు పాటలు పాడుచూ కార్యక్రమాల్లో పాల్గొనేవాడిని. ఆ వాక్యంతో నాలో వేదన ఆరంభమయింది. ఒంటరిగా ప్రార్థించుటకు ఆరంభించాను. పసిపిల్లలు రోదించి ప్రార్థించినట్లు ఏడుస్తూ నాపాపాలు ఒప్పుకున్నాను. అప్పటి వరకు మరచిపోయిన పాపాలు నాకు జ్ఞాపకం వచ్చాయి. నేను ఈ పాపలన్నీ చేసానా అనిపించింది. తెరమీద నా పాపాలు చూపించారు. మర్చిపోతానని కాగితం తీసుకొని వ్రాయడం ఆరంభించాను. ఆ పాపాలలో కొన్ని ఏమనగా చదువుకునే రోజుల్లో పరీక్షలలో కాపీ కొట్టాను, అద్దె ఇంట్లో ఉన్నపుడు వారి ఇంట్లో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ తీసుకొని వెళ్ళాను. ఇతరులతో ఘర్షణ పడిన సంగతులు గుర్తుకు వచ్చాయి. అవన్నీ క్షమించమని దేవుని సన్నిధిలో ఒప్పుకున్నాను. సరిచేసుకున్నాను. అప్పట్లో ఇంటరు చదివేవాడిని. ప్రభువా నీవు నాకు శక్తిని ఇస్తే ఒక్కొక్కరి దగ్గరకు వెళ్ళి ఒప్పుకుంటానని అడిగాను.

స్కూలుకు తిరిగి వెళ్ళి క్షమాపణ అడగాలి అని హెడ్ మాస్టరు దగ్గర ఒప్పుకొనగా చాలా ఆశ్చర్యపడ్డారు. రాసుకున్నవి ఒక్కొక్కటి ఒప్పుకున్న తరువాత టిక్ మార్కు చేశాను. ట్రాన్‌ఫార్మర్ ఇవ్వడానికి బిడియంగా భావించాను గానీ అతను మమ్ములను చాలా బాధించేవాడు. గేటు దగ్గరకు వెళ్ళి అది ఇచ్చి మన్నించమని కోరాను. నా మనస్సాక్షికి నెమ్మది కలిగింది. ఈ విధంగా చాలా తప్పులు సరిచేసుకోగలిగాను.

మా తల్లిదండ్రుల దగ్గర బంధువుల దగ్గర నేను చేసిన తప్పులు క్షమించమని కోరాను. వాక్యం ద్వారా దేవుడు మాట్లాడారు.

మన పాపములను మనము ఒప్పుకొనిన యెడల, ఆయన నమ్మదగినవాడును నీతిమంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతినుండి మనలను పవిత్రులనుగా చేయును. 1యోహాను 1:9

దేవుని వాక్యం ద్వారా నా రక్షణ గురించి నిశ్చయత కలిగింది. అనేక విషయాలలో ప్రభువు తోడుగా ఉండి సహాయం చేసేవారు. ఇంటరు చదివే రోజుల్లో పుస్తకాలు మారాయి టీచింగు సరిగ్గా లేదు. అందరినీ కాపీ కొట్టవచ్చు అన్నారు. నా మనసాక్షి బాధించగా నేను కాపీ కొట్టలేదు. ఆదే పేపరు అటు ఇటు మార్చి రాసి ఇచ్చినాను. తరువాత రోజు కెమిస్ట్రీ. ట్యూషన్ చదివాను. అందరు కాపీ చేస్తుండగా నేను కూడా కాపీ కొట్టి శోధనకు లొంగాను. లెక్కల పేపరు కూడా కాపీ కొట్టాను. చూడకుండా రాసినదే పాస్ అయ్యాను మిగిలినవి ఫెయిల్ అయ్యాను, 2 సంవత్సరాల వరకు రాస్తూ వచ్చాను.

తరువాత రిట్రీటుకు వెళ్ళినపుడు జాషువ దానియేలు గారితో ప్రార్థన చేయించుకున్నాను 7 సార్లు రాసిన తరువాత పాస్ అయ్యాను. ప్రభువు వాక్యం ద్వారా మాట్లాడారు పురుగులు తినివేసిన పంట నీకిస్తాను అన్నారు. మద్రాసులో ఇంజనీరింగు చదువుతూ కంప్యూటరు నేర్చుకున్నాను. వెంటనే ఉద్యోగం లభించింది. అపుడు దేవుడు యోవేలులో వాక్యం నాజీవితంలో నెరవేర్చాడు. నాతోటి వారికన్నా ముందు నాకు ఉద్యోగం ఇచ్చి ముందుంచారు. ఇంజనీరింగు చదివే రోజుల్లో సినిమాకు తీసుకొని వెళ్ళాలని బలవంత పెట్టారు. నన్ను బలవంతంగా తీసుకొని వెళ్ళినా నేను కళ్ళు మూసుకుంటానని చెప్పగా వదిలిపెట్టి వెళ్ళారు. శోధనను జయించాను.

ఎల్.ఇ.యఫ్ చర్చికి వెళ్తూ అక్కడ సేవలో సహకరించేవాడిని. ఇద్దరము కలిసి సువార్త ప్రకటిస్తూ సాగిపోయేవారము. ఉద్యోగం కొరకు నెల్లూరు వెళ్ళాను 1500 జీతం మాత్రమే ఇచ్చేవారు, పెద్ద ఉద్యోగం కొరకు ప్రయత్నాలు చేయసాగాను. హెచ్.సి.యల్ కంపనీలో ఇంటర్వ్యూకు వెళ్ళాను. శని ఆదివారాలలో ఇంటర్వ్యూ జరుగనైయున్నవి. ఆదివారం మందిరానికి వెళ్ళి ప్రార్థించాను. వెంటనే హొటల్‌కు వెళ్ళాను. చాలా మంది ఉన్నారు. నేను ఉద్యోగం చేస్తున్నానని వ్రాసి ఇచ్చాను. అందరినీ ఇంటర్వ్యూ చేయలేము ముగ్గురిని పిలుస్తాము అన్నారు. వందల మంది



ఉండగా ముగ్గురిలో నన్ను పిలిచారు. నన్ను ఘనపరచువానిని నేను ఘనపరుస్తాను అన్న వాగ్దానము నెరవేరింది.

నన్ను తృణీకరించిన వారిని నేను తృణీకరిస్తాను అనే వాక్యం నాపట్ల స్థిరపరిచారు. 1997లో హాంకాంగ్‌లో ఉద్యోగం లభించింది. కరపత్రాలు చైనా పోలీసులు గమనించిననూ పబ్లిక్ ప్రదేశాలలో పంచేవాడిని. ఆమెరికాలో ఉద్యోగం ఆఫర్ చేశారు. ఒక సంవత్సరం తరువాత మంచి విశ్వాసితో వివాహం జరిగింది. ఎల్.ఇ.ఎఫ్‌లో సేవలో సహకరించేవాడిని. యూనివర్సిటి విద్యార్థులకు కరపత్రాలు అందించేవాడిని. నేను 13 సంవత్సరాల సీనియర్ ఐ.టి. ఉద్యోగిగా ఉన్నాను. మాస్టర్స్ ఇన్ థియోలజీ చేశాను. యం.బి.ఎ చేశాను. స్వచ్ఛందంగా వాక్య పరిచర్య చేయదలిచాను. ఇండియాలో పబ్లిక్ మీటింగులు నిర్వహిస్తూ 15 రోజులు గడిపి దైవ పరిచర్య కొనసాగిస్తున్నాను.

ఇటీవల మార్చి 13వ తేది ఇండియా వెళ్ళాను. చాలా మంది వద్దు అన్నారు ప్రత్యేక విమానంలో తిరిగి వచ్చాను. హైదరబాదు ఖమ్మంలో మీటింగులు నిర్వహించి ఆనందంతో అమెరికా చేరాను. అమెరికాలో ప్రకటన, దానియేలు గ్రంథాలు సాయంత్రం 7:30కి జూమ్‌లో బోధించుటకు ఆరంభించాను. సిడీలు తయారు చేసి పంపుతున్నాను, అనేకులు విని దీవెనలు పొందుతున్నారు సి.టి.స్టడ్ అనే భక్తుడు క్రికెట్ ఆటగాడు ఒకే జీవితం మనకుంది త్వరగా ముగుస్తుంది దేవుని కొరకు ఏమి చేస్తామో అదే మిగులుతుంది. దేవుడు అన్య జనాంగం నుండి రక్షించుకున్నాడు ఆ సత్య సువార్త అందరికి అందించాలని నా ఆశ. ఒకానొక రోజు యేసు క్రీస్తు ధవళ సింహాసనం ముందు నిలిచినపుడు భళా నమ్మకమైన మంచి దాసుడా అని ఆయన మెప్పును గురించి ఆశిస్తూ ప్రార్థిస్తున్నాను. అనేకులకు నా పరిచర్య పరిచయం చేయండి దేవుడు అందరిని దీవించును గాక. ఆమెన్.

# 31. బాల్యంలో నిర్లక్ష్య జీవితంలో విగ్రహారాధన కుటుంబంలో జీవించిననూ నన్ను వెదకి రక్షించి విద్యను అందించి సాక్షిగా నిలిపారు.

**శ్రీ సామ్యుల్ శ్రీనివాస్, ఫోన్ : 9980070149**

**శక్తి చేతనైననూ, బలముచేతనైననూ కాక నా ఆత్మ చేతనే ఇది జరుగును.**

**జకర్యా 4:6**

**పరిచయం:**

ప్రభువు నామమునకు స్తుతి మహిమ కలుగును గాక.



నా స్వీయ సాక్ష్యమును అందరితో పంచుకొను సదవకాశమిచ్చిన దేవునికి కృతజ్ఞతలు నా దేవుడు నా జీవితంలో చేసిన అనుభవాలన్ని వివరించ దలిచాను. నేను క్రైస్తవేతర కుటుంబంలో జన్మించాను. నా తల్లిదండ్రులు విగ్రహారాధికులు సనాతన ఆచారాలు పాటించేవారు. మా తల్లిదండ్రులకు 8 మందిమి సంతానం. 6 మంది సోదరీమణులు ఇద్దరం అబ్బాయిలం జన్మించాము. మా నాన్న గారు బంగారపు పని చేసేవారు. ఏడవ వానిగా నేను జన్మించాను. స్వార్థంతో ఉంటూ అతిశయంగా గర్వంగా జీవించేవాడిని. యవ్వనేచ్ఛలలో గడిపాను, ఇంజనీరింగు పూర్తి చేశాను. ఉన్నత విద్య చదువుటకు నీట్ వరంగల్‌లో ఆర్.ఇ.సి లో ప్రయత్నం చేసాను. ఆ కోర్సులో చేరిన తరువాత డబ్బు కోరిన స్వేచ్ఛ లభించగా నా వ్యర్థ కార్యక్రమాలకు ఆటంకము లేకుండా పోయింది. యవ్వనంలో అందరు చేసే పాపాలు చేయసాగాను. ప్రభువు నశించిన వారిని వెదకి రక్షించే దేవుడు గొప్ప రక్షణ ఇచ్చాడు. దేవుని కృపగా భావించాను. నా పరీక్షల సమయంలో స్నేహితులకు తక్కువ మార్కులు వచ్చాయి. ఒకతను అవమానంగా భావించాడు మోకరించి ఏడుస్తూ క్రీస్తుకు వినయంగా ప్రార్థన చేశాడు. అతని మాటలు విని ఆశ్చర్యపడ్డాను. దేవా నాకు అర్థం కాని సబ్జెక్టులో సరిగ్గా అర్థం చేసుకునే ధన్యత ఇచ్చి మంచి మార్కులు పొందునట్లు సహాయం చేయండి అని ప్రార్థించాడు. అతడు దేవున్ని



తండ్రీ అని పిలిచిన తీరు చెప్పిన మాటలను బట్టి ఆశ్చర్యచకితుడనయ్యాను. తక్షణము నాలో ఆలోచన చెలరేగింది. నేను బాల్యం నుండి పూజలు చేస్తున్న దేవుళ్ళకు అంత చనువుగా మాట్లాడే తీరు లేదు. నా ఆలోచనలో మార్పు కల్గింది. అదే రోజు సాయంత్రం చర్చికి తీసుకొని వెళ్ళమని స్నేహితుని అడిగాను. వారం మధ్యలో చర్చి ఆరాధన ఉండదు ఆదివారం తీసుకొని వెళ్తాను అన్నాడు. నాకు బైబిలు ఇచ్చి చదువుకో దేవుడు నీతో మాట్లాడుతాడు అని చెప్పాడు. నాకు బోధించినట్లుగా నా గదికి వెళ్ళి మోకరించగానే నా చిన్నప్పటి నుండి చేసిన తప్పులు జ్ఞాపకం వచ్చాయి గతంలో అబద్దాలు చెప్పినవి, పక్క ఇంటిలో అగ్గి పెట్టె దొంగిలించినది, టికెట్టు లేకుండా ప్రయాణం చేయడం వ్యక్తులను మోసగించడం వంటివి గుర్తుకు వచ్చాయి. కామోద్రేకంతో అనుభవించినవి కూడా దేవుని సన్నిధిలో ఒప్పుకున్నాను. క్షమాపణ కోరాను.

పరలోకమందున్న తండ్రీ నేను ఈ పాపాలు చేశాను క్షమాపణ కోరుతున్నాను వీటికై బాధపడుతున్నాను క్షమించండి అని చెప్పి నా గది నుండి బయటకు వచ్చాను. నా స్నేహితుడు ఆసక్తిగా గమనించి ప్రశ్నించాడు. దేవుడు నీతో మాట్లాడాడు అని తెలిపాడు నేను లేదని జవాబిచ్చాను. ఆదివారం నిన్ను చర్చికి తీసుకొని వెళ్తానని చెప్పాడు. నేను ప్రార్థించగానే నా రహస్య పాపాలు జ్ఞాపకం చేసిన రీతిని బట్టి చాలా ఆశ్చర్యపడ్డాను. నా హృదయంలో చాలా ఆలోచించుకున్నాను. నేను యేసును గురించి స్పష్టంగా తెలుసుకోవాలను కున్నాను. ఆదివారం నన్ను యల్.ఇ.యఫ్ చర్చికి తీసుకొని వెళ్ళాడు. అది మద్రాసులో దానియేలు గారు స్థాపించిన మంచి సహవాసం లేమెన్ ఎవాంజలికల్ ఫెలోషిప్ వారి కుమారుడు జాషువా డానియేల్ గారు కొనసాగించారు. చాలా ప్రాంతాలలో వారి పద్ధతిలో ఉజ్జీవంతో ఆత్మీయంగా కొనసాగుతున్నది. హైదరాబాద్ సహవాసమునకు వెళ్ళి వారి ప్రార్థన ఆరాధనలో పాల్గొన్నాను. ఒక దైవజనుడు ఇంగ్లీషులో దైవ వర్తమానము చెప్పగా రెండవ వ్యక్తి తెలుగులో తర్జుమా చేయగా విన్నాను. అద్భుతమైన దేవుడు ఆయన కృప ద్వారా నన్ను రక్షించుకున్నాడు. మరెక్కువగా దేవుని గురించి తెలుసుకోవాలని తపన కల్గి యున్నాను. అట్టి ఆశతో క్రమంగా ఆరాధనలో పాల్గొంటూ వాక్యం అర్థం చేసుకొన్నాను. నేను ఎంత పాపినో తెలిసాక దేవుడు ఎంత గొప్పవాడో పరిశుద్ధుడో, పవిత్రుడో ప్రేమ గలవాడో అర్థమయింది.

ఒకరోజు ఆత్మతో ప్రేరేపించబడ్డాను. అక్కడ ఉన్న దైవజనునికి నా హృదయ వేదన తెలియచేసాను. ఆ దైవజనుడు నా పాప పద్ధతిని విని చాలా దుఃఖపడ్డాడు దేవుని సన్నిధిలో నా పాపాలు ఒప్పుకోమని సలహా ఇచ్చాడు. క్రీస్తు త్యాగం గురించి వివరించాడు. నేను పాపములన్నీ దేవుని ముందు ఒప్పుకున్నాను. చిన్న పిల్లవాని వలె రోదించాను. నా పాపములన్నీ క్షమించబడ్డాయి. ఇతరులతో సరిచేసుకోవాలని నా మనస్సాక్షి గద్దించింది. మా గ్రామానికి వెళ్ళి ఎవరి దగ్గర ఏమేమి తప్పులు చేసానో అందరి దగ్గరకు వెళ్ళి ఒప్పుకున్నాను. దొంగిలించిన వస్తువులు ఇచ్చాను. ఫోటో స్టూడియోలో మోసగించుట, సరుకుల కొట్టులో దొంగిలించుట అబద్దాలు ఆడినవి అందరి దగ్గర ఒప్పుకున్నాను. టికెట్టు లేకుండా ప్రయాణం చేసిందుకు సొమ్ము చెల్లించాను. ఈ విధంగా చేసిన తరువాత నా హృదయంలోని పాప భారం తొలగిపోయింది. చెప్పశక్యము కాని ఆనందము నాలో కలిగింది. సిలువలో మరణించిన క్రీస్తు నా పాపాలు తొలగించిన నిశ్చయత కలిగింది. తరువాత నా విద్యాభ్యాసం కొనసాగించాను. ఇంజనీరింగు ఆఖరి సంవత్సరం చివరి సెమెస్టర్ పరీక్షలు వ్రాసాను. గతంలో ఒక సబ్జెక్టు ఫెయిల్ అయ్యాను. దేవుని నమ్ముకున్న తరువాత ప్రార్థన చేసాను నిన్ను నమ్ముకున్న తరువాత అపజయం ఎట్లు సంభవించింది? ప్రభువు నాకు స్వయంగా గ్రహింపు కలుగజేశారు. నాలో ఉన్న అసూయ అని ఎత్తి చూపారు. నా స్నేహితునితో అతని ప్రగతిని పోల్చుకొని అసూయ పడుట వల్ల అపజయం పొందానని గ్రహించాను. ఆ తరువాత క్యాంపస్‌లో ఇంటర్వ్యూలు ఆరంభ మయ్యాయి. నేను వ్రాయ వలసిన పరీక్ష మిగిలింది. నేను ఇంటర్వ్యూకు ఎలా హాజరు కావాలనే భయం చుట్టు ముట్టింది. నేను ఒక కంపెనీ కొరకు అప్లికేషన్ పూర్తి చేయాల్సి వచ్చింది. మతం కులం వంటివి రాయాల్సి వచ్చింది. క్రైస్తవుడనని పూర్తి చేశాను. అది గవర్నమెంటు వారు నిర్వహించే ఉద్యోగము కర్తవ్య నిర్వహణలో భాగము. ఓపెన్ క్యాటగిరిలో నా అప్లికేషన్ పూర్తి చేసి అందించాను. ఇంటర్వ్యూలో నిలువవలసి వస్తే నేనెట్లు నిలువగలననే భయం ఆవరించింది. నాలో ఆత్మన్యూనతా భావం వెంటాడింది. ఇక దేవుని ప్రార్థించ దలిచాను. దావీదు గొల్యాతు యుద్ధం గురించి గుర్తు చేశాడు దేవుడిచ్చిన శక్తి ద్వారా మాత్రమే దావీదు గొల్యాతును ఓడించాడు. నా భయం నుండి విడుదల పొంది జయం కావాలని ప్రార్థన చేశాను. నాకు వాక్యం గుర్తు చేసారు క్రీస్తు నిన్న నేడు రేపు ఏకరీతిగా ఉండేవాడు. గనుక నాకు ధైర్యం కలిగింది. దావీదుకు సహాయం చేసిన దేవుడు నాకు సహాయం చేయగలడని



నమ్మాను. అకస్మాత్తుగా నాలో భయం పోయింది. ఆనందం పొంగిపొర్లింది. ఆ తరువాత నాకు ఇంటర్వ్యూ నిర్వహించు సమయంలో చాలా నిబ్బరంగా ధైర్యంగా నిలిచాను. ఒకగంట ఇంటర్వ్యూ జరిగింది. ప్రతి ప్రశ్నకు జవాబు చెప్పాను. ఆ తరువాత 15 నిమిషాలలో ఫలితాలు తెలిపారు. నేను సెలెక్టు అయ్యానని తెలుపగా చాలా ఆశ్చర్యానికి గురయ్యాను. ఈ విజయం దేవుని మహా కృపవల్ల పొందగలిగాను. దేవుని స్తుతించి ఘనపరిచాను. ఆ తరువాత మరో పోరాటం ఎదుర్కొనవలసి వచ్చింది. ఇంటర్వ్యూ తరువాత ఉద్యోగం ఇచ్చేవారు ఒక షరతు పెట్టారు. పాస్ కావాల్సిన సబ్జెక్టు ఒకే సారి రాసి పాస్ కావాలన్నారు. పరిస్థితిని ఎలా ఎదుర్కోవాలో అర్థం కాలేదు. అమెరికాలో ట్విన్ టవర్స్ కూలిపోవడం సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలన్నీ పడిపోయాయి. నా స్నేహితులు కొందరు ఉద్యోగంలో సెలెక్టు అయ్యారు కానీ ఉద్యోగం ఆఫర్లు పొందుకోలేదు. ఉద్యోగం ఇచ్చేవారి సలహాలు పాటిస్తానని రాశాను. నేను రాసిన సబ్జెక్టు ఫెయిల్ అయ్యాను. నేను అబద్దాలు వ్రాయుటకు సమ్మతించలేదు. ఆ క్లిష్ట పరిస్థితులలో ఏ రీతిగా భారంతో ప్రార్థించే స్థితిలో లేను. దేవునితో సంబంధాలు కోల్పోయాను.

నేను మా ప్రిన్సిపాల్ గారిని సమీపించి నేను రాసిన సబ్జెక్టులో 4 మార్కులు కలిపితే ఉద్యోగం పొందగలనని చెప్పాను. అది నా చేతిలో లేదు దానికి బోర్డు వారి సమ్మతి కావాలన్నారు. ప్రిన్సిపాల్ గారు మరలా నన్ను సప్లిమెంటరీ పరీక్ష రాయమన్నారు. నేను ఆ పని చేయలేకపోయాను. గతంలో రాసిన అప్లికేషన్‌లో అబద్ధాలు రాసావని మనస్సాక్షి గద్దించింది. మూడు నెలలు గడిచాయి. ఒక ఆదివారం నాలో అంతరంగంలో తట్టుకోలేక దైవజనుని ఆశ్రయించి వివరాలు తెలిపాను. ఆ దైవజనుడు నాకు మంచి సలహా ఇచ్చాడు

ఆఫీసరు గారికి ఉన్నది చెప్పి వివరించమన్నారు. ఆత్మీయతలో బాగా బలం పొందుకున్నాను. నేను యం.టెక్ పరీక్షలు మొదటి శ్రేణిలో ఉత్తీర్ణుడనయ్యానని తెల్పుచూ నా పొరపాట్లన్ని ఒప్పుకున్నాను. అప్పటికే నేను రాసిన పరీక్ష పాసయ్యాను. ఆ తరువాత నా హృదయం తేలికయింది. నేను ప్రేమించే దేవున్ని మనసారా ప్రార్థించుకోగలిగాను. దేవుని సన్నిధి పెన్నిధిగా భావించాను.

ఈ పరిస్థితి తెలుసుకున్న నా స్నేహితులంతా నన్ను గద్దించారు. అసలే ఉద్యోగం లభించుట చాలా క్లిష్టపరిస్థితిలో ఉండగా నీ తప్పులు ఎందుకు

ఒప్పుకున్నావని అడిగారు. ఆ తరువాత ప్రభువు సన్నిధి కోరి నా అనుదిన ధ్యానాల సమయంలో దేవుని వాక్యం చదువుట ద్వారా దేవుడు తన మెల్లని స్వరంతో మాట్లాడాడు.

నీ కొరకు నేను కనిపెట్టుచున్నాను యథార్థతయు, నిర్దోషత్వమును నన్ను సంరక్షించును గాక. కీర్తనలు 25:21

నాలో గొప్ప స్థిరత కలిగింది. నా హృదయంలో ఉన్న సమస్త కలవరం తొలగి పోయింది. ప్రభువు చిత్తంలో జీవిస్తున్న నన్ను దేవుడు కనికరించాడు. నాకు ఉద్యోగం వచ్చిందనే ఉత్తరం అందుకున్నాను. ఆ ఆర్డరు దేవుని మహా కృపవల్ల పొందాను. ఈ అనుభవాన్ని బట్టి దేవుని మనసారా స్తుతించాను. ఆ తరువాత బైబిలు చదువుతుండగా జెరుబ్బాబెలుతో దేవుడు చెప్పిన వాగ్దానం చదివాను.

యెహోవా వాక్కు ఇదే శక్తిచేతనైననూ బలముచేతనైననూ కాక నా ఆత్మ చేతనే ఇది జరుగునని దేవుడు మాట్లాడాడు. దేవుడు సెలవిచ్చినట్లు నా జీవితాశయాలు నెరవేరాయి.



నేను నమ్మిన దేవుడు నన్ను బలపర్చాడు. కొన్ని వారాల తరువాత దయగల దేవుడు నాకిచ్చిన ఉద్యోగంలో చేరాను. దేవుడు తన చిత్తంలో నడిపించిన విధానాన్ని వివరించగలను. ఆ తరువాత సంవత్సరం క్యాంపస్ సెలెక్షన్ సమయంలో నా జూనియర్‌గా ఉన్న స్నేహితుడు నేను చేస్తున్న కంపెనీలో ఉద్యోగంలో చేరాడు. అతని అప్లికేషను గమనించగా ఫైనలియరు ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణుడైనట్లుగా తెలుపబడింది. క్రీస్తు అతనిలో మార్పు కలిగించాడని చెప్పాడు. అతని రక్షణానుభవం నా పట్ల శ్రద్ధ వహించే వ్యక్తిగా గుర్తించాను. 20 సంవత్సరాలుగా దేవునితో సహవాసం చేస్తూ ఎన్నో విషయాలు నేర్చుకుంటునే ఉన్నాను. దేవుని బహుగా ప్రేమించే సూజన్ అనే వ్యక్తితో నా వివాహం జరిపించారు. మా కుటుంబ జీవితాన్ని దీవించి ఇద్దరు అమ్మాయిలను షారోను ఎవాంజలిన్, కెజియా ఎవాంజిలిన్ అని పేర్లు పెట్టాము.



నా సాక్ష్యం చదువుతున్న మీ అందరు నా జీవితంలో అంతం వరకు విశ్వాసంలో కొనసాగాలని దయతో ప్రార్థించండి. క్రీస్తును తెలియని స్థితిలో ఉన్న నన్ను క్రీస్తు వెదకి రక్షించారు. దైవజనుల సలహా మేరకు ఆత్మీయ జీవితాన్ని సరిచేసుకొని భక్తితో కొనసాగు కృపనిచ్చి దేవుడు దీవించారు.

చదువులో తోడుగా ఉండుట, ఉద్యోగం లభించుట, వివాహం జరిగి ఇద్దరు పిల్లలను బహుమతిగా ఇచ్చారు. నేను నమ్మిన క్రీస్తు నన్ను ఎన్నడు సిగ్గు పడనీయలేదు. అనేక భయాలు, ఆందోళనలలో నన్ను ఆదుకొని ఆదరించారు.

ప్రియ చదువరీ, విగ్రహాలను నమ్మిన నేను సజీవుడైన దేవుని నమ్ముకొనుటకు దేవుడు నాలో విశ్వాసం కలిగించి రక్షించి నడిపిస్తున్నాడు. ఆయన బిడ్డగా మారి గొప్ప ధన్యత పొందాను. క్రీస్తే మార్గం, సత్యం, జీవమని నమ్మి అందరూ ఆయనను నమ్మి, ఆరాధించి సేవించాలని ప్రార్థిస్తున్నాను. ప్రభువు నిత్య సన్నిధి మనతో ఉండి నిత్యత్వం వరకు మనలను నడిపించును గాక. ఆమెన్

# 32. క్రీస్తు అనుచరుల ప్రేమ వారిజీవితం నన్ను ప్రభావితం చేయగా బాల్యంలో నేను క్రీస్తును రక్షకునిగా అంగీకరించాను. గొప్పగా ఆశీర్వదించగా అమెరికాలో స్థిరపడ్డాను

**మాధవి, అమెరికా, ఫోన్ నెం. 609-216-8534**

**స్తుతియాగము అర్పించువాడు నన్ను మహిమపరచుచున్నాడు. కీర్తనలు 50:23**

**పరిచయం:**

ప్రభువు నామమునకు స్తుతి మహిమ కలుగును గాక.



నా పేరు మాధవి. నేను సాంప్రదాయ హిందూ కుటుంబంలో జన్మించాను. నేను అన్నయ్య చాలా ఆప్యాయంగా పెరిగాము. బాల్యంలోనేక్రీస్తును అంగీకరించే ధన్యత ప్రభువిచ్చారు. చిన్నపుడు అమ్మమ్మగారు కృష్ణా జిల్లాలో పుటిగడ్డలో నివసించేవారు. అక్కడకు వెళ్ళి సెలవు రోజులలో ఆనందంగా గడిపేవారము. మా పెద్దమ్మ విధవరాలు, క్రీస్తును నమ్మిన విశ్వాసి, మాకు చాలా ప్రేమ పంచేది. మా అమ్మకు అక్కగారు, ఆమె ఇంట్లో సిలువలో క్రీస్తు పక్కన గొర్రె పిల్ల ఉండేది. నన్ను ఆకర్షించేది. అక్కడకు వెళ్ళినపుడు తీయని జ్ఞాపకాలతో ఆనందించేవారము. పెద్దమ్మ చాలా సహనంతో శాంతంతో ప్రశాంతతో ఉండుటకు కారణము ఆమె క్రీస్తును నమ్మి ఆయనను వెంబడించుట అని నేను అక్క గ్రహించాము. పెద్దమ్మ కుమార్తెలిద్దరికి వివాహాలు చేసారు. ఒక అన్నయ్య ఉన్నాడు. పెద్దమ్మ శాంతంగా చురుగ్గా ఉండేవారు. ఆధ్యాత్మికంగా మా ఇద్దరిలో వాక్యపు విత్తనాలు ఫలించాయి. సృష్టికర్త అయిన దేవుడు అక్కను నన్ను ఆకర్షించుకున్నాడు. నాకు 5 సంవత్సరాల వయసులో దేవుడంటే ఆసక్తి ఇష్టం అంచెలంచెలుగా పెరిగింది. క్రైస్తవ పరిచయస్తులు మమ్ములను చాలా ఇష్టపడేవారు. మేము క్రైస్తవ స్నేహితుల ఇంట్లో ఉండి వారి పాటలు చాలా ఇష్టపడేవారము. వారు మందిరానికి వెళ్ళినపుడు మమ్ములను మందిరానికి రమ్మని పిలిచేవారు. అక్కడ పాటలు విని వాక్యం విని ఆనందించేవారము. రక్షణ



కొరకు ప్రోత్సహించేవారు. మా నాన్న గారు తాతగారు పురాణాలు వేదాంతాలు బోధిస్తూ వివరించేవారు. చర్చి సమయంలో క్రైస్తవుల ఇంటికి వెళ్ళినపుడు వేరే చర్చికి వెళ్ళేవారు కూడా చాలా ఆప్యాయంగా ఆహ్వానించేవారు. మా తాతగారు పురాణాలు చెప్పేవారు గానీ ఆకర్షించ లేకపోయారు. ఆ ప్రాంతంలో ఆడుకుంటూ ప్రసాదం తీసుకొని తినేవారము. మా అమ్మ ఎక్కువగా పూజలు చేసేవారు కాదు. తాతగారు పెద్ద దీక్షలో పాల్గొనేవారు. దేవాలయాలు దర్శించేవారు. దేవుని మందిరానికి వెళ్ళిన గుర్తులు చాలా జ్ఞాపకంగా ఉండేది. దేవుని మందిరావరణంలో చక్కని పాటలు ఆరాధన ప్రార్థన నాకు ఇష్టమైన జ్ఞాపకాలుగా మిగిలాయి.

ఆదియందు వాక్యముండెను వాక్యం దేవుడైయుండెను. యోహాను 1:1

ఆ వాక్యం జీవం గలది. నాలో వాక్యం పని చేసింది. సండే స్కూలు చాలా ఇష్టపడేదాన్ని. వీటి విషయంలో ఆసక్తి ఇష్టత దేవుని మహా కృప వల్ల నేను క్షేమంగా ఉన్నానని నమ్ముతాను.

నా రక్షణానుభవం సువార్త వినుట ద్వారా కాదు గానీ దేవుని ప్రేమ నా హృదయాన్ని తాకింది. దేవుని ఉచిత కృప ద్వారా లభించేది గానీ ఒకరి ప్రోద్భలంతో జరిగేది కాదు. ఇద్దరు స్నేహితుల ప్రభావం ద్వారా రక్షణానుభవం పొందాము. నేను రెసిడెన్షియల్ స్కూల్లో 8వ తరగతి చదువుతున్న రోజుల్లో మున్ని, మాధవి అనే స్నేహితుల ద్వారా ఇంటికి వెళ్ళి పాటలు విని చాలా ఆనందించేదాన్ని. దేవా నేను పాపిని అనే మాటలో పాపిని అనే మాట నచ్చింది. ఆ పాట ద్వారా రక్షణ కార్యం జరిగింది. డిగ్రీలో కూడా మంచి స్నేహితులు దొరికారు. దేవుడు మమ్ములను వదిలిపెట్టలేదు. నా వివాహం మంచి వ్యక్తితో జరిపించారు. దేవుడు మా వివాహం దీవించి ఒక పాపను అనుగ్రహించారు. పాపకు 6 సంవత్సరాల వయసులో అమెరికా వెళ్ళే అవకాశం లభించింది. అమెరికాలో కుటుంబంగా స్థిరపడ్డాము. ఉద్యోగము 2008 అమెరికా ఆఫ్ యునివర్సిటీ మిచిగన్‌లో ఉండగా లభించింది. మా అక్క అప్పటికే అమెరికాలో స్థిరపడింది. నా భర్త సోదరులు కూడా అమెరికాలో ఉండుట నాకు ఆదరణ కలిగింది. నా పిల్లల భవిష్యత్తుకై అమెరికా మంచిగా ఉంటుందనే అభిప్రాయంతో దేవుని చిత్తం కొరకు ప్రార్థించాను. దేవుని మహా ఉచిత కృపను బట్టి చాలా సులువుగా ఆశీర్వాదాలను పొందుకోగలిగాను. ప్రార్థించుట తెలియకపోయినా చిన్న ప్రార్థనలు చేసుకొని దేవునిప్రేమ ద్వారా జవాబులు పొందుకునేదాన్ని. దేవునికి కృతజ్ఞతలు చెల్లించాను. మా అక్క నందిని ఆత్మీయంగా ఎదిగిన తీరును బట్టి నేను

కూడా దేవునిలో ఎదుగుటకు ఆరంభించాను. నాకొక రోల్ మోడల్ తల్లివలె నన్ను నడిపించేది. మా నాన్న గారు వివాహం సమయంలో మరీ విపరీత ధోరణితో నడుచుకోవద్దు అని చెప్పినపుడు నా అక్క ధైర్యపరచి సమయోచితంగా నడిపించింది. ఆ విధంగా దేవుని కృపను బట్టి నా భక్తిని నమ్మకాన్ని నా భర్త ఆటంకపరచలేదు ఆయనకు నమ్మకం లేదు నా భర్త పనిలో వీసాలు వర్క్ పర్మిట్ పై అమెరికా చేరాము. నా దీన ప్రార్థన వలన ఆయన సైంటిస్టు కాబట్టి ప్రోసెసింగ్ త్వరగా అయిపోయింది. దేవుని పాదాల చేరి అక్క నేను స్తుతి చెల్లించాము. 3 నెలల్లోనే మేము వీసా అందుకున్నాము. నాకు ఒక బాబును అనుగ్రహించారు. మా పాప మెడికల్ కాలేజిలో చేరింది. బాబు 11 సంవత్సరాల వయసు కల్గి ఉన్నాడు. నా భర్త స్వశక్తిని బట్టి అన్నీ సంభవిస్తున్నాయి అని అనుకోవచ్చు గానీ నేను మాత్రం దేవుని కృపగా నమ్ముతాను. నేను ఉద్యోగం లేక 7 సంవత్సరాలు ఖాళీగా ఉన్నాను. నేడు మంచి కంపెనీలో ఉద్యోగం పొందాను. మంచి ఇంటిని దేవుడిచ్చారు. నా భర్త న్యూ జెర్సీలో తాను తర్ఫీదు పొందిన శాఖలోనే మంచి ఉద్యోగిగా స్థిరపడ్డారు. నాకు క్రైస్తవ సహవాసం కరువైన సమయంలో న్యూజెర్సీలో మంచి ఆత్మీయత గల ప్రార్థనా సెల్ సభ్యులతో ఆర్గనైజర్‌తో పరిచయం దేవుడే కల్గించారు. నేడు ఆత్మీయంగా స్థిరపడు ధన్యతనిచ్చారు.

నా కుటుంబం కోసం అవసరాల కోసం భారంతో ప్రార్థన చేసే మంచి విశ్వాసాన్ని ప్రభువు దయచేసారు. నాకు చాలా అనుభవాలు దేవుడే నేర్పించారు. నేడు సమర్థవంతంగా 5 సంవత్సరాలుగా పని చేస్తూనే ఉన్నాను. జ్ఞానవంతురాలు తన ఇల్లు కట్టుకొనును అనే వాగ్దానం ఆధారంగా ప్రభువు అభివృద్ధినిచ్చి దీవిస్తున్నారు. అన్ని విషయాల్లో నన్ను ప్రభువు దీవించారు. ఆత్మీయంగా అభివృద్ధి పర్చారు. బండపై నా అడుగులు స్థిరపరిచారు. నేను ఒంటరిగా ఉన్నా నా భర్త కొరకు, ఇంటి వారి కొరకు భారంతో ప్రార్థన చేయుట నేర్పించారు. నేను మా అక్క బాల్యంలోనే రక్షణ పొంది అతి విలువైన ఆత్మీయ అనుభవం పొందామని తెలియజేసి దీవిస్తున్నాము. దేవుని రాజ్యాన్ని ఆయన నీతిని వెదకుచూ ఆత్మీయంగా ఫలాలను ఇవ్వాలని నేర్పిస్తూ ముందుకు సాగే కృపను దేవుడు అనుగ్రహించాడు.

అనేక మేలులతో నింపుతూ విడువకుండా నమ్మకంగా క్రీస్తుతో కొనసాగే ధన్యత ఇస్తారు. రుచి చూచి ఎరిగితిని యెహోవా ఉత్తముడనియు అని అనుభవంలో నాకు నేర్పించి ఇహలోకపర ఆశీర్వాదాలు కూడా ఇచ్చి దీవించారు. మా విషయాల్లో దేవుని ప్రణాళికను బట్టి నడిపించారు. ఆత్మీయంగా బలపర్చి, స్థిరపర్చి, దీవించారు.



మా జీవితాలలో అనేకుల ఆత్మ రక్షణ కొరకు ప్రార్థన చేసే భారమిచ్చారు. నా జీవితంలో చేసిన కార్యాలను బట్టి నిండు కృతజ్ఞతలు చెల్లిస్తున్నాను. అక్కను తన బిడ్డలను దేవుడు దీవించాడు. నీ స్వరం రేడియో ద్వారా నాకిచ్చిన ఈ అవకాశం బట్టి కృతజ్ఞతలు చెల్లిస్తున్నాను. పెనుయేలు ప్రార్థనా సహవాసంలో స్థిర సభ్యురాలనై అన్ని కార్యక్రమాల్లో పాల్గొంటూ బైబిలు స్టడీలో వాక్యం ప్రకటించే స్థాయికి దేవుడు దీవించారు. పెనుయేలు నాయకులకు, సభ్యులకు నా కృతజ్ఞతలు. లిఖిత రూపంగా రూపొందించ బడిన ఈ సాక్ష్యం అనేకులకు ఆశీర్వాదకరంగా ఉండాలనీ నా దీన ప్రార్థన దేవుడు అందరినీ దీవించును గాక. ఆమెన్.

# 33. క్రీస్తును రక్షకునిగా స్వీకరించి ఆయన సేవలో తిరుపతిలో సంఘం స్థాపించి క్రీస్తు చేతిలో బలమైన సాధనంగా స్థిరపరచి దీవించారు.

డా॥ వై. కోటి లింగారెడ్డి గారు, తిరుపతి, 9985823127

"యెహోవా నీ కార్యములు ఎంత దొడ్డవి నీ ఆలోచనలు అతి గంభీరములు"
– కీర్తనలు 92:5

**పరిచయం:**



ప్రభువు నామములో అందరికి వందనాలు

వేమిరెడ్డి రామి రెడ్డి మరియు కోటమ్మ దంపతులకు 1959లో జన్మించాను. బాల్యం ప్రకాశం జిల్లా గిద్దలూరు తాలుకా రామిరెడ్డి పాలెం అనే చిన్న గ్రామంలో గడిపాను. 1972లో ఆంధ్రాకు చేరాను. 48 ఎకరాల మెట్ట పొలాలలో మెట్ట పంటలు కాయ ధాన్యాలు పండించి ఆ ఆదాయముతో జీవించేవారము. తల్లిదండ్రులు పాడి పంటలతో వ్యవసాయం మీద గడిపేవారు. విగ్రహాలను ఆరాధించేవారు. 1969లో నాకు 10 సంవత్సరాల వయసులో నా తండ్రి మరణించారు. ముగ్గురు సోదరీలు ఇద్దరము సోదరులము 5 మందిమి తల్లితో చాలా బాధలను ఎదుర్కొన్నాము. మా బంధువులు పొలాల తగాదాలతో విసిగించేవారు.

**విద్యాభ్యాసము:**

చదువు పట్ల ఆసక్తితో అక్క బావ గార్ల దగ్గర 10వ తరగతి పూర్తి చేసి ఇంటరు వి.కె.ఆర్ కాలేజిలో గన్నవరం, కృష్ణా జిల్లాలో పూర్తి చేశాను. 5 సంవత్సరాల వెటర్న డాక్టరు కోర్సు చదివాను. 1980లో కాలేజిలో జనరల్ సెక్రటరీగా ఎన్నుకోబడి గౌరవం పొందాను. కొన్ని రాజకీయ గొడవలలో కేసు పాలయ్యాను. అందరం చెదిరిపోయాము చేదు అనుభవాలు చవి చూచాను. పి.జి. కోర్సు పూర్తి చేశాను. నాకు నేర భావన, ఒంటరితనం బాధించగా మా అక్క వద్దకు నంద్యాల చేరాను.

ఇద్దరు అక్కలు స్నేహితుల హెచ్చరికతో ప్రభువును నమ్మి విశ్వాసులుగా జీవించేవారు. వారు క్రీస్తే నిజరక్షకుడని చెప్పగా నా దేవుళ్ళను తలస్తూ ఎవరిని పూజించాలో అర్థమయ్యేది కాదు. గవర్నమెంట్ ఉద్యోగానికి ఆటంకం కలుగుతుందనే



భయం వెంటాడేది. ఒకసారి అక్కయ్యలు ప్రార్థనా మందిరానికి ఆహ్వానించారు. అక్కడ బ్రదర్ యస్. ప్రభుదాస్ గారు ప్రార్థనా కూటాన్ని నడిపించి వాక్య పరిచర్య చేసారు.

యవ్వనుడా ! నీ యవ్వనమందు సంతోషపడుము. అయితే వీటన్నిటి బట్టి దేవుడు నిన్ను తీర్పులోనికి తెచ్చునని జ్ఞాపకముంచుకొనుము. ప్రసంగి 11:9, 1తిమోతి 1:15 ఆధారంగా నేను పాపినని గుర్తించాను. ఎవరూ నా పాపాలు క్షమించలేరు గానీ క్రీస్తు క్షమించగలడు.

యోహాను 3:16-17 ఆధారంగా రక్షణ స్థిరతను పొందాను. నా కోర్టు విషయం పెద్దలతో కలిసి ఒప్పుకొని పూర్తి విడుదల పొందాను.

నా సన్నిహిత స్నేహితుడు 1985లో కేన్సరు వ్యాధితో మరణించాడు. అద్భుతంగా మా స్వకీయులందరూ రక్షింపబడి క్రీస్తునే వెంబడించుటకారంభించారు.

**వివాహానుభవాలు :**

రోమా 8:28 ఆధారంగా దేవుని ప్రేమించువారికి అనగా దేవుని సంకల్పం చొప్పున పిలువబడిన వారికి సమస్తము సమకూడి జరుగును గనుక నాకు మంచి సహకారిగా భార్యను దేవుడనుగ్రహించాడు. 1979లో డాక్టరు కోర్సులో ఉండగా చాలా చిన్న వయసులో 20వ యేట మంచి సంబంధమని మా తల్లిగారు ఇష్టపడ్డారు. ఎంగేజ్‌మెంట్ జరిగింది. నా కాబోయే భార్యకు క్రీస్తును నమ్మిన అనుభవాలు తెలిపాను. ఆమె ఇంటివారు క్రైస్తవ వివాహానికి సమ్మతించలేదు. ఎవరు వచ్చినా రాకపోయినా నాతో వివాహం జరుగుటకు ఆమె ఇష్టపడగా పెద్దలు క్రైస్తవ వివాహం జరిగించారు. నా చెల్లికి రెడ్డి కులం నుండి క్రైస్తవుడైన అక్కమల్ రెడ్డి గారితో వివాహం జరుగుట ఆనందం కల్గించింది.

**కుటుంబ జీవితం ఉద్యోగం :** నేను నా భార్య తిరుపతిలో కొత్త కాపురం పెట్టాము. నా పి.జి. కోర్సు పూర్తి చేశాను. అమ్మాయి పుట్టింది సుధాసలోమి అని పేరు పెట్టాము. 1984లో కారుమంచిలో ఉద్యోగం వచ్చింది. హరిజనవాడకు ప్రార్థనకు వెళ్ళుచూ ఆరాధనలో పాల్గొనుట సాక్ష్యం చెప్పుటకు తర్ఫీదు పొందాను నా భార్యకు విగ్రహాలు విలువలేనివని కీర్తన 115 ద్వారా వివరించాను.

ఆమె క్రీస్తును అంగీకరించింది. ఇద్దరము ప్రభుదాసు గారి ద్వారా నీటి బాప్తిస్మం పొందాము. మూసీ నదిలో తీసుకున్నాము సాక్ష్యం చెప్పాము. గుంటూర్ లామ్ ఫామ్‌లో ఉద్యోగం చేయు అవకాశం లభించింది. 1985లో రెండవ బిడ్డ

సుమకీర్తన జన్మించింది. 1984లో గుంటూరులో మరనాథ సహవాసం లభించింది. 1986లో తిరుపతిలో ఉద్యోగంలో స్థిరపడ్డాను. బ్రదరన్ సహవాసానికి వెంకటగిరి వెళ్ళేవారము. ఆరోజుల్లో పాల్ రెడ్డి గారు, కాశీ రెడ్డి పరీక్ష పేపరు దిద్దుటకు వచ్చేవారు కొందరం కలిసి బైబిలు స్టడీలో పాల్గొనేవారము. అటు తరువాత 1986 డిసెంబరు నెల 21వ తేదీ మా ఇంటిలో ప్రభుదాస్, నంద్యాల వారి ద్వారా ఆరాధన ప్రారంభించాము.

**తిరుపతిలో మొదటి సారి ఆరాధన ఆరంభించుట :**

ఆరాధనలకై చంద్రగిరి, రేణి గుంట నుండి విశ్వాసులు రావడం ఆరంభించారు. ఇమ్మానుయేలు స్కూలు వద్ద ఆరాధనను మార్చినాము. ఆ స్థలం వాడరాదని వ్యతిరేకత చూపారు. నాకు కుమారుడు సైలస్ పుట్టాడు. ప్రత్యేక స్థలం కొని ఆరాధన ఆరంభించాము. 1991 మాధవ నగర్‌లో 4 సెంట్ల భూమి 26 వేల రూపాయలకు కొని అటు పిమ్మట విస్తరించగా 15 సెంట్లు కొని 400 మంది కూర్చునే విధంగా 2006లో మందిరము పూర్తి చేశాము. ప్రభుదాసు గారిని, శ్యాంబాబు గారిని ఆహ్వానించి మందిరాన్ని ప్రారంభించాము సమీపంలో రేణి గుంట, మంగళం, చంద్రగిరి, కరకంబాడి మొదలగు కొన్ని ప్రాంతాలలో సహవాసాలు ఏర్పరచాము. వార కూడికలు జరిగేవి. మా పరిచర్య క్రీస్తు కొరకు చాలా నమ్మకంగా కొనసాగించాము. మా కుటుంబాన్ని ప్రభువు దీవించారు.

సుధాసలోమి అమెరికా టెక్సాస్‌లో నివసిస్తుంది. సుమ రెండవ అమ్మాయి నాస్‌వెల్లి అమెరికాలో ఉంది. కుమారుడు సైలస్ అభిషేక్ బెంగళూరులో నివసిస్తున్నారు. నేను నా భార్య కృష్ణవేణి సంఘ సేవలో నిమగ్నమయ్యాము. ఉద్యోగ ధర్మాలు నిర్వహిస్తూనే దైవ సేవను నమ్మకముగా కొనసాగిస్తున్నాను. తిరుపతి ప్రాంతంలో మా సేవ కొనసాగునట్లు మా కొరకు ప్రార్థించండి. భక్తి గల పిల్లలకు క్రీస్తును నమ్మిన కుటుంబంలో వ్యక్తులను వివాహం చేయుటకు క్రైస్తవ పద్ధతిలో చేయుటకు ప్రభువు దీవించి ప్రేమించినందుకు దేవునికి కృతజ్ఞత కల్గి ఉన్నాను. మా వియ్యంకులు గారు శ్రీవేణుగోపాల్ రెడ్డి గారు ఘనమైన ప్రభువు సేవలో ఉండి అనేక మంది వ్యాఖ్యాలను అనేకులు వినేటట్లు చేస్తున్నారు సేవ భారము కల్గియున్నారు. ఈ నా సాక్ష్యం వారి ద్వారా పుస్తకంలో ప్రచురణ చేయుటకు సిద్ధపరచిన దేవునికి స్తుతి స్తోత్రములు అందరినీ ప్రభువు దీవించును గాక. ఆమెన్.



# 34. సజీవుడగు క్రీస్తు ప్రభువును ఎందుకు విశ్వసించానో నా స్వీయ సాక్షము ద్వారా దేవుని ఘనపర్చగలను

**– చంద్ర శేఖర్ అన్నంబొట్ల, లండను**

**యెహోవా మహాత్యం గలవాడు ఆయన అధిక స్తోత్రం పొంద దగినవాడు. సమస్త దేవతల కంటెను ఆయన పూజనీయుడు. – కీర్తనలు 96:34**

**పరిచయం:**



నేను నమ్మిన క్రీస్తుకు సదా స్తుతి చెల్లిస్తున్నాను. నా పేరు చంద్రశేఖర్ సాంప్రదాయ హిందూ కుటుంబంలో పూజారుల వంశంలో డిసెంబరు 10 1977 సం॥ జన్మించాను. ఎక్కువ పూజలు, వ్రతాలు, నోములు చేస్తూ దైవ భక్తి గల కుటుంబంలో పుట్టి పెరిగాను. మా తల్లి ఎక్కువగా పూజలు చేసేది. అమ్మ నాన్న చెప్పినట్లు పూజలు చేసేవాడిని. మంచి అలవాట్లు కలిగి ఎవరితో గొడవలు పెట్టుకొనక చెడు స్నేహాలకు దూరంగా ఉండి మంచి బాలుడుగా పెరిగాను. నా బాల్యమంతా దు:ఖం శ్రమ బాధ, లేమితో గడిపాను.

ఆనందమంటే తెలియని రీతిగా గడిపాను. భయం, దిగులు, విచారముతో ఉండేవాడిని. గొప్ప విద్యావంతుడు, గొప్ప ఉద్యోగం చేసే మా నాన్న భయకరంగా త్రాగుతూ డబ్బు ఖర్చు పెట్టేవాడు. మా నాన్న ఇంటికి వచ్చే సమయంలో నేను మా అక్క దాక్కొని ఉండేవారము. భయంగా ఉండేది. బయట ఆటలాడుకునే సమయంలో పారిపోయి ఇల్లు చేరుకునేవారము. మా తల్లి చాలా సహనంతో నాన్న బలహీనతలన్ని క్షమించి మమ్ములను చాలా జ్ఞాన వివేకముతో పెంచింది. మా నాన్న జీతం ఇంటికి తేకుండా త్రాగుడు కొరకు ఖర్చు పెట్టుచుండగా మాకు ఇంట్లో అమ్మ అక్క నేను తినడానికి భోజనం ఉండేది కాదు. మందు తాగని రోజు ప్రేమతో మాట్లాడేవారు, మాపై ప్రేమ ఉండేది కాని త్రాగుడు మానలేకపోయేవారు. ఈ క్లిష్టమైన పరిస్థితులలో చాలా భయంతో జీవించే రోజుల్లో చాలా అవసరాలుండేవి. అట్టిలేమిలో జీవించిన బాల్యం బాధకరంగా ఉండేది. మా నాన్న జీతం పూర్తిగా ఖర్చు పెట్టినను మాతల్లిని కొట్టి డబ్బులు కావాలని వేధించి గొడవ పెట్టుకునేవారు. నా బాల్య దినాల్లో, హిందువులు, ముస్లిములు, క్రైస్తవులను గూర్చి తేడాలు కూడా తెలియదు. నాకు

తెలిసినదేదనగా దుర్గ దేవత ఆంజనేయులు, వెంకటేశ్వర్లు దేవుళ్ళను మాత్రమే పూజలు చేయుట మాత్రమే గనుక వారిని బహు భక్తితో ఆరాధించేవాడిని. సర్వ శక్తి గల దేవుని దృష్టి నాపట్ల ఉండుట వల్ల నా కుటుంబం పట్ల ప్రత్యేక ప్రణాళిక కల్గియున్నారు. గనుక నిత్య జీవమునకు వారసులుగా ఉండుటకు నన్ను ఎన్నుకొన్నారు. మా నాన్న భయంకర స్థితి నుండి రక్షణానుభవాన్ని ఇచ్చి చాలా ఘనపరిచారు. ఆరోజుల్లో నెల్లూరు జిల్లా కావలి నుండి ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న గుంటకల్లుకు బదిలీ చేసారు. అది అనంతపురం జిల్లాలో ఉంది. మా ఇంటిలోని సామాన్లు మొత్తము తీసుకొని పోవుటకు గుంటకల్ నుండి కావలి వచ్చిన లారీ డ్రైవరు మంచిక్రైస్తవ విశ్వాసి గనుక చాలా సహాయం చేసాడు.

క్రీస్తును మా కుంటుంబానికి పరిచయం చేయుటకు డ్రైవరు సహాయ పడుట మా సామానులు గుంటకల్ చేర్చు సమయంలో తిమోతి పేరు గల క్రైస్తవ డ్రైవరు సువార్త గురించి మా నాన్నతో మాట కలిపాడు. ఆ తరువాత వారి కుమారుడు బోయజు నాతో స్నేహంగా ఉంటూ మందిరానికి ఆహ్వానించారు.

నేను 13 సం॥ల వయసులో ఉండి మొదటి సారి క్రైస్తవుల మందిరానికి వెళ్ళాను. పాస్టరుగారు బైబిలులో కొన్ని సంగతులు బోధించారు. బైబిలులో నుండి క్రీస్తు చేసిన అద్భుతాలలో ఐదు రొట్టెలు, రెండు చేపలు 5 వేల మంది పంచి పెట్టుట గురించి చెప్పారు. నాకయితే వేదాలలో పురాణాలలో కథలాగ అనిపించింది. నాకయితే గుంటకల్ ప్రాంతంలో జీవించుట ఆనందంగా హాయిగా ఉందని భావించాను. మా నాన్నగారికి త్రాగుడు వ్యసనం అధికమై ఉద్యోగ ధర్మం నిర్వహించలేకపోయారు. ఉద్యోగంలో నుండి వివిధ ప్రాంతాలకు బదిలీ చేసేవారు. ఆ ప్రాంతాలు వెళ్ళకుండా తప్పించుకొని అధికారులకు అవిధేయుడయ్యాడు. నాన్న గారికి జీతం రానందున చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నాము. ఒక సంవత్సరమంతా ఉద్యోగంలో లేరు. ఆ కఠినమైన పరిస్థితులలో దేవుడు కావాలనిపించింది. రక్షణ కార్యం మా కుటుంబంలో ఆరంభమయింది. మా ఇంటిలో సామానులెన్నో అమ్మవలసి వచ్చింది. మా నాన్న త్రాగుడు వలన ఇంటిలో వస్తువులన్నీ పోగొట్టుకున్నాము. మా అమ్మ ఏ దేవుడు కరుణిస్తాడో అని అధిక పూజలు చేస్తూ ఉపవాసాలు ఉండేది. మా కుటుంబంలో అందరం పూజలు చేస్తూ మా కష్టాలు తీర్చాలని దేవుళ్ళకు మొక్కాము ఏ దేవుడు దయ చూపలేదు. మేము అన్నం కొరకు ఆశిస్తే బియ్యం లేక మంచి నీరు తాగి పస్తులుండేవారము. మా తల్లికి కోపం వచ్చి విగ్రహాలను విసిరిపడేసింది. నాకయితే ఏదోవిధంగా డబ్బులు లభించి అప్పులు తీరుతాయన్న ఆశ ఉండేది. తలచుకుంటే కన్నీరు ఆగకుండా వచ్చేది అంత దు:ఖంతో కాలం గడిపాము.



కొన్నిసార్లు పక్కింటికి వెళ్ళి బియ్యం కావాలని అడిగినపుడు వారు చాలా హేళన చేసి చులకనగా చూస్తూ మీ నాన్నను త్రాగుడు మానుకోమని మీరైనా చెప్పుకోరాదా ఈ హీన స్థితి ఎందుకు అని చెప్పేవారు. మా నాన్న తోటి వారిని పని చేసేవారిని సిగరెట్లు అడిగేవారు వారంతా నన్ను చూచి మీ నాన్న ఏ స్థితికి దిగజారిపోయాడో చూడరా అని ఎగతాళి చేసేవారు. చాలా ఏడుపు వచ్చేది. దారిలో బీడిలు పోగు చేసి ఇచ్చేవాడిని. మా బంధువులు దూరంగా జీవించేవారు మీకు మంచిరోజులు తరువాత వస్తాయిలే అనేవారు ఏ ఒక్కరు తగిన ఆర్థిక సహాయమందించలేదు. ఉచిత సలహాలిచ్చేవారు దూరంగా నివసించుటను బట్టి క్రీస్తును నమ్ముటకు వీలయిందని నేను భావిస్తున్నాను. మా తల్లి మాత్రము నిరాశతో మా నాన్నలో ఏ మార్పు రానందు వల్ల ఆమె ఆత్మహత్య చేసుకొని మరణించదలచినపుడు ఆయన పిల్లలను చూచుకోగలడని నమ్మి ఆత్మ హత్య ప్రయత్నం చేసింది. అదే సమయంలో దేవుని గొప్ప ప్రణాళిక ప్రకారం మా పెద్దమ్మ విజయవాడలో నివసిస్తూ ప్రక్క వారి సువార్త వలన క్రీస్తును నమ్మి ఆరాధనలలో పాల్గొని సువార్త గురించి తెలుసుకున్నది. బైబిలు చదువుట, ప్రార్థించుట మందిరంలో సహవాసం వల్ల చాలా ధైర్యం కలిగేటట్టు మా అమ్మకు ఉత్తరం రాసింది.

చెల్లి నేను నమ్ముకున్న క్రీస్తు గొప్ప దేవుడు సజీవంగా ఉన్నాడు, మన ప్రార్థనలు విని జవాబిస్తాడు, ఆయనే నిత్య జీవమిచ్చి పరలోకవాసుల్ని చేస్తాడు. మీరు చాలా దీన స్థితిలో ఉన్నారు గనుక క్రీస్తును నమ్మండి, అని ఉత్తరం వ్రాయగా మా తల్లిదండ్రులు ఇష్టపడలేదు. క్రైస్తవులంటే చాలా చిన్న చూపు ఉండేది. ఒకసారి ఆమె స్వయంగా వచ్చి దగ్గరుండి సువార్త బోధించి ప్రార్థించింది.

ప్రార్థన శక్తి గలది గనుక మా తల్లిదండ్రులకు ఆసక్తి కలిగింది. ప్రభువు కష్టాల నుండి తప్పించి మంచి రోజులిస్తారని నమ్మారు. ప్రార్థన చేయాలని నిర్ణయించుకున్నారు. మా నాన్న గతంలో గుంటకల్లు వచ్చు ప్రయాణంలో తిమోతి గారి మాటలు గుర్తుకు వచ్చాయి, ఆయనను పిలిపించి వారు ఏ చర్చికి వెళ్తారో తీసుకొని వెళ్లమని అడిగారు.

## 4. మా కుటుంబం క్రైస్తవ విశ్వాసంలోకి ప్రవేశం ఆరంభమయింది.

మా తల్లిదండ్రులు అక్క చర్చికి వెళ్ళి నమ్మకం కలిగి ఉన్నారు గాని నేను 10వ తరగతి చదువుకొనుటకు నెల్లూరు వెళ్ళవలసి వచ్చింది. మరొక పెద్దమ్మగారి ఇంట్లో చాలా విగ్రహాలు ఉండేవి. ఆమె వేదాలలో శ్లోకాలు వివరించిచెప్పేది.

నాకు ఆంజనేయులు అంటే ఇష్టము ఆ దేవుని మా నాన్నను మార్చమని చెప్పేవాడిని. కష్టాలు తీర్చమని పూజలు చేసేవాడిని. మా పెద్దమ్మ సంతోషిమాత కథలు చెప్పి ఆంజనేయులను రోజుకు 3 సార్లు పూజలు చేయమని చెప్పేది. అలానే చేస్తూ గడిపాను. మా అమ్మ నన్ను చూడడానికి వచ్చి క్రీస్తు మంచి రక్షకుడు మంచి దేవుడు మేము నమ్ముకున్నాము మీరు కూడ నమ్మండని చెప్పింది. హీన జాతి దేవుడు నాకు వద్దని నిరాకరించాను. మా పెద్దమ్మ సోది చెప్పేవారి దగ్గర భవిష్యత్తు చెప్పించింది. మా పెద్దమ్మ పూజలు చేసి కథలు చెప్పిన తరువాత భోజనం పెట్టి స్కూలుకు పంపేది. ఒక రాత్రి నాకు కలలో మిద్దెపై ఉండగా కింద కొందరు జనాలు నిలిచి సువార్త చెప్తుండగా నాది పెద్ద కులము తక్కువ కులం వారి దేవుని స్వీకరించుట ఎందుకని భావించాను. 10వ తరగతి పరిక్షలు రాసిన తరువాత మా నాన్నగారు ఇంటికి తీసుకొని వెళ్ళారు. ఇంట్లో వారి నమ్మకాలు, మాటలు కొత్తగా తోచాయి. బైబిలులోని వాక్యాలు ఇంట్లో ఫ్రేములలో ఉండుట కొత్త స్నేహితులంతా క్రైస్తవులుగా కనిపించారు. క్రైస్తవులు మాతో సన్నిహితంగా ఉండుట నాకు మొదటి అనుభవం అయింది. మా తల్లి బైబిలు గురించి బోధించసాగింది. బైబిలు మొత్తం కథలే ఉంటాయి అన్నాను మహా భారతం రామాయణంలో లాగే కథలు ఉన్నాయి కద! అన్నాను. మా చుట్టు పక్కల అందరు క్రైస్తవులే కనిపించారు. నా తల్లి అత్యాసక్తితో నాలో క్రీస్తును గురించి అవగాహన కల్గించాలని చాలా తాపత్రయపడేది. బాబు ఈ వాక్యం చదువుకో అని బైబిలు ఇచ్చింది. క్రీస్తు వాక్యం ద్వారా మాట్లాడుతారని తెలిపింది. నేను పూజలకు వెళ్ళలేను గనుక చర్చికి వెళ్లడం తప్పేది కాదు. గతంలో స్వామి ఆంజనేయ దండకం చదువుకో అని చెప్పినందున చాటున చదువుకునేవాడిని. నాలో క్రీస్తుపై నమ్మకం కలిగించాలని పరవస్తు సూర్యనారాయణగారు క్రీస్తును నమ్మిన తరువాత తన సాక్ష్యాన్ని ఆధ్యాత్మిక సత్యాలను రచించిన పుస్తకం ఋజుదర్శిని పుస్తకాన్ని చదువుకొమ్మని ఇచ్చింది. అమ్మ ఇచ్చిన బైబిలు, ఋజుదర్శిని చదువుటకారంభించాను. ఆసక్తిగా చదువు తుండగా బైబిలు వాక్యం నన్ను ఆకర్షించింది.

కాబట్టి మీరు ఆయన రాజ్యమును నీతిని వెదకండి అపుడవన్నియు మీకు అనుగ్రహింపబడును. మత్తయి 6:33

దేవుడే నాతో సవాలు చేస్తున్నాడని తోచింది. నేనే దేవుని వెదకి కనుక్కొవాలని తోచింది. దేవుని మాటలు సత్యమని తోచింది. నా నీతిని వెదకి ఏదైనా తప్పు ఉన్నదా అని చూచాను. ఇంత ధైర్యంగా తెలిపిన దైవం లేదని గ్రహించాను. అందరు



పాపం చేసినవారే నీతిమంతుడొక్కడు లేదు. క్రీస్తు నీతి గలవాడు నేను ఆయనను వెంబడించాలని కోరుకున్నాను. క్రీస్తు చెప్పినట్లు ఆయనే మార్గం, సత్యం, జీవం అన్నారు కద, నేను క్రీస్తును నమ్మి ఆయన చెప్పినట్లు నడిస్తే నాకు మంచి పేరు లభిస్తుందని తలంచాను. ఆ దేవుడే నేను వెళ్ళవలసిన మార్గాన్ని చూపితే అదే మార్గంలో నడువగలనని నిర్ణయించుకున్నాను. శ్రీపరవస్తు గారి పుస్తకంలో శ్లోకం చదవగా సర్వలోక పాపపరిహారార్థం రక్త ప్రోక్షణ మవశ్యం అని రాసి ఉంది. అదే పుణ్యదాన బలియాగం అని ఉంది. క్రీస్తు కార్చిన రక్తం మాత్రమే పాపం నుండి విమోచన కల్గించగలదని నమ్మాను. మా తల్లి నన్ను సంప్రదించి దేవుని ఏరీతిగా ప్రార్థించాలో తెలిపింది. ప్రభవా నేను పాపిని నీవే నిజ దేవుడవని గ్రహించలేక నిజము కాని దేవుళ్ళను పూజించాను నీవు కార్చిన పరిశుద్ధ రక్తంలో కడిగి నన్ను పవిత్రపరచండి అని ప్రార్థించాను. క్రమంగా చర్చికి వెళ్ళుటకు నిర్ణయించుకున్నాను. సంఘంలో విశ్వాసులు నా ఆధ్యాత్మిక ఎదుగుదల కొరకు మంచి హెచ్చరికలనందించారు. చాలా ప్రేమ చూపేవారు. మా నాన్న గారు క్రీస్తును నమ్మారు గాని ఆయన బలహీనతల నుండి పూర్తి విడుదల పొంద లేదు. మా తల్లి, అక్క, నేను కలిసి రోజుకు 3 సార్లు ప్రార్థించాము ఇంట్లో ఆర్థిక స్థితి బాగులేకపోయినా ఆహారం లేకపోయినా విశ్వాసాన్ని కాపాడు కున్నాము. మా ప్రార్థనలు ఆలకించి మా నాన్న బలహీనతలను తీసేసారు. సరిగ్గా 1995వ సంవత్సరం నాటికి మా తండ్రి పూర్తిగా తన బలహీనతలను పాపాలను క్రీస్తు నామంలో ప్రార్థించి క్షమాపణ కోరి అద్భుత రక్షణానుభవం పొందారు. మా నాన్నగారు అక్క కూడ నీటి బాప్తిస్మం పొందారు.

యోసేపు ఫలించెడి కొమ్మ ఊట వద్ద ఫలించెడి కొమ్మ దాని రెమ్మలు గోడ మీదికి ఎక్కి వ్యాపించెను. ఆది 49:22

యోసేపు ఫలించెడి కొమ్మగా దీవించబడినట్లు మా కుటుంబం ఆత్మీయంగా శారీరకంగా గొప్పగా ఆశీర్వాదాన్ని పొందాము.

నా యవ్వన కాలములో శోధనలు, బాధలు ఎన్నో ఎదుర్కొన్నాను గాని దేవుని వాక్యం ద్వారా వాటిని జయించాను.

యవనస్థులు దేనిచేత తమ నడత శుద్ధిపరచు కొందురు? నీ వాక్యమునుబట్టి దానిని జాగ్రత్తగా చూచుకొనుట చేతనే గదా? కీర్తన 119:9

ఆ రోజుల్లో ఎక్కడైనా వాక్య పరిచర్య జరిగినపుడు ఎంత దూరమైనా, శ్రమ

అయినా పాల్గొని ఆత్మీయ బలాన్ని పొందుకొనుట ఆ వాక్యమే నన్ను బ్రతికించి కాలు జారునని తలంచగా వాక్యం నన్ను బలపర్చింది. భక్తి జీవితం నుండి వెనుకకు మరల లేదు. హిందూ దేవుళ్ళవైపు చూడలేదు. జీవజలముల ఊట అయిన క్రీస్తునే సేవించుట కారంభించాను. ఆయనే నిజ దేవుడని దృఢంగా నమ్మి నమ్మకంగా వెంబడించసాగాను. నేను 10వ తరగతి చదివిన తరువాత నాన్న గారి సంపాదన లేని రోజుల్లో తగిన చిన్న ఉద్యోగం చేసుకోదలచిన రోజుల్లో దేవుడు కనికరించి నా చదువును కొనసాగించాడు

మా నాన్న పదవి విరమణ తరువాత క్రీస్తుకు ఘనమైన సాక్షిగా నిలిచి అనేక ప్రాంతాలు దర్శించి తన గొప్ప సాక్ష్యము ప్రకటిస్తూ సువార్త ప్రకటనలో పరిశుద్ధాత్మ సహకరించగా గణనీయమైన సేవ చేసారు. ఎందరో దైవజనుల పరిచయాలతో కలిసి పని చేసారు. వీరిలో దైవజనులు శ్రీ వేణు గోపాల్ రెడ్డి ప్రముఖులు. ఎన్నో సంఘాలు స్థాపించారు, ఎందరికో సేవలో ప్రోత్సాహాన్ని అందించారు నాన్న గారు స్వయంగా దూర ప్రయాణాలు చేసి దేవుని సేవ కొనసాగించారు. నేనుపి.జి కోర్సు చదివి మంచి ఉద్యోగం సంపాదించుకోగలిగాను. నా స్నేహితులు అనుభవం ఉందని రాస్తే ఉద్యోగం వస్తుందని ప్రోత్సహించారు. నేను ఆ రీతిగా చేయను నేను నమ్మిన దేవుడు తగిన కాలంలో ఇస్తారని చెప్పాను. అదే రీతిగా నా విశ్వాస జీవితంలో దేవుడు దీవించి ఉద్యోగమిచ్చారు. దేవునిచే పొందిన ఆశీర్వాదము స్థిరమైనది.

ఎవని మనసు ఆయన మీద ఆనుకుంటుందో వారిని పూర్ణశాంతి గలవానిగా చేస్తాడు. ఉద్యోగ పరంగా ఎన్నో దేశాలు దర్శించే ధన్యత ఇచ్చి నా ప్రభువు నన్ను దీవించారు. నేను నమ్మిన క్రీస్తు వాక్యం ద్వారా స్పష్టంగా మాట్లాడగలరు.

**వివాహానుభవం:**

దేవుని చిత్తముపై ఆధారపడినచో నాకు మేలైనది ఇస్తారని గ్రహించాను. మొదట ఒక సంబంధం వచ్చినపుడు ప్రార్థించగా అది ఆయన చిత్తం కాదన్నారు దేవునికి ఒక ప్రణాళిక ఒక ప్లాన్ ఉంటుంది. ప్రతి విశ్వాసికి ఆయన దాచిన మేలు గొప్పది గనుక దేవుడే పునాది కట్టబడిన గృహము పరలోకపు గవిని కాగలదు. నేను దేవుని చిత్తం కనిపెట్టు రోజులలో అవమానాలపాలయ్యాను. చాలా హేళన చేసేవారు. ఓర్పుతో కనిపెట్టాను. 4 సంవత్సరాలు కనిపెట్టిన తరువాత ఆదాముకు హవ్వను జతపర్చినట్లు అద్భుతంగా మంచి విశ్వాసి విద్యావంతురాలు, మృధు స్వభావం గల



మంచి వనిత, అరుణను దేవుడే నిర్ణయించి దయచేసాడు. ఆమె కూడ విశ్వాసులుగా ఉన్న తల్లిదండ్రుల ప్రేమలో పెరిగింది. శ్రమ అనుభవించి కష్టం సుఖం అర్థం చేసుకొని వివేకంతో గృహాన్ని నడిపించి అత్తమామలను గౌరవించి ప్రేమించగల నా భార్య అరుణను బట్టి దేవునికి కృతజ్ఞత చెల్లిస్తున్నాను.

క్రీస్తు ప్రేమనుండి మనలను ఎడబాపు వాడెవడు? శ్రమయైనను బాధయైనను హింసయైనను కరవైనను వస్త్రహీనతయైనను ఉపద్రవమైనను ఖడ్గమైనను మనలను ఎడబాపునా? రోమా 8:35

నా జీవితంలో క్రీస్తు లేకపోయినచో పాత జీవితంతో పాత అలవాట్లతో నలిగిపోయేవాడిని ఈ అనుభవాలు దేవుడిచ్చి ఎన్నో ఆత్మీయ పాఠాలు నేర్పించాడు. నా సిలువను ఎత్తుకొని వెంబడించాలని క్రీస్తు చెప్పారు.

ఏ దేవుడు మాట చెప్పలేదు. క్రీస్తును నిజముగా వెంబడిస్తే నీతిగా జీవించారని సాక్ష్యము పొందగలము. కల్పిత దేవుళ్ళను ఆశ్రయిస్తే చెడ్డ పేరు మాత్రమే వస్తుంది.

ముగింపు : బాల్యంలో చేదు అనుభవాలు అనుభవించిననూ మా నాన్నగారు రక్షణ పొందిన తరువాత అధికమైన వేగంతో ఉత్తమ వ్యక్తిగా పేరు పొంది గొప్పగా సేవ చేసారు. సాక్షిగా జీవించారు. సేవలో లీనమయిన రోజుల్లో గ్రేస్ విజయ ఆంటీగారు నాన్న సాక్ష్యాన్ని ఆమె పుస్తకంలో ప్రచురించగా నాన్న గారు చాలా ఆనందించారు. 2018లో ఆయన అకస్మిక మరణం పొందారు. ఆయన సంస్మరణ సమయంలో అదే సాక్ష్యాన్ని ప్రింటు చేసి వచ్చిన సభ్యులకు పంచాము. మా తల్లి ఒంటరిగా మిగిలారు. ఎంతో సహనంతో నాన్నను క్షమించారు. ఉత్తమ వ్యక్తులుగా అక్కను నన్ను తీర్చి దిద్దారు. నేను అరుణతో ఇద్దరు బిడ్డలతో లండనులో స్థిరపడ్డాను. అక్క బావగారు బిడ్డలతో బెంగళూరులో స్థిపడింది. 2020 ఎప్రిల్ 14వ తేది కరోనా తెగులు సమయంలో అమ్మ మరణించింది. మమ్ములను దు:ఖపర్చింది. బంధువులంతా అమ్మ నాన్న జీవితం ఘనమైనదని శ్లాఘించారు. గతంలో నాన్న గారు తన బిడ్డలను పోషించి మంచి జీవితాలనివ్వగలడా? అని హేళన చేసినవారి ముందు దేవుడు ఘనపరిచారు. క్రీస్తు నిజమైన దేవుడు లోకాన్ని ప్రేమించి తన ప్రాణమిచ్చాడు. దేవుని కృప మీతో ఉండును గాక. ఆమెన్.

# 35. గుడి పూజారిగా ఉండగా క్రీస్తు అందించిన అద్భుత స్వస్థత రక్షణను బట్టి నేను నా ఇంటివారు క్రీస్తును రక్షకునిగా స్వీకరించాము.

**– శ్రీ అబ్రహాము వెస్లీ (నారాయణ నరసింహా చార్యులు), చీమకుర్తి.**

**యెహోవా దయాళుడు ఆయనకు కృతజ్ఞతా స్తుతులు చెల్లించుడి ఆయన కృప నిత్యముండును. – యెషయా 41:10**

**పరిచయం:**



ప్రభువు నామములో వందనములు. నా పేరు నారాయణ నరసింహా చార్యులు గారు. పూజారుల వంశంలోనే జన్మించాను. తిరుపతి వెంకటేశ్వర్లు దేవుని పూజించే పూజారుల తెగకు చెందినవాడిని. మేము వైఖాసన శాస్త్ర మంత్రోపదాశము చేయు ఉత్తమపనిలో ఉండేవారము. చిన్న పల్లెటూరులో ఉండేవారము. గోనుగుంట గ్రామము, చీమకుర్తి మండలం, ప్రకాశం జిల్లా. మా తాత ముత్తాతలు గుడి పూజారులుగా ఉండి వ్రతాలు, జపాలు, యజ్ఞాలు అన్ని సందర్భాలలో పూజలు చేసేవారము. మా నాన్న గారు కూడ పూజారి పని చేస్తూ నాకు ఆ పని అప్పచెప్పారు. ఆయన పేరు శ్రీనివాసా చార్యులు, అమ్మ పేరు నారాయణ జయలక్ష్మీ గారు. వారికి నేను ఏకైక పుత్రునిగా జన్మించాను. నాకు 6 మంది అక్కలు ఉన్నారు. మేమంతా నిత్యము పూజలు చేసేవారము. నాకు వివాహం అయిన తరువాత ముగ్గురు బిడ్డలు జన్మించారు. పవన్, జయంతి మరియు అరుణ. నేను ఉన్న గ్రామంలో మూడు గుళ్ళు ఉండేవి, పూజలు చేయు భారం నా పదవిని పూజారిగా చాలా శ్రద్ధగా నిర్వహించేవాడిని. ఆ దేవాలయం పేర్లు శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి, ఆంజనేయ స్వామి, వేణు గోపాల స్వామి. మా గ్రామంలో ఎవరికైనా వివాహం ముహూర్తాలు నిర్వహించుట, వివాహం జరిగించుట, పుట్టు వెంట్రుకలు తీయుట వారికి నామకరణం చేయుట, మొక్కుబడి పూజలు, అన్న ప్రాసన పూజలు, ఉత్సవాలు దేవుళ్ళపరంగా పండుగలు వేడుకలు జరిగించు పనులతో నిత్యం సందడిగా ఉండేది. మా గ్రామంలో నిత్యం దీపం వెలుగుతూ ఉంచే బాధ్యత వహించేవాడిని.



నేను ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం సంధ్యా వందనం చేసేవాడిని. స్వామి వారికి ఆవాసన, అష్టాదిక్షాలకు ఆవాసన, నవ గ్రహాలకు ఆవాసన, వైఖాసన శాస్త్రం క్రమంగా స్వామి వారికి కైంకర్యం జరుపుచుండేవాడిని. స్వామి వారికి అష్టోత్తర సహస్ర నామము నిత్యము రెండు వేలలో నైవేద్యాలు ధూపదీప కర్పూర హారతి తీర్థ ప్రసాదాలు పంచడం భక్తులు దేవుని పాదాలు నమస్కరించి దీవెనలు పొందుటకు నేను సహకరించేవాడిని మంత్రాలు పుష్పాలు, పండ్లు, హారతులు క్రమము తప్పలేదు. బాల్యం నుండి వేదాలు, ఉపనిషత్తులు భగవత్‌గీత, శాస్త్రములు, మంత్రాలు అన్ని మా తాత నాన్న గార్ల దగ్గర నుండి నేర్చుకున్నాను. శ్లోకాలు వల్లించేవాడిని. ఒక శ్లోకం.

పాపనం, పాపకర్మానన్ దీని అర్థము మన పాపాలు పోవాలంటే పూజారి దగ్గరకు వచ్చి టెంకాయ, పండ్లు తీసుకొని వచ్చి పూజారి దగ్గర పాప నివారణకు పూజలు చేయించుకొనుట పరిపాటి. నేను కూడ నా పాపాల పరిహారం కొరకు కొన్ని ఆచారాలు చేసేవాడిని.

ప్రతి వ్యక్తికి పాపాలు పరిహరింపబడాలన్న ఆశ తప్పదు. నేనైతే యజ్ఞాలు హోమాలు, నిమ్మకాయలతో పూజలు చేసేవాడిని. నా జీవితంలో వేరే కులస్తులతో పరిచయాలు ఉండేవి కాదు. నా కులమే ఉన్నతమైనదనే భావన ఉండేది. పూజలే నా ప్రపంచంగా గడిపేవాడిని. నా పిల్లల చదువు కొరకు చీమకుర్తిలో నివాసం ఏర్పరచుకొని స్థిరపడ్డాము. అది మా గ్రామానికి 7 కి.మి. దూరం ఉండేది. నేను చేసేది పూజారి వృత్తి గనుక ఆ ఊరిలోనే అయ్యప్ప గుడికి పూజారిగా చేరిపోయాను. చాలా తక్కువ జీతం ఇచ్చేవారు. ఇల్లు అద్దె కట్టుకుంటూ 5 మందికి పోషణ జరుపుకోవాలంటే అతి క్లిష్టమైన పరిస్థితులు ఎదుర్కొన్నాము.

**క్రీస్తుతో పరిచయం భార్యకు స్వస్థత :**

నా భార్యకు జ్వరం వచ్చినందుకు ఆసుపత్రికి వెళ్ళగా వారిచ్చిన ఇంజక్షను రియాక్షన్ వచ్చినందున శరీరమంతా నిర్జీవంగా మారింది. ఒంగోలు ఆస్పత్రిలో వైద్య చికిత్స చేయలేక పోగా చెన్నైకి వెళ్ళాము. వారు పరిక్షించగా వారికి అర్థం కాలేదు. ఆసుపత్రిలో ఆరు నెలలు ఉండగా ఏ మార్పు రాలేదు. ఆ రోజుల్లో క్రైస్తవులు ఆత్మల భారం కలిగి పొరుగు వారిని ప్రేమించి ఆసుపత్రి దర్శించి రోగుల కొరకు ప్రార్థించుట పరిపాటి. నా భార్య పక్కన ఉన్న వారికి ప్రార్థించడానికి వచ్చిన దైవజనుడు

నా భార్య నిరకారించినా విసుగకుండా ఓపికతో క్రీస్తు సువార్త బోధించి ఆమె కొరకు ప్రార్థించారు. నా భార్యకు ప్రార్థన చేసుకోమాన్నారు. ఆమె అందరిని మొక్కిన తరువాత చివరకు యేసు ప్రభువుకు ప్రార్థన చేయగా చలనం కల్గింది. ఎన్నో దేవతలను పూజించినా 6 నెలల నుండి చలనం లేదు కాని క్రీస్తు స్వస్థపరుస్తాడని సజీవుడు శక్తి గలవాడని చెప్పారు. ఒక్కసారి నమ్ముటకు తప్పులేదు కదా అని తెలియని మాటలతో ప్రార్థించింది. నా భార్యకు అద్భుత స్వస్థత లభించగా ఆ క్రీస్తును వెంబడించి ప్రార్థించుట బైబిలు చదువుట సహవాసం కొరకు చర్చిని వెదకి వెళ్ళుటకు ఆరంభించింది. నేను పూజారిగా ఉంటూ నా భార్య వేరే దేవుని ఆరాధిస్తే మనం ఏ విధంగా బ్రతకాలని భయపడి ఆమెకు ఆటంకం కల్గించేవాడిని. ఇంత కాలం పూజలు చేసినా ఏ మార్పు రాలేదు. క్రీస్తును తలంచగానే 6 నెలలు మంచం మీద ఉన్న నన్ను కనికరించి స్వస్థత ఇచ్చాడు ఎలా మరువగలను అని నా భార్య ధైర్యంగా చెప్పింది. నాలో ఆలోచన ఆరంభమయింది. నిజమే కదా నా భార్య స్వస్థత కళ్ళారా చూసాను. క్రీస్తు గురించి తెలుసుకోవాలన్న ఆలోచన కలిగింది. బైబిలు చదువాలన్న కోరికతో నా భార్య దగ్గర ఉన్న బైబిలు తీసుకొని చదువసాగాను. దానిలో మర్మాలు గ్రహించాలని కోరాను.

గతంలో ప్రతి దినం ఉదయాన్నే లేచి స్నానం చేసి మడి కట్టుకొని సంధ్యా వందనం చేస్తూ తులసి చెట్టుకు పూజ చేసి నైవేద్యం తీసుకొని అయ్యప్ప గుడికి పూజ కొరకు వెళ్ళేవాడిని. క్రీస్తును నమ్మాక ఉదయాన్నే ప్రార్థన చేసుకుంటూ భగవత్‌గీత చదువుటకు బదులు  బైబిలు చదువుటకారంభించాను.

ఆ రీతిగా బైబిలు చదువుతూ క్రీస్తును గురించిన అవగాహన పెంపొందించుకుంటూ 2000 సం॥ నుండి రెండు సంవత్సరాలు గడిపాను. ఇంట్లో బైబిలు చదివి బయట గుడిలో విగ్రహారాధన చేస్తుండగా రెండు పడవలపై ప్రయాణం ప్రభువు గమనించి నాతో సూటీగా మాట్లాడారు. నశించిన నన్ను రక్షించడానికి ఈ లోకానికి వచ్చానని పాపుల కొరకు వచ్చాను. నీతిమంతుల కొరకు రాలేదు అని వాక్యం ద్వారా మాట్లాడారు. ఈ మాటలు విన్న తరువాత తీవ్రంగా ఆలోచించాను. నేను పూజించినవారు ఎవరు ప్రాణ త్యాగం చేయలేదు నేనే అందరి పాప పరిహారం నిమిత్తం నిమ్మకాయలు, పూలు, పండ్లతో కొబ్బరికాయతో పూజ చేయించే నేను నా పాపాల పరిహారం కోసం క్రీస్తు పాదాలు ఆశ్రయించాను. ఆయన కార్చిన విలువైన రక్తంలో పాప క్షమాపణ కలదని విన్నాను. యేసు ప్రభువు నన్ను రక్షించుటకు నా ప్రాణం కాపాడుటకు ప్రాణ దానం చేసాడని నాలో నమ్మకం కల్గింది. నా భార్య వెళ్ళు చర్చి పాస్టరు గారు ఇంటికి వచ్చి వాక్యం బోధించి ఆత్మీయంగా బలపర్చేవారు.



గతంలో నా భార్యను ఈ నమ్మకం నుండి తొలగించి అడ్డగించిన నేను ఈ సారి ఆమెతో పాటు వాక్యం విన్నాను. పాప ప్రాయశ్చిత్తం కొరకు నా పాపాలు క్షమించమని క్రీస్తును వేడుకున్నాను. దయగల దేవుడు నన్ను ప్రేమించి క్షమించి తన బిడ్డగా చేసుకున్నాడు. మారుమనసు పొందాను కాని జీవనోపాధి కొరకు పూజలు చేసేవాడిని. నాకు గతంలో అసమాధానం, పేదరికం, సంతోషం లేని స్థితి దీనితో పాటు ఇంట్లో గొడవలు ఎక్కువగా ఉండేవి. అయినా నేను వాక్యం చదివి ధ్యానించుట ద్వారా ఎంతో శాంతి సమాధానం, నెమ్మది మా ఇంట్లో అందరిలో సంతోషం చూడగలిగాను. ఈ విధంగా 2 సం॥లు గడిచాయి.

2002 మే నెల 29వ తేది గుంటూరులో క్రైస్తవ ఉజ్జీవ సభలు నిర్వహించారు. ఆ మీటింగులు 5 రోజులు కొనసాగాయి. కొన్ని రోజులు నేను కూడ ఉండి దేవుని వాక్యాన్ని విన్నాను. పాటలు, సాక్ష్యాల ద్వారా ఆత్మీయంగా బలాన్ని పొంది ఆనందించాను. దేవుడు సూటిగా వాక్యం ద్వారా మాట్లాడారు.

నీకును నీ ఇంటికిని నీకు కలిగిన అంతటికిని క్షేమమగును గాక.

1 సమూ 25:6 ఆ వాక్యం ద్వారా నిరీక్షణ అనుభవాన్ని పొందాను. నేను మీటింగుటకు ముందు అయ్యప్ప పూజలు చేసి నామాలు పెట్టుకొని, గడ్డం పెంచుకొని పూజా వస్త్రములు ధరించుకొని అందరి క్రైస్తవుల మధ్య నిలిచాను అందరికి ఆశ్చర్యంగా వింతగా ఉన్నాను, ఎవరునన్ను విమర్శించలేదు. అడ్డగించలేదు. ఆ వేషములో వెళ్ళి వాక్యం విన్నాను. నాలో క్రీస్తు పట్ల ఆసక్తి కల్గి శ్రద్ధగా వాక్యం విన్నాను. నా భార్య చాలాసంతోషించి నేను చివరిరోజు బాప్తిస్మం తీసుకొనుటకు నిర్ణయించు కున్నాను మీకు సమ్మతమేనా? నేను ఇక నుండి బొట్టు పెట్టుకోను, మంగళ సూత్రం ఉండదు. కాలికి మెట్టలుండవు ఈ మార్పులన్నిటికీ సమ్మతించి క్రీస్తును వెంబడిస్తున్నానని తెల్పింది. అదెట్లు సాధ్యము మనం ఊరిలో ఎలా తిరుగగలం నేను గుడికి వెళ్ళి ఎలా పూజలు చేయగలను? అందరు మనలను హేళన చేస్తారు కదా. మన బ్రతుకు జీవనమెట్లు, జీవితముండదు. ఈ విధంగా అడ్డంకులన్ని వివరించి చెప్పాను. నా భార్య చాలా ధైర్యంగా మాట్లాడింది.

సరే నేను భయంకరమైన బాధలో 6 నెలలు మంచంపై లేవలేని స్థితిలో ఉన్నపుడు ఎవరూ బ్రతికించలేదు. ఆస్పత్రిలో డాక్టర్లు ప్రాణంపై ఆశ వదులు కోమన్నారు. ఎవరు నన్ను పలుకరించలేదు. నేను బాప్తిస్మం తీసుకుంటే విమర్శించే హక్కు ఎవరికి

లేదు. నేను ఎవరికి భయపడను. ఎలా పోషించ బడగలమనే భయం వద్దు. మనం నమ్మిన క్రీస్తు మనలను పోషిస్తాడు. ఈ మాటలు చెప్పిన తరువాత నేను నా పిల్లలు ఆటంకం చెప్పాము గాని ఆమె తన నమ్మకాన్ని వదులుకోలేదు. సజీవం గల దేవుడు గురించి చెప్పగా నాలో హృదయ స్పందన కల్గింది. ఆమె నమ్మకంతో నేను ఆమోదించాను. జీవం గల శక్తి గల దేవుడిని నమ్మాను కదా. భయమెందుకు. నా వలె దేవునిని గూర్చి తెలుసుకునే అవకాశాలు లేని వారెందరో ఉన్నారు. వారందరికి తెలియచేయాలని నిర్ణయం తీసుకున్నాను. నేను బాప్తిస్మం కొరకు ప్రార్థించుకొని నా భార్యతో ఏకీభవించి 2002 జూన్ 4వ తేదిన నీటి బాప్తిస్మం తీసుకున్నాను. ఊరిలోకి వెళ్ళిన తరువాత పూజలు చేయమని పంచంగం చెప్పమని వినాయక పూజలు చేయమని వెంటపడ్డారు. ఈ శోధనలన్ని నిరాకరించాను. లోకము శరీరము లాగిననూ లోబడక నేను వెళ్తానని నిర్ణయించుకొని వెనుదిరుగక నా విశ్వాసాన్ని నిలబెట్టుకున్నాను. ఊరి వారంతా పూజారి కళ్ళు పట్టుకునేవారు కద! నీవు అందరి కాళ్ళు పట్టుకునే స్థితికి దిగజారి పోతున్నావని హేళన చేసారు. గ్రానైట్ వర్కు షాపులో పని కావాలని వెళ్తె నీకు పని ఏమిటి? వెళ్ళి పూజలు చేసుకో అన్నారు. ఉచిత సలహాలిస్తూ అవమానించారు. వారందరికి ఒకే మాట చెప్పాను. నేను జీవం గల దేవుని నమ్మాను. విగ్రహాలు చూడవు, మాట్లాడవు, తినవు పూజలు వ్యర్థమని గ్రహించాను. నేను నమ్మిన దేవుడు నాతో మాట్లాడాడు. నేను నా విశ్వాసం నుండి వెను తిరుగను. ఇప్పటి వరకు నేను చేసిన పూజలు వ్రతాలు నోములు అన్నీ వ్యర్థమైనవని గుర్తించాను. నా మరణము వరకు నేను వెనుదిరుగను. క్రీస్తునే వెంబడించి సాక్షిగా జీవిస్తాను. అందరు నా మాటలు విని మతి భ్రమించిందని తలంచారు. ప్రార్థనలో పట్టుదలగా ఉండి తగిన ఉద్యోగం కావాలని ప్రభువును అడిగాను. గ్రానైట్ సంస్థలో చిన్న ఉద్యోగం లభించింది. ప్రతిచోట సాక్షిగా జీవిస్తూ అందరికీ సువార్త బోధిస్తూ సంతోషంగా జీవితం కొనసాగించాను.

నేను నా ఇంటివారును యెహోవాను సేవిస్తామనే నమ్మకముతో ఇంటిలో అందరము ప్రార్థనలో వాక్య పఠనంలో శ్రద్ధ వహించుచున్నాము.

**యెహోషువ 24:15**

పిల్లలు విద్యాభ్యాసంలో, వివాహములలో క్రీస్తును నమ్మిన వ్యక్తులతో వివాహం జరిగించాను. నేను నమ్మిన దేవుడు నా పట్ల, కుటుంబం పట్ల అద్భుతాలు, ఆశ్చర్య కార్యాలు జరిగించాడు. ఇంతవరకు ఆత్మీయ నేత్రాలు తెరువక మనో నేత్రములు



గ్రుడ్డితనంతో నిలిచాయి. ఆ బలహీనతల నుండి విడిపించి ఆత్మీయంగా స్వతంత్రుడిగా చేసారు. బైబిలు చరిత్రలోని భక్తుల జీవితాల ద్వారా ప్రభువు సూటీగా నాతో మాట్లాడుతూ వచ్చారు. సౌలు పౌలుగా మారుట. యెహోషువ, దావీదు, దానియేలు మొదలగు భక్తుల జీవితాలను నా ముందు ఉంచి ఆదర్శంగా తీసుకొని జీవిచు ధన్యతనిచ్చారు. నేను నా కుటుంబం క్రీస్తును నమ్మి సేవిస్తున్నామని గ్రహించిన బంధువులంతా మమ్ములను వెలివేసారు. నా తోబుట్టువులంతా నా మాటలకు ఇష్టపడక నాతో మాట్లాడుట మానివేసారు. నేను పూజారిగా ఉండగా నా కొరకు ఇల్లు పొలము ఇచ్చారు. నేను పూజారి పని చేయడం లేదని తిరిగి తీసుకున్నారు. అన్ని వదులుకున్నా యేసయ్యా తోడుగా నీడగా సదా మాతో ఉన్నాడు.

ఆయన నిమిత్తము అక్క చెల్లెల్లను, అన్నదమ్ములను, భూమిని వదులుకొనుట కన్న యేసయ్య దీవెనలు పొందుట ఎంతో విలువైన అనుభవంగా భావించాను. ఎన్నో కష్టాలు, నష్టాలు, బాధలు, నిందలు, ఇరుకులు ఇబ్బందులలో యేసు వైపు మాత్రమే చూచుచూ సాగిపోతున్నాము. ఆయన కృపకు పాత్రులముగా జీవిస్తున్నాము. చదువరులకు నా హృదయపూర్వక వందనములు. అందరిని ప్రభువు దీవించును గాక. ఆమెన్.

# 36. మరాఠి పూజారుల కుటుంబంలో నేను మాత్రమే క్రీస్తు నిజమైన దేవుడని నమ్మి క్రీస్తు కొరకు సాక్షిగా జీవిస్తున్నాను.

**– శ్రీ యశ్వంత్, బెంగళూరు**

**అయితే యాకోబూ, నిన్ను సృజించినవాడగు యెహోవా ఇశ్రాయేలూ, నిన్ను నిర్మించినవాడు ఈలాగు సెల విచ్చుచున్నాడు నేను నిన్ను విమోచించియున్నాను భయపడకుము, పేరుపెట్టి నిన్ను పిలిచియున్నాను నీవు నా సొత్తు.**

**– యెషయా 43:1**

**పరిచయం:**

ప్రభువు నామమునకు మహిమ కలుగును గాక.



నన్ను క్రీస్తు రక్షించి, నడిపించి వాక్యం ద్వారా హెచ్చరిస్తూ ఆయననే ప్రేమించి సేవించే ధన్యత ఇచ్చినందుకు నేను దేవుని స్తుతిస్తున్నాను. క్రీస్తును తెలుసుకొనక ముందు జీవిత వివరాలు : నాపేరు యశ్వంత్ నేను పూజారుల వంశంలో మధ్య తరగతి కుటుంబంలో జన్మించాను. మా పితరులంతా మహారాష్ట్రకు చెందినవారు. చాలా కాలం క్రితం తమిళనాడు చేరి స్థిరపడ్డారు. ఆ తరువాత కర్ణాటక ఆంధ్ర ప్రదేశ్ కూడ వచ్చి ఉద్యోగాలు చేసేవారు. నేను హైదరాబాద్‌లో పుట్టి పెరిగాను. పెద్దలు ఆచరించిన ఆచారాలు సనాతన పూజలు, వ్రతాలు, దేవాలయ సందర్శనాలు అన్ని క్రమము తప్పకుండా ఆచరించాము. అన్ని పండగలను చాలా అట్టహాసంగా చేసేవారము, నాకు చదువంటే చాలా ఇష్టంగా ఉండేది. ఆటలపై ఆసక్తి లేదు. నేను ఏకైక పుత్రుడనైనందున మా తల్లిదండ్రుతు నన్ను అతి గారాభంగా పెంచారు. ఆప్యాంగా చూసుకునేవారు. నాకు ఒక చెల్లెలు ఉంది. మేము ఎన్ని పూజలు చేసినా నిజమైన శ్రీనానందం శాంతి ఉండేది కాదు. దేవుడుంటే ఆయనతో సంబంధం కల్గి ఉండాలని ఆశించేవాడిని. అన్ని మతాలు చివరకు ఒకే గమ్యం చేరగలవు అని నమ్మేవాడిని. మేము పెద్దలుగా గౌరవించబడే యాజక ధర్మం ఆచరించేవారము. గనుక మేము ఆరాధించే దైవాలన్ని ఇతరులు పూజించు వాటికన్నా మిన్న అనే అతిశయముతో ఉండేవారము. యేసు క్రీస్తును దైవంగా ఆరాధించే



క్రైస్తవులంతా అన్య దేశంవారు అనగా అమెరికా, బ్రిటన్ దేవుళ్ళు అని నమ్మేవాడిని. నా తోటి క్రైస్తవ స్నేహితులు లోకానుసారంగా జీవిస్తూ ఉండేవారు. దేవుడంటే భయభక్తులు లేకపోవుట చూచేవాడిని. నా విద్యాభ్యాసం ఇంటరు పూర్తి అయిన తరువాత ఇంజనీరింగు కాలేజి మద్రాసులో సీటు లభించింది. అది 1992 సంవత్సరం బిటెక్‌లో చేరాను. నేను తల్లిదండ్రులను వదిలి చదువు కొరకు దూరంగా వెళ్ళవలసి వచ్చింది. అకస్మాత్తుగా చాలా స్వేచ్ఛ లభించింది. అంతే కాదు చాలా ఒంటరితనం అనుభవించాను. క్రమంగా చదువుకొని మంచి మార్కులు తెచ్చుకోవాలన్న ఆకాంక్ష సడలిపోయింది. నిరాసక్తి కలిగింది. మొదటి రెండు సంవత్సరాలు చాలా శ్రద్ధగా చదవగలిగాను. మూడవ సంవత్సరం నుండి ఆసక్తి ఆరంభమయింది. చదవుకు దూరమై వ్యసనాలకు బానిసనయ్యాను. చాలా డబ్బు ఖర్చు చేశాను మా తల్లిదండ్రులుతో నాకు వ్యతిరేకత ఆరంభమయింది. దీని వలన నాకు చదువులో అపజయం ఎదురయింది. మూడవ సంవత్సరము నుండి చదువులో ప్రగతి లేదు. నా స్నేహితులు బంధువులు నన్ను తృణీకరించారు. నేను ఇంజనీరింగు పూర్తి చేయలేను అనుకున్నాను. జీవితంలో స్థిరపడలేనని బాధ కలిగింది. నేను ఈ పరిస్థితులలో మరో హాస్టలులో ఉండవల్సి వచ్చింది. అదే క్యాంపస్‌లో ఉంది. నాన్నగారు ఇ.సి.ఐ.యల్ కంపనీలో ఉద్యోగం చేసేవారు నాకొరకు 6 నెలలు సెలవు పెట్టి నా దగ్గరకు వచ్చి చదువుటకు సహాయం చేసారు. అది 1996 అక్టోబరు నెలలో మా ఇల్లు చేరాను. మా ఇంటి పక్కన ఉండే ఆంటీ నన్ను ఆప్యాయంగా పలుకరించింది. నా పరిస్థితి గమనించి నెమ్మది కలగాలని క్రైస్తవ ప్రార్థనా మందిరానికి ఆహ్వానించింది. ఆ మందిరం వారు కీర్తనలు పాడుట, ఆరాధనలో పాల్గొనుట ఆశ్చర్యం కలిగింది. సాదారణంగా పాపాలు ఒప్పుకొని పాటలు సాగదీసేవారిని గమనించేవాడిని. కాని సనాతన చర్చి ఆరాధనకు భిన్నంగా ఉన్నట్లు గమనించాను. అక్కడున్న విశ్వాసులు విగ్రహారాధన పాపమన్నారు. క్రీస్తు మార్గం, సత్యం, జీవమైయున్నారు. పరలోకానికి వెళ్ళు మార్గం క్రీస్తేనని తెలిపారు. మూడు సార్లు చర్చికి వెళ్ళి తరువాత మానుకున్నాను. ఒక సంవత్సరం స్నేహితులతో పాత అలవాట్లకు లీనమై పాత జీవితం కొనసాగించాను.

**క్రీస్తును నమ్మి ఆయనను సేవించడం:**

నా జీవితం అపజయంలో ఉండగా చాల నిరీక్షణ కొల్పోయి ఒంటరిగా హాస్టలులో ఉండేవాడిని. మద్రాస్‌లో డి.జి.యస్ దినకరన్ గారు మందిరాన్ని నడిపిస్తూ

గొప్ప ప్రార్థనా గోపురాన్ని నిర్మించారు. ఆ ప్రాంతంలో అవసరాలు ఉన్నవారి కొరకు 24 గంటలు ప్రార్థించేవారు ఉంటారు. అక్కడ మన సమస్యలు విన్నవిస్తే ఎంతో శ్రద్ధతో ప్రార్థించగలరని అందరూ చెప్పుకునేవారు. మా నాన్నగారు కూడ విన్నారు. నాన్న గారు నాతో నా చదువు కొరకు ప్రార్థన చేయిస్తే ఫలితం దక్కుతుందని తెలిపారు. క్రీస్తు నాకు మంచి జీవితం ఇస్తారన్న నమ్మకము కలిగింది. అయనే నిజమైన దేవుడు ఆయననే నమ్ముకోవాలని నిర్ణయించుకున్నాను. నేను ప్రార్థనా గోపురానికి ఫోను చేసి నా సమస్య కొరకు ప్రార్థించమని తెలిపాను. వారు ప్రార్థించగా నాకు నెమ్మది ప్రశాంతత కలిగింది. నేను క్రైస్తవుడను అవుతాననే నమ్మకం కల్గింది. మా నాన్న గారికి చెప్పాను ఆయనకు ఆశ్చర్యంతో పాటు కోపం వచ్చింది. ఎందుకిలా మారుతున్నావు అన్ని మతాల సారాంశం ఒక్కటే కద, ప్రతి నమ్మకము మనపై ఆధారపడి ఉంటుంది అన్నారు. రెండు రోజులు చిరాకుగా వాదించి బాధపడ్డారు.

చివరిగా 1997 అక్టోబరు 12వ తేది యేసు క్రీస్తును నమ్మి వెంబడించసాగాను. నా హృదయమును క్రీస్తుకు సమర్పించిన వేళ గొప్ప వెలుగు నన్ను ఆవరించింది. నేను నా నమ్మకమును వదులుకుంటానని ఆశించారు గాని నేను నా నమ్మకం స్థిరమని చెప్పగా బాధతో నిరాశలో కృంగిపోయారు. చివరకు నా నమ్మకాన్ని గౌరవించారు. నేను నమ్మిన క్రీస్తు చదువులో సహాయం చేస్తారని అభయమిచ్చాను. ఆ తరువాత 6 నెలలు ఉండి హైదరాబాదు వెళ్ళాను. ప్రభువు కృప వలన కీడులన్ని అభివృద్ధిలో సాగాయి. చదువులో మంచి మార్కులతో పాస్ అయ్యాను. బిటెక్ పూర్తి చేసుకొని పట్టా పొందాను. నా సినిమా పిచ్చి వదులుకున్నాను. చెడు స్నేహాలు అలవాట్లకు స్వస్థి చెప్పాను.

నా చెల్లి, అమ్మ నాన్న నాలో కలిగిన మార్పును గమనించారు. హైదరాబాద్‌లో ఆంటి గారి ద్వారా చర్చికి వెళ్ళి మానివేసాను గాని అదే అసెంబ్లీకి వెళ్ళుట కారంభించాను. మా క్యాంపసులో ప్రార్థనా కూడికలు జరిగేవి. నేను శ్రద్ధగా పాల్గొని క్రీస్తు ప్రేమలో ఆనందించుట కారంభించాను. ఆ సహవాసంలో 1998 ఆగష్టులో పాపక్షమాపణ పొంది నీటి బాప్తీస్మం తీసుకున్నాను. మంచి క్రైస్తవునిగా మారాను.

**క్రీస్తును తెలుసుకున్న తరువాత నా జీవితం:**

క్రీస్తును నమ్ముకున్న తరువాత నా జీవితం ఆనందంగా గడుస్తుందని తలచగా నా రక్షణ గురించి అనుమానం ఆరంభమయింది. నా పాత అలవాట్లు తిరిగి వచ్చాయి.



అపజయంతో కూడిన జీవితంలో ఓడిపోయిన భావం కలిగింది.నేను వెళ్లె ఎ.జి చర్చిలో కొందరే మంచి విశ్వాసులుగా ఉండేవారు. మిగిలిన వారు డబ్బుపట్ల పేరాశ కల్గి ఉండేవారు. ప్రతి శనివారము యవ్వనస్థుల కూడిక ఉండేది. దానికి వెళ్ళేవాడిని విచారకరమైన విషయం ఏమిటనగా లోకస్థుల కంటే ఎక్కువ వస్త్రాలంకరణ ఉండేది. ప్రసంగాలన్ని ఆశీర్వాదాలు, అభివృద్ధి, ఆత్మీయ వరాల పరిశుద్ధాత్మ వరాల గురించి ఉండేది. ఇంట్లో వ్యతిరేకత కొనసాగింది. తోటివారితో భిన్నాభిప్రాయాలు కలిగేవి. ఆ సమయంలో సత్యం కంపూటరులో ఉద్యోగం పొందాను. నాలో సరైన విశ్వాసం లేనందున శోధనలు, బాధలు ఎదురవుతున్నాయి. చాలా విమర్శించేవారు బాధ కలిగేది. పరిశుద్ధాత్మ బాప్తిస్మం కావాలని ఆశించాను. కాని ప్రభువును నమ్మినపుడే పరిశుద్ధాత్ముడు వచ్చాడని నెమ్మది పొందాను. ఆ తరువాత పూణెలో ఉద్యోగం వచ్చింది. అక్కడ యవ్వనస్థుల కూడికలకు వెళ్ళేవాడిని గాని నాలో విజయవంతమైన క్రైస్తవ జీవితం లేకుండా పోయింది. ఆ రోజుల్లో సాతాను భయంకరంగా నిరుత్సాహం కలిగించి విమర్శలకు కృంగిపోయినందున మరలా పాత జీవితానికి తిరిగిపోయాను. నేను త్రాగుడు, సినిమాలు, సిగరేట్లకు బానిసనయ్యాను. క్రైస్తవ జీవితంలో ఉన్న ఆనందం కొల్పోయాను. ఈ లోక ఆచారాలు వ్యసనాల వలన నిజమైన ఆనందం లభించేది కాదు. అశాంతి ఆవరించింది. రెట్టింపు నష్టాన్ని బాధలను ఎదుర్కొన్నాను. చివరకు 2002లో నా ఉద్యోగం కొల్పోయాను. నేను నా పనిని ఏకాగ్రతతో చేయలేని స్థితిని బట్టి నన్ను ఉద్యోగం నుండి తొలగించారు. మా కుటుంబం విమర్శించి బాధించేది. గతంలో బైబిలు వాక్యాలు నేర్చుకొని వల్లించిన నేను ఉద్యోగం సరిగా చేయలేదని తోటివారు ఆశ్చర్యపడేవారు. నాకు గతంలో ఉన్న మంచి ఉద్యోగం పోయిన తరువాత చాలా చిన్న చిన్న ఉద్యోగాలతో సరిపెట్టుకున్నాను. ప్రభువు నా గురించి చింతించాడు కాబట్టి బెంగళూరులో మంచి ఐ.టి ఉద్యోగం లభించింది. నా ఉద్యోగం సక్రమంగా నిర్వహించాను గాని గతంలో వలె సమర్థతతో చేయలేదు. ప్రతి గంటకు ఒక్క సారి బయటకు వెళ్ళి సిగరేట్ తాగకపోతే మెదడు పని చేసేది కాదు. నా ఆరోగ్యం క్షీణించింది, కడుపులో నొప్పి, బలహీనతలు ఆవరించినను ఉద్యోగం వదులుకోలేదు. అలవాటుగా క్రీస్తునామంలో ప్రార్థన చేసుకునేవాడిని. కేవలం నా అవసరాల కోసం నా ఉద్యోగం సరిగా చేసుకోవాలని కోరి ప్రార్థించేవాడిని. విశ్వాసిగా ఆత్మీయ అవసరతలను గురించి ఏనాడు ప్రార్థించలేదు. నేను లోకానుసారంగా జీవించుటను బట్టి నేను క్రైస్తవుడనని ధైర్యంగా చెప్పలేక పోయేవాడిని.

**వివాహంలో దేవుని దీవెన పొందుట :**

నేను ఈ జీవితం జీవిస్తూ ఉండగా ప్రభువు నన్ను ప్రేమిస్తున్నా రన్నందుకు ఋజువుగా 2005లో మంచి ఉద్యోగం పొందాను. వివాహ వ్యవస్థలో స్థిరపడాలన్న ఆశ కలిగింది. నేను క్రీస్తును నమ్మిన సత్యాన్ని బట్టి సంబంధాలేమి వచ్చేవి కాదు. నేను పూర్తిగా క్రీస్తు విశ్వాసిగా లేను. దేవుని చిత్తం తెలుసుకోవాలనే పరిపక్వత నాలో లేదు. నాకు మంచి స్నేహితులు హైదరాబాద్‌లో ఉండగా నా వివాహ సంబంధం గురించి తెలిపాను. తెలుగు బ్రాహ్మణ కుటుంబం నంద్యాలలో ఉన్నారు. వారికొక అమ్మాయి ఉన్నదని తెలిపారు. వారంతా నా వివాహం కొరకు ప్రార్థించి దేవుని చిత్తమని నిర్ధారణ చేసుకొని తెలిపారు. మా వంశం వారే గనుక మా తల్లిదండ్రులు ఆనందంగా ఈ సంబంధానికి సమ్మతించారు. చివరకు 2006వ సంవత్సరము జూన్ నెల 16వ తేది తబితతో నా వివాహం జరిగింది. నేను హైదరాబాద్‌లో ఉద్యోగం చేసినా నాకు తెలుగు సరిగా రాదు. ఇంగ్లీష్, హిందీ వచ్చు గనుక ఉద్యోగంలో రాణించాను. నా భార్యతో మాట్లాడాలంటే నాకు తెలుగు రావాలని ప్రార్థించాను ప్రభువు నాకు సహాయం చేశారు. మేమంతా కలిసి ఉండేవారము అయితే దేవుని చిత్తంలో మమ్ములను ప్రత్యేకించారు.

క్రీస్తును నమ్మని స్వకీయులతో కొన్ని సమస్యలు ఎదుర్కొన్నాము, 2007వ సంవత్సరం డిసెంబరు నుండి దేవునిలో స్థిరపడి ఆనందంగా జీవిస్తూ ఆత్మీయంగా అభివృద్ధి పొందు రీతిగా ప్రత్యేకంగా కాపురము పెట్టుకున్నాము. నా పాత బలహీనతలకు స్వస్థి చెప్పాను. చాలా మంచి ఉద్యోగం దేవుడిచ్చారు. నాలో బలహీనతలను జయించు శక్తినిచ్చి నన్ను నిలబెట్టి ప్రభువు ప్రేమలో కొనసాగే ధన్యతనిచ్చారు. నా స్నేహితులు నా మార్పును నమ్మలేకపోయారు.

18 యెహోవా నన్ను కఠినముగా శిక్షించెను గాని ఆయన నన్ను మరణమునకు అప్పగింపలేదు. కీర్తన 118:18.

లెక్కింపలేనంత బంగారమును వెండియు ఇత్తడియు ఇనుమును నీకు ఉన్నవి కాబట్టి నీవు పని పూనుకొనుము, యెహోవా నీకు తోడుగా ఉండును గాక. 1దిన 22:16.



దేవుని పరిచర్య చేయాలన్న ఆశతో ఉండగా ఈ వాగ్ధానమిచ్చారు.

నేడు బెంగళూరులో హెబ్రోను సంఘమునుకు వెళ్తూ ఆత్మీయంగా బలపడుతున్నాము.

అందుకు వారుప్రభువైన యేసు నందు విశ్వాసముంచుము, అప్పుడు నీవును నీ యింటివారును రక్షణ పొందుదురని చెప్పినాడు.

వాగ్ధానమును నమ్మాను దేవుడు కుటుంబంలో వారిని రక్షించాడు,

మా ప్రార్థనల ఫలితంగా నాన్న గారు, చెల్లి బైబిలు చదువుతున్నారు. వారు రక్షణానుభవం పొందాలని చాలా ప్రార్థిస్తున్నాము. నా సాక్ష్యము మీకు దీవెనకరంగా ఉండాలని నా ప్రార్థన. దేవుడు నా కొరకు సిద్ధపరచిన భార్య మంచి విశ్వాసి. తబిత తల్లి శ్యామల గారు తండ్రి ఉద్యోగిగా రాణించిన సుధాకర్ బాబు గారు వారి సాక్ష్యానుభవం దేవుని అనుగ్రహం. గొప్ప విశ్వాసులుగా వారి ప్రార్థన, దీవెన మా కుటుంబాన్ని సంతోషంతో, శాంతితో నింపింది. వీరిద్దరి అకాల మరణాలు మమ్ములను చాలా బాధకు గురి చేసాయి. ప్రభువునందు మృతునొందువారు ధన్యులు, శృంగార నగరంలో పరలోకంలో నిత్యము స్తుతిస్తూ ఆనందిస్తున్నారని నిరీక్షణ కల్గియున్నాము. మా తల్లి, తండ్రి, చెల్లి రక్షణానందం పొందాలని ప్రార్థించండి. గతంలో ఎన్నోసార్లు క్రీస్తును దుఃఖ పరచిననూ ప్రేమతో ఆదరించి ఆత్మీయంగా స్థిరపరిచారు. ప్రభువుకే స్తుతి మహిమ కలుగును గాక. ఆమెన్.

# 37. అగ్రకులంలో జన్మించానని క్రీస్తును నిరాకరించాను. గొప్ప ఆశ్చర్య కార్యాలు చేయు రక్షకుని కనుగొని క్రీస్తును వెంబడిస్తున్నాను.

**– శ్రీమతి తబిత, బెంగళూరు**

**సకలాశీర్వచన స్తోత్రములకు మించిన నీ ఘనమైన నామము స్తుతించబడును గాక. – నెహెమ్యా 9:5**

**పరిచయం:**

ప్రభువు నామమునకు మహిమ కలుగును గాక.



నా పేరు కనక దుర్గాంబ నేను సనాతన బ్రాహ్మణ కుటుంబంలో పుట్టాను. మా తల్లిదండ్రులు శ్రీ సుధాకర్ బాబు, శ్రీమతి శ్యామల. వారు విగ్రహాలను పూజించేవారు. నేను అమ్మ నాన్నలతో కలిసి విగ్రహాలను పూజించడానికి ఆసక్తి కనపరచేదాన్ని. నేను 6వ తరగతి చదివేటపుడు హాస్టలు నుండి కొంత మంది స్కూలుకు వచ్చేవారు. వారు క్లాసుకు రాగానే కళ్ళు మూసుకొని ప్రార్థన చేసేవారు. అలా నేను కూడా ప్రతిదినం చేసేదాన్ని. అలా ఎందుకు చేస్తారని వారిని అడగలేదు. వారు క్రైస్తవులు కాబట్టి చేస్తారు అనుకున్నాను. మా స్నేహితులు అందరూ హిందువులే ఉండేవారు. మా నాన్న గారు చాలా పెద్ద ఉద్యోగిగా చాలా ఉన్నత స్తితిలో ఉండేవారు. మేము కావలిలో ఉన్నపుడు మా నాన్న ఉద్యోగానికి వెళ్ళకపోయినా భోజనానికి కొరత ఉండేది కాదు. మా పెద్దమ్మ వాళ్ళు నెల్లూరులో ఉంటారు వారు మాకు సహాయం చేసేవారు. మా నాన్న త్రాగుడు బలహీనత వల్ల మేము చాలా కష్టాలు ఎదుర్కొన్నాము. అంత పెద్ద ఉద్యోగిగా ఉన్న నాన్న డబ్బులేని స్థితికి చేరాము. మా నాన్నకు డబ్బు లేకపోతే ఇంట్లో వస్తువులు అమ్మి త్రాగేవారు, తాగివచ్చి మా అమ్మను కొట్టేవారు. మమ్ములను సరిగా చూసుకొనేవారు కాదు. ఆ రోజుల్లో మానాన్న గారికి గుంతకల్లుకు బదిలీ అయినందున గంతకల్లు నుంచి ఆఫీసువారు లారీ పంపారు. లారీ డ్రైవరు క్రైస్తవుడు ఆయన పేరు తిమోతి. మా నాన్నగారు తాగి ఉండడం చూసి



తిమోతి అంకుల్ మీరు యేసు ప్రభువును నమ్ముకోండి అమ్మ మీ నాన్నగారు త్రాగడం మానేస్తారు అని చెప్పారు. నేను కూడ హిందువునే యేసు క్రీస్తును నమ్ముకున్నాను అని సువార్త చెప్పాడు. నేను వెళ్ళి మా అమ్మతో చెప్పాను. మా అమ్మ ఈ క్రైస్తవులు ఇంతే మా దేవుడు గొప్పవాడు అని అంటారు అని చెప్పింది. యేసు క్రీస్తు గురించి వినడానికి కూడా మేము ఇష్టపడలేదు. మేము గుంతకల్లు వెళ్లిన తరువాత మా కష్టాలు చాలా ఎక్కువయ్యాయి.

మాది నెల్లూరు జిల్లా బంధువులు అందరూ అక్కడే ఉన్నారు. సహాయం చేసేవారు ఎవరు లేరు. మా నాన్నగారు తాగి తిరుగుతూ జాబుకు వెళ్ళకుండా ఉండడం వలన జాబు నుండి సస్పెండు అయినారు. ఇంట్లో ఉండే సామాను అమ్ముకొని తాగేవారు కానీ ఇంట్లో ఉన్నవారు తిన్నారా? లేదా అని ఆలోచించేవారు కాదు. జీతం వచ్చేది కాదు, అనేక రోజులు తిండి తినకుండా ఉపవాసం ఉన్న రోజులు గడిపాము. మమ్ములను అందరూ హేళన చేసేవారు కానీ మాకు సహాయం చేసేవారు లేరు. మేము క్వార్టర్స్‌లో ఉండేవారము బయటికి వెళ్ళాలంటే చాలా సిగ్గు అనిపించేది.

నేను 10వ తరగతి చదువుతున్నాను, మా నాన్న తాగివచ్చి మా స్కూలు దగ్గర గొడవ చేసేవారు. అందరు నన్ను హేళన చేసేవారు. నాకు చాలా బాధ అనిపించి అమ్మతో చెప్పేదాన్ని. చివరకు టి.సి కోసం వెళ్ళినా మా నాన్న తిట్టారు అని వాళ్ళు చెప్పేవారు. ఎక్కడికి వెళ్ళినా నాకు సిగ్గు అవమానం ఎదురయ్యేవి. ఎందుకు మాజీవితం ఇలా ఉన్నదని చాలా సార్లు యేడ్చేదాన్ని కానీ నేను పూజించే ఏ దేవుడు నాకు సహాయం చేయలేదు. కానీ పూజించడం మానలేదు. జరిగిన పరిస్థితుల వలన మా నాన్నను ఎక్కువగా తిట్టుకునేదాన్ని మా నాన్న వల్లనే ఈ పరిస్థితులు వచ్చాయని అనుకున్నాను.

10వ తరగతి చదివిన తరువాత విజయవాడలో ఉన్న పెద్దమ్మ ఇంటికి వెళ్ళాను, మా తమ్ముడు 10వ తరగతి నెల్లూరులో మా పెద్దమ్మ ఇంట్లో ఉండి చదువుకునేవాడు. మా అమ్మ గుంతకల్లులో ఉన్నపుడు వారి అక్క చెప్పిన సువార్త ద్వారా యేసు ప్రభువును నమ్ముకున్నది. మా నాన్నకు చాలా చోట్ల బదిలీ అయిన తరువాత చివరకు కర్నూలులో సిమెంటు నగర్ చేరారు. నేను విజయవాడలోనే ఉన్నాను. గనుక మా అమ్మ విజయవాడ వచ్చింది. నాకు యేసు క్రీస్తును నమ్మినట్లు

చెప్పింది. క్రైస్తవుల దేవుడు గొప్పవాడు అంటారు అని కోపపడ్డ అమ్మ క్రైస్తవురాలిగా మారడం చూసి చాలా బాధపడ్డాను. మా బంధువులు నన్ను నీవు కూడ క్రీస్తును నమ్మి చర్చికి వెళ్ళాలి అని హేళన చేయసాగారు. నేను క్రైస్తవురాలి కాదు అనేదాన్ని. నేను మాత్రం గుడికి వెళ్ళేదాన్ని, పూజలు చేసేదాన్ని. కర్నూలులో ఉన్న వారు అమ్మ కొరకు లెటర్ రాయగా నేను అమ్మ సిమెంట్ నగర్‌కు వెళ్ళాము. అక్కడికి వెళ్ళిన తరువాత అమ్మ చెప్పింది నేను ఇంట్లో పూజలు చేయను చర్చికి వెళతాను అని చెప్పింది. ఆ చర్చి వాళ్ళు మమ్ములను చాలా బాగా చూసుకునేవారు. కానీ నేను చర్చికి వెళ్లడానికి ఇష్టపడలేదు. నేను ప్రైవేట్ కాలేజిలో ఇంటరు చదివాను. మా నాన్న అక్కడ కూడా తాగుతూ ఉద్యోగానికి వెళ్ళకుండా ఉండేవారు. సస్పెండు చేసేవారు. ఒక రోజు తినడానికి ఏమి లేనపుడు అమ్మను అడిగాను అమ్మ నాకు ప్రార్థన చేయి దేవుడు ఇస్తాడని తెలిపింది, నాకు విశ్వాసం లేకపోయినా నేను వెళ్ళి ప్రార్థన చేశాను. నాకు విశ్వాసం లేకపోయినా నేను ప్రార్థన చేసిన వెంటనే చర్చివాళ్ళు మాకు కావాల్సిన సరుకులు తీసుకొని వచ్చారు. అపుడు నేను యేసు క్రీస్తును నమ్మలేదు. కానీ ఈ దేవుడు నా ప్రార్థన వింటాడు అని తెలుసుకున్నాను. ఆ తరువాత చర్చికి వెళ్ళాను, చాలా మంది సాక్ష్యాలు, వాక్యం వింటూ వచ్చాను, చర్చిలో ఉండేవారు యేసు క్రీస్తును నమ్ముకుంటేనే పరలోకం వెళతావు అని చెప్పేవారు. జనవరి 31 తేది 1992లో నేను యేసు క్రీస్తును స్వంత రక్షకునిగా అంగీకరించాను. అప్పటి నుండి వాక్యం చదవడం మొదలు పెట్టాను. అనేక మంది సాక్ష్యాలు విని, యేసు క్రీస్తు ఎంత గొప్పవాడో ఆయన నా కొరకు సిలువలో బలియాగం అయిన విషయాలు తెలుసు కున్నాను. అప్పటి నుండి నేను అమ్మతో కలిసి నాన్న కొరకు ప్రార్థన చేయడం మొదలు పెట్టాము. దేవుడు మా ప్రార్థన ఆలకించి త్రాగుడు మానిపించాడు, తమ్ముడు కూడ దేవుని నమ్ముకున్నాడు, నేను నాన్న తమ్ముడు ముగ్గురం జనవరి 9 1995వ సంవత్సరంలో బాప్తీస్మం తీసుకున్నాము. అపుడు నా పేరు తబితాగా మార్చబడింది. నాన్నకు నంద్యాల బదిలీ కాగా అందరము అక్కడకు వెళ్ళాము. దేవుడు మమ్ములను శారీరకంగా, ఆత్మీయంగా ఆశీర్వదిస్తూ వచ్చాడు.

నా వివాహ విషయంలో దేవుడు అద్భుతంగా సహాయపడ్డారు. బ్రాహ్మణుల కుటుంబంలో క్రీస్తును నమ్మిన వ్యక్తిని దేవుడు జతపరిచాడు. వారి కుటుంబంలో ఒక్కడే రక్షించబడ్డాడు. యశ్వంత్ క్రిష్ణన్‌తో 2006లో దేవుని చిత్తానుసారంగా నా



వివాహం జరిగింది. అత్త, మామగారు రక్షణ పొందలేదు. కాబట్టి అనేక పరిస్థితులు ఎదుర్కొన్నాను. అయినప్పటికీ అన్ని పరిస్థితులలో దేవుడు సహాయం చేశాడు. నా భర్త బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నారు. 2006లో సాఫ్ట్‌వేర్ రెసిషన్ వలన తన ఉద్యోగం పోయింది. వివాహం తరువాత చాలా బాధలు పడ్డాము. ప్రార్థన చేసుకొని ముందుకు సాగాము. ఉద్యోగం లేనందన బెంగళూరులో ఉండలేరు హైదరాబాద్ రండి అని అత్త మామగారు పిలిచారు.

ఉద్యోగం ఉంటనే మేము చర్చికి వెళ్ళగలము, లేకుంటే హైదరాబాదుకు వెళితే చర్చికి వెళ్లనీయరు ఉద్యోగం దయ చేయండి అని దేవునికి ప్రార్థన చేశాను దేవుడు నాకు వాగ్దానం చేశాడు నిన్ను అన్యజనులకు అప్పగించను అని వాగ్దానం చేశారు. నా భర్తగారు జాబ్ వచ్చేవరకు ఇక్కడే ఉంటాను హైదరాబాద్ రాను అని చెప్పారు. దేవుడు చాలా సహాయం చేశారు. 20 నెలలు ఉద్యోగం లేకపోయినా దేవుడు అద్భుతంగా పోషించాడు. అత్త మామ బెంగళూరుకు వచ్చారు. దేవుడు నీకు ఉద్యోగం ఎపుడు ఇస్తాడు బ్యాంకు బ్యాలెన్స్ అయిపోయాక ఇస్తాడా అని హేళన చేసారు. మా అత్తను బట్టి మా కుటుంబంలో అద్భుతం చేయండి అని ప్రార్థన చేయగా దేవుడు బ్యాంకు బ్యాలెన్స్ అయిపోకముందే ఉద్యోగం దయచేశాడు. నా తమ్ముడు చంద్ర శేఖర్ కుటుంబాన్ని కూడా దేవుడు ఆశీర్వదించాడు. ఒకపుడు మా బంధువులు మమ్ములను చూసి ఇష్టపడనివారు ఇపుడు అందరు పిలుస్తున్నారు. మా కుటుంబం దేవుని పరిచర్య చేయాలని వాగ్ధానం ఇచ్చారు. దేవుని చిత్తానుసారంగా దేవుని పరిచర్య చేయాలని ఆశపడుతున్నాము.

సాక్ష్యాల పుస్తకములో నాన్న సాక్ష్యం ప్రచురించారు. విజయ ఆంటిగారి గురించి నాన్న చాలా ప్రశంశించాడు. నాన్నగారికి గత సంవత్సరం అకస్మాత్తుగా మరణం సంభవించింది. ఆయన మరణం అందరిని దు:ఖ సాగరంలో ముంచింది. ఆయన జ్ఞాపకార్థ కూడికలో ఆయన సాక్ష్యమును పంచి దేవుని మహిమ పరిచాము. మా అమ్మ సాక్ష్యం రాసిన తరువాత ఏప్రిల్ 14వ తేది ప్రభువు సన్నిధి చేరింది. సమాధి చేయు సమయంలో కరోనా తెగులు వలన అందరము కలుసుకోలేక పోయాము. ప్రభువును నమ్మినందుకు తల్లిదండ్రులను బట్టి దేవుని స్తుతిస్తున్నాము. అమ్మను చూడలేకపోయిన బాధ కరోనా తెగులు వల్ల నేను తమ్ముడు దుఃఖ పడినను

గొప్ప ప్రార్థనా పరులుగా గొప్ప సాక్ష్య జీవితమును మాకు ఆదర్శముగా ఇచ్చిన ఆత్మీయ ఆధ్యాత్మిక ఆప్యాయత గల తల్లిదండ్రులకు బిడ్డలుగా ఉంచిన దేవుని స్తుతించి ఘనపరు స్తున్నాము. ఏప్రిల్ 25 2020 మా తల్లిగారి జ్ఞాపకార్థ కూటము నిర్ణయిం చాము. అందరికి ఆదరణ ఇచ్చే విధంగా ఉండాలని ప్రార్థించాము. వాక్యం ద్వారా దేవుని చిత్తం కొరకు కనిపెట్టుచున్నాము. ఎన్నో సమస్యలు, కష్టాలు ఎదురైనను దేవుడు తోడుగా ఉండి నడిపిస్తున్నారు. వాక్యం ద్వారా స్పష్టంగా మాట్లాడుతున్నారు.

యెహొషువ వలె నేను నా ఇంటివారు నిత్యం దేవుని స్తుతించాలనే ఆశయంతో ఉన్నాము. మా కొరకు ప్రార్థించండి. తమ్ముడి కుటుంబం లండనులో స్థిరపడింది. అందరిని దేవుడు దీవించును గాక. ఆమెన్.

# 38. విగ్రహారాధనలో జీవించి కష్ట నష్టాల ఊబిలో ఉండగా క్రీస్తు దర్శించారు. రక్షణనిచ్చి సేవకై స్థిరపరిచారు. ఆయన నా బంగారు తండ్రి

బ్రదర్ షాలేము రాజు, ఫోన్ నెం. 9666534389

"నీవు కన్నీళ్లు విడుచుట చూచితిని, నీ ప్రార్థన నేనంగీకరించి యున్నాను, నేను నిన్ను బాగుచేసెదను, మూడవ దినమున నీవు యెహోవా మందిరమునకు ఎక్కి పోవుదువు" – 2 రాజులు 20:5

**పరిచయం:**

ప్రభువు నామమునకు స్తుతి మహిమ కలుగును గాక.



దేవుని బిడ్డలకు నా శుభములు. నేడు నా పేరు షాలేము రాజు గతంలో నా పేరు వీరయ్య మా తల్లిదండ్రులు బ్రహ్మంగారి పూజలు చేసేవారు. ఆయన పేరుకు తగ్గట్లు మా పేర్లు ఉండేవి. మా నాన్న పేరు బ్రహ్మయ్య మాతాతగారి పేరు వీరప్పన్ గారి పేరు వీరయ్యగా మారింది. నా బాల్యం సజావుగా కొనసాగింది. చిలకలూరి పేట, నర్సారావు పేట సమీపాన ఒక చిన్న గ్రామంలో మా నాన్న నివసించేవారు 40 సంవత్సరాల తరువాత చిలుకలూరిపేటకు వలస వచ్చారు. నేనప్పటికి జన్మించలేదు. రోడ్డు పక్కన స్థలం ఆక్రమించి చిన్న ఇల్లు కట్టి పట్టా లేనందున రేకులు వేసుకున్నాము. పాలు నెయ్యి వ్యాపారం చేసేవారు. నలుగురు తోబుట్టువుల పెండ్లి చేశారు. నేను సహోదరుడు మిగిలాము. పిల్లలం ఎదిగాక అసలు కష్టాలు ఆరంభమయ్యాయి. సాధారణంగా ఎన్నో కష్టాలుపడి పిల్లలను విద్యావంతులను చేస్తే పిల్లలు రెక్కలు వచ్చి ఎగిరిపోతారు. చివరకు పోలీస్ స్టేషన్‌లో అమ్మాయితో కనిపిస్తారు. తండ్రి ఇదేమని అడిగితే నాఇష్టము అంటున్నారు. ఎవరూ అలా చేయరాదు. అమ్మా ఇదిగో నీ కుమారుడు అని బాధ్యత తెలిపినవాడు క్రీస్తు. మా అన్నయ్య కోరికపై చదువు మాన్పించి పాల వ్యాపారం ఆరంభించారు. పాలపొంగులాంటి వ్యాపారం ఎందుకిలా మారింది. మనం పచ్చగా ఉండగా చేతబడి చేసారన్న అనుమానంతో మెడలో కాలికి తాడు కట్టి పంపించేసారు. మమ్ములను పొలిమేరలో 3 సార్లు ముగ్గు వేసి జపాలు చదివారు. నేను అమ్మ అన్న నాన్న నాలుగు ఆంటంబాబులుగా ఉండేవారము. ఇంటి పక్కల వారు దైవజనుని వద్దకు వెళ్ళండి అన్నారు. అదేమి కాదు వాస్తు దోషం ఉందన్నారు. సిద్ధాంతిని అప్పులు చేసి పిలిపించుకునేవారము. కిటికీ ఎందుకు పెట్టారు అన్నాడు. ఈ తేడాలు మాలో ఉన్నాయని నమ్మించి ఫీజు వసూలు చేసేవారు. ఒకే ఇంటికి పది సలమాలు పది సిద్ధాంతాలు ఇచ్చి ఇల్లు మార్చాము. హింసలు ఎదుర్కొన్నాము. వాస్తు ద్వారా చాలా శ్రమపడ్డాము. చింత చచ్చినా పులుపు చావదు అన్నట్లు క్రైస్తవులను అసహ్యించుకొని క్రైస్తవుల చర్చి ఆంప్లిఫయర్ దొంగతనం చేసి అమ్మివేసాడు.

మా నాన్న సిద్ధాంతి, మాంత్రికుడన్నారని తెలిసి తెలిసి అతి కష్టంగా నిలిచాము. మీరెలా తట్టుకుంటున్నారు అనగానే అతని తల్లి కాళ్ళపై పడింది. నీకు చేతబడి చేసినవారి పేరు చెప్పను అని ఇంటికి వచ్చి ఏదో వ్యవహారం చేసి వెళ్ళిపోయాడు. ఆ సిద్ధాంతి జవాబుగా ఏమి మార్పు రాలేదని మరలా ఆయనను చేరాము. ఎన్నో రకాల దారాలు చూచెలు వ్రతాలు చేయమన్నారు. మేమంతా దైవ ప్రీతి కలిగి ఉండేవారము. దేవుని పటం కింద తొక్క కూడా దాచేవాడిని. రోజుకు 3 సార్లు స్నానం చేసి ఆవాలు జల్లి ఇంటి చుట్టు చేరి 41 రోజులు ధూపం వేయవలసి వచ్చింది. బంధువుల దరిద్ర్యం మాకు వచ్చిందని వారికి ఆవాలు చల్లాను. ఇంటి పక్కన శబ్దం అయింది. ఇల్లు పడగొట్టి రోడ్డు వెడల్పు చేయదలిచారు. ఇల్లు అద్దె కట్టలేని స్థితిలో ఉండగా అప్పుల వారంతా చాలా తృణీకరించారు. ఆ ప్రాంతం వదిలి నర్సారావు పేట చేరాము. ఇంట్లో పిల్లలకు తినిపించడానికి ఏమి ఉండేది కాదు. వ్యాధుల కంటే అప్పుల బాధ తీవ్రమయిందని నమ్మాను. 2002లో జనవరి 14వ తేది చివరి అక్క మంచి బట్టలు వేసుకొని గాలి పటాలు ఎగురవేసే సమయంలో అక్క ఇనుపరాడ్‌తో తీయుట వల్ల కరెంట్ షాక్ తగిలింది. షాక్ వల్ల ఆమె చనిపోయింది. ముగ్గురు బిడ్డలు చిన్న పిల్లలు


మహోన్నతుడు మలచిన విశ్వాస విజేతలు

ఆమె భర్త కూడా చనిపోయాడు. మా పిల్లలకే భోజనం లేదు. వారిని ఎలా పోషించాలి. అందరము చనిపోవుటకు నిర్ణయించుకున్నాము. మా నాన్న వద్దని వారించాడు. నాకయితే మరణించాలని నిర్ణయించుకొని నిద్రపోతున్న సమయంలో ఎలా చనిపోవాలి? నేను చనిపోతే నా తల్లిదండ్రులు భార్య బిడ్డలు ఎలా ఏడుస్తారోనని చాలా రోదించాను. అప్పులవారు బజారుకు ఈడ్వకముందే మరణించాలని చాలా యేడ్చాను. నా మరణం తరువాత భార్య బిడ్డలకు డబ్బులు ఎలా వస్తాయి. అని ఆలోచించాను. ఎందరో దేవుళ్ళను ఆరాధించాను ఎవరు సహాయం చేయలేదని ఏడ్చాను. ఆ రాత్రి మంచి సమరయుడు నన్ను దర్శిస్తాడని తెలియదు. బంగారు తండ్రి వచ్చాడు. అమ్మ అయినా మరువవచ్చు గానీ మరువని దేవుడు ఆదుకునే దేవుడు మంచి స్నేహితుని ప్రేమ మరువలేను. దేవుని మరచుట కంటే మరణము మేలు 5 సార్లు మాల వేసుకున్నాను. తిరుపతిలో మొక్కుబడి చెల్లించాను. ఒక స్వప్నం ద్వారా క్రీస్తు దర్శించాడు. ఒక కార్యాన్ని నాముందు ఉంచాడు. 12 వేల 8 సార్లు రుద్రాక్ష మాలలు వేసుకొని రామకోటి చదివి వ్రాసేవాడిని. నేటికి నా నోటికి వస్తుంది. ఈ కార్యములు చేయగలిగినవాడు నజరేయుడైన యేసు అనే స్వరం వినిపించింది. ఎందరో సిద్ధాంతుల వెంట పడ్డాను. క్రీస్తు మందిరానికి ఎందుకు వెళ్ళలేదు. అమ్మను అడిగాను. నీకు సహాయం చేయవచ్చు అంది. మందిరానికి వెళ్ళాను ఎలా ప్రార్థన చేయాలని ఒక తల్లిని అడిగాను. నీ బాధ కన్నీటితో విన్నవించుకో దేవుడు తప్పకుండా సహాయం చేస్తారని తెలిపింది. 11 రకాలుగా ప్రభువు మాట్లాడారు. పెద్దగా ఏడ్చి ప్రార్థన చేసాను. చాలా మంది అలాగు ప్రార్థన చేస్తున్నారు. అయ్యా నాకు ప్రార్థన రాదు నా మాట వింటున్నావా అని అడిగాను. అటు గోడవైపు చూడు అన్నారు.

**2 రాజులు 20:5**

నీవు కన్నీళ్ళు విడచుట చూచితిని నేను నిన్ను బాగు చేసెదను.

భక్తి వేషధారణతో కాదు కుడి చేతితో చేసేది. వ్యభిచారము చేయుట కాదు గానీ చూపు కూడా పాపమే అన్నారు. మనుషులు చూసే భక్తి దేవుడనైన నేను చూస్తే చాలు అన్నాడు. మీకందరికీ పాప దోషం ఉంది నరకం



తప్పించుటకు పాపం తీసివేయుట నా కర్తవ్యం అన్నారు. 4 సార్లు మాత్రమే మందిరానికి వెళ్ళగా బాప్తీస్మం ఎవరైనా తీసుకోగలరా? అని దైవజనుడు అడిగారు. నేను అన్యజనులకు సువార్త ప్రకటిస్తానని మాటల ద్వారా కాక క్రియలతో నిన్ను ఘనపరుస్తాను సర్వము నీవయ్యా నా సమస్తము నీవేనయ్యా నా ప్రాణాత్మ శరీరము నీకే అంకితము అని మనసులో ఆరాధించాను. చివరి శ్వాస విడిచే వరకు నాదు సాక్ష్యము కాపాడుము. సాక్ష్యం చెదరిపోవుటకంటే ముందే మరణము కలిగించుము. ఈ రీతిగా నా నిర్ణయము చేసుకొని నాటి నుండి నేటి వరకు క్రీస్తును నమ్మి వెంబడించ గలుగుచున్నాను. పాటలు పాడుట పాటలు వ్రాయుట ద్వారా సందేశాలను అందించుట నేర్పించి సేవలో అధికముగా వాడుకొనుచున్నారు. ఎన్నికలేని నన్ను పూజలతో వేసారిన నన్ను దర్శించి నా పాపములన్నీ పరిహరించి నా కన్నీరు చూచి వాక్యం ద్వారా నన్ను ఆదరించారు. గొప్ప దేవుని కనుగొని వెంబడించి సేవించే గొప్ప భాగ్యమిచ్చారు. క్రీస్తు సజీవుడు సకల ప్రజలు క్రీస్తే సజీవుడు అని నమ్మాలని ప్రార్థిస్తున్నాను.

నా దేవుని తరువాత నా తల్లిదండ్రులను దైవజనులను ప్రేమిస్తాను. తల్లిదండ్రులను గౌరవిస్తే దీర్ఘాయువు ఉంటుంది. ముదిమిలో వారిని నిర్లక్ష్యం చేయకుండా సంతోషపెట్టాలి. వారిని సన్మానించాలి. తల్లిని దూషిస్తే లోయ కాకులు పీకును వారి దీపం ఆరిపోతుంది అని సామెతలలో చూస్తాము.

తల్లిదండ్రులను అశ్రద్ధ చేయరాదు. క్రీస్తును ఎరిగి బైబిలు చదివాక వారికి ఎట్టి గౌరవము ఇవ్వాలో నాకు నేర్పారు. వారిని ప్రేమించే భాగ్యము నాకిచ్చారు. వారిని సన్మానించిన వారికి అనేక ఆశీర్వాదాలనిచ్చారు.

నిర్గమ 20వ12లో నీవు ధీర్ఘాయుష్మతుడవగుటకు నీతల్లిని తండ్రిని సన్మానించాలి. వాక్యం విని అవలంబించాలి. దేవుడు వారినే ఇష్టపడతాడు. అందరము దేవునికి ఇష్టులుగా జీవించుటకు దేవుని కృప దీవెన మెండుగా లభించును గాక. ఆమెన్.

## 39. బయెర్షేబా సహవాసంలో విశ్వాసిగా స్థిరపరచి రక్షణ ద్వారా తన కుమార్తెగా స్వీకరించిన క్రీస్తుకు స్తుతి. ఆయన సేవలో స్థిరపరచి నోరు బాగుగా తెరచి నింపుతున్నారు.

**సిస్టర్ నేష కుమారి ఫోన్ నెం. 9652033079**

**“మీరెవరిని సేవింప కోరుకొనినను నేనును నాయింటివారును యెహోవాను సేవించెదము అనెను” - యెహోషువ 20:5**

**పరిచయం:**



ప్రభువు నామములో మీకు వందనములు.

ప్రభువు నన్ను రక్షించి విద్యార్థినిగా ప్రభువు నన్ను ఎలా వాడుకున్నారో తెలుపు సాక్ష్యము ఆత్మీయంగా బలపరచి ఇతరుల ఆత్మీయ అభివృద్ధి కొరకు నన్ను వాడుకోవాలని ప్రార్థిస్తూ ఆరంభిస్తున్నాను.

నా పేరు నేషా కుమారి అరవం పేరు. తెలుగులో ప్రియ కుమారి అని అర్థం. మా కుటుంబంలో 5 మంది సభ్యులం ఉండేవారము. వారి పేర్లు లక్ష్మి నారాయణ మూర్తి, షణ్ముక కుమార్, గణష్ బాబు, ఇలా దేవుళ్ళ పేర్లు ఉండేవి. నాకు నోరు తిరుగని పేర్లు పెట్టారని అడిగేదానిని. నా పేరు అర్థం నాకు తెలిసేది కాదు. హిందూ కుటుంబంలోనే జన్మించాను. ఆ పేరు బైబిలులో పేరని తెలిసింది. బాల్యంలో అమ్మ పూజలు చేసేవారు. నాకు దేవుడంటే భయం భక్తి ఉండేది. దేవుని కొరకు జీవించాలని ఆశించేదాన్ని. భక్తి సినిమాలు చూసేదాన్ని. దేవాలయాలు దర్శించుకునే దానిని. జనవరి 1986 వినాయకుని గుడికి వెళ్ళి పూజించి బొట్టు విభూది పెట్టుకొని పుస్తకాల్లో దాచుకునేదాన్ని. స్కూలుకు వెళ్ళే దారిలో నవగ్రహాలకు ప్రదక్షిన చేసేదాన్ని. దారిలో ఆ గడ్డి తెంపుకొని పుస్తకాల్లో దాచుకునేదాన్ని.



మూఢనమ్మకాలుండేవి. పండగ సమయంలో నాన్న చుట్టు చేరి మూడు నామాలు పెట్టించుకొని చాలా ఆహ్లాదంగా గడిపేవారము. మేము రైల్వే కాలనీలో ఉండేవారము. పండుగ సమయాల్లో మంచి ఆహార పదార్థాలు తిని సినిమాకు వెళ్ళి ఆనందించేవారము. మాకు పెద్ద తోట ఉండేది. బంతి పూలు, మల్లెపూలు ఉండేవి. దండలు కట్టి దేవాలయాలో అలంకరించేదాన్ని. పూజా సామాన్లు చింతపండుతో తోమి శుభ్రపరిచేదాన్ని. పసుపు కుంకుమ పెట్టి ముగ్గులు వేస్తూ ఆనందించేదాన్ని. తల స్నానాలు మంచి వస్త్రములతో దేవాలయం దర్శించేదాన్ని. నిజమైన సృష్టికర్త తెలియదు వినాయకుడు బ్రహ్మాచారి చదువు ఐశ్వర్యం ఇచ్చువాడనే స్వార్థంతో ఉండేదాన్ని మనిషి కొంత కాలం జీవించిన తరువాత ఎక్కడికి వెళ్తాడు అనే ప్రశ్నలు నాలో ఉండేవి. నేను ఉన్నత స్థానంలో ఉండాలనే కోరికలు ఉండేవి. ఎవరితో ఎక్కువగా మాట్లాడేదాన్ని కాదు. నేష అంటే పిల్లి అని పేరు పెట్టారు. డిగ్రీ 2వ సంవత్సరం వరకు అలాగే ఉండేదాన్ని. మా నాన్నగారు పని చేస్తూ త్రాగుడు వ్యసనానికి బానిసయ్యారు. మా అక్క చాలా ఆనందంగా ఉండేది కానీ నా స్థితిని బట్టి చాలా బాధగా ఉండేది. అమ్మ ఎదురు ప్రశ్నించగా చాలా గొడవ పెట్టుకునేవారు. ఆ స్థితిలో నాకు వేదనగా ఉండేది. నాకు వేదనగా ఉండేది నాకు బాధలెందుకు? మరణిస్తే మంచిదని తోచేది. బాధలు అమ్మ తట్టుకోలేక పోయారు. చెన్నై దగ్గర పల్లెటూరు అమ్మమ్మ ఊరికి వెళ్ళేది. నాన్న తన ఉద్యోగం చూచుకునేవారు. అక్క తమ్ముళ్ళు నాన్న దగ్గరే ఉండేవారం. నాకు బాధ ఉన్నపుడు తోటలో పూలతో మాట్లాడేదాన్ని. చీమలను గమనించి వాటికి బియ్యం వేసేదాన్ని. 1986 జనవరి 1 తేది దేవాలయంలో విగ్రహాలను మొక్కుతూ దేవుడికి ప్రాణం లేదు నాతో మాట్లాడుట లేదని నన్ను ఓదార్చేది లేదని ఎవరూ ఏమి అడుగుట లేదని ఆలోచనలు లోపల చెలరేగాయి. గుండె తీసి గుండెను అమర్చే డాక్టర్లు ఉన్నారు. మనిషి చేసిన విగ్రహాలే గదా? మనలో విలువైన అవయాలు ఎవరు సృష్టించారు. దేవతల విగ్రహాలు పగిలిపోతే వాటిని చెత్తలో పడేస్తారు ఇన్ని రోజులు ఎందుకు ఆలోచించలేదని తలంచాను. గతంలో ముస్లిం దేవాలయం కూడా దర్శించాను. ఇక మా దేవుళ్ళను పూజించదలచలేదు. చెక్క దేవుని చూసి మొక్కుతున్నాను. ఇక ఏన్నటికీ

మొక్కనని నిర్ణయించుకున్నాను. అయితే దేవుడున్నాడు గనుక ఆయన ఎవరో సరిగ్గా తెలుసుకోవాలని తలంచాను. గుడికి వెళ్ళికి వెళ్ళినపుడు తీర్థం తీసుకోలేదని స్నేహితులు అడిగారు. పటాలలో ఉన్న దేవతలు మాట్లాడలేవని గ్రహించాను. నాన్న వ్యసనాల కన్నా దేవతలు వ్యర్థమని బాధ కలిగింది.

ఈ ఆలోచనలతో రాత్రి నిద్రపట్టేది కాదు. నాన్న స్వతహాగా ప్రేమ గల వ్యక్తి. త్రాగుడు వ్యసనం గురించి బాధపడేవాడు కానీ మానలేకపోయేవాడు. నేను ఎక్కువగా స్నేహితులతో ఉండేదాన్ని కాదు చదువుకొని ప్రథమంగా ర్యాంకు రావాలని ఉండేది. ఒక మంచి స్నేహితురాలితో స్నేహంగా మాట్లాడేదాన్ని. 1986 సంవత్సరం మార్చి నెలలో యశోద 7వ తరగతిలో మథర్ థెరిసా పాఠం చెప్పవా అని అడిగింది. ఆమె జీవితం నన్ను చాలా ప్రభావితం చేసింది. సమాజం పట్ల సేవ ఆసక్తి ఉండేది. నిజమైన దేవుడెవరు అనే ప్రశ్న నాలో మెదులుతూ ఉండేది. కరుణామయుడు క్రీస్తును నమ్మినందుకు అంత గొప్ప సేవ చేయగలిగిందని అర్థమయింది. మేము చదివిన స్కూలు క్రైస్తవ సంస్థ గనుక కరపత్రాలు గిడియన్ బైబిళ్ళు ఇచ్చేవారు. దారిలో ఒక వృద్ధుడు కలిసి ఇంగ్లీష్ బైబిలు చదవండి ఇంగ్లీష్ బాగా వస్తుందని చెప్పేవారు. క్రీస్తు ఇంగ్లీష్ వాళ్ళ దేవుడని నమ్మాను. క్రీస్తు కూడా ఒక దేవుడని తలంచాను. కొన్ని పాటలు చాలా ఇష్టముగా ఉండేవి. ఒక దినం రాత్రి నిద్ర రాలేదు, స్కూల్లో పరలోక ప్రార్థన నేర్పించారు. ఆ రాత్రి ఆ ప్రార్థన చేయసాగాను. ఆ సమయంలో చాలా నెమ్మది కలిగింది. చాలా ప్రశాంతత కల్గింది. నెమ్మది వలన ఉదయం గిడియన్ బైబిలు చదవాలనిపించింది. మంచి మాట వస్తే బాగుండు అని తలంచాను.

భూమిమీద మన గుడారమైన యీ నివాసము శిథిలమైపోయినను, చేతిపనికాక దేవునిచేత కట్ట బడినదియు నిత్యమైనదియునైన నివాసము పరలోకమందు మనకున్నదని యెరుగుదుము. 2 కొరింథీ 5:1

చాలా సార్లు అదే పేజి వచ్చేది. బాల్యంలో నాకు వచ్చిన కడుపు నొప్పి వల్ల తిరుపతి తీసుకోని వెళ్ళి మ్రొక్కుబడిగా తల నీలాలు ఇచ్చి



పూజలు చేసేవారు. మా బంధువు శబరి వెళ్తే పూజలతో గడిపాము. కానీ బైబిలు వాక్యం నచ్చలేదు పక్కన పడేసి మర్చిపోయాను. ఇరుగు పొరుగు వారు సన్నిహితంగా ఉండేవారు. ఒక ఆంటీ మా దగ్గరకు వచ్చి పరలోకం నరకం గురించి పాటలు పాడేవారు. క్రైస్తవులను కలిసేదాన్ని కాదు గానీ నాకు మనసులో నెమ్మది లేనపుడు క్రైస్తవ స్నేహితురాలి దగ్గరకు వెళ్ళి క్రీస్తు గురించి చెప్పమని అడిగాను. ఆమె తన అనుభవాలు చెప్పింది. కోయంబత్తూరు వెళ్తున్నపుడు నన్ను రమ్మని పిలిచింది. స్నేహితులతో టూర్‌కు వెళ్తాను అని అడుగగా ఇంట్లో వారు అనుమతించారు. 1986 ఆగష్టులో మీటింగులు నిర్వహించారు. నేను వెళ్ళానుచాలా బోరుగా ఉంది. అక్కడ బైబిలు పుస్తకాలు అమ్మే దగ్గరకు తీసుకు వెళ్ళింది. బైబిలు కొనుక్కో అన్నది నా దగ్గర డబ్బులు లేవు అన్నాను. ఇంతకు ముందు వృద్ధుడు ఇచ్చిన బైబిలు గుర్తుకు వచ్చింది. నీ ఆహారం నీళ్ళ మీద వేస్తే కొన్ని దినాల తరువాత అది కనిపిస్తుందన్న మాట ప్రకారం తిరిగి గుర్తుకు వచ్చాయి. ఆ షాపులో కార్డులు ఉన్నాయి కొత్త జీవితం అనే కార్డు తీసుకున్నాను. ఆ దినం సెల్వ రాజు గారు ప్రసంగం చెప్తున్నారు. నా పేరు పలికాడు నాకు ఎవరు తెలియదు కదా అని ఆశ్చర్యపడ్డాను. యేసు ప్రభువు క్రైస్తవులకు దేవుడు అని తలస్తున్నావా కాదు అందరికి ప్రభువు అందరినీ సృష్టించినవాడు ఆయనే. నేషా కుమారి పేరు చెప్పారు ఏమి అడిగాను. క్రీస్తు సృష్టికర్త ఆయనకు అందరి పేర్లు తెలుసు అని తెలిపింది. నాకు చాలా దుఃఖం కలిగి ప్రార్థించాను పశ్చాత్తాపంతో క్షమాపణ అడిగాను. అపో 10:36 ఆయన అందరికి ప్రభువు ఆయన పక్షపాతి కాదు. నీతిగా నడిస్తే ఆయన ఆకర్షిస్తాడు. 1986 ఆగష్టు 16న క్రీస్తును అంగీకరించాను. గతంలో క్రైస్తవులంతా పాపులు అంటూ ఉంటారని అనుకునేదాన్ని సినిమాలు చూసేదాన్ని. చెడ్డ వ్యక్తులతో స్నేహం చేయరాదని చూపించారు. నా పాపాలన్ని చూపారు అన్ని ఒప్పుకున్న తరువాత మారుమనసు పొందాను.

మార్కు 16:16 వాక్యం ద్వారా నమ్మి బాప్తీస్మం పొందినవాడు రక్షింప బడును ఆదివారం 16వ తేది క్రీస్తును స్వంత రక్షకునిగా అంగీకరించాను. నా హృదయంలో అధిక సంతోషం కల్గింది. ఆ తరువాత

రోజు 17వ తేది బాప్తీస్మం తీసుకున్నాను. ఉప్పొంగిన సంతోషంతో గడిపాను. ఒక చిన్న పాప ఎంగిలి విస్తరాకులో ఆహారం తినుట చూచాను. దేవుని ప్రేమ ఎరుగని వారెందరో మూగ విగ్రహాలను పూజిస్తున్నారనే బాధ కల్గింది. పరలోకంలో జీవించగలననే నిరీక్షణ నాలో కల్గింది. దేవుడు కొందరిని ఎందుకు పేదవారిగా ఉంచాడని తలంచాను. మా ఇంటి గురించి మర్చిపోయాను. యేసు గురించిన ధ్యానంలోనే ఉండిపోయాను. నా ఇంటి వారికి నా నమ్మకం గురించి తెలిస్తే ఎలా ఉంటుంది. నన్ను దూషించినా, శిక్షించినా పర్వాలేదనిపించింది. నా ప్రభువును వదిలిపెట్టలేను అని నిర్ణయించుకున్నాను. గతంలో క్రీస్తు ప్రేమను గుర్తించలేదు నేను క్రీస్తు గురించి ఆయన రాజ్యం గురించి అందరికి చెప్పాలని తలంచాను. ఎంతకాలం జీవించినా ఈ జీవితం అశాశ్వితం అని నమ్మాను. ప్రభువు కొరకు శాశ్వతమైన బహుమానం కొరకు జీవించుట మంచిదని తలంచాను. ఈ విధంగా ఆలోచించి అనేకులకు దేవుని గురించి చెప్పాలని నిర్ణయించుకున్నాను

ఆత్మ విలువ దేవుడు తెలియచేశాడు. అనాధల గురించి ఆలోచించి వారికి సువార్త చెప్పాలనుకున్నాను. బైబిలు రెండు డ్రస్సులు చాలు జీవించగలనని తలంచాను. ఆ తరువాత బైబిలు కొనాలని స్నేహితురాలు చెప్పింది నా దగ్గర డబ్బులు చాలా లేవు అయినా బైబిలు కొన్నాను. కోయంబత్తూరు నుండి రావడానికి 5 రూపాయలు తక్కువయ్యాయి ఆకాశంవైపు కనులెత్తి ప్రార్థన చేయగా 5 రూపాయల నోటు కాళ్ళ దగ్గర ఉంది చాలా ఆశ్చర్యం కలిగింది.

నా ప్రతి అవసరత దేవుడు తీర్చగలడని నమ్మాను.

ప్రతి అవసరత గురించి దేవునికి మొఱపెట్టి జవాబు పొందుతున్నాను అమ్మ నాన్నకు చెప్పుట మానివేసాను. నా ప్రభువు నమ్మదగినవాడని ప్రతి విషయం కొరకు దేవునిపై ఆధారపడ్డాను. గతంలో నోరు విప్పి మాట్లాడేదాన్ని కాదు కానీ ఇపుడు పాటలు పాడుతూ సువార్త చెప్పాలనిపిస్తుంది. టీ తాగే సమయంలో నాకిష్టమైన పాటలు వినిపించి శోధించాయి. ఆ పాటల పట్ల అసహ్యత కలిగింది. బొట్టు తీసివేస్తే



ఇంటివారు ఆక్షేపిస్తారని కొంచెం భయపడ్డాను. ప్రభువు నన్ను ఎరుగనట్లే జీవిస్తావా? అని ప్రశ్నించారు. నేను క్రైస్తవురాలిగా జీవించాలని బొట్టు తీసివేయదలిచాను. ఒక తెల్ల చీర నా స్నేహితురాలిచ్చింది. అది కట్టుకొని ఇంటికి వెళ్ళగా అమ్మ చూచి ఆశ్చర్యపడింది. నీవే నీ స్వంత నిర్ణయం తీసుకున్నావు నాన్న కోపపడతారేమో నని బాధపడింది. గతంలో మాతల్లి బైబిలు చదువుట చూచి బైబిలు విసిరేసారంటా. ఆ రాత్రి అమ్మ చెప్పిన మాటకు చాలా కోపంతో రెచ్చి పోయారు. ఎంతో ప్రేమ చూపిన తండ్రి నాతో మాట్లాడుట మానివేసారు. తాగి ఇంటికి వచ్చి అరిచేవారు. నాకు అవమానం తెచ్చావు పోయి రైలు కింద పడి చావు అన్నారు. ఆ తరువాత రోజు రైలు పట్టాల పక్కన నడుస్తూ మరణించా లనిపించింది. దేవుడు నాతో మాట్లాడి గద్దించారు. దేవుని నమ్మిననాటి నుండి దినదినము ఆయన ప్రేమ రుచి చూచి ఉప్పొంగిపోయే ఆనందముండేది.

మనుష్యుడు రొట్టెవలన మాత్రము కాదు కానీ దేవుని నోట నుండి వచ్చు మాట వలన బ్రతుకును అని నేర్చుకున్నాను.

నిర్గ 33:11 స్నేహితునితో మాట్లాడినట్లు దేవుడు మాట్లాడేవారు. దేవుని నిత్య సన్నిధి ఆయన ప్రభోదము నేను ఏది తలంచినా తగిన సలహా అంతరాత్మలో ఇస్తూ ఆదరించేవారు. ప్రతి ప్రార్థనకు జవాబు పొందాలని దేవునికి సన్నిహితంగా జీవించేదాన్ని. నన్ను రక్షించుటకు నీ చిత్తం తెలుపు దేవా అని ఆయన పాదాల దగ్గర కనిపెట్టేదాన్ని. నాకు ఆయుష్షు ఎందుకు ఇస్తున్నావు నీ దగ్గరవు రావాలని ఆశించేదాన్ని.

ద్వితి 7:6లో నిన్ను స్వకీయ జనంగా ఏర్పరచుకున్నాను అని అన్నారు. విగ్రహారాధన చేసే సమయంలో విదేశీయుల దేవుడు కేకలు పెడుతూ ఉంటారని విమర్శించేదాన్ని. అమ్మకు ఎవరో బాల్యంలో కరపత్రాలు ఇచ్చారట. ఆ పత్రికలో నేష కుమారి అని వ్రాసి ఉందట నాకు ఆ పేరు పెట్టింది. మరలా ఆడపిల్ల పుట్టింది దిబ్బలో పడేయండి అని అన్నారంటా? దేవుడు ప్రియకుమారిగానన్ను మార్చారు. నా పేరును బట్టి ఆనందించాను. నాలో ఉన్న శక్తి తలాంతులు ప్రభువు కొరకే అని నిర్ణయించుకున్నాను. నేను కాలేజిలో గడిపే సమయంలో మంచి స్నేహితులుండేవారు. అందరూ

మహోన్నతుడు మలచిన విశ్వాస విజేతలు

ఎలా మారిపోయావు అని అడిగేవారు. ఖాళీ సమయంలో ఒక రూములో బైబిలు గురించి వివరించేదాన్ని. వారి గురించి ప్రార్థన చేసేదాన్ని. నా మంచి స్నేహితురాలు పూజారి కుటుంబీకులు నేనంటే ఇష్టపడేవారు. మౌనంగా ఉండక ఏదో ఒక సువార్త వారికి వినిపించేదాన్ని. మా నాన్న కూడా క్రీస్తును గూర్చి తెలిసుకొంటే ఆయన కూడ మారవచ్చుననే ఆశ కలిగింది. బైబిలు చదువుతుండగా మంచి భోజన పదార్థాలు తిన్నంత తృప్తిగా ఉండేది. ఆత్మీయంగా బలంగా ఉండాలంటే వాక్యం వినాలని కోరేదాన్ని. డైరీలో మంచి మాటలు రాసుకొనగా కంఠత వచ్చేవి. మిషనరీ పుస్తకాలు చదివేదాన్ని. చాలా పుస్తకాలు కొని చదివి ఆత్మీయంగా బలపడేదాన్ని. దుప్పి నీటివాగుల కొరకు ఆశపడినట్లు నా ప్రాణం వాక్యం కొరకు ఆశపడేది. లోక జ్ఞానం కాదు నీ వాక్య జ్ఞానం చాలయ్యా అని ప్రార్థించేదాన్ని. మందిరం పట్ల చాలా ఇష్టత కలిగేది.

నా జీవిత కాలమంతా ఆయన మందిరములో నివసింపగోరుదును కీర్తన 27:4 అనే ఆశ ఉండేది.

నా సమీపంలో కొందరు మందిరానికి వెళ్ళేవారికంటే నేను ముందుగా వెళ్ళేదాన్ని మా కంటే నీవు చాలా చురుకు అమ్మా అనేవారు. వారిని కూడా గద్దించి మీటింగుకు సమయానికి రావాలని ప్రోత్సహించేదాన్ని. ఇంట్లో ఒక మూలన కూర్చొని వాక్యం చదివేదాన్ని భోజనం మీద మనసు ఒండేది కాదు. మా అక్కకు వివాహమై పిల్లలుండేవారు. ఆంటీ అక్కడే ఉంటుందా అని అడిగేవారు. నాకు ఆత్మల పట్ల భారముండేది. క్రీస్తును నమ్మని వారి పేర్లు బంధువుల పేర్లు రాసుకొని వారికొరకు నరకానికి పోనివద్దని ప్రార్థించేదాన్ని. వాక్యంపట్ల ఆశ, ఆత్మల సంపాదన నాకు ఆసక్తిగా ఉండేది. నేను ఒక్క దానినే నమ్ముకున్నాను నేను మాత్రమే పరలోకానికి వెళ్తే ఏమి లాభం?

అపో 16:31 ఇంటి వారిని రక్షించండి ప్రభువా అని ఏడ్చేదాన్ని. యేసు ప్రభువు త్వరగా వస్తాడు మనం ఆయనను నమ్మి సిద్ధంగా ఉండాలని చెప్పగా నీవు మాత్రము వెళ్ళు పర్వాలేదు అనేవారు. ఉపవాస



ప్రార్థన శక్తివంతమైనదని నమ్మాను. 10 రోజులు ఉపవాసముండుట మనోహరమైనదని సంతోషం పుట్టించునని నమ్మాను.

సైన్యములకు అధిపతియగు యెహోవా ఆజ్ఞ ఇచ్చునదేమనగా నాలుగవ నెలలోని ఉపవాసము, అయిదవ నెలలోని ఉపవాసము, ఏడవ నెలలోని ఉపవాసము, పదియవ నెలలోని ఉపవాసము యూదా యింటివారికి సంతోషమును ఉత్సాహమును పుట్టించు మనోహరములైన పండుగలగును. కాబట్టి సత్యమును సమాధానమును ప్రియముగా ఎంచుడి. జెకర్యా 8:19

అనేక జనములును బలముగల జనులును యెరూషలేములో సైన్యములకు అధిపతియగు యెహోవాను వెదకుటకును, యెహోవాను శాంతిపరచుటకును వత్తురు. జెకర్యా 8:22

దేవుని పిచ్చి పట్టిందన్న వారంతా గౌరవంగా మాఇంటికి వచ్చేవారు. ఒక వ్యక్తి గుండె జబ్బుతో ఆసుపత్రికి వెళ్తుండగా నొప్పి ఎక్కువై మా ఇంటి దగ్గర ఆగారు నూనె రాసి విశ్వాసంతో ప్రార్థించాను. ఆయన గుండె నొప్పి తగ్గింది. నాన్న చూచి ఆశ్చర్యపడ్డారు. ఒక వ్యక్తి ఎల్లమ్మ గుడి దగ్గర మూర్ఛతో పడిపోయాడని చెప్పారు. నేను వెంటనే వెళ్ళి ప్రార్థించాను. చుట్టు జనాలున్నారు చాలా తల్లడిల్లిపోయిన వ్యక్తి లేచి కూర్చున్నాడు. ప్రార్థిస్తూ ఉండగా అద్భుతాలు జరుగుట ఆశ్చర్యం కలిగించేది. ఒక వ్యక్తికి కెన్సరు రెండు నెలలు మాత్రమే బ్రతుకుతాడు అన్నారు. ఆమె ప్రార్థన చేస్తుందని చెప్పుకొని నా దగ్గరకు తెచ్చారు. క్రీస్తును నమ్ముకో అని ప్రార్థించి పంపాను. వెంటనే గడ్డలుగా రక్త స్రావం జరిగింది. ఆ డాక్టరు దేవుడు బాగు చేశాడు అన్నారంటా. ఆ ఇంటివారు దేవుని నమ్మారు. 20 సంవత్సరాలు బ్రతికింది. మా ఇంటి వారికి నాగురించి తెలిసిపోయింది. నాన్న బైబిలు లాగి పడేయదలిచారు. డిగ్రీ పూర్తయింది. ఇల్లు విడిచి వెళ్ళిపోవాలనిపించింది. ఆ రాత్రి బైబిలు బాత్‌రూంలో దాచాను. నేను ఇంట్లో ఉండలేనని సూట్‌కేస్ తీసుకొని వెళ్ళే సమయంలో మా నాన్న చూచి షాకయ్యారు. నాన్న నన్ను క్షమించు నిన్ను ఏమి అనను ఆయనే

సత్యదేవుడయితే మేము నమ్ముతాము అన్నాడు. నా తీర్మానం మానుకున్నాను. జరుగబోవు విషయాలు కలల ద్వారా, వాక్యం ద్వారా మాట్లాడేవారు. ప్రభువు జరుగబోవు విషయాలు చెప్పగా అన్నీ జరిగేవి. ఒకసారి ఒక పెద్దమ్మకు బాగాలేదని కలలో చూపించగా అది నెరవేరింది.

ద్వితి 28లో నిన్ను చూచి భయపడతారు అనే మాట ప్రకారం నన్ను చూచి భయపడేవారు. నాన్నకు రాడ్ తగిలి పుండు అయింది షుగరు వలన త్వరగా మానలేదు. గాయం మోకాలు మధ్యలో ఉండి బాధించేది. ఎముకను తాకుతుంది కాలు తీసేయాలన్నారు. మా నాన్న గాయం విషయం భారం కలిగి మా నాన్నను బాగు చేయమని ప్రార్థించాను. నూనె రాసి ప్రార్థించాలని కోరాను. నన్ను మార్చివేయదలిచావా అని చిరాకు పడినా నూనె రాసి ప్రార్థన చేయగా అద్భుతంగా ఆ గాయమంతా వారం రోజులలో మానిపోయింది. కొన్ని సంవత్సరాలుగా బాధపడిననూ ప్రార్థన వలన స్వస్థత ద్వారా వారిలో మార్పు కలిగింది. అమ్మ కూడా క్రీస్తును నమ్మి విగ్రహారాధన మానేసింది. అక్క బావ, తమ్ముళ్ళు అందరూ క్రీస్తే నిజ దేవుడని నమ్మారు. ప్రభువుని నమ్మితే ఇంటివారు రక్షణ పొందుతారన్న వాగ్దానం నెరవేరింది. నామకార్థ క్రైస్తవులు ఆశ్యర్యపడేవారు. నామట్టుకైతే బ్రతుకుట క్రీస్తే చావైతే లాభం అని వ్రాసికొనేదాన్ని.

నన్ను ఘనపర్చువారిని నేను ఘనపర్చుదును. 1సమూ 2:30

దేవుని వాక్యానికే ప్రాధాన్యత ఇచ్చేదానిని. గలతీ 4 లో దినాలు మాసాలు చేయరాదని తలంచి నేను నా ఇంటివారును యెహోవాను సేవిస్తామనే మాట నెరవేరింది. నా వారందరికీ బైబిళ్ళు కొని ఇచ్చాను. ఈ దేవుళ్ళు కాదు విలువైనది. ఇదే అని బహుమతిగా ఇచ్చాను. దేవునినే ఘనపర్చాలనే ఆశ ఉండేది.

ఫిలిప్పీ 3:14 క్రీస్తు ఉన్నత పిలుపుకొరకు గురి యొద్దకే పరుగెత్తుచున్నాను. అనే మాట చాలా ఇష్టపడేదాన్ని బహుగా ఫలించాలని కోరేదాన్ని. షీలా గుప్త ఆంటీని కలిసి ఆనందించేదాన్ని. కలలో చేపలు



పడుతున్నట్లు చక్కటి ఫలాలు కనిపించేవి. ఒకసారి ఒక భక్తునితో సంప్రదించగా ఫలాలు ఆత్మలకు సాదృశ్యం ప్రభువు నిన్ను వాడుకుంటారమ్మా అని చెప్పాడు. తంజావూరు నుండి వాక్యం నాకిచ్చారు. నీవు దేవుని సేవ చేస్తావు దేవుడు నిన్ను వాడుకుంటాడమ్మా అన్నారు. యూనివర్సిటీలో యం.ఎ.లో చేరాను, తరగతి జరుగనపుడు బైబిలు స్టడీ ప్రార్థన చేసుకునేవారము. ఇది బైబిలు కాలేజిగా మారింది అనేవారు. హిందువులు కొందరు ప్రభువును నమ్మారు. ఒకరు నంద్యాలలో సేవ చేస్తున్నారు. అందరి రక్షణ కొరకు ప్రార్థన చేసేదాన్ని. పి.జి. తరువాత పిహెచ్‌డి చదువాలనే ఆశ ఉండేది. డాక్టరు పేరు ఉండాలని కోరిక ఉండేది. అపజయం అనేది ఉండేది కాదు మంచి మార్కులు వచ్చేవి.

యెషయా 46:10 నా ఆలోచన నిలుచును

1992లో ప్రభువు మాట్లాడారు. యోబు 12:9లో యెహోవా హస్తం ఈ కార్యం చేసావు అని వ్రాసి ఉంది. గతంలో తక్కువ మార్కులు రాగా రివాల్యుయేషన్ చేయగా ఎక్కువ మార్కులు వచ్చాయి. ప్రభువే హెచ్చించారు.

యిర్మియా 1:5 పేరు పెట్టి పిలిచారు.

యెహె 1:4 దేవుడు ఏర్పరచుకున్నాడని నమ్మాను.

నేను పెద్ద ఆఫీసరుగా ఉండాలని నాన్న ఆశించేవారు. ఒక పాట వినిపించింది

నీవెటుపోతున్నావు అని విన్నాను. పరీక్ష రాసి వచ్చాను యవ్వనంలో ఆత్మీయంగా సహవాసంలో బలపరిచారు. యెషయా 61లో ఆత్మ వచ్చియున్నది దీనులకు సువార్త బోధించాలని నేర్పించారు. ఆకాశమందు నీవుండగా నాకేది అక్కర లేదని ఒప్పుకొని నీ చిత్తమే జరుగాలని అప్పగించుకున్నాను. పిహెచ్‌డి చేయడానికి మార్కుల మెమోలు అందలేదు. దేవుడే నా విద్యను ఆపేసారు.

నీవు భయపడకు మనుషుల దగ్గర నుండి తప్పిస్తాను అని

వాగ్దానమిచ్చారు. వివాహ సంబంధాలు ఒప్పుకొనక, ఉద్యోగ ప్రయత్నాలు చేయకపోవుట వల్ల తల్లిదండ్రులు చాలా బాధపడ్డారు.

ఆది 13 చివరి వచనంలో హెబ్రోనులో బలిపీఠం కట్టినట్లు ప్రభువు నాతో మాట్లాడారు. దేవున పిలుపు ఉంది అని తల్లిదండ్రులకు చెప్పగా చాలా బాధ పడ్డారు. హెబ్రోనుకు వెళ్ళాను. అగస్టీన్ అంకులుగారు ఉన్నారు. యూత్ క్యాంపుకు వెళ్ళి అక్కడే ఉండిపోదలిచాను. సేవకు తరువాత రమ్మన్నారు నేను వెళ్ళలేదు అక్కడే ఉండిపోయాను. కుమారీ ధైర్యంగా ఉండు అని చెప్పేవారు. మంచి తీర్మాణం చేసుకొని గదిలో ఉండమన్నారు. వివాహం విషయంలో నిషేదించిన రాయి తలకు మూలరాయి అయిందన్నట్లు జరిగింది. దైవ సేవకులు ఇమ్మానుయేలు జయరాజ్ గారితో వివాహం జరిగింది. నాన్న మరణించారు అమ్మ బాధలో ఉంది. దేవుని చిత్తంకు లోబడి నిజమాబాదుకు కడపకు నడిపించారు. అక్కడ నుండి విజయవాడకు నడిపించారు. బయెర్షేబా ప్రార్థనా మందిరం నడిపిస్తున్నాము. మా సేవ ద్వారా చాలా మంది దేవుని నమ్ముకున్నారు. ప్రభువు కొరకు ప్రత్యేకమైన జీవితం జీవిస్తున్నాము.

కీర్తన 45:7 ఆనందతైలముతో అభిషేకించువాడు

ప్రసంగీ 9 లో ఎల్లప్పుడు తెల్లని వస్త్రములు ధరించాలని తెలిపారు.

వివాహము ప్రభువే సిద్ధపర్చి నెరవేర్చారు.

కీర్తన 45:11 ఈ రాజు నీ ప్రభువు ఆయనను సంతోషపెట్టాలి.

ప్రతి విషయం దేవుని అడిగేదాన్ని. కన్నీటి జీవితాన్నే కోరుకున్నాను.

నేను గర్వించక అతిశయించకుండా ఉండడం నేర్చుకున్నాను.

విలాప 2:18 ప్రకారం కన్నీటి ప్రార్థన నేర్పించారు. అందరితో సమాధానం కలిగి జీవించాను. మారుమనసుకు తగిన ఫలాలు ఉండాలని కోరుకునేదాన్ని ఎవరూ తృణీకరించకుండా జీవించాలని కోరుకునేదాన్ని. మా కొరకు ప్రార్థన చేయండి. క్రీస్తు కొరకు నమ్మకంగా జీవించుకృపను



ఇచ్చారు. ఒంగోలు, బెంగుళూరు అనేక ప్రాంతాలలో సువార్త కొరకు వాడుకుంటున్నారు. మరణ పర్యంతము సేవలో నమ్మకంగా ఉండగా భర్త ముగ్గురు పిల్లలు మిషనరీలుగా జీవించునట్లుగా ప్రార్థించండి. ప్రభువు సన్నిధి మనతో ఉండును గాక. ఆమెన్

# 40. దైవ భక్తి గల తల్లిదండ్రుల పెంపకములో క్రీస్తును సేవించు మెళకువలను పొందిననూ క్రీస్తే దర్శించి సేవకు పిలిచి దీవించారు.

బ్రదర్ ఇమ్మానుయేలు ఫోన్ నెం. 94407 11133

"నాకు మొఱపెట్టుము నీకు ఉత్తరమిచ్చెదను. నీవు గ్రహించలేని గూఢమైన సంగతులను తెలియజేసెదను" - 2 యిర్మీయా 33:3

**పరిచయం:**

ప్రభువు నామమునకు స్తుతి మహిమ కలుగును గాక.



నా పేరు ఇమ్మానుయేల్ జయరాజ్ భక్తి కలిగిన కుటుంబంలో జన్మించాను. మేము 6 మంది సంతానము మేము అందరము జన్మించక పూర్వమే నేను నా ఇంటివారు యెహోవాను సేవించెదమని నిబంధన చేసుకున్నారని నా తల్లిదండ్రుల ద్వారా తెలిసింది. నిష్టతో భయభక్తులతో మమ్ములను పెంచారు. రోజు ఉదయం సాయంత్రం కుటుంబ ప్రార్థనలు జరిగేవి. కనీసం 3 పాటలు పాడుకునేవారము. నాన్నగారు వాక్యం చదివి చెప్పేవారు. అందరము ప్రార్థించిన తరువాత నాన్నగారు ఆఖరి ప్రార్థన చేసి ముగించేవారము. ప్రతి కూడికకు బైబిలు పఠనము ఉపవాస ప్రార్థనలకు అందరము 8 మందిమి కలిసి జరుపు కునేవారము. మేము వెళ్ళు మందిరము దూరంగా ఉండేది. 3 కి.మీ నడిచేవారము. కొన్ని సార్లు జట్కా బండిలో వెళ్ళేవారము. తిరిగి రాగానే మరలా కుటుంబ ప్రార్థన ఉండేది. వ్యక్తిగత ప్రార్థన వాక్య క్రమము పాటించే వారము. మా ఇంటికి తరచూ దైవజనులు వస్తూండేవారు. వారు సామాన్యంగా అడిగే ప్రశ్నలేమనగా బాబు మీరు మారుమనసు పొందారా అని అడిగేవారు పొరపాటున లేదని చెప్తే కూర్చోబెట్టి బైబిలు పాఠాలు చెప్పేవారు. పొందాము అని చెప్తే ఎలా పొందావు అని అడిగేవారు. 2వ తరగతిలోనే పొందినందుకు తల్లిదండ్రులు అభినందించేవారు. వేశ్యలైనా దేవుని రాజ్యంలో ప్రవేశించవచ్చు గానీ వేషధారులు ప్రవేశించుట దుర్లభమని దైవజనుడు చెప్పాడు నా హృదయానికి తాకింది. శత్రువు నాకు పదే పదే గుర్తుకు చేయగా బాధ కలిగేది. కర్నూలుకు మందిరానికి వెళ్ళేవారము అక్కడ దైవజనులు అందరిని మారుమనసు పొందారా అని అడిగేవాడు. నా పక్కన యం.ఎ చదివిన వ్యక్తి కూర్చున్నాడు ఆయనను అడుగగా లేదన్నాడు. అరె నీకు సిగ్గు లేదా చిన్నవాడు చిన్నపుడే మారుమనసు పొందాడు అని చూచావా అన్నాడు. నా మనసులో గలిబిలి లేచింది. అందరికి అబద్ధం చెప్పి మోసం చేస్తున్నానన్న భావనతో నిద్ర లేని రాత్రులు గడిపాను. 1979 మే 3వ తేది 3 గంటల ప్రాంతంలో 8వ తరగతి చదువుతున్నాను నరకమే నా గతి అని తలంచగా గోడపై వాక్యం కనిపించింది.

12 ఇప్పుడైనను మీరు ఉపవాసముండి కన్నీరు విడుచుచు దుఃఖించుచు మనఃపూర్వకముగా తిరిగి నాయొద్దకు రండి. ఇదే యెహోవా వాక్కు

13 మీ దేవుడైన యెహోవా కరుణావాత్సల్యములుగల వాడును, శాంతమూర్తియు అత్యంతకృపగలవాడునైయుండి, తాను చేయనుద్దేశించిన కీడును చేయక పశ్చాత్తాపపడును గనుక మీ వస్త్రములను కాక మీ హృదయములను చింపుకొని ఆయనతట్టు తిరుగుడి. యోవేలు 2:12-14.

14 ఒకవేళ ఆయన మనస్సు త్రిప్పుకొని పశ్చాత్తాపపడి మీ దేవుడైన యెహోవాకు తగిన నైవేద్యమును పానార్పణమును మీకు దీవెనగా అనుగ్రహించును; అనుగ్రహింపడని యెవడు చెప్పగలడు?

నా ప్రశ్నలకు జవాబు లభించింది. అదే నా రక్షణ అనుభవ దినము 1982 సం॥లో హెబ్రోను యవ్వనస్థుల కూడికలో బాప్తిస్మం గురించి తెలిపారు. అది దేవుని సంకల్పమన్నారు. 1982లో బాప్తీస్మం పొంది సాక్ష్యమిచ్చాను.

నీవు కుడికి గానీ యెడమకు గానీ తొలగరాదు. యెహొషువ 1:7

ఇది వాగ్ధానామా? ఆజ్ఞనా? అని ప్రశ్నించాను. మా తల్లిదండ్రులు పదవి విరమణ తరువాత సంపూర్ణంగా సేవ చేయు సమయంలో వారు ఎదుర్కొనే నిందలు అవమానాలు బాధలు అన్నీ వారితో సన్నిహితంగా ఉంటూ గమనించాను. ఇంటరులో మరలా అదే వాగ్ధానం నాకు వచ్చింది. ఆ దినాల్లో గుంతకల్లులో నివసించేవారము. నా పేరు ఉద్యోగ ప్రయత్నాల్లో అనంతపురంలో నమోదు చేయవలసి వచ్చింది. ఆ రాత్రి మందిరంలో పండుకొనదలిచాను. నన్ను చూచి చాలా ఆనందంతో ఆహ్వానించి ఈ దినం సాక్ష్యమివ్వాలన్నారు.

యిర్మియా 6:16 మార్గములలో నిలిచి చూడుడి మీ ప్రాణములకు విశ్రాంతి కలుగును నా శ్రేష్టమైన వాగ్దానంకై వందనాలు అని ప్రార్ధించి వారి తల్లిదండ్రులు తోబుట్టువులు పోవు మార్గంలో నడిపించమని ప్రార్థించారు.

డిగ్రీలో మమ్ములను పిలిచినవాడు నమ్మదగినవాడు. ఆ వాగ్ధానం మరలా వచ్చింది.

యిర్మియా 1:20 వారు నీపై యుద్ధం చేయుదురు గానీ విజయం పొందజాలరు.

5వ వచనంలో బాలుడను శక్తి చాలదని అనవద్దు. నిన్ను ఏర్పరచుకున్నాను అని చెప్పారు. డిగ్రీ ఆఖరి సంవత్సరం వేరే ప్రాంతంలో ఉండి చదువవలసి వచ్చింది. విద్యార్థులు గ్రూపులుగా సేవ చేస్తూ అందరు కలిసి సంతోషించేవారు యాకోబు 3:1 మీలో అనేకులు బోధకులు కాకుండుడి. అని చెప్పాను.

నాకన్నా తెలివిగా బోధకుడిగా ఉండనవసరము లేదు. సాక్షిగా ఉండు అన్నాడు నీ నోరు బాగుగా తెరువు నింపుతానన్నారు కదా నేను బాలుడనవద్దు అని జ్ఞాపకం చేశారు. ఆరంభంలో సాక్ష్యం చెప్పుట తరువాత వాక్యం చెప్పుట నేర్పారు. బి.ఎ.లో 87 % వచ్చింది. యం.ఎ ఎంట్రన్స్



రాశాను. నాన్న గారికి బదిలీ అయింది. మందమర్రి అడ్రస్ పోస్టుమెన్‌కు ఇచ్చాను. యంఎలో సీటు రాగా నేను హైదరాబాదు వెళ్ళాను. చేరవలసిన సమయం అయిపోయింది. బి.ఇడి కాలేజిలో సీటు వచ్చింది. తర్లుబాడులో చేరాను. ఇల్లు చేరాను. తర్లుబాడులో గుర్తింపు లేదన్నారు. దేవుడిలా అడ్డుపడితే సేవకు రావాలని ఆలోచన ఉందా? అనిపించింది. ఐ.టి.ఐలో చేరి ఉద్యోగం చేయాలని కోరాను. నేను బాగా ఆటలు ఆడేవాడిని. ఫాదరుతో మాట్లాడాను బోర్డు మెంబరుతో మాట్లాడతాను నీకు సీటువస్తుందన్నారు. సెలెక్ట్ అయ్యాను ఫీజు కట్టి సెలెక్టు కావాలి. స్నేహితుల ద్వారా డబ్బు పొంది గేటు లోపలకు పంపారు. నాకు చెప్పిన ఫాదర్ నీ సీటు వేరే వాళ్ళకు ఇచ్చామన్నారు. చాలా నిరుత్సాహపడ్డాను. వెంటనే నా వాగ్ధానం జ్ఞాపకం వచ్చింది.

కుడికి గానీ యెడమకు గానీ తొలగకుడి అనే మాటను బట్టి ఆలోచించాను. నా స్నేహితుడు కనిపించి నీకు ఉద్యోగం వచ్చిందన్నాడు గతంలో మెడికల్ రిప్రెజెంటివ్ పోస్టుకు అప్లై చేసి సహాయపడ్డాడు. నేను డిగ్రీ పూర్తి చేశాను మిగిలినవారు అర్హత కలిగి లేరు. లోపల ఉన్న అతను ముస్లిం మా ఇంటివారందరి గురించి అడిగాడు. మా ఇంటివారంతా క్రైస్తవులమే అని చెప్పాను. నీ కుటుంబీకులంతా ఆశీర్వదించబడినవారు అన్నాడు. వారు మంచి ఉద్యోగం ఎన్నుకున్నారు దేవుని సేవ తక్కువ అనుకున్నావా? అని అడిగాడు. నేను లేచి వెళ్ళిపోదలిచాను. నీకంటె ముందు ఉన్నవారు ఉన్నారు అన్నాడు. 10 రోజులలో ఉత్తరం పంపుతాను అన్నాడు. ఇక్కడ కాదు వేరే ప్రాంతంలో రికమెండు చేస్తానన్నారు. మీరు నాకు ఉద్యోగం ఇవ్వాలనుకుంటే ఇవ్వండి వేరేది అవసరం లేదన్నాను. ఇంటికి వచ్చాను. దేవునికి ప్రార్ధన చేశాను. నేను దేవుని సేవ చేయుట నీ చిత్తమా అని అడిగాను.

నీవు నా సేవకుడవు నేను నిన్ను ఏర్పరచుకొని యున్నాను అన్నాడు.

నాకు బైబిలులో ఆ వాక్యం కనబడాలని ఆశించాను.

హగ్గయిలో నా సేవకుడవైన జెరుబ్బాబేలు నేను నిన్ను ఏర్పరచుకొనియున్నాను అని తెలిపాడు. 1989వ సంవత్సరంలో సంపూర్ణంగా సమర్పించుకున్నాను

నీవు నీ దేవుడైన యెహోవాకు ప్రతిష్ఠిత జనము, నీ దేవుడైన యెహోవా భూమిమీదనున్న సమస్త జనములకంటె నిన్ను ఎక్కువగా ఎంచి, నిన్ను తనకు స్వకీయజనముగా ఏర్పరచుకొనెను. ద్వితి 7:6

ఆ రోజు వాగ్ధానాలు నాతండ్రి సంఘంలో నేనే వ్రాయుట పరిపాటి. దివ్తఇ 7:6 వాగ్దానం నాకు వస్తే నేను నిన్ను వెంబడిస్తానని తీర్మానించు కున్నాను.

అన్ని వాగ్ధానాలు అందరు తీసుకున్నారు. నేను కోరిన వాక్యం రెండు సార్లు వ్రాయలేదు. దేవుని చిత్తంలో అదే కార్డు నా చేతికి చేరింది. దేవుని వాక్యం గ్రహించుటకు దేవుని సంకల్పమని నమ్మాను. కానీ నా అవసరతలు ఎవరు తీర్చగలరనే ఆలోచన ఉంది. నేను సంఘంలో వాయిద్యాలు వాయించేవాడిని 1990 జనవరిలో యవ్వనస్థుల కూడికకు యడ్వర్డ్ విలియమ్స్ గారు వచ్చారు. ఆయన రిబ్కా జీవితం వివరించాడు. రిబ్కా ఒక పరాయి మనిషితో ఎలా వెళ్తానన్నది. లాబాను ఎలియాజరు మాట్లాడు కొనుచుండగా విన్నది. నా జయమాని ధనవంతుడు పశు సంపద బంగారం కలిగినవాడు అతనికి ఒక్కడే కుమారుడు అని వివరిస్తాడు. పరలోకంలో తండ్రికి కుమారుడు ఉన్నాడు ఈ కుమారునితో వెళ్తావా అని ప్రశ్నించాడు. వెంటనే ఆఫీసు వద్ద చేరి చిన్న ప్రార్ధన చేసుకున్నాను. ఇమ్మానుయేలు అని పిలిచి నీవు మీ బావగారి సేవలో 15 రోజులు చేయమన్నారు. హెబ్రోనులో 15 సంవత్సరాలు గడిపాను. నన్ను నలుగగొట్టి సేవలో స్థిరపరిచారు. నా వివాహం ఆశ్చర్యకరంగా జరిగింది. నా దగ్గర చిల్లిగవ్వ లేదు. ఫిబ్రవరిలో వివాహం కుదిరింది. నేను సేవ చేసే సంఘంలో వారికి ఆర్థిక స్థితి లేదు. నీవే పిలిచావు నీవే చేయాలన్నాను.



వివాహం ఘనంగా జరిగింది. ఖర్చులు పోగా 60 వేలు మిగిలాయి. ప్రభువు నా విషయంలో ఋజువు చేసుకున్నారు. బోధన్‌లో సరైన వసతులు లేవు తెలంగాణలో భజరంగ్ వాళ్ళ ప్రభావం ఎక్కువ ఇంటింటి సువార్త చేశాము. చిన్న షెడ్ ఉండేది అది నిండిపోయింది. కూర్చునే స్థలం ఉండేది కాదు వారిని కూర్చోబెట్టడానికి మందిరం కొరకు ప్రార్థించాము.

జెకర్యా 8:15 ఈ కాలమున యెరూషలేమునకును యూదావారికిని మేలు చేయ నుద్దేశించుచున్నాను గనుక భయపడకుడి.

9 సైన్యములకు అధిపతియగు యెహోవా సెలవిచ్చు నదేమనగా సైన్యములకు అధిపతియగు యెహోవా మందిరమును కట్టుటకై దాని పునాదివేసిన దినమున ప్రవక్తల నోటపలుకబడిన మాటలు ఈ కాలమున వినువారలారా, ధైర్యము తెచ్చుకొనుడి.

మందిరమునకు పునాది వేసి ఆరంభించమని దేవుడే తెలుపారని తోచింది. 30×60 ప్లాను గీయించాను. 15 నుండి 20 లక్షలు కావాలి, పునాది రాయి వేసి భోజనాలు ఏర్పాటు చేయాలి.

నేను హెబ్రోను ఆఫీసులో పని చేయు వేళల్లో మేస్త్రీలుండేవారు. అతను మేస్త్రీగా మేము పనివారిగా పని చేసాము. 2 సంవత్సరాలలో చర్చి నిర్మాణం పూర్తయింది. దేవుని వాక్యం జ్ఞాపకమునకు వచ్చింది. నీ నోరు బాగా తెరువుము

నాకు మొఱ్ఱపెట్టుము నేను నీకు ఉత్తరమిచ్చెదను, నీవు గ్రహింపలేని గొప్ప సంగతులను గూఢమైన సంగతులను నీకు తెలియజేతును. యిర్మీయా 33:3

ఆ విధంగా మా అవసరాల లిస్టు రాసి అందరము ప్రార్థించేవారము.

స్లాబ్ వేయుటకు 3 లక్షల 50 వేలు అవసరమున్నది. మాకు సమీపంలో ఉన్న ఒక వ్యక్తి 13 లక్షలలో దశమ భాగం 1లక్ష 30 వేలు ఇచ్చాడు. ఇద్దరు నర్సులు 7, 8 లక్షలు రాగా దశమ భాగం ఇచ్చారు. ఎన్నడు దశమ భాగం ఇవ్వని వ్యక్తి ఒక లక్ష దశమ భాగం ఇచ్చాడు. లిప్టు

మిషన్ చేసే వ్యక్తి వచ్చాడు నేను ఇస్తాను అన్నాడు. ఒక వ్యక్తి 8500 ఇవ్వండి 30 మందికి భోజనం పెట్టాలన్నాడు సరే 6500 ఇవ్వండి అన్నాడు. రెండవ వ్యక్తి వచ్చి 5 వేల 500 లకు ఒప్పుకొని ఒక్క పూట భోజనం చాలన్నాడు. భోజనం పెట్టనవసరం లేకుండా దేవుడే సహాయం చేసారు. ఎన్నో పనులు చేసుకోవాలి. మంచి భోజనం చేసి తృప్తిపరిచాను. చివరకు 8 వేలు ఇవ్వగా చాలా కృతజ్ఞతతో నమస్కరించి వెళ్ళారు. ఇసుక విషయం అవసరం వచ్చింది. చర్చి పెద్దాయన సహకారంతో కలెక్టరు నుండి ఉత్తరాలు అందుకున్నాము. మాకు ట్రాక్టరు అవసరమయింది మా మందిరానికి వచ్చే వ్యక్తికి ట్రాక్టరు ఉంది. డిజిల్ పోయించి ట్రాక్టరు ఇచ్చాడు ఇసుక చాలా చవుక ధరకు వచ్చింది. మొత్తం 25 లక్షలు ఖర్చు అయింది. మందిరం బోధన్‌లో నిర్మించాము.

ఏ కలప ఉచితంగా కావాలంటే ఏమి అడుగగలము? టేకు కర్ర వాడాము అన్ని మంచి క్వాలిటీ కొనేవారము. ప్రతిచోట అద్భుతంగా మాకు సహాయం చేసారు. చర్చి ప్రతిష్ట సమయంలో ముఖ్యులు వచ్చారు. ఫిలిప్పుగారు అడిగారు. కడపకు నన్ను బదిలీ చేశారు. స్థలం కొరకు 4 వేలు వాడాము, 60 వేలకు పైగా దేవుడిచ్చారు. అక్కడ చర్చి నిర్మాణం తరువాత విజయవాడ బదిలీ చేశారు. ఆత్మీయమైన మందిరం కట్టబడు బాధ్యత మాకుంది. నా కుటుంబ జీవితంలో మంచి సహకారిగా మంచి విశ్వాసిని ప్రభువిచ్చారు. మొదటి కుమారుడు పుట్టినపుడు మా నాన్నగారు దేవునికి నిబంధన చేసిన రీతిగా బాబును సేవ కొరకు ప్రతిష్టించుకున్నాను. నాకొక కుమార్తె కావాలని అడిగాను. నా ప్రార్థన ఆలకించి కుమార్తెను ఇచ్చాడు. చెల్లితలపై ఉంచి సేవ చేయాలని ప్రార్థించాడు. ఆశ్చర్యపడ్డాము. మరొక బాబును కూడా మాకిచ్చారు. మోషే అని పేరు పెట్టాము. మేము మా బిడ్డలు దేవుని సేవలో కొనసాగునట్లు మా కొరకు ప్రార్థన చేయండి. దేవుడు మిమ్మును దీవించును గాక. ఆమెన్



మహోన్నతుడు మలచిన విశ్వాస విజేతలు

# 41. భాషలు వేరు కులాలు, మతాలు విభిన్నములు గాని క్రీస్తు అందరికి ప్రభువని తెలిసికొని నిర్భయంగా క్రీస్తును అంగీకరించి కుటుంబముతో క్రీస్తునే సేవిస్తున్నాము

శ్రీమతి స్వరూప శాంభవి - ఫోన్ నెం. 9789840343

"నిన్ను విడువను, ఎడబాయను. నిబ్బరము కల్గి ధైర్యముగా నుండుము" - యెహోషువా 1:6

**పరిచయం:**



దేవునికి స్తోత్రము. ప్రభువైన యేసుక్రీస్తు నామములో అందరికి శుభములు. నా జన్మదిన సందర్భములో ఈ అద్భుత సమయంలో నా సాక్ష్యమును పంచుకొనే తరుణానికై స్తుతులు. నా సాక్ష్యము ఆయన మహిమార్థము అనేకులకు ఆశీర్వాదకరంగా ఉండాలని నా దీన ప్రార్థన. నాలుగు అంశాలుగా నా సాక్ష్యాన్ని వివరించదలిచాను.

1. నేనెలా రక్షింపబడ్డాను?

2. యవ్వనకాలంలో రక్షింపబడిన తర్వాత ఏ రీతిగా వాడబడ్డాను?

3. నా విశ్వాసానికి తగిన భర్తను ఏ రీతిగా పొందాను?

4. కుటుంబ జీవితంలో ఎదుర్కొన్న శోధనలు ఉపవాసం ద్వారా జవాబు పొందుట.

బాల్యంలో నా తల్లిదండ్రులు నాకు పెట్టిన పేరు, శాంభవి. సాధారణ హైందవ కుటుంబములో జన్మించాను. నా తల్లిదండ్రులతో నా బాల్య కాలమంతా తమిళనాడులో గడిపాము. ఆ తర్వాత తమిళనాడునుండి ఆంధ్ర ప్రదేశ్‌లోని రాజమండ్రి చేరాము. మేమంతా చాల నిష్టతో పూజలు చేసేవారము. వారానికి మూడుసార్లు ఉపవాసం చేస్తూ పూజలు చేసేవారము.



వేడుకలలో విగ్రహాలకు పసుపు, కుంకుమ పూసేవారం. ఎన్ని పూజలు చేసిననూ, కోరిన నెమ్మది, సమాధానం మాలో ఉండేది కాదు. మేమంతా స్కూలు పెట్టి నడిపించగా ఎంతో పెట్టుబడి రహస్యంగా తెచ్చి పెట్టిననూ కలిసి రాలేదు. నేను చాలా శ్రద్ధగా చదివేదానిని. ఇంజనీరింగులో ప్రవేశం కల్గింది. ఆర్థికంగా చాలా దిగజారిపోగా నాలో చాలా వేదనగా నుండేది. నాలో వేదన వల్ల శ్రద్ధగా చదువు సాగనందున నాకు చాల తక్కువ మార్కులు వచ్చాయి. చాల నిరుత్సాహం ఆవరించింది. ఈ బాధలన్ని దేవుని చేరుటకేనని తెలియలేదు. ఆ రోజుల్లో నేను చదువుకొనే రోజుల్లో క్రొత్తగా పద్మజ అనే అమ్మాయి రెండవ సంవత్సరము కోర్సులో చేరింది. నాతో చాల ప్రేమగా మాట్లాడేది. క్రీస్తును నమ్మిన విశ్వాసి గనుక క్రీస్తు గూర్చి నాతో చాల వివరంగా చెప్పుచూ వుండేది. నాకు యితర దేవుళ్ళ గూర్చి వినుట కిష్టం వుండేది కాదు. క్రిస్‌మస్ ఆరాధనలు చాల సందడిగా వుంటాయని నన్ను రమ్మని ఆహ్వానించింది. బలవంతం చేయగా వెళ్ళాను. ఆరాధనలో చక్కని పాటలు, మంచి మాటలు నన్ను చాల ఆకర్షించాయి. అందరు ప్రార్థించుట గమనించి నేను కూడా అనుకరించి ప్రార్థించాను. యేసు ఒక దైవమని నమ్మినందున ప్రార్థనలలో పాల్గొనుటను బట్టి, నేను కూడా ప్రార్థించుకొనుట వల్ల నా మనస్సు భారము తగ్గిన భావన కల్గింది.

తర్వాత సంవత్సరములో పద్మజ తిరిగి నన్ను చర్చికి రమ్మని పదే పదే కోరింది. మొదటి రెండు వారాలు ఆమె కోరిందని వెళ్ళిననూ మూడవ వారం నా యిష్టతతో చర్చికి వెళ్ళుటకారంభించాను. ఎంతో నెమ్మది, ప్రశాంతత, సమాధానము నాకా మందిరములో లభించింది. నాకు సరిగా ప్రార్థించుట గానీ, వాక్యము చదువు పద్ధతి గాని సరిగా తెలియదు. ఒక్కొసారి ఆరాధనలో దైవజనుడు తెల్పిన వాక్యాలన్నీ చాల ఆదరించేవి. యెషయా 66:13లో ఒకని తల్లి వానిని ఆదరించునట్లు నేను నిన్ను ఆదరించెదను. ఎంతో గొప్ప అద్భుత వాక్యంగా తోచింది. గొప్ప ధైర్యము కల్గి ప్రార్థన చేయుటకు ఆరంభించాను. నాకొక బైబిలు యిచ్చి, క్యాలండరులో నున్న వాక్యాలు చదువుట నేర్పించారు. ఏ రోజు వాక్యం ఆ రోజు చదువుటకారంభించేదాన్ని. చదువుపట్ల శ్రద్ధ కల్గింది. తరగతి పరీక్షలలో

మంచి మార్కులు పొందగల్గాను. మందిరానికి క్రమము తప్పకుండా వెళ్ళేదాన్ని.

దేవుని ఆశీర్వాదం నాపైనుండగా తరగతిలో ప్రథమ స్థానము పొందాను. దేవుని యందలి భయభక్తులు జ్ఞానమునకాధారమని తెలిసికొన్నాను. నాలోనున్న పిరికితనము బలహీనతలు ఒంటరితనం వల్ల దిగులు అన్ని క్రమంగా సమసి పోయాయి. ప్రతి విషయంలో దేవునిపై ఆధారపడుట నేర్చుకున్నాను. ఏ విషయంలోనైనా పొరపాటులో పడిన వెంటనే పశ్చాత్తాప పడి సరిచేసికొని క్షమాపణ అడిగి నెమ్మది పొందేదానను. సెలవులు యిచ్చినపుడు నా తల్లిదండ్రుల ఊరు వెళ్ళాను. నాలో కల్గిన క్రొత్త విశ్వాసం గూర్చి వారికి తెల్పాను. యింట్లో క్రమంగా చేసే విగ్రహారాధన చేయమని బలవంతం చేసారు. నేను చేయను. అది పాపం అన్నాను. తల్లిదండ్రులు చాల కోపపడ్డారు. కానీ నా విశ్వాసమును వదులుకోలేదు. క్రీస్తును వెంబడించుటకే యిష్టపడ్డాను.

నా కొరకు సంఘములో విశ్వాసులు కూడా క్రమంగా ప్రార్థించేవారు. మా ప్రార్థనల ఫలితంగా క్యాంపస్ ఇంటర్వ్యూలో నేను సెలెక్ట్ అయ్యాను. యింకా ఇంజనీరింగు చివరి సంవత్సరము పూర్తి కాలేదు. ఆ సమయములో నీటి బాప్తీస్మము గూర్చి ప్రసంగాలు విన్నాను. పశ్చాత్తాప ప్రార్థనద్వారా నా బలహీనతలన్ని ఒప్పుకొని క్రీస్తు రక్తంలో కడుగబడిన అనుభవంతో నమ్మి బాప్తీస్మం పొందితే రక్షింపబడుదురన్న వాక్యము ఆధారంగా నేను నీటి బాప్తీస్మం తీసికొన్నాను. నా తల్లితో కూడా నా నమ్మకాన్ని తెల్పాను. తర్వాత అద్భుత రీతిగా నాకు చెన్నైలో ఉద్యోగము లభించింది. స్థానికంగా నున్న సహవాసాన్ని వదులుకోవాలంటే చాల బాధ కల్గింది. ఎవరు నాకు క్రొత్త ప్రాంతంలో దైవ సహవాసాన్ని అందించగలరు? ఎవరు తోడుగా నుంటారో అర్థం కాలేదు. ఎంతో భారంతో సమయోచిత సహాయముకై భారంతో ప్రార్థించి కనిపెట్టాను.

మరలా ప్రభువు వాక్యం ద్వారా నాతో మాట్లాడారు. ఆత్మీయంగా పోషించిన దైవజనులను విడిచి పెట్టుటకు చాల బాధపడ్డాను. యెహోషువా



1:5,6. నిన్న విడువను, ఎడబాయను. ధైర్యంగా ఉండాలని ప్రభువు తెల్పారు. అంతేకాదు బైబిలు వాక్యాధారంగా యోహాను 14:14 నా నామమున ఏది అడిగినను ఇస్తానన్నారు. యీ వాక్యాలన్నీ బలపర్చాయి. ప్రసిద్ధిగాంచిన కల్వరి మినిస్ట్రీస్ జయపాల్‌గారు మద్రాసులో నిర్వహించే సహవాసానికి నన్ను పరిచయం చేసారు. నేనున్న హాస్టలులో అందరూ క్రొత్తవారుండేవారు. ఒక్కదాన్నే ఆదివారం సహవాసం కొరకు జయపాల్ గారు నిర్వహిస్తున్న మందిరానికి వెళ్ళేదాన్ని. ప్రతి శుక్రవారం నిర్వహించే ఉపవాస ప్రార్థనలకు కూడా వెళ్ళేదాన్ని. మందిర పరిచర్యలో ఏదైనా పని చేయాలన్న ఆశ కల్గి యున్నాను. సంతోషపెట్టుటకై జయపాల్ అయ్యగారు బుక్స్ స్టోర్ నిర్వహణ పని శని, ఆదివారల్లో నిర్వహించాలని తెలియజేసారు.

యెష. 49:3,6 వాక్య భాగాల ద్వారా నన్ను బలపర్చారు. నా సేవకుడవు గనుక నీలో నేను మహిమ పర్చుకుంటాను. అన్య జనులకు వెలుగై యుంటానని వాగ్దానము చేసారు. దేవునికి సాక్షిగా నుండాలన్న ఆశ కల్గింది. కీర్తనలు 17:15. నీతిగలవాడనై నీ ముఖ దర్శనము చేసెదను. నా ఆశను తీర్చుకొందును. ఒకరోజు ఆరాధనలో నా పేరు శాంభవి బదులుగా స్వరూప అని దైవజనుడు మార్చారు. ప్రభువు సేవ చేయాలని ప్రోత్సహించారు. అద్భుతరీతిగా ప్రభువే నా ఆశలన్నీ తీర్చారు. సెలవు దొరికిననూ నా స్వంత తల్లిదండ్రులను చూడాలన్న ఆశ ఉండేది కాదు. దేవుని సేవలో ఏకీభవించాలన్న తపనతో పని చేసాను. పాస్టరమ్మ గారు కూడా నాకెన్నో మెళకువలను నేర్పించారు. వివాహము కొరకై నా తల్లిదండ్రులు ఆలోచించేవారు. క్రీస్తును నమ్మిన వ్యక్తి నాకు కావాలన్నాను.

వివాహము పట్ల నీ ప్రత్యేక చిత్తము చూపించండని దేవునిని కోరాను. "ప్రభువా నీ సేవయందు ఆసక్తి కల్గిన వ్యక్తిని చూపించండి" అని ప్రార్థించాను. గొప్ప స్టేటస్‌గాని ఉద్యోగం గాని కోరలేదు. కొన్ని రోజుల తర్వాత ప్రభువు ఎన్నో వాగ్దానాలనిచ్చి బలపర్చారు.

ద్వితీయో 31:6 – "నీ ముందర నడుచువాడు యెహోవా, ఆయన

నీకు తోడై యుండును. ఆయన నిన్ను విడువడు, ఎడబాయడు. భయపడకు, విస్మయమొందకు". అనేక వాక్యాలతో ధైర్యపరచారు.

కీర్తనలు 13:8 – "యెహోవా నా పక్షమున కార్యము సఫలము చేయును. యెహోవా కృప నిరంతరముండును. నీ చేతి కార్యములను విడిచిపెట్టకుము". మా సంఘములో పరిచయమయిన ఒక ఆత్మీయ తల్లిగారు హిందూ సాంప్రదాయాల నుండి విడుదల పొంది తల్లిదండ్రులు సమ్మతించకపోయిన ధైర్యముగా విశ్వాసం కాపాడుకొను వ్యక్తిని పరిచయం చేశారు..

ఆత్మీయ తల్లిగారి పరిచయమును బట్టి ఆయన ఆశయము మేరకు శ్రీనివాసులు గారు తగిన వరుడని ఎంచి పరిచయము చేసారు. రూతు 2:12. "యెహోవా నీకు ప్రతిఫలమిచ్చును. సంపూర్ణ బహుమతినిచ్చు" నన్న వాగ్దానాన్ని నమ్మాను.

హెబ్రీ 6:14,15 – "నిశ్చయముగా నేను నిన్ను ఆశీర్వదింతును. నిశ్చయముగ నేను నిన్ను విస్తరింతును". అబ్రహాము ఆ మాట నమ్మి అతడు ఓర్పుతో సహించి ఆ వాగ్దాన ఫలము పొందెను. నా ఆలోచనా సరళి నా తల్లిదండ్రులకు అంతుపట్టలేదు. భాషలు వేరు. రాష్ట్రాలు వేరు. కులాలు వేరు, ఆచారాలు వేరు. క్రీస్తులో యీ తేడాలేమి ఉండవని యిద్దరమూ నమ్మాము. ప్రభువు మా యిద్దరికి ఇచ్చిన వాగ్దానమేమనగా కీర్తన 118:23.

యిది యెహోవా వలన కలిగినది. అది మన కన్నులకు ఆశ్చర్యము. ఇది యెహోవా ఏర్పాటు చేసిన దినము. దీనియందు మనము ఉత్సహించి సంతోషించెదము. విశ్వాసుల సమక్షంలో పరిశుద్ధ వివాహము జరిగింది. ఆత్మలో ఐక్యతలో కొనసాగుతున్నాము. విశ్వాస జీవితంలో శోధనలెన్నో ఎదుర్కొన్నాము. దేవుని తట్టు చూడగా విడిపించగలరనే నమ్మకంతో సాగిపోయాము.

విశ్వాసాన్ని పరీక్షించుటకై కొన్ని పరీక్షలు ఎదుర్కొనుట తప్పలేదు.



దేవునికి అసాధ్యమైనదేమి లేదు. 2014లో మొదటి పాపను పొందాము. ఉద్యోగాలు చేసిననూ జీతాలు సరిగ్గా పొందలేనందున ఆర్థికంగా చాల యిబ్బందులు ఎదుర్కొన్నాము. మా యిద్దరి హృదయాల్లో నెమ్మది కరువయింది. ఉపవాసముండి ప్రార్థించగా జూలై 31వ తారీఖులోపుగానే ఉద్యోగము వచ్చు కృపనీయమని గోజాడి ప్రార్థించగా, మా ప్రార్థనల ఫలితంగా దేవుడు క్రొత్త ఉద్యోగము దయ చేయగా కృతజ్ఞతతో స్తుతించాము. 2017వ సంవత్సరములో రెండవ పాప పుట్టింది. చెన్నై వదిలి బెంగుళూరు చేరాము. దేవుని సేవ చేయాలన్న ఆశతో కనిపెట్టాము. అనేక వాగ్దానాల ద్వారా మా విశ్వాస జీవితాన్ని బలపర్చారు. యెషయా గ్రంథములో నీ గుడారముల త్రాళ్ళను పొడుగు చేయుము. కుడి ఎడమలకు వ్యాపించెదవు. ధైర్యము పొందగా మరొక వాక్య భాగంతో మాట్లాడారు. జెకర్యా 2:5. "దానిచుట్టూ అగ్ని ప్రాకారముగా ఉందును.

జకర్యా 3:7 – "నా మార్గములలో నడుచుచు, నేను నీకప్పగించిన దానిని భద్రముగా గైకొనిన యెడల నీవు నా మందిరము మీద అధికారివై నా ఆవరణములను కాపాడువాడవగుదువు మరియు ఇక్కడ నిలువబడు వారికి కలిగినట్లు నా సన్నిధిని నిలుచు భాగ్యము నీకిత్తును". యిట్టి రీతిగా మా యిద్దరి జీవితాలను నడిపిస్తూ గొప్ప కృప చూపుచున్నారు. మా సంపూర్ణ సేవా భారంకై ప్రార్థించండి. ఆమెన్.

## 42. క్రీస్తును ద్వేషించిన నన్ను నా భార్య భక్తితో చేసిన 7 వారాల ఉపవాస ప్రార్థనలు నన్ను క్రీస్తులో రక్షణ భాగ్యము పొందు కృపనివ్వగా నేడు క్రీస్తు సాక్షిగా సేవిస్తున్నాను

బ్రదర్ పౌలు సి.హెచ్. (శ్రీ సుబ్బారెడ్డిగారు)
గుంటూరు ఆరాధనకర్త పరిచర్యలు
ఫోన్ నెం. 9704058771

"నిశ్చయముగా ఆయన మన రోగములను భరించెను. మన వ్యసనములను సహించెను" - యెషయా 56:4

**పరిచయం:**

ప్రభువును ప్రియరక్షకుడైన యేసు నామములో అందరికి వందనములు.

నా పేరు పాల్‌గా మారింది. గతంలో సుబ్బారెడ్డి. మేము నివసించిన



గ్రామము ప్రకాశము జిల్లా పరుచూరు మండలం, గ్రామము కొత్తపల్లి గనక అక్కడే చదువుకొన్నాను. తర్వాత గుంటూరులో స్థిరపడ్డాము. బాల్యంలో చాల అల్లరిగా జీవించాను. చాల భయస్తుడిగా నేనుండే వాడిని. 10వ తరగతి వరకు చదివాను. గుంటూరు వచ్చాక రైస్ మిల్లులో ఉద్యోగము వచ్చింది. తర్వాత పెద్ద మిల్లుకు మార్చారు. టౌను జీవితంలో గుండాలుంటారని భయంతో జీవించేవాడిని. ఆ తర్వాత దగ్గరగా నున్న లింగంగుట్ట పాలెము అని పేరున్న ఊరిలో వివాహము చేసికొన్నాను. మా తల్లిదండ్రులు మా దేవుళ్ళకు మ్రొక్కుబడి చేసిన ప్రకారము మా పెళ్ళి బట్టలతోనే తిరుపతికి వెళ్ళాలన్నారు. నా భార్య బంధువులు క్రీస్తును నమ్మినందున నిరాకరించారు. ఆచారంగా వెళ్ళి వచ్చాక నా భార్య క్రీస్తును నమ్మి చర్చికి వెళ్ళేది. నాలో వ్యసనాలు త్రాగుడు ఆరంభమయ్యాయి. పనికి



వెళ్ళినప్పుడు రాత్రి చాల ఆలస్యంగా వచ్చేవాడిని. ఆదివారం త్వరపడి వచ్చి నా భార్యను ఆటంకపర్చుదలచేవాడిని. నేను యింటికి వచ్చే సరికి ఆమె చర్చికి వెళ్ళిపోయేది. నేను చర్చికి వెళ్ళగా ఆ పాస్టరుగారు నన్ను దూరమున ఉండగానే గమనించి, "అమ్మా నీ భర్త సుబ్బారెడ్డిగారు వచ్చారు. వెళ్ళు నిన్ను బాధించగలరేమో"నని చెప్పి పంపించేవారు.

దైవసేవకులు మా యింటికి వచ్చి అపుడపుడు ప్రార్థించేవారు. నేనుండగా వారిని చూచి కోపపడే వాడిని. మీ క్రైస్తవ పాస్టర్లు క్లాసుగా అడుక్కొనే వారు అనేవాడిని. వాళ్ళందరూ చాల భయముతో వుండేవారు. నేను వున్నానో లేదోనని బయట నా వాహనాన్ని చూచి లోనికి వచ్చేది లేనిది గమనించి ప్రవర్తించేవారు. ఒకసారి అకస్మాత్తుగా యిల్లు చేరగా పాస్టరుగారు బల్లపై కూర్చున్నారు. భోజనము చేయు సమయంలో నా బిడ్డలిద్దరూ క్రింద చాపపై కూర్చుని భోజనం చేయుట చూచి ఆ పాస్టరుగారిని లేచి పొమ్మని అవమానించాను. పిల్లలంటే చాల ప్రేమగా ఉండేవాడిని. వారిని అప్పుడప్పుడు సండేస్కూలుకు తీసికొని వెళ్ళి బైబిలు కథలు వినిపించేది నాకిష్టముండేది కాదు. ఒకసారి చర్చిలో కానుక వేయాలని నా దగ్గర అడిగి యివ్వాలని తలంచగా చాల కోపం వచ్చింది. ఇంట్లో డబ్బులుంటాయిగాని నా దగ్గర డబ్బులు చర్చిలో వుంచి దీవెన పొందాలని ఆశించిన భార్యను కోపగించుకొని యింకొకసారి అడగవద్దన్నాను.

నాకు నా భార్య, బిడ్డలంటే చాల ప్రేమ. బయట త్రాగుడు వ్యసనము మానలేదు. భక్తి విషయాలు చాల సీరియస్‌గా ఉండేవాడిని. ఒకరోజు నా భార్య నొసటిపై బొట్టు లేదు. అది చూచి ఎగిరిపడ్డాను. బొట్టు లేకపోతే నేను భోజనము చెయ్యనన్నాను. నేను బాప్తీస్మం తీసికొన్నానన్నది. చర్చికి వెళ్ళుటకే అనుమతించని నేను ఎలా ఒప్పుకుంటానని తలంచావు అని చాల కోప పడ్డాను. బయట స్టోరులో బొట్టు బిళ్ళ కొనిచ్చి వెనుకగా పెట్టగా తీసివేసింది. నా భార్య చెల్లి, తల్లి దైవసేవ చేసేవారు. ప్రార్థించుకొనేవారు. ఉద్యోగరీత్యా చాల రోజులు క్యాంపులు వెళ్ళేవాడిని. త్రాగుడు ఎక్కువై ఎక్కడ బడితే అక్కడ పడిపోయే వాడిని. నా భార్యతో యింటిని చూచుకొని

ప్రత్యేకంగా యింటికి వెళ్తే ప్రార్థనలు తగ్గుతాయని తలంచాను. రోజూ నా భార్య శ్రద్ధగా నా కోసం ప్రార్థించేది. అర్ధరాత్రి వచ్చి యిల్లు చేరినా చాల ఓర్పుతో చేర్చుకొనేది. నా మార్పుకై ఉపవాస ప్రార్థనలు ఆరంభించింది. యిల్లు మారాక త్రాగుడు మానివేస్తాను అన్నాను. మానలేదు. మా యింటి దారిలో చర్చి ఉంది. నన్ను దింపమని నా భార్య అడిగింది. ఆ వాతావరణం నచ్చలేదు. ఇక ఎన్నడు తీసుకొని వెళ్ళమని అడగ వద్దన్నాను. ఎపుడు వెళ్ళినా ప్రార్థించుచునే ఉండేది.

7 వారాల ఉపవాసం తర్వాత చివరి రోజు భోజనాలు పెట్టించు కోవాలన్నారు. భజనాలపట్ల ఆసక్తి చూపేవాణ్ణి. నా మరదలును సహాయానికి మా యింటికి రండని అడిగితే మీ ఆయన గొడవ చేసే వ్యక్తి గనుక మానుకో అన్నదట. ధైర్యంగా అందరినీ ఆహ్వానించింది. ఒకరాత్రి 1 గంటకు ప్రార్థించుచుండగా అన్నం పెట్టమని అడిగాను. నాతో కిటికి దగ్గర తెల్ల బట్టలతో మాట్లాడసాగాడు. బయట ఎవరు లేరు. ఎవరో వచ్చి విసిగించా రన్నాను. నేను తెల్లవారి 5గంటలకే త్రాగుడు ఆరంభించేవాడిని. రెండు అడుగులు వేయలేకపోయాను. నేను కూడా స్నానం చేసి గది చివరగా కూర్చున్నాను. నా భార్య సాక్ష్యం చెప్పింది. అందరూ ఆనందించారు. ఆ రోజు నుండి వేరే ఆలోచన లేదు రోజు 6గంటలకు యిల్లు చేరి ప్రార్థనలకు ఏకీభవించసాగాను. ఆనందంగా యిల్లు చేరేవాడిని. నాలో క్రొత్త మార్పు జరిగింది. ఆదరణకర్త మినిస్ట్రీలో దేవుని పిలుపును బట్టి అన్నిరకాలుగా చాల దర్శనాలు చూపించుటకారంభించాను. ఆ మిల్లు పనిలో లాభాలు రప్పించాను. ఆ మిల్లులో అవసరాల్లో అప్పు తెచ్చి నడిపించి లాభాలు రప్పించాను. లాభాలలో 35వేలు వాటాలు యిచ్చారు. మిల్లు వాళ్ళకు తాళాలు యిచ్చి యిల్లు చేరాను. నావల్ల లబ్ధి పొందిన గౌరవం నమ్మకంతో రమ్మన్నారు. దైవసన్నిధిలో ప్రార్థించాను. కమీషన్ పని చూపారు.

జూలై 2వతేదీ ఆదరణ మినిస్ట్రీ ఆరంభమైంది. 7వేలు ఎవరో యివ్వవలసి వచ్చి అందించారు. 7వేలు దైవసేవకు ఆ సొమ్ము అందించాను. టెంటులో ప్రార్థనకు సౌండు పనికై వినియోగించాము. ఒరిస్సా



పనికై వెళ్ళగా ప్రతి ఒక్కరూ నన్ను అభిమానించేవారు. చివరి సంవత్సరం లాభములు చూపగలరని చెప్పాను. ఆ సంవత్సరం నా వ్యాపారము దీవించి 2 పూవులు 6 కాయలు 3 ప్రార్థనలు 6 ఆశీర్వాదాలుగా మారాయి. ఎందరో సేవకులు ఎన్నో ఇబ్బందులు పడేవారు. అట్టివారికి లోటు రారాదు. సంతృప్తిగా సేవలో వుండాలని కోరాను. మందిరం అంతా కట్టాము. పౌలుగారని అందరూ పలకరిస్తూ నన్ను సంప్రతించేవారు. నా సంపాదన దేవుని కొరకే అని అవసరాల్లో అందరికీ పంచుట కిష్టపడేవాడిని. మందిరంలో తినుబండరాలు ముందుగా కొని యిచ్చేవాడిని. తర్వాత యింటికి తీసుకొని వెళ్ళేవాడిని. ఒరిస్సా ప్రాంతము ఉద్యోగములో ఉండగా ఒకరాత్రి రగ్గులమ్మే వారు వారి బండిల్ నా దగ్గర పెట్టుకొని పని చూచుకొనగా అదే సమయంలో మందిరములో విశ్వాసులు ఆ ప్రాంతంలో చాల చలిగా ఉందని మాట్లాడారు. వెంటనే రగ్గులన్ని కొని వారికి పంపాను. అందరూ ఆశ్చర్యపడ్డారు. ఎవరికేది అవసరమో అది నాకు ముందుగానే పరిశుద్ధాత్ముడు తెలియజేసి అందరి అవసరాలు తీర్చు ధన్యతనిచ్చారు. ఆ రోజు నా భార్య నా యింటిలో 7 వారాల ఉపవాస ప్రార్థన ఫలితంగా నాలో పశ్చాత్తాపం ద్వారా క్రీస్తును రక్షకునిగా అంగీకరించిన రోజు నుండి ఈనాటి వరకు విశ్వాస జీవితాన్ని కొనసాగిస్తూనే ఉన్నాను. కలల ద్వారా దేవుడు చూపించేవాడు. నా బండ్లకు నష్టం కల్గిందని తెలిసింది. 3 లారీలు మోపులు ఊడి పోయాయి. కట్టి పంపాము. రాత్రి కల వచ్చిన సమయము చూపి బలపర్చారు. ఆ తర్వాత రైతులకు విత్తనాలు కొరకు పెట్టుబడి పెట్టి అప్పు యిచ్చేవారు. అందరికీ అందించేదానివి లారీ దేవుని పేరు పెట్టానని విమర్శించారు. రౌడీ ప్రాంతాలలో ధైర్యంగా నిలబడ్డాను. నా పేరు చెప్పుకొని వ్యాపారం చేసేవారు. నా పేరు చెప్తే వ్యాపారం జరిగింది. నా పై అసూయతో చేతబడి ప్రభావము నాపై పని చేసింది. వ్యాపారం కూలిపోయింది.

1 సంవత్సరం క్రితం గుండె నొప్పి వచ్చింది. ఆస్పత్రి వసతి లేదు. గుండెకు ఇంజక్షనిచ్చారు. రైతులకు తెలిసి వందలమంది వచ్చారు. ఇ.సి.జి. తీసారు. అర్జంటుగా విశాఖ తీసుకొని వెళ్ళాలన్నారు. నేను విని ఒంటరిగా ఏడ్చాను. నా భార్య బిడ్డలు, సేవకులంతా ఏమవుతారని దుఃఖపడ్డాను.

అందరూ ప్రార్థించుట కారంభించారు. అపోలో ఆస్పత్రిలో విశాఖలో పరిస్థితి చాల ప్రమాదమని చేర్చుకోమన్నారు. నాకు ట్రీట్‌మెంట్ ఆరంభించండి. దేవుడు చూచుకుంటాడన్నాను. నిద్ర పట్టింది. కాస్త నెమ్మది వచ్చింది. ఇంటికి వచ్చిన తర్వాత మరొక డాక్టరును చేరాను. ఆస్పత్రిలో ఉంచి మందులిచ్చారు. వ్యాపారం కొరకు ఒరిస్సా వెళ్ళాలని వెళ్ళిపోయాను. చేతబడి ప్రభావము నన్ను కృంగదీసింది. ప్రభువు గుంటూరు వెళ్ళాలన్నారు. గుంటూరులో పరిచర్య సరిగ్గా కొనసాగలేదు. వ్యాపారము సరిలేదు. ఆ సంఘమునకు అడ్డంగా నున్నానా అని బాధ పడ్డాను. 50,60 లక్షలు రావలసి ఉండగా వ్యాపారం ఆపి వేసాను.

కొంత కోలుకున్నాక నాకొక భయంకర వ్యాధి ద్వారా తనవైపు త్రిప్పుకొనుటకై చర్మవ్యాధి సోకింది. మరణము తగ్గదన్నారు. 3వ రోజు పౌలుగారు సేవలో ఉంటానని ఒప్పుకోవాలి అని అన్నది. దేవుని ఎదుట దర్శనం ద్వారా స్వస్థత లభిస్తుందని చూపారు. నేనున్న వార్డులో నున్న వారిని చూచి జీవితాంతం తగ్గొదన్నారు. నెలకొక కాని వైద్య చికిత్స కావాలనేవారు 3నెలలు మందులు వాడాము. ఆ తర్వాత మందులు మానివేసాను. ఎన్.ఆర్.ఐ ఆస్పత్రిలో క్రమంగా రాలేదేమి అని శరీరమంతా డాక్టర్లతో పరీక్ష చేసి మా దేవుడే మిమ్ములను స్వస్థపర్చారన్నాడు. నేను ఆస్పత్రిలో నుండగానే భార్య మిగిలిన విశ్వాసులు ఎడతెగక ప్రార్థించారు. దాసరపాలెంలో ఒకరికి ఆపరేషన్ చేయించాను. నా రూపంలో అతనికి కలలో కన్పించి ప్రార్థించినట్లు చూచాడట. నాతో చెప్పగా ప్రభువు నీకు తప్పక స్వస్థతనిస్తా డన్నాను. కృతజ్ఞత కూడిక పెట్టుకున్నాడు. ఆ రోజు పూర్తిగా ఓపిక లేని స్థితిలో కన్పించాడు. మీరు వచ్చి ప్రార్థించండి అన్నాడు. చేతులు పెట్టి నూనె వ్రాసి ప్రార్థించాను. వెంటనే యేసు నామములో నా భార్య నొప్పికై ప్రార్థించాను. యిద్దరికీ స్వస్థత లభించింది. చివరకు నా దగ్గర డబ్బు లేని స్థితికి వచ్చాను. తిరిగి అన్ని సమకూర్చి అవసరాలన్నీ తీరుస్తున్నారు. దేవుని బిడ్డగా నున్న తర్వాత ఎన్నోసార్లు పడిపోయిననూ ఆత్మీయంగా దిగజారిననూ తిరిగి నిలువబెట్టి మరింత ఆధ్యాత్మిక శక్తితో కాపాడగల రనుటకు నా జీవితమే సాక్ష్యము.



నన్ను నిలబెట్టి సేవలో వాడుకొనుచున్నాడు. నేను దేవునిలో నిలబెట్టుటకు కారణమేమనగా రోజు 5గం. ఉదయము ఒక గంట ప్రార్థన గత సంవత్సరాలుగా స్వరం ద్వార అంశము చెప్పి ప్రార్థన అందుకుంటున్నారు. ఆశ్చర్యంగా నన్ను విశ్వాసంలో నిలబెట్టారు. నా అనుభవంలో ఉదయకాల ప్రార్థన ఆశీర్వాదకరమని విన్నవించు కుంటున్నాను. భయంకర స్థితిలో నా భార్య భక్తిని విమర్శించి సేవకులను దూషించాను. వ్యర్థ వ్యసనాలతో భార్యను విసిగించాను. కాని నా భార్య నమ్మిన దేవుడు గొప్పతనాన్ని గ్రహించి విశ్వాసిగా మారి నేను సేవ చేయు ధన్యత కల్గించిన క్రీస్తుకే సదా ఘనత మహిమ కల్గుగాక. అందరూ ఆత్మీయతలో ముందుకు సాగాలని ప్రార్థన. ఆమేన్.

## 43. క్రీస్తు ప్రభువు కేవలము క్రైస్తవుల దేవుడా? అని ప్రశ్నించినను సజీవుడు, అందరకూ ప్రభువు ఆదుకొని ఆదరించు రక్షకుడని తెలిసికొని సాక్షినయ్యాను

శ్రీమతి తేజు జనార్ధన్, సంగారెడ్డి గూడెము
పరిశుద్ధ ప్రార్థనా సహవాసం, జహీరాబాదు
ఫోన్ నెం. 9441688534

**"యెహోవా నామము బలమైన దుర్గము. నీతిమంతుడు అందులోనికి పరుగెత్తి సురక్షితముగా నుండును" - సామెతలు 18:10**

**పరిచయం:**

ప్రభువు నామమునకే సదా స్తుతి మహిమ కల్గుగాక. మీకందరకు నా వందనములు. నా పేరు తేజు. నా భర్త పేరు జనార్ధన్. మేము బాల్యము నుండి చాల పూజలు చేసేవారము. ప్రతిరోజూ పూజలు, నైవేద్యము అర్పించకుండా లేము. సోమవారాలు శివుని పూజ, మంగళవారాలు రేణుకా దేవి పూజ, బుధవారము వినాయకుని పూజ, గురువారము లక్ష్మి పూజ, శుక్రవారము దేవివేజులు, శనివారము వెంకటేశ్వరుని పూజలలో లీనమయ్యే దానను. పాపకు $2^{1/2}$ సంవత్సరాల వయస్సులో చాల పేద స్థితిలో జీవించాము.



నా భర్త గవర్నమెంటు ఉద్యోగములో 15 సంవత్సరాలుగా పని చేసిననూ ప్రమోషను రాలేదు. జీతము చాలేది కాదు. స్నేహితుని నమ్ముకొని హైదరాబాదులో చిన్న పని ఆరంభించదలచి వచ్చేసాము. స్నేహబంధము రక్తబంధమని నమ్మి ఏదో పని చూపమని స్నేహితుని అడిగాము. ఆయనకే చిన్న యిల్లు వున్నదని మమ్ములను ఆహ్వానించలేదు. ఎక్కడ పండుకో గలమని ప్రశ్నించగా స్టూడియో చూపాడు. చిన్న యిల్లు అద్దెకై వెదికాము. నా భర్త అయ్యప్ప మాల వేసి పూజలు చేసారు. ఏదో రీతిగా చిన్న యిల్లు వసతి తక్కువగా నున్నను చేరాము. ఎలా యీ యిబ్బందులలో జీవించాలి



అన్నయ్యా అని నా భర్త స్నేహితుని ప్రశ్నించగా, యిదే హైదరాబాదు జీవితమమ్మా, సర్దుకోవాలి అన్నాడు. మా బంధువుల అక్క దగ్గరలో ఉండేది. వారింటికి వెళ్ళినపుడు బయటపడవేసి వున్న మడత మంచం కన్పించింది. ముందుగా సరేనన్నది. వెళ్ళి అడిగేసరికి నా పిల్లలకు కావాలని నిరాకరించింది.

నా తల్లి అద్దె డబ్బులు సహాయపడతానంది. నేను మా అక్కను పిల్లలను ప్రేమతో చూచాను గాని నా స్థితి సరి లేనపుడు ప్రేమించలేక పోయింది. మా యింటి ప్రక్కనే క్రైస్తవులుండేవారు. కుటుంబ ప్రార్థన చేసికుంటూ పాటలు పాడేవారు. మా బాబు పాపను తల్లి దగ్గర ఉంచేసి చిన్నపాప నేను నా భర్త సర్దుకుందామని ఆ చిన్న యిల్లు చేరాము. క్రీస్తు పాటలు ఎంతో ఆకర్షణీయంగా ఉండేవి. యింట్లో లక్ష్మి దేవి పూజలో డబ్బులుంచి ముట్టుకొనే దాన్ని కాదు. మా స్థితి సరిలేదు కదా ! సాయిబాబా దేవాలయము వద్ద ఒక పంతులు పంచాంగం చెప్పేవారు. అవసరమైన వారు ఆయన యింటికి రమ్మన్నారు. భక్తుల పాదాభివందనం చేసేదాన్ని ఎన్ని శ్రమలు పడినా నా స్థితి మారలేదు. క్రీస్తు కేవలము క్రైస్తవులకే సహాయము చేస్తాడా అని ప్రశ్నించుకున్నాను. ఒకమ్మాయి మా యింటికి వచ్చి మా యింట్లో ప్రార్థనలు జరుగుచున్నాయి. భీమవరం నుండి ఒక దైవజనుడిని అయ్యగారంటాము ఆయన వస్తారు. ప్రార్థన చేస్తారు రండి అని ఆహ్వానించింది. మీరు మీ మతంలోకి మార్చేస్తారని వారితో పరిచయము వద్దని మా వారు చెప్పారన్నాను.

మా వారికి చెప్పి వెళ్ళమంటే వస్తానని తర్వాత చెప్పాను. మాకు మరొక యిల్లు దొరికింది. నా అక్క యింటికి దగ్గరగా దొరికింది. అక్క దగ్గరకు వెళ్తే టివి చూచుకో నాకు పని ఉందని నిర్లక్ష్యంగా చెప్పింది. నాకు కావలసినది టివి కాదు. కాస్త ప్రేమ, ఓదార్చేవారు, ఆదరించేవారు. దారి చూపి దయతో మాట్లాడి ఊరటనిచ్చేవారికై తపించాను. అట్టివారే లేరు. అక్క కూడ నిర్దయగా నుండేది. ఒక్కసారి క్రైస్తవుల ప్రార్థనకు వెళ్దామండి. అంటీగారు భోజనము చేయమని ఆహ్వానించారని నా భర్తతో చెప్పాను. ముందుగా వద్దన్నారు. ఎందుకంటే క్రైస్తవులు మతము మార్చేస్తారు

అన్ననూ, ఆ దైవ సేవకుడు వచ్చింది మా మార్పు కోసమేనన్నట్లు అక్కడ వారింట్లో గొప్ప అనుభవాల్ని ఎదుర్కొన్నాము. యిద్దరము క్రైస్తవుల యిల్లు చేరాము. ఆ దైవజనులు ప్రార్థించుట ఆరంభించగానే కొందరు పడిపోయారు. నాకు చాల దుఃఖం వచ్చింది.

అమ్మా, ఎందుకేడుస్తున్నావు? అని ఎంతో ఆప్యాయంగా భుజము తట్టి పలుకరించారు. "మీయేసు ప్రభువు మీ క్రైస్తవులకే సహాయం చేస్తాడా? మాకు చేయడా? అని ప్రశ్నించాను. అమ్మా, క్రీస్తు అందరికీ ప్రభువు. సజీవుడు అందరిని ప్రేమించే ప్రేమామయుడు చెప్పారు. పాస్టరుగారి ప్రేమ, ఆదరణ ఆయన స్పర్శ నాకెంతో ఊరట కల్గింది. తల్లి రెంటు పంపగా బ్రతుకగల్గుచున్నాము. నాకు ముగ్గురు పిల్లలు ఉన్నారు. యేసుప్రభువు అసలైన నిజదేవుడు అని చెప్పి అమ్మా నీకు డిసెంబరు 10వ తారీఖున నీవు సంగారెడ్డి ఊరు వెళ్తావు. అక్కడ ఉద్యోగం లభిస్తుందని ప్రవచనం తెల్పారు. నీ భర్తకు ప్రమోషను లభిస్తుందని ఒక శత్రువుగా నున్న వ్యక్తి ఫోను చేసారు. ఆశ్చర్యంగా దైవజనుడు వచ్చినపుడు చెప్పి కృతజ్ఞత తెల్పాను.

అమ్మా, నీకు దీవెన ఉంది. అనేకులకు సహకారిగా నిన్ను దీవిస్తారమ్మా అని తెల్పారు. అక్కడకు వెళ్ళాక మంచి మడత మంచము కొన్నాను. అక్క నా యిల్లు చూచి, మంచం చూచింది. నా జీవితంలో ఎంతో మార్పు జరిగింది. విగ్రహాలు, కుంకుమ డబ్బు అంతా పడవేయమని చెప్పి వదిలించుకున్నాము. సంగారెడ్డి తిరిగి వెళ్ళాము. నా భర్త తనతో ఎవరూ పలుకలేదు. రానివ్వలేదు అని యింటికి వచ్చి పండుకొన్నారు. భీమవరములో ఫోను చేసి దైవ జనుడితో మాట్లాడాను. అమ్మా భయపడకు. 12గం.లకు మీ భర్త కుర్చీలో ఉంటారు అని అభయవాక్కులు చెప్పారు. నేను యింటికి వచ్చి మోకరించి ప్రార్థించాను. మా వాళ్ళందరికీ క్రీస్తు అనుచరుల పట్ల మంచి అభిప్రాయం లేదు. నమ్ముకోవద్దన్నారు. నా ద్వారా, నా నమ్మకం ద్వారా నీకు మహిమ దీవెన కావాలి. అటెండరు ఉద్యోగము కావాలి దేవా, ఆఫీసరు పోస్టు కావాలయ్యా. తీవ్రంగా జీవన పోరాటాలలో అలసిపోయి వున్నాను. అవమానాలు, నిరాదరణలెన్నో ఎదుర్కొన్నాను. ఈసారి నన్ను దయతో కనికరించండని ఎంతో దీనంగా వినయంగా ప్రార్థించాను. నీ బిడ్డను అయ్యా అని విన్నవించాను. ఆఫీసులో లిస్టులో లేదని దిగు పడు



సమయంలో జనార్ధన్ అని లోనికి పిలిచి రెవెన్యూ ఆఫీసరు పోస్టులో నీ పేరు వుందని తెల్పారట. చాల ఆనందము ఆశ్చర్యంతో నింపబడ్డారు. నా పేరు కాదని అనుకున్నారు గాని వారు నీవే నన్నారట. దర్శనంలో బల్లపై కాయిల్స్ ప్రక్క కుర్చీలో కూర్చున్న దర్శనాన్ని స్పష్టంగా దేవుడు చూపించారు. నా దీన ప్రార్థన ఆలకించి కోరిన అద్భుతం చేసారు. నా భర్త ఇంటరు పూర్తి చేయలేదు. ఉన్నవి లేనట్లు, లేనివి ఉన్నట్లు చేయు దేవుడు మనకున్నారు. హల్లెలూయ. మనస్ఫూరా దేవునికి కృతజ్ఞత తెల్పుచూ స్తుతించాము. తర్వాత ఆంటీ వాళ్ళకు తెలిపాము. మొదటిగా క్రీస్తు పరిచయమయిన స్థలము ఆంటీ యిల్లు కద ! తర్వాత భీమవరం దైవజనుల దగ్గరకు వెళ్ళాము. ఆకివీడు దగ్గర చిన్న గ్రామంలో సాక్ష్యం చెప్పాను.

నిజదేవుని చూపింది మీరే కద ! అన్నాను. నాకొక గూడు కావాలి. యిల్లు దర్శనంలో చూపింది. ఆ దైవజనుడు చెప్పారు. లక్షలతో యిల్లు కట్టగలమా? అనగా తప్పక యిల్లు కట్టగలరు తిరిగి యిక్కడ సాక్ష్యం చెప్తారన్నారు. ఆ తర్వాత నా బర్త పని పటానుచెరువు అని మార్చారు. అక్కడ అమ్మకు చాల ఆస్తి ఉంది. నాకు ఆ స్థలాలలో నాలుగు అన్నకిచ్చేసి రెండు నాకివ్వమంటే నిరాకరించారు. ఫర్వాలేదని తిరిగి వచ్చేసాను. మందిరము ముత్తంగిలో వుందన్నారు. అక్కడకు వెళ్ళాము. చాల ఆదరణ లభించింది. ఒక గంట ఏడ్చి ప్రార్థించగా దేవుడు రహస్య ప్రార్థనను ఆలకించాడు. సంగారెడ్డిలో రెండు ప్లాటులిస్తానని అమ్మ చెప్పింది. నాకు ఆదరణ యిచ్చింది యేసే. అమ్మ యిల్లు స్థలమిచ్చింది. అమ్మ లక్ష డబ్బులిస్తాను ఆరంభించమంది. ఆ డబ్బుతో ఆరంభించాము. సంగారెడ్డిలోని యిల్లు అడవి వంటి ప్రాంతంలో 30మందిని పిలిచి భోజనం పెట్టి సువార్త బోధించేదానిని. ఆ రాత్రంతా ప్రార్థించాము. పాములకు భయపడలేదు. యేసు రక్తంనకే జయమని ప్రార్థించాము. నా మోకాళ్ళు అరిగే వరకు భారంతో ప్రార్థించాను.

దేవుడే నన్ను శ్రద్ధగా నడిపించారు. సిమెంటు వస్తువులు జాగ్రత్త అని యిరుగు పొరుగువారు సలహా యిచ్చారు. ఆ యింటికి కాపుదల

క్రీస్తే. మా యిల్లు అంత పెద్దది అవసరమా అని నిరుత్సాహపర్చేవారు. లోనుకై ప్రార్థించాము. అనుకోని రీతిగా అమ్మ పక్షవాతం వల్ల క్షీణించి మరణించింది. ఆమె మరణించగా నిరుత్సాహము ఆవరించింది. నాకు అన్నయ్య నేను ఉన్నాము. ఉద్యోగం లేదు. చాల డిప్రెషన్ ఆవరించింది. డాక్టరు చికిత్స చేసేవారు. సిటీ వెళ్దామని నా భర్త చెప్పారు. దారిలో ముత్తంగి చర్చికి వెళ్ళి ఒక గంట ఏడ్చాను. ఎవరూ ఆదరించే వారు లేరు. చాల ఏడ్చాను. దేవుడే కనికరించాడు. దాదాపు టాబ్లెట్లు వాడవలసి వచ్చేది చర్చిలో ప్రార్థించాక అన్న మందులు పారవేసి దేవునిపై ఆధారపడ్డాను.

అన్నయ్య సలహా మేరకు ఆలోచించక యేసుపై ఆధారపడ్డాను. యిల్లు కట్టే సమయంలో అర్ధరాత్రిలో పాటలు వింటూ గడిపేను. అమ్మ లేదు ఓదార్చువారు లేరు. లోను వచ్చింది. యిల్లు పూర్తి చేసారు. దేవునిపై విశ్వాసమే నాకు ఆస్తి. నా యింటికి తండ్రి వచ్చి యింత పెద్ద యిల్లు అవసరమా? అన్నాడు. కన్నతండ్రి విమర్శించినా తన రక్తంలో కొన్న నా ప్రభువు యిల్లు కట్టించాం. నేను నా భర్త కష్టించి పని చేసాము. పని అమ్మాయికి 2000రూ యిచ్చే స్థాయికి ఎదిగించారు. డ్వాక్రా గ్రూపు ద్వారా 50వేలు డబ్బు వచ్చాయి. అందరికీ భోజనం సిద్ధపర్చాము. మా బంధువులంతా పెద్ద ఉద్యోగస్తులు విమర్శించారు.

నాన్న తిరిగి వచ్చి యేసయ్య జబ్బు పట్టిందన్నాడు. రక్తం చిందించి కొన్న క్రీస్తు నా చేయి వదలలేదు. తిరిగి భీమవరం వెళ్ళి ప్రార్థించుకున్నాను. సాక్ష్యం చెప్పి కృతజ్ఞత తెల్పాను. ఆ దైవజనుడు స్తుతించి ప్రార్థించారు. నన్ను దీనస్థితి నుండి గొప్ప స్థితికి మార్చారు. అమ్మ 50రూ. చీరకు ఇస్తే దాచుకొన్నాను. నేడు 20వేల ఖరీదు గల చీరెలు కొనే స్థాయికి మార్చారు. నా సమీపంలో పేదవారికి సహాయపడి ఆదుకొనే స్థాయికి మార్చారు. పాటలు పాడే కుమార్తె, భర్త కూడా పాటలు పాడగలరు. బాబు కీ బోర్డు వేస్తాడు. నా కుటుంబమంతా దేవుడే వాడుకుంటున్నారు. ఆయననే సేవిస్తున్నాము. నా పరిచర్యకై ప్రార్థించండి. దేవునికే సదా మహిమ కల్గును గాక. ప్రెయిస్ ది లార్డ్. ఆమేన్.



## 44. గుర్తింపులేని గిరిజనులగు చెంచు జాతిలో భూత వైద్యం చేయు స్థితి నుండి క్రీస్తే రక్షకుడని తెలిసికొన్నాను. క్రీస్తు సేవలో స్వకీయులను రక్షించు కృప పొందాను

పాస్టరు బర్నబాసు
జె.యం.పురం, గురజాల మండలం, గుంటూరు
ఫోన్ నెం. 9704663220

"వారికి భయపడకుము. నిన్ను విడిపించుటకు నేను నీకు తోడై యున్నాను" - యిర్మియా 1:8

**పరిచయం:**

దేవుని బిడ్డలకు ప్రభువైన యేసు నామములో శుభములు. నాకీ సమయమిచ్చిన లోక రక్షకునికి వందనాలు సమర్పించుకుంటున్నాను. నా పేరు సి. హెచ్ బర్నబాస్. పల్నాడు ప్రాంతములో సేవ చేస్తున్నాను. క్రీస్తును తెలిసికొనక ముందు హిందువుగా జీవించే రోజుల్లో నా పేరు చేవూరు భద్రయ్య. మాది గుంటూరు జిల్లా తెనాలి పట్టణము. చెరూరుపాలు వారసులం. ఇందిరా కాలనీ గిరిజనులమైనందున అనేక అనాగరిక పద్ధతులను అవలంభించే వారము. మా కులంలో వారితో పాటు మా కుటుంబీకుల మంతా కుల వృత్తిగా భూత వైద్యము చేసేవారము. మా తాతగారు భూత వైద్యులు. చాల ప్రావీణ్యత పొందినవారు.



మా తాత తన తదనంతరము భూత వైద్యంలో మెళకువలన్నీ ఎవరికి నేర్పగలననే తీవ్ర ఆలోచనలో నుండేవారు. ఈ విద్య నేర్చుకొనుటకు పిల్లలను పాడు చేయవద్దు. శ్రద్ధగా చదువుకుంటున్నారు. వారిని అభ్యంతర పెట్టవద్దన్నారు. ఒకరోజు నన్ను మాత్రమే ఈ విద్య నేర్పుటకు ఎంచుకొని ఎవరికీ తెలియకుండా నన్ను పిలిచి నీకు కొనుక్కొనుటకు డబ్బులిస్తాను.

నేను నీకు చెప్పు క్రొత్త పాఠాలను తెలిసికొని అప్పగించాలి. క్లాసులో నీ పాఠాలు నేర్చుకొనునట్లే నా పాఠాలు నేర్చుకుంటే చాలులే అన్నారు. బాల్యంలో ఆయన డబ్బుకాశపడి ఆయన చెప్పు విద్య నేర్చుకొనుటకు సమ్మతించాను. నీవు యింటిలో ఎవరికీ చెప్పరాదు అని చెప్పారు. నేనా రోజుల్లో తెనాలిలో కోగంటి శివయ్యగారి స్కూలులో చదువుకొనే వాడిని. ఆ రోజుల్లో చిన్న వయస్సులోనే ఉన్నాను. ఆ విద్యలన్ని మళయాళంలో నుండేవి. వాటిని తెలుగులోనికి తర్జుమా చేసినాడు. కొంచెము కొంచెము నేర్పించుట కారంభించాడు. ఈ రీతిగా 6 నెలలుగా కొనసాగించాను. శారీరకంగా నాలో మార్పులు కల్గాయి. నేనే ఒక దేవుడనని భావించేవాడిని. మిగిలిన వారిని చిన్నవారిగా గమనించేవాడిని. నాలో జరిగిన క్రొత్త మనస్సు గూర్చి తాతగారితో చెప్పాను. ఆయన, “మంచిది బాబు, మన కుల దేవత నిన్ను కరుణిస్తుంది” అన్నాడు. నా స్కూలులో లెక్కల టీచరు నా పుస్తకంలో నున్న పుస్తకాల్లో మంత్రాలుండుట గమనించి హెడ్‌మాస్టారుగార్కి రిపోర్టు యిచ్చారు. వెంటనే నన్ను పిలిచి మా నాన్నగారిని తీసికొని స్కూలుకి రమ్మన్నారు. మా నాన్నతో స్కూలుకు వెళ్ళాను. “మీ బాబు చదివేది గమనించారా, ఈ పుస్తకాలు చూడండి”. ఆయనకు మంత్రాలు నేర్చుకొనుటలో శ్రద్ధ చూపుట అర్థమయింది.

యింటికి వచ్చిన తర్వాత నాన్న అందరితో చెప్పాడు. స్కూలులో నన్ను చదువుటకు అర్హత లేదని పంపి వేసారని చెప్పాడు. నీకీ విద్యలెందుకు? యింకా యీ మంత్రాల గోల యింట్లో కావాలా? అని అంతా బాధతో చిరాకు పడ్డారు. అంతటిలో 6వ తరగతిలో నా చదువు ఆగిపోయింది. నాకు మంత్ర విద్యలు అలవరచుకున్నాను. మా తాత వారందరితో చెప్పాడు. వీడు అన్ని విద్యలు నేర్చాడు. మీకే హాని కల్గించగలడని బెదిరించగా భయపడి మౌనము వహించారు. నేను చదువు అంతటితో మానివేసి తాతగారితో కలిసి ఇంద్రజాలము మహేంద్రజాలాలన్ని ప్రయోగించసాగాము. అనేకమైన క్షుద్ర విద్యలను చేయుటకు ఆరంభించాము. తెనాలికి 25కి.మీ దూరంలో నున్న కొల్లిపర సమీపాన వల్ల బాపరమను గ్రామము చేరాము. అక్కడ స్థలములు కనుగొని స్థిరపడి పోయాము.



మేము నివాసమున్న స్థలములకు సమీపంగా క్రైస్తవులుండేవారు. వారు క్రిస్‌మస్ వేడుకలు చాల బాగా జరిపేవారు. వారు ప్రతిరోజు ఉదయం మైకు పెట్టి ప్రార్థనలు చేసేవారు. వారు పాటలు పాడినను ప్రార్థన చేసినను కంపరము కల్గేది. ఆ క్రీస్తు విదేశీ మతమని చాల కోపంగా ఉండేది. ఎందుకనగా వారి దేవుడే గొప్ప దేవుడని వాదిస్తారు. నాకు ద్వేషంగా ఉండేది. ఆ దైవసేవకుడినితో మాట్లాడి పాస్టరుగారు మీ కేకలు ఎక్కువగా వున్నాయి. స్వరం తగ్గించుకొండి అన్నాను. ఓరీ, సైతానా నీవు సహించలేవు అన్నాడు. నా పిన్నితో చెప్పాను. ఆయనను వదలద్దు అని నన్ను పిన్ని రెచ్చగొట్టింది. మన విద్యలకు అవమానంగా తోచి నిర్ణయించుకున్నాము.

ఒక తాయిత్తు తయారు చేసి తగిన సమయంకై ఎదురు చూచాను. రోజూ యింటింటికి వచ్చి సువార్త చెప్పి బోధించుట ఆ క్రైస్తవులకు అలవాటుండేది. నా తాయత్తు సిలువ మెడలో చర్చికి వెళ్ళి వేసాను. వారి ప్రార్థన క్రమము కొనసాగించారు. యేసు నోరు కట్టలేదా? అని తలంచాము. నేను పూనకం వచ్చే శక్తినే ప్రశ్నించాలని తలంచాను. ఆ దయ్యం మాట్లాడింది. నా తాయెత్తు పని చేయలేదేమి? అడిగాను. అపుడామె “అయ్యా, ఆ దేవుడు రాళ్ళు రప్పలు చెట్లలో ఉండడు” అన్నది. నిజం తెలియలేదు. రాత్రి 12 తర్వాత గ్రామ దేవతలు ఊరి విడిచి వెళ్ళిపోతాయి. మా కులములోని ఒక స్త్రీ ప్రార్థనకు వెళ్ళుట చూచాను. ఆమె వృద్ధురాలు. ఆమె మాంత్రికులకు పరలోక రాజ్యంలో స్థానం లేదు అని సూటిగా తెల్పింది.

మేమయితే నాటు వైద్యం చేస్తాము. పాము, తేళ్ళు హాని చేస్తే మంత్రం వేసే శక్తి వుంది. నైవేద్యాలతో పూజలు చేసేవారం. మాకు పరలోకం లేదంటున్నదేమి? నేనంటే అందరికీ భయం. నాలో దుష్టశక్తులుండేవి. కోడి తల నోటితో కొరికి రక్తంతో పూజ చేసేవాడిని. నా మనస్సు చాల ఆందోళనగానే ఉండేది. పరలోకం గూర్చి ఎవరు చెప్పగలరు? నేను నాలో దయ్యాన్ని ప్రశ్నించాను. ప్రధాన దేవదూతలు ముగ్గురిలో నేనొకదాన్ని అన్నది. అయితే నేను నీలో ఒక భాగమే కద అన్నాను. నేనుంటే నీవుంటావు.

ఆ దేవత అన్నది. ఆ తర్వాత ఒక ఆదివారం పూజగదిలో ఉండగా ఆ వృద్ధ స్త్రీ పిలిచింది. కాస్త భయపడ్డాను. మాంత్రికులకు అగ్ని గుండము దాచబడింది. జాగ్రత్త అన్నది. నేను బైబిలు గ్రంథంలో చూచి నమ్మాను అన్నది. క్రొత్త నిబంధన గ్రంథం నాకొకటి యిచ్చింది. కొంత చించి కాల్చాను. అంతా కాలలేదు. కొంత మిగిలింది. ఆమె తిట్టునేమోననగా ఆ తల్లి చాల ఏడ్చింది. నీవు చింపింది పుస్తకము కాదు. అది యేసే. పర్వాలేదు. నీ కోసం ప్రార్థిస్తాను అని ప్రవచనాత్మకంగా నాతో మాట్లాడింది. “ ఏ దేవుడైతే నీవు కాదని తలుస్తున్నావో ఆ బైబిలును నీవు చేతితో పట్టుకొని క్రీస్తే దేవుడని పిచ్చిపట్టినట్లు ఊరురా తిరిగి ప్రకటించగలవని ధైర్యంగా అరచి చెప్పింది. ఆ వృద్ధురాలికి బి.పి. వచ్చిందని తలంచాను. వెళ్ళిపోయాను. 1998 ఆగస్టు 17-18లో దేవునిచే వాడబడిన ఒక దైవజనుడు బహిరంగ ఉజ్జీవ సభలు నిర్వహించగా స్వస్థత మహా సభలు అమెరికా నుండి విచ్చేసారన్నారు.

నేను బుక్ మీద మాటలు చదివాను. తెనాలి వరకు ఉచితంగా వాహనాలపై ప్రయోగించవచ్చును. సభలకు ఉచితంగా వచ్చి మేలు పొందండి అని వ్రాయగా సరేనని కనీసము సినిమాకు వెళ్దామని ఒక్క ట్రక్కు డ్రైవరును అడిగాను. అతను నేను మాంత్రికుడనని గుర్తించి అరె నీవు క్రైస్తవ సభలకు రావడం వింతగా నున్నదన్నాడు. వెనుకగా ఎక్కాను. మా గ్రామస్తులు ఆశ్చర్యంగా చూచారు. నాకు స్థలమిచ్చారు. ముందు భయపడ్డారు. నేను సినిమా హాలుకు వెళ్ళగా టిక్కెట్లు అయిపోయాయి. తిరిగి మా వూరు వెళ్ళే బస్సు లేదు. నాకు నేను వచ్చిన ట్రక్కు గురించి చెప్పాను. మీటింగులో ఆ ట్రక్కువారు ఉంటారు. తిరిగి వారితో ఊరు వెళ్దామనుకున్నాను.

అక్కడ ఎన్నో లక్షల జనమున్నారు. ఎన్నో ట్రక్కులున్నాయి. ఒకసారి మా ట్రక్ వారిని అడిగి చూద్దాం. గుర్తు పెడ్తామని అడుగు పెట్టాము. తెల్లవారి దేవుడిని నమ్మితే డబ్బులిస్తారని తలంచే వాడిని. నన్ను చూచి ఆశ్చర్యపడ్డారు. దైవజనుడు వ్యాధి గలవారి కొరకు దురాత్మలచే పీడించబడితే ప్రార్థిస్తానన్నాడు. ఏదైనా సమస్యలు బాధిస్తే ప్రార్థిస్తానన్నాడు.



దురాత్మలకై ప్రార్థన ఆరంభించగానే శరీరమంతా వణుకుతో స్వాధీనంలో లేకపోయింది. ఆ స్టేజీ మీద వ్యక్తి వల్ల యిది సంభవించిందని తెలిసింది. 550 క్షుద్ర దేవత శక్తులను ఆ సేవకుని పడవేయమన్నాను. దివ్యదృష్టి ద్వారా గమనించగా అవి తిరిగి వచ్చాయి. ఆయనను కొట్టాలని పిలిచాను. తరతరాల దేవతలను బ్రతిమిలాడాను. ఆ దైవసేవకుని చేతినుండి కాంతి మహా జ్యోతిగా ప్రకాశిస్తూ గొప్ప శబ్దం వెలుగులో ఆవరించింది. నన్ను రక్షించండని పిచ్చివానిలాగా కేకలు వేయుటకారంభించాను. ఒక శక్తివంతమైన మెరుపు నాలో ప్రవేశించింది. క్రింద పడిపోయాను. కాసేపటికి స్పృహ వచ్చింది. చాల కొట్టుకున్నావు. అరిచావు అన్నాడు. నాకు రెండు విషయాలు అర్థం అయ్యాయి. నాలో కాంతి ప్రవేశించింది. రెండవది నాలో క్షుద్ర శక్తులన్ని పారిపోయాయి. అది గమనించి ధూపద్రవ్యాలతో పూజలు మాని వేసాను. క్రమంగా అంత్రాలు తంత్రాలు భూత వైద్యాలు వివరాలు చెప్పలేను. శకున రహస్యాలనే పుస్తకము వ్రాయదలచాను. నాలో ప్రవేశించిన జ్యోతి ఏమి అనే గొప్ప వేదన నాకు కల్గింది. తరతరాల నుండి ఆరాధించే కులదేవత నాతో చెప్పలేక చెప్పింది. ఆ రాత్రి పొలిమేరకు వెళ్ళగా నీకు కన్పించింది ఏమనగా నా అనుభవంలో కల్గిన సత్యం స్పష్టంగా దేవుడు అన్నట్టు అసలు నీకు దేవుడు తెలియదు అన్నది. ఆ తల్లి నాతో నీవు చూస్తున్న భూమి, ఆకాశములను అందలి నక్షత్రములను సమస్తమును చేతితో తాకకుండా కేవలము నోటితో పలికాడు. ఒక్కమాట కలుగుగాక అన్నాడు. యివన్నీ అవే కల్గినవి. ఈ మాట విని చాల ఆశ్చర్యపడ్డాను. తరతరాలుగా ఆరాధించే కులదేవత మాటల్ని నమ్మాను. ఆమె చల్లని నామాన్ని మానవాళిని ఉద్ధరించగల నామము ఎవరనగా ప్రభువైన యేసు, నజరేయుడగు క్రీస్తు ప్రభువు ఆ నామము నా చెవులను తాకగానే నాలో వింత ఆనందము నెమ్మది కల్గింది. ఆ దేవతను వదిలి పొమ్మనగా వెళ్ళిపోయింది.

నీకు దయ్యం పట్టిందన్నారు. నాకు దయ్యం ఎలా పడ్తుందని? నేనే దయ్యాలు వదిలించే క్షుద్ర శక్తులు గల మాంత్రికుడనని తెలియదా. యేసే నిజమైన దేవుడని మొదటిగా నా యింటివారితో క్రీస్తే నిజదేవుడని తెల్పాను.

తర్వాత ఒక నిర్ణయము తీసికొన్నాను. నమ్మితే క్రీస్తునే నమ్ముకోవాలని దృఢంగా నిర్ణయించుకున్నాను. నేను కేవలము వ్యాధి పోవాలనిగాని అవసరాలు తీరాలని గాని మరి ఏ అవసరము కోసమో దేవునిని చేరి వెంబడించదలచలేదు గాని ఎవరో బోధ చెప్తే వినలేదు. నేను పరలోక రాజ్యంలో చేరాలంటే సృష్టికర్త ఎవరో తెల్సిన తర్వాత క్రీస్తే రక్షకుడని నమ్మాను. తాతగారిచ్చిన గ్రంథాలన్ని నదిలో పడవేసాను.

నేను ఒక చర్చిని వెదకుకొని వెళ్ళగా నా దగ్గరకు రావద్దు. నా చర్చి వారు సమ్మతించరన్నాడు. మరొక చర్చికి వెళ్ళగా, సరే రమ్మన్నాడు. వెంటనే చర్చి సభ్యులు పాస్టరుగారిని బాగా బెదిరించారు. నేను ఆ చర్చికి వస్తే పాస్టరు గారిని మార్చేస్తామన్నారట. ఎవరూ చేర్చుకొనుట లేదని ఒంటరిగా ఒక పొద దగ్గర చేరి రోజు 6 నెలలుగా ప్రార్థించాను. నా ప్రార్థన ఆలకించి చిన్న పాప నాకొక బైబిలు యిచ్చింది. తెనాలిలో అన్నవరపు మోజెస్‌గారిని పరిచయం చేసింది. అన్ని పరిచర్యలు గల సంఘం 1999లో చేరాను. నీటి బాప్తీస్మం తీసుకొన్నాను. తల్లితో చెప్పగా అర్థం కాలేదు. పశ్చాత్తాపంతోనే మారుమనస్సు అని గ్రహించి సాక్షిగా మారాను. నన్ను యింటి నుండి వెళ్ళిపొమన్నారు.

వ్యాధి వస్తే సోది చెప్పించుకోవచ్చు. పెనుమూరు గ్రామంలో మా అమ్మమ్మ సోదితో బొట్టులేని దేవుడు మీ కొంపలో చేరి ముప్పతిప్పలు పెడ్తున్నాడు. ఆయన పేరు పలుకుటకు చేత కాదన్నది. యేసు నామము ఘనమైనది. అది యేసు ప్రభువే ఆ దేవుడని తెల్పింది. నా తల్లికి వచ్చిన రోగం నా వల్ల అని రోగాలు పాలు చేసి మా మతం మార్చదలిచేవా అని నిందించారు. నా దేవుడు రోగాలు బాగు చేసేవాడు గాని రోగాలు తెప్పించే వాడు కాదని తెల్పాను. ఆ తర్వాత మరొక గొప్ప భూత వైద్యుని దగ్గర చేరారు. ఆ గొప్ప భూత వైద్యుడు సోదిలోకి రాడని తెలిసికొన్నారు. నా తల్లికి దర్శనం ద్వారా క్రీస్తు ప్రత్యక్షపరచుకొని రోగము పోగా యేసునురక్షకునిగా స్వీకరించింది.

1999లో బాప్తీస్మం పొందాను. గతంలో దుగ్గిరాల పెనుమూరులో



సోది అడిగారు. మా నాన్న తర్వాత నమ్ముకున్నారు. మా చెంచు జాతి నుండి 90% క్రీస్తును నమ్మి క్రీస్తుకు సాక్షులుగా జీవిస్తున్నారు. నెమ్మదిగా వాక్యం ప్రార్థన సహవాసంలో ప్రభువు బలపర్చారు. నావల్ల డబ్బు పోయిందని పొలం పనులకు పంపారు. చాల శ్రమలు పడిననూ ప్రార్థనలో ఆదరణ పొందాను. భూతవైద్యులకు ఏ శక్తి లేదని తర్వాత నా స్వకీయులంతా గ్రహించారు. రక్షణ పొంది బాప్తీస్మం పొందారు. గతంలో మొదటిగా నేను ఒంటరిగా క్రీస్తును నమ్మాను. పల్నాడు జె.యు పురము గురజాల మండలం, గుంటూరు జిల్లాలో సేవ చేస్తున్నాను. నా భార్య పేరు హన్నా. నాకొక కుమారుడు. నేను ఆ ప్రాంతంలో సేవ చేస్తూ దేవునిని ఘనపర్చు భాగ్యమిచ్చారు. క్రీస్తే సజీవుడు రక్షకుడు. అందరూ నమ్మి సేవించాలని ప్రార్థిస్తున్నాను. ఆమెన్.

# 45. క్రీస్తు తెలియని హిందూ సాంప్రదాయాలతో పెరిగిననూ క్రీస్తు నన్ను వెదకారు స్నేహితుల ద్వారా మందిరములో చేరి రక్షణ పొంది సాక్షిగా జీవిస్తున్నాను

శ్రీమతి శ్రావణి ఆర్యన్ జోసెఫ్
జె.ఎస్.ఎమ్ పరిచర్యలు, విశాఖపట్నం
ఫోన్ నెం. 7702290899

"నేను నిన్ను విమోచించి యున్నాను. భయపడకుము. పేరు పెట్టి నిన్ను పిలిచి యున్నాను. నీవు నా సొత్తు" – యెషయా 43:1

**పరిచయం:**

ప్రభువు నామములో అందరికీ వందనాలు. నాకీ అవకాశమిచ్చిన దేవునికి జె.ఎస్.ఎమ్ మినిస్ట్రీస్‌కి వందనాలు. నేనెలా దేవునిని తెలిసికోగల్గానో నా సాక్ష్యము వివరించాలని ఆశిస్తున్నాను. నేనొక హిందూ కుటుంబములోనే జన్మించాను. నా విద్యాభ్యాసము నర్సింగ్. నేను నర్సింగ్ కోర్సు ముందు అనగా 4 సంవత్సరాల క్రితం క్రీస్తు అనగా ఎవరో తెలియదు. నా స్నేహితుల ప్రోత్సాహంతో క్రైస్తవులారాధించే మందిరానికి వెళ్ళాను. అక్కడ వారు పాడిన పాటలు చాల ఆకర్షించాయి. వారితో పాటుగా ప్రార్థించుట తెలియదు. మౌనంగా ఉండరాదు అన్న వాక్యం విన్నాను.

నాకు ఎవరినీ ఏమి అడగాలని మనస్కరించేది కాదు. దేవునిని ప్రార్థించమని మందిరములో పెద్దలు ప్రోత్సహించగా ప్రభువా నాకు ప్రార్థన నేర్పండి అని అడిగాను. విశ్వాసంలో ఎదుగుచున్న రోజుల్లో నా గదిలోనున్న హిందూ స్నేహితులు నన్ను విమర్శించేవారు. మనకెందరో దేవుళ్ళు వున్నారు కద ఎందుకు క్రీస్తును కొలుస్తున్నావు? మౌనంగా ఉండేదాన్ని. క్రీస్తును యిష్టపడుచున్నందుకు నామకార్థ క్రైస్తవురాలివలె కేవలము ఆదివారం చర్చికి వెళ్తూ వస్తూ ఉండేదాన్ని. ఒక అక్క నన్ను పిలిచి బైబిలు స్టడీ వుంటుంది, నీవు కూడా పాల్గొనవచ్చునని సలహా యిచ్చింది. మేరిసిస్టరు



నన్ను ఆరాధనకు తీసుకొని వెళ్ళింది. పరిశుద్ధత అనగా ఏమి? పాపమనగా ఏమి? వివరంగా తెల్పారు. బాప్తీస్మం తీసికోవాలన్నవారు పేరులు యివ్వమన్నారు. నేను మారు మనస్సు పొందునట్లు ఆరాధన సమయంలో తెలిసికొని దేవుని చెంత నా పాపాలు క్షమించమని అడిగి రక్షణ నిశ్చయత పొందాను. బాప్తీస్మం తీసికోగలవా అని అడిగినపుడు ప్రార్థించాను. ఉద్యోగంలో సెలవు లభించ లేదు కాని తర్వాత వెంటనే నీవు సెలవు కావాలన్నావు కద అనగానే వెంటనే బాప్తీస్మమిచ్చు స్థలము చేరి నీటి బాప్తీస్మం తీసికొన్నాను. ఆ తర్వాత ఆ ఉద్యోగము మానుకొని దూరంగా ఉన్న ఆస్పత్రిలో చేరిపోయాను. అది చర్చికి దూరంగానే ఉండేది. మేము ముగ్గురు స్నేహితులము కలిసి ప్రార్థించే వారం. నా కుటుంబీకులకు నా విశ్వాసము గూర్చి తెలిసింది. పెండ్లి ప్రయత్నాలు చేస్తున్న నా తల్లిదండ్రులు ఉద్యోగం మాన్పించి యింటికి తీసికొని వెళ్ళారు.

మా అమ్మగార్కి అనారోగ్యంగా ఉందని అబద్దాలు చెప్పి నన్ను హాస్టలు నుండి విశ్వాసం నుండి తప్పించాలని చాల ప్రయత్నించారు. నేను ఏడ్చి ప్రార్థించాను. సహవాసం లేకపోతే క్రీస్తుకు దూరం కాగలనని చాల బాధ భయం ఆవరించాయి. నామకార్థంగా భక్తి నమ్మకము క్రీస్తుపట్ల ఉన్నదని తలంచారు. గాని నాలో గాఢంగా నాటుకున్న దృఢ విశ్వాసం క్రీస్తు పట్ల స్థిరంగా ఉన్నదని గ్రహించుకోలేక అమ్మ, నాన్న చాల కలవరపడ్డారు. నేను దారిలోనే ఏడుస్తూనే ఉన్నాను. ఆ రాత్రంతా కన్నీటితో ప్రార్థించాను. ఆ రాత్రి వాగ్దానం చేసారు. నీకు విరోధముగా వాజ్యమాడువారు ప్రక్కకు తొలగిపోతారన్న మాట ఆధారంగా ఆ ఉదయాన్నే మా తల్లిదండ్రుల దగ్గరకు బయలుదేరాను. విశ్వాసుల మాటలు అవునంటే అవును కాదంటే కాదన్నట్లు ఉండాలి. ప్రభువా, నీ కొరకే జీవించాలి అని ప్రార్థించాను. పూజలు చేయమని అడిగితే వద్దన్నానని తమ్ముడు, అమ్మ బాగా కొట్టారు. చెప్పుతో కొట్టారు. యేడుస్తూనే థాంక్యూ యేసు అనుకొన్నాను. నేను తిన్నానా లేదా పట్టించుకోలేదు. బ్రతుకుట క్రీస్తే అనిపించింది. చనిపోవుట నీకిష్టమైతే నన్ను సిద్ధపర్చు అని ప్రార్థించాను. బైబిలులన్ని పడవేసారు. పుస్తకాల్లో బైబిలు దాచి 14 రోజుల్లో బైబిలు పూర్తి చేసాను. 3 రోజుల్లో క్రొత్త నిబంధన

చదివేసాను. నేనంటే ఎంతో యిష్టపడ్డ నా అమ్మ, నాన్న, తమ్ముడు చాల అసహ్యించుకున్నారు. దేవుడు నా జీవితంలో నేర్చుకొనే గొప్ప అనుభవాలిచ్చారు. బైబిలు దూరమైనపుడు దాని విలువ అర్థము కాగలదు. దేవునికి యిష్టంగా ఉండాలని కోరే దానిని.

నాకొక సారి దర్శనములో ఒక వ్యక్తిని చూచాను. పేరు తెలిసికొన్నాను. ప్రార్థన చేసి వాక్యం ద్వారా తెలియాలి అని ప్రార్థించాను. నమ్ముట నీవలనైతే సమస్తమూ సాధ్యమగును అనే మాట నమ్మాను. దేవుడు చెప్పిన వ్యక్తిని వివాహం చేసికొన్నాను. మతాలు తేడా కాదు మార్గమే. విగ్రహారాధన తీవ్రంగా చేసేదాన్ని. అన్య జనులలో వెలుగుగా ఉంచదలిచారు. నీవు ప్రేమించావా? అని అడిగారు ఏడుస్తూ ప్రార్థించేదాన్ని. టి.వి. కూడా కట్టేసే వారు. 10 నెలలు మనస్సులోనే ధ్యానిస్తూ స్తుతిస్తూ ఉండగా చాల విషయాల్లో ఆటంకము కల్గించేవారు. జోసెఫ్‌గారి వివరాలు చెప్పాను. కావలసిన డబ్బు, బంగారము యిస్తాను. వదులుకో అన్నారు. ప్రార్థన చేసికొని విశ్వాసంతో ఎదురు చూచాను.

క్రైస్తవులంతా భక్తిగా ఉండుట లేదు. జీవితం వేరు భక్తి వేరు అన్నారు. ఎవరి తీర్పు వారిదే అన్నాను. మేము పెండ్లి చేయమన్నారు. నన్ను యింట్లో నుండి పంపివేసారు. ఎన్ని గంటలు ఏడ్చినా చూస్తూ ఉండే వారు ప్రభువా కట్టుబట్టలతో బయటకు వెళ్ళిపోతానని తలంచి దేవునికై నిలబడ్డాను. నాకు తగిన ఆదరణ యిచ్చేవారు వివాహము కొరకు ప్రార్థించాము. జోసెఫ్ అమ్మగార్కి ప్రభువు చూపించారని తిట్టారు. కట్నం తీసుకోక ఘనంగా ఖర్చు పెట్టుకొని చాల ఘనంగా పెండ్లి చేసారు. మనుష్యులపై ఆధారపడ రాదని నేర్పారు. ఏదీ తక్కువ లేక అన్ని విషయాల్లో స్వంత బిడ్డగా ప్రేమించే అత్త మామలు నన్ను ప్రేమిస్తున్నారు. దేవునికే వందనాలు. నేను, నా భర్త వాక్యానుసారమై, పరిచర్య కొరకు ప్రార్థించండి.

మా అత్తగార్కి నన్ను చూపించి దర్శనంలో స్థిరపర్చారు. దేవునిలో వున్న వ్యక్తి చాలు ప్రభువా అని ప్రార్థించుట దేవుడు నా అభ్యర్ధన గౌరవించారు. మా పెండ్లి నిర్ణయించింది కాదు దేవుడు నిర్ణయించి చేసారు.



నా వాక్యానుసారంగా ఉండి సేవలో సహకరించే భార్యకైనా, భర్త ప్రార్థించారు. 5సం. నా భర్త పెండ్లికై ప్రార్థించారు. నా అత్త గారికి కేన్సరు బాగు చేసారు. నా యింటికి వచ్చే అమ్మాయి కావాలని నా భర్త ప్రార్థించారట.

ప్రార్థన ద్వారా దేవుని హస్తము గొప్ప కార్యాలు చేయగలరు. మా పరిచర్యకు జె.ఎస్.ఎమ్ ప్రార్థనా విజ్ఞాపన చేసే వారున్నారు. ఘనమైన వివాహం జనవరి 2021 6వ తేదీ జరిగింది. మా కొరకు ప్రార్థించండి. మా సేవ దేవుని మహిమార్థం వుండునట్లు ప్రార్థించండి. ఆమెన్.

# 46. కటిక పేదరికంలో ఆత్మహత్య తప్పదని భావించిన నాకు తల్లికి క్రీస్తు విశ్వాసి ప్రేమ చూపి రక్షణ మార్గమునకు నడిపించారు. సేవ చేసి స్తుతిస్తున్నాను. నేడు అద్భుత దీవెన పొందాము.

అపొస్తలుడు సుధాకర్ ఆర్ గారు
ఇసుకపల్లి, కాకినాడ
ఫోన్ నెం. 9494817799

**"కష్టకాలమందు వారు యెహోవాకు మొఱ్ఱ పెట్టిరి. ఆయన వారి ఆపదలలో నుండి వారిని విడిపించెను" – కీర్తన 107:19**

**1. పరిచయం:**



ప్రభువైన యేసుక్రీస్తు పరిశుద్ధ నామమునకే మహిమ కల్గు గాక. గతంలో నా నివాసము తూర్పు గోదావరి జిల్లా, కాకినాడ. మా నాన్నగారి పేరు రావుల సత్తెబాబు, అమ్మ భాగ్యవతి. తల్లిదండ్రులు హిందువులు. నా తల్లిదండ్రులు వంశపారంపర్యంగా వ్యవసాయ వృత్తి. హిందువులుగా జీవించారు. వ్యాపారాలు చేసేవారు. మోటారు ఫీల్డులో ఫోర్‌మెన్‌గా ఉండేవారు. నాన్నగారు నాస్తికుడు. అమ్మ విగ్రహారాధికురాలు. నేను ప్రథమ సంతానము. నాకు ఇద్దరు తమ్ముళ్ళు, యిద్దరు చెల్లెళ్ళు ఉండేవారు. నేను బాల్యం నుండి దేవుడెవరో తెలియక అమ్మద్వారా యిష్టంగా విగ్రహారాధన ఎక్కువగా చేసేవాడిని.

**2. బాల్యం విద్యాభ్యాసము:**

మా నాన్నగారికి త్రాగుడు వ్యభిచారాలకు బానిసగా నుండి కుటుంబ వ్యవహారాలు పట్టించుకోలేదు. నానమ్మ, అమ్మమ్మ యింటి దగ్గర గడిపాను. నేను 7వ తరగతి వరకే చదివాను. 14వ సంవత్సరం నుండే పనులు చేసి



యిల్లు గడిపేవాడిని. క్రీస్తు తెలియని సమయంలో చాల క్లిష్టంగా గడిపేవారం. మాకు భోజనానికి డబ్బులు లేక యింట్లో సామానులన్ని అమ్మి వేసే వారం. కన్పించినా గుంజీలు తీస్తూ నమస్కరించి ప్రదర్శనలు చేస్తూ ఒక్కొక్క దేవతకు ఒక్కొక్క రంగు విభూదితో బొట్టు పెట్టుకొనగా స్కూల్లో నన్ను పూజారి అనేవారు. కాని నేను క్రీస్తుకు ఈనాడు పూజారినయ్యాను.

అన్ని విగ్రహాల చరిత్ర తెలిసికొన్న తర్వాత అసలు సృష్టికర్త ఎవరు? భూమి ఆకాశాన్ని సూర్య చంద్రులను ఎవరు సృష్టించారో తెలిసికోవాలనే ప్రశ్న ఉండేది. నా మనస్సులో అన్వేషణ ఆరంభమయింది. ఆది 1:1 – "ఆదియందు దేవుడు భూమ్యాకాశములను సృష్టించాడన్న" వాక్యం చదువగానే ఉప్పొంగిన ఆనందం కల్గింది. మన కోసం 19 కీర్తనలో వివరణ చాల ఆనందం కల్గిస్తూ బుద్ధిహీనులకు జ్ఞానం కల్గిస్తుందన్న మాట చాల నమ్మదగినది. దేవుని వాక్యంలో శక్తి జీవముంది. ఆ వాక్యం లభించుట గొప్ప ధన్యతగా మేము భావించాము. యేసుప్రభువు నామములో ప్రార్థించుట కారంభించాము. అయితే మా నాన్నగారికి దేవుడంటే అసలు యిష్టం వుండేది కాదు. మా బంధువులంతా మా నాన్నకు చాడీలు చెప్పగా ఈ మతంలోకి వెళ్ళవద్దని అన్నారు. కులాలకు, ప్రాంతాలకు విభిన్న దేవుడని గతంలో నమ్మాము గాని యేసుక్రీస్తు అందరికి దేవుడని నమ్మాను. మేము అభ్యంతరపడలేదు. శ్రద్ధగా క్రీస్తును సేవిస్తూ ప్రార్థించుట మా నాన్నకు తీవ్ర కోపమునకు దారి తీసింది. మా అమ్మ రక్షణానుభవం ద్వారా రహస్యంగా బాప్తీస్మం తీసికొన్నది. తమ్ముడి ద్వారా రహస్యంగా బట్టలు నాన్నగారి షెడ్డులో దాచి బాప్తీస్మం పూర్తి చేసుకొన్నది. అమ్మ రహస్యంగా దేవుని సేవించేది. పెద్ద చెల్లి నాన్నతో చెప్పేసింది. నాన్న బైబిలు చింపి నా చేత పారవేయించేవారు. కొంత మైలుగుడ్డల సంచిలో దాచి పెట్టాము. బాత్‌రూమ్‌లో రహస్యంగా ప్రార్థించే వారం. గతంలో విగ్రహం చూచి ముద్దు పెట్టుకొని లేచే అలవాటుగా బైబిలును చూచి ముద్దు పెట్టుకొని లేచేవారం. ప్రతిరోజు క్రీస్తు ప్రేమ గ్రహించాము. దేవుడు చాల సమీపంగా ఉండి మా ప్రార్థనలన్నీ ఆలకించే వాడు. ఆయనను బాగా హత్తుకొని ప్రేమించి సేవించుట కారంభించే వారము.

మేమంతా మనస్సు నిండా క్రీస్తును గూర్చిన ఆలోచనతో ఉండే వారము. అమ్మ నేను మొదటగ నమ్మగా మిగిలిన వారంతా నమ్మారు. నాన్న నమ్మలేదుగా చాల శ్రమ పెట్టాడు. విగ్రహాలకు మ్రొక్కుమని, నదులలో మునగమనేవారు. ఆచారంగా చేసినా క్రీస్తు నామములో ప్రార్థించుకొనేవారం. నాన్న పగపట్టి చాల బాధించి చివరకు ప్రార్థించుట చూస్తే చాల క్రూరంగా హింసించేవారు. ఒకసారి నాన్న వస్తే చెప్పండని ప్రార్థిస్తూ ఉండగా మేము ఆటల్లో పడి నాన్న గూర్చి చెప్పలేదు. అకస్మాత్తుగా నాన్న చూడగా ప్రార్థన చేస్తూ కనబడిన అమ్మ జుట్టు కోసేశారు. క్రీస్తును గాడిద మీద ఊరేగిస్తాను. నిన్ను, నీకు క్రీస్తును గూర్చి చెప్పిన టీచరుని కలిపి సిలువ వేస్తానని చాల అపవిత్రమైన మాటలతో గాయపరుస్తూ హింసకు గురి చేసేవారు. అన్ని మౌనంగా సహించింది.

ఒకరోజు వారం రోజులు ఊరు వెళ్తానని చెప్పినపుడు అమ్మ ఆదివారం చర్చికి వెళ్ళింది. యింటిప్రక్క పేరంటము వెళ్ళిందని చెప్పి చాటుగా బొట్టు పెట్టి యిక్కడికే వెళ్ళిందని అమ్మను నాన్న కోపం నుండి తప్పించాము. అమ్మ చనిపోతే పిల్లలు క్రీస్తును నమ్మరని తలంచారు. ఉరిత్రాడు కట్టారు. నీకు నీవే ఉరి తీసికో. నేను చస్తే పిల్లలకు దిక్కుండరు అన్నారు. అమ్మ ఆస్పత్రికి వెళ్ళాలని అడిగింది. ఎందుకో నాన్న ఒప్పుకున్నారు. అమ్మ చిక్కి శల్యమై ఎముకల గూడుగా నున్నపుడు ఆ టీచరు చూచి చాల ఏడ్చింది. అమ్మ తన పరిస్థితి చెప్పి, చంపదలస్తున్నారని తెల్పింది. మూడు రోజులు గడువిచ్చారు. “భాగ్యం నీవా పని చేయకు. నీ పిల్లలను రక్షింపదలిస్తే పిల్లలను తీసికొని పారిపో. బైబిలులో క్రీస్తును చంప దలిస్తే ఐగుప్తుకు పారిపోయినట్లు వెళ్ళు తిరిగి వెళ్ళకు అన్నది. ఆ రీతిగా పారిపోక పోతే దేవుడు మమ్ములనీ స్థితిలో ఉంచేవారు కాదు. నాకు 21సం. తమ్ముడికి 15సం. మిగిలిన వారు చిన్నవారు. మేము అందరము కలిసి చదువుకొని పాస్టరుగారు మత్తయిగారిని చేరాము. ఆయన మమ్ములను సమూయేలుగారు ఎస్తేరు గారనే దంపతులకు పరిచయము చేసారు. ఆ సహవాసానికి వెళ్ళసాగాము. గతంలో కేవలము క్రీస్తు సువార్తను గూర్చి విన్నాము గాని పరిశుద్ధాత్మను గూర్చి స్పష్టంగా తెలిసికోగల్గాము.



అన్య భాషలు, ప్రవచనాలన్నీ క్రొత్త అనుభవంగా భావించాము. నాకు వివరంగా చెప్పారు. ఒకసారి మత్తయిగారు మా యింటికి వచ్చారు. కొన్ని వాక్యాలు జ్ఞాపకం చేసికొని చెప్పేవారు. ఆయనకు చదువురాదు. నేను తమ్ముడు పని చేసి సంపాదించేవారము.

మత్తయి 7:21 వచనం మత్తయి పాస్టరుగారు చదవమన్నారు. నన్ను చదవమన్న వాక్యంలో ప్రభువా ప్రభువా అని పిలుస్తున్నారు కాని దేవుని చిత్తం చేయాలి.

యోహాను 3:4 – దేవుని చిత్తం చేయకపోవుట పాపము. నాలో త్రాగుడు సిగరెట్లు వంటి అలవాట్లు లేవు. నాన్న మాత్రమే పాపి అని తలంచేవాడిని. ఆయన చెప్పింది చేయుట లేదు గనుక నేను పాపినన్న గ్రహింపు వచ్చి జీడిమామిడి తోటకు వెళ్ళి ఏడ్చి పశ్చాత్తాపంతో ప్రార్థించాను. రక్షణ నిచ్చాడు. ఆనందమిచ్చాడు. ఆనాటి నుండి ఆయన ఐశ్వర్యం చొప్పున మహిమలో మా అవసరాలు తీర్చుచున్నారు. రక్షణ తర్వాత పరిశుద్ధాత్మ కావాలని అడిగినపుడు ప్రార్థించమన్నారు. పరిశుద్ధాత్మకై పట్టుదలతో ప్రార్థించగా ఆత్మతో నింపబడ్డాను. అందరూ రక్షణ పొందారు.

**4. నాన్నగారు దర్శించుట :**

మేమంతా కట్టుబట్టలతో యిల్లు వదిలి వచ్చాము. దేవుడు సదా తోడుగా ఉండేవారు. మేము పనిచేసే కంపెనీలో ఒక సూపర్‌వైజరుగారు సిగరెట్టు తెమ్మన్నారు. మేము ప్రభువుని నమ్మాము గనుక అది ముట్టమన్నాము. అందరికి డబ్బులిచ్చాడు. మాకివ్వలేదు. ఆయన బండి స్టార్టు చేస్తూ మమ్ములను ఎక్కించుకొని హొటలుకు తీసుకెళ్ళాడు. తమ్ముడు మాత్రం ఏం కావాలో చెప్పాడు. అన్ని తెప్పించి తినమన్నాడు. మా డబ్బు ఖర్చుపెట్టి తిందామనేవాడు. నేను తీసికొని వెళ్ళి నా డబ్బుతో అమ్మ, మిగిలిన వారు భోజనం చేయుటకేమి ఉండదని తలంచి జాగ్రత్తగా తీసికెళ్ళే వాడిని. దేవుని నమ్ముకున్నారా? అని యజమాని అడిగి నా కోసం ప్రార్థించమన్నాడు. మాకు 200రూ. యిచ్చాడు. ఆనాటి నుండి ఎందరో

దయగా చూసేవారు. యీ రీతిగా దేవుని దయతో మనుష్యుల దయతో కాపాడుచునే వున్నారు. మంచి మించి జీవితాలనిచ్చి దీవించారు. సంతానమిచ్చారు. ఆశీర్వదించారు. ఒక 10 సంవత్సరాల వరకు బంధువులెవరికీ మా ఉనికి తెలియదు. పెదనాన్న కొడుకు కన్పించగా మా సంగతి తెల్పవద్దన్నాను.

మా మేనత్త కొడుకు ఎం.ఆర్.ఓగా వచ్చి చూచి నాన్నకు చెప్పాడు. నాన్న వచ్చాడు. "ఎవరిని గూర్చి అడుగలేదు. కాని క్రీస్తు పరిచారకు లయ్యారా" అన్నాడు. మరలా మా నాన్న వచ్చి సిగరెట్లు తెమ్మన్నాడు. తేము అన్నాము. 5సం. తర్వాత వచ్చాడు. మాతో ఉండమన్నాము. మాకు కుల బేధాలు లేవన్నాము. టీ కూడ తీసికోలేదు. మేము బంధువులతో కలిసి ఉండలేము. రెండుసార్లు వచ్చినా సరియైన ప్రేమ చూపలేదు.

**5. సేవలో ప్రవేశము:**

ఒకరోజు కంపెనీలో పని చేస్తూ వుండగా కరెంటు పోయింది. ఆఫీసు గదిలోకి వెళ్ళి ప్రార్థించసాగాను. "నా కుమారుడా, నీవు నా పని చేయి" అన్న స్వరం వినిపించింది. చర్చిలో ఎవరో అదే ప్రవచించారు. దేవుడు నా పని చేయాలని చెప్తున్నారన్నారు. అప్పటి నుండి నశించు ఆత్మల పట్ల భారం ఉండేది. బిచ్చగాళ్ళ దగ్గరకు, గుడిసెలలో ఉండే వారిని సమీపించి సువార్త బోధించి ప్రార్థన నేర్పించి అవసరాలు గుర్తించి క్రీస్తు ప్రేమను కనపర్చేవాడను. వారి మాలలు త్రాళ్ళు తెంపి వేయించి రక్షణ బాప్తీస్మ విలువలను తెల్పేవాడిని. ఆ రీతిగా రెండు సంఘాలు కట్టాను. మా అల్లుడుగారు నడిపిస్తున్నారు. నేను సువార్త చేయుట మా పాస్టరుగారు అంగీకరించలేదు. మా పాస్టరు పైన పెద్దగా నున్న పాస్టరుగారు ఒకసారి దర్శించారు. ఆయనతో చెప్పించారు. మీకు రెక్కలు వచ్చి ఎగిరిపోతున్నా రన్నారు. నాకు అభ్యంతరం పెట్టినందున ప్రార్థించాను. ఆ రోజుల్లో సెమినెరీ పెట్టగా వారి సందేశాలలో సువార్త చెప్పాలి. ఆటంకం కల్గించరాదని విన్న మా పాస్టరుగారు చివరకు నేను చేయు సువార్తను సమ్మతించారు. బైబిలు కోర్సు చేయుట అవసరత తెల్పారు. వారి ప్రోత్సాహంతో మన్నా మినిస్ట్రీలో



బైబిలు కోర్సు దైవజనుడు స్పర్జన్‌రాజుగారి ఆధ్వర్యాన నడిపించబడిన సంస్థలో చేరాను. అది భీమవరము. తూర్పు గోదావరి జిల్లాలో ఉంది. అక్కడ నేర్చుకొనుటకు వచ్చిన వారిలో కొందరికి సరియైన మారుమనస్సు లేదు. మేము అక్కడే వుండేవారం. కొందరు ప్రముఖులు వచ్చారు. వారితో నా మనస్సులో మాట చెప్పి వారు విశాఖలో మిషనెరీగా ఉండాలని కోరాను. అమ్మగారి అనుమతితో నేను, మా చెల్లి వారితో ఆ సంస్థలో చేరాము. విశాఖలో మాట తర్ఫీదు పొందాము. ఆ సంస్థ హెడ్ ఆఫీసు ఉత్తర ప్రదేశ్‌లోనే ఉండేది. ఆయా ప్రాంతాలకు సేవకు పంపేవారు. ఒక్కొక్క పట్టణంలో టీములో ఉండి సేవ చేసాను. ఉపవాస ప్రార్థనలో నుండగా నన్ను బయటకు రమ్మని ప్రభువు తెల్పారు. దేవుని పట్ల మా అమ్మకు చాల విశ్వాసముండేది.

దేవుడు మాకు చెప్తే వెళ్ళవచ్చునన్నారు. నేను చెల్లి వారణాశి నుండి వచ్చి ప్రార్థించాను. దర్శనాల ద్వారా సేవకు వెళ్ళునట్లు చెప్పాలని ప్రార్థించాను. ఒక స్థలంలో సేవకులు లేరు నన్ను వెళ్లమన్నారు. మా పాస్టరు ఇసుకపల్లిలో సువార్తకు ఎవరూ లేరు. ప్రార్థించాను. మీరు వెళ్ళవచ్చునని హెచ్చరించారు. దేవుని చిత్తము యిదేనని తలంచా ఆ వూరు వెళ్ళదలచి, ఆ పాస్టరు గారి కుటుంబముతో పాటు మా కుటుంబము కూడా ఇసుకపల్లిలో చేరి ఆ రాత్రి వాక్యబోధన చేయగా 31మంది రక్షింపబడి వారు కట్టుకున్న తాయత్తులన్నీ తీసి కోసికున్నారు. మేమంతా ఆ మంచి సేవకై దేవుని స్తుతించి ఆనందించాము. త్రాగే చుట్టలు సిగరెట్లు పారవేసారు. ఆదివారము వస్తానని పనులు మాని వచ్చారు. అప్పటి నుండి అదే ప్రాంతం కాక చుట్టు ప్రక్కల ప్రాంతాలలో యాకోబు కిచ్చిన వాగ్దానము ప్రకారము నా సేవ తూర్పు, పడమర, ఉత్తర, దక్షిణము వ్యాపింపజేస్తానన్న ప్రమాణం నా పట్ల నెరవేర్చారు. కాకినాడ నుండి వెళ్ళి ఇసుకపల్లి వచ్చి సేవ కొనసాగించాము. ఇసుకపల్లెలో యిళ్ళు అద్దెకు యివ్వరు. చాల పల్లెటూరు గనుక అక్కడ ఒక తాటాకు యిల్లు నిర్మించుకున్నాము. అక్కడ స్థిరపడ్డాము. నన్ను చాల మంది ఇసుకపల్లి సుధాకర్ అనేవారు. ఏది తెచ్చుకోవాలన్నా దూరమే. పిల్లలకు విద్యాభ్యాసం కోసం చాల

కష్టపడేవారము.

**6. ఇసుకపల్లిలో సేవ :**

నా సాక్ష్యంలో కులము గాని యింటి పేరుతో జీవించుటకిష్టపడలేదు. అలాగే ప్రార్థించుకున్నాను. ఒక్కొక్క పాస్టరుగారికి అక్షరాలలో ఊరు చూపించే వారు. నాకు ఈ ప్రాంతం తెల్పారు. పిఠాపురంలో ఒక యిల్లు అద్దెకు తీసికొన్నాము. యింట్లో ముగ్గు పెట్టేనే యింట్లో ఉండాలన్నారు. పాస్టరమ్మ ముగ్గు పెట్టుట అన్యుల ఆచారం అన్నారు. క్రైస్తవుల యింటికి వెళ్ళాము. 400రూ యిల్లు చూపారు. తర్వాత 30 రూపాయల యిల్లు చాలు అన్నాము. ఒక నెల తర్వాత వస్తామన్నాము. ప్రార్థించుచునే వున్నాము. 10మంది పనివారితో పని చేయిస్తూ ప్రార్థనా గదిలో ప్రార్థించింది. మేఘాలు ఆపితే దేవుని సేవకులకు అద్దె తీసికొనననని దేవుని ముందు ప్రమాణం చేసి దయ చూపారు. ఇసుకపల్లి దేవుడు సూచనగా చూపాడని అక్కడే ఉండిపోయాము. బస్సులు కూడా తిరగవు. శ్రమ అయినా అన్నిటిను వెళ్ళి తెచ్చుకోవలసి వచ్చినా పెద్ద మందను కట్టుటకు కారణం ఆ వూరంతా నాకు కావాలి దేవుని బిడ్డలు కావాలని ఆశించాను. పద్మ కుమారి అనే సోదరి మా యిల్లు కట్టుటకు సొమ్ము అందించారు. ఈ రీతిగా దీవించారు.

**నా బంధువులందరు లేనపుడు మా వివాహములు దేవుడు జరిగించుట.**

మా వివాహాలు దేవుని దర్శనము ఆధారముగా జరిగింది. 5 మందిని మంచి కుటుంబాలుగా కట్టాడు. దేవుడు చెప్పాడని వివాహాలకు ముందుకు వచ్చారు. నా బిడ్డలు కులాంతర వివాహాలు చేయదలిచాము. కట్నం తీసికోలేదు. చెల్లెళ్ళకు యివ్వలేదు. మా అబ్బాయికి తీసికోలేదు. అందరూ సేవకుల కుటుంబాల్లోనే కుదిరాయి. ప్రేమ వివాహం కన్న దేవుని చిత్తానుసారంగా చేసికొంటేనే మేలు. యాకోబు ప్రేమ వివాహంలో కొనసాగలేదు కదా ! బాల్యంలో స్కూలుకు వెళ్ళే రోజుల్లో మీ ప్రార్థనలో పిల్లలను కూడా సేవకు ప్రోత్సహించరెందుకు? అని మా బిడ్డలు ప్రశ్నించేవారు. మా కుటుంబాల్లో ఎవరూ సేవకులు లేరు. చాల దీనస్థితిలో నుండి ఎంతో శ్రద్ధ తీసికొన్నందుకు ప్రతిగా ఆయనకే సేవ చేయాలని నాకు అమ్మకు అదే ఆశయం. ఎన్నడో అమ్మ మమ్ములను చంపి ఆమె చనిపోవాలని తలంచింది. దేవుడే మమ్మును రక్షించారు. అందుకే అందరినీ సేవకే నడిపించాను అన్ని సేవల్లో ఘనమైన సేవ యీ పరిచర్య అని నమ్ముతాను. 32 మందిని మా ఊరినుండి సేవకు తర్ఫీదు చేసి పంపాను. అనేకులను ప్రోత్సహించే సేవ చేస్తున్నాను. తెల్ల బట్టలు ధరించుట అన్నం తినుట మానివేసాను. ప్రార్థన, సేవ, ప్రార్థన గోపురాలు కట్టించుట ఎందుకని ప్రశ్నించారు. సార్డిస్ సంఘ తెలుపు బల్లలు అని ఉంది. క్రీస్తుకు చేపలంటే యిష్టం. అది వండమంటాను. పైనున్న వాటినే మనస్కరించాలి. నాలో పరిశుద్ధత ప్రవేశించగానే విజ్ఞాపన ప్రార్థన కన్నీటి ప్రార్థన భారం నాలో పెట్టారు. మన దేశ రక్షణ చాల ప్రాముఖ్యమైనది. అందరినీ ప్రేమించాలి. దేవుడు సిద్ధపర్చిన రక్షణ అందరూ పొందాలని వాచ్ టవర్ కట్టాను. యాచన కృతజ్ఞత, విజ్ఞాపన ప్రార్థన మొదలగు నాలుగు గదులు కట్టించాను. ఏకాంత ప్రార్థనకై స్థలము ప్రత్యేకించాను. చర్చి నిర్మించాక పరిశుద్ధ ప్రార్థనా మందిరం అని పేరు పెట్టాము.

నా పరిచర్యలన్నింటిని కలిపి ఒక పేరు ఉండాలని ప్రార్థించగా ఒక గ్రాఫ్ కాగితంపై దైవ సన్నిధి అని వ్రాసి చూపారు. ఆ పేరు పెట్టి ఆ బేనర్‌పై పరిచర్యలు కొనసాగిస్తున్నాను ఈ తరంలో యవ్వనస్తులకు సందేశాలు యివ్వాలని ఆశిస్తున్నాను.

గత 34 సంవత్సరాలుగా సేవ కొనసాగిస్తున్నాను. గతంలో కలిగినదంతా యిచ్చి సేవ చేసారు. ఈనాటి వారు డబ్బు, స్థలాలు సంపాదన పట్ల ఆశ కల్గి యున్నారు. పరలోకంలో ధనం సంపాదించు కోవాలి. ఆత్మలను సంపాదించుము. చాల ముఖ్యమైనది ఎన్నిక లేని నన్ను దీవించి గొప్ప పరిచర్యను మంచి కుటుంబాన్నిచ్చి దీవించారు. నా జీవిత కాలమంత నేను నా కుటుంబము యెహోవాను సేవిస్తాము. ఆమెన్.


మహోన్నతుడు మలచిన విశ్వాస విజేతలు

## 47. భయంకర వ్యసనాలలో చిక్కుకున్న నన్ను క్రీస్తు వెదకి రక్షించి, విలువైన భక్తుని హెచ్చరికల ద్వారా ఆత్మీయంగా బలపర్చి దీవించిన క్రీస్తుకే సదా స్తుతి కలుగు గాక

రవి రంజోలు
హోలీ ప్రేయర్ మినిస్ట్రీ, జహిరాబాదు
ఫోన్ నెం. 9441688534

**"మీరు బ్రతుకునట్లు కీడు విడిచి మేలు వెదకుడి. అలాగు చేసినయెడల మీరనుకొనునట్లు దేవుడును సైన్యములకధిపతియగు యెహోవా మీకు తోడుగా నుండును" - ఆమోసు 5:14**



**1. పరిచయం:**

దేవుని నామమునకు వందనములు. నా పేరు రవి. నేనున్న ప్రాంతము జహీరాబాదు సమీపంలో గల గ్రామము రంజోలు. నా బాల్యంలో చెడు అలవాట్లకు బానిసగా మారాను. చదువు పట్ల ఆసక్తి ఉండేది కాదు. బయటకి వెళ్ళి బీడీలు త్రాగాలనే ఆశ ఉండేది. తోటి స్నేహితులతో ఆనందంగా ఉండాలనే ఆశ కల్గి ఉండేది. టీచర్లు దయతో పాస్ చేస్తూ 7వ తరగతిలో ఫెయిల్ అయ్యాను. ఊహ తెలిసినప్పటి నుండి దురభ్యాసాల పాలయ్యాను. పేకాట కూడా ఆడేవాడిని. తల్లిదండ్రులు చదువు రాని నన్ను పొలం పని చేయించేవారు.

ఎనిమిదవ తరగతి వయస్సులోనే నా తోటి స్నేహితులు వ్యభిచార పాపానికి నన్ను పరిచయం చేసారు. లోకాశలులోనే మునిగి పోయాను. చర్చి పట్ల ఆసక్తితో చర్చి కడిగించి చాపలు వేస్తూనే ఆచారంగా జీవించాను. అమ్మ, నాన్న, అక్క, అన్నలు చాల బుద్ధి చెప్పిననూ, నా అలవాట్లు మానుకో లేక పోయాను. 2004వ సంవత్సరములో చిన్న ఉద్యోగం వచ్చింది. ఉద్యోగంలో జీతం రాగానే త్రాగుడు ఆరంభించేవాడిని. చాలా పాపాలు కొనసాగించాను. తల్లిదండ్రులకు తెలియకుండా పాపం చేస్తూ రాత్రి 3గంటలకు పాపంకై ఆశిస్తూ రాత్రి గడిపేవాడిని. ఎన్నో రీతులుగా నన్ను కనిపెట్టి చూచి చాల హెచ్చరించేవారు. వయస్సు పెరిగే కొలది పాపము వదులుకోవాలని ఆశ ఉండేది, కాని నా పాపాలు నాకు ఆనందం కల్గించేవి. నాకు 2008లో పెండ్లి చేసారు. ఈ రీతిగా నా పాపములు తగ్గించుకోగలనని ఆశించారు. బాల్యంలోనే చెడు సహవాసంలోనికి నడిపించారు అది వదులుకోలేక పోయాను.

భార్య, తల్లిదండ్రులు చెప్పినను నా వ్యభిచార పాపములు వదలలేదు. నా భార్య విసిగి పోయి పుట్టింటికి వెళ్ళిపోయింది. నా వ్యభిచారంలో మునిగి యున్న ఒక స్త్రీ ద్వారా చేతబడి ప్రభావమును బట్టి నా కాళ్ళు చేతులు నిస్సారమయి పోయాయి. నా జీవితం యింతేనని నా పాపాలకు ప్రతిఫలమని నమ్మాను. దేవునిపై ఏనాడూ భక్తి చూపలేదు. నా పరిసర ప్రాంతాలలో మంత్రాల వారిని చేరి తల్లిదండ్రులు సంప్రదించారు. అందరూ నాకు మరణము తప్పదని తలంచేవారు. తప్పు చేయరాదని నన్ను దూరంగా ఉంచారు. నాకు 2009లో కుమారుడు జన్మించాడు. చిన్న పెట్రోలు బంకులో 600రూ॥ జీతమిచ్చేవారు. నాకిద్దరు కుమారులు కల్గారు. పెద్ద బాబుకు కూడా అనారోగ్యం వాటిల్లింది. వైద్యం ఖర్చులకే సరిపోయింది. అప్పు కూడా చేసేవాడిని. నా తల్లి దండ్రులు, భార్య గూర్చి దుఃఖపడేవారు. నేను వ్యభిచారం చేస్తున్న ఒక స్త్రీ యింటికి తరచుగా వెళ్ళుట నచ్చని ఆమె తల్లిదండ్రులు చేతబడి చేయించారు.

నాకు స్థలము మార్పు అవసరమని మరొక ఊరిలోనికి పంపారు. నా పాపం వదులుకోలేకపోయాను. ఒక్కొక్కసారి పశ్చాత్తాపపడే వాడిని తిరిగి పాపం మానలేదు. సరిగ్గా అమావాస్య సమయంలో నా కాళ్ళు చేతులు పడిపోగా నిస్సత్తువగా మారేవాడిని. నా స్వకీయులంతా ఆలోచించి 1 సంవత్సరము తర్వాత జీతమంతా ఆస్పత్రి పాలయ్యే వారం. ఇబ్బందుల వల్ల ఆధారం లేక నేను నా భార్యతో కలిసి ఏడ్చుకొనేవారం. పిల్లలు రాత్రివేళ ఏడ్చేవారు. నా కుటుంబమును రక్షించు అని దేవుని దగ్గరకు వచ్చి ఎన్నడూ ప్రార్థించేవాడిని కాను.

కేవలము మాంత్రికుల చుట్టూ తిరిగి డబ్బు సమయం వ్యర్థపరిచాను. నేను, నా భార్య చనిపోదామని తలంచాము. పిల్లలు అనాధలు అవుతారని బాధపడే వారము. ఈ శోధనలు గమనించి ఒక వృద్ధురాలు కలిసి పుట్టింటి వెంట్రుకలు తీయమని సలహా యిచ్చింది. ఏదో ఒక మూల దైవజనుల సందేశాలు వినాలనే కోరిక ఉండేది. అనుకోని రీతిగా దూరం నుండి ఒక దైవజనుని పిలిపించాలని ఆశించాము. నా భార్య అత్తగారు ఎలిజబెత్తుగారి దగ్గరకు అల్లపూర్ వచ్చాము. మా సమస్యలు వివరించాము.

ఒక దైవజనుడున్నాడు పరిచయము చేసింది. ఒక యింటిలోనే ఆరాధన జరిపించిన సమయంలో ఆగస్టులో రాత్రి ఒక పుట్టినరోజు వేడుకలో పాల్గొన్నాను. ఆ పాస్టరు నన్ను తిరిగి రమ్మని పిలిచాడు. ఆయన దృష్టిలో నేను పడ్డాను. ఆయన నా ఆత్మీయ తండ్రిగా నిలిచారు. నా భార్య, తల్లిదండ్రులతో ఆయన మాట్లాడారు. నా పాపాలన్నీ ఆయనతో వివరించాను. “నీవు యిప్పటికైనా విశ్వాసంతో ప్రార్థించుకో, నీ సమస్యలన్ని పోవునని అభయమిచ్చాడు. ఈ రీతిగా నా బాధలు 2012లో పోవునని ఆశించాను. 2012వ సంవత్సరములో విశ్వాసంతో పాటు చిన్నపాటి ఆశ కల్గింది. అవిశ్వాసం కల్గిననూ దేవుని నమ్మదలిచాను. ఆయన వాక్యంలో ప్రార్థనలో నన్ను నడిపించారు.

గతంలో ప్రార్థన వాక్యం జోలికి పోలేదు. పాప ఆలోచనలలో నిండుగా గడిపాను. నాకున్నదంతా చెడు నేర్పిన స్నేహితులే. ఈ మందిరానికి రావడం ఆరంభించిన తర్వాత నా అంతము ఎట్లుండునోనన్న మరణ భయం కల్గింది. డిసెంబరు 31వ తేదీ వాగ్దానాలు తీసికొను సమయంలో మౌనంగా ప్రార్థించాను. “నాకు తగిన మాట యివ్వండి దేవా” నా పాప జీవితంలో 12 సంవత్సరాలు గడిపిన జీవితం నుండి దేవుడు నన్ను తప్పించగలడా అని బాధ పడునపుడు దైవజనుడు వెన్నంటి నాకు బోధించి పశ్చాత్తాప ప్రార్థన నేర్పించి వాక్యం చదువుటకు అలవాటు చేయించి సహవాసంలో ఆసక్తిని పెంచారు. నన్ను పాపానికి వెళ్ళే అవకాశమును దూరపర్చి ధైర్య పరిచారు. “నీ తల్లి మరచిన నిన్ను మరువను. నా అరచేతిలో నిన్ను చెక్కి యున్నాను”. ఈ వాక్యం తీసి ఆత్మీయ తండ్రి చూపగా, నీ పాపం తుడిచి వేసాడు. ధైర్యంగా ఉండు. క్రమంగా ఆరాధనకు రావాలని ప్రోత్సహించాడు.



నా జీవితంలో నా శోధలనన్నిటిని నుండి తప్పించారు. 2012 మార్చి 29, నా పశ్చాత్తాప ప్రార్థన ద్వారా నన్ను పాపము నుండి విడిపించి రక్షణానుభవము యిచ్చి నీటి బాప్తీస్మంకై నడిపించారు. ఆ తర్వాత 2017లో కుమారునికి లివరులో వ్యాధి వచ్చింది. చాల ఏడ్చాను. నన్ను రక్షించింది దేవుడు తర్వాత రక్షణకు ఎంతో వెన్నంటి హెచ్చరించి సహకరించిన ఆత్మీయ తండ్రి గారికి ఫోను చేసి నా కష్టము వివరించాను. నేను కూడా నా కుమారుని రక్షించమని కన్నీటితో ప్రార్థించాను. డాక్టర్లు బాబు పరిస్థితి సరిలేదన్నారు. నా బాధ విని నా ఆత్మీయ తండ్రి వారి కుటుంబము బాధపడి ప్రార్థించారు. మా అందరి ప్రార్థనల ఫలితంగా దేవుడు నా బాబును స్వస్థపరిచారు. నా దేవుడే రక్షించాడని అందరూ గుర్తించారు. నా తోటి వ్యక్తి 4 లక్షలు దొంగతనం చేయగా నాకు కూడా భాగముందని జైలు జీవితం తప్పదన్నారు.

నా మీద మోపబడిన నేరమును బట్టి దేవుడే తప్పిస్తాడని పాస్టరుగారు చెప్పారు. పోలీసు వారు మమ్ములను జైలుపాలు చేయుటకు సిద్ధపడ్డారు. ఇది చాల భయంకర స్థితి. 4 లక్షల వివరాలు చెప్పమన్నారు. అసలు తీసిన వ్యక్తి అబద్దాలు చెప్పాడు. తగిన సమయంలో తప్పిస్తాడు. ఆపత్కాలములో నమ్ముకొనదగిన సహాయకుడు దానియేలును సింహపు బోనులో నుండి తప్పించిన రీతిగా తప్పిస్తారు నమ్ము అని ధైర్యం చెప్పిన పాస్టరుగారి మాటలు విశ్వాసం కల్గించాయి. మౌనంగా నేను కూడా ప్రార్థన చేసాను. ఈ శోధన నుండి తప్పించాలి ఆత్మీయ తండ్రికి ప్రార్థనలో నిశ్చయత కల్గిందన్నాడు.

ఏ దేవుడో నిన్ను కాపాడుతున్నాడు. పేర్లు నేరస్తులవి చెప్పండి అన్నారు. ఆ క్షణంలో అసలు నేరం చేసిన వ్యక్తి నేను 4లక్షలు తీసానన్నాడు. నన్ను అద్భుతంగా తప్పించాడు. నిత్య జీవానికి వారసునిగా నేను ఆత్మీయ తండ్రి సహవాసంలో ప్రార్థన వాక్యంలో వర్థిల్లు ధన్యతనిచ్చారు. నా సాక్ష్యమును దేవుడు దీవించు గాక. ఆమెన్.

## 48. దేవుడు నన్ను మరణము నుండి తప్పించగలడా అని దుఃఖములో నుండగా విశ్వాసులిద్దరు క్రీస్తు చెంతకు నడిపించగా క్రీస్తు దర్శించి స్వస్థత యిచ్చారు

**శ్రీమతి సీయోను కుమారి**
J.S.M. Ministries జె.ఎస్.ఎమ్. మినిస్ట్రీ, విశాఖపట్నము
ఫోన్ నెం.

**"నిన్ను స్వస్థపరచు యెహోవాను నేనే" - నిర్గమ 15:26**

**1. పరిచయం:**



దేవుని నామమునకు వందనములు. నా పేరు సీయోను కుమారి. దేవుడు నా పట్ల చూపిన ప్రేమ ద్వారా అద్భుత స్వస్థతా సాక్ష్యం మీకు వివరించాలని ఆశిస్తున్నాను. 1999 సంవత్సరములో భయంకర బాధ ఎదుర్కొన్నాను. నేను మా అత్తగారు భర్త కుటుంబీకులం అంతా భయంకరమైన విగ్రహారాధన చేసేవారము. ప్రతి దేవుడిని కొలిచేవారం. అయ్యప్పను కొలిచేవారం. ప్రతి దేవాలయంలో పూజలు క్రమంగా చేసే వారము. మేము చాల ధనవంతులు అని పేరు పొందిన రీతిగా కారు, లారీ, బంగారము సమృద్ధిగా ఉన్న జీవితాన్ని గడిపాము. కారు యాక్సిడెంటు వల్ల నష్టంతో పాటు లారీ పోయింది. క్రమంగా ఆస్తి అంతా పోగొట్టుకొని అతి పేద స్థితికి చేరాము. దీనస్థితికి చేరాము. నాకిద్దరు కుమారులు కల్గారు. పెద్ద బాబుకు 4 సంవత్సరముల వయస్సు. చిన్నబాబుకు 6 నెలలు వున్నపుడు నాకు అనారోగ్యం కల్గింది. మేమున్న పరిస్థితులలో బంధువులు స్నేహితులు ఎవరూ నా దగ్గరకు రాలేదు. అనాధలుగా కాలము గడిపాము.

మెడ క్రింద గడ్డ వచ్చి దానికి రంధ్రము పడింది. వైద్యానికి డబ్బు లేదు. విశాఖలో కె.జి. హెచ్ ఆస్పత్రిలో చూపించాము. వారు ఆ గాయములో



రక్తము చీము ధారగా కారుతూ ఉండేది. వైద్యులు పరీక్ష చేసి గుండెలో కేన్సరు వుంది చీము ప్రక్కటెముకలు రంధ్రములు ఏర్పడి చీము రూపంలో కారిపోతుందమ్మా అన్నారు. రెండవ అభిప్రాయంగా అమెరికన్ ఆస్పత్రిలో కూడా చూపించాము. ఆ ఆస్పత్రి వారు చీము రక్తము స్పెసిమన్‌ను హైదరాబాదు పంపి పరీక్ష చేయించారు. వైద్య పరీక్షల ఫలితాలు తెల్పారు. రెండు స్థలాలలో చెప్పిన రిపోర్ట్ అన్ని ఒకే ఫలితాలు తెల్పాయి. కేన్సరు వ్యాధి అన్నారు. ఎముకల మూల్గు చీముగా వస్తుందని ఆపరేషను చేయిస్తే నాలుగు లేదా 5 లక్షల సొమ్ము కావాలి. అయిననూ జీవించగలదనే నమ్మకం లేదన్నారు. మా బాధలలో ఓదార్పునిచ్చిన వారే లేకపోయారు. అందరూ విడిచిపెట్టారు. నాకు రక్త సంబంధులు చాల మంది వున్ననూ మాకు ఒక్క పూట భోజనం పెట్టుటకు ముందుకు రాలేదు. బ్రతుకుట దుర్భరమని తెలిసాక చాల వేదనతో కుమిలి పోయాను. ఏ దిక్కు తోచలేదు. చిన్న బిడ్డలకు తల్లి లేకపోతే ఎలా జీవిస్తారనే బాధతో చాల దిగులుపడి ఏడ్చేదానను. అయ్యో ఎన్నో పూజలు చేసాము. ఏ దేవతలన్నా మాట్లాడగలరా అని ఏడ్చాను.

నేను బ్రతికి పేరు సంపాదించాలన్న ఆశ లేదు గాని, నా బిడ్డలు అనాధలు అయిపోతారన్న వేదన వెంబడించేది. గతంలో ఆస్తి వున్నప్పుడు అందరూ వస్తూ పోతూ వుండే వారంతా నా బిడ్డలను చూడగలరా? కనీసం నేను బ్రతకాలి. అమ్మా అని పిలిస్తే నేనున్నాను బాబు అని చెప్పుటకైనా నేను బ్రతకాలని చాల ఆశ పడ్డాను. ఎన్నో కష్టాలు బాధలు తట్టుకొని బ్రతుక గల్గుట అద్భుతమే. మాకు సమీపములో ఒక అనాధ ఆశ్రమము ఉండేది. పెద్దబాబు బట్టలన్నీ సర్ది వాడిని అక్కడపెట్టి వాడి పోషణ అందరి అనాధలతో జరిగిపోతుందని ఆశించి అక్కడ పని చేస్తున్న మాస్టరుగారిని సంప్రదించాను. "అమ్మా, తల్లి, తండ్రి లేనివారినే చేర్చుకోగలము అన్నారు. నేనెలాగు చనిపోతాను తల్లి లేదని వ్రాసికొని తీసికొండి అన్నాను. ఒప్పుకోలేదు.

**2. మొదటిగా క్రీస్తును పరిచయము చేసిన విశ్వాసులు కలిశారు :**

ఒకరోజు యింటింటికీ కరపత్రాలను పంచి పెట్టుచూ క్రీస్తు రక్షకుడు సజీవుడు, మాట్లాడే దేవుడు నమ్మండి. అందరికీ ప్రభువు అని బోధిస్తూ ప్రార్థిస్తూ కరపత్రాలు పంచి పెట్టు యిద్దరు క్రైస్తవ విశ్వాసులు నా యింటికి వచ్చారు. అప్పటికే పుట్టెడు దుఃఖములో కుమిలి ఏడ్చే స్థితిలోనున్నాను. ఆ పత్రిక అందుకని ప్రక్కన పెట్టాను. నా జీవితమే ఎక్కువ బాధగా తోచింది. వారు మరలా వెనక్కివచ్చి అక్కా, ఎందుకేడుస్తున్నావు? అని అడిగారు. నా పరిస్థితి చెప్పాను. డాక్టర్ల రిపోర్టు చూడండి. కొన్ని నెలలలో మరణించగలవని డాక్టరు చెప్పారు. నా బిడ్డలకు తల్లి లేకుండా పోతుందని ఏడుస్తున్నానని తెల్పాను.

వారిద్దరూ ఎంతో ప్రేమతో మాట్లాడి క్రీస్తు ప్రభువు మాట్లాడే దేవుడు. స్వస్థపర్చేవాడు. నీవు ప్రార్థిస్తే నీతో మాట్లాడి తగిన జవాబునిస్తారని చెప్పి, మూడు ఆదివారాలు చర్చికి వెళ్ళి ప్రార్థించుకో, ప్రభువా, నీవు మాట్లాడే దేవుడవు, బాధలో ఆదుకొనే దేవుడవు, స్వస్థపరచే దేవుడవు అని యిద్దరు విశ్వాసులు చెప్పారు. నన్ను బ్రతికించు, నాతో మాట్లాడు. నిన్నే నమ్ముతాను". యీ రీతిగా ప్రార్థించుకో అని చెప్పి ప్రయత్నించి చూడక్కా అన్నారు. ఏ దేవుడూ మాట్లాడలేదు కదా, నమ్మకంగా క్రీస్తు గూర్చి చెప్పారు కదా ! ప్రయత్నించి చూస్తానని నిర్ణయించుకున్నాను. ఆదివారం మరలా వారిద్దరూ వచ్చారు. నన్ను చర్చికి తీసుకొని వెళ్ళారు. నీ ఏడ్పు మందిరములో దేవుని దగ్గర ఏడ్వమన్నారు. తప్పక వెళ్తానని తలంచినపుడు ఆ యిద్దరు తమ్ముళ్ళు నన్ను మందిరానికి తీసుకొని వెళ్ళారు. చప్పట్లు కొట్టి ఆరాధించుట చూచాను. "ప్రభువా నా బిడ్డలకు తల్లిగా ఉంచు, 2,3 ఆదివారాలు క్రమంగా వెళ్ళాను. 3వ ఆదివారం వెళ్ళాను. నీవు నన్ను జ్ఞాపకం చేసికో అని చాల ఏడ్చి ప్రార్థించి యిల్లు చేరాను. ఆహారం తినలేక పోయేదాన్ని. గొంతు దగ్గర రంధ్రం దగ్గర చేయి పట్టుకొని జావగా చేసికొని నోటిలో పోసికొనే దాన్ని. టీ యిష్టమయినా త్రాగితే రంధ్రం గుండా కారిపోయేది. చాల నీర్సముగా మారాను.



ఆదివారము మధ్యాహ్నము మరలా ఏదైనా నాతో మాట్లాడు. రెండు మాటల్లో ఒక జవాబు కావాలి. నేను బ్రతుకుతానా లేదా? చెప్పండి ప్రభువా అని ఏడ్చాను. గొప్ప స్వరం వినిపించింది. కాస్త భయపడ్డాను. ఏమి వింతైన స్వరం అని ఆశ్చర్యపడే సమయంలో నిర్గమ 15:25 "కుమారీ నిన్ను స్వస్థపరచు యెహోవాను నేనే" అని వినిపించింది. ఆ స్వరంలో మాట కాగితంపై వ్రాసేసాను. నేను మూడు వారాలుగా వెళ్ళిన చర్చికి వెళ్ళి పాస్టరుగారితో ఆ స్వరం వివరాలు తెల్పాను. నాకు గుండెల్లో దడ వచ్చిందన్నాను. నీవు చనిపోవమ్మా, నీవు బ్రతుకుతావు. దేవుడు చెప్తున్నాడని అభయమిచ్చారు. నేనిక క్రీస్తునే నమ్ముతానని భర్తతో అత్తగారితో చెప్పాను. నేను చెప్పిన మాట నా భర్త నాతో నీ దేవుడే నా దేవుడు అన్నారు. యిద్దరమూ చర్చికి వెళ్తూ నమ్ముకున్నాము.

దేవా, యిరుగు పొరుగువారు పుండు తగ్గలేదు. యేసును నమ్మావు అంటున్నారయ్యా, పుండు మాన్పండి. మాట్లాడండి. నిందలు భరించ లేనన్నాను. 9 రోజులు ఉపవాసం ఉండు. నా శక్తి బలము యిస్తానన్నారు. 8 రోజులు ఉపవాసం ఉన్నాను. 9వ రోజు వచ్చింది. నీ ఆత్మ నన్ను వదిలి ఉండాలి. నేను అప్పుడే బ్రతుకగలను. నన్ను బ్రతికించి జీవమిస్తావు. నేను నా మోకాళ్ళు నుండి లేవను జవాబివ్వాలని ఏడ్చాను. ఆ రాత్రి ప్రభువు దర్శనమిచ్చారు. ఆకాశము సునామి వలె కన్పించింది. ఆకాశము నాలుగు దిక్కులుగా విడిపోగా మధ్యలో దిగి వచ్చారు. సిలువపై రక్తం కారుచూ కన్పించి ఆ బొటన వ్రేలితో నా గాయపు రంధ్రము ముట్టారు. నా గాయము తగ్గించి నీ దగ్గరకు తీసికో అని ఏడ్చాను.

రోజూ గొంతు వద్ద గాయమునకు గుడ్డలు కట్టేదాన్ని. రాత్రంతా చీము రక్తం కారేది. ఆ రోజు తీయగానే రెండు పురుగులు కన్పించాయి. నేనింకా బ్రతుకగలనా? చనిపోతే పురుగులు పడతాయంటారే. నేను యింత పాపాత్మురాలినా? అని ఏడ్చాను. వెంటనే గుడ్డలు తీయగా రంధ్రం లేదు. ఆ చేయి తాకిన మేర ఆ రంధ్రము స్థానంలో చర్మం రంగు బ్రౌన్ రంగుగా ఉంటుంది. యేసు నన్ను స్వస్థపర్చాడు. నా స్థితిగతి మార్చాడు. బిడ్డలను

మంచి స్కూళ్ళల్లో చదివించాడు. ఇంజనీర్లు అయ్యాను. వారు పోయిన సొమ్ము సంపాదించుకొని దేవుని సేవ చేయిస్తానని తలంచాను. 2014లో దేవుడు దర్శించాడు. నా సేవకునిగా ఉండు. మన తలంపులు వేరు. దేవుని తలంపులు వేరు. దేవుడు దర్శించి, నేనే నీ బిడ్డను చదివించాను. 1 సంవత్సరం 6నెలలో సేవలో చేరాలన్నారు. నాతోనే సూటిగా మాట్లాడారు. ఎవరు చెప్పినా విననేమో ! నా కుమారునికి చాల ఉద్యోగాలు వచ్చాయి. చాల ప్రాంతాలలో నుండి కాల్స్ వచ్చాయి. చాల జీతమిస్తానన్నారు. సేవ చేయకపోతే శిక్ష వస్తుందని భయపడ్డాను. పెద్దబాబు ఆర్యన్ జోసఫ్ ఆయా ప్రాంతాలలో వాక్య పరిచర్య చేస్తున్నాడు. పిలిచిన దేవుడు నమ్మదగిన వాడు అని జవాబిస్తూ భక్తిగా జీవిస్తున్నాడు. నా భర్త జాన్ గారు గార్డుగా సెక్యూరిటీలో పని చేస్తున్నారు. ఎన్నో యాక్సిడెంట్లు సంభవించినా ఎముకలు విరిగినా స్వస్థతనిచ్చి బలంగా క్రీస్తును నమ్ముకున్నారు.

దేవుడు నా స్థితిగతులు మార్చాడు. బైబిలు ట్రయినింగు రెండు సంవత్సరాలు చదివి ఇంజనీరుగా పని మానుకొని దైవసేవలో సంపూర్ణ సమర్పణ చేసికున్నాడు. రెండవబాబు జోనతాను ఇంజనీరుగా ఉద్యోగిగా నున్నాడు. భయంకర యాక్సిడెంటులో మరణం తప్పించిన దేవుడు సజీవుడు. నేడు కరోనా ఎందరినో చంపేస్తుంది. నేను చనిపోతానన్నారు. కాని సజీవుడు మాట్లాడి బ్రతికించాడు. నన్ను నా కుటుంబాన్ని రక్షించాడు. మీరంతా ఏ సమస్యలో ఉన్నా దేవుని నమ్మండి. దేవుడు గొప్ప దేవుడు. మంచి దేవుడు. ఆయన ప్రేమను నమ్మండి,సేవించండి. మా కుటుంబముకై ప్రార్థించండి. అందరినీ ప్రభువు దీవించు గాక. ఆమెన్.



## 49. విగ్రహారాధన కుటుంబంలో జన్మించి చక్కగా చదువుకొను దినాల్లో చెడు స్నేహాల వల్ల యావజ్జీవ ఖైదీగా నుండగా క్రీస్తు దర్శించి క్రీస్తు ఖైదీగా మార్చి సేవకుడిగా నిలిపారు

**శివశంకర్ (లాజరస్)**
**సీయోను మందిరము**
**ఫోన్ నెం. 9440330993**

**"నాకు మొఱ్ఱ పెట్టుము. నేను నీకు ఉత్తరమిచ్చెదను. నీవు గ్రహింపలేని గొప్ప సంగతులను గూఢమైన సంగతులను నీకు తెలియజేసెదను"**
**- యిర్మీయా 33:3**

**పరిచయం:**

ప్రియమైన నా సహోదరులు సహోదరీలకు ప్రభువైన క్రీస్తునందు వందనములు తెలియజేయుచున్నాము. ఈ జీవిత సాక్ష్యము కల్పితము కాదు. విశాఖ పట్టణములో జరిగిన యధార్థ సంఘటన. 1998 ఆగస్టు 12లో ఆంధ్ర భూమి దిన పత్రికలో ప్రచురించారు. ఆయన జీవితం భయక్రాంతులను చేసి అమాయకులను హింసించిన



రౌడీ షీటరు శివను న్యాయస్థానము శిక్షలు విధించి, ఆయన ఆగడాలకు కళ్ళెం వేసింది. యిది వాస్తవము. లోయలో నుండి శిఖరాగ్రమునకు చేరిన వ్యక్తి. యధార్థ గాథ యాసిడ్ శివగా పిలువబడేవాడు. చెరనుండి విమోచన ద్వారా నేడు పాస్టరుగా సాక్షిగా జీవిస్తున్నారు. యిది అపూర్వ వాస్తవసంఘటన అక్షర రూపము. ఒక మామూలు వ్యక్తిని అసాధారణ శక్తిగా నిలిపి యింటి వారికి సమాజానికి మోయలేని భరించలేని దుర్భర జీవితాన్ని ఆశ్చర్యంగా మార్చి వేసిన జీవితంలో యేసు తనకు ప్రీతిపాత్రమైన వ్యక్తిగా మలచిన క్రీస్తుకు సాక్షిగా నుండుట క్రీస్తు అపార ప్రేమకు

నిదర్శనము. ఒకపుడు భయంకరమైన నేరస్తుడిగా జీవించిన యాసిడ్ శివ నేడు క్రీస్తును రక్షకునిగా స్వీకరించి క్రీస్తు ఖైదీగా మారిన శివ శంకర్ గారి జీవిత సాక్ష్యము తన మాటల్లో –

**సాక్ష్య వివరణ:**

ప్రభువు నందు మీకు అందరకు శుభములు. నేడు సజీవంగా నా సాక్ష్యము వివరించుటకు నన్ను సజీవంగా ఉంచిన క్రీస్తుకు వందనాలు. విలాప 3:4 వాక్య ఆధారంగా చేతులెత్తి స్తుతిస్తూన్నాను. నా మొదటిసారి జైలు ప్రవేశము విశాఖపట్నం సెంట్రల్ జైలు. రెండవసారి తల్లిదండ్రులకు లోకానికి విరోధముగా జైలు ప్రవేశము మూడవసారి నన్ను నేడు రక్షించిన రక్షకుని పై తిరుగుబాటు ద్వారా, విశ్వాస పరీక్షలో నెగ్గుటకు జైలు ప్రవేశము, నేను నన్ను ప్రేమించిన సంఘమును ద్వేషించినందున యీ రీతిగా నాల్గు సార్లు జైలు ప్రవేశము నేడు అనేకులకు ఆదర్శంగా వున్నాను. నేడు క్రీస్తును రక్షకునిగా అంగీకరించాను. ఆయన నామంలో కృతజ్ఞతా స్తుతులు చెల్లించాలి. యిర్మియా 38:3 గూడార్ధములు బయలుపర్చు దేవుడు మనకై స్థలము సిద్ధపర్చి తీసుకొని వెళ్ళుదునని అభయమిచ్చారు. మత్త. 11:28 ప్రయాసపడి భారం మోసేవారిని రమ్మని పిలుస్తున్నారు. ఎంతకాలము బ్రతికామని కాదు గాని ఏ రీతిగా రోషంగా దేవుని కొరకు జీవించుట అవసరము. కృపా కనికరాలు తోడుగా ఉండుగాక. సమస్త ఘనత మహిమ సదా కాలము మనతో నుండును గాక.

దేవునికే స్తోత్రము. జీవితఖైదీ విమోచన చెరలో నుండి విడుదల పేర పుస్తకము నా సాక్ష్యం వివరించాను. ఆసిడ్ శివ సజీవ సాక్ష్యం విశాఖలో సంచలనము కల్గించాను. దేవునిలో నా పేరు లాజరస్. చచ్చిన నా జీవితాన్ని బ్రతికించారు. 2011లో యావజ్జీవ శిక్షకు వెళ్ళాను. 80మందిలో క్రీస్తు బిడ్డగా సాక్ష్యమిచ్చిన 325మంది రౌడీలు విశాఖలో ఉన్నారు. గతంలో 8 పోలీసు స్టేషను వుండేవి. నా రికార్డు ఉంది. నా సవాలు ఏమనగా నామకార్ధ క్రైస్తవులు నిజ క్రైస్తవులుగా బ్రతకాలనియు చాలమందికి ఎవరినో ఒకరిని కొట్టాలనిపిస్తుంది. నన్ను కొట్టినా పర్వాలేదు. నా సాక్ష్యము పుస్తకములో వివరించాను. 30రూ. ఖరీదు గల పుస్తకములో ఏ వివరాలు అబద్ధాలు కాదు. నా ఫోను నంబరుంది. నాతో మాట్లాడవచ్చు. యధార్ధమైనదని నమ్మితే క్రీస్తే గొప్ప రక్షకుడని నమ్మి స్తుతించి ఘనపర్చి సాక్షిగా నుండాలని నా ప్రార్ధన. నా గత జీవితాన్ని గమనించిన తల్లిదండ్రులు, తోబుట్టువులంతా అసహ్యించుకొనేవారు. నన్ను అసహ్యించుకోలేని ఒక్క దేవుడున్నారు. ఆయనే ప్రభువైన యేసుక్రీస్తు. ఎవరూ నా మనస్సునెవరూ మార్చలేనప్పటికినీ నన్ను మార్చినది ఈ పరిశుద్ధ గ్రంథము సాక్ష్యం చెప్పగలను. కొంత వాక్యం చెప్పి సాక్ష్యం వివరిస్తాను. తీతు. 1:5 "నేను నీకాజ్ఞాపించిన ప్రకారము లోపముగా నున్న వాటిని సరిదిద్దవలెను. మత్త. 28:20లో నేను ఏఏ విషయాలు ఆజ్ఞాపించితినో వాటిని గైకొనవలెనని బోధించాలి. కొన్ని గైకొనుచు కొన్ని గైకొనలేకపోతున్నారు. క్రీస్తు ప్రేమను ప్రకటించాడు.

మార్కు 16:15,16 – "సర్వలోకములో సువార్త ప్రకటించాలి. నమ్మకపోతే శిక్ష ఉంటుంది. ఆయన చెప్పిన మాట చివరి ఆజ్ఞను మొదటి ఆజ్ఞగా చెప్పాలి. సువార్తలలో ఆయన ఎందుకు వచ్చారో ఏం చెయ్యాలో బోధిస్తుంది. ఎలా చనిపోయాడు. ఎలా పునరుత్థానం పొందు శక్తిని తెలియజేస్తుంది. సౌలు పౌలుగా మారిన తర్వాత పూర్వము హింసకరుడను నేడు కృతజ్ఞత కల్గి యున్నాను. తన పరిచర్యకు పిలిచాడు. క్రీస్తు పాపులను రక్షించుటకై వచ్చాడన్న పౌలు, క్రీస్తు దాసుడన్నాడు.

క్రీస్తును నమ్మితే ఆయనతో జీవిస్తాము. క్రీస్తు ప్రేమ అందరికి చూపాలి. సువార్త ప్రకటించాలి. నేను వ్రాసిన పుస్తకము వ్రాసినది. ... రౌడీగా .......... పేరు మోసిన రౌడిగా .... ఆంజనేయులుపై ........ ప్రయత్నం చేసారు. కొంతకాలం అస్వస్థతగా ఉండి అతని కుమార్తెను కిడ్నాప్ చేసారు. ... అరెస్ట్ చేసారు. ..... రోడ్డుపై ఈడ్చుకు వెళ్ళి అరెస్టు చేసారు. ఈ రోజు నేను నా బ్రతుకు మార్చిన క్రీస్తును వేడుకొనుచున్నాను. 500 రూపాయలు .. 5 లక్షలు సొమ్ముకై కిరాయి హంతకులతో పాపాలు చేసాను. ఎవరైనా నన్ను రక్షించండని అడిగాక ఎవరూ నన్ను రక్షించుటకు ముందుకు రాలేదు. ఎవరైనా జాలి చూపరా అని ఏడ్చాను. పాప సముద్రంలో


మహోన్నతుడు మలచిన విశ్వాస విజేతలు

మునిగిపోవు సమయంలో క్రీస్తు చేయి చాచి లేవనెత్తారు. మేము హిందూ సాంప్రదాయంలోనే జన్మించాము. పూజలు చేసేవారము.

మా చేనేత పని వస్త్రాలు నేయుట మార్కండేయ గోత్రీకులము. శివ భక్తులము. జంధ్యము ఉండేది ప్రతి సోమ, శనివారం మడిగట్టికొని పూజలు చేసేది. నా తప్పులకై పోలీసువారు కనబడితే కాల్చివేయమని ఆర్డర్లు జారీ చేసారు. నేను దుర్మార్గుడనయితే రాజీవ్ గాంధిని చంపిన తీవ్రవాదులను 9 మందిని విశాఖ జైలులో నుంచగా వారు నన్ను కలిసినపుడు యేసే దేవుడని ఒప్పుకున్నారు. మా తండ్రిపేరు ప్రకాశరావు వి., తల్లి పేరు నాగరత్నము. మల్లేపల్లిలో మా నాన్న జీవించారు. నా తల్లి వూరు రాజమండ్రి. మా నాన్న బాల్యంలోనే తల్లిదండ్రులను కోల్పోయారు. ముగ్గురు అన్నదమ్ములలో చిన్నవాడుగా మా నాన్న ఉండేవారు. అన్న ఐ.వి.సి.లో పని చేసేవారు. టాంకు డ్రైవరుగా నుండేవారు. నాన్నను, అమ్మను నాన్న అన్నగారు విశాఖ పట్నం రమ్మని అక్కడ స్థిరపరచారు. కంపెనీ స్కూలు ప్రాంతంలో చిన్న యిల్లు నిర్మించుకున్నాము.

మా తల్లిదండ్రులకు 6మంది సంతానములో నుండగా తన అన్నయ్యపై ఆధారపడి జీవించుట కిష్టపడక మా నాన్న టాంకు డ్రైవరుగా ఉండేవాడు. నాన్న స్నేహితుల వల్ల త్రాగుడు అలవాటయిపోయి రాబడి యింట్లో యిచ్చేవారు కాదు. ఓనరు రాజేశ్వరరావు నా తల్లితో నా తండ్రి ఉద్యోగం తీసివేస్తాననగా నా తల్లి ఆయన కాళ్ళు పట్టుకొని పెద్ద కుటుంబము ఎలా బ్రతుకగలము? దయ చూపమనగా ఒక్క అవకాశమిస్తాను. అదే లారీలో క్లీనరుగా పనిచేయమనండన్నాడు. యేసును నమ్మినవారు గాని నమ్మని వారు గాని త్రాగుడు చెల్లాచెదరు చేస్తుంది. నా తండ్రి పిల్లలను ప్రేమగా చూచేవాడు. నా తల్లి యింట్లో వ్యాపారం చేసి పోషించేది. అన్నయ్యలు పెయింటింగు పని చేసేవారు. 8మందికి యిల్లు సరిపోయేది కాదు. రోడ్డు పక్క పండుకొనే వారము. మేము పాలపేకట్లు అమ్మేవారము. చాల స్వల్పంగా డబ్బు వుండేది. అక్కడ షాపు శుభ్రం చేస్తే డబ్బు యిచ్చేవారు. తల్లి పాచి పని చేసేది. తల్లి మిగిలిన అన్నం తెచ్చి



యింటికి తెచ్చి ముద్ద పెట్టేది. తిని వచ్చానని అబద్ధాలాడి మంచినీరు త్రాగేది. బియ్యం నప్పు చేసికొని అన్నంలో కారం వేసి తినేవారము. అరటిపండ్లు పాడయినవి తెచ్చి తినేవారము. తల్లి ప్రేమ గొప్పది. పిల్లలకు వాంతి వస్తే రెండు చేతులు పట్టి ఆదుకొని పెంచు ప్రేమ గలది అన్ని ప్రేమలో స్వార్ధం ఉంది. యేసు చూపిన ప్రేమలో స్వార్థం లేదు.

అపొ. 10:36లో యేసు అందరికి ప్రభువు. నేను 10వ తరగతి చదివుతుండగా బాగా చదువుకోవాలని ఉండేది. గతంలో టీ కూడా అలవాటు లేదు. పరీక్షలు వ్రాసాను గాని ప్రశ్నలకు టీచరుకు జవాబు చెప్పేవాడిని. టీచరు నా రిజల్టు కనిపెట్టగా నా నంబరు కనబడలేదు. నా పేపరు మార్చారేమోనన్నాను. ట్యూషన్ చెప్పిన టీచరు బాధపడ్డారు. అన్ని ఫెయిలు అయ్యాను. సోషలులో 40 మార్కులు వచ్చాయి. ఎలాగైనా పాస్ అవుతానన్నాను. స్లిపులు పెట్టి వ్రాసాను చదివి వ్రాయడమే సుళువు. చిన్న ఉద్యోగంలో పార్ట్‌టయిములో చేరాను. పదవ తరగతి తిరిగి వ్రాయ దలచాను. బాక్సింగ్ క్లబ్‌లో చేరాను. నేను వెళ్ళి పరీక్షలలో బూటులో స్లిప్పులు పెట్టి వెళ్ళి వ్రాయదలచాను. పదవ తరగతిలో పాస్ అయ్యాను. శివ చదువుతావా? అని ఆ బాక్సింగ్ యజమాని అడిగాడు. స్టేటులో బంగారు పతకం సంపాదించాను. నన్ను ఊరేగించారు. నా నడక మారింది. పుస్తకాల సంఖ్య మారింది. చాల గుర్తింపు పొందాను. నమస్కారము కూడా పెట్టారు. నేను కాలేజీలో ఒక అమ్మాయి ప్రేమలో పడ్డాను. పోటీలో బ్రాంజ్ మెడల్ వచ్చింది. ఆర్మీలో హవల్దార్ పోస్టు యిచ్చారు. నా తల్లిదండ్రులను పోషించాలని ఆశించాను. ఆర్మిలో ఉండగా ఆ అమ్మాయి ప్రేమకై తిరిగి విశాఖ వచ్చాను. కాలేజి 1992లో జాయిన్ అయ్యాను. నాకు రెడ్డి అనే స్నేహితుండేవాడు. మా ప్రిన్సిపాల్‌తో తిరుగుబాటు, ఆడపిల్లలపై అసభ్య ప్రవర్తన వల్ల గొడవలు జరిగాయి. చంద్రశేఖర్‌ను గట్టిరాడ్‌తో కొట్టగా ఆస్పత్రి పాలయ్యాడు. నిన్ను రౌడీలు చంపదలుస్తున్నారని ప్రిన్సిపాల్‌గారు పారిపోమన్నారు. చదువు సరిగా సాగనందున పరీక్షలు వ్రాయలేక పోయాను. కొన్ని గొడవలలో డబ్బులిచ్చేవారు. నా జీవితం నాశనమవు తుందని అయ్యప్ప మాల వేయించారు. చాల గొడవల్లో పేరు పొందాను.

నా పాపాలు క్షమించుట కార్యక్రమం చేయించారు. కిరాయి గొడవలు ఒప్పుకొనుట కారంభించాను. మంకీకేప్ వేసికొని కొందరిని చావగొట్టే వాడిని. వారిని చాల రకాలుగా బెదిరించేవాడిని.

నేను చాల కేసులలో చిక్కుకున్నాను. ఆ రోజున అమ్మ, నాన్నలను, తోబుట్టువులను అరెస్టు చేసారని తెలిసింది. గణేశ్ అనే స్నేహితునితో సినిమాకి వెళ్ళాను. గొడవల్లో ఒక విద్యావంతుడు మరణించాడు. చంద్రశేఖర్‌ని కడ్డీతో బాది గాయపర్చాను. అందరూ తిరుగుబాటు చేసారు. కాలేజీ సెలవలు ప్రకటించారు. చంద్రశేఖర్ 7 రోజులు కోమా నుండి తేరుకొని నన్ను చంపదలిచాడు. ఆ ఎదుటివారు అప్పటికే హత్యకేసులో నిందితులని తెలిసింది. ఆకుల ఆనందరావుకి కిరాయి యిచ్చి నన్ను చంపదలిచారని ప్రిన్సిపాల్ చెప్పినట్లు రాజమండ్రి పారిపోయాను. తర్వాత తర్వాత ప్రేమ వ్యవహారం వల్ల పరీక్షలు వ్రాయలేకపోయాను. ఆ రోజుల్లో రామకృష్ణారెడ్డి అప్పటికే రౌడీషీటరుగా నుండేవాడు. ప్రతినెల ఆర్థిక సహాయం చేస్తానని శివా గ్యాంగును పోషించేవారు.

అమ్మ, నాన్న పూజలలో దింపాలన్నారు. నాకు శాంతి లేదు. ఎన్నో కిరాయికి డబ్బులు తీసికొని చావగొట్టి బెదిరించేవాడిని. నాకు భయపడి ఎవరూ కంప్లైంటు యిచ్చేవారు కారు. పాత డైరీ ఫారంలో అన్నయ్యల దగ్గర నేను ప్రేమించిన అమ్మాయిని చూడాలని అక్కడికి వెళ్ళేవాడిని. 1994 ఫిబ్రవరిలో క్రికెట్ ఆడు స్థలంలో గొడవలు జరిగాయి. మేము ఒక క్లబులో చేరి యున్నాము. రెడ్డిపాల్లెం వాస్తవ్యులు కుటుంబంలో యవ్వనస్తులు శివ కారణమని నన్ను కొట్టాలని ప్రయత్నించారు. నేను అన్నయ్యల యింటికి వచ్చినపుడు ఆదివారము బస్సు దగ్గరనుండగా నాగూరు అనే స్నేహితుడు నీవు స్త్రీలతో అసభ్యంగా ప్రవర్తించావన్న నెపంతో నన్ను చంపదలిచారు. యిద్దరం ఒక బస్సుస్టాపుకు చేరాము. లంకా శ్రీను అదే మాట చెప్పాడు. నాకు తోడున్నారని ధైర్యంగా ఉన్నాను. ముగ్గురము వెళ్ళి వారిల్లు చేరాము.

జరగబోయే స్థితి నాకు తెలియదు. ఎవరో ఎదుర్కొంటున్నారని తెలిసికోలేదు. నాపై గునపము విసిరారు. నా స్నేహితులు పారిపోయారు.



ఎం.బి.ఎ. చదివే కుర్రాడు 1994 ఫిబ్రవరి 20వ తారీకున రాగానాకు భయంతో ఎడమ చేయితో, యిద్దరిని గాయపర్చాను. గొడవలు జరిగినపుడు గాయాలతో కూలిపోయాను. నేను బస్సు ఎక్కి వేరే ప్రాంతంలో ఎల్లారెడ్డిని చేరాను. గతంలో గణేశ్ యింటికి వెళ్ళాము. ఆ గొడవలలో ఎం.బి.ఎ కుర్రాడు చనిపోయాడు. నన్ను నేరస్తునిగా అర్ధనగ్నంగా రోడ్డుపై ఈడ్చుకొని వెళ్ళారు. నన్ను 14 రోజులు విశాఖ పట్నంలో 6 సెక్షన్లల్లో నేరాలు మోపి జైలులో నుంచారు. ఆ రోజు సెంట్రల్ జైల్లో ఒక్కొక్కరికి గది యిచ్చారు. ఆకలితో వున్నాను. ఉదయాన్నే రామకృష్ణారెడ్డి కూడా నాతో జైలులోనే ఉన్నాడు.

ఈ రోజు ఆదివారం మంచి తిండి వస్తుందని ఆశించాము. ఈ రోజు మాంసంతో భోజనం వస్తుందని ఆశించాను. నా గదికి వెళ్ళి భోజనం పెట్టబోయేసరికి బూటుకాలు శబ్దం వినిపించింది. 80 మంది ఎదురుగా ఉన్నారు. రాధాకృష్ణరెడ్డిగారు మమ్మలను కొట్టాలని నాకు ఎక్కువ శిక్ష వేయండన్నారు. శివ కోసం ఎదురు చూస్తున్నానని నన్ను కనుగొనుటకు వెదికాడు. ఏం చేయదలచారో అది చేయండన్నాను. తీవ్రంగా కొట్టారు. ఫిబ్రవరి 27 తేది స్పృహ కోల్పోయాను. చర్మం చిట్లింది. తల్లిదండ్రులకు మంచి పేరు తేలేదు. ఆ రాత్రి మరణించాలని తలంచాను. ఊరికి మంచి పేరు కూడా తేలేనని కరంటువైరు కోసం వెదికాను. మరణవాంఛతోనే గడిపాను. ఉరి వేసికుందామని తలంచాను.

యిర్మియా 1లో తల్లి గర్భంలో ఉండగా ఎరిగియున్న దేవుడు నన్ను చూచాడు. మరణము దూరమైంది. డాక్టర్లు వచ్చి ఇంజక్షను వేసారు. ఆ జైలులో శివ భక్తుడిగా సోమవారాలు 90సార్లు శివుని విగ్రహము ముందు తిరిగాను. నాకు నా బృందానికి బెయిల్ యివ్వరాదన్నారు. నా తల్లి స్కూలులో ఆయాగా ఉండి, అప్పు చేసి, లాయరు పేరును కనుగొని 30వేలు కట్టినా బెయిలు రాలేదు. ఏదీ ఫలించలేదు. ఒక్క సంవత్సరం గడిచింది. ఒక గది యిచ్చారు. ఖైదీలతో పని చేయించే పని యిచ్చారు. పుస్తకాలు జైలులో ఉండగా చదువుకుంటూ వుండగా వేద వ్యాసుని పుస్తకము చదివాను.

ఆదివారం క్రైస్తవులను ప్రార్థించకుండా అడ్డగించేవాడిని.

నేను మేస్త్రీగా ఉండేవాడిని. నా తల్లి నన్ను బెయిలు తేవాలని రాజకుమార్ లాయరును సంప్రతించింది. ఒకడు చనిపోయి మరొకరు ప్రాణాపాయములో నున్న పొరపాటులో ఉన్నాడు అని లాయరుతో అరచి గోలపెట్టి బ్రతిమిలాడింది. వెళ్ళిపో సాక్ష్యాధారాలు లేకుండా చూచుకో అన్నాడు రాజకుమార్‌గారు. ఎవరూ బెయిల్ యివ్వకపోయినా యేసు న్యాయాధిపతి చేయగలడని నా తల్లితో చెప్పారు. నా తల్లి వెళ్ళి విగ్రహాలన్ని పారవేసింది. యేసు మాట్లాడారు. మీ అన్నను బయటకు జైలునుండి తెప్పిస్తాడు అన్నది. క్రైస్తవులను బాధిస్తూనే ఉన్నాను. "అన్నా క్రైస్తవులను హింసించుట తగదు. దేవుడు నిన్ను పట్టుకుంటాడు. దేవుడు చెప్పాడని తెలియజేసాడు.

నా తల్లి క్రైస్తవ లాయరును నమ్మింది. అదేరాత్రి, నా కుమారుడా బైబిలు గ్రంథము తీసి చదువుము అని స్వరం స్పష్టంగా విన్నాను. కుడిప్రక్క తెల్లని వెలుగు, 10 సూర్యకాంతుల వెలుగు, అరచేయి అడ్డుపెట్టి చూచాను. నేను ఒక భూతమని తలంచాను. ఆ గ్రంథములో తెల్లని కాగితముపై నల్లని అక్షరాలు స్పష్టంగా చూచాను. అది బైబిలు వాక్యముగా గ్రహించాను.

మత్తయి 9:9-13 - లో వ్రాయబడింది. క్రీస్తు మత్తయితో సేవకు పిలిచాక సుంకరితో పాపులతో నున్నాడని వ్రాయబడి యున్నది. 1995 ఫిబ్రవరి సమయంలో తెల్లవారి 4 గంటలయింది. నేనెపుడలా ఈ మాటలు వినలేదు. క్రైస్తవులు వున్నారు గనుక, ఖైదీలు లెక్క చూస్తారు. ఒక క్రైస్తవునితో మత్తయి ఉందా తీసికొనిరా, అన్నాను. ఎరుపు అట్ట పుస్తకాన్ని యిచ్చాడు. మత్తయిలో 9 అధ్యాయము చదివాను. ఆ రాత్రి జరిగినది చెప్పగా ఆయన క్రీస్తు అన్నాడు. మోకరించి ప్రార్థించుట నేర్పారు. నాకు తెలియకుండా తల్లి క్రీస్తును గూర్చి నాతో చెప్పదలిచింది.

యెష 65:1,2లో నేను ఎరుగనివారికి నేను దొరికానన్నారు. నా తల్లి సెలవులు లేవంది. ఒక అడ్రసు యిచ్చాను. నా కోసం సహాయము కోరాను. నా చదువు కొనసాగించాను. బి.ఎ. వరకు చదివాను. డ్యూటీలో



నీవు చాల దుర్మార్గుడవు. కానీ క్రీస్తును నమ్మావు. చాల సంతోషము అన్నాడు. తగిన సమయంలో అమ్మ రాలేదు. ఆ సెంట్రీ మా అమ్మ యింటికి వెళ్ళగా అందరూ క్షేమమని చెప్పారట. అక్కడ 10వేలు అప్పు అడిగి తీసికొని హైదరాబాదు వెళ్ళి నేను యిచ్చిన అడ్రసు యిచ్చిన వారిని కలుసుకోవాలని ప్రయత్నించింది.

ఒక వ్యక్తి నిరంజన్ గారిని కలిసికోమనినా తల్లితో చెప్పాము. ఒక డ్రైవరు నీవు నా యింటికి రమ్మన్నాడు. నా డబ్బు తీసికోవాలని యోచించాడని చెప్పి వుంటాడని ప్రార్థించి లూకా 2:8లో దేవదూతలు భయపడకుడని చెప్పినట్లు జ్ఞానులకు నక్షత్రం దారి చూపినట్లు తెల్లని బాలుడు కన్పించగా ఈ అడ్రసుకు తీసికొని వెళ్ళుచూ మాట్లాడాడట. ఆ బాలుడు 1995 ఏప్రిల్ 25వ తేదీ నీవు ఎక్కడ నుండి వస్తున్నావు అని ఒక గృహం దగ్గర ఆపి నీవు రా అన్నాడట. నీ పని సఫలమై నీ కొడుకు విడుదల అవుతాడని చెప్పాడట. ఆ బాలుడు చెప్పినట్లు కిటికీ తెరువబడింది. నిరంజన్ రెడ్డిగారు మాట్లాడారు. శివ తల్లివా అని చెప్పి ప్రశ్నించాడు. ఎవరూ తెలిగ్గా రాలేదు అని ప్రశ్నించగా ఒక బాలుడు చూపిచ్చాడు. అక్కడ ఏ బాలుడూ కనబడలేదు. రాత్రి 12గం. అయింది.

ఆయన 2వేలు తీసికొని 8వేలు తీసికొని వచ్చి నాతో చెప్పగా క్రీస్తు బాలుని రూపంగా సహాయపడ్డాడు. విశాఖపట్నంలో ఎవరూ శీనును అంగీకరించుట లేదు. 200కి.మీ దూరంగా ఉండాలని 2 వేల రూపాయలకు బెయిలు మంజూరు లభించింది. రాజమండ్రిలో పోలీసు స్టేషన్‌లో రోజూ సంతకం పెట్టేవాడిని. ఆదివారం చర్చికి వెళ్ళేవాడిని. తిరిగి విశాఖపట్నం తిరుగవచ్చునన్నారు. నాకు పాత రోత అలవాట్లు ఆరంభమయ్యాయి. నా జీవితంలో ఆంజనేయులు, ముగ్గురు అమ్మాయిలు 1996 జనవరి 26వ తేదీ వారింటికి వెళ్ళాను. భోజనం చేస్తూ వుండగా ఎల్.ఐ.సి. ఏజెంటు వెనుక కుమార్తె ఉంది. ఎవరూ అని అడిగారు. వెంటనే అమ్మాయి ఏడ్చింది. ఆంజనేయులు నాపై కేసు పెట్టారు.

నన్ను కాల్చి వేయమని ఆర్డరు యిచ్చారు. ఎదరూ ఆదుకోలేదు.

మరొక కేసులో నన్ను యిరికించారు. నా కొరకు టి.విలో ప్రకటించారు. ప్రభువా నీవు చేసిన మేలు మరిచాను. నన్ను చెరసాలకు క్షేమంగా తీసికొని వెళ్ళమని ప్రార్థించాను. అక్బరుగారు నన్ను సమర్పిస్తానని వాగ్దానమిచ్చి నన్ను కారులో యవ్వనస్తుల మధ్య కూర్చోపెట్టారు. ఆపత్కాలంలో ప్రార్థించాను. కోర్టులో కూర్చున్నాను. శివను నేనే అన్నాను. నీవు ప్రక్కకు వెళ్ళు అన్నారు. ఆనంద్ అనే కానిస్టేబులుని చూచి కేక వేసాను. తిరిగి జైలు పాలయ్యాను. నా ముఖంపై ఉమ్మివేసి చనిపోవలసిందన్నారు. బైబిలు చదువుటకారంభించాను. మరలా ప్రభువు స్వరం విన్పించింది. 1996మేలో జైలులో బైబిలు చదివి ప్రార్థించేవాడిని. నాకు ఓటు హక్కుకై ప్రార్థించాను. నా దగ్గర ఉన్న పాటున నన్ను అధికారి పిలిచాడు. పరలోక ప్రార్థన చేసికున్నాను. సూపరింటెండెంట్ యింటికి వెళ్ళాను. నా చేతికి కవరు యిచ్చారు. నాపై అప్పటికే రెండు కేసులున్నాయి.

1996 మే నెలలో ఆ కవరు చూచాను. 858 ఖైదీలలో నాకు ఓటు హక్కు, ఓటు యిచ్చారు. అద్భుతంగా జరిగింది. వంకా శివకుమార్ అని నా పుస్తకము 42 వ పేజీలో వ్రాసాను. యిది జరిగితే క్రీస్తుకు సాక్షిగా ఉంటానని వాగ్దానం చేసుకున్నాను. రామకృష్ణగారు యింతవరకు జైలులో ఓటు వేసిన వాడివి నీవే అన్నాడు. తండ్రి కూడా క్రీస్తును నమ్మాడు. నా చెల్లి గర్భంలో శిశువు కదులుట లేదన్నారు. నా స్నేహితుడి భార్య బి.ఎస్.సి నర్స్ బిడ్డ లోపల చనిపోయింది మృత శిశువు వుందని తెలిసి అమ్మ ప్రార్థించింది. నా చెల్లికై ప్రార్థిస్తానన్నాను. అంతా ఆశ్చర్యపడ్డారు. ప్రభువా నీవు వైద్యుడవు. నీకు అసాధ్యము ఏదీ లేదు. దేవదూతలు కాన్పు చెయ్యాలని ప్రార్థించాను. ఆ నర్స్ క్రైస్తవురాలు. కేరళ సిస్టర్లు చూచినపుడు గర్భంలో బిడ్డ గంతులు వేసాడు. సునీలు దగ్గర మేకప్‌మేన్‌గా నా చెల్లి భర్త పనిచేసే వాడు. తల్లి బిడ్డ క్షేమముగా ఉన్నారు. భూమి ఆకాశమును తల్లక్రిందులు చేయువాడు మన దేవుడు.

కొరింథీ 5:17 – “ఎవడైన క్రీస్తులో ఉంటే వాడు నూతన సృష్టి. నేడు నాలో క్రీస్తు ఉన్నాడు. ఎంత పాపి అయినా క్రీస్తు ఉంటే నూతన సృష్టిగా మారగలరు. యిట్టి మార్పు క్రీస్తు యిచ్చారు. ఎందరో మారుమనస్సు పొందుచున్నారు. నా కేసు విచారణ ఆరంభమయింది. అందరూ చూస్తూ



వుండగా మోకరించి క్షమించమని అడిగాను. కాలితో తన్నారు. యేసును నమ్మాను. ప్రాణభిక్ష పెట్టండి అని అడుగగా నా కొడుకు చనిపోతూ శివను వదిలిపెట్టవద్దు అన్నాడు. అప్పలకొండగారు బోనులో నిలిచాడు. నేను ప్రార్థన చేస్తూనే ఉన్నాను. నా పేరులో టీము అంతా వున్నారు. నా కొడుకుని పొడిచిన వారు వీరిలో లేరన్నాడు. జడ్జి ఆశ్చర్యపడ్డాడు. 18–24 మందిలో 7మంది ఉన్నారు. అతనికి 8 కత్తిపోట్లు ఉన్నాయి. నీకు సిగ్గు లేదా భయపడ్డావా అన్నారు చిన్నబ్బాయికి 3 కత్తిపోట్లున్నాయి. నాకు తెలియదు ఎవరు పొడిచారో తెలియదు. మరుసటి రోజు నన్ను క్షమించిన వ్యక్తికి దేవుడే నోరు నొక్కి నన్ను రక్షించాడు. రాజీవ్‌గాంధీని చంపినవారు 1996 నవంబరు 26తేదీ వారి కొరకై ప్రార్థించాను. విశాఖలో వారితో ఉన్నాను. సెప్టెంబరులో కల వచ్చింది. 3సం. శిక్ష వస్తుందన్నాను. నీవు చెప్పిన విధంగా జరిగితే క్రీస్తును నమ్ముతామన్నారు. వారిలో ఒకడు నన్ను తిట్టారు. కన్నీరు కార్చాను, ప్రార్థించాను. నేను దూరంగా ఉండేవాడిని. వెంటనే ఆనందముతో కేకలు వేసారు. శివా, మీ దేవుడు గొప్పవాడు అన్నారు. నన్ను అభినందించారు. ఏ జైలులో యావజ్జీవ శిక్షలో ఉన్నానో అదే జైలులో సాక్ష్యము 121పేజీలో వ్రాసాను. అధికారులతో కూర్చొని సాక్ష్యం చెప్పాను. ఏ పూరి గుడిసెలో కష్టించి పని చేసానో 2005లో కొన్ని లక్షలు ఖర్చు పెట్టి 3 అంతస్తుల మందిరము దేవుడిచ్చాడు. యేసు గొప్ప దేవుడు. నమ్ముట నీ వలనైతే నమ్మువారికి సమస్తము సాధ్యమే.

నేను పెండ్లి చేసుకున్నాను. ముగ్గురు బిడ్డలు కలిగారు. పరవస్తు గారిని పిలిపించి సంఘం ఆరంభించాము. 80మందిలో 67మందికి బాప్తీస్మమిచ్చాను. గతంలో బాధపడిన ప్రజల మధ్య సేవ చేస్తూ సాగి పోతున్నాను. యేసే నిజరక్షకుడు. నా కొరకు ప్రార్థించండి. దేవుని కృప మీతో ఉండును గాక. ఆమేన్.

# 50. విగ్రహారాధన జీవితము నుండి జీవము గల క్రీస్తును కనుగొన్నాను. అనేక కన్నీటి లోయలలో నుండి చేయి చాచి ఆదుకున్న రక్షకుని సదా సేవిస్తున్నాను

ఎలిజబెత్
పరిశుద్ధ ప్రార్థనా సహవాసము, కాకినాడ
ఫోన్ నెం. 9912993553, 9441688534

"నీవు అగ్ని మధ్యను నడుచునప్పుడు కాలిపోవు జ్వాలలు నిన్ను కాల్చవు" – యెషయా 43:2

**పరిచయం:**

ప్రభువు నామములో అందరికి వందనాలు. నేడు సాక్ష్యము అందించు కృపనిచ్చిన దేవునికి కృతజ్ఞతలు. విగ్రహారాధన చేయు కుటుంబములో జన్మించాను. కాని అద్భుతరీతిగా బాధలలో ఆదుకున్న రక్షకుని స్వీకరించి 30 సంవత్సరాలు గడిచాయి. దేవుడనేక అనుభవాల నిచ్చారు. నా యిద్దరు బిడ్డలను దేవునిలో పెంచాను. ఒక పాప, బాబును పొందాను. నేను ఆత్మీయంగా బలపర్చబడిన సంఘము సంపూర్ణ సువార్త, జీవము గల సంఘము దాని కాపరులు దానియేలు గారు మరియు విలియమ్స్ గారు నడిపిస్తారు.



దానియేలు గారు నేడు మరణించారు. గతంలో నా పేరు లక్ష్మి. రక్షణ పొంది నీటి బాప్తీస్మం తీసుకొన్న తర్వాత ఎలిజబెత్‌గా పేరు మారింది. నా బిడ్డలను బాల్యము నుండి సండే స్కూలులో బైబిలులో తర్ఫీదును పొందు రీతిగా నడిపించాను. నా భర్త పేరు వీరమల్లు, జెకర్యాగా మారింది. వీరిది శీతానగరము. అమ్మగారిది నర్సీపురము, ఆలమూరు మండలము. క్రీస్తును అసహ్యించుకొనేదాన్ని మా బంధువులామె క్రీస్తును నమ్మి శ్రమలపాలయిన స్థితిలో నేను దేవుని నమ్మలేదు. చాల పూజలు చేసేవారము. నాన్న భజనలు చేసేవారు. కార్తీక మాసంలో ఉపవాసాలు, మాంసాహారం



తినకుండా ఉండేదాన్ని. రాత్రి నక్షత్రాలు చూచి భోజనం చేసేదాన్ని. ఒకసారి రాత్రి చుక్కలు లేనపుడు కఠిక ఉపవాసముండేదాన్ని. నేను అన్నం తినకుండా నిద్ర పోయాను. తెల్లవారి చుక్క కనబడగానే ఏదైన త్రాగు అన్నారు. ఒకసారి నర్సిపూడిలో పీర్ల పండుగలో నిప్పు చుట్టూ తిరిగేవారు. అటుయిటు నడచుట గమనించేదాన్ని. అగ్నిలో దేవుడున్నాడేమోనని ఆలోచించి నేను అగ్నిగుండంలో నేను నడిచాను. గతంలో పిల్లలు లేరు. అత్తగారు, పుట్టింటి వారెరవరూ నమ్ముకోలేదు. చాల పూజలు చేసేదాన్ని భర్త మరలా వాళ్ళు సరికాగలవని 16వ ఏట వున్న వ్యక్తిని 11సంవత్సరాల వయస్సులో పెండ్లి చేశారు. చాలాకాలము పిల్లలు లేరు. నెలల తరబడి ఊర్లు తిరిగేవారు. అత్తగారు నన్ను ద్వేషిస్తూ చాల మాటలు పల్కుతూ అసహ్యించుకొని హింసల పాలయ్యాను. నాన్న నన్ను గుట్టుగా జీవించుకో అనేవారు. అన్నం తినబుద్ధి కాక బెంగతో తిన్నట్లు నటించేదాన్ని. ముద్ద పెట్టుకో మౌనంగా వుంటావేమి అని నన్ను కోప్పడుచూ అత్తగార్ని కోప్పడవద్దని హెచ్చరించేవారు. మాకు కరెంటు ఉండేది కాదు అని విమర్శిస్తూ ఉండేది.

చాలాకాలము పుట్టింటిలో నెగడుచూపు నా భర్త యింటికి వస్తే నెలకు 2రోజులు అత్తగారింట్లో గడిపేదాన్ని. పుట్టింటిలో ప్రక్కవారు కూడా నిందించేవారు. సంసారం లేదా? అనేవారు నాకు ఏదో మిషను నేర్చుకొని బ్రతకాలని అది నాన్న కొనిపెట్టారు. మిషనుతో అత్తగారింటికి వెళ్ళాను. కుంటి, గ్రుడ్డివారికి మిషను కావాలి గాని నీకెందుకని నిందించారు. యింట్లో ఉండనీయక వారిల్లు పెంకుటిల్లు ప్రక్క చిన్న తాటాకు పాక వేసికొని ప్రత్యేకించారు. ఒంటరి జీవితం, పిల్లలు లేరని నిందపడలేక బావిలో పడ్డాను. అనుకోని రీతిగా మామగారు చూచి బ్రతికించారు. మా నాన్నకు తెలిసి వచ్చి నన్ను తీసికొని వెళ్ళిపోయారు. మిషన్ కుట్టుకుంటూ గడిపే రోజుల్లో నా భర్త వచ్చి నాతో ఉన్నారు. వేరే యిల్లు అద్దెకు తీసుకుని యిద్దరము ఉండి జీవించాము.

ప్రైవేటులు చెప్పుచూ, మిషన్ ద్వారా సొమ్మును సంపాదించేదాన్ని. సరిగా నా భర్త యింటికి వచ్చేవారు కాదు. నాకు బాబు పుట్టాలని నా అక్క

మొక్కుకున్నది. సెలవుల్లో పుట్టింటికి వెళ్ళాను. మాది తాటాకు యిల్లు కాలిపోయింది. ఏదీ అంటుకోలేదు. నా భర్త ఎటో వెళ్ళి 3 నెలలు రాలేదు. యిల్లు లేదు గనుక నాకాళి దేవుడు గొప్పయితే నాకు యిల్లు దక్కాలని పూజించాను. మిషను, మంచము తీసి భద్రపరిచారు. అప్పు చేసి యిల్లు కట్టించుకున్నాము. పిల్లలు చిన్నవారు. రూతమ్మగారు క్రీస్తు విశ్వాసిలో పరిచయమయింది. చాల భయంగా ఉండేది. క్రీస్తు గూర్చి రూతమ్మగారు చెప్పిననూ లక్ష్య పెట్టలేదు. నా భర్త వచ్చి కాస్త ప్రేమగా అన్ని తెచ్చి యివ్వడం ఆరంభించారు గాని వ్యసనాల పాలయ్యింది మానలేదు.

పాప పుట్టింది. పాక వేసికొని ఉంటే యిల్లు యిస్తామన్నారు. నా భర్త నేను పాప జీవించే రోజుల్లో కార్తీక పురాణాలు నాకు వచ్చు గనుక నా దగ్గరకు బట్టలు కుట్టించుకొనుటకు వచ్చినపుడు ఈశ్వర పూజలు, త్రిమూర్తి కథలు, రామ దేవుని పూజలు, అన్ని పుస్తకములో చూచి పూవులు తెచ్చి ఏ దేవునికి ఏ పూలు యిష్టమో తెచ్చి పుస్తకము చదువు అని వారికి బ్రాహ్మణులకు తాంబూలము యిచ్చేవారు. భక్తితో జీవించాను. అందరికీ నేర్పేదానిని. 11 రకాల పిండివంటలు, శనగలు నానబెట్టి పంచుట కార్తీక మాసం ద్వాదశనియమాలు, దూది తెచ్చి వత్తు చేస్తూ పుస్తకాలు చదివి రాత్రంతా జాగారం చేసేవారము. నదీస్నానాలు పూజలలో కొనసాగేవారము. మా అత్తగారు ఆమె కుమార్తెను అల్లుడిని ప్రేమగా చూచేవారు. పిండివంటల, కూరలు వండించి కష్టపెట్టే పని చేసేదాన్ని.

నా భర్త ఒకసారి మంచం మీద నుండి క్రింద పడిపోయారు. ఎందరో చూచారు. మీరు త్రాగి బట్టలు సరిలేక పడిపోయారని అవమానంగా మాట్లాడారు. ఏ దేవుడూ మాట్లాడలేదు అని ఆలోచన వచ్చింది. మా పిల్లలు అపుడపుడు చర్చికి వెళ్ళేవారు. నా దేవుడంటే నాకిష్టము. బొట్టు గాజులు తీసి వేయాలా అని వాదించేదాన్ని. క్రీస్తును చివరికి సవాలు చేస్తూ, నా భర్త పరిపూర్ణంగా మారితే క్రీస్తునే నమ్ముతానని తలంచాను. రూతమ్మతో చర్చికి వెళ్ళగా మంచి పాటలు ఆకర్షించాయి. ఆఖరు దినాల్లో శ్రమలు వివరించారు. రూతమ్మ రోజు ప్రార్థన చేసికొనేవారు. వెళ్ళి వారితో కూర్చొని పాటలు పాడి ప్రార్థన చేయుట విన్నాను. చక్కగా



అందరి కొరకు ప్రార్థన చేయుట ఆసక్తిగా ఉండేది. బైబిలు చదువుకో అన్నారు. 1 పేతురు 4 అధ్యాయంలో దేవుని చిత్తానుసారంగా జీవించుటకు మనము మార్చుకోవాలని ఉంది. దేవుని వాక్యం ఆయుధంగా ధరించుకోవాలనుకుని చూచిరి. నా హృదయాన్ని హత్తుకున్నాయి. క్రీస్తు ఎందుకు శిలువ మరణం పొందారని ఆలోచించగా దర్శనాల ద్వారా ఎన్నో ప్రశ్నలకు జవాబు తెలియజేసారు. యితర దేవుళ్ళు చనిపోయిన సేవ లేదు కద ! నెమ్మదిగా పూజలు క్రమంగా మానివేసాను. నాన్న గతంలో శ్లోకాలు నేర్పించారు గనుక అవి చదివాను. గనుక ప్రార్థనలో శ్లోకాలు వచ్చేసాయి. నాకు ప్రార్థన నేర్పమని అడిగిన నాపై వెలుగు ప్రకాశింప చేశారు. దర్శనంలో ఒక చెరువు, ప్రక్క కోడి నీళ్ళలో పడి చనిపోవుట చూచాను. నిద్రించుచున్న నీవు లెమ్ము అన్నారు.

ఈ క్రీస్తులో చరిత్ర ఉంది. గొప్ప దేవుడిని తెలిసికోలేక పోయాను. ఎందరో నశించి పోతున్నారు? క్రీస్తు దర్శించాడు. దేవుని వాక్యం తెలిసిన విషయాలన్ని యిరుగు పొరుగువారికి చెప్పుటకారంభించాను. దేవునిలో రుచి తెలిసేక నమ్మాలి. నా విశ్వాసం బలపడితే నా భర్త మారాలని తలంచి ప్రార్థించాను. యింట్లో దేవుళ్ళ ఫోటోలన్నీ తీసేసాను. నా భర్తతో మనకు ఒకే దేవుడుండాలన్నాను. కాస్త శ్రమ కల్గింది. నా నాన్నగారితో చెప్పి నన్ను నిందించారు. ఏ దేవుడు మాట్లాడలేదు. క్రీస్తు నా భర్తను మారాలని పూజలు మానను. ఆయన వ్యసనాలు మారాలి. బాగు పడాలని ఈ దేవునిని ఆశ్రయించాను. నేను నా భర్తతో భరించిన బాధలు బట్టి మారాను. నీకు అవమానమయితే మీ యింటికి కూడా రానన్నాను.

నా తమ్ముడు నాతో మందిరానికి వచ్చేవాడు. 2 సంవత్సరాల చదువులో సగము అద్దె నీవు నేను పంచుకుందామన్నాడు. ఆ స్థలంలో దేవునిలో ఉండి మంచి సహవాసములో ఉండునట్లు సహాయం చేయండి అని ప్రార్థించాను. ఒక యింటిలో అద్దెకుండే వారము. ఆమె సాంబ్రాణి పొగ వేసేది. ఆ యింటి వారి పిల్లలతో నా పిల్లలను బాగా చదివించాలని కోరుకున్నాను. ఇంగ్లీషు మీడియం చదువు కావాలని కోరాను. వారికి ఫీజులు తట్టుకోలేక పోయాను. స్కూలు అధికారితో మాట్లాడి ఫీజులు

తగ్గించాలని కోరుకున్నాను. వారిని చాల బ్రతిమిలాడేదానిని. పేదవారికి కోరికలు ఉండకూడదా? అని ప్రార్థించేదానిని. చదువులో పిల్లలు చాల శ్రద్ధగా ఉండేవారు. నా భర్త, యిరుగు పొరుగువారు నిరుత్సాహపర్చేవారు. మిషను కుట్టుకొని డబ్బు సంపాదించి ఫీజు కట్టేదాన్ని. సండేస్కూలు క్రమములో పెంచాను.

కొందరికి మిషన్ నేర్చుకొనేవారికి నేర్పించి డబ్బులు సంపాదించే దాన్ని ఒకసారి దగ్గరగానున్న యింటికి పోగా వచ్చి పాకలన్ని రెండవసారి అంటుకొని పోయి 360 పాకలు అంటుకున్నాయి. నా యింటికి మంటలు రాలేదు. ఆ యింట్లో సామాను బయటకు తెచ్చి భద్రపరిచారు. ఎవరిల్లు ఎక్కడుందో వెదకుకోవలసి వచ్చింది. తర్వాత చిన్న పాక కట్టుకున్నాము. ప్రభువా నాకొక యిల్లు యివ్వండయ్యా అని ప్రార్థించగా లోను ద్వార యిల్లు పొందాము. నా వద్ద 50రూ. ఉన్నవి. దేవుడికి చందా వేయాలని ప్రేరణ కలిగింది. దేవునికే యిచ్చేసాను. ఆ తర్వాత రోజు నా భర్త సరుకులన్నీ వేయి రూపాయలు విలువ గలవన్ని తెచ్చి యిచ్చారు. ఆ రీతిగా సహాయపడ్డారు. యెషయా 43లో వాగ్దానం బట్టి అగ్నిలో పడి దాటునపుడు జ్వాలలు కాల్చలేదు. దేవుడే రక్షించాడు.

నా కుమారునికి ఉద్యోగం వచ్చింది. కలలో మోజెస్ చౌదరిగారు కన్పించి నీకు సహాయపడే స్నేహితుల ద్వారా సహాయం లభిస్తుందని తెల్పారు. ఐగుప్తు ధనం కంటే దేవునిలో రెండింతల మేలు లభిస్తుందన్న వాగ్దానం యిచ్చారు. నాకు రెండు గృహాలు ప్రభువిచ్చారు. ఇచ్చేవారిగ చేసారు. తల ఎత్తువారిగా చేసారు. చాల దర్శనాల ద్వారా దేవుడు ఎన్నో ఆత్మీయ విషయాలు నేర్పారు. అల్లుడు అగస్టీనుగారు సాక్ష్యము చెప్పు అవకాశమిచ్చారు. అనేక ఆత్మల సంపాదనలో పరిచర్య ఫలింపచేసారు. 35 మందికి బాప్తీస్మములిప్పించాను. అనేక సంఘాలలో సాక్ష్యము వివరించే అవకాశాలు ప్రభువిచ్చి ఆయన నామమునకు మహిమ కల్గు ధన్యత నిచ్చారు. నా భర్త కూడా క్రీస్తు శక్తిని గ్రహించగల్గుచున్నారు. నేను ఎన్నో శ్రమలు భరించి క్రీస్తే గొప్ప రక్షకుడని రుచి చూచి మీకు చెప్పగల్గుచున్నాను. అందరము క్రీస్తు వారసులు కావాలని ప్రార్థన. ఆమెన్.



## 51. బాల్యము నుండి భక్తిలో పెరిగాను. సంగీతం పట్ల ఆసక్తితో అన్ని వాయిద్యాలు వాయించే సమర్థత గల తలాంతుల కల్గి ప్రాణాపాయములో లోకంవైపు చూడరాదని నమ్మి స్వస్థత పొందగానున్నాను

బ్ర. క్రిస్టోఫర్ జె.కె.
మ్యూజిక్ డైరెక్టర్, హైదరాబాద్
ఫోన్ నెం. 9849128143

"ఒక తల్లి వానిని ఆదరించినట్లు నేను మిమ్మును ఆదరించెదను. యెరూషలేములోనే మీరు ఆదరించబడెదరు" – యెషయా 66:13

**పరిచయం:**

ప్రభువు నామములో అందరికీ వందనాలు. నా పేరు క్రిస్టోఫర్ జె.పి. మ్యూజిక్ డైరెక్టరుగా నున్నాను. నాకు బాల్యము నుండి సంగీతమంటే చాల యిష్టంగా ఉండేది. మంచి క్రైస్తవ కుటుంబమున జన్మించాను. మా నాన్నగారు సంగీతంలో ఆ పరిచర్యలో ఉండేవారు. ఆదివారం సంఘంలో సంగీతం నాన్నగారితో పాటలు, వాయిద్యాలు వాయించు పరిచర్యలో లీనమయ్యే వారము. నాన్నగారి ప్రోత్సాహం అధికంగా ఉండేది. నేను బాల్యంలో 2 సంవత్సరముల వయస్సులో మరణకరమైన రోగంలో అతి ప్రమాదస్థితికి చేరానట. నా తల్లిదండ్రులు శ్రీ జె.కె. ప్రసన్నకుమార్‌గారు. అమ్మగారు కృపమ్మ గారికి నేను జ్యేష్ఠ పుత్రుడను. వారు చాల భక్తి గలవారు. వారు శ్రద్ధగా ప్రార్థించేవారు. ప్రమాదస్థితిలో వారు ప్రార్థించారు. "ప్రభువా, యీ బిడ్డను మాకిమ్మని మేము అడుగలేదు. మీరే మాకు ప్రేమతో దయ చేసారు. మీకే వందనాలు. నేడు చాల ప్రమాదస్థితికి చేరాడు. మీ చిత్తమయితే బ్రతికించండి. లేనిచో మీ సన్నిధికి చేర్చుకొనండి. మీరు బ్రతికిస్తే నీ సేవలో వాడుకొనండి".



యీ ప్రార్ధన ఆలకించి నన్ను బ్రతికించారు. నాకొక తమ్ముడున్నాడు. నా తలాంతులను బాల్యంలో నాన్నగారితో కలిగి చర్చిలో వాడబడిన రీతిని బట్టి బహుగా దీవించారు. దేవునికి అసాధ్యమైనది లేదు. ఆయన సేవ చేయాలని మా తల్లిదండ్రుల ఆశయంగా ఉండేది. నా పట్ల దేవునికి గొప్ప ప్రణాళిక ఉన్నది. నా విద్యాభ్యాసం కొనసాగే రోజుల్లో సభలలో డ్రమ్స్ వేసేవాడిని. కీబోర్డు వాయించేవాడిని. ఒక సందర్భంలో హైదరాబాద్‌లో కీబోర్డు వాయించిన ప్రతిభను గమనించి నన్ను ప్రశంసించి అక్కడే ఆపివేసారు. చాలా అద్భుతంగా వాయిస్తున్నావు. ఏదో అసాధారణమైన సృజనాత్మకత నీలో ఉంది. ఆ మాట విని భయపడ్డాను. నేను ఎక్కడా నేర్చుకోలేదు. చిన్న సంఘంలోనే వాయించాను. వాడబడ్డాను. మీటింగ్స్‌లో దేవుని ఘనపర్చాను. విడిగా సెక్యులర్ మ్యూజిక్‌లో పని చేయగలనా అని భయపడ్డాను. మ్యూజిక్ ఎంతైన వరం. డివైన్, ఆధ్యాత్మికతతో కూడినది. అందరూ ఆనందించేది. తప్పు లేదని నమ్మించారు. ఎందరో డాక్టర్లు థెరపీగా మ్యూజిక్‌ను వాడుతున్నారు. గొప్ప మ్యూజిక్ డైరెక్టర్లు సమక్షంలో కీబోర్డు ప్లే చేయాలని కోరారు. ఆ ప్రేరేపించిన రీతిని బట్టి చాల బిజీగా ఉండే డిమాండ్ వచ్చేరీతిగా వాడబడ్డాను. దేవుని భక్తిని వీడలేదు. సంఘములు దర్శించుట మానలేదు. 2000 నుండి 2008 వరకు అన్ని ఆల్బమ్స్ చేస్తూ కొనసాగాను.

లిలియన్ అనే మంచి గాయనితో వివాహం జరిగింది. 2009 సెప్టెంబరు 20న కుమార్తె జన్మించి, నా భార్య పుట్టింటికి వెళ్ళిన రోజుల్లో నా స్వేచ్ఛా జీవితంలో ఆల్బమ్స్ బాగా చేయుటకారంభించాను. భక్తికి దూరంగా ఆల్బమ్స్ లోకానుసారంగా నున్నాయని భక్తి గల నా భార్య గుర్తించి నన్ను సూటిగా ప్రశ్నించింది. "మనము విశ్వాసులము. మన తలాంతులన్ని దేవునికిచ్చి ఆయనను ఘనపరచి మహిమపర్చ వలసి యుండగా దానికి దూరంగా డబ్బు కొరకు సెక్యులర్ ఆల్బమ్స్ చేయుటకు లొంగనివదని" వారించింది. వేరే మ్యూజిక్ విన్నది. అప్పటికీ హెడ్‌ఫోన్స్ వాడేవాడిని. మా యిద్దరి తల్లిదండ్రులు విశ్వాసులే. మనకు తగదని నా భార్య పదేపదే హెచ్చరించింది. 3 రోజులకు ఒక పాట పూర్తి చేయవలసి యుండగా నాకున్న సమర్ధత, ప్రతిభను బట్టి కేవలము 3గంటలలోనే ముగించగల్గే వాడిని. నా పనికై నాకు చాల ధనం చేకూరేది. లెక్కించలేనంత డబ్బు పొందాను. ఏ జేబులో ఎంత డబ్బు ఉందో తెలిసేది కాదు. ఎవరు తీసికుంటున్నారో గ్రహించేవాడిని కాదు. ఆ రోజుల్లో దేవుడు వాక్యం ద్వారా నన్ను హెచ్చరించేవారు. నాకున్న డబ్బు ఆశ బట్టి ఆదాయముండుట మంచిదనిపించింది. 2010లో దేవుని వాక్యం దర్శనం వచ్చింది.

యెష. 66:13. " ఒక తల్లి ఆదరించునట్లు నేను మిమ్ములను ఆదరించెదను". ఆదరణ అనేమాట స్పష్టపరచెదను అనే మాటలు వస్తే ఏదో రోగం రాబోతుంది. దేవుని ఆదరణ దాగి ఉంటుంది అని నమ్మక ముండేది. ఆ రోజుల్లో మా నాన్నగారు బలహీనస్థితిలో ఉండేవారు. ఆయన బ్రతకాలి, ఆరోగ్యంతో ఉండాలని బాగా ప్రార్థించేవాడిని. నా భార్య పాపతో నేనున్న హైదరాబాదు చేరింది. ఆ రోజుల్లో వాంతులు, విరేచనాలు వల్ల చాల నీర్సమయ్యాను.

## భయంకరమైన ప్రాణాపాయమెదుర్కొనుట

నా పని చేసే రికార్డు గది విడిగా ఉండేది. వినయ్, శ్రీను, సౌండు ఇంజనీరు నా దగ్గరకు వచ్చారు. చాల ప్రమాదంలో డిహైడ్రేషన్ వల్ల కళ్ళు తేలిపోసాగాయి. భయంతో దగ్గరున్న చిన్న ఆస్పత్రికి తీసుకొని వెళ్ళారు. నాకు ఏ మందూ ఇంజెక్షను పని చేయనందున, సెలైన్‌ను ఎక్కించుటకు నరాలు దొరకనందున మల్టీఫెసిలిటీ ఆస్పత్రికి తరలించారు. వారు ముందుగా పరీక్షించి, ఒకరోజు ముందుగా తెచ్చి వుంటే బ్రతికించే వారము చాల ప్రమాదస్థితికి చేరాడన్నారు. పల్స్ దొరకలేదు. వేరే ఆస్పత్రికి తీసికొని వెళ్ళినా బ్రతికే స్థితి లేదని యింటికి తీసికొని వెళ్ళిపొండి అన్నారు. నా స్నేహితులంతా బాగా ఏడ్చి ఏదో రీతిగా ప్రయత్నించండని అన్ని భాగాలలో మందు ఎక్కించే ప్రయత్నాలు చాల చేస్తూనే ఉన్నారు. బంధువులకు చెప్పండి. ఇక బ్రతుకడు అన్నారు. నా తల్లి, నా భార్య ప్రార్థించుటకారంభించారు. తెలుగు రాష్ట్రాలలో దైవజనులంత ఆసక్తితో ప్రార్థించారు. ఆ ప్రార్థన సమయంలో వెయిన్ దొరికింది. జ్యోతిరాజుగారు,

మోజెస్ చౌదరి గారు రేచెల్ కోమానపల్లి గార్లు మోకరించి ప్రార్థించారు. ఆ ప్రార్థన శక్తి గలది. ఆ అన్య డాక్టరు ఆశ్చర్య పడ్డారు. ఈ క్షణం సూదులు ఎక్కుచున్నాయి. పల్స్ కూడా పునరుద్దీకరించబడింది. ప్రాణం నాలో పోసారు. అన్ని రకాల వైద్యం జరగసాగింది. నాకు యిచ్చిన వాక్యం జ్ఞాపకం వచ్చింది. దేవుడే తల్లి వలె ఆదరించి మారగా ప్రాణంపోసి జీవితం యిచ్చారు. కన్నీటితో స్తుతించాను. ఆ రోజుల్లో నాకొక మేల్కొలుపు వచ్చింది. క్రీస్తు కొరకు మాత్రమే జీవిస్తూ, నా తలాంతులను మరే యితర ప్రోగ్రాములకు వాడరాదని చాల స్థిరంగా నిర్ణయించుకున్నాను. దీనివల్ల ఆర్థికంగా నాకు చాల లోటు కల్గింది. గతంలో ఏ సొమ్ము ఎంత వచ్చినా అది చిల్లు సంచిలో వేసినట్లు ఏదీ నిలకడగా ఉండేదికాదు. యిల్లు కట్టే ప్రయత్నంలో ఆ డబ్బులన్నీ వేరే పనులకు ఖర్చుయిపోయాయి. సంఘం కొరకు జీవించుటకారంభించాక నేను ఆర్థికంగా క్షీణించే స్థితికి చేరాను. దేవుడు నమ్మదగిన దేవుడు. నేను నమ్మిన దేవుడు నమ్మకంగా దీవించు వాడని నమ్మాను. సమస్త మహిమ ఘనత దేవునికే కల్గుగాక. ఆర్థికంగా ఇబ్బందులు ఏర్పడ్డాయి. నాపట్ల అద్భుతం చేసి బ్రతికించారు. నా ప్రాణమిచ్చిన దేవుడు నా ఆర్థిక విషయాలు ఎట్టివైనా భరించగలనని తలంచి దుష్టుడు చాల శోధించాడు. ఎన్నో డబ్బులు వచ్చే ఆఫర్‌లు చాల వచ్చాయి. నేను ఒప్పుకోలేదు. నా తండ్రిని, మామగార్ని అడగదలచలేదు. నాకు చాల అవకాశాలు వచ్చాయి.

అన్ని సున్నితంగా తిరస్కరించి యేసు కొరకు మాత్రమే జీవిస్తాను, ఆయన కొరకే నా మ్యూజిక్ తలాంతును ఉపయోగించాలని దృఢంగా నిర్ణయించుకున్నానని ధైర్యంగా చెప్పాను. నా స్టార్ మారిపోతుందని తెలిసినా నేటికీ ఆఫర్లన్నీ తృణీకరించిన తర్వాత కేవలము క్రీస్తు గూర్చి సాక్ష్యము చెప్పుటకు, క్రీస్తు పాటలకు మాత్రమే సంగీతం సమకూర్చి ఎందరివో మన్ననలు పొందు అవకాశం కల్గించిన దేవునికే స్తుతి కల్గుగాక. ఆర్థికంగా నిలబెట్టి దీవించారు. నాన్నగారు బాప్తీస్మం యిచ్చారు. ఎందరినో రక్షణలోనికి నడిపించారు. ఆ శ్రీనన్నగారి పరిచర్యలలోనే నేను మారుమనస్సు బాప్తీస్మమును యవ్వనకాలంలో తీసుకొని నమ్మకమైన విశ్వాసాన్ని నాటి నుండి నేటి వరకు కొనసాగిస్తున్నాను. నాన్నగారి వలె ఆత్మజాలరిగా ఒక్క



ఆత్మనైనా సంపాదించే తృప్తి కావాలని ప్రార్థించేవాడిని.

దేవుని కొరకు ఎన్ని ఆత్మలను తెస్తే అన్ని కిరీటములు లభిస్తాయని నాకు తెలుసు. నా సాక్ష్యము విన్నవారు సి.బి.యస్‌లో చెప్పిన సాక్ష్యం అనేకులకు అందించాను. ఒక్క ఆత్మ కాదు అనేక ఆత్మల రక్షణకై నా సాక్ష్యమును ఉపయోగించారు. నాకసలు మాట్లాడుటకు వాక్చాతుర్యం లేదు. మ్యూజిక్ చేయగలను కానీ నా సాక్ష్యమును ఉపయోగించి నన్ను బలమైన ఆత్మ జాలరిగా మార్చుట నాకే ఆశ్చర్యం కల్గిస్తుంది. మీటింగ్స్‌లో కూడా నేటికీ సాక్ష్యం వివరించగలను. ఎందరినో నా ద్వారా ప్రభావితం చేయగల్గాను. మనము సామాన్యులమే గాని మనం నమ్మిన దేవుడు అసామాన్యమైన ప్రజ్ఞ, ప్రతిభ గలవాడు. మనము ఒక పద్ధతిలో ఒక క్రమములో ఒక ప్రణాళికలో జీవిస్తే దేవుని దీవెన సమృద్ధిగా మనకు లభిస్తుందని నమ్మండి. క్రీస్తు గొప్ప దేవుడు సర్వశక్తిమంతుడు.

గతంలో నేను ఒక గృహం కొనాలని చాల కోరుకున్నాను. కాని నేను పాటల ద్వారా సంపాదించిన సొమ్ముతో ప్రతి వస్తువు అన్ని వనరులు యధార్థంగా సంపాదించు కృపనిచ్చారు. నాకు లభించిన ప్రతి సొమ్ములో 10వ వంతు దేవునికిచ్చి ఆనందించాను. మంచి స్టూడియో దేవుడిచ్చారు. నేను నా భార్య అనేకచోట్ల ఆరాధన నడిపిస్తూ సాక్ష్యమిస్తూ మా విశ్వాసయాత్ర కొనసాగిస్తున్నాము. నా తల్లిదండ్రుల భక్తి జీవిత ప్రభావము నా ఆత్మీయ జీవితానికి బలమైన పునాదిగా పడింది. భక్తి గల విశ్వాసుల కుటుంబంలో గొప్ప పాటలు పాడు తలాంతుగల సొలమన్ గారి ముగ్గురు కుమార్తెలు షారోను సిస్టర్స్‌లో రెండవ అమ్మాయి లిలియన్ నాకు దేవుడిచ్చిన గొప్ప దీవెనగా భావించి స్తుతిస్తున్నాను. మంచి బిడ్డలనిచ్చి దీవించారు. నమ్మకంగా యధార్థంగా జీవించు వారికి దీవెనలు మెండు అన్న వాగ్దానం నా పట్ల నెరవేరింది. ఈ నా సాక్ష్యము అనేకులకు మేలు కల్గాలని ప్రార్థిస్తున్నాను. ఆమెన్.

## 52. యోగ్యుడను కాను, జ్ఞానిని కాను గాని నన్ను ప్రత్యేక ఉద్దేశ్యముతో పుట్టించి అనేక భక్తుల సహకారంలో ఘనసేవ చేయు దైవసేవకునిగా నిలిపారు. దేవునికి స్తుతి కలుగు గాక

రెవ. డాక్టర్ సి. హెచ్. సాల్మన్ రాజుగారు
మన్నాచర్చి, సూర్యాపేట
**ఫోన్ నెం. 8184835617**

"నీతి మార్గము అనుసరించి నడుచుకొనునట్లు ఎవరు అనేకులను త్రిప్పుదురో వారు నక్షత్రము వలె నిరంతరము ప్రకాశించెదరు"
**- దానియేలు 12:3**

**పరిచయం:**



దేవుని నామమునకు మహిమ కల్గుగాక. యేసు ప్రశస్త నామములో మీకు వందనములు శుభములు తెలియజేయుచున్నాను. నా పేరు సాల్మన్ రాజు. నేను దేవుని సేవకుడిగా పాస్టరుగా సూర్యాపేట మన్నా చర్చిలో పని చేస్తున్నాను. ప్రత్యేక సందర్భములో నా జీవితానుభవాలు, అనగా ప్రత్యేక మేలులు దేవుడు నాపట్ల జరిగించినవి వివరించాలని ఆశిస్తున్నాను. నన్ను ఏ రీతిగా సేవకు పిలిచారో, నా జన్మము, నా జీవిత గమనము తెలియజేస్తాను. జగత్తు పునాది వేయబడకముందే నేను తల్లి గర్భంలో రూపించబడక ముందే నన్ను ఏర్పాటు చేసికొన్నారు. 1963లో జన్మించాను. నా సాక్ష్యము ప్రార్ధనాపూర్వకంగా వివరించగలను.

**బాల్యము**

నేను బాల్యంలో తుని అనే పట్టణము వద్దనున్న పాల్తేరు గ్రామంలో జన్మించాను. నా తల్లిదండ్రులకు కుమార్తె తర్వాత యిద్దరు కుమారులు



కల్గినను మరణించగా రోదించారు. మరొక కుమారుడు పుట్టగా దేవదాస్ అని పేరు పెట్టారు. దేవదాస్ పుట్టాక మరొక బిడ్డ మరణించేవారు. పాస్టరమ్మగారు పరంజ్యోతమ్మగారు భర్తగారు జాన్ 1990వ సంవత్సరంలో ఉండేవారు.

రంగూనులో జీవించు వాస్తవ్యులు. రంగూను నుండి పోలీసుగా ఉండేవారు. వారు క్రీస్తును తెలిసికొని భార్య ద్వారా రక్షణ పొందారు. పోలీసు ఉద్యోగం మానుకొని సేవలో లీనమయ్యారు. వారు కాలినడకతో యింటింటికి వెళ్ళి అందరి అవసరతలు తెలిసికొని ప్రార్ధించేవారు. వారి పరిచర్యలో పాల్తేరు వచ్చి మా తండ్రికి తల్లికి సువార్త బోధించేవారు. మా తల్లిదండ్రులు ప్రప్రథమంగా వీరిద్వారా క్రీస్తును గూర్చి విన్నారు. పిల్లలు చనిపోతారనే భయంతో మా నాన్నకు 5గురు అన్నదమ్ములు, 3గురు అక్కాచెల్లెళ్ళు ఉండేవారు. ఒక కుమారునికి వ్యాధి కలుగగా ప్రార్ధన ద్వారా స్వస్థపర్చారు.

మా నాన్నగారి తమ్ముడి సీమోను స్వస్థతను చూచాక తన బిడ్డలకు ప్రార్ధించాలని కోరుకున్నారు. యేసుదాసుగారు, పుష్పమ్మగారు నా తల్లి దండ్రులిద్దరూ క్రీస్తును నమ్మారు. నాకు అన్న ఉండేవాడు. యేసును నమ్మి మందిరానికి క్రమంగా వెళ్ళారు. బిడ్డలను కోల్పోకుండా శాపం పోవాలంటే దేవుని వాక్యం నమ్మి పాల్తేరు నుండి టౌనుకు వెళ్ళి వాక్యం వినేవారు. ఒక సందేశంలో దేవుడు యిచ్చిన దానిలో మగదానిని గొర్రె అయిన మనిషి అయినా సంతానం కూడా వాక్యం ఆధారంగా దేవునికివ్వాలని తెల్పారు. నా తల్లిదండ్రులు నమ్మారు. వారు ప్రార్ధించారు. నేను తెలిసికొన్న సత్యమును బట్టి నాకు కుమారుని యిస్తే నీకే యిస్తామని అడిగారు. హన్నా మ్రొక్కుకున్నట్లు నా తల్లిదండ్రులు ఒక ఒప్పందము చేసికొని దైవజనులకు చెప్పారు. పాస్టరుగారు ప్రార్ధించారు. నేను వారికి బిడ్డగా పుట్టాను. దేవుడు నా తల్లిదండ్రుల ప్రార్ధన ఆలకించి నన్ను భూమి మీదికి పంపారు. మ్రొక్కుకున్నాక దేవునికిస్తే అన్న ఒక్కడే అయిపోతాడని మాటపై నిలబడలేదు. దేవునికి యివ్వకుండా ఆగిపోయారు.

గతంలో నా అన్నలు చనిపోయిన రీతిగా అదే రోగం నాకు సంభవించింది. దేవునికిచ్చిన మాట తప్పారు. నా తల్లిదండ్రులు కల్లు తీసి బ్రతికేవారు. ఇకమీదట కల్లు గీయను. నా బిడ్డ లేచి బ్రతికితే, వారికి నా బిడ్డను యిచ్చేస్తాను అని నిబంధన చేసికొన్నాడు. అద్భుతంగా నేను మంచం మీద లేను. నాన్న చేసిన శపధమును బట్టి ప్రభువు ఆలకించగా నేను ఆడుకొనుచూ నాన్నకు కన్పించగా ఆశ్చర్యపడి స్తుతించాడు. నాన్న క్షమాపణ ప్రార్ధన ఫలించింది. అందరూ ఆశ్చర్యపడ్డారు. దేవుడిస్తే సేవకిస్తామని చెప్పి మాట తప్పాము. మరలా తప్పు క్షమించి ఈ బిడ్డను బ్రతికించాడు. యిపుడు సేవార్ధం యిస్తానన్నట్టు యిచ్చేసాను. నన్ను పెంచిన తల్లిదండ్రులు ఏలీ యింటికి సమూయేలు అప్పగింబడిన రీతిగా ఈ తరంలో ఆయన కధ వలె జరిగింది.

దాదాపు 40 గ్రామాలలో అద్భుత సేవ జరిగించి వేలాది మందికి రక్షణ కల్పించారు. నన్ను కన్నతల్లి వలె పరంజ్యోతి అమ్మగారు గొప్ప ప్రేమ పంచి యిచ్చారు. అన్ని అవసరాలు చక్కగా తీర్చేవారు. నేను ఏనాడు వారి ప్రేమ మరువలేను. 15 సంవత్సరాల వరకు దైవభక్తిలోనే పెరిగాను. కొన్నిసార్లు ఆలస్యంగా యిల్లు చేరేవాడిని. తల్లి ప్రార్థించేవారు. నాన్న నన్ను కొట్టేవాడు. క్రమము నేర్పేవారు. బైబిలు తర్ఫీదుకు పంపే వయస్సు వచ్చింది. బావగారు మర్రి దానియేలుగారు తండ్రి సేవ చేయలేనపుడు బావగారు మన్నా మినిస్ట్రీస్‌లోనే సేవ చేసారు. నాకు బైబిలు ట్రయినింగ్‌కు వెళ్ళడం యిష్టంలేక 1979లో హైదరాబాదు పారిపోయాను. యింటింటికి తిరిగి వారి కానుకలతో జీవించాలనే అనాలోచన ఉండేది. మరొక రీతిగా జీవించాలని ఆశించాను. నా లోక సంబంధమైన స్నేహితుల ద్వారా లోకం నన్ను బలవంతం చేసేది.

ఏ నిర్ణయము తీసికోలేక పోయాను. స్వేచ్ఛగా ఉండాలి ఆనందంగా లోకంలో అనుభవించాలనే ఆలోచన కల్గింది. సికిందరాబాదు నుండి హైదరాబాదు కాలినడకన చేరాను. ఆకలి, చలి, ఒంటరితనము అనుభవించాను. హొటలులో పని చేస్తానని వెళ్ళి చేయలేక బాధపడ్డాను.



బెత్లేహేము వంటి రొట్టెల యిల్లు వదిలానా అనిపించింది.

డ్రయివింగు నేర్చుకున్నాను. ఆ తర్వాత నాగపూరు, చెన్నై వెళ్ళారు. అపుడు 16 సంవత్సరాల వయస్సులో ఉన్నాను. దొంగచాటుగా రైలు ఎక్కాను. దొర్లి పడ్డాను. రైలు దూకేసాను. ఎవరో నన్ను ఆస్పత్రికి తీసికెళ్ళి డబ్బులిచ్చారు. నా చేయి విరిగింది. 3 రోజులున్నాను. సిమెంటు కట్టు వేసారు. టికెట్టు కొని యిల్లు చేరగా పరంజ్యోతి అమ్మగారు బిగ్గరగా ఏడ్చి చేర్చుకొని నన్ను వదిలి పెట్టలేదు. చాల ఆదరించి ఆమెతో పరుండజేసి కొన్నది.

దేవుడు నిన్ను వదిలి పెట్టలేదు. సేవ తప&్ప వేరే పని చేయరాదు. నీకు బుద్ధి రావాలని మరణానికి అప్పగించలేదు. అని రోజూ ప్రార్థిస్తూ హితోపదేశం చేసేది. దేవుడు నిన్ను కనిపెట్టున్నాడని చెప్పేది. అమ్మా, నీవు చెప్పినట్లే చేస్తానన్నాను. నన్ను బైబిలు స్కూలుకు పంపాలని వారు ప్రయత్నించారు. నాకు 17 సంవత్సరాల వయస్సులో పిలుపు లేకపోయేవారు బాధపడతారని నేను బైబిలు తర్ఫీదుకై బైబిలు స్కూలుకు వెళ్ళాను. అక్కడ ట్రయినింగుకు వచ్చానన్నాను. బిషప్ స్పర్జన్‌రాజు గారి ద్వారా ఉపదేశాలు, బోధలు నేర్చుకొన్నాను. దైవిక విద్యా బోధన నేర్పారు. నేను మధ్యలో వెళ్ళిపోదలిచాను. కాని అక్కడే మొదటిగా ఒక శనివారం ప్రార&థనలలో ఫిలిప్పుగారు పెద్దవారు ప్రార్ధనాపరులు పరిశుద్ధ కూటం నడిపించేవారు. ఆ రోజు దేవుని ఆత్మ బలంగా దిగింది.

నా పాపాలన్ని ఒప్పింపజేసాడు. చాల కన్నీరు కార్చాను. ఆత్మ నింపుదల కల్గింది. నాలో బరువు పోయింది. వాక్యం బాగా నేర్చుకో దలిచాను. తర్వాత బాప్తీస్మం తీసికొన్నాను.  నాకు పిలుపు సమర్పణ లేకుండా బైబిలు ట్రయినింగుకు చేరాక గొప్ప అనుభవాలు పొందాను. ఆ తర్వాత యింటికి వెళ్ళగా బావగారు నీటి బాప్తీస్మం యిచ్చారు. ఇక దేవుని చేతి నుండి పారిపోలేదు. కన్న తల్లిదండ్రులు అడిగితే నేను పుట్టాను. దైవజనులు శ్రద్ధగా పెంచారు. స్పర్జన్‌గారి వద్ద 1982 సంవత్సరం ట్రయినింగు పూర్తి చేసాను. కారలఎం కోమాన పల్లిగారికి బావగార్కి

స్నేహితులు. విశాఖ పట్నంలో నిర్మాణం దగ్గర నన్ను పెట్టారు. తర్వాత మంగవరంలో మందిరం కట్టిన 1986లో ఎలిజబెత్తుతో వివాహం జరిగింది. నా తల్లిదండ్రులు కట్టిన మందిరంలో 4సం. ఒంటరిగా సేవ చేసాను. నా భార్యను నా సేవలో ఆమె బాగా పాటలు పాడేది. ఆమె ఆరాధన సేవ ద్వారా వృద్ధి అయింది. 22 సంవత్సరాల వయసులో అమలాపురంలో 5సం. సేవ చేసాను.

షారోను కారల్‌గారు ప్రేమగా చూచారు. పాప పుట్టింది. షారోను అని పేరు పెట్టాము. మరొక కుమార్తె మేరీ లిలియన్. మూడవ కుమార్తె నిచ్చారు. తర్వాత కుమారుడు పుట్టి 28సం. గడిచాయి. ఏమి చేయలేడు, నడవలేడు, మాట్లాడలేడు. అలా పుట్టిననూ బాధ పడలేదు. మా పరిచర్యలో అతని రాక ద్వారా సేవను బట్టి మార్చాడు. కష్టం వెనుక ఆశీర్వాదం సంతోషం దాచి యిచ్చాడు. బాబుకై ప్రార్థించండి. ఎన్నో మెళకువలు సేవలో తెలిసికొన్నాము. రేచెల్ జ్యోతి, ఎర్నెస్టు కోమానపల్లి గారు మమ్ములను చూచారు. అక్కడ నుండి సూర్యాపేటలో సేవ వుందని పిలిచారు. సేవలేని ప్రాంతం చేరాము. చిన్న పిల్లలతో ఆ ప్రాంతం చేరాము. కీబోర్డు, గిటారు నేర్పాలని ఆశించాను. వారిని భయభక్తులతో పెంచాను. షారోను మేరీ లిలియన్ కీబోర్డు వాయించుట. చిన్న పాప డ్రమ్స్ వేసేది. కారు నడుపుట వాయిద్యాలు వాయించే తలాంతులు కల్గి వున్నారు.

షారోనుకు ఫిలిప్పుగారు పాటలు బాగా పాడే వ్యక్తితో వివాహం చేసాము. ప్రప్రథమంగా వచ్చిన సంబంధాన్ని చేసాము. మేరీలిలియన్‌కు డిగ్రీ పూర్తి చేసాము. 20సం.లో సంబంధాలు వచ్చాయి. జె.కె. క్రిష్టాఫర్ సంగీత రత్న గారితో వివాహం చేసాము. సంగీత దర్శకులు. యిద్దరు కీబోర్డు వాయించే తలాంతు గలవారు. అందరినీ దేవుడూ వాడుకుంటున్నారు. హీనజోయిస్ నిస్సీ, ఎం.బి.ఎ చదివింది. శ్రీకాకుళం జాన్ గోడీ గారు లిడియా గారి కుమారునితో వివాహం చేసాము. కీస్టోన్ చర్చిలో అద్భుత పరిచర్య జోయల్‌గార్ని వాడుకుంటున్నారు.

సువార్త, సంగీత పరిచర్య ద్వారా వారి స్వరాన్ని అభిషేకించారు.



ఆశతీర, చిరకాల స్నేహం నీ రాజ్యం, సంతోష వస్త్రము ప్రేమకు ప్రతిరూపం యేసే. 20పైన ఆల్బమ్స్ చేసాము. 5మంది మనుమలు, మనుమరాళ్ళ నిచ్చారు. వారు పాడుచున్నారు. వరాలనిచ్చారు. నా ప్రతి ఆశీర్వాదాల వెనుక దేవదూతల వలె దైవ జనులను వేడుకొన్నారు. నా పిల్లలు సత్యము ననుసరించి నడుచుకుంటున్నారన్న వార్త మాకు ఆనందం. వారంతా దేవుని మహిమపర్చుచున్నారు. సూర్యాపేటలో పెద్ద మందిరము నిర్మించుటకు ఎర్నెస్టుగారు రేచెల్ అమ్మగారు సహకరించారు.

ప్రతికూల పరిస్థితుల్లో సేవ చేయాలని బెదిరింపుకు భయపడగా రేచెల్ అమ్మగారు అక్కడే ఉండమన్నారు. పెద్దలు సలహా పాటించేవాడిని. అనేక వందల మందిని రక్షణలోనికి నడిపించాను. మమ్ములను ప్రోత్సహించిన దైవజనులకు నాకు కృతజ్ఞతలు. అందరికీ వందనాలు. స్పర్జన్‌గారు, కారల్ కోమానపల్లిగారు చాల ప్రోత్సహించారు. మమ్ములను ముందుకు నడిపించి గుర్తింపునిచ్చారు. బిషప్పు మహంతిగారితో కలిసి విశాఖలో సవ చేసాను. ఎంతోమందితో కలిసి సేవ చేయు నాయకులతో, మన్నా అధికారులతో సేవ చేస్తూ ధన్యతనిచ్చారు. ఆయనకే స్తుతి మహిమ కల్గు గాక. నేటికి 28 సంవత్సరాలు సూర్యాపేటలో 40సంవత్సరాలు, 2 సంవత్సరాలలో సేవ చేయు కృపనిచ్చారు. కాలేబు శక్తినిచ్చారు. నా భార్య సహకారం ఉంది. చివరిగా దేవుడిచ్చిన ఆత్మలు సేవను బట్టి స్తుతిస్తూ, ప్రార్థిస్తున్నాను. ఆమెన్.

## శ్రీ సుందర రావు గారి జీవిత అనుభవాలు














## ప్రభువుకు సదా స్తుతి మహిమ కలుగును గాక!



ప్రభువు దివ్యచరణములపై మోకరిల్లి నా జీవితంలో ప్రముఖ స్థానాన్ని స్వీకరించి పరలోకంలో జీవితం ఆరంభించిన నా భర్తగారైన సుందరరావు గారి జీవితాన్ని బట్టి ఆయన ఆయన అంతిమ ఘడియలు ప్రశాంతంగా ప్రభుని చేరిన రీతిని బట్టి స్తుతించుచు దేవునికి కృతజ్ఞత చెల్లిస్తున్నాను.
మావివాహ జీవితం ఐదు దశాబ్దాల రెండున్నర సంవత్సరాలు విభిన్న అనుభవాలు బాధ్యతలు ఆనందాలు , శోకాలు, వేడుకలు బంధు మిత్రులతో సత్సబంధాల కలయికలతో దిగ్విజయంగా కొనసాగించాము. ఈ జీవిత యాత్రలో ఎందరో అదృశ్య దేవదూతలవలె మమ్ము ప్రేమించి గౌరవించిన రీతిని బట్టి వారికి నా నిండు కృతజ్ఞతలు. పుట్టింటివారు, మెట్టింటి వారు సహ ఉద్యోగాలు సంఘస్తుల సహచర్యంతో పరిపూర్ణ జీవితాన్ని పొందాముదేవుని ఉచిత కృపగా భావిస్తున్నాను.

మాదాంపత్య జీవితంలో దేవుడు మాకిచ్చిన ముగ్గురు బిడ్డల విధ్యాభ్యాసం, ఉద్యోగాలు, ఉద్యోగాలలో సాధించిన ప్రగతి ప్రశంశలు మాకు గొప్ప తృప్తిని ఆనందాన్ని అందించాయి. వారి బిడ్డలు అపరిమిత ప్రేమాను రాగాలతో వృద్ధాప్యం ఆనందంతో గడిచింది. మా ఇద్దరి పుస్తక రచనలలో దేశాల సందర్శన మమ్ములను దేవుని ప్రేమలో తరింపచేసింది. కీర్తిని తెచ్చింది. మేము తాకిన ప్రతి ఒక్కరి స్పర్శ, ప్రతి మాట, స్పందన మా జీవితంలో మా జీవితానికి వర్ణించలేని ప్రేరణ, ఉత్సాహానందించాయి. పుస్తక రచన లను గుర్తించి ప్రేమించి, ప్రోత్సహించి ముద్రణలో తోడ్పడిన వారికి నా నిండు కృతజ్ఞతలు. ఈ 49వ పుస్తకం నా భర్త గారి గౌరవార్థం ప్రచురించు భాగ్యముకై దేవుని స్తుతించి ఆయనకే అంకితమిస్తున్నాను. అనేకుల ఆత్మీయ మేలులకై ఈ సాక్ష్యములు ప్రయోజనకరముగా ఉండాలని నిండుమనసుతో ఆ దైవాన్ని ప్రార్థిస్తూ...

సదా మీసేవలో
సోదరి గ్రేస్ విజయ